ANDHRA PATRIKA

ఆంధ్రపత్రిక.

ఇరువది ఏడవ

సంవత్సరాది సంచిక

శ్రీ ధాత సంవత్సరము

అధిపతి - సంపాదకుడు

కా. నాగేశ్వర రావు

ఆంధ్రవిద్వన్మహాజనులచే వ్రాయబడిన

సారస్వత చారిత్రిక సాంఘికాదివిషయక

వ్యాసములును, చిత్రములును గలవు

ఆంధ్రపత్రికా ముద్రాలయమున ముద్రితము

6-7, తంబు చెట్టి వీధి, జార్జిటౌను, మద్రాసు.

1936-వ సంవత్సరము మార్చి నెల 24-వ తేది

౧౯౩౬ - ౧౯౩౭

ఎ. దామోదరం





ఆంధ్రవిశ్వకళాపరిషత్తు ఉపాధ్యక్షులు

సర్వేపల్లి రాధాకృష్ణయ్యగారు, వెనుకటివారు

కట్టమంచి రామలింగారెడ్డిగారు, ఇప్పటివారు



అబ్దుల్ హమీద్ ఖాన్, మదరాసు మేయరు



నల్లా జగన్నాథం యం. ఏ., బి. యల్.
ఆంధ్రపత్రికా సంపాదకుడు

భయంకర ప్రళయ చిహ్నములు. నిస్సహాయ పరాధీనస్థితి యందున్న హిందూస్థానము స్వవిషయమునందు వలెను పరవిషయములందును భగవంతుని మీదను భారము వేయుటతో సంతృప్తిని పొందవలసియున్నది.

అపారమైన సహజసంపదలు. ౩౫ కోట్ల ప్రజలు ౧౮,౦౫,౩౦౦ చదరపు మైళ్లవిస్తీర్ణమును, ప్రాచీనవిజ్ఞానమునుగల భరతఖండము స్వయంపోషణమునకు సకల

హిందూస్థానము

విధములను తగియున్నను పరాధీన నిస్సహాయస్థితియం దుండుట కర్మఫలము. ఆచారపాశబద్ధమైన దేశమునందు స్వయంకృతాపరాధములు పారతంత్ర్యమును బలవంతము చేసినవి. కులాచారాభిమానము, మతాభిమానము, అంటరానితనము, బాల్యవివాహములు, నిర్బంధవైధవ్యము స్వాతంత్ర్యలక్ష్యమును స్తంభింపజేసినవి. పాడిపంటలకును పరిశ్రమలకును, సంపదలకును నిలయమైన దేశము దారిద్ర్యవ్యాధిగ్రస్తమై కృశించుచున్నది. మహామారి, విషూచి, మశూచి వ్యాధులు యథేచ్ఛగను విహరించుచున్నవి. ఏటేటను ౩౫ లక్షలమంది జ్వరముల వాతను బడుచున్నారు. ప్రజల కవసరమైన వైద్యసహాయము దుర్లభముగ నున్నది.

ప్రజాపోషణమునకు మూలాధారమైన వ్యవసాయపరిశ్రమ గతించిన ౧౦ ఏండ్ల యందును వృద్ధిలేకను యథాస్థితియందున్నది. ప్రజాపోషణమునకు విదేశముల నుండి బియ్యము, నూకలు, గోధుమలు దిగుమతులగుచున్నవి. వ్యవసాయపదార్థముల ధరలు ౧౦౦ కి ౫౩ వంతున పడిపోయినవి. దేశవ్యాపారము ప్రతికూలముగను పరిణమించినది. ఎగుమతులకన్నను దిగుమతుల విలువ ౧౯ కోట్లు పెరిగినది. బంగారపు ఎగుమతి హిందూస్థాన గ్రేటుబ్రిటనుల ప్రతిపత్తిని రక్షించినది. గతించిన మూడేండ్లయందున ౨౬౮ కోట్ల బంగారము ఎగుమతి యైనను ప్రభుత్వము పేక్ష చేసినది. గతించిన అయిదేండ్లయందు ఎగుమతులు ౩౧౯ కోట్లనుండి ౧౨౦ కోట్లకును, దిగుమతులు ౨౩౭ కోట్లనుండి ౧౧౯ కోట్లకును క్షీణించినవి. వ్యాపారమునందు సగముభాగము బ్రిటిషుద్వీపములతో జరుగుచున్నది. ౩౫ కోట్ల జనులందును ౨ కోట్లమంది మాత్రమె అక్షరజ్ఞులు. దూది, శర్కర, జ్యూటు, తేయాకు లోహపుపరిశ్రమలు కొంత వికసించినను విదేశములనుండి కోట్ల రూప్యముల బట్టలు, నూలు, శర్కర లోహపదార్థములును దిగుమతి యగుచున్నవి. దేశమంతయును దారిద్ర్యగ్రస్తమై దుర్భిక్షమయమై వ్యవసాయపరాయణత్వము నభిలషించుచున్నది. ప్రజలయందు విశేషభాగమునకు జీవనాధారములును, నివాసస్థానములును నైన గ్రామసీమలు పునరుద్ధరణమును గోరుచున్నవి. గ్రామోద్ధరణమునకు కోట్ల రూప్యములె కాకను హృదయపరివర్తనము ప్రభుత్వమునకు గావలసియున్నది. గాంధిమహాత్ము డుపక్రమించిన గ్రామోద్యోగసంఘమువలన నైనను నీ యుపకృతి గలుగుటకు ప్రజలు కార్యవీరులై పనిచేయుట ధర్మము.

జాతీయమహాసభ ౧౮౮౫ నందు ప్రారంభమై క్రమవికాసమును పొంది ౧౯౩౫ నందు స్వర్ణోత్సవమును పరమోత్సాహముతో జరుపుట స్వాతంత్ర్య సం

కాంగ్రేసు స్వర్ణోత్సవము

రంభమునందు దివ్యఘట్టము. ఆరంభమునందు ౧౮౮౩ నందు హ్యూము గారు కలకత్తా పట్టభద్రులకు జేసిన సేవాత్యాగదీక్షా సందేశమునె గాంధిమహాత్ముడు జనసామాన్యమునకును జేసి పూర్ణ స్వరాజ్యధ్వాన మాసేతు హిమాచల పర్యంతము ప్రతిధ్వనింపజేసెను. మొదటి కాంగ్రెసు అధ్యక్షుడు ఉమేశచంద్ర బానర్జిగారు మొదలు ఇటీవల చిత్తరంజనుదాసుగారు వలెను కాంగ్రెసు గౌరవప్రతిష్ఠలను చిరకాలము సంరక్షించిరి. ఆరంభమునందు కాంగ్రెసు పరావలంబన చిహ్నములైన విన్నపములతోను, ప్రార్థనలతోను, రాజభక్తి పాటలతోను కార్యారంభమును జేసినను కాలక్రమమునను స్వాత్మావలంబనపరమైన సత్యాగ్రహ పరిణామమును పొందినది. జాతి మత కుల వివక్షత లేకను హిందువులుమహమ్మ

దీయులు, పార్సీలు, క్రైస్తవులు, స్త్రీలు, పురుషులు కాంగ్రెసునందు స్వరాజ్యఘోషను ప్రతిధ్వనింపజేసిరి. గోపాలకృష్ణగోఖలె, లోకమాన్యతిలకు, దాదాభాయి నౌరోజీ, అనిబెజంటు, లాలా లజపతిరాయి, మదన మోహన మాలవ్యా మొదలగువారి పవిత్రనామములు సువర్ణాక్షరములతో కాంగ్రెసుచరిత్రయందు లిఖింప బడినవి. విశాలమైన దేశమునందు స్వరాజ్యలక్ష్యము నందును, సంపాదన సాధనములయందును భేదాభిప్రాయ ములు సహజములు. సూరతునందు మితవాదులకును, జాతీయవాదులకును గల భేదాభిప్రాయములు కాంగ్రె సును ధ్వంసముచేసినను కాంగ్రెసునందు రెండుపక్షముల సంయోగమును సమకూర్చిన ప్రతిష్ఠ బిజెంటమ్మగారికి దక్కినది. బిజెంటమ్మగారి హోమురూలు ఆందోళనము ప్రచండరూపమును దాల్చి బిజెంటుగారు నిర్బంధములకు గురియై కాంగ్రెసునం దధ్యక్షపీఠము నలంకరించిరి. నిరం కుశాధికారుల నిర్బంధవిధానములు జాతీయవాదులకు బలమును గలుగజేసినవి. జలియనువాలా బాగు హత్యలు రౌలటుచట్టము, మాంటుఫర్డు సంస్కరణములును కాం గ్రెసును జాతీయపక్షవశము చేసినవి. మితవాదులు కాం గ్రెసునుండి ౧౯౧౮ యందు విడిపోయి లిబరలు ఫెడరేష నును స్థాపించిరి.

కాంగ్రెసు ౧౯౨౦ నుండియును గాంధిమహాత్ముని నాయకత్వమునను స్వరాజ్యసంపాదన సాధనమునందు ధర్మపరివర్తనమును గలుగజేసినది. ప్రవృత్తియందు సంకల్పసిద్ధికి నిత్యసత్యసాధనమైన సత్యాగ్రహ సాధన మును స్వరాజ్య సంపాదనమున కుపయోగించుట గాంధి మహాత్ముని మహాత్వనాయక లక్షణము. గాంధిమహాత్ముని నాయకత్వము సత్యాగ్రహము ప్రభుత్వపరిస్థితులందు సంచలనమును గలుగజేసినవిధమును గాంధి - ఇర్విను ఒడంబడిక రుజువుచేయుచున్నది. విల్లింగ్డను ప్రభువు నిర్బంధశాసనముల మూలమునను శాసనోల్లంఘనమును కాంగ్రెసువ్యవహారములను స్తంభింపజేసినను శాంతిని, ధర్మమును స్థాపించినటులు సంతసించుట నిరర్థకము ఇర్విను ప్రభువు ప్రకటించినటులు ప్రాణములేని యెడారి యందు స్థాపించిన శాంతి, ప్రయోజనకరమైన శాంతి కాదు. గత సంవత్సరమునందు బొంబయియందుగూడిన కాంగ్రెసునకు బాబూరాజేంద్రప్రసాదుగా రధ్యక్షులై కాంగ్రెసుప్రతిష్ఠ నుద్ధరించుటకు చేసిన ప్రయత్నములు సంస్తవనీయములు. రాజేంద్రప్రసాదుగారి యాజ్ఞానుసార ముగను డిసంబరు మాసాంతమునందు దేశమునం దంత టను కాంగ్రెసు స్వర్ణోత్సవ సందర్భములందు జరిపిన సభలు, ప్రసంగములు, ఉత్సవములు, ప్రదర్శనములు, దానధర్మములు కాంగ్రెసుపట్ల ప్రజలకు గల భక్తివిశ్వా సములను వ్యక్తముచేసినవి. శ్రీయుత పట్టాభి సీతా రామయ్యగారు రచియించిన కాంగ్రెసుచరిత్ర ప్రజాదర ణమునకు పాత్రమై కాంగ్రెసు తత్త్వపరిణామమునకు సాధనమైనది. కాంగ్రెసు ఆశయము క్రమముగను పూర్ణస్వాతంత్ర్యపరిణామమును పొందిన విధమును కాం గ్రెసుచరిత్ర విశదము చేయుచున్నది. లక్షలమంది స్త్రీలు పురుషులు దేశదాస్య విమోచనార్థ మవలంబించిన సత్యాగ్రహము ప్రపంచేతిహాసమునం దపూర్వ సంవిధా నము. లోకయాత్రయందు సంకల్పసిద్ధికి సత్యాహింసాప రాయణమైన సత్యాగ్రహము ననుగ్రహించిన సత్యాగ్ర హాచార్యునకు స్వదేశమును విదేశములును కృతజ్ఞము లగును గాత !

సుప్రసిద్ధనాయకులు పండిత జవాహరిలాలుగారు లక్నో కాంగ్రెసున కధ్యక్షత వహించుదురు. వారిప్రియ సతి శ్రీమతి కమలానెహ్రూగారు పరలోకమును జేరినను,

దేశసేవాపరాయణుడైన నెహ్రూగారు

లక్నో కాంగ్రెసు కాంగ్రెసునాయకత్వభారమును స్వీక రించుట వారి నిగ్రహధైర్యములను వెల్లడిచేయుచున్నది. లాహోరుకాంగ్రెసున కధ్యక్షులై నిర్వహించిన కార్య భారము వారి స్వాతంత్ర్య ధీరత్వమును వెల్లడిచేయు చున్నది. లాహోరు కాంగ్రెసునం దామోదింపబడిన

మూలస్వత్వముల తీర్మానము ప్రజాస్వాతంత్ర్యమునకు జాతిమ భేదము లేకను మూలాధారముగ నుండగలదు. లాహోరుకాంగ్రెసువలెను లక్నో కాంగ్రెసు నయితము నెహ్రూగారి నాయకత్వముక్రిందను ప్రముఖము కాగల దు. కాంగ్రెసునందుగల భేదాభిప్రాయములు నెహ్రూ గారి భారమును దుర్భరముచేయుచున్నను దైవాను గ్రహమువలనను ప్రజానాయక సాహచర్యమునను కార్య భారమును నిర్వహింపగలుగుదురు. వర్తమాన సందిగ్ధ సమయమునం దన్నిపక్షములవారును కాంగ్రెసుప్రతిష్ఠను గాపాడుటకు స్వీయాభిమానమును విసర్జించి కాంగ్రెసు నిర్ణయములను శిరసావహించుట ధర్మము; వివేకము.

విశాలమైన దేశమునందు పారతంత్ర్యస్థితియందు రాజకీయ సాంఘికార్థికాది విషయములందు భేదాభి ప్రాయము లుండుటయును పక్షాభిప్రాయము లుండుట యును ప్రకృతి ధర్మము. కాంగ్రెసు

కాంగ్రెసు పక్షములు

నందు మితవాదులు, జాతీయవాదులు, స్వరాజ్యవాదులు, బహిష్కారవాదులు, పార్లమెంటరీ పక్షావలంబనులు, సత్యాగ్రహులు, సామ్య వాదులు మొదలగు పక్షనాయకులు పక్షావలంబ కులు నుండుట సహజమని గతించిన ౫౦ ఏండ్ల కాం గ్రెసు అనుభవమును విశదము చేసినది. భిన్నపక్షముల కును సాధనములు వేరైనను సాధ్యము సమానము. కాంగ్రెసు లాహోరు నందంగీకరించిన పూర్ణస్వాతంత్ర్యము వివిధపక్షములవారికిని లక్ష్యము. ఆలక్ష్యమును చేరుట కన్నిపక్షములకును హక్కుగలదు. కాంగ్రెసునందు బలముగల పక్ష మితరపక్షములవారిని కూడగట్టుకొని భారతీయ సంయోగబలమును సంకల్పసిద్ధికై వినియో గించుట వివేకము, ధర్మము. వ్యక్తిత్వముగల నాయకాను చరులను కీలుబొమ్మలను చేయుట సాధ్యముగాదు. అయి దేండ్లు స్వరాజ్యపక్షమునకును బహిష్కారపక్షమున కును మాంటుఫర్డు సంస్కరణానంతరము సంభవించిన ప్రతిఘటనము వర్తమాన సమయమునందు జ్ఞానోదయ మునకు సాధనముగ నుండగలదు.

కాంగ్రెసు ౧౯౩౪ సంవత్సరమునందు సత్యా గ్రహమును విరమించినది. శాసనసభా ప్రవేశము నంగీ కరించినది. ఆ సంవత్సరమునందు జరిగిన అసెంబ్లి ఎన్ని కలందు కాంగ్రెసుపక్షమునకు కొంత విజయము గలిగి నది. కాంగ్రెసు అభ్యర్థులు సంస్కరణములను నిరాక రించుటకు ప్రతిజ్ఞచేసిరి. అసెంబ్లియందు కాంగ్రెసు ఆజ్ఞలను పాలించుచున్నను చేయగలదేదియును కను పడకున్నది. ప్రభుత్వము పరాజయములను పొందినను గవర్నరు జనరలు ధ్రువాధికారమూలమునను నిరంకుశ విధానమును సమర్థించుచున్నాడు. ౧౯౩౫,౩౬ సంవ త్సరములందు అసెంబ్లియందు నిరంకుశ ప్రభుత్వమునకు దైన్య పరాజయములు కలిగినను ప్రభుత్వము కదలిక లేకుండా సాగుచున్నది. అయినను దేశమునందంతటను ప్రభుత్వ పరాజయములును కాంగ్రెసు విజయములును కాంగ్రెసు ప్రతిష్ఠను ప్రజావిశ్వాసమును ప్రబలము చేసినవి. అసెంబ్లియందు కాంగ్రెసుపక్షము ప్రత్యక్షము గను నిరర్థకముచేయజాలకపోయినను పరోక్షముగను నిరర్థకముచేసినది. కాంగ్రెసు పక్షాచరణములు సత్యా గ్రహ లక్ష్యములు కాని సహకారలక్ష్యములు కావు; ఇండియా శాసన తిరస్కారలక్ష్యములు కాని సహకార లక్ష్యములు కావు. అసెంబ్లి ఎన్నిక లందువలెను, స్థానికసంస్థల యెన్నికలందును, రాష్ట్రీయశాసనసభల యెన్నికలందును కాంగ్రెసు-అభ్యర్థులు పాల్గొనుటకు కాంగ్రెసు సమ్మతించినది. కాం గ్రెసు నాయకులు జిల్లాబోర్డుల కధ్యక్షులై వ్యవహారము లను నిర్వహించుచున్నారు. ఈ సంవత్సరాంతమునందు ఇండియా ఆక్టుననుసరించి రానున్న ఎన్నికలందు కాంగ్రెసు అభ్యర్థులు పాల్గొనుట కంగీకరించినపుడు శాసననిరాకరణ భావము కొంతవర కంతరించినది. శాసనసభాప్రవేశమును కాంగ్రెసు అంగీకరించినపుడు మంత్రిపదవుల స్వీకరణము నంగీకరించుటయును సహజధర్మము. కాంగ్రెసు పక్షా చరణములను శాసనసభలయందు నియమించి నిర్ణయిం చుటకు కాంగ్రెసు అధికారమును వహించుచున్నది.

అకర్మకన్నను విగుణమైన కర్మమైనను శ్రేయస్కరము. మంత్రిపదవులను స్వీకరించెడి కాంగ్రెసు నాయకులు ఇండియా శాసనహృదయమును, సహాయ నిరాకరణ ధర్మమును స్వానుభవపూర్వకముగను గ్రహించి ప్రజలకు హృద్గతము చేయుటకు సమర్థులగుదురు. ఇండియా శాసననిరాకరణమునకు శాసనసభా బహిష్కరణమే ధర్మమార్గము. శాసనసభా ప్రవేశము సహజముగను తత్ఫలమైన మార్గాంతరముల నపేక్షించుచున్నది. సహాయ నిరాకరణము సాపేక్షము గాని నిరపేక్షము కాదు. కాంగ్రెసునందు భిన్నపక్షములవారును స్వీకరణ నిరాకరణవాదప్రతివాదములతో ప్రజాహృదయమునందు సంశయములను కాలహరణమును గలుగజేయక నేకాభిప్రాయముతో శాసనసభా ప్రవేశమును ప్రవేశానుగుణ్యాఫలమునుస్వీకరించి ఇండియాబిల్లు నిరాకరణమును రుజువు చేయుటకర్తవ్యము.

సామ్రాజ్య శాసనసభ

గతించిన రెండేండ్ల యందును సామ్రాజ్యసభ యందు సంభవించిన వ్యవహారములు పరమోత్సాహ పరాయణులకును నిరుత్సాహమును గలుగజేయుచున్నవి. సర్ కావస్జి జహంగీరు జిన్నా గారులు ఘోషించునటు లేపక్షము నందును ప్రభుత్వమునకు మిత్రులు లేరు. క్రెయిక్కు గ్రిగ్గుగారల ప్రవర్తన ప్రసంగములు హేయములై సభాప్రయోజనములను నిరర్థకము చేయుచున్నవి. ఆదాయమునందు ౯౫ లక్షలు మిగిలినపుడు బీదలకు పన్నుల భారమును తగ్గించుట రాజనీతి. కాని సొమ్మును క్వెట్టాపునర్నిర్మాణమునకును బ్రాడుకాస్టింగునకును వినియోగించుట రాజనీతికాదు. శాసనసభ నిరాకరించిన ఉప్పుపన్నును, పోస్టుకార్డును పునరుద్ధరించుట నిరంకుశాధికార లక్షణము కాని రాజనీతిలక్షణము కాదు. ప్రజాప్రతినిధుల యభిప్రాయములను తృణీకరించుచు నిర్బంధముల నుపయోగించిన విల్లింగ్డనుప్రభువుగారు ప్రజాగౌరవమున కెటులు పాత్రులగుదురో తెలియకున్నది. శాసనోల్లంఘనము నాపినందులకు సంతసించుటకన్నను ప్రజానిరసనమును బడసినందులకు విచారపడుటవివేకము. సామ్రాజ్య శాసనసభ ఒటావా యొడంబడికను రద్దుచేసినది. ఎన్నిసారు లోడిపోయినను, సిగ్గునువిడిచి ప్రగల్భములు కొట్టు విల్లింగ్డనుప్రభుత్వమున కెవరును మిత్రత్వమును జూపజాలరు.

హిందూస్తానాంతర్గతములైన వివిధ రాష్ట్రములకును సంస్థానములకును సంబంధించిన రాజకీయార్థిక సాంఘికమతసమస్య లన్నియును ప్రచండముగను మద్రాసురాష్ట్రాంతర్గతమైన ఆంధ్రరాష్ట్రమున కన్వయించుచున్నవి.

ఆంధ్రాభ్యుదయము

ఇరువదియేండ్లకు పూర్వము విలసిల్లిన ఆంధ్రోద్యమమునకు, కలకత్తాకాంగ్రెసు ౧౯౨౦ సంవత్సరమునందు నిర్ణయించిన భాషా ప్రయుక్తరాష్ట్ర విభాగము నాయుహూపములను సమకూర్చినది. గతించిన ౧౫ ఏండ్ల యందును ఆంధ్రులు స్వరాజ్య సమరమునందు గడించిన గౌరవప్రతిష్ఠలు వారి వ్యక్తిత్వమును దేశమునందంతటను వికసింపజేసినను ప్రభుత్వాధికారులకును ప్రభుత్వావలంబనులకును ప్రతికూలములైనవి. ఆంధ్రోద్యమమునకు హృదయమైన ఆంధ్రరాష్ట్ర నిర్మాణమును మద్రాసుప్రభుత్వమును జస్టిసుపక్షనాయకులును ప్రతిఘటించిరి. షెమ్సు ఫోర్డు సంఘమువలెను సైమను కమిషనును సిద్ధాంతమునందు భాషాప్రయుక్తరాష్ట్రములను, ఆంధ్రరాష్ట్రమును సమ్మతించినను వ్యవహారమునం దాంధ్రరాష్ట్ర నిర్మాణమును నిరాకరించినది. రౌండుటేబిలు కాన్ఫరెన్సునందును నీదురవస్థయె సంభవించినది. మొదటి రౌండుటేబిలుసమావేశమునందు ప్రత్యేకాంధ్రరాష్ట్రమును కోరిన బొబ్బిలిరాజాగారు రెండవ రౌండుటేబిలు సమావేశమునం దాంధ్రరాష్ట్ర నిర్మాణమును నిరాకరించిరి. ఒరిస్సా సింధురాష్ట్రముల నిర్మాణమున కుపకరించిన ప్రత్యేకజాతి భాషా విజ్ఞాన సంస్కార ధర్మముల ఆంధ్రరాష్ట్రనిర్మాణమున కేలపనికిరావో బొబ్బిలిరాజా

గారికిని ప్రభుత్వమునకును మాత్రమె తెలిసిన రహస్యము. హిందూదేశమునందు ఫెడరేషను ప్రభుత్వము సాధ్యమగుట కెప్పటికైనను భాషాప్రయుక్తరాష్ట్ర విభాగములు శరణ్యములు. ఆంధ్రులు ౨౧౦ లక్షలమంది ఎల్లకాలమును అజ్ఞాతవాసము చేయజాలరు. కేవలము అధికారులు, జమీందారులు, భూస్వాములు, ధనస్వాములు ఆంగ్లవిద్యావంతులు ప్రజాయుక్తపరిపాలనమునందు ప్రజాప్రతినిధులుగ నుండజాలరు. ప్రజాప్రాతినిధ్యమునకు గ్రామసీమవాసులె సమర్థులు. ప్రజాశక్తివిజృంభించివీర్యవంతమగుటకు మాతృభాషాసాహిత్యామృతము ప్రయోజనకరము. రాజ్యాధికారాధారములేని ప్రజాజీవనవికాసము సకలార్థములందును దుర్లభము. గంజాముమండలాంధ్రసోదరులు ఒరిస్సారాష్ట్రమునందు జేరుట దురదృష్టము. పరిపాలనా సౌకర్యమునకును, ప్రజాయుక్త పరిపాలనా వ్యాపనమునకును, ప్రజా వికాసమునకును, ఫెడరేషను విధానము యథార్థముగను సఫలమగుటకు భాషాప్రయుక్తమైన ఆంధ్రరాష్ట్రనిర్మాణము వెంటనే యవసరమగుచున్నది. కాలయాపనము స్థిరవ్యవస్థలను మార్చుటను దుర్లభముచేయుచున్నది. ఇండియా బిల్లులోని నియమముల కనురూపముగను రాష్ట్రీయ సభల యెన్నికలయందును రాష్ట్రీయ సభలయందును ప్రజానాయకులు దీక్షను బూని ఆంధ్రరాష్ట్రమును సార్థకము చేయుదురుగాత!

ఆంధ్రాభ్యుదయమునకు పలు విధములను పోషణములేకను ప్రతిబంధకము లేర్పడినను స్వయం సహాయమునను గలుగుచున్న పురోభివృద్ధి ఆశాజనకముగనున్నది. ఆంధ్రసాహిత్యము కళలు నవయుగారంభమున కనురూపముగను వికాసమును బొందుచున్నవి. గ్రంథాలయములు గ్రంథమండలులు విజ్ఞానవ్యాపనమునకు కృషి సల్పుచున్నవి. దేశమునం దంతటను రాజకీయార్థికసాంఘిక విషయములందు మహాపరివర్తనము గలుగుచున్నను ప్రజాశక్తి విజృంభణ మవకాశాభావమునను సార్థకము గాకున్నది. హిందీ ప్రచారమునందు యువజనులు చూపుచున్నయుత్సాహము హిందీప్రేమికా మండలికి సంతృప్తిని గలుగజేయుచున్నది. సకల రంగములందును యువజనోత్సాహము నియతకార్య రూపమును దాల్చవలసిన యవసరమును దేశపరిస్థితులు సహస్రముఖములను బోధించుచున్నవి. వివిధ ప్రాంతవాసులును, కులపక్షావలంబనులును నియతకర్మానుష్ఠానపరాయణులై ఆంధ్రరాష్ట్రమును సాధించి కృతార్థులగుటకు భగవదనుగ్రహము గలుగుగాత!

ధాతృసంవత్సరాది సంచిక

ప్రపంచపంచాంగశ్రవణము స్వపంచాంగశ్రవణమును నిరర్థకము చేయుచున్నది. అనంతములైన ప్రపంచోద్యమములం దీస్వల్పోద్యమము గణనీయము కాకపోయినను సంచికా పంచాంగ శ్రవణము చేయుట నిర్వాహకులకును, లేఖకులకును, పాఠకులకును ఆత్మసంస్మరణమునకు సాధనము. మహాసంకల్పము స్వల్పఫలము ప్రపంచవ్యవహారములందు పరిపాటియైన విషయము. అనంతమైన కర్తవ్యమునందు పరిమితమైన దేశకాల పాత్రావరణములందు కృత మత్యంతస్వల్పమగుచున్నది. యువసంవత్సరారంభమునందు జేసిన సంకల్పమునందు శతాంశమైనను ధాతృసంవత్సరారంభమునందు కార్యరూపమునుదాల్చుట దుర్లభమయిన విధము కార్యనిర్వహణము సంస్మరణము చేయుచున్నది. కీలకసంవత్సరమునుండియును సంవత్సరాది సంచికలు ప్రకటింపబడుచున్నను ప్రయత్నములు యథార్థముగను ఫలమగుట దుర్లభముగనున్నది. గతించిన ౨౮ ఏండ్లయందును ప్రపంచవ్యవహారములందు సంభవమగుచున్న మహాపరివర్తనమును నిరూపించుటకు సంవత్సరాదిసంచికలందు ప్రయత్నములు చేయబడినవి. ప్రయత్నములుయథార్థముగను సఫలము చేయజాలనందులకు నిర్వాహకులు చింతిలుచున్నారు. గతించిన సంచికలందువలెను ధాతృసంవత్సరసంచికయందును దేశభాషాభ్యుదయమునకు సంబం

ధించిన వ్యాసములు, పద్యములు, చిత్రములు మొదలగు నవి చేర్చబడినవి. త్రివర్ణచిత్రము లాంధ్రయువకులు చిత్రరచనయందు జూపుచున్న వ్యక్తిత్వ దక్షత్వములను విశదము చేయుచున్నవి. వ్యాసములు, కథలు, పద్యములు ప్రజాహృదయమునందు ప్రవర్ధమానంబగుచున్న సాహిత్యకళాభిమానములను విశదము చేయుచున్నవి. ముఖపటము జీవనాధారముపైన పాడిపంటలను, పశుసంపదలను, అన్నవస్త్రములను, ఫలవృక్షములను, జలాధారములను, కులవృత్తులను చిత్రరూపముననను మనోగతముచేయుచు కర్తవ్యమును సకలజనులకును స్ఫురింపజేయుచున్నది. సంచికకు వ్యాసములు, చిత్రపటములు, పద్యములు మొదలగువానిని పంపి సంచికాప్రచురణమును సాధ్యముచేసిన మహాజనులకు కృతజ్ఞతాభివందనములు. ప్రచురణమునం దనివార్యముగను సంభవించిన కాలవిలంబనమునకు పాఠకులు, గ్రాహకులు, లేఖకులు మన్నింతురుగాత! ధాతృసంవత్సరమునందు సకల జనులును నియత కర్మానుష్ఠాన పరాయణులై కామితార్థములను భగవదనుగ్రహమునను బడయుదురుగాత!

ఓమ్ తత్సత్.



S. S. S



తొలి అక్షరములు
(Initials)

ఉగాది

శ్రీధాతృనామకాబ్దము

తా ధాత్రి విధానఁ గడుపు దనియఁ గుడుపుమా

శ్రీధాతృసృష్టిఁ జేరిన

యీధాత్రిని ధాతృజనకకృపను మనుమతన్.

ధాతను బొడ్డునం బొడము తమ్మిని బిడ్డనిగాఁగఁ, గాంచుటం
దాతకుఁ దాత యన్న ప్రథ తాను వహించి, పురాణపూరుషుం-
డై, తన బొజ్జ నిజ్జగములన్నియుఁ దాల్చిన విష్ణుమూర్తి యీ
ధాతను బ్రోచుఁగాత వసుధాతలవాసుల నెల్లరీతులన్!

శ్రీవసంతుండు నానావనాంతరలతాం-
తచయసృష్టి యొనర్చి ధాత యయ్యె;
ధామంబులయ్యె నారామంబు లట్లభి
రామంబు లామ్రపర్ణములు దాల్చి;
తృప్తిగాఁగఁ జిగుళ్లఁ దిని సంతసమున గొం
తుకలెత్తి పాడెను పికకులంబు;
సంభ్రమంబున భక్తజనులు శ్రీరామలీ
లాసమారంభాభిలాషులైరి;
వచ్చె, వచ్చెఁ, గ్రొత్తవత్సరం! బిది మహో-
త్సవదినం బటంచు జనములు నగ-
రముల, గ్రామములను, బ్రమదంబు గాంచిరి:
ముదముల వెనుగాది యిది యుగాది!

కవిభూషణ
సెట్టి లక్ష్మీనరసింహము

"ధాత! నీకు స్వాగత మగుఁ గాత!"

పురాణం సూర్యనారాయణ తీర్థులు

శా. శ్రీ ధాత్రంగన లెల్లవేళలను తాఁ సేవించుచుండన్ జగ
ద్బాధాకారుల రూపుమాపుచు బహు బ్రహ్మాండముల్ ప్రోవ ర
క్షాధర్మవ్రతమున్ వహించిన మహాకామేశ్వరీదేవి తా
నీ ధాత్రబ్దమునందు నెల్లర మనోభీష్టమ్ము లీడేర్చుతన్.

ఆ.వె. అఱువదేండ్ల నుండి యున్నవు నీపేరు, తలఁచుచుండువారి తపము పండి
తాతగారిపేరు ధరియించి వచ్చితే, ధాత! వర్షనేత! దండమయ్య!

క. స్వాగతము నీకు నీయుద్యోగులు భూమాదు లగు గ్రహోత్తములకు మా
స్వాగత మెల్లరకును సుస్వాగత మగుఁగాత నూత్నవత్సరనేతా!

సీ. శ్రీరస్తు. కల్యాణసిద్ధిరస్తు. మహానుభావ! సంవత్సర దేవ! దేవ!
ధాత! నీపాదపద్మముల సన్నిధిని మా చేయు విన్నప మిదే చిత్తగించి
తృణ కాష్ఠ జలసమృద్ధిగ దేశము సుభిక్షమై పాఁడిపంటల యేపు గలిగి
సంతుష్టలోకమై సర్వప్రజకు భీతిఁ గొలుపు నార్థికపుఁ జిక్కులు తొలంగి
వఱలునట్లుగను, వైభవమయము సు
త్సవమయమ్ము నగుచుఁ దనరునట్లు
రయితుజనము దుఃఖరహితమై మనునట్లు
ముదము గదురఁ గాలమును నయించు.

చ. అఱువది యేండ్లనాఁటి భవదాగమనంబు సమస్తదేశపుం
గఱవునకున్ నిమిత్తమయి కష్టద మాటను నీదు రాకకున్
వెఱచుచు నుంటి; మిప్పుడు సుభిక్షముగా నొనరించి దేశ 'మా
కఱవున కేను కారణము గా' ననిపించుకొనంగదే ప్రభూ!

క. ధాతృపదము కఱవునకును, ద్యోతక మయిపోయెఁ బ్రజకు దుర్భర మగు ప్రా
గ్యాతన లెఱిఁగినవారల, వ్రాఁతలుఁ బలుకులును గుండె పగిలించునయా!

ఆ.వె. ఆంధ్రు లన్నవారి కైకమత్యముగల్గి, రాష్ట్రసిద్ధి కొఱకు రాత్రి పగలు
తను ధన మనములను తగుశ్రద్ధఁ బూనంగఁ, బౌరుషమును వృద్ధి పఱుపుమన్న!

క. తొమ్మండ్రు నాయకులలో, నమ్ముగ్గురె కొంత మంచినాయకులఁట! త
త్సమ్మతులకు బలము గలుగ, నిమ్మా సర్వాధికారివే కద తాతా!

క. నీ పాలనకాలము సౌఖ్యాపాదకమగుచుఁ గడచునటు లొనరుచు చే
లోపము రానీకుము; మముఁగాపాడఁగ నీశ్వరుండు గలఁ డాపయినన్.

క. ధాతకు అమృతాంజన సు,ధాతకు ప్రఖ్యాత విశ్వదాతకు అస్మ
న్నేతకు జామాతకు శ్రీ, మాతకు తత్పాలితులకు మంగళ మౌతన్.



డబ్ల్యు. సి. బెనర్జీ
బొంబాయి : 1885—అలహాబాదు : 1892



దాదాభాయి నౌరోజీ
కలకత్తా : 1886, 1906—లాహోరు : 1893



బద్రుద్దీన్ తయాబ్జీ
మద్రాసు : 1887



జార్జి యూల్
అలహాబాదు : 1888



సర్ విలియం వెడర్ బరన్
బొంబాయి : 1889—అలహాబాదు : 1910




సర్ పి. మెహతా
కలకత్తా : 1890



పి. ఆనందాచార్యులు
నాగపూరు : 1891



ఆల్ఫ్రెడ్ వెబ్
మద్రాసు : 1894



సురేంద్రనాథ్ బెనర్జీ
పూనా : 1895—అహమదాబాద్ : 1902



డబ్లియు. సి. బెనర్జీ

బొంబాయి : 1885—అలహాబాదు : 1892



దాదాభాయి నౌరోజీ

కలకత్తా : 1886, 1906—లాహోరు : 1893



బద్రుద్దీన్ తయ్యాబ్జీ

మద్రాసు : 1887



జార్జియూల్

అలహాబాదు : 1888



సర్ విలియం వెడర్ బరన్

బొంబాయి : 1889—అలహాబాదు : 1910



సర్ పి. మెహతా

కలకత్తా : 1890



పి. ఆనందాచార్యులు

నాగపూరు : 1891



ఆల్ఫ్రెడ్ వెబ్

మద్రాసు : 1894



సురేంద్రనాథ్ బెనర్జీ

పూనా : 1895—అహమదాబాద్ : 1902



మహమ్మద్ రహీంతుల్లాసయానీ
కలకత్తా : 1896



సర్ సి. శంకరనాయర్
అమరావతి : 1897



ఆనందమోహన్ బోస్
మద్రాసు : 1898



ఆర్. సి. దత్తు
లక్నో : 1899




ఎన్. జి. చందావార్కర్
లాహోరు : 1900



డి. ఇ. వాచా
కలకత్తా : 1901



లాల్ మోహన్ ఘోష్
మద్రాసు : 1903



సర్ హెన్రీ కాటన్
బొంబాయి : 1904



గోపాలకృష్ణ గోఖలే
కాశీ : 1905




రాష్ బిహారీ ఘోష్

సూరత్ : 1907—మద్రాసు : 1908



మదనమోహన్ మాలవ్యా

లాహోరు : 1909



బిషన్ నారాయణధారు

కలకత్తా: 1911



ఆర్. ఎన్. మధోల్కార్

బంకీపూరు: 1912



నవాబు సయ్యద్ మహమ్మద్ బహదూరు

కరాచీ: 1913




భూపేంద్రనాథ్ బోసు

మద్రాసు: 1914



సర్ ఎస్. పి. సిన్హా

బొంబాయి: 1915



అంబికాచరణ్ మజుందారు

లక్నో: 1916



డా. అనిబిసెంటు

కలకత్తా: 1917



సయ్యద్ హసన్ ఇమాం
బొంబాయి (ప్రత్యేక): 1918



పండిత మోతిలాల్ నెహ్రూ
కలకత్తా: 1919—1928



లాలా లజపతిరాయి
కలకత్తా (ప్రత్యేక): 1920



సి. విజయరాఘవాచారి
నాగపూరు: 1920



హకీమ్ అజ్మల్ ఖాన్
అహమదాబాదు : 1921



సి. ఆర్. దాసు
గయ : 1922



అబుల్ కలామ్ అజద్
ఢిల్లీ (ప్రత్యేక): 1923



మహమ్మదాలి
కాకినాడ : 1923



సరోజినీదేవి
కాన్పూరు :1925

౪౯-వ భారతజాతీయమహాసభ, లక్నో

అధ్యక్షోపన్యాసము

అస్తవియోగము - మిత్రసమావేశము

సహోదరులారా!

పెక్కు సంవత్సరములు గడచిన పిమ్మట తిరిగి నేను మీయెదుట నీ సభామంటపమున నిలువబడితిని. గడచిన సంవత్సరములన్నియు కష్టములతో గడచినవి. తీవ్రసంఘర్షణముతో గడచినవి. ఈ కష్టమును మనమందరమును అనుభవించితిమి. అట్టితరి మనమందరమును తిరిగి యిచట కలిసికొనుట చాల శ్రేయస్కరము. నాచిరకాల పరిచితులును, మిత్రులును, సహచరులును ఏకైక కార్యతత్పరులై అవిచ్ఛిన్న బాంధవ్యముతో నిచట సమావేశమగుట నాకొక దివ్యసందర్శనముగానున్నది. సమకటితోర్వప్రతాపమింకను మనలో చల్లారలేదని గ్రహింపగల్గుట కిదియొక యవకాశము. ఈ దేశ స్వాతంత్ర్య సమరములో మీయందరితో బాటు సహచరుడనై, పాటి రొమ్ముననై పోరాడగలిగిన నన్ను మీరు అపారాదరణాభిమానములతో సన్మానించుటవల్ల కలిగిన ఆనందమును నేనిపుడు అనుభవించుచున్నాను. ఈమహాసమావేశమునుకూడ నేను ఏకాకినైతినను భావము నన్ను వెంటాడుచున్నను, మీ అందరియొక్క ఆదరణాభిమానములే నాకు మనస్థైర్యమునిచ్చి జవసత్వములనొసంగుచున్నవి. మనసహచరులలో చాలమంది యీ పోరాటమునందు ఆయాసక్లేశముల కోర్వక తమ జీవితాయుః ప్రమాణము సర్వముగా నింపకపూర్వమే, మృత్యువువాతబడిరి. ఒక్కొక్కరే భువి వీడి చనిరి. మా హృదయములు నీరవేని పర్ణాలవలె విహ్వలితులైనవి. ఈ నిరంతరకల్లోలజాలమునుండి విముక్తులయిన వారి యాత్మలకు విశ్రాంతి లభించినది. అట్టి ఆత్మశాంతికి అర్హులైనవారట్టి నిత్యపదవిని పొందుట శ్రేయస్సగును. వారు శ్రమించి విశ్రమించుచున్నారు.

అయితే, మనవిషయమేమిటి? ఉత్కృష్ట కార్యభారమును, విస్తృత ధర్మములను నిర్వహింపవలసిన మనమిచటమిగిలియున్నాము. మనకుగాని, చెరసాలలో నున్నవారికిగాని, నిర్బంధప్రవాసములో నున్నవారికిగాని, విశ్రాంతియనునది యుండదు. మనలను విడిచిపోయినవారందరును, స్వాతంత్ర్యజ్యోతిని మనకు ఒప్పజెప్పి వెళ్లియుండిరి. ఆ స్వాతంత్ర్య పరంజ్యోతిని చల్లారిపోకుండ మనము శ్రద్ధవహించి కనిపెట్టియుండవలెను. ఆ స్వాతంత్ర్యజ్వాలను ప్రజ్వరింపజేయుచుండవలెను. వారు మనకు ఒప్పగించిన యీ ధర్మనిర్వహణమును మనము నిర్వర్తింపనియెడల విశ్వాసద్రోహులమగుదుము. మనలను నమ్ముకొని లక్షోపలక్షలుగానున్న జనులకందరికిని ద్రోహము చేసినవారలమగుదుము.



పండిత శ్రీ జవహర్లాలు నెహ్రూగారు

నా హృదయము తపించియున్నది. అలసి సొలసియున్న బిడ్డ ఆత్మానందమునకై తల్లి యంకమునకు చేరినట్లుగా మాతృభూమికి నేను మరలివచ్చితిని. అందువలన నాకు హృదయతాపోపశమనము అపారముగా కలిగినది. నేను వేలుగా నాదరికేరిన సోదర జనులెయ్యెల్ల నన్ను చేరదీసి పరిపూర్ణానురాగములో ఊరడించి యాదరించిరి. వారి ప్రేమపూరితవాక్యములు నా యుల్లమును పల్లవింపజేసినవి. ఇట్టి నా భారతదేశీయులైన యీ స్త్రీ పురుషులకందరికిని నా కృతజ్ఞతాభావమును నేనేవిధముగా వెల్లడింపనేర్తును? మాటలతో చెప్పనలవి కాని నా హృదయభావములను మీ కేవిధి నివేదింపనేర్తును?

పూర్వకథాప్రశంస

భారతజాతి కథారంగమందొకప్పుడు నేనుకూడ పాత్రధారినైయుంటిని. కాని, పెక్కు సంవత్సరములనుండియు నేను ప్రేక్షకుడనై మెలంగితిని. ఈమధ్యకాలములో నాకు మనస్సంతాపకరమైన పెక్కు విషయములు సంభవించెను. ఇటీవల జరిగిన కథాకలాపమంతయును మీ కింకను జ్ఞాపకముండియున్నది. మీమనస్సులలో అచ్చుగుద్దినట్లున్న విషయముల నన్నింటిని, పునరుద్ఘాటించి చెప్పుటకు పునఃశ్రవణము చేయబూనుకొనలేదు. ఆనాటి కథాకలాపమంతయును చిట్టచివరకు కొన్ని అమంగళములతో ముగిసినది.

కొన్ని క్లిష్టసందర్భములను దుర్భేద్యవ్యూహములుగా కల్పించినది కాని గతించినదానిని మరచియుండుటకు వలనుపడదు. భూతవర్తమానముల నుండియే భవిష్యదభ్యుదయము ఏర్పడవలసియున్నది. ఉన్నతాశయములను అవలంబించి కృషిచేసితిమి. మన ఆదర్శములు మహోత్కృష్టములని యుప్పొంగితిమి. పలుశాఖలబడి వివిధగతుల విచ్ఛిత్తియైయున్న యీవింత భారతభూమిలో అద్భుత మహాత్కార్యము లనేకము జరిగియుండెను. ఇట్టి మహత్తులు ప్రత్యక్షముగా కన్పించినను, మన మనోరథము తీరలేదు. మోసపోతిమని గ్రహించితిమి. అపజయమే అనుభవించితిమి. ఉన్నతాశయములతోను, ఉన్నతాదర్శముల కొరకును మనము కృషిచేయునప్పుడు, తాత్కాలికాపజయ మొకవిశేషము కాదు. మనము సాగించవలసిన పోరాటము పెద్దకాలము జరుగవలసినదై యున్నది. అపజయములవల్లనే అఖండవిజయము చిట్టచివరకు చేకూరును. ప్రథమప్రయత్నములు విఫలమైనప్పుడే ఆత్మ పరిశీలన కొంత జరుగుచుండును. మూలకారణములను శోధింపగల్గుదుము. విజయమునకన్న అపజయమే మనకెక్కువ ప్రబోధకరమై లోపావేశములను కట్టించి గుణపాఠముల గరపును. కాని అట్టి ఆత్మపరిశోధన అట్టి ఆత్మజిజ్ఞాస మనము చేయవలెను. అట్టి జాతీయాత్మతత్త్వవిచారణ చేయుటవల్లను, ఎవరికివారు తనలోపములను తాము గుర్తెరుగ నేర్చుటవల్లను ఋజుమార్గమును అనుసరింపగల్గుదురు. ఆత్మతత్త్వపరిశోధన లేనట్టిమొండి ధైర్యము నిర్వీర్యమైన విషాదమువలెనే అనర్థదాయకమగును. తాత్కాలిక విఘ్నములును, ప్రయత్న భంగములును నిజమైన అపజయములు కానేకావు. మనయున్నతాదర్శములను మనము విస్మరించి పెడత్రోవల బట్టినప్పుడే మనము నిజముగా అధఃపతితులమగుచుందుము.

ఇంతవరకును మనము సాధించినదేమో, ఇతరులు మనల వేగముగా సాధించిరో విమర్శించుకొని అభిమానద్వేషములు లేకుండ అన్యోన్యాపాపమని అనుకంప వహింపక కల్లనిజముల నరయుటకై యీ ప్రస్తుత విమర్శావస్థలో మనలో మనమే ఆత్మవిచారణ కొంతచేసికొనవలసియున్నది. ఇతరులకు ఆగ్రహము వచ్చునని వెరచి వాస్తవమైన సారాంశములను కప్పి పుచ్చకూడదు. వారు మన సాటివారలే యగుదురు గాక! వారినిగూర్చి నిజమాడుటకు వెరువరాదు. అమోఘమైన విషయములలో ధర్మాధర్మ నిర్ణయముచేయవలసినవారు తమకు ముప్పువాటిల్లినను తప్పొప్పులను తారుమారు చేయరాదు.

పదునారు సంవత్సరముల క్రిందట, మన కందరికిని నాయకుడై వెలసిన మహనీయుని ప్రబోధమువలన నిర్వీర్యమైన యీ కాంగ్రెసు సభ భారతదేశమంతటను ప్రజాభ్యుదయములో ప్రాతుకొని ప్రతిష్ఠను పొంది మహత్తరమైన ప్రజాహితసంస్థగా పనిచేయగల్గెను. అంతకుపూర్వము కొలదిసామాన్యసంపన్నులును, విద్యాధికులును మాత్రమె కాంగ్రెసు సభను జీవసత్త్వములు లేకుండ నడిపించుచుండిరి. కాని క్రొత్తగా ఆవిర్భవించిన అఖిలభారతప్రజాభ్యుదయప్రకోపమును చూచి వెనుకటి పెద్దలు కొలదిమందియైనను వెనుకంజ వేసిరి. వారి కాలము, వారిపెద్దరికము తీరిపోయినది. వారికి సభతో జోక్యము వదలుకొని, సామ్రాజ్యాహంకారపూరితులైన బ్రిటిషువారి యండజేరిరి. కాని ఆత్మదేశ స్వాతంత్ర్యార్థమై చెలరేగిన జాతీయహృదయావేగమునకు చేయూత నొసంగరైరి. దేశచరిత్రలో వారు వెనుకబడిరనియే వర్ణింపవలెను. కాని, ప్రజలలోనుండి బయలుదేరిన క్రొత్త పటాలములలో

అఖిలప్రపంచ ధర్మసంచలనము

నూతన జాతీయోద్యమములో మనము నిమగ్నుల మైతిమి. ఈయుద్యమములో మనకు నాయకుడైన మహనీయుని సంస్కార ప్రభావమంతయును దాని కబ్బినది. మనజాతీయవిజ్ఞాన మంతయును అందులో ప్రతిఫలించినది. ఈయుద్యమములో మనము నిమగ్నులమై యున్న కాలమందు బాహ్యప్రపంచ పరిణామములను గమనింపక తన్మయులమై యుంటిమి. అట్లయ్యును, అఖిల ప్రపంచ వ్యాప్తమైన నూతన ధర్మసంచలనమందు మన యుద్యమముకూడ అంతర్భాగమే యై యుండెను.

ఆసియాఖండములోని అన్ని రాజ్యములయందును ఈ నూతనోజ్జ్వలనము కలిగినది. పశ్చిమప్రాంతీయ మహమ్మదీయ రాజ్యములు మొదలుకొని ప్రాగ్భాగాంతస్థిత బౌద్ధభూములవరకును ఈ నూతన ధర్మసంచలనమే వ్యాపించుచున్నది. ఆఫ్రికా ఖండముకూడ యీమా

సామ్రాజ్యవాదులను ఇంకను మనకనుకూలకర్తలనుగా మనము వశీకరణము చేసికొనగలమనియే మన మింకను భ్రమపడి నమ్ముచున్నాము. వారిని ఎట్లయినను మంచిమాట చేసికొని వారితో సమాధానపడవలెనని, మన ఉన్నతాదర్శములనుండి మనము దిగివచ్చి మన మహోత్కృష్ట లక్ష్యములు గొంతెమ్మకోరికలని మనలో మనమే లజ్జించి మన కార్యదీక్షను కొంతవరకు తగ్గించుచున్నాము.

ఇది యిట్లుండగా, భారతదేశములోనే బ్రిటిష్ సామ్రాజ్యాధికార ప్రభావము తగ్గుచున్నది. ఈ సామ్రాజ్యాధికార ప్రభావమువల్లనే మన దేశములోని ఆర్థిక సమస్యలకు మోక్షమార్గ మేర్పడజాలదు. మన దారిద్ర్యము తొలగిపోజాలదు. ఈ దారిద్ర్యముకూడ ఈ సామ్రాజ్యాధికార ధూర్వహణమువల్లనే కలిగినది. నిరంకుశమైన ప్రత్యేకించినదే యీ ప్రభుత్వాధికారమునకు నిత్యకృత్యము. బాధాకరమైన పౌరస్వాతంత్ర్యమును, వ్యక్తిస్వాతంత్ర్యమును లేకుండ చేయుటయే యీ ప్రభుత్వ ధర్మము. ప్రభుత్వమునకు ప్రజలయందు నమ్మకము లేనందున ప్రచ్ఛన్నులైన గూఢచారులవల్లను, ప్రజలలో అంతఃకలహములను పురికొల్పెడి కలహకారణములవల్లను తత్సంబంధ పరివారములతోను వీరు ప్రభుత్వమును సాగించుచుందురు. ఈ ప్రభుత్వాధికారవర్గములోని వివిధశాఖాధికారులు ప్రజలను సక్రమముగా సమాధానపరుపజాలక అసమర్థులై ప్రజలను పీడించి హింసించుచు, ఒక ప్రభుత్వాధికారశాఖవారు మరొకఅధికారశాఖవారిని కొనియాడుకొను పరస్పర స్తోత్రపాఠములతో తమప్రతిష్ఠను కాపాడుకొనుచుందురు. సహేతుకముగా ధర్మాధర్మ నిర్ణయములను చేయుటకు అంగీకరింపజాలరు. హేతువాద ప్రయోగములకు బదులుగా పోలీసులలాఠీప్రయోగములనే వారుచేయుదురు. సోల్జరుల తుపాకి మొనకట్టిన సంగీలనే ముఖ్యముగా ప్రయోగించెదరు. ప్రభుత్వాదాయవ్యయములలో పద్దు మొత్తములను మంజూరు చేయునప్పుడుకూడ వాదతర్కములు చేయువారిని నోరు మూయించి అన్నింటికిని వారే పెద్దరికము వహించి యథేచ్ఛముగా వ్యవహరించెదరు. మన ప్రభువులు తాము సంపాదించిన సామ్రాజ్యమును ఎంతటి కాంక్షతో ఎంతటి లోభత్వముతో కాపాడుకొనుచున్నారో, ఎట్టివంటి హేయమగు నిర్ణయములకైనను పూనుకొనుచున్నారో గమనించినయెడల అత్యంతాశ్చర్య విషాదములు కలుగును. కాని, వీరికి బానిసలై నిలచిన మన దేశీయులు బ్రిటిష్ ప్రజలయందు వహించెడి అభిమానముకన్న బ్రిటిష్ సామ్రాజ్యతత్వముపై ఎక్కువ గాఢముగా ప్రేమించి అభిమానించుచున్నారు. ఈ దుర్నయములందు దేశీయసేవకులు బ్రిటిష్ వారికన్న మిన్నలై వర్తించుచున్నారు. జాతీయోద్యమమును ప్రజోద్రేకమును చూచినప్పుడు వీరికి భయముకలుగును. ఈ జాతీయోద్యమమునకు రంగస్థలమైన కాంగ్రెసుసభ కూడ వీరికి భయంకరముగా కన్పించుచున్నది. వారి కీభయభ్రాంతివల్ల మతిస్థిమితము చెడినది. అందువల్ల ఈ నిరంకుశాధికారులకు ఏ కోరికలుకలుగునో ఆకోరికలే వారి దృఢాభిప్రాయములగుచున్నవి. ఆ దృఢాభిప్రాయములే వారి స్థిరసిద్ధాంతములుగా మారుచున్నవి. వానినే వారు తమహామీలుగా ప్రకటించుచున్నారు. ఆహామీలు అమలు జరుగుటవల్లనే బ్రిటిష్ అధికార మీ దేశములో సాగగలదని చెప్పుచున్నారు. అందువల్లనే వారికి ఏమాత్రము అనుమానము కలిగినను, న్యాయాన్యాయ విచారణ లేకుండ మనుష్యులను జైళ్లలో నిర్బంధించుచున్నారు. లేదా నిర్బంధప్రవాసములలో నుంచుచున్నారు. మానవ మనస్తత్వశాస్త్ర విచారణయందు నాకు కొంత అభిరుచి కలదు. అందువల్ల యీ నిరంకుశాధికారులు ఏవిధముగా బుద్ధిహీనమైన నీచాతినీచమగు పనులకు పాల్పడుచున్నారో ఏవిధముగా వారి ప్రతిష్ఠాగౌరవమును వమ్ముచేసికొని అధఃపతితులగుచున్నారో నాకీ సందర్భములవల్ల విదితమగుచున్నది.

ఇటీవలి అసెంబ్లీసభావ్యవహారనివేదికలను నేను చదివితిని. 10 సం॥ల క్రిందటనుండిన అసెంబ్లీ సమావేశములయందెట్టి సంతృప్తి సమాధానములు కన్పించుచుండెనో, ఇటీవలి అసెంబ్లీ సమావేశములయందెట్టి అసంతృప్తి, ఆవేదన కన్పించుచున్నదో నేను గమనించితిని.

తిలక్ స్వరాజ్యఫండునకు నేను పెక్కుసంవత్సరములు కార్యదర్శిగా వ్యవహరించియుంటిని. ఆ తిలక్ స్వరాజ్యనిధినిగూర్చి తూలనాడుచు, కొన్ని కుతర్కవాదములు చేయబడెను. ప్రభుత్వదూషణములకు నే నలవాటుపడియున్నప్పటికిని, మన కత్యంతగౌరవపాత్రుడైన మన నాయకుడగు రాజేంద్రబాబునుగూర్చి నిందారోపణలు చేయబడినప్పుడు నే నాశ్చర్యపడితిని. బీహారుభూకంపనిధి వినియోగమునుగూర్చి వారు నిరసనవాక్యములను పల్కియుండిరి. బీహారు భూకంపము జరిగినతర్వాత మరొక ప్రాంతమున భూకంపము సంభవించెను. ఈ రెండవ భూకంపమువల్ల బాధితులైనవారికి సేవాసహాయములను చేయువిషయములో గవర్నమెంటువారు అమలుపరచిన కట్టుదిట్టములను, విధినిషేధములనుగూర్చి ఆక్షేపించుచు వ్రాసిన పత్రికలకన్నింటికిని జరిమానాలు విధింపబడెను. ఆ పత్రికలు అణచివేయబడెను. గవర్నమెంటువారి శరీరము అతిసుకుమారమైనది. వారి శరీరమునకు రవ్వంత నొప్పికలిగినను వారు సహింపజాలరు. అది దుర్బలావస్థ. వారు అసమర్థులైన కొలందియు ఎక్కువ ముక్కోపులై వర్తించుచుందురు. వారి కప్రియమైన దేదియు నితరులు పలుకకూడదు. కాని, వారుమాత్రము యుక్తాయుక్త విచారణలేకుండ ఇతరులను నిరాక్షేపణగా నిందించవచ్చును.

ఈ దేశములో బ్రిటిష్‌వారు ప్రత్యక్షముగా అమలుజరిపెడి దుర్నయములకన్న వారి వివేకభ్రష్టసంపాతమే నాకు ప్రధానాంశముగా కన్పించుచుండును. దానిని గమనించుటవల్ల యీ దేశములో ప్రజ్వలించుచున్న యుద్యమాంతరార్థము మనకు బోధపడగలదు. మన ప్రభువులయందు ఫాసిజంతత్వము క్రమేణ వృద్ధియగుచున్నది. సామ్రాజ్యాభిమానతత్వము ఫాసిజం తత్వమునకు సన్నిహితమై యున్నదని

మరింత ప్రజ్వరిల్లగలదు. మనదేశ ప్రభుత్వవ్యవహారములలో ఫాసిజం తత్వమే ఇటీవల వర్తించుచున్నది. ఆ దేరీతిగా వర్తించుచున్నదో నేనిచట విస్తరింపబూనను. గత కొలది సంవత్సరములలోను మనమనుభవించిన కష్టపరంపరలను మన మింతలో మరువజాలము. ఇటీవల అమలు జరిగియుండిన ఘోర నిర్బంధవిధానముల్ల కొందరు క్రుంగి కంగి లొంగిపోయి యుండవచ్చును. కాని, తదితరులు చెక్కుచెదరని యుక్కుగుండ్లవలె గడిచేరి, ఈ భారత జాతీయావమానమును రూపుమట్టించుటకు ఇతోధిక స్థిరసంకల్పులైరి.

పౌరస్వాతంత్ర్యవిరోధము

భారతదేశములో పౌరస్వాతంత్ర్యములేకుండ ప్రజలను అస్వహాయులనుగా జేయుచున్నారు. ఈ విషయము చాల దారుణమైనది. దీనినిగూర్చి ప్రత్యేకించి ప్రస్తావింపవలసియున్నది. క్రిమినలు లా సవరణ చట్టమును, తత్తుల్యశాసనములను అమలుపరచి తనఅధికారమును పాలించెడి ప్రభుత్వము అంతరించవలెనేగాని అమలులో నుండుటకు తగదు. పత్రికలు సాగకుండ ప్రజాభిప్రాయ ప్రకటనలచేయ నిరోధించి అణచివేసెడి ప్రభుత్వము అంతరించవలెనేగాని అమలులో నుండదగదు. వందలాదిగ దేశములో వెలసిన ప్రజాసంస్థలను నిషేధించెడి ప్రభుత్వము, న్యాయాన్యాయ విచారణచేయకుండ చెరసాలలో ప్రజలను నిర్బంధించెడి ప్రభుత్వము అంతరించవలెనేగాని అమలులో నుండదగదు. ఇటువంటి దారుణములను కొన్నాళ్ళను సహింపజాలము. అవి దుర్భరములు. అట్లయ్యును అట్టి చర్యలను హర్షించి అట్టిపనులకు చేయూతనొసంగుటకు మన దేశీయులే పూనుకొనుచున్నారు. అట్టి ప్రభుత్వచర్యలను గర్హింపక, హర్షింపక గోడమీది పిల్లివలె నుండి అట్టి విషయములను చర్చించునప్పుడు పోటునీటుగ తటస్థముగా నుండుట యొక వింత విద్యగా మనవారిలో కొందరు సాధకము చేయుచున్నారు. అట్టిచర్యలకు చేయూతనిచ్చెడివారికిని, నావంటి వారికిని సమానాంగీకారభావమెందైన నుండగలదా? భారతదేశ స్వాతంత్ర్యోద్యమమునకు దోహదకరులైనవారందరును కాంగ్రెసులో చేరవచ్చునని ఆహ్వానించుచున్నాము. సామ్రాజ్యాహంకారమునకు ప్రత్యక్ష విరుద్ధమైన విశుద్ధప్రజాస్వాతంత్ర్యమునే మనము కోరుచున్నాము. కాని, సామ్రాజ్యాహంకారాభిమానులై దారుణప్రజాపీడనమునకు చేయూతనొసంగుచు పౌర స్వాతంత్ర్య నిర్మూలనమునందు బ్రిటిష్ వారికి బాసటలై నిలచినవారికిమాత్రము కాంగ్రెసులో ప్రవేశించుటకు అర్హతగాని అవకాశముగాని లేదు. వారును మేమును భిన్న కక్షలలోని వారము.

సుభాష చంద్రబోస్‌గారి అరెస్టు

గవర్నమెంటువారి అధికార మీదేశములో ఏరీతిగా చలాయింపబడుచున్నదో బుజువుచేయుటకు ఇప్పుడిప్పుడే జరిగిన విషయ మొకటి ఉదాహరణముగ నున్నది. మనకు ప్రియతముడైన సహచరుడగు సుభాషచంద్రబోసుగారి విషయములో జారీచేయబడిన పర్యవసానమును గమనించిన చాలును. ఆయన యెడల గవర్నమెంటువారు చేసిన నిందారోపణ ఎంతహాస్యాస్పదములో మనకు తెలియును. అట్టినిందలు నిజమని అంగీకరించినను, ఆయన విషయములో హద్దు మేరలేకుండ వారు విధించుచున్న శిక్ష ఎంత మాత్రమును సహింపదగినది కాదు.

తిరిగి మాతృదేశమునకు వచ్చుట యుక్తమాయని ఆయన నా సలహా కోరియుండెను. నా కిమియుము తోచలేదు. తిర్గి రావలసినదని ఆయనకు నేను సలహా యిచ్చుట సులభవిషయము కాదు. అందువల్ల ఆయనకు కారాగారమే ప్రాప్తించగలదు. ఆయన దేహారోగ్యము కారాగారవాసమువల్ల చెడిపోయినది. అట్టిస్థితిలో ఆయన చిత్తస్వాస్థ్యముకూడ లేకుండ తిరిగి మరొక క్రొత్తబాధ సహింపవలసినదని నేను కోరగలనా? అందువల్ల ఇప్పుడిప్పుడే మాతృదేశమునకు మరలిరావలదనియు మరికొంతకాలము ఆగవలసినదనియు నేను కొంచెము వెనుకముందు ఆలోచించి సలహా నిచ్చితిని. కాని, యీసలహా యిచ్చినందుకు నాకే కష్టముగా నుండెను. నాస్నేహితులు కొందరితో సంప్రతించి, మరొకటి సలహాను భిన్నముగా మరల వీలైనంత త్వరలో స్వదేశమునకు రావలసినదని వ్రాసితిని. నాలేఖ వారికి చేరక పూర్వమే ఆయన బయలుదేరెను

రాజకీయ దురంతకుల యుద్యమము

ఈ సందర్భములో మనమొక పెద్దవిషయమును గమనించవలసి యున్నది. ఈ దేశములో దురంత విప్లవోద్యమమొకటి చెలరేగుచున్నదను భయమును చూపించి దేశములోని రాజకీయోద్యమములను పెక్కింటిని గవర్నమెంటువారు అణచివేయుచున్నారు. రమ్యమైన బెంగాలీ ప్రతిభను అణచివేయుచున్నారు. వారికి కాలుచేతులను కట్టివేయుటయేగాక, వారి ధీశక్తినికూడ అణచివేయుచున్నారు. ప్రజలలో పరిపక్వమైన సంకల్పబలము ఏర్పడనప్పుడు విప్లవోద్యమములు చెలరేగుచుండును. ప్రజాప్రాతినిధ్య ప్రభుత్వమునకు సక్రమముగా ఏర్పడియుండనప్పుడు ప్రజాప్రభుత్వశాసనముల నతిక్రమించి శాసనబద్ధముగా నూతనసంస్కారముల నుపక్రమింపవలెనని వాదించెడి పరాశ్రయులగువారివాదనకూడ సంస్కార పరిపక్వము లేని యుద్యమమై మతిచెడిన వార్ధక్యప్రలాపము వంటిదే యగును. ఈ రెండును సంస్కార పరిపక్వములేనివే యగును. కాని మనదేశములో జాతీయప్రబోధము అపరిపక్వదశను దాటినది. ఇదివరలో రాజకీయ దురంతముల నుపక్రమించిన వారందరును తమ సిద్ధాంతములు నిరర్థకములని గ్రహించి అట్టిదారిని మానుకొనిరి. కాంగ్రెసు సభ దౌర్జన్య రహిత సిద్ధాంతమునుగూర్చి బోధించి దేశములోని యువకుల నందరిని కాంగ్రెసు సంకల్పించిన సాత్వికోద్యమములోనికి ఆక

క్షించినది. ఈ రాజకీయ దురంత విప్లవోద్యమము ఈవరకే పూర్తిగా అంతరించియుండెడిది. కాని, గవర్నమెంటువారు తమ తీవ్రప్రతీకారముల వల్ల, అసహాయులైనవారి రోషావేశమును రెట్టించుచున్నారు. మిద్నపూరులోను, బెంగాలులోను, తదితర ప్రాంతములలోను అవలంబింపబడిన కఠినచర్యలను బుద్ధిపూర్వకముగా సాగించెడి ప్రభుత్వము తనకుతానే శిక్షను విధించుకొనవలసినదై యున్నది. అటువంటి దారుణ కఠినచర్యలే సరిహద్దు రాష్ట్రములలోను అమలు జరుపబడెను. కాని అచట విప్లవోద్యమము కలదనుటకు కించిత్తయినను ఆధారము లేదు. కోట్లకొలది ప్రజలకు హితుడై పూజ్యుడై జనవరేణ్యుడైన అబ్దుల్ గఫూరుఖానుగారు నేటికిని చెరసాలలో పడియున్నారు. వేర్వేరుసాకులను, సమాధానములను చెప్పవచ్చును. కాని మూలకారణ మేమనగా, మన పరిపాలకులయందు ఫాసిజం తత్వము ఎక్కువగా వృద్ధియగుచున్నది

ఆత్మపరిశోధన

ఇదంతయు ఒకపక్షమువారి విషయము. ఇక మనసంగతి ఏమిటి? మనలో మనకు ఐకమత్యములేదు. మన సహచరులయందే చిల్లరతగాదాలు పెర్గుచున్నవి. వీనివల్ల మనప్రధానసంకల్పమును మనము మరచిపోవుచున్నాము. మనము జనసామాన్య హృదయమును ఆకర్షించుట మానివేసితిమి. వారి యభిమానోత్సాహమే మన స్వాతంత్ర్యోద్యమమునకు ప్రాణాధారము. వారిసాహచర్యము మనకు లేనియెడల మన కాంగ్రెసుసంస్థ నిర్వీర్యమై నామమాత్రావశిష్ట మగును. ప్రధాన విషయములనే ప్రసక్తముగా ఆలోచింపలేము. ఈ సంగతిని మనము మరచి చిల్లరవిషయములకై తగాదా పడుచుండుటవల్లనే మనము నేలవిడిచి సాముచేసినవార మగుచున్నాము.

ప్రతియుద్యమమునకును ఆటుపోటు లుండును. మధ్యమధ్య అంతరాయములును అపజయములును ఏయుద్యమమునకైనను తప్పవు. అట్టి అపజయములును పరాభవములును కలిగినప్పుడు ప్రజలు నిస్పృహ చెందుచుందురు. వారి నిరుత్సాహము పోగొట్టి వారికి మరల ధైర్యమును పురికొల్పవలసియుండును. అట్టిది పలుమారు ఆవశ్యకమగును. కాని ఇటీవల జరిగిన విషయముల కన్నింటికిని పైజెప్పిన సమాధానము చాలదు.

సత్యాగ్రహోద్యమ విఘాత హేతువులు

ఇదివరలో మనము ప్రత్యక్షముగా జనాంగబలముతో ప్రభుత్వమును ప్రతిఘటించియుండినప్పుడు ప్రజలే మనకు మూలబలముగా నుండిరి. నాయకులుమాత్రము విద్యాధికులైన సాధారణ స్థితిపరులలో నుండివచ్చిరి. అప్పటిపరిస్థితులలో మరొకగత్యంతరము లేకుండెను. ఈ ధనవంతులును, విద్యాధికులును అటుయిటు కాని మధ్యతరగతులలోనివారు. ఈ మధ్యస్థ తరగతి యెట్టిదో నిరూపించుటకు వీలులేనిది. వీరిలో అగ్రస్థానము వహించెడివారు కొందరు బ్రిటిష్ సామ్రాజ్యాభిమానులు. వీరిలో క్రిందిమెట్టువారు ఆస్తివసతులను గోల్పోయి దుర్భరార్థికదైన్యమునకు లోనై స్థితి చెడియున్నవారు. వీరిలోనుండియే రాజకీయోద్యమములకుగాని, విప్లవోద్యమములకుగాని ప్రబోధప్రచారకులు బయలుదేరుచుందురు. కాని పైమెట్టువారునుగాక, దిగువమెట్టువారునుగాక నడుమంతరముగా నుండెడి సామాన్యసంపన్నులు కొందరుకలరు. వీరిలో కొందరికి సామ్రాజ్యాభిమానులైన ఉద్ధతులతోను, క్రిందిమెట్టులోనున్న స్థితిచెడిన సంస్కారులతోను సంబంధబాంధవ్యములుండును. ఇటువంటి మధ్యతరగతివారు నాయకత్వము వహించునప్పుడు వారికి ఆస్తివసతుల మీదను, దేశసేవయందును ఆసక్తియుండును. వారి [illegible] మీదను, చుట్టములమీదను ప్రీతి కలదన్నట్లుగానుండును. వారి ఆస్తులను జప్తుచేయగానే వారిసంకల్పబలము సన్నగిల్లును. ఉద్యమములోనుండి వెనుకంజవేయుదురు. నాయకత్వము వదలుకొనెదరు.

కాని, యిటువంటి పరిస్థితులలోనుండియే జాతీయ విప్లవమునకు నాయకులు బయలుదేరుచుందురు. మన దేశములోని యుద్యమమునందు మహోన్నతులవలె ముందు నడచినవారందరును ఇట్టి సామాన్యకుటుంబములలో నుండియే ఉద్భవించిరి.

కాని, మన యుద్యమతత్త్వమునుబట్టి యీ నాయకులు బంధింపబడినతోడనే వెనుక నడచుచున్న చిల్లరజనులందరును విసిగి వేసారి తమ వెనుకటి స్తబ్ధత్వమునే మరల నవలంబించిరి. మనయుద్యమము విజృంభించినప్పుడు గవర్నమెంటువారు ఆస్తులను జప్తుచేసిరి. పైకమును సర్కారుదాఖలు చేసిరి. ఈ విధముగా జనులను చెదరగొట్టి చెదరగొట్టగల్గిరి.

సామాన్యజన ప్రాబల్యము

ఇట్టి చిక్కును తొలగించుట ఎట్లు? సామాన్య కుటుంబములలోనివారే మనకు నాయకులుగా రావలెను. అది తప్పదు. కాని, వీరు జన సామాన్య హృదయమునే గమనించి వారివల్లనే యుత్సాహపూరితులు కావలెను.

కాంగ్రెసుసభ జనసామాన్యాకర్షకమైన సంస్థగా నుండిన చాలదు. ఇది జనసామాన్యసంస్థగానే యుండవలెను. అప్పుడే అది ప్రజాసామాన్యమున కుపకరించును. ప్రస్తుతము మనదేశములో సామాన్య కుటుంబములలోనివారికి జనసామాన్యముతో సన్నిహిత సన్నివేశము లేదు. సామాన్య మాధ్యమిక కుటుంబములోనివారి యూహాపోహలనుబట్టియే మనము జాతీయాభిప్రాయములను నిర్ణయించుచున్నాము. అది తగదు. ప్రజాభిప్రాయమనగా సర్వజనసామాన్యాభిప్రాయముగా, నిర్వచింపబడవలెను. హిందూ మహమ్మదీయసమస్య లనెడి తగాదాలు కూడ సామాన్యస్థితిపరులకు సంబంధించిన తగాదాలేకాని, యీ ద్వేష వైషమ్యములు జనసామాన్యమునకు అర్థములేనివి.

గత ౧౫ సం. ల నుండియు జరిగిన సందర్భవిశేషములను బట్టి జనసామాన్యమునకు సంబంధించిన ఆర్థికసమస్యలనేకము పొడచూపినవి. దేశములోని ఆర్థికపరిస్థితులు తారుమారగుటవల్ల వారి కనేక క్రొత్త చిక్కులు ఇటీవల సంభవించినవి. వీని నన్నింటిని తొలగించవలసియున్నదనెడి సంకల్పము వారిలో కలిగినది. కాని వారి కష్టనిష్ఠురములను వెల్లడించుటకు కాంగ్రెసుసభలో వారికి తావులేకపోయినది.

౧౯౩౦ సం॥ లో పరిస్థితులు యీ రీతిగా లేవు. ౧౯౩౦ సంవత్సరానంతరము కాంగ్రెసుసభకును సర్వజనసామాన్యమునకును అన్యోన్యాశ్రయ సంబంధము అంగాంగిన్యాయముగా ఏర్పడెను. జనసామాన్యాభీష్టములకు కాంగ్రెసు సంస్థ సభారంగమైయుండెను. కాని, జనసామాన్యముయొక్క వాంఛితములు సుస్థిరములై, వారిసంకల్పోద్దేశములకు నామరూపములు ఏర్పడగానే కాంగ్రెసు సభలోనికి వారిని వెనుకటివలె ఆహ్వానించుటకు తదితరులు సంసిద్ధులగుటలేదు. ఈవిధముగా కాంగ్రెసు సభలోని ప్రముఖులకును జనసామాన్యమునకును పరస్పరానురాగసంబంధము తెగిపోయినది. సంబంధము వీడిపోవుట శోచనీయమే. కాని ఇది మనపురోభివృద్ధికి అక్కరకు రాగలదు. ప్రాతసంబంధము విచ్ఛిత్తియైనను, నూతనబాంధవ్యమునకు తగిన కట్టుదిట్టములను క్రొత్తపద్ధతుల ననుసరించి చేయవచ్చును. తద్ద్వారా, కాంగ్రెసుసభలోనే జనసామాన్యమున కొక నూతనస్థానోదయము కలుగవలెను. ౧౯౩౦ సంవత్సరమునందు ప్రజాబాహుళ్యమునకంతకును మధ్యరకపు సామాన్యసంపన్నులును విద్యాసంస్కారులును నాయకత్వమువహించి వారి తరపు ప్రతినిధులైయుండిరి. ఇప్పటికిని యీ నడుమంతరపు తరగతిలో చేరిన క్రిందిమెట్టువారికింకను జనసామాన్యముతో సన్నిహిత సంబంధ మేర్పడియేయున్నది. మొత్తము మీద యీనడుమంతరపు తరగతివారికిని జనసామాన్యమునకును అన్యోన్యాశ్రయము వెనుకటి యంతగా లేదనియే చెప్పవచ్చును.

ప్రజాబాహుళ్యముతో మనకు సంపర్కము సన్నివేశము లేకపోవుటకు కాంగ్రెసుసభయొక్క కట్టుదిట్టములుకూడ కొంతవరకు హేతుభూతములైయున్నవి.

౧౫ సం॥ల క్రిందట యీ సభాంగ నిర్మాణములో సమూలమైన మార్పులు కొన్ని చేయబడెను. అందువల్ల అధికసంఖ్యాకులైన మెంబర్లు కాంగ్రెసులో చేరిరి. జాతీయోద్యమమునకు కాంగ్రెసుసభ అప్పుడు దివ్యముగా పనిచేసెను. కాంగ్రెసుసభను నడిపించిన పెద్దలందరును ముఖ్యముగా సంఘములోని నడుమంతరపు తరగతిలో నివారుగాను, బస్తీనివాసులుగాను వుండిరి. అయినప్పటికిని కాంగ్రెసు సందేశము పల్లెపల్లెకును ఇంటింటికిని అప్పుడు వ్యాపించెను. భారతీయ స్వాతంత్ర్యసమస్యలను గ్రామస్థులుకూడ శ్రద్ధాసక్తులతో చర్చించిరి.

అట్టి పల్లెకాపురందరును మన కాంగ్రెసుపక్షాభిమానులై ప్రవర్తించుటవల్ల వారి యండవలన మన కాంగ్రెసు మరింత బలవత్తరమై ప్రతిభావంతమై పనిచేయగల్గెను. కాంగ్రెసుసభకు ప్రజాదరణమే ప్రాణాధారము. గవర్నమెంటువారి కఠిన నిర్బంధవిధానము వల్ల మనకు పల్లెకాపులతో సంబంధము తెగిపోయినది. అంతేకాదు. మరొక సందర్భముకూడ ఏర్పడినది. స్వరూపనిర్ణయములేని అరచేతి వైకుంఠములను వారికి మనమువ్వాను చూపించి ఆకర్షింపగల్గితిమి. కాని, మన మాటలయందు నమ్మకమిప్పుడు వారికి పోయినది. దేశములోని ఆర్థిక మాంద్యమువల్ల ప్రజాబాహుళ్యమునకు క్రొత్త ఆర్థికసమస్యలేర్పడుచున్నవి. అవియే వారినిప్పు డెక్కువగా బాధించుచున్నవి. సాం ఆర్థిక బాధానివారణమునకు మనము నిర్ధారణముగా ఇదమిత్థమని తరణోపాయములను వారికి చూపజాలకయున్నాము. కనుక, వారికిని మనకును ప్రత్యక్ష సమావేశము లేకపోవుటయేగాక, చిత్తవృత్తిలో కూడ వారికిని మనకును అంతర మేర్పడుచున్నది.


నడిమంతరపు తరగతిలోని సామాన్య సంపన్నులకును ప్రజాబాహుళ్యమునకును ఇప్పుడు లంకె తెగిపోయినది. ఈ నూతన పరిస్థితులకు తగినట్లుగా మన కాంగ్రెసుసభయొక్క నియమ నిబంధనలనుకూడ మనమింకను సంస్కరించలేదు. కాంగ్రెసుపక్ష వ్యవహారములన్నియు జనసామాన్య ప్రసక్తిలేకుండ నేల విడిచి సాము చేయుచున్నవి. గాలిలో మేడలు కట్టినట్లుగా, ఏవో కొన్ని కాంగ్రెసుకమిటీలు తమలో తాము సంప్రతించుకొనుచు మబ్బులలో కుర్చుండి పనిచేయుచున్నవి. ఈ కాంగ్రెసుకమిటీలన్నియు కాంగ్రెసుసభాపూర్వప్రతిష్ఠాగౌరవముతోనే వ్యవహారములను చాలవరకు సాగింపగల్గుచున్నవి. కాని, జనబాహుళ్యముతో సన్నివేశ సంబంధము పోయినది. కాంగ్రెసు పేరుతో వీరందరును అధికారములను చలాయించుచున్నారు. వీరిలో వీరు పెత్తనములకై తగవులాడుచున్నారు. నీచాతినీచములైన మాయోపాయములకు కూడ పాల్పడుచున్నారు. ఉన్నతాదర్శములు మటుమాయమైనవి. వానిస్థానే సమయోచితోపాయములను వక్రకుతంత్రములను కాంగ్రెసువారు ఇప్పుడు అవలంబించుచున్నారు. ఈ విపరీత పరిస్థితులను పరిమార్చుటకు కాంగ్రెసుసభానియమములు సర్వసమర్థములుగాలేవు. ఉచ్చనీచములను పాటింపని పదిమంది కాంగ్రెసులోచేరి తమ యిష్టానుసారముగా దానిని నడిపించి తాము తలచినరీతిని తల్క్రిందుచేయుటకు వీలుగా యీ సభాంగ నిర్మాణమిప్పు డేర్పడియున్నది. ఇటువంటి చాణక్యతంత్రమునుండి కాంగ్రెసుసభను రక్షింపవలసినయెడల, జనసామాన్యమునకీ మహాసభలో బాహుళ్యమైన పలుకుబడియును ప్రాతినిధ్యమును ఏర్పడవలెను. అట్టి ప్రజాబాహుళ్య ప్రసక్తి ప్రయోజనమే యీ మహాసభ కిప్పుడు కావలసియున్నది.



౯. శ్రీ ప్రకాశ, ఆహ్వానసంఘాధ్యక్షుడు



౧౦. సంపూర్ణానంద, స్వచ్ఛందసేవాదళాధినేత



౧౧. స్వచ్ఛందసేవాదళము (పురుషులు) సంపూర్ణానంద, దళాధినేత



౧౨. స్వచ్ఛందసేవాదళము (స్త్రీలు) శ్రీమతి సోఫియా సోంజి, దళాధినేత్రి

కాంగ్రెసు సభావిధాన సంస్కరణము కావలెను

కాంగ్రెసుసభా నియమములను సంస్కరించవలెనని క్రిందటి సంవత్సరమే యొక ప్రయత్నము చేయబడెను. కాని ఆప్రయత్న మెంతవరకు కీడైనదో నిర్ణయించుటకు నేను సమర్థుడను కాను. ఈమార్పులవల్ల బహుశః కాంగ్రెసుసభ తన వ్యవహారములను సులభముగా సమర్థముగా నిర్వహింపనేర్చును. కాని కాంగ్రెసు జనసత్త్వములో పుష్టిగా నుండినయెడలనే యీ వ్యవహారాధికారవర్గ మంతయును అక్కరకు రాగలదు. అట్టి జనసత్త్వము కాంగ్రెసుకు కలుగవలసిన యెడల ప్రజాబాహుళ్యాదరణమువల్లనే కలుగవలెను. ప్రస్తుత కాంగ్రెసుసభాధికారవర్గపద్ధతివల్ల కాంగ్రెసు ప్రతినిధులు ప్రజలపేరిట అధికారము వహించుచున్నారేగాని, ప్రజలకు నిజమైన పలుకుబడి ప్రత్యక్షముగా కాంగ్రెసులో లేనేలేదు. గ్రామవాసులతోను పల్లె కాపులతోను సంబంధ ముండవలెననుచున్నారేగాని అట్టి సంబంధప్రమేయమును వారికి యీసభావ్యవహారములలో కలుగజేయుట లేనేలేదు.

సామ్రాజ్యావేశమును నిర్మూలించవలెను

కాబట్టి మన మిప్పుడు ముఖ్యముగా ఆలోచించవలసిన విషయమేదనగా:— సామ్రాజ్యాధికార తత్త్వమునకు విముఖులైనవారి నందరిని యే మార్గమునకు తీసికొనివచ్చు టెట్లు? సంపూర్ణ స్వాతంత్ర్యము నభిలషించెడి నడుమంతరపు సామాన్యసంపన్నులను విద్యాధికులను, ప్రజాబాహుళ్యముతో కలిసి ఏకముఖముగా వ్యవహరించునట్లు చేయు టెట్లు? సంఘములోని అన్ని తెగలవారలను సమష్టిగా ఏకీభవించుటకు ప్రయత్నములు చేయవలెనని ఇదివరలో ప్రగల్భములు మాత్రమే పల్కుచుండిరి. నాకు తెలిసినంతలో, శ్రీమంతులకును స్వల్పస్థితిపరులైన మధ్యతరగతివారికిని మాత్రము కొంత దోస్తి ఏర్పడినది. కాని జనసామాన్యమును వారు విడనాడివేసిరి. పై చెప్పిన హెచ్చుతరగతివారును మధ్యతరగతివారును ఏకమై క్రింది తరగతి వారిని తృణీకరించిరి. అది కాంగ్రెసుసంప్రదాయవిరుద్ధము. ఇట్టిస్థితిని కాంగ్రెసు హర్షించే యెడల, ఇది అఖిలభారత జాతీయసభ కాజాలదు. జనసామాన్యమునకు ద్రోహము చేసినదగును. సామ్రాజ్యాహంకారమును నీళ్లు నమలకుండ ధిక్కరించునట్టి సర్వతోముఖ జాతీయైకమత్యమే ముఖ్యముగాకావలెను. కాబట్టి అట్టి సంఘీభావబలము కార్మికకర్షక జనసామాన్యమువల్లనే కాంగ్రెసు శక్తిని లభింపగలదు.

నేనింతవరకు అంతర్జాతీయోద్యమములను మన జాతీయోద్యమమునకును ముడిపెట్టి యూరోపుటికనిగల సమానాంతర్గత తత్త్వమును విపులముగా చర్చించియుంటిని. సద్యః మనల నిప్పుడు బాధించుచున్న ప్రస్తుతాంశములను ముచ్చటించనే లేదు. ఇందువల్ల మీకు కొంత విసుగు పుట్టియుండవచ్చును. కాని, ఆధునిక ప్రపంచములోని నూతన ధర్మసంచలనమందు భారతదేశమునకు గల సంబంధ మెట్టిదో సత్యముగా గ్రహించుటవల్లనే మనరాజకీయసమస్యలను మనము సక్రమముగా పరిష్కరించుకొనగల్గుదుమని నేనుగట్టిగానమ్మియున్నాను. ధనాఢ్యసామ్రాజ్యప్రాబల్యమునుగూర్చిన అఖిలప్రపంచ ధర్మసమస్యయే మనలనుకూడ బాధించుచున్నది. ఇట్టి విశ్వరూప సందర్శనము మనకు లేకుండ ఏవిషయమునకాని పూర్వాపర సందర్భ సమన్వయము లేకుండ ఆలోచించేయెడల మనబుద్ధి పెడత్రోవలబట్టును. అర్థము పెడర్థమగును. ప్రపంచమునంత నొక్కమారు పరికించిచూచినయెడల, ప్రచండశక్తులు పరస్పరము పెనగులాడుకొనుచున్నవని తెలియగలదు. సంగ్రామగర్జనములు ప్రపంచమంతటను వినిపించుచున్నవి. కారుమబ్బులు క్రమ్ముకొని వచ్చుచున్నవి. యుద్ధ విలయ మెప్పుడు వచ్చునో చెప్పజాలము.

పరాధీన జాతులవారు స్వేచ్ఛాస్వాతంత్ర్యములకై తగవులాడుచున్నారు. పాట్లుపడుచున్నారు. పీడితులైనవారు పీడాకరులను తేరిపారజూచుచున్నారు. స్వాతంత్ర్యమును సమానస్వామ్యములను తమ కొసంగవలసినదిగా అడుగుచున్నారు. సామ్రాజ్యతృష్ణచే ఇటాలియనులు ఎబిసీనియను యోధులపై బాంబువర్షములను కురిపించుచున్నారు. సామ్రాజ్యతృష్ణచే జపానువారు ఉత్తర చైనాలోను మంగోలియాలోను తమ పటాలములతో దండెత్తుచున్నారు. సామ్రాజ్య తృష్ణచే బ్రిటిషువారు ఇతరజాతులకు శ్రీరంగనీతుల నుపదేశించి తాముమాత్రము భారతదేశములోను పశ్చిమోత్తర సరిహద్దులలోను యథాతథముగా తమ ఆటను సాగించుచునేయున్నారు. ఈమహాసంక్షోభమువల్ల తికమక లేని ఆర్థిక వ్యవహార సంప్రదాయ మొకటి ఆయా దేశములలో వర్తించుచున్నది. ఈ ఆర్థికసంప్రదాయమువల్లనే ప్రజాకల్లోలములు మరింత ప్రబలముగుచున్నవి. ఈ ప్రపంచ పరిణామములన్నింటియందును ఒకసర్వాంతర్వ్యాప్తమైన సమానధర్మసూత్రము మనకు కన్పించుటలేదా? కనుక, మనము ప్రపంచచరిత్రను తత్త్వజిజ్ఞాసతో పరిశీలింపనేర్చి మనవర్తమాన విషయముల నన్నింటిని, అంతరార్థములతో గ్రహించెదముగాక. అట్లు గ్రహింపగల్గినప్పుడే మనము యుగధర్మమును గ్రహించి తదనువర్తనులమై ముందంజవేయగల్గుదుము.

ఈ అధ్యక్షోపన్యాసములో సాధారణముగా కాంగ్రెసు అధ్యక్షులు ప్రస్తావించెడి విషయములనుగుఱించి నేను మాట్లాడుచున్నానని నాకు తెలియును. కాని, నాతత్త్వమేదో గ్రహించకుండ నాకు పెద్దరికము నీయరాదు. మనమనస్సులలో మనము నిష్కల్మషముగా నమ్మియున్న విషయములను మర్మము విప్పి పరస్పరము చెప్పుకొనవలసియున్నది. సాంఘిక సంస్కారవిషయములలోను, ఆర్థికసంప్రదాయముల విషయములోను నాఅభిమతము లెట్టివో చాలమందికి తెలిసియేయున్నవి. అయినప్పటికిని, నన్నే ప్రెసిడెంటుగా ఎన్నుకొనియుండిరి. అంతమాత్రముచేత మీరందరును

నాతో ఏకీభవించి నాసిద్ధాంతములనే స్వీకరించిరని నేను తలంపను. లేదా మీలో అధికసంఖ్యాకులైనను ఆమోదించుచున్నారని తలంపను. కాని నాయొక్క అభిప్రాయధోరణి దేశములో వ్యాపించుచున్నదనియు, దానినిగూడ తెలిసికొనుటకు మీరందరును కుతూహలాయత్తచిత్తులై యుందురనియు నేను తలంచుచున్నాను.

సాంఘికసమత్వవాదమే నా తారకమంత్రము

భారతదేశాభ్యుదయమునకు సంబంధించిన సమస్యల నన్నింటిని పరిష్కరింపగల తారకమంత్ర మొక్కటే కలదు. అదే "సోషలిజం" అనబడు సాంఘికసమత్వవాదము అని నాకు గట్టి నమ్మకము కలదు. "ఆత్మవత్సర్వ భూతాని" యన్నట్లుగా నేను సర్వమానవసమహితత్వమనెడి అద్వైత వేదాంతధోరణిలోను జీవకారుణ్యభావములోను యీ సాంఘికసమత్వమను మాటను ప్రయోగించుటలేదు. సశాస్త్రీయ నిర్వచనార్థములోను, ఆర్థికశాస్త్రధోరణిలోను యీసాంఘిక సమత్వమను పదమును నేను వాడుచున్నాను. ఇది సంఘమునకు వర్తించెడి ఆర్థిక సంప్రదాయమాత్రము మాత్రమేకాదు. ఇది మానవజీవిత పరమార్థమును బోధించెడి వేదాంతతత్వమనికూడ నా నమ్మకము. అది నాకు నచ్చినది. భారతదేశములోని దుర్భర దారిద్ర్యమునకును, నిర్వ్యాపారత్వమునకును, భారతజాతియొక్క పారతంత్ర్యమునకును, అధఃపతనమునకును సాంఘికసమత్వ సిద్ధాంతము తప్ప మరొక తారణోపాయము నాకు కన్పించుటలేదు. ఈ భవబంధముల కన్నింటికిని అదొక్కటే మోక్షమార్గము. దీనిని అనుష్ఠించుటకు, మన రాజ్యాంగధర్మములే పూర్తిగా మారవలెను. మనసంఘములోని సంప్రదాయములన్నియు తారుమారు కావలెను. స్వదేశసంస్థానములు, జమీందారీలు కూడ తల్లక్రిందులు కావలెను. దీని యర్థమేమనగా, స్వంత ఆస్తియనునది ఉండదు. ఉన్నప్పటికిని ఒక మితప్రమాణమునకు లోబడియుండును. కొలదివర్తకులుమాత్రమే లాభములు గడించి లక్షాధీశ్వరులగుటకు వీలులేదు. సహకారపద్ధతి ననుసరించి అందరును కలిసి పాటుపడవలెను. ఇట్టిపద్ధతి అమలులోనికి రావలసిన యెడల మన పూర్వజన్మవాసనలన్నియు, మన వంశపరంపరానుగతమైన అభ్యాసములన్నియు, అభిప్రాయధోరణులన్నియు మారిపోవలెను.

మన కోరికలు మన జీవితాభిలాషలు పూర్తిగా క్రొత్తమార్గము ననుసరింపవలెను. కేవలము క్రొత్త ధర్మప్రతిష్ఠాపన జరుగవలెను.

ఈ నాగరకతాసంప్రదాయములన్నియు అంతరించవలెను. లక్షాధికారుల చేతులలోనున్న అధికార ప్రాబల్యమే ఇప్పుడు అమలులోనున్నది. ఇది నాశనము కావలెను. ఇటువంటి నూతనయుగధర్మమెట్లు వర్తించునో గ్రహింపదలంచినయెడల, సోవియటు రష్యా ప్రభుత్వముయొక్క పద్ధతులను గమనింపదగును. ఆదేశములో జరిగిన కొన్ని విషయములు నాకు కూడ యిష్టములేదు. అవి నాకు సంతాపకరములైన విషయములే యగును. కాని, ఘోరప్రజాపీడనము ప్రబలియున్న యీ రాక్షసయుగములో అచట మాత్రము లోకకల్యాణార్థమైన నూతన ధర్మవికాసము జరుగుచున్నదనియే నా విశ్వాసము. మన యనంతరతరములవారికి మంచి రోజులు రానున్న యెడల, సోవియటు రష్యావల్లనే రావలెను. ఇంతలో కొత్త ప్రళయమువచ్చి ప్రపంచము నంతను మ్రుంచివేయనియెడల, ఈ నూతన సాంఘిక సమత్వతత్వము ప్రపంచమంతటను వ్యాపించి పరదేశములగూడ ప్రబలి, సామ్రాజ్యప్రాబల్య ప్రేరితములైన యుద్ధము లిక తుదముట్టగలవు.

కాని, యీ నూతన ధర్మతత్వమెన్నటి కీదేశములో పాదుకొనునో నాకు తెలియదు. కాని ఆయాదేశములవారి సహజ సందర్భానుగుణముగా యీ తత్వము వారిలో వ్యాపించు చుండును. ఈ తత్వము ఒక్కొక్క దేశములో ఒక్కొక్క ఆకారమును దాల్చుచుండును. కాని ప్రపంచములో యీ సాంఘిక సమత్వతత్వము నవలంబించిన జాతులన్నియు ఏకమై సహోదర భావముతో శాంతిసమాధానములతో మెలంగసేర్చును. ఈ సంక్షోభములోనుండి యీ మహా మథనములోనుండి శాశ్వతశాంతిప్రదమైన అమృతత్వము లభించును.

కాంగ్రెసుసభ సాంఘికవాదుల పీఠము కావలెను

కాబట్టి నాయభిమతానుసారముగా యీ సాంఘిక సమత్వమనునది కేవలమొక ఆర్థికసిద్ధాంతముకాదు. అదియొక నూతనధర్మసిద్ధాంతమని సంపూర్ణవిశ్వాసముతో నిండు హృదయముతో నమ్మియున్నాను. పరాక్రాంతమైన భారతదేశమునుచూచి నేను సహింపజాలను. కనుక జాతీయవాదినై నేను భారతదేశ సంపూర్ణస్వాతంత్ర్యమునకై కృషిచేయుచున్నాను. అట్టి సంపూర్ణ స్వాతంత్ర్యమువల్లనే మన దేశములో సాంఘిక సమత్వమేర్పడ గలదను నమ్మకముతోకూడ యీ సంపూర్ణ స్వాతంత్ర్య సంసిద్ధికై కృషిచేయుచున్నాను. కాబట్టి కాంగ్రెసు మహాసభకూడ సాంఘికవాదుల పీఠమై వెలయవలెననియు, ఇట్టి ధర్మప్రతిష్ఠాపనకై పాటుపడుచున్న ప్రపంచములోని తదితరజాతులవారితో మన కాంగ్రెసుసభకూడ చేతులుకలిపి పనిచేయవలెననియు నేను కోరుచున్నాను. కాని, ప్రస్తుతము ఏర్పడియున్న కాంగ్రెసువాదులందరును నాతో పూర్తిగా ఏకీభవించుటకియ్యకొనరని నాకు తెలియును. మనది జాతీయస్వాతంత్ర్యోద్యమసంస్థ. జాతీయ స్వాతంత్ర్య సంపాదనకొరకు మాత్రమే యీ కాంగ్రెసువాదులు నాతోకలిసి పనిచేయబూనుకొనెదరు. కేవలము స్వరాజ్యము సంపాదించుటయే కాంగ్రెసుయొక్క పరమావధియని నిర్వచించినప్పటికి ఈ రాజకీయస్వాతంత్ర్యమువల్ల బాగుపడెడి వారెవరో కొలదిమంది మాత్రమే యుండగలరు. అందువల్లనే మనము జనసామాన్య క్షేమాభ్యుదయములనుగూర్చి ప్రస్తావించుచుందుము. కాని, మనలో చాలమంది తమకు స్థిరముగా ఏర్పడియున్న హక్కుభుక్తములనువిడనాడుటకు వెనుకాడుచుందురు. కాంగ్రెసుసభ జాతీయాస్వాతంత్ర్యముకొర

పాటుపడవలసియున్నదని వారువాదించెదరేగాని జనసామాన్య క్షేమమునకై స్వార్థత్యాగము చేయనియ్యకొనరు. అట్టి స్వలాభాపేక్షాపరులే చాలమంది జాతీయవాదులమను పేరుతో గుమిగూడి మనరాజకీయ స్వాతంత్ర్యసమరములో మన కెదురొడ్డుటకు సంసిద్ధముగనున్నారు.

సాంఘికవాదము ప్రబలము కావలెనని నేను కోరుచున్నప్పటికిని కాంగ్రెస్‌మహాసభను నేనిందుకై నిర్బంధించుటకు పూనుకొనను. అట్టినిర్బంధమువల్ల సంపూర్ణ స్వాతంత్ర్యమునకై మనము సల్పుచున్న పోరాటమునకే విఘాతముకలుగును. తనలోమనకు చిక్కు లేర్పడును. నాసాంఘికసమత్వసిద్ధాంతము నంగీకరింపనట్టివారితో కూడ నేను చేతులుకలిపి పూర్ణస్వరాజ్యముకొరకుమాత్రమే వారితో పాటుపడెదను. వివిధసిద్ధాంతములను నమ్మియుండినను దేశస్వాతంత్ర్యము నభిలషించెడివారందరును కాంగ్రెసుసభలోచేరి ఇంతకాలము నుండియు ఏకముఖముగా పనిచేయుచునేయున్నారు. అట్టి భిన్నాభిరుచులకు ఇకముందుకూడ కాంగ్రెసుసభలో ఐకమత్యావకాశ ముండవలెను.

ఖద్దరు - గ్రామపరిశ్రమలు. వీనిప్రయోజన మెంతవరకు?

కాంగ్రెసుయొక్క ప్రస్తుత భావధోరణికిని యీ సాంఘిక సమత్వ సూత్రమునకును ఏరీతిగా పొత్తు కలియగలదు? అట్టి సమన్వయము సాధ్యమగునని నాకు తోచదు. దేశములో ఫ్యాక్టరీలను కార్ఖానాలను విరివిగా పెరుగుటవల్లనే ప్రజలకు దుర్భిక్షము తొలగి సుభిక్షము కలుగగలదని నేను నమ్ముచున్నాను. అట్లయ్యును యిదివరలో నేను రాట్నముతోను చేమగ్గములతోను ఖద్దరువస్త్రములు తయారు చేయబడుటకు మనసార తోడ్పడి పనిచేసితిని. ఇకముందుకూడ తోడ్పడెదను. గ్రామపరిశ్రమలలో ఖద్దరుపరిశ్రమకు ప్రాధాన్యము కలదు. మన ప్రస్తుతార్థిక పరిస్థితులలో గ్రామపరిశ్రమలు ముఖ్యముగా ప్రోత్సహింపబడవలసినవే యగును. అట్టి చేతిపనులను అభిమానించి ప్రోత్సహించుటవల్ల మనకు సాంఘికముగా, రాజకీయముగా, ఆర్థికముగా అనేకలాభములు చేకూరగలవు. అట్టి పరిశ్రమోద్ధరణ ఫలితములను గమనించువారి కిది విదితము కాగలదు. కాని స్వరాజ్యము లభించేవరకును ఇవన్నియు తాత్కాలిక సాధకోపాయములుగానే నేను భావించుచున్నాను. మన జీవితతాపత్రయముల కన్నింటికిని యిదియే పరమహంసక్రియయనియు, సర్వబాధానివారిణియనియు నమ్మజాలను. ఈ తాత్కాలికసంధ్యాకాలపరిమితి చాల పెద్దదిగానే యుండగలదు. భారతదేశమువంటిదేశములో యంత్రాగారములు విజృంభించినప్పటికిని వ్యవసాయదారులకును పల్లెకాపులకును ఉపవృత్తులుగా యీచేతిపను లెప్పటికిని స్థిరముగా అక్కరకురావచ్చును. నేనుకూడ గ్రామపరిశ్రమోద్ధరణకై తోడ్పడగలను. కాని యంత్రబలమును, యంత్రాగారవ్యాప్తిని పూర్తిగా ఖండించునట్టియు, సాంఘిక సమత్వము పనికిరాదని వాదించునట్టియు కొందరు కాంగ్రెసు వాదులవలె నేను గ్రామపరిశ్రమోద్ధరణావశ్యకతను పరిగణించుటలేదు. వారికిని నాకును క్రియలో భేదము లేదుగాని సంకల్పములో వ్యత్యాసము కలదు.

హరిజనోద్ధరణ

హరిజనోద్ధరణసమస్యను అన్వయించుకొనుటలోకూడ సంకల్పార్థములు భేదించుచున్నవి. సాంఘిక సమత్వవాదికి హరిజనోద్ధరణావశ్యకత తేటతెల్లమే. ఎందువల్లననగా, సంఘమందు న్యూనతాధిక్యములుగాని, పరస్పరపీడనముగాని యుండకూడదు. ఆర్థికదృష్టితో చూచేయెడల వారు భూవసతులులేని చిల్లరజనులుగా నిరాధారులై యున్నారు. వీరికి అర్థబలము కలిగినయెడల, వీరు స్థితి పరులైన యెడల సంఘములో వీరికి గౌరవమర్యాదలును సమానప్రతిపత్తియును ఆయాచితముగానే లభింపగలవు. కులాచారసంప్రదాయములే మారిపోగలవు.

నూతనరాజ్యాంగవిధానము భారతీయుల కవమానము

అందరి మనస్సులలోను ఇప్పుడు తాండవమాడుచున్న నూతన రాజ్యాంగవిధానమునుగూర్చి యిక ముచ్చటింపదలంచితిని. ఈనూత్న రాజ్యాంగ విధాన విషయములో బ్రిటిష్ పార్లమెంటువారి ధోరణిని గూర్చి మీరు వినగోరుచున్నారు. వెనుకటి కాంగ్రెసు సమావేశము జరిగిన యనంతరము ఈ క్రొత్త యిండియాయాక్టు శాసింపబడినది. అప్పుడే దీని స్వభావలక్షణములన్నియు శ్వేతపత్రముఖములో కన్పించియుండెను. ఈ రాజ్యాంగవిధానమును నాపూర్వీకుడైన కాంగ్రెసుసభాధ్యక్షుడే స్తుతకల్యపరీక్ష చేసెను. అంతకన్న ఎక్కువ విమర్శ నేను చేయజాలను. అప్పట్లో సూచింపబడియుండినరాజ్యాంగ విధానమును కాంగ్రెసు సభవారు నిరాకరించియే యుండిరి. ఆ శ్వేతపత్ర ప్రణాళిక కంటెను ఇప్పుడు శాసింపబడిన యీ యిండియాయాక్టు మరింత అధ్వాన్నముగా నున్నది. మనలో అతి జాగ్రతగా మృదువుగా మాట్లాడువారును, మితవాదులునుకూడ యీ సంస్కరణములను పూర్తిగా ఖండించియున్నారు. శ్వేతపత్రమునే మనమిదివరలో గర్హించియుంటిమి. మన దాస్యశృంఖలములను మరింత గట్టిగా బిగించి పేదజనులను మరింత నిరుపేదలనుగాజేసి ప్రజలను పీల్చి పిప్పిజేయుటకేర్పడిన యీ రాజ్యాంగ చట్టమును మనము ఏమి చేయవలెను? ఈ చట్టములోని నియమ నిబంధనలను సరకుగొనక మరచియుండెదముగాక! కాని, ప్రజాభీష్టముల నన్నింటిని తృణీకరించి మన మొఱలనన్నింటిని పెడచెవినిడి మనలను అవమానపరచియుండిరను విషయమునైనను మనము మరువగలమా? మన నోరు మూయించి మనపై క్రూర నిర్బంధశాసనముల నమలుపరచి సాధారణ పౌర స్వాతంత్ర్యముకూడ మనకు లేకుండజేసి మనలను నిత్యవిధిగా అణగద్రొక్కుచున్నారను విషయము నైనను మరచి యుండగలమా?

ఈ రీతిగా వారు మనల సనమానింతురు, మనకు స్వారాజ్య పట్టాభి షేకము చేసినను ఆ కిరీటమును మనము కాలితో తన్ని వేయమా ! మన ఆత్మగౌరవమునకును జాతీయప్రతిష్ఠాగౌరవమునకును భంగము వాటిల్లి నట్టెట్టి శాసనములను వారు ప్రసాదించినను మనము కాలదన్ని నేలరాచి వేయకయుందుమా ! అట్టితరి మనమీ నూత్న రాజ్యాంగ చట్టమునేమి చేయవలెను ?

కానినత్యమును స్థిరపరచు శాసనములను మనము తాత్కాలికముగ లోంగియున్నాము. అర్థిసెన్సులు మున్నగు నిరోధములను మనము తలవంచియున్నాము. కాని ఇట్టి నిరోధమునకు ఎదురు తిరిగి సంపూర్ణ స్వాతంత్ర్యమును పొందు హక్కుకూడ ఈ నిరోధ విధాన సహాసమునందు గర్భితమై యున్నదని చెప్పగలను.

నూతన సంస్కరణములను రాజ్యాంగశాస్త్రజ్ఞులు పరిశీలించి ఖండించి యున్నారు. రాజ్యాంగనిర్మాణచట్టములు కేవలము శాస్త్ర విచారణకు తగినవని తలపరాదు. ప్రజలకును ప్రభుత్వాధికారమునకును గల పరస్పర సంబంధమును నిర్ణయించునదే నిజముగ రాజ్యాంగ నిర్మాణమని శాస్త్రవేత్తయగు ఫర్డినాండ్ లాసెలీగారు వ్రాసి యున్నారు. ఈ నూతన సంస్కరణ శాసనము ఆమోదింపబడిన పిమ్మట కూడ ప్రభుత్వమువారు తమ అధికారములను ఏవిధముగ చలాయించుచున్నారో మనము చూచుచున్నాము. మనల నమ్మించు తియ్యనిమాటలు ప్రమాణములుకావు. పార్లమెంటువారు ఆమోదించిన శాసనమే ప్రమాణము. ప్రజలశక్తి, బలమును ఆధారముగ గైకొని ఈ సంస్కరణములను ప్రతిఘటించుటకు తగుచర్య తీసికొనవలెను. ఈ సంస్కరణములను సంపూర్ణముగ ప్రతిఘటించి వాటిని ధ్వంసమొనర్చుటకై నిరంతరముగ కృషిసలుపుటకన్న వేరుమార్గము లేదు.

నూతనసంస్కరణములు - కాంగ్రెసుధర్మము

మన ఉద్దేశ్యము సఫలముకావలెనని అవలంబింపవలసిన కార్యవిధానము గూర్చి ఆలోచించెదము.

నేను ఐరోపాఖండమునుండి తిరిగివచ్చినది మొదలు కార్యసంఘ సభ్యులతో ఈవిషయమై దీర్ఘసంభాషణలు జరిపితిని. ఈ సంస్కరణములను నిరాకరింపవలెననియు, శక్తికొలది ప్రతిఘటింపవలెననియు, అందరు అంగీకరించు చున్నారు. కాని కార్యవిధాన వివరములవిషయమున ఏకాభిప్రాయము కుదరకున్నయది. ఇంత కాలము మనము కావలసినపని చేసితిమి; ఇకముందుకూడ యిదేవిధముగ సమష్టి బాధ్యతవహించి ధర్మములను నిర్వహింపగలమనియే నమ్ముచున్నాము. కాని దృక్పథమునందు భేదములున్నను విషయమును గుర్తెరుగకున్న చిక్కులేర్పడవచ్చును. ఈ సమస్యవిషయము కార్యసంఘమువారు యెట్టినిర్ణయమును గావింపగలరో నేనెరుగను. నేను ఊహింపజాలను. కావున నేను నావ్యక్తిగత అభిప్రాయములను మాత్రమే ఈసందర్భమున తెలుపగలను. కాంగ్రెసు సభవారు ఈనా అభిప్రాయములను యెంతవరకు అంగీకరించెదరో నేను చెప్పజాలను, నేను ప్రకటింపనున్న భావములను కార్యసంఘ సభ్యులలో పలువురు అంగీకరింపజాలకున్నారని స్పష్టపరచుట నావిధియై యున్నది. ఈవిషయమున ఏకాభిప్రాయము లేకున్నను కార్యసంఘసభ్యులందరును కలిసి పనిచేయవలయుననియే నిశ్చయించుకొని యున్నాము. ఈ భేదములు స్వల్పమైనవనియు, ముఖ్యాంశములయందు ఏకాభిప్రాయ మున్నదనియు ప్రకటించు చున్నాము. ప్రజాప్రతినిధి సంస్థయగు కార్యసంఘమునకు యింతకన్న యితరమార్గము లేదు.

ఎన్నికలయందు పోటీచేయవలయును

కావున ఈపరిస్థితులలో నూతన రాష్ట్రీయసభలు జరుగనున్న యెన్నికలయందు పోటీచేయుట అవసరముగనున్నది. రాజకీయ, ఆర్థిక, సమస్యలవిషయమున కాంగ్రెసు ఆశయములను వివరించుచు ఒక యెన్నికల ప్రణాళికను తయారుచేసి ప్రజాప్రతినిధి సభనిర్మాణము ప్రధానసమస్యగ ప్రకటించి మనము ఈ యెన్నికలయందు పోటీచేయవలెను. యుక్తవయస్కులకు ఓటిచ్చుహక్కును ఇచ్చి వారిచే యెన్నుకొనబడిన ప్రజాప్రతినిధులమండలి ద్వారా మన రాజకీయ సాంఘిక సమస్యలు పరిష్కారమగునని నాకు సంపూర్ణవిశ్వాసమున్నది. యెక్కువ తక్కువ ఒక విప్లవమువంటి గొప్ప ప్రబోధము యేర్పడితేకాని యిట్టి ప్రతినిధిమండలి సమావేశమగుటకు అనుకూలమగు పరిస్థితులు యేర్పడవు. కాగితములయందు వ్రాయబడు రాజ్యాంగ నిర్మాణములు నిష్ప్రయోజనములు. అధికారము ప్రభుత్వమునకును ప్రజలకును గల పరస్పర సంబంధములను నిర్ణయించునప్పుడు భారతప్రజల నిర్ణయములు ప్రభుత్వమునకు ప్రమాణములుగ నుండవలయును. అట్టి పరిణామము యెన్నడు యేర్పడునో నేను చెప్పజాలను. కాని ప్రపంచమునం దెచ్చట చూచినను తీవ్రమగు ప్రబోధము కనబడుచున్నది. నిస్తబ్ధత భారతదేశమునందుగాని, మరి యేయితర భూభాగములందుగాని యెడములేదు. కావున త్వరలోనే మనము ఈ సమస్యను (ప్రతినిధి మండల స్థాపనసమస్య) పరిష్కరింపవలసిన అవసరము ఉదయింపవచ్చును. నూతనసంస్కరణములవల్లను, నూతన శాసనసభలవల్లను మన లక్ష్యమగు ప్రజాప్రతినిధిమండలి యేర్పడదు. కాని మన ఈ కోరికను యెల్లప్పుడు దృష్టియందుంచుకొనవలెను. ఈ విషయమున మన ఆశయమును ప్రపంచమున కంతకును ప్రకటించు చుండవలెను.

బ్రిటిష్ ప్రభుత్వముతో సంధిచేసికొనుట

ప్రజలకు స్వాతంత్ర్యహక్కును కలుగజేయు రాజ్యాంగనిర్మాణమును తయారుచేయుటకు ప్రజాప్రతినిధి మండలికన్న యితరముగ

సాధనము మరియొకటిలేదు. ఇట్టి మండలి యేర్పడినచో, యిందలి సభ్యులు భారతరాజ్యాంగ నిర్మాణమును గురించి బ్రిటిష్ ప్రభుత్వము వారితో ఒడంబడికను గావించుకొనుటకు రాయబారములు నంపవచ్చును. యిట్టి సమావేశమునకు మనము ముందుగ ఆలోచన లేకుండ హాజరగుట అవివేకము. అన్ని విషయములను గురించి సమగ్రముగ చర్చనలుపు రాజ్యాంగనిర్మాణమును గురించి మన ప్రతినిధులు నిశ్చయములను గావింపవలెను. ఇట్టి ప్రతినిధిమండలిని సమావేశపరచుటకు సంబంధించిన వివరములవిషయమై యిప్పుడే మనము ఆలోచింపవలసిన అవసరములేదు. కాని మన ఆదర్శములను స్పష్టముగ నిర్ణయించి సమగ్రమగువిధమున వాటిని ప్రజాప్రతినిధిమండలివారికి సమర్పించుట అవి సఫలముగావలెనని పట్టుదలతో కృషిసలుపుట కాంగ్రెసుసభవారి కర్తవ్యమైయున్నది.

కాంగ్రెస్సుప్రచారము

ఈ యెన్నికలయందు పోటీసలుపుటకు మరియొక ముఖ్యకారణమున్నది. లక్షలకొలది ఓటర్లకును, ఓటింగు అర్హతలులేని కోట్లకొలది ప్రజలకును కాంగ్రెసు సందేశములను ప్రతిధ్వనింపచేయుటకు ఈ యెన్నికలు మనకు అవకాశము నొసగును. మన కార్యక్రమమును విధానమును స్పష్టపరచి సామాన్యప్రజల కష్టసుఖములను విశదపరచి ప్రజలను, ప్రజాసామాన్యమును ఆణగద్రొక్కుచున్న సాంఘిక ఆర్థిక పరిస్థితులను తొలగించుటకై కాంగ్రెసువారు పనిచేయుదురని ప్రకటింపవలెను. కాంగ్రెసు సందేశము కాంగ్రెసు విజ్ఞప్తి కేవలము ఓటర్లకుమాత్రమే అందచేసినచాలదు. ఓటర్లు కానివారు కోట్లకొలది యున్నారనియు సాంఘికముగ వారు అతి హీనస్థితి యందున్నారనియు విదేశీయుల దౌర్జన్యము నకు వారే అధికముగ గురియగుచున్నారనియు మనము గుర్తెరుగవలయును. యెన్నికలసమయములందు అధికారవర్గమువారు భీకరమును కలుగజేసికొనుటను మనము చూచియున్నాము. ప్రజాస్వాతంత్ర్య ఆశయములకు ప్రతికూలురైన ధనికులనుగూడ మనము ఈ యెన్నికల సందర్భమున యెదుర్కొనవలసి యుండును. కాని ఈ ప్రభుత్వము వారుగాని, ఈ ధనికులుగాని మనబలమును మనలను విరోధింప జాలరు. గోడమీదపిల్లి చందమున నుండు వ్యక్తులను సంస్థలను మన వైపునకు త్రిప్పుకొనవలయునను ఉద్దేశ్యముతో మనము యెప్పుడు మన విధానమును కార్యక్రమమును చులకన చేయుదుమో అప్పుడే మన ప్రతిష్ఠకును బలమునకును అవాంతరము యేర్పడునని గుర్తెరుగవలెను. తాత్కాలిక లాభములకు ఆశపడి మన ఉన్నతాదర్శములవిషయమున యేమాత్రము మనపట్టుదలసడలించునో ఆనాడే మనము త్రిశంకునివలె భూతలమునకుగాని, స్వర్గమునకుగాని చేరక ఏకాకులమయ్యెదము. ఈ విధమున పతనము చెందినందులకు కనికరము చూపువారుకూడ యుండరు. కావున కాంగ్రెసు నిర్మాణము ప్రమాణముగ గైకొని నిష్కర్షగ నిలచియుంటే యింతకుముందు భారతజాతి సలిపిన స్వాతంత్ర్యసంగ్రామమును ప్రతిఘటించినవారితోను బ్రిటిష్ సామ్రాజ్యమునకు తోడ్పడుచున్నవారితోను యెంతమాత్రము రాజీపడకుండుట సరియగు మార్గమని గ్రహింపవలయును.

అధికారస్వీకరణము

ఎన్నికలలో మనము విజయముగాంచిన పిమ్మట యేమి చేయవలయును? అధికార పదవులను అంగీకరించుటయా? అంగీకరింపకుండుటయా? ఇది అప్రధానమగు ప్రశ్నయని చెప్పవచ్చును. కాని ఈ ప్రశ్నయందు కాంగ్రెసు ఆదర్శములకు సంబంధించిన ముఖ్యసమస్యలు గర్భితమైయున్నవి. ఈ విషయమున గావింపబడు నిర్ణయముపై కాంగ్రెసుభావివిధానము ఆధారపడియుండును, ఈ విషయమున వివిధపక్షములవారు భిన్నభిన్నమగు దృక్పథములను ప్రకటించుచున్నారు. భారతస్వాతంత్ర్యసమస్య కూడ ఈ సమస్యా పరిష్కారణమునందే ఒకవిధముగ నిగూఢమై యున్నదని చెప్పవచ్చును. భారతదేశపు రాజ్యాంగనిర్మాణమును ఆమూలాగ్రముగ మార్చి వేయుటయా లేక బ్రిటిష్ సామ్రాజ్యపు ఆవరణను ఈ చిద్రమగు సంస్కరణముల ననుసరించి పనిచేయుట అను ప్రశ్నగూడ ఈ సమస్య యందే యిమిడియున్నవి. 1920 వ సంవత్సరమున కాంగ్రెసు సభ్యుల యందు ఉదయించిన భిన్నభావములు ఆ సమయమున కాంగ్రెసుమహాసభవారు గావించిన నిర్ణయము మీకు స్మరణకు దెచ్చుచున్నాను. నిష్ప్రయోజనమైనట్టిదియు, దుష్టమైనదియు నగు రాజ్యాంగసంస్కరణముల వ్యామోహమును విడనాడవలయునని కాంగ్రెసు మహాసభవారు ఆ సంవత్సరమున చారిత్రాత్మకమగు నిర్ణయమును గావించిరి. ఇన్ని సంవత్సరములు ధైర్యసాహసములతో యెన్నియో బాధల ననుభవించి కొద్దిగనో గొప్పగనో మన ఆదర్శములు సఫలమైనపిమ్మట యిప్పుడు మరల ప్రస్తావించి ప్రయోజనములేని పురాతన పద్ధతులకే తిరుగ దలచుట అవివేకము. ఈ పదవీ స్వీకరణ సమస్యయందు నేను పైన వివరించిన సమస్యలన్నియు యిమిడియున్నవని గుర్తెరిగి ఈ విషయమై కాంగ్రెసుమహాసభవారు తమనిర్ణయమును గావింపవలయును. జాతీయజీవిత విధానమంతయు సంపూర్ణమగు విధానమున మారిపోవలెనని భారతదేశము కోరుచున్నది. తీవ్రమగు ప్రబోధమును కలుగజేయునట్టియు, విప్లవమునకు దారిచూపునట్టి నూతన సందేశములు ప్రపంచమును ఆందోళనపరచుచున్నవి యిట్టి మహాసమయమున మనము వెనుకకు తిరిగి నిర్వీర్యమగు పద్ధతుల ననుసరింప ఉద్దేశించుట తగిన కార్యమా యని ప్రశ్నించుచున్నాము. మనలో కొందరు స్వాతంత్ర్యసంగ్రామ విషయమున అలసటచెంది కొంత విశ్రాంతి కావలెనని ఆశపడవచ్చును. కాని అప్రతిహతమగు విధమున ఆర్థికపుటవసరములు ప్రజలను ముందుకు నెట్టుచున్నప్పుడు నిరుత్సాహులమైన మనలను ప్రజలు అనుకరింపరు. మన మిప్పుడు ఒక

మూల కూర్పునకలసి యుండును. ఈమహాప్రవాహపు కాటను గుర్తెరిగి యితరులు ముందుకువచ్చి ప్రజలు తమ లక్ష్యము చేరుటకు మార్గము చూపెదరు.

అధికారములేని ఉద్యోగము

నూతన సంస్కరణములు నిష్ప్రయోజనము లనియు, వాటిని నిరాకరింపవలయుననియు మనము తీర్మానము గావించియున్నాము. ఈ తీర్మానమునకు బద్ధులమై ఈ సంస్కరణములను ప్రతిఘటించుచు వాటిని ధ్వంసమొనర్చుటకై పట్టుదలతో పనిచేయుట మన ధర్మమై యున్నది. అట్లుగాక అధికార పదవులను మనము అంగీకరించుట స్వవచన విఘాతమగును. యిట్టి చర్య జాతీయగౌరవమునకు గాని ఆత్మగౌరవమునకు గాని అనుగుణ్యమైనది కాదు. యెంతమూసిపెట్టినను ఉద్యోగముల నంగీకరించుటచే ఈ మహాసామ్రాజ్యమును స్థిరపరచుటకై ఉపయోగింపబడుచున్న నిరోధసాధనములకు తోడ్పడినవారము అయ్యెదము. భారతప్రజలను కొల్లగొట్టుటయందు సామ్రాజ్యవాదులకు సహకార మొసగినవార మయ్యెదము. ప్రజల హక్కులను స్థాపించుటకై కాంగ్రెసు మంత్రులు ప్రయత్నింపవచ్చును. నిరోధవిధానమును ఆక్షేపింప వచ్చును. కాని ప్రయోజన మేమి? ప్రజలకు నిజమగు లాభము ను కలుగజేయుటకు ఈ సంస్కరణముల యందు మంత్రులకు అవకాశములేదు. పైపెచ్చు సామ్రాజ్యమునకు అంగముగ నున్న ఈ పరిపాలనమును నిర్వహించుటకును నిరంతరము లోటును చూపు ఆదాయవ్యయపట్టికలకును, కార్మికులను, కర్షకులను అణఁద్రొక్కు విషయములను మన కాంగ్రెసుమంత్రులు బాధ్యతవహింపవలసియుండును. ప్రజాప్రతినిధి సిద్ధాంతములు ప్రమాణములుగ పరిగణింపబడు దేశములలో అధికారములేని బాధ్యతను వహించుట అపాయకరము. మనకు యివ్వబడిన రాజ్యాంగనిర్మాణము ప్రజాయత్త పరిపాలనాసిద్ధాంతములకు అనుగుణ్యమైనది కాదు. యెన్నియో ప్రత్యేకపు సంరక్షణలు రిజర్వు అధికారములు నిర్ణయింపబడెను. మనప్రతిపక్షులు గావించిన కట్టుదిట్టములను అనుసరించి ఆర్థిక వ్యవహారములను అరుపుమండవలయును. నామమాత్రముకూడ అధికారము లేని యిట్టి బాధ్యతను వహించుట యెంత అపాయకరమో వేరుగ చెప్పుట అనవసరము. పరిపాలన విషయములందు ప్రజాప్రతినిధుల సహకారము వాంఛించుచున్నామని సామ్రాజ్యవాదులు చెప్పుచున్నారు. ఇది కేవలము మర్యాదమాట. వారు కోరినది సహకారము కాదు. వ్యక్తిస్వాతంత్ర్యమును సంపూర్ణముగ వదలుకొని వారికి లొంగిపోవలయుననియే వారి అభిప్రాయము. అధికారపదవులకు అంగీకరించువారు యిందులకు సిద్ధపడవలెను. ఈవిధమున ఆత్మగౌరవము విడనాడి అధికారపదవుల నంగీకరించుట వ్యక్తులకే అవమానకరము. భారతజాతికి యేకైకకేంద్రసంస్థయగు కాంగ్రెసు మహాసభ యిట్టి అధికారపదవులను అంగీకరించుట జాతీయజీవితపు పునాదులను పెకలించుట యగును. కాంగ్రెసు మహాసభ పూర్వ చరిత్రయం మరచినట్లు అగును.

దేశమునకు లాభముకూడ కలుగదు

ఆత్మగౌరవము మాట అటుండనిచ్చి సామాన్యవివక్షతతో ఈవిషయమై ఆలోచించిన అధికారపదవుల నంగీకరి దేశమునకు కొంచెమైనను లాభము కలుగ దని గ్రహింపవచ ఇండియాప్రభుత్వపు చట్టము అధమముగ నున్నది. నిజముగ చట్టమువల్ల ప్రజలకు ఎక్కువ అధికారము లభ్యమైనచో, చట్టమును ప్రతిఘటింప యత్నించుట తప్పగును. కాని అటు వంటిదేమియును లేదు. దాని ననుసరించు పెదల మనకు ల లుగ నున్న ఉన్నతాశయములు మరుగుపడును. తుచ్ఛమగు సమ మన దృష్టిని ఆకర్షించును. రాజీలతోను, సాంఘిక విభేదముల మనము కాలము గడుపవలసి యుండును. కాని త్వరలోనే మన తొలగిపోగలదు.

శాసనసభలలో కాంగ్రెసుపక్షపు సభ్యుల సంఖ్య అధి నున్నపుడే పదవీస్వీకరణసమస్య ఉదయించును. నిజముగ సభలలో కాంగ్రెసువారిసంఖ్య అధికముగ నున్న ప్రతిపక్షులను సులభముగ నిరోధింపవచ్చును. ఉద్యోగములవల్ల మనబలము అ కాజాలదు. మనకు ఇష్టము లేనిపనుల నెన్నిటినో మనము వలసి యుండును. అట్టి కార్యములకు బాధ్యత వహింపవలసినం మనబలమునకు అవాంతర మేర్పడును.

అట్లు కాక కాంగ్రెసుసభ్యుల సంఖ్య అల్పముగ నున ఉద్యోగస్వీకరణసమస్య ఉదయించదు. కాని మరికొన్ని లతో చేరినచో అధికసంఖ్యాకులమై, పదవులను అంగీకరింప అర్హత యేర్పడవచ్చును. మానవ స్వాతంత్ర్యమును సంరక్షించు మునను, ఆర్థికసమస్యలను పరిష్కరించువిషయమునను మనము ఆదర్శములకు కొరత యేర్పడనివిధమున ఇతరపక్షములవారితో పనిచేయుట తప్పు కాదు. కాని ఇతరుల సహకారముపై మన అ పదవులు ఆధారపడి యుండుటకన్న అపాయకర మగుస్థితి వే లేదు. ఇది కేవలము దుస్సాహసము.

మంత్రిపదవులను కాంగ్రెసువారు అంగీకరించెదరని ప ప్రకటించినచో ఎన్నికలయందు విజయము గాంచుటకు అనే కాశములు అధికముగ యేర్పడునని కొందరు చెప్పుచున్నారు. ఇట్టిప్రకటన గావించినచో అధికార వ్యామోహమునకు లో ఇతరపక్షములవారు కాంగ్రెసునందు చేరెదరు. కాని ఇట్ కాంగ్రెసునందు చేర్చుకొనుట ఉచితమా యనియు, ఇట్టివారు వల్ల కాంగ్రెసు బలము అధికమగునా యనియు ప్రశ్ని న్నాము. మంత్రిపదవులను అంగీకరించెదమని వాగ్దాన మొన

అధికారములేని ఉద్యోగము

నూతన సంస్కరణములు నిష్ప్రయోజనములనియు, వాటిని నిరాకరింపవలయుననియు మనము తీర్మానము గావించియున్నాము. ఈ తీర్మానమునకు బద్ధులమై ఈ సంస్కరణములను ప్రతిఘటించుటయు వాటిని ధ్వంసమొనర్చుటకై పట్టుదలతో పనిచేయుట మన ధర్మమై యున్నది. అట్లుగాక అధికార పదవులను మనము అంగీకరించుట స్వవచన విఘాతమగును. ఇట్టి చర్య జాతీయగౌరవమునకు గాని ఆత్మగౌరవమునకు గాని అనుగుణ్యమైనది కాదు. యెంతమాత్రమైనను ఉద్యోగముల నంగీకరించుటచే ఈ మహాసామ్రాజ్యమును స్థిరపరచుటకై ఉపయోగింపబడుచున్న నిరోధసాధనములకు తోడ్పడినవారము అయ్యెదము. భారతప్రజలను కొల్లగొట్టుటయందు సామ్రాజ్యవాదులకు సహకారమొసగినవార మయ్యెదము. ప్రజల హక్కులను స్థాపించుటకై కాంగ్రెసు మంత్రులు ప్రయత్నింపవచ్చును. నిరోధవిధానమును ఆక్షేపింప వచ్చును. కాని ప్రయోజన మేమి? ప్రజలకు నిజముగ లాభము కలుగజేయుటకు ఈ సంస్కరణముల యందు మంత్రులకు అవకాశము లేదు. పైనెచ్చు సామ్రాజ్యమునకు అంగముగ నున్న ఈ పరిపాలనము నిర్వహించుటకును నిరంతరము లోటును మాపు ఆదాయవ్యయపట్టికలకును, కార్మికులను, కర్షకులను అణగద్రొక్కు విషయములను మన కాంగ్రెసుమంత్రులు బాధ్యతవహింపవలసియుందురు. ప్రజాప్రతినిధి సిద్ధాంతములు ప్రమాణములుగ పరిగణింపబడు దేశములలో అధికారములేని బాధ్యతను వహించుట అపాయకరము. మనకు యివ్వబడిన రాజ్యాంగనిర్మాణము ప్రజాయత్త పరిపాలనాసిద్ధాంతములకు అనుగుణ్యమైనది కాదు. ఎన్నియో ప్రత్యేకపు సంరక్షణలు రిజర్వు అధికారములు నిర్ణయింపబడెను. మన ప్రతిపక్షులు గావించిన కట్టుదిట్టములను అనుసరించి ఆర్థిక వ్యవహారములను జరుపుచుండవలయును. నామమాత్రముకూడ అధికారము లేని యిట్టి బాధ్యతను వహించుట యెంత అపాయకరమో వేరుగ చెప్పుట అనవసరము. పరిపాలన విషయములందు ప్రజాప్రతినిధుల సహకారము వాంఛించుచున్నామని సామ్రాజ్యవాదులు చెప్పుచున్నారు. ఇది కేవలము మర్యాదమాట. వారు కోరినది సహకారము కాదు. వ్యక్తిస్వాతంత్ర్యము సంపూర్ణముగ వదలుకొని వారికి లొంగిపోవలయుననియే వారి అభిప్రాయము. అధికారపదవులకు అంగీకరించువారు యిందులకు సిద్ధపడవలెను. ఈవిధమున ఆత్మగౌరవమును విడనాడి అధికారపదవుల నంగీకరించుట వ్యక్తులకే అవమానకరము. భారతజాతికి యేకైకప్రతినిధిసంస్థయగు కాంగ్రెసు మహాసభ యిట్టి అధికారపదవులను అంగీకరించుట జాతీయతయొక్క పునాదులను

నమును నిర్ణయించుటయందును, కాంగ్రెసు మహాసభవారు సంపూర్ణ బాధ్యత వహించి పనిచేయవలసియుండును. కావున ఏకచ్ఛత్ర సర్వాధికారము గల పార్లమెంటరీబోర్డు వేరుగ నుండుట ఉచితము కాదు. శాసనసభలయందలి కాంగ్రెసుసభ్యుల ప్రవర్తనమును నిర్ణయించుబాధ్యత అధికారము కాంగ్రెసుకే ప్రాప్తిగ యుండవలెను. అంతేకాక అప్పుడప్పుడు కాంగ్రెసుసభ్యుల చర్యలను పరిశీలించుటకు తగు ఏర్పాటులను కావింపవలెను.

రాబోవు సంవత్సరము రాష్ట్రీయశాసనసభల ఎన్నికలు జరుగునను నమ్మకముతో ఇంతచర్చ జరుపవలసివచ్చినది. ఈ ఎన్నికలు ఇంకను ఆలస్యముగ జరుగవచ్చును. నూతన సంస్కరణములు అమలునకు వచ్చుటకు ఆలస్యము జరుగవచ్చును. ఈ వ్యవధికాలములో ప్రపంచమున ఎన్నియో మార్పులు కలుగవచ్చును. మనపాలకుల ఉద్దేశములను విధానములను తలక్రిందొనర్చుటకు యుద్ధభయము అన్నిదిక్కుల వ్యాపించియున్నది. కాని ఎట్టిపరిస్థితు లేర్పడినను వాటిని ఎదుర్కొని తగువిధమున ప్రవర్తించుటకు మనము సంసిద్ధులమై యుండవలెను. ఒక ప్రశ్న ఉదయించినప్పుడు కాంగ్రెసువారు ఆవిషయమున తాటస్థ్యము వహించినచో, దుష్టమగు ప్రోద్బలములకు కాంగ్రెసు లొంగిపోవలసివచ్చును.

ఫెడరలుప్రభుత్వ స్థాపనము

రాష్ట్రీయ శాసనసభలు త్వరలోనే స్థాపింపబడవచ్చును. కాని బ్రిటిష్‌సామ్రాజ్యమువారు మనపై విధించిన అసహ్యమగు రాజ్యాంగ నిర్మాణమునందలి రెండవభాగము అనగా ఫెడరలుప్రభుత్వ నిర్మాణము ఎప్పుడు అమలులోనికి వచ్చునో ఎవరును గట్టిగ చెప్పజాలరు. మనమట్టును మనము సర్వశక్తులతో ఫెడరలు ప్రభుత్వ స్థాపనమును ఎదిరించెదము. రాష్ట్రీయ ప్రభుత్వములయందు ప్రతిష్టంభనల నేర్పరుచుటకు నూతన రాజ్యాంగవిధానమును, ఫెడరల్ స్కీమను విధానమును ధ్వంసము చేయుటయే ముఖ్యోద్దేశమని గ్రహింపవలయును. ఫెడరేషనువిధానము భిన్నమైనచో, తత్తరంగములను రాష్ట్రీయ ప్రభుత్వముల నిర్మాణము కూడ భగ్నమగును.

అప్పుడు భారతీయులు తమ ఆశయములను సఫలపరచుకొనుటకు నూతన నిర్మాణమునకు గడంగవచ్చును. భారత సంస్థానాధీశులు నిరంకుశాధికారులై యుండవలయునను మాత్రము మాత్రము భారతీయులు ఏర్పరచుకొను నిర్మాణమునందు ఒక అంకముగ నుండదని మాత్రము చెప్పగలను. నిరంకుశాధికారములతో కూడిన ఈ సంస్థానములు ఎన్నడో అంతమొంది యుండవలెను. గొప్ప మార్పులు గలుగుచున్న ఈ ప్రపంచమున మన సంస్థానముల కెడము లేదు. నిరంకుశత్వమునకును, భూస్వామ్యవిధానమునకును భావికాలమున తావులేదు. అధికసంఖ్యాకులగు భారతప్రజలు స్వాతంత్ర్య విహీనులై యుండుటయును, భారతదేశము పరస్పర సంబంధములేని భాగములుగ విభజింపబడుటకును స్వతంత్ర భారతదేశము ఎంత మాత్రము అంగీకరింపజాలదు. ఆర్థిక సాంఘిక రాజకీయ విషయములందు మనము ఏయే హక్కులను కోరినచో, సంస్థానముల ప్రజలకు కూడ అట్టి హక్కు లుండవలయుననియే మనము పట్టుదల చూపుటధర్మము.

భారతదేశములో బ్రిటిష్‌ప్రభుత్వమువారు స్వాతంత్ర్యము నెట్లడంచుచుండిరో పైన చెప్పియుంటిని. సంస్థానములందు స్థితిగతు లింతకంటె అధ్వాన్నముగా నున్నవి. సామ్రాజ్యతత్త్వముగల బ్రిటిష్ వారి చెప్పుచేతలలో నీసంస్థానములవా రుండవలె నని మన మెరింగి యున్నను, మన సోదరులను మనదేశీయులే యడంచుచుండుట మనకు చాల కష్టము కలుగజేయక మానదు. సంస్థానాధిపతులును, వారిమంత్రులను ఫాసిస్టునాయకులపద్ధతి ననుసరించి మాట్లాడుచుండిరి. వారవలంబించినట్టి చర్య లవలంబించుచుండిరి. ఇటీవల కొన్ని సంవత్సరముల నుండియు వారు మతజాతీయాశయములకు తీవ్రమగు ప్రతికూలభావమును ప్రకటించుచున్నారు. అభివృద్ధిపొందినవని తలంపబడు సంస్థానములు కాంగ్రెసును నిషేధించుచున్నవి. మన జాతీయపతాకకు అవమానము కలిగించుచున్నవి. పత్రికల నణచుటకు నూత్న శాసనములు చేయుచున్నవి. వెనుకబడినట్టియు, అనాగరికమైనట్టియు సంస్థానములసంగతి యేమిచెప్పుదును?

సాంఘికనిర్ణయము


ఇండియాప్రభుత్వశాసనములో తీవ్రవివాదముల కాస్పదమైన మరియొకవిషయమునుగూర్చి విచారింపదగును. ఇది సాంఘికనిర్ణయమునకు సంబంధించినది. చాలమంది దానిని తీవ్రముగా ఖండించియున్నారు. అట్లుచేయుటయు తగియేయున్నది. దానివిషయమై అనుకూలముగా మాట్లాడువారు బహుస్వల్పము. నాస్వకీయాభిప్రాయము యితరుల యభిప్రాయముకంటె కొంచెముభిన్నము. ఈసంఘము మనకేమిచ్చుచున్నది, ఆసంఘము నుననేమిచ్చుచున్నది యనువిషయముతో నా కంతప్రమేయము లేదు. దానియందిమిడియున్న మూలాభిప్రాయమును నేను ఖండింపవలసియున్నది. మతము నాధారముచేసికొని భారతదేశమును ఈనిర్ణయము ఛిన్నాభిన్నముచేయుచున్నది. ప్రజాప్రతినిధిప్రభుత్వాభివృద్ధిని, ఆర్థికాభివృద్ధిని ఈ నిర్ణయము అరికట్టుచున్నది. సాంఘిక నిర్ణయమునకును, ప్రజాప్రతినిధి ప్రభుత్వమునకును పొంతనము కుదురనే కుదురదు. ప్రస్తుత స్థితిగతులలో, మనరాజకీయములు మధ్యరకపు ప్రజలచే నడుపబడుచున్నంతవరకు సాంఘికాభిమానములను సంపూర్ణముగా మనము లేకుండ చేయజాలము. కాని మనమహమ్మదీయ, సిక్కుమిత్రులకు అభిమానము చూపుట వేరువిషయము. అవశ్యదాయకమగు నీసిద్ధాంతమును అనేకయితర చిన్నసంఘములకు వర్తింపజేసి నియోజనా పద్ధతులలోను శాసనసభలలోను ప్రత్యేకత కల్పించుట వేరువిషయము. రెండవపద్ధతి చాల ఉపద్రవ కరమైనదికాదా?



౧. మోతీనగర సింహద్వారము



౨. మోతీనగరము (విమానమునుండి)



3. స్వదేశీ ప్రదర్శనశాల ప్రధానద్వారము



౪. స్వదేశీ ప్రదర్శనమునకు పోవుచున్న గాంధిదంపతులు

EDITED, PRINTED & PUBLISHED BY
K. NAGESWARA RAO,
AT ANDHRA PATRIKA PRESS,
No. 7, THAMBU CHETTY STREET, GEORGE TOWN, MADRAS.

లేవు. మన ప్రతిష్ఠాపనమునకును ప్రజలకును సన్నిహితభావమును కలుగజేసి గ్రామసంఘములలో ప్రజాప్రతినిధి ప్రభుత్వభావములు పెంపొందించుటకు మన ప్రస్తుత కాంగ్రెసు రాజ్యాంగవిధానము తోడ్పడుటలేదు. కమిటీలు పైసంఘములకు ప్రతినిధుల నెన్నుకొనుటకు సహాయకముగనుండును గాని పద్ధతులను నిర్ణయించుటలో పాల్గొనుటలేదు.

రష్యా దేశములో ప్రజాప్రతినిధిప్రభుత్వము

రష్యాకుగూర్చి వెబ్ అనువారు వ్రాసిన నూతనపుస్తకములో ఆదేశమునందలి స్థితిగతులు తెలుపబడినవి. సోవియట్ అంగ నిర్మాణమంతయు విశాలమును, వైవిధ్యవిశిష్టమును వను ప్రజాప్రతినిధి సూత్రములపై నెట్లాధారపడియున్నదో ఆగ్రంథమువలన తెలియగలదు. రష్యాదేశము పాశ్చాత్యదేశములయందలి ప్రజాప్రతినిధి ప్రభుత్వపద్ధతుల నవలంబించు చున్నదని తలంపబడుటలేదు. ఐనను యితరదేశములలోకంటె ప్రజాప్రతినిధి సూత్రమున కవసరమగు లక్షణములు రష్యాలో హెచ్చుగా నున్నట్లు మనకు తెలియగలదు. ఆదేశమునందలి 6 లక్షల పట్టణములు గ్రామములు విరివియగు ప్రజాప్రతినిధి ప్రతిష్ఠాపనములను కలిగియున్నవి. ప్రతిగ్రామమునకు పట్టణమునకు ఒక సోవియటుకలదు. ప్రతిసోవియటు నిరంతరము చర్చించుచు విమర్శించుచు, పద్ధతుల నిర్ణయమునందు పాల్గొనుచుండును. పైకమిటీల కిది ప్రతినిధుల నెన్నుకొనుచుండును. ఈ సభలలో 18 సంవత్సరములకు మించిన వారలందరును కలరు. ఇదిగాక ఉత్పత్తిదారుల ప్రతిష్ఠాపనయొకటి. వస్తువులను ఉపయోగించువారి ప్రతిష్ఠాపనయొకటి కలదు. ఈవిధముగా రష్యాలో కోట్లకొలది ప్రజలు ప్రజాహితకార్యముల చర్చయందు పాల్గొనుచున్నారు. దేశపరిపాలనమునందు పాల్గొనుచున్నారు. ప్రజాప్రతినిధి ప్రతిష్ఠాపనలను యిట్లు వర్తింపజేయుచున్న దేశము మరియొకటి కనబడదు. ఈవిషయ మంతయు నిప్పుడు తేలునదికాదు. రాజకీయ ఆర్థికనిర్మాణములందు మార్పు రావలెను. ఆవిషయముల మనము ప్రయత్నించవలసిన పని కాదు. ఐనను, దీని నాదర్శముగ నుంచుకొని మనచేతనైనట్లు జాతీయమహాసభ ఆదిమండలియు ప్రజాప్రభుత్వభావము లభివృద్ధియగునట్లు ప్రయత్నింపవలెను. ఆవిధముగా జాతీయ సంస్థను సజీవము చేయవలెను.

జనసామాన్యముతో మన కెక్కువ సంబంధము కలుగుటకు మరియొకమార్గము కలదు. వారలను ఉత్పత్తిదారుల సంస్థలుగ చేర్చి ఆసంస్థలను కాంగ్రెసుతో చేర్చినయెడల రెండును సహకారముతో పనిచేయగలవు. నేడు ఆచరణలోనున్న కర్షక కార్మికసంఘములును, సామ్రాజ్యప్రతికూలసంస్థలును ఈవిధముగ మారి జనసామాన్యమునకు మేలుచేయుచు దేశస్వాతంత్ర్యమునకు ప్రయత్నింపవలెను. ఈవిధముగ కాంగ్రెసునందు వ్యక్తులును, సంస్థలును సభ్యత్వము కలిగియుండవచ్చును. ఆత్మ స్వరూపము మారకుండ నుండవచ్చును. ప్రజాస్వామ్యదయమును కనుగొని తదనుకూలముగ తాను మారుటయో ప్రజలలో మార్పు కలుగజేయుటయో జరుగుచుండవచ్చును.

ఇప్పుడు నేను సూచించిన మార్పులన్నియు చాల పెద్దవి. వీని నన్నిటిని చేయ వీలగు నని నాకు నమ్మకములేదు. యెంతకాలములో ఈమార్పులను చేయ సాధ్యమగునో గూడ చెప్పజాలను. ఐనను ఈ దేశమున గల జనసామాన్యమే జీవమును, బలమును యిచ్చునని నమ్మినప్పుడు తదనుకూలముగ కొంతవరకు జరుగవలసియుండును. ఈ విషయము ఆకర్షకముగనే యున్నది. కాని క్లిష్టత్వము కలదు. దీనిని నిపుణులగువారు ఉపసంఘముగ చేర్చి చర్చింపవలసి యుండును. కాంగ్రెసు ఆ ఉపసంఘమును ఏర్పరచు ననియే నమ్మెదను.

సంఘము సమర్పించు నివేదికను పూర్తిగ చర్చించి దేశమునందు దీనికి సంపూర్ణముగ తోడ్పాటుండునట్లు చేయవలెను. ఈపనియంతయు రాత్రియే కాంగ్రెసువాటికిగాని జరుగదు. ఈలోపల కాంగ్రెసు నిబంధనలందు గల కొన్ని అసందర్భములను క్లిష్టములను తొలగింపవలసియున్నది. ఇదివరలో నిబంధనలయందుమార్పు చేసినప్పుడు అవియెట్లు పనిచేసెనో తెలిసికొనుటకు వీలగుట కవకాశమగునంతవరకు అనుభవము చాలదు. అందువలన ఈ విషయమున పటుతరముగ సూచన లేమియు చేయజాలను. కాంగ్రెసు ప్రతినిధులయొక్కయు, అ. భా. కా. సంఘ ప్రతినిధుల యొక్కయు, ప్రతినిధులను తగ్గించుట కొంతవరకు మంచిదే. ఐతే పైపైకి, సెకండరీ కమిటీలు మాత్రము విరివిగ పనిచేయుచుండవలెను. అటులగాకున్న యెడల ప్రజాభిప్రాయమును దేమాత్రమును గమనింప జాలము. అందుచేత ఈ సంఖ్య నెక్కువచేయుట అవసరము. కాని క్రిందనున్న కాంగ్రెసు సంఘములన్నియు రోజుకు రోజు యెక్కువ ఉత్సాహముతో పనిచేయుచున్నగాని ఈ సమస్య పరిష్కారము కాదు. కాయకష్టనిబంధన జయప్రదముగ పనిచేయలేదనియు, చాలవరకది ఉల్లంఘింపబడెననియు చెప్పెదరు. అటులైన మార్పు ఆవశ్యకమే. ఏ నిర్మాణమైనను సులభముగ ఆచరణ యోగ్యముగ నుండవలెను. ఏదో విధముగ దాటి వేయునట్లుండరాదు.

కాంగ్రెసు మహాసంస్థ. ఇంద నేక విభాగములు కలవు. ప్రథమమున నిది రాజకీయసంస్థ. దీని కన్నియెూశాఖలు కలవు. అఖిలభారత చరఖాసంఘము, గ్రామపారిశ్రామికసంఘము యిందులో చేరినవే. ఈ సంస్థలు ఆర్థికసంస్కరణములను తెచ్చిపెట్టుటకు పనిచేయుచున్నవిగాని యిప్పుడున్న భూస్వామ్యపు పద్ధతులప్రకారము రయితుల కష్టములను తొలగించుటలేదు. ఇప్పుడున్నటుల కాంగ్రెసు రైతు సంస్థగా నేమియు చేయజాలదు. ఐనను కొన్ని రాష్ట్రములలో రైతుల కొరకు పనిచేసినవారలకు కొన్ని సౌకర్యముల చేకూర్చెను. రైతుసంఘములను కార్మిక సంఘములను యేర్పరచుటకు కాంగ్రెసు ప్రోత్సహించుటవసరము. ఇంతేగాక యిపుడున్న ఆ సంస్థలతో సహకారము

చేయుచు రోజురోజు జనసామాన్యము ఆర్థికముగా యెట్టికష్ట
ములు పడుచున్నారో వానిద్వారా తెలిసికొనుచు వారి కోర్కెలను
తీర్చవచ్చును. కాంగ్రెసు జనసామాన్యముయొక్క ఆర్థికవిషయ
ములలో యేకమై పనిచేసినయెడల స్వాతంత్ర్యము చేరువను రాగలదు
ఇంతేగాక స్త్రీ సంఘములుగూడ యేర్పడి జాతీయ సంరంభమున
పనిచేయవచ్చును. ఈ విధముగ సర్వ ప్రయత్నములును
చేసినయెడల దేశీయ మహాసభ ప్రజాప్రాతినిధ్యము వహియించ
గలదు. కొందరు యే కార్యక్రమమైనను, యే విధానమైనను సంరంభ
ప్రక్రియ మందగింపదని చెప్పెదరు. దీని యర్థమేమో నాకు బోధ
పడుట లేదు. ఇందలి యుద్దేశ్యము దేశమంతయు ప్రత్యక్ష చర్యకు
సిద్ధముగ శాసనోల్లంఘనము చేయవలెననిన యెడల అందులకు యిప్ప
టిలో ఆశ గాన్పించుట లేదు. ఇట్టి పెద్దపనులను చేయుటకు సిద్ధము
కాకుండ ప్రగల్భములతో లాభము లేదు. మనము యిప్పుడు ముఖ్య
ముగా మన యింటిని చక్కజేసికొనవలెను. జనసామాన్యమునందు
యేర్పడిన నిరుత్సాహమును పోగొట్టవలెను. దేశీయమహాసభకును,
జనసామాన్యమునకును సన్నిహితత్వము కలుగునట్లుచేసి జనసామాన్య
ముతో యేకమై పనిచేయవలెను. మనకు పరీక్షాసమయము అనుకొన్న
దానికంటె త్వరగానే రావచ్చును. ఆ పరీక్షకు మనము సిద్ధము
కావలెను. మనము యిష్టమువచ్చినప్పు డెల్ల శాసనోల్లంఘనమును
ప్రారంభింప జాలము. విరమింపజాలము. దాని కెన్నియో కారణ
ములు సమకూడవలెను. అందు కొన్ని మనకందునవి కావు. వినను
ఈరోజులలో ప్రపంచమున అనేకములగు మార్పులు, వివిధపరిస్థితులు
యేర్పడుచున్నవి. మనకంటె ముందుగనే పరిస్థితు లేర్పడుచున్నవి.
అవకాశముల కెప్పుడును కొరతయుండదు.

నిరుద్యోగము-దారిద్ర్యము

ఈదేశమున భూసమస్య చాల ముఖ్యమైనది. గ్రామములయందు
దారిద్ర్యము తాండవమాడుచున్నది. నిరుద్యోగపారత్వము అతిశయించు
చున్నది. భూస్వామ్యపద్ధతి ఈ కాలమునకు తగినదికాదు. ఎన్నియో
పరిస్థితులు యేకమై భారతదేశము కొన్ని శతాబ్దములనుండియు
అభివృద్ధిగాకుండ వెనుకబడియున్నది. ఇపుడు ఈదేశము భరించు
రాజకీయ, ఆర్థికదుఃఖములు సరిపోవు. అవియన్నియు చిరిగి పేలికలైనవి.
ఇపుడు మనదేశమునమున్న భూస్వామ్యపరిస్థితులు ఫ్రాంసులో
మహావిప్లవమురాకముందు 150 సంవత్సరములనాడు ఉన్నవిగా చెప్ప
వచ్చును. అవి అవిధముగ యెంతకాలముండగలవు? మార్చరావలెను. ఇం
తేగాక మనదేశమును వివిధదేశములయందలి ధనస్వాములు చవి
జూచుచున్నారు. ఇందువలన మనము విపరీతమగు బాధలకు లోనగు
చున్నాము. ఈ విధముగ ఈదేశమున యెట్టిమార్పు యెపుడు యేవిధ
మున వచ్చునో చెప్పజాలము. కాని ఒకటిమాత్రము నమ్మకముగా చెప్ప
వచ్చును. ఇప్పుడున్న పద్ధతికి అవసానకాలము వచ్చినది. భవిష్యత్తు
మన యిష్టప్రకారము యేర్పడుటకు మనము ప్రయత్నింపవచ్చును.

యుద్ధజ్వాలలు

ప్రపంచమంతయు యుద్ధభయముతోను వదంతులతోను నిండి
యున్నది. అబిసీనియాలో కొన్ని నెలలనుండియు ఘోరభీకర
సంగ్రామము జరుగుచున్నది. వలసరాజ్యములు సంపాదించుటకును
ఆకలితో సామ్రాజ్యతత్వము యెటుల చెలరేగి చిందులాడుచున్నదో
మనము కనుచున్నాము. ఇథియోపియనులు యెన్నికష్టములు వచ్చినను
ఆత్మస్వాతంత్ర్యమును నిలుపుకొనుటకు యెటుల ధైర్యముతో పోరు
చున్నారో మనము కనులార ఉత్సాహముతో గాంచుచున్నాము. మీ
పక్షమున నేను వారి నభినందించుచున్నాను. క్షమించెదరుగాక! వార
లకు మన యాశీస్సుల నంపెదను. వారలు పోరాడునది ఆత్మ
రక్షణకు మాత్రమేగాదు. సామ్రాజ్య తత్వము పొంగి పైబడుచుండ
ఆఫ్రికా దేశీయులు దానిని నిరోధించుచున్నారు. అప్పుడే దానిఫలిత
ములు యెదురగుచున్నవి.

అత్యంత ప్రాచ్యదేశములలోగూడ యుద్ధచిహ్నములు గాన్పిం
చుచున్నవి. ప్రాచ్యసామ్రాజ్యతత్వము చీనా మీదికి దాడివెడలు
చున్నది. ప్రపంచ సామ్రాజ్యఖ్యాతిని సంపాదింపవలెనని ప్రయత్నించు
చున్నది. ఎక్కడజూచినను, పాశ్చాత్యదేశములయందైననేమి, ప్రాచ్య
దేశములయందైననేమి, సామ్రాజ్యసింహము నఖముల నెత్తిచూపు
చున్నది.

యూరోపులో ఫాసిజమ్, నాజీజమ్, రెండును యుద్ధమునకు
కాలుద్రవ్వుచున్నవి. దీనినంతను అంతముజేయుటకో యన బ్రహ్మాండ
మగు ఆయుధనిర్మాణము జరుగుచున్నది. దేశములు దేశములతో
డీకొనుటకు యేకమగుచున్నవి. ఫాసిస్టుదుండగముల నణచుటకు అభి
వృద్ధికోరు అన్ని దేశములును యేకమగుచున్నవి.

ఈచదరంగపు ఆటలలో మనకు స్థానమెక్కడ? రానున్న
మహావిషాదనాటకమునందు మన మే పాత్ర వహించవలెను? ఈ
విషయములు చెప్పుటకష్టము. కాని సామ్రాజ్యతత్వ ప్రచారమునకు
మాత్రము మనము మౌనము వహించి యెర కాగూడదు. యుద్ధములో
చేరతగునా కూడదా యను విషయమును మనమే నిర్ణయించుకొనవలెను.
మన యిష్టము లేకుండ ఈ విషయమున యెట్టిసహాకారము నుండజాల
దు. సమయమువచ్చునప్పటికి మనము మన యిష్టమును తెలుపుటకు
అవకాశము లేకపోవచ్చును. అందుచేత యిప్పుడే భారతదేశముసామ్రా
జ్యతత్వము ప్రచారముచేయునట్టి సంగ్రామములలో పాల్గొనజాల
దని స్పష్టముచేయవలెను. యుద్ధ మెవరుచేసినను సామ్రాజ్యతత్వమును
ప్రచారముజేయుటకే. వారెన్ని సాకులు చెప్పినను వారి ఆదర్శమిదియే.
కాబట్టి మనము దానికి దూరముగనుండవలెను అందులకుగాను భార
తీయుని ప్రాణమొక్కటైన గోల్పోవరాదు. భారతదేశపు ద్రవ్యము
వెచ్చింపరాదు. ప్రపంచమున అభివృద్ధికోరుచు మానవస్వాతంత్ర్య
ము నభిలషించుచు రాజకీయ సాంఘిక శృంఖలములను తెంచివేయవలె

నని యెవ్వరు పోరాడెదరో వారితో మనసహకారము. ఆ సంరంభము సామ్రాజ్యతత్వమును నాశముచేయును. భావిష్యద్భావములను తెంపివేయును. మన సంరంభమును వారి సంరంభమును ఒక్కటే. అందుచేతనె వారితో మన సహకారము. మనకు యేదేశముపైగాని యెవరిమీదగాని ద్వేషములేదు. మనల నడచుచున్న సామ్రాజ్యభ్రాంతి ఋపసిన యింగ్లాండునందు, గూడ సామ్రాజ్య తత్వమును సహింపనివారెందరోకలరు. వారికిని స్వాతంత్ర్యమే యిష్టము

మహాత్మునికి స్వస్తి

ఇప్పుడు మనము చాల కష్టకాలములోనున్నాము. ఇట్టి సమయమున మన హృదయములు, మనములు మన నాయకాగ్రణిని తలంపగోరును. ఆయన యిన్ని సంవత్సరములనుండి యెనయందుగల మాహాత్మ్యముచే మనలో నావేశము కలుగజేసి నడిపియుండెను. శరీరారోగ్యము చక్కగ లేకుండుటవలన ఇప్రుడు మనతోబాటు ఈ చర్చలయందు పూర్తిగ పాల్గొనజాలకున్నారు. ఆయనకు అనతి కాలములోనే సంపూర్ణారోగ్యము కలుగుగాకయని మనము కోరెదము. ఈ కోర్కతోబాటు ఆయన మరల మనలో చేరి మనతోబాటు పనిచేయవలెననిగూడ ఆశించెదము. ఇదివరలో ఆయన చెప్పినవిషయముల నెన్నింటినో భేదభావములను చూచియుంటిమి. ఇకముందును అనేకవిషయములను తెలుపవచ్చును. ఎవరికివారు తమ ఆత్మ విశ్వాసములనుబట్టి పనిచేయుటయు ధర్మము. కాని మనలోమనకు గల భేదములకన్న మనలను బంధించు మూర్తములు బలవత్తరమైనవి. మన మందరమును దేశసైనికులమై గైకొనిన ప్రతినలు మన చెవుల ప్రతిధ్వనించుచున్నవి. మనలో నెంతమంది భారతస్వాతంత్ర్యము కావలెనని ఆశగపడుచున్నారు? ఎంతమంది దారిద్ర్యపీడ తొలగు జనసామాన్యము నుద్ధరింపవలెనని కోరుచున్నారు? ఆమహాత్ముడు ఎన్నియో సంవత్సరములక్రింద 'గొప్ప విషయములను మనకు బోధించియుండెను. నిర్భయముగ నుండవలెనని, ఒకరిమనము లోబడి యుండవలెనని, మహోద్యమము కొరకు స్వార్థములు త్యాగము చేయవలెనని ఆయన చెప్పెను. ఈపాఠము లన్నియు యిప్పటికి మనకు జ్ఞాపకము. కాని మనము వానిని మరచిపోలేదు. అంతేగాదు మనల నింతవారిని జేసి భారతదేశమును బానిసతనము నుండి పైకితీసిన ఆ మహాపురుషుని మన మెప్పటికిని మరచిపోజాలము. మన మందరమును ప్రతినగైకొనిన స్వాతంత్ర్య శపథము ఇంకను పరిపూర్ణము కావలసియున్నది. మరల ఆ మహాపురుషుడు సమయోచితముగ ఉపదేశములు చేయుచు మనలను నడుపుకాలమును నిరీక్షించెదము.

ఏనాయకుడైనను, యెంత గొప్పవాడైనను ఈభారమును ఒంటి రెక్కమీద ధరింపజాలడు. మన మందరమును యథాశక్తి యుందు పాల్గొనవలెను. నిస్సహాయులమై యితరులు గారడీచే పెదరని దానిపై నాధారపడి యుండరాదు. నాయకు లుద్భవించుచుందురు. పోవుచుందురు. నాయకులును, మిత్రులును యెందరో అకాలమృత్యువాత బడెదరు. భారతదేశము మాత్రము అట్లే నడుచుచుండును. భారతస్వాతంత్ర్యసంగ్రామమును అట్లే. భారతదేశము పతితమై స్వాతంత్ర్యము పొందుటకు మన మెందరమో యెన్నో కష్టములను పడవలసియుండును. ప్రాణములనైన అర్పింపవలసియుండును. ఆస్వర్గభూమి దూరదూరమునకు పోవుచుండవచ్చును. మన మెన్నియో యెడారులగుండ యీడ్చుకొనుచు నడువవలసియుండవచ్చును. కాని మనలో ప్రజ్వలమగు ఆశను యెవరును చంపజాలరు. ఈ ఆశ యెన్నియో కష్టములను, దుఃఖములను, పరితాపములను దాటగలిగినది. భారతశాస్త్ర అనేకపాఠముల నామరూపములు లేకుండబోయి విజృంభించినది. అట్టిదానిని అణచి వేయుట కెవ్వరికైనా తరమా!

కబీరు గీతములు

(రవీంద్రుని గీతములకు స్వేచ్ఛానువాదము)

కర్లపాలెం కృష్ణరావు

మొదటి తునుక

శూన్య దృష్టుల నాకయి చూతు వేల?
ఆలయముల, మసీదుల, నందునిందు,
మారుమూలల-భృత్యుడ! మానుమోయి!
నీడవోలెను వెనువెంట నిలచియుంటి.

నేను "కైలాస, కాబల" గానబడను,
యజ్ఞయాగాది క్రతువుల కందబోను,
అన్నియును వీడి, యోగుడు త్యాగియైన
చేరగాలేడు-యేల యీనిక్కులెల్ల?

తేరిపారగ నను మనసారజూడు
మన్యమెఱుగక, గోచరమగును నీకు
కలియగల వస్తువై కబీరు పలుకు వినవె!
"ప్రాణులకు దేవుడే ప్రాణవాయువనుచు"

రెండవ తునుక

యుద్ధభటుడైన, వణిజుడు, సిద్ధుడైన,
గురుజుడైనను, నేవడైన,-కులమదేల?
అంద రొకదిక్కు-జేరుట కరుగుచుండి-
ఏల కల్పింతు వా భేద మింతలోన?

ఏది కులమని ఋషిని ప్రశ్నింపబోకు
మేదియైనను నీకేమి? యెవడవీవు?
నిశ్చయం బొక్క-టేగద! నీకు వారి
కందరికినూడ హక్కున్న దచటికేగ.

ఆ వినిర్మలగమ్య స్థలాంతరమున
వంటుసొంటులు లేవు హాస్యములకైన
అన్ని మతములు కోరన దదియె-గాన,
హిందువులెగాదు, తురకలు నేగి రటకు.

మూడవతునుక

ఇచ్చటే కాంచనగు, నిరీక్షించుమోయి!
ప్రాణముండగనే దాని బడయగలవు
అర్థమొనరించుకొనుము తత్త్వంబు, మిత్ర!
మోక్ష మీజీవితమునందె మునిగియుండె.

తెలివితేటలు, శక్తియు, గలిగియుండి
అవయవంబులు స్వాధీనమందునున్న
సమయమున బంధముల ద్రెంపజాలవేని,
యింకచచ్చిన నేమి సాధించగలవు?
ఆత్మ లేచిన, నిక పరమాత్మయందు
గలియునని చెప్పుకథలెల్ల కలలెసుమ్ము,
అతని నిటజూడ-కాంచుదు వచటగూడ,
తప్పిపోయిన-యమపురి తప్పదోయి!

అమిత విశ్వాసమున గురు నాశ్రయించి
సత్యమును నమ్మి యత్నింప సాగుమోయి!
సత్యమను నీట దిగి, శుచి, స్నానమాడి,
సత్యముగ లేచి, ఆదివ్యశక్తి గనుము.

ఆత్మశక్తియె యిపుడు నీకవసరంబు,
అదియె యన్వేషణమున సహాయమగును,
"నేను దాసుడ నాశక్తి" కనుచు బలుకు
ప్రేమరసమూర్తి యతడు కబీరు-కనుము.

ఆంధ్రుడా

శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి

మగధ పాలించావు, జావాసుమాత్రాల మొగరవేశావు నీ జయపతాక
తరతరా లనుభవించావు కేరళచోళ పాండ్య రాజ్యాల లక్ష్ముల పసందు
తొంగిచూసిన గండు తురకల తలపళ్లు దుళ్లగొట్టేశావు తరిమి తరిమి
వదలగొట్టా వొడ్డెరాజుల జిడ్డెల్లు బూది పోర్లించి నెత్తురుల ముంచి,
సర్వతంత్రస్వతంత్రుడ వెరగ వెపుడు-సాటివారల మొకే ధానదాస్యవృత్తి;
ఆంధ్రుడా! సంప్రదాయవిరుద్ధ మైన-చచ్చు ఔదార్య మిది యిప్పు డేమి టోయి?

చాటువులు

ఉదయరాజు శేషగిరిరావు

పురుషకారము:

చేయఁగల పనులన్నియుఁ జేసి తుదకు-ఫలము సుంతయు లేకున్న ప్రాప్తియనుచుఁ
దలఁప నగుగాని, మొదటనె యత్నంబు కొంత-యేని సేయక విధిదూఱ నేల నరుఁడు?
కర్మమున వ్రాసియున్న చోఁ గల్గునెల్ల-కార్యములని యూరకయుంట ఖలమతంబు-
అడవిలోఁదిరుగక గుహా నాఁకలిగొని-పరితపించు సింహంబున కెర గలుగునె?

శైశవము:

ఎంతవఱకు నరుని కీ జగమందున--తల్లిదండ్రు లుసురు చాల్చియుండ్రు;
అంతవఱకు నతని కాపద యుండదు-వారుపోవు వెనుక వచ్చు ముప్పు.
బాల్యమున నెన్ని చిక్కుల పాలుపడిన-"ప్రాపుకలదుగదా పెద్దవారిది"యని
మానవుఁడు మనమున మానుమనికితంబుఁ-గాని యసహాయుఁడై చింతఁగడచు టెట్లు?

తల్లిదండ్రుల కల్లారు బెల్లమగుచు-నిగనిగని గరగరికలకుగని యగుచు
ముద్దు గొనముల రతనాలమూట యగుచు-నెట్టిపాపమెఱుంగని పట్టి మేలు.
దృష్టియుగమున కలిఘులై తేజరిల్లు-నట్టి జవరాండ్రబల్మిఁ జేపట్టి మిగుల
వాడికలకెల్ల గుఱియగునట్టి యువకు-బ్రతుకు తానొక్క బ్రతుకె ప్రపంచమునను.

సరస్వతి:

యా మందార శరత్పయోద మిహికా గంగాతరంగాంబుర
ట్ప్రాలేయాంశు పటీర హీర సితరుగ్దిక్కారి వాసోయుతా;
యా పద్మాసన హృత్సరోవరము హుః క్రీడ న్మరాళాంగనా
సా వాణీ కరుణారసార్ద్రహృదయా సామాజికా పాతు వః.

విష్ణువు:

భాగీరథీ సలిల పూతపదం శుభాంగం-క్షీరాబ్ధిజా హృదయ పంకజ మత్తభృంగం
తాపింఛ హాసి మృదుమంజుల నీలదేహం-వైకుంఠనాథ మధునా నితరాం భజేఽహం.

ఓ న మా లు

శ్రీపాద లక్ష్మీపతిశాస్త్రి

మనవారు బాలురకు మొట్టమొదట నక్షరస్వీకార మొనరించుట వేదవిహిత సంస్కారముగా నొనర్చిరి. అదియే 'అక్షరాభ్యాస' మనుపేరుతో ప్రసిద్ధమయియున్నది. తండ్రిచేతనో, బడిపంతులచేతనో బియ్యములో బంగారపు టుంగరముతో "ఓంనమఃశివాయ సిద్ధం నమః" అనివ్రాయించి అది పిల్లవానిచేత ప్రథమమున పలికించెదరు. పిల్లవానిచేత పలికించుటలో కాఁబోలు అదిక్రమముగా "ఓన మః శి వా యః సిధం న మః" గా పరిణమించినది. అది అంధపరంపరగా వాడుకలో నిలిచియున్నది. ఈయపభ్రష్టోచ్చారణము సమర్థించుటకు ఓంకారాదుల యుచ్చారణము బాలురకు నిషిద్ధము కావున అది యిట్లు రూపాంతరముతో నుపదేశించుట పరిపాటియని కొందఱనవచ్చును. అది యుక్తముగాదు. తదుచ్చారణ మెల్లరకును లభ్యమగునట్లే అప్పటి మతబోధకులు గావించిరి కాని మఱుగుపఱిచి మాఱుత్రోవను అపభ్రంశముగా నుపదేశించఁబూనినవారు కారని అప్పటి మతచరిత్ర తెలుపును. 'అ, ఆ' మొదటగల అక్షరవర్గమునకు 'అఆ'లనియు, 'కఖ' మొదటగల అక్షరవర్గమునకు 'కాఖా' లనియు పేర్లు వచ్చినట్లు 'ఓనమః శివాయఃసిద్ధం నమః' అనుదానికి మొదటి యక్షరములనుబట్టి 'ఓనమాలు' అని పేరు ఏర్పడినది. వర్ణసమామ్నాయమందలి యక్షరముల సంయోగమువే ఏర్పడినదే యీ 'ఓంనమః' ఇత్యాదివాక్యము. ఇది వేఱుకాదు. అయినను ఇది యొక ప్రత్యేకవర్గముగా ఏర్పడిపోయినది.

అకార-ఉకార-మకార సంయోగరూపమగు 'ఓమ్' అనునది సృష్టిస్థితిలయకారణమగు పరమాత్మను తెలుపునని ఉపనిషత్తు తెలుపును. వేదారంభమున బయలువెడలిన యక్షర మిదియే. కావుననే ఇది సామాన్యముగా ప్రారంభపర్యాయమయినది. ఇట పరమాత్మనయినను ప్రప్రథమ ప్రారంభమునయినను తెలుపు ననవచ్చును. 'శివాయనమః' శివునికొఱకు నమస్కారము - అనఁగా శివునికి నమస్కారము. 'సిద్ధం నమః' సిద్ధునిగుఱించి నమస్కారము-అనఁగా సిద్ధునికి నమస్కారము. వీనిలో మొదటిదగు శివనమస్కారము శైవసంప్రదాయమున వచ్చినది. రెండవదగు సిద్ధనమస్కారము జైనసంప్రదాయమున వచ్చినది. సిద్ధుఁడు జైనమతమున పంచపరమేష్ఠులలో నొకఁడు. జైనగ్రంథముల యాద్యంతములందు 'సిద్ధంనమః' అనునది వ్రాయఁబడుచుండును. జైనమతమున దీనికి 'సిద్ధమాతృక' అని పేరు.

"తతో భగవతో వక్త్రా న్నిస్సృతా మక్షరావలీమ్
సిద్ధంనమ ఇతి వ్యక్తమంగలాం సిద్ధమాతృకామ్"
(ఆ. ౧. ౫౬)

అని యాదిపురాణమునఁ గలదు. 'ఓం సిద్ధం నమః', 'ఓం నమోసిద్ధం', 'నమః సిద్ధం' అని జైనగ్రంథములయందుఁ గలదు. 'శివాయనమః' అనునట్లే 'సిద్ధాయనమః' అని యునఁదగును గాని జైనసంప్రదాయము ననుసరించి 'సిద్ధం నమః' అనునదే గ్రహింపఁబడినది. ఈవాక్యద్వయ సమ్మేళనము ఆకాలమందు మనదేశమందున్న శైవజైనమతముల సమరసతను, సమప్రధానతను చాటుచున్నది.

వైష్ణవమత ప్రాబల్యముగలచోట 'శ్రీమాన్ ఓంనమః' అని అక్షరాభ్యాసము చేయుదురు. కొందఱు తమిళదేశమున తద్భాషోచ్చారణానుసారముగా 'హరిః నమోత్తుచిందం' అని యుపదేశింతురు. 'చిందం' అనునది 'సిద్ధం' అనుదాని అపభ్రంశరూపము. ఇది వైష్ణవజైనమతముల సమప్రాధాన్యమును తెలుపును. మలయాళదేశమువారు 'హరిః శ్రీగణపతయేనమః' అని యక్షరాభ్యాసము చేయుదురు. ఇందు వైష్ణవ గాణాపత్యమతముల సమప్రాధాన్యము తెలుపఁబడినది. ఆదేశమున శైవ జైనమతముల వ్యాప్తి హెచ్చుగాలేదు కదా! వైవాక్యమున వారొకవిశేషమును దెలుపుదురు. అక్షర సంకేతము ననుసరించి 'అక్షరము లేఁబదియాఱు' అనియు, అక్షరస్వరూపమయిన సరస్వతియొక్క ధ్యాన మందుఁగలదనియు చెప్పుదురు. అది ఎట్లనిన 'హరిః' యనుదాని నొక భాగముగాను 'శ్రీగణపతయేనమః' అనుదాని నొకభాగముగాను గ్రహించి అందు హ=౮, రి=౨: 'అంకానాం వామతో గతిః' అనుప్రకారము=౨౮, + శ్రీ=౨, గ=౩, ణ=౫, ప=౧, త=౬*, యే=౧, న=౫†, మ=౫, మొత్తము ౨౮= పెరశి ౫౬

---

* ఇట 'టాదినవ' అనుదాని ననుసరించి గ్రహింపఁబడినది.

† ఇట 'త' దగ్గరనుండి గ్రహింపఁబడినది.

అక్షరములు అనిరి. ఘుణాక్షరన్యాయమున నీయక్షరసంఖ్య సరిపడుచున్నది. దీని నిట్లు సమన్వయింపఁజేయుట బుద్ధి ప్రావీణ్యమును స్పష్టపరుచును. యాథార్థ్యము మాత్రము వెష్ణవగాణాపత్యమతములనే యామంత్రము, కంఠోక్తముగా తెలుపుచున్న దనక తప్పదు. కన్నడదేశమునను ఈ సంప్రదాయము కలదు. 'సిద్ధం' అనుదానికి వర్ణసమామ్నాయ మర్థమని వారు నిర్వచనము చేసికొనిరి. ఈనిర్వచనము బలాత్కారముగా తెచ్చిపెట్టినది. అదియు జైనమతవ్యాప్తి తగ్గినతరువాత కల్పింపఁబడినదే కావచ్చును. జైనమతవ్యాప్తి గలిగినకాలమున శైవమంత్రమునకు ప్రక్కను చేరి పరంపరగా వచ్చుచున్న "సిద్ధంనమః" అనుదానిని నివారింపఁజేయఁజాలక, సహింపనొప్పక మనస్తృప్తికై యిట్టినిర్వచనమును కల్పించికొనియు నుండవచ్చును.

మన యాంధ్రదేశమున మొనమొన్నటివఱకు జైనమతము వ్యాపించియుండుటయేకాక, ఇతరమతముల సామరస్యముతో వెలయుచుండుట గలదు. ఏమతము వచ్చినను అందలిగుణమును గ్రహించి, అందు గ్రహింపఁదగినభాగమును గ్రహించి కలయికతో ప్రవర్తించుట ఆంధ్రులకు లక్షణము. కావుననే ద్రావిడాదిదేశములకంటె నాంధ్రదేశమున బహుమతవ్యాప్తియు, బహురూపదేవతారాధనమును, తదనురూపవేషాదిధారణమును హెచ్చుగాఁ గలదు. పరధర్మానుకరణము నేఁటికిని ప్రాయికముగా మనదేశమునఁ గానఁబడుచున్నది.

శైవమతము వీరశైవమనియో, అద్వైతశైవమనియో ఏదియో యొకరూపమున మనలో ననుగతమగుచునే యున్నది. కాన 'ఓంనమఃశివాయ' భాగము మనకు ప్రధానము. జైనము నామమాత్రావశిష్టమగు నేఁటికాలమునఁగూడ జైనసిద్ధమాతృకను మనమంత్రముతో గలపి యక్షరాభ్యాసకాలమున బాలుర కుపదేశించుట మనలో నిలిచిపోయినది. ఇది ప్రాచీనచారిత్ర విషయస్ఫోరకము. అవిచారమూలకముగా దానిని మన మనుసరించుచున్నామనియు నొప్పకొనక తప్పదు.

ప్రకృతము బడులలో 'ఓనమాలు' పోవనే పోయినవి. వానితోపాటు 'అఆలు', 'కాఖాలు' చెప్పుక్రమముకూడ నంతరించినది. గ్రహణసౌలభ్యమనుపేర, ఆకారసామ్యము, ఉచ్చారణసామ్యముగల 'తల లత' మొదలగుపదములతోడనే 'అక్షరాభ్యాసము' చేయఁబడుచున్నది. దానిపరిణామము వాచకలేఖకశక్తులు అంతరించుటయే. దీనిని గ్రహించి కొందఱు వర్ణసమామ్నాయమును యథాపూర్వముగా బోధించుట యుక్తమని భావించుచున్నారు. తాత్కాలికగ్రహణసౌలభ్య మెంతముఖ్యమో రూఢత్వ సంప్రదాయానుసారిత్వములును అంతముఖ్యములేయని విద్యావ్యాసంగికులైనవారు దూరదృష్టితో నాలోచింపవలయును. బాలుర కక్షరాభ్యాస మొనరించునపుడు తలిదండ్రులుకూడ తత్ప్రశస్త్యమెఱిఁగి బోధించుట యుక్తము. ఇతరసంస్కారములతోపాటు అక్షరాభ్యాససంస్కారమునుగూడ అర్థజ్ఞానశూన్యముగాఁ జేయుటకంటె తత్త్వమునెఱిఁగి చేయుట ధర్మము.



EDITED, PRINTED & PUBLISHED BY

K. NAGESWARA RAO,

AT ANDHRA PATRIKA PRESS,

No. 7, THAMBU CHETTY STREET, GEORGE TOWN, MADRAS.

విషయానుక్రమణిక

చిత్రానుక్రమ

ఏకవర్ణ చిత్రములు:—

ఆంధ్రమాత, వృద్ధభిక్షువు, లక్ష్మి, తులసిపూజ, కడవా సెత్తిన పాట్టె ౧౫౩.

త్రివర్ణ చిత్రములు:—

౧. బృందావనగీత, ౨. పాడి అక్షరములు, ౩. కాలచంద్రుడు, ౪. ప్రతీక్ష, ౫. బౌద్ధసన్యాసి, ౬. కాళ్ మహాలు, ౭. సంస్మరణము, ౮. గరళభిక్షువు, ౯. విశ్రాంతి, ౧౦. శ్రీకృష్ణుడు, ౧౧. సీతారాములు గంగనుదాటుట, ౧౨. గ్రామజీవనము.

వ్యంగ్య చిత్రములు:—

ఎవరికి తెలుసు, ఇరవై సంవత్సరములలో నేను ఆంధ్రుని చిత్తవృత్తి, అలవాటు ౧, అలవాటు ౨, అలవాటు ౩, అలవాటు ౪.

చిత్రానుక్రమణిక:—

ఆంధ్రనాటక కళాపరిషత్తు వాల్గర సమావేశము - చెన్నపురి; అందు పాల్గొనిన నటీనటులు; శ్రీ బూరెపల్లి రామచంద్రశాస్త్రిగారు, వారిధర్మపత్ని; శ్రీ పామగంటి లక్ష్మీనరసింహారావుగారి షష్టిపూర్తి.

[illegible] షష్టిపూర్తి [illegible] చిత్రములు. [illegible]

[illegible] మహామహోపాధ్యాయులు తాతా సుబ్బరాయశాస్త్రిగారి షష్టిపూర్తి; కవితాసమితి - వార్షికోత్సవము; మేనమా యువజనసంఘము, ఉత్సవ వార్షికోత్సవము, ఏలూరు; ఆంధ్రసారస్వత పరిషత్తు సభ, వరసా రావు పేట [illegible]

శ్రీ రాజేంద్రప్రసాదుగారి ఆంధ్రదేశ సంచారచిత్రములు.

[illegible] యుద్ధచిత్రములు.

అ. భా. జాతీయమహాసభా కార్యనిర్వాహకసంఘ సమావేశము; ౧౫-వ ఆంధ్రరాష్ట్రమహాసభ, విషయ నిర్ణయసంఘము, కాకినాడ; ౧౫-వ ఆంధ్రరాష్ట్రమహాసభ, కాకినాడ. - పతాకప్రతిష్ఠానంతరపూర్వము, అనంతరము.

శ్రీమతి ఆర్. సుబ్బమ్మ, బి. ఏ.; అత్యం సత్యవతీదేవి; డా. సుమిత్రాబాయి శ్రీ ఖండే; శ్రీమతి అంసుళీబాయి; శ్రీమతి [illegible]; శ్రీ మాడపాటి హనుమంతరావు; శ్రీమతి మాడపాటి మాణిక్యమ్మ; శ్రీ డా. అచ్చమాంబ; శ్రీ బి. కామేశ్వరమ్మ.

[illegible] ప్రకృతి.

పక్షిచిత్రములు.

మిశ్రప్రకృతి.

కాంగ్రెసు భవనము, మదరాసు; ఆంధ్రరాష్ట్రకాంగ్రెసు భవనము, రాజమహేంద్రవరము; కాంగ్రెసు స్వర్ణోత్సవ చిత్రములు.

క్రికెట్టు, టెన్నిసు, హాకీ ఆటలచిత్రములు.

తంతితపాలుకచేరి, బెజవాడ; యువకవిసమితి, వసంతవాడ; వేదసంస్కృత పాఠశాల, మైసూరువారిపాలెం; ఆంధ్రయువజనసంఘము, లక్నో.

చెన్నపురి వైద్యకళాశాల, శతాబ్దివర్ధంతి; కాంగ్రెసు [illegible], చిత్తూరు; [illegible] వ్యాయామమండలి, రామమోహన; [illegible] వ్యాయామమండలి చతుర్థవార్షికోత్సవము ౧౯౩౬.

ఆంధ్రపత్రికా కార్యాలయము వినాయకోత్సవము - ౧౯౩౫; శ్రీ [illegible] కాళ్లపాలెము; జంధ్యాల సూర్యనారాయణ; డా. కాజ వెంకట నరసింహారావు; కాసరాజు రాఘవయ్యాచార్యులు; పాండవ్య గ్రంథాలయ భవననిర్మాత, మంతెన పుల్లంరాజు; పెద్దిరెడ్డి సత్యనారాయణ.

కె. యస్. రత్నవేలు మొదలియారు; రామమోహనరాయి; బలిజపల్లి కృష్ణరావుగారు; మాస్టా విశ్వనాథము; మంతెన తిమ్మరాజు; శిల్పశిక్షాచార్యులు; డి. పురుషోత్తము; ప్రకాశగిరిరావు మూర్తి; ఆర్. రత్నం.

జాతీయమహాసభాధ్యక్షులు-౧౮౮౫-౧౯౩౬.

గ. శ్రీ. న. ఆచార్యులు; పొట్టూరి స్వామిరాజు; మందలపర్తి ఉపేంద్రశర్మ; కె. సదాశివరెడ్డి; బెజవాడ గోపాలరెడ్డి; అంగలకుర్తి లక్ష్మణమూర్తి; సర్దారు. బి. వీరాస్వామివాయుడు రాళ్లపల్లి నటేశయ్య; టంకాల శశిభూషణగుప్త.

చల్లా జగన్నాథం. యమ్. ఏ., బి. ఎల్., ఆంధ్రపత్రికా సంపాదకుడు; అబ్దుల్ హమీద్ ఖాన్. మదరాసు మేయరు; ఆంధ్రవిశ్వకళాపరిషత్తు ఉపాధ్యక్షులు.

మదరాసు గవర్నరుద్యోగులు.

శ్రీ. చక్రవర్తి రాజగోపాలాచారి; శ్రీ [illegible] మహారాణి.

తెలుగు టాకీనటులు కొందరు.

వెనుకటి, యిప్పటి రాజప్రతినిధులు.

కాంగ్రెసు చిత్రములు.

స్వరాజ్యభవనము, ఆనందభవనము;

౪౯-వ జాతీయ మహాసభ చిత్రములు.

ఆంధ్ర ఇంజనీరింగు విద్యార్థిసంఘము, వాసిరెడ్డి పార్థసారథి, కరుణాకర సుబ్బారావు.

తెలుగువాటి తారలు.

ఎనిమిదవ ఎడ్వర్డు చక్రవర్తి, కృషి.

వైమానిక చిత్రములు.

శ్రీ రామకృష్ణ పరమహంస, కొంకణి చిత్రములు.

బత్తుల కామాక్షమ్మ, శ్రీరామనోహిని, అణ్ణంగరాచార్యస్వామి, టి. వి. యస్. శర్మ.

కృత్తికోత్సవం కొందరు.

చిత్రపటముల వివరణము

అణ్ణంగరాచార్యస్వామి, ప్రతివాదిభయంకరం

వీరు కాంచీపురమునందలి వేదవేదాంత వైజయంతీ పాఠశాలకు ప్రిన్సిపాలుగనున్నారు. సంస్కృతద్రావిడభాషలం దఖండ పాండిత్యము గలవారు. శ్రీరామాయణము నద్భుతమైన ఫక్కిని ప్రవచనము చేయగలవారు. మఱియు మహాభాగవతమును, దివ్యసూరుల (ఆళ్వారుల) శ్రీ సూక్తులను, 'తిరుప్పావు' ను, విశేషార్థాదులతో ప్రవచనము చేయ సమర్థులు. సమయస్ఫూర్తిగల ప్రజ్ఞ గలవారు వీరు. స్వరూపగ్రంథములను సవ్యాఖ్యానముగ నెల కొక సంచిక వంతున రచియించి తెలుగులిపిని ప్రకటించుచున్నారు.

ఉపేంద్రశర్మ, మందలపర్తి

వీరిది పశ్చిమగోదావరీ మండలమునందలి పెదనిండ్ర కొల్లు గ్రామము. ఆంధ్ర విశ్వకళా పరిషత్తు బి. ఏ., ఆనర్సులో ఆంధ్రమున రాజధానీ ప్రథములుగ జయమును గాంచిరి. కళాశాలలో నెన్నో బహుమతులను బడసిరి. ఆంధ్రమున మంచివక్త. ఆంధ్ర రాష్ట్రోద్యమమును, ఆంధ్ర గ్రంథాలయోద్యమమును వీరి ప్రియ విషయములు

కామాక్షమ్మ, బత్తుల; ఉ. భా. ప్ర

వీరిది రాజమండ్రి. వైశ్యసేవాసదన కార్యాధికారిణి. ఆంధ్ర యువతీసంస్కృత కళాశాలకు అధ్యక్షురాలు; ఆంధ్రా యూనివర్సిటీ సెనెటు మెంబరు, అకాడమి కౌన్సిలు మెంబరు.

తిమ్మరాజు, మంథెన

వీరు తణుకుతాలూకా గోటేరునివాసులు. ఐ. సి. యస్. పరీక్షయందు కృతార్థులైనారు. ఆంధ్రక్షత్రియులలో, యీ పరీక్ష ప్యాసయిన మొదటివారు వీరే.

కృష్ణశాస్త్రి, బలిజపల్లి

వీరు ఆంధ్రవిశ్వకళాపరిషత్తు బి. యస్. సి. ఆనర్సు. (మొదటి తరగతి) వీరు పున్నతవిద్యనభ్యసించుటకై యింగ్లండుకు పోయియున్నారు. ఆంధ్రవిశ్వకళాపరిషత్తు ఆనర్సు కళాశాలనుండి మొట్టమొదట యింగ్లండు పోయినవారు వీరు.

పద్మావతీదేవిగారు, సత్తి, కీ. శే.

ఈమెది రెడ్డికులము. విశేషజ్ఞాన సంపన్నురాలు. నిరాడంబరమైన జీవితమును గడపుచు, ఉన్నతాదర్శములు గలిగియుండి భారత నారీలోకమునకు వన్నె తెచ్చిన సాధ్వీమణి.

పార్థసారథి, వాసిరెడ్డి

వీరిది గుంటూరు మండలమునందలి తుమ్మపూడి గ్రామము. సత్యాగ్రహి ప్రముఖులు.

పురుషోత్తం, డి.

కడప మండలమునందలి కుప్పమున నివాసముచేయు[illegible]రు. రూరల్ లైబ్రరీల ఆర్గనైజరు. (కేంద్రము: శ్రీ భారతి శ్రీ సర్క్యులేటింగు లైబ్రరీ, కుప్పము.)

బాపారావు, అద్దేపల్లి. కీ. శే.

వీరిది విశాఖపట్టణం. వైశ్యులు; బంతి, హాకీ మొదలైన ఆటలలో చాలా ప్రసిద్ధి కెక్కినవారు.

బాలసుందరరావు కె. యమ్. యస్ సి.

గుంటూరుమండలమున దుగ్గిరాల నివాసులు. జంధ్యాల నారాయణమూర్తిగారి కుమారులు. జి. ఐ పి. రైల్వే అసిస్టెంటు ట్రాఫిక్ సూపరింటెండెంటుగా నియమింపబడినారు.

రత్నం, ఆర్.

తుని నివాసులు. హార్మోనియము వాయించుటయందు చాల నేర్పుగలవారు.

మాణిక్యమ్మ, సన్నిధి, కీ. శే.

ఆంధ్రదేశ స్త్రీల సారస్వత పరీక్షయందు ౧౯౩౪ డిసెంబరులో ద్వితీయశ్రేణిలో విజయము గాంచిన ప్రథమ హరిజనయువతి. ఈమె హరిజన నాయకుడు, డా. టి. జియ్యరుదాసు చిన్నచెల్లెలు, పాపము! ౧౫-వ యేట పాము కరచి చనిపోయినది.

రత్నవేలు మొదలియారు, కె. యమ్.

వీరు విశాఖపట్టణ నివాసులు. సుప్రసిద్ధ చిత్రకారులు. వీరు తీసి పంపిన ఛాయాచిత్రములు లండను వెంబ్లీ ప్రదర్శనమున బంగారు పతకమును పారితోషికముగా పడసినవి. ప్రశంసను గన్నవి.

రామమూర్తి, యమ్. ఏ., ప్రతాపగిరి.

వీరు నంద్యాలలో న్యాయవాదిగనున్న ప్ర. గోపాలకృష్ణయ్యగారి రెండవకుమారులు. ఆంగ్లమున మంచి పాండిత్యము గలవారు. గ్రంథములనుకూడ రచించినారు. (బొంబాయి) విల్‌సన్ కళాశాలలో యమ్. ఏ. తరగతికి రాజకీయోపన్యాసకులుగ నున్నారు. వీరు బొంబాయి దగ్గరనున్న కల్యాణినగరమున ఆంధ్రసంఘము నొకదానిని స్థాపించి దాని కధ్యక్షులుగ నున్నారు. ఇచటి యాంధ్రులకెల్లరకు వీరియెడ నాదరాభిమానములు మిక్కుటము.

రామమోహనరాయి

వీరు విశ్వబ్రాహ్మణకులమువారు. ఎలక్ట్రికు విద్య నభ్యసించుటకు ఇంగ్లండు పోయిరి.

సర్దార్ బి. వీరాసామినాయుడు

వీరు పీఠికాపురనివాసులు. చిన్నప్పుడే నేటాలుకు వలసపోయి గొప్పవుద్యోగముచేసి, ప్రస్తుతం విశ్రాంతి తీసికొనిరి. ఆంధ్రుల ఔన్నత్యమునకై అన్నివిధముల పాటుపడుచున్నారు. గతమార్చినెలలో మద్రాసుకు వచ్చియుండి సర్ కే. వి. రెడ్డినాయుడుగారు, డాక్టరు వరదరాజులు నాయుడుగారు, కా. నాగేశ్వరరావు పంతులుగారు మున్నగువారిని సందర్శించి వారి సలహాలనుగైకొని తిరిగి 7-4 36 తేదీన నేటాలునకు వెళ్లిరి. దైవభక్తి, ప్రజాసేవ, స్వ[illegible] మొదలగు వాటియందు వీరి కత్యంత ఆసక్తికలదు,

శ్రీ న. ఆచార్యుడు, గ.

తిరుపతి వీరిజన్మభూమి. ఆంధ్ర విశ్వకళాపరిషత్తు రెండవ తరగతి బి. ఏ., ఆనర్సు (ఆంధ్రమున.)

శ్రీ రామయోగి

నెల్లూరు మండలమునందలి బుచ్చిరెడ్డి పాలెమునకు సమీపమున గల అన్నారెడ్డిపాలెము వీరి నివాసస్థానము. శ్రీ రమణమహర్షి ప్రియ శిష్యులు. జీవన్ముక్తులు. వీరి వయస్సు ౪౧ ఏండ్లు. ౧౯ వ యేట విరాగియై వీరు సర్వసంగ పరిత్యాగము చేసిరి. విశేషకాలము సమాధిస్థులై యుందురు.

లక్ష్మయ్యచౌదరి, దద్దుకూరి.

వీరిది పాల్వంచ సంస్థానములోని బూర్గంపాడు. గొప్ప భూస్వాములు. కమ్మవారు. పరోపకార పరాయణులు.

విశ్వనాథము, ముద్దా.

వీరు విశాఖపట్టణమండలమున, యలమంచిలి చేరువనున్న మేలుపాక నివాసులు. బహుగ్రంథకర్తలు. గ్రంథమండలి నొకదానిని స్థాపించి, వచనగ్రంథములను ప్రచురించుచున్నారు. వీరు స్వయం కృషిచే పైకివచ్చినవారు.

వెంకటాచార్యులు, అంగర, కీ. శే.

రాయవరమున శ్రీ పట్టాభిరామ వైద్యశాలను స్థాపించిన

ప్రకటనల వివరణము

అఖిల్ కిశోర్ రాం,

పి. సీ. కత్రెపాస్టై (గయా) (పు. ౮)

ఇచట తెల్ల మచ్చలకు గొప్ప ఔషధము విక్రయింపబడును. ఫీజు చవకను.

అఘోరీశ్వర ఆయుర్వేద చికిత్సనము

విజయనగరము (పు. ౨౨)

దీనికి డాక్టర్ మద్దాన పాపారావు నాయుడుగారు ప్రొప్రయిటరు. ఇచట మచ్చరోగము కుదుర్చబడును. రోగులకు ఉచితముగా మందివ్వబడును.

అరోరా ఫిలిం కార్పొరేషన్

౬౮, ఆర్మేనియన్ వీధి, మద్రాసు. (పు ౬౩)

ఇచట లంకాదహనము తెలుగులో తయారగుచున్నది. దీనిలో కళియుగ ఆంజనేయ పి. యస్. వదేశరావుగారు మారుతిపాత్ర ధరించెదరు.

ఆనంద పన్నీరు ఫ్యాక్టరీ

రాయపేట, మద్రాసు (పు. ౩౭)

ఇచట పన్నీరు మొదలయిన సుగంధద్రవ్యములు దొరకును.

ఆంధ్ర పబ్లిషింగ్ హౌస్

వేపేరి, మద్రాసు (పు. ౬౫, ౭౦)

[illegible] డైరీలు మొదలయినవి అమ్మబడును,

ఆంధ్రయిన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్

మచిలీపట్నము (పు. ౨౦)

ఈ భీమాకంపెనీ 1925 లో స్థాపింపబడెను. మితవ్యయము తోగూడిన దీని పరిపాలనా సామర్థ్యము యాక్చుయరీగారిచే ప్రశంసింపబడినది. ఈ కంపెనీ యభివృద్ధి ఆంధ్రులు నిజముగా గర్వింపదగిన విషయము. చెన్నపురియందు గల ఆంధ్రుల సౌకర్యార్థమై తంబుచెట్టివీధిలో నెం. ౧౩ గృహమునందు బ్రాంచి యేర్పరచియున్నారు. ఆంధ్రు లందరు దానిని ప్రోత్సాహపరచుట వారివిధి.

ఆయుర్వేదాశ్రమము

గోవిందప్ప నాయుడువీధి, జి. టి. మద్రాసు. (పు. ౧౫)

౧౯౦౭ వ సంవత్సరములో కీ. శే. శ్రీ వైద్యరత్న పండిత డి. గోపాలాచార్యులవారు, లక్షరూప్యముల మూలధనముతో దీనిని స్థాపించియుండిరి. దీని ఔషధములలో "శివామృతము" "బాలభాస్కర" ముఖ్యమైనవి.

ఇండియా ప్రావిడెంట్ కంపెనీ లిమిటెడ్

10 క్లయివ్ వీధి, కలకత్తా (పు. ౮)

ఇది హిందూదేశమున అతిపురాతనమయిన భీమాసంస్థ. చెల్లించిన క్లెయిములమొత్తము 4 లక్షల రూపాయలకు పైగా కలదు.

ఇండో కమర్షియల్ బ్యాంక్ లిమిటెడ్

మాయవరము (పు. ౫౦)

అన్నిరకముల బ్యాంకింగు వ్యవహారములు యిచట నిర్వహింపబడును.

ఇబ్రహీం కరీం అండ్ సన్సు

మద్రాసు (పు. ౩౦)

ఇచట రింగ్, బుట్టమార్కు శ్రేష్ఠమైన గొడుగులు అమ్మబడును.

ఇస్లామియా మిల్సు

పంచలపాళె (పు. ౬౫)

ఇచట స్వదేశీ బనియనులు పలురకములతో తయారగుచున్నవి.

ఇండో యూనియన్ అస్యూరెన్సు కంపెనీ లిమిటెడ్

కలిల్ మాన్షన్సు, గాంటుమోడు మద్రాసు (పు. ౫౯)

ఇది భీమాకంపెనీ. పాలిసీహోల్డరులు పరశముగా సుముఖ సక్రమాభివృద్ధి బొందుచున్న సంస్థ.

ఇండియా యెలెక్ట్రికల్ వర్క్సు లిమిటెడ్;

4,5 సెకండ్ లైన్ బీచి, మదరాసు (పు. ౨౧)

ఇచట ఇండియా, భారత్ ఫ్యానులు అమ్మబడును. ఈ ఫ్యానులు హిందూదేశమంతటను విరివిగా వాడబడుచున్నవి. చల్లనిగాలి వీచును; ఖరీదులు చాల చవకము.

ఈస్టు అండ్ వెస్టు యిన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్

బొంబయి (పు. ౫౮)

దినదినము అభివృద్ధిగాంచుచున్న భీమాసంస్థ. ప్రీమియము రేట్లు చాల చవకమైనవి.

ఈశ్వర ఫార్మసీ.,

పాలకొల్లు, ప. గోదావరి (పు. ౩౪,౩౫,౪౫)

వీరు ఔషధములను తయారుచేసి విక్రయింతురు. కన్ను ప్రదర లేహ్యము పాలసుగంధి లేహ్యము గనోక్సిల్, సోమప్రభ చాల ప్రసిద్ధమైన ఔషధరాజములు.

చెన్న కేశవ ఆయుర్వేద వైద్యశాల

తరకటూరు, కాజపోస్టు, కృష్ణా (పు. ౩౩)

ఇచట గళరోగములకు చికిత్సచేయబడును.

జనరల్ స్వదేశీస్ లిమిటెడ్.,

హైకోర్టు యెదురుగా, మద్రాసు (పు. ౬౩)

ఇచట స్వదేశీలో నాణ్యములైన దుస్తులు వస్త్రములు సరస మగు ధరలకు విక్రయింపబడును.

జనరల్ అస్యూరన్సు సొసైటీ లిమిటెడ్

అజ్మీరు (పు. ౮)

దినదినాభివృద్ధి నొందుచున్న భీమాకంపెని. పాలిసీదారులకు అన్ని సౌకర్యము లొసంగబడును.

జయ్ విజయ యిన్స్యూరెన్సు కంపెనీ లిమిటెడ్

16 లింగిచెట్టివీధి, మదరాసు (పు. ౬, ౩౫)

ఇది నిరంతరాభివృద్ధి గాంచుచున్న భీమాసంస్థ. ఇండ్లలో తక్కువ మొత్తములకుగూడ పాలిసీలు యివ్వబడును. దీనికి జమిలి వమ్మాళ్వారుగారు డైరక్టరు యిన్‌చార్జిగా ప. చేయుచున్నారు

ఏ. జూబెల్

216 కార్నిక్ రోడ్, బొంబయి (పు. ౩౮)

వీరి మంత్రశక్తివలన అన్నికోరికలు నీడేరును.

జోషి అండు కో.,

7 సిప్రల్ మహదేవ్, ఢిల్లీ (పు. ౫౯, ౫౯)

వీరి సరస్వతీ కవచము తాయెతులు చిరకాలమునుండి చాల ప్రసిద్ధికెక్కినవి. మంత్రశక్తిలో విశ్వాసమున్నవారు ఈతాయెతులను ధరించి లాభమొందినట్లుగా అనేక యోగ్యతాపత్రములు కలవు.

ట్రావెన్కూర్ నేషనల్ బ్యాంకి లిమిటెడ్.,

ఆలెప్పి (పు. ౧౦)

ఇది 1912 లో తిరువాన్కూరునందు స్థాపింపబడినది. హెడ్డాఫీసు ఆల్లెప్పి. నానాస్థలములందు బ్రాంచీలుగలవు. బ్యాంకి మిగుల వభివృద్ధిలో నున్నది.

జాన్ డికిన్‌సన్సు అండు కంపెని లిమిటెడ్

9, మెక్లీన్ స్ట్రీట్, మదరాసు (కలరుపుట)

గత సంవత్సరమునందు బ్రిటీషురాజ్యాంగము లందు శ్రీపంచమజార్జి ప్రభువర్యుని రజతోత్సవము గమనార్హము. స్వపరిపాలనముగల వలసరాజ్యములకును బ్రిటీషుస్థానమునకును ప్రభువుసందే పాశబంధ మేర్పడియున్నది. జార్జిప్రభువు పిల్లలకు పంపిన సందేశము వారి సామ్రాజ్యాభిమానమునకు లక్ష్యముగ నున్నది:—

"భావికాలమునందు వర్తమానకాలపు పిల్లలే సామ్రాజ్య పాలకులు కాగలరు. మీరు పెద్దవారైన కాలమును మీదేశమునకు మీమతసోదర్యాసయకర్తలను, సర్వస్వమును సేవాప్రాప్యకముగ సమర్పించుటకు సంసిద్ధులగు మంకుడు రాజసందేశము."

సామ్రాజ్యాంతర్భాగములందును, గ్రేటుబ్రిటనునందును నత్యంతవైభవముగను రజతోత్సవములు జరుపబడినవి. రజతోత్సవములు జరిగిన తరవాతను అనతికాలమునకే శ్రీ జార్జి సార్వభౌముడు పరమపదమును పొందుటయు వేల్సు యువరాజు అష్టమ ఎడ్వర్డు నామమునను రాజ్యాధికారమును బూనుటయును దైవసంఘటనములు. ప్రపంచానుభవమును, స్వాతంత్ర్యయోచనలును గల అష్టమ ఎడ్వర్డు పరిపాలనము సామ్రాజ్యమునందు మానవధర్మాభ్యుదయమునకు వినియోగపడుటకు భగవంతు డనుగ్రహించుగాక!

ప్రపంచ పరిణామము

ప్రపంచపరిణామమునందు పశుబలస్థానమును బుద్ధిబల మాక్రమించినను బుద్ధిబలము పశుబలరూపమును దాల్చుట మానవధర్మైతిహాసములం దాసుర ఘోరేతిహాసము. భారతసంగ్రామసమయమునందువలెను వర్తమాన సమయమునందును సకలరాజ్యములును రాజ్యాదాయము నాయుధధారణనిర్మాణములకు వినియోగించుచు ప్రపంచసంపదలను స్వదేశసంపదలను నాశనము చేయుచున్నవి. గతించిన మహాసంగ్రామమునందు

బ్రిటీషు భాగ్యస్థితికి నిదర్శనమైనను శుభస్థితికి నిదర్శనము కాదు. క్షీణించుచున్న బ్రిటీషువ్యాపార పరిశ్రమాదుల నుద్ధరించుట కాత్మవిశ్వాసమును స్వయంసహాయమును సాధనములు కాని వ్యాపారరక్షణమును పరాక్రమణమును సాధనములు కావు. కన్సర్వేటివు కవచమును ధరించిన జాతీయప్రభుత్వము గత రెండు ఎన్నికలందు విజయమును బడయుట ప్రపంచశాంతికి దురదృష్టము.

ఎన్నికలయందు జాతీయపక్షమునకు రక్షక, ప్రతికూలపక్షమునకు గౌరవ స్థానములు లభించి జాతీయపక్ష ప్రభుత్వము స్థిరపడినది. కార్మికపక్షమునకు ద్రోహము చేసిన రామ్సెమాక్డనాల్డుగారును, వారిపుత్రులును పరాజయమునొందినను జాతీయపక్షనాయకులు తిరిగి వారికి స్థానములను గల్పించుట జాతీయపక్షహృదయమునకు పరమప్రమాణము. జాతీయపక్షమునకు బాల్డువినుగారు నాయకులై ప్రధానమంత్రియగుట గ్రుడ్డిలోను మెల్లమైనను కన్సర్వేటివుపక్షబలము సంగ్రామమునకును, సామ్రాజ్యాభిమానమునకును, పరపీడనమునకును వినియోగపడగలవిధమును గతించిన నాలుగుమాసముల యుదంతమును విస్పష్టము చేయుచున్నది. హిందూస్థానమునకు రాజ్యాంగ సంస్కరణముల రూపమునను పాశబంధములను సమకూర్చిన హోరుగారి నిర్గమనము వారి తాంత్రికహృదయమును వెల్లడిచేయుచున్నది. హోరుగారు అబిసీనియాపట్లను ఇటలీ స్నేహము నపేక్షించి చేసిన యన్యాయముచే, హిందూస్థానము పట్లను చేసినవిధమును ఫెడరేషను ప్రభుత్వము గవర్నరుజనరలు, గవర్నరులరక్షణాధికారములు ధ్రువాధికారములు, సంరక్షణములు మినహాయింపులు విశదము చేయుచున్నవి. ఇండియాబిల్లు మొదటినుండి చివరవరకు సంకుచితముకాని విశాలముకాదు. శాసనమునందు స్వాతంత్ర్య వాతావరణము లేకపోగా కలహకారణము లన్ని సందర్భములందును ప్రత్యక్షమగుచున్నది. హోరు గారిస్థానమును జట్లండుప్రభువుగారును, విల్లింగ్డనుప్రభువు గారిస్థానమును లిన్ లిత్గో ప్రభువుగారును నాక్రమించినను రాజ్యాంగము మామూలు రీతినే నిర్బంధవిధానములతో సాగుచుండు నని యూహింప దగియున్నది.

గత సంవత్సరమునందు బ్రిటీషురాజ్యాంగములందు శ్రీపంచమజార్జి ప్రభువర్యుని రజతోత్సవము గమనార్హము. స్వపరిపాలనముగల వలస రాజ్యములకును బ్రిటీషుస్థానమునకును ప్రభువునందే పాశబంధమేర్పడియున్నది. జార్జిప్రభువు పిల్లలకు పంపిన సందేశము వారి సామ్రాజ్యాభిమానమునకు లక్ష్యముగ నున్నది:—

"భావికాలమునందు వర్తమానకాలపు పిల్లలే సామ్రాజ్య పౌరులు కాగలరు. మీరు పెద్దవారైన కొలదియును మీదేశమునకు మీ మహోన్నతకర్తవ్యములను, సర్వస్వమును సేవాపూర్వకముగ సమర్పించుటకు సంసిద్ధులుగ నుండుట నా సందేశము."

సామ్రాజ్యాంతర్భాగములందును, గ్రేట్బ్రిటనునందును నత్యంతవైభవముగను రజతోత్సవములు జరుపబడినవి. రజతోత్సవములు జరిగిన తరవాతను అనతికాలమునకే శ్రీ జార్జి సార్వభౌముడు పరమపదము నొందుటయు వేల్సు యువరాజు అష్టమ ఎడ్వర్డు నామమునను రాజ్యాధికారమును బూనుటయును దైవసంఘటనములు. ప్రపంచానుభవమును, స్వాతంత్ర్యయోచనలును గల అష్టమ ఎడ్వర్డు పరిపాలనము సామ్రాజ్యమునందు మానవధర్మాభ్యుదయమునకు వినియోగపడుటకు భగవంతు డనుగ్రహించుగాక!

ప్రపంచ పరిణామము

ప్రపంచపరిణామమునందు పశుబలస్థానమును బుద్ధిబల మాక్రమించినను బుద్ధిబలము పశుబలరూపమును దాల్చుట మానవధర్మేతిహాసములం దాసుర ఘోరేతిహాసము. భారతసంగ్రామసమయమునందువలెను వర్తమాన సమయమునందును సకలరాజ్యములును రాజ్యదాయము నాయుధధారణనిర్మాణములకు వినియోగించుచు ప్రపంచసంపదలను స్వదేశసంపదలను నాశనము చేయుచున్నవి. గతించిన మహాసంగ్రామమునంద

౮౫,౦౦,౦౦౦ సైనికులు మృతినొంది, ౫౮,౦౦౦ కోట్ల రూప్యములు వ్యయమై, పరిశ్రమలు పాడై, ప్రపంచము దైన్యావస్థ నాశ్రయించి ప్రజ లన్నాతురులై పరితపించుచున్నను కలహోత్సుకులకును, సంగ్రామప్రియులకును శాంతి గలుగకున్నది. ౧౯౩౬ నందు యూరపు రాజ్యములు, జపాను మొదలగు రాజ్యములు సంగ్రామ సన్నాహములకు ౯౦౦ కోట్ల రూప్యములను వ్యయము చేసినది. ౧౯౩౭ నందు ౧౬౦ కోట్ల రూప్యముల నధికముగను విమాననౌకాదళములకు వ్యయము చేయుటకు గ్రేటుబ్రిటను నిర్ణయించినది. కాలెడి మందుగోట్లతో నిండియున్న ప్రపంచమునం దొకనిప్పురవ్వ ప్రపంచమునంతను తగులబెట్టుటకు చాలియున్నది. ముస్సోలినీగారి శాంతిప్రజ్ఞలను, అబిసీనియను ప్రజల దుఃఖవేదనను, లావలుగారి భేదోపాయములను, ఈడెనుగారి నీతివాక్యములను, హిట్లరుగారి దంభాహంకారములను, ప్రపంచ పరిస్థితులను నవలోకించునపుడు కుజరాజబల మనివార్యమై సంగ్రామదుఃఖానుభవము ధర్మపరిణామమునకు దైవఘటనముగను గనుపడుచున్నది. మహాభారతయుద్ధము విదురభీష్మ ద్రోణాదులను కౌరవపక్షమునకు వలెను బ్రిటీషు ప్రభుత్వ సాహచర్య దోషము హిందూస్తానమును సంగ్రామ ప్రస్థానమునకు బలవంతముగ నాకర్షించుటయును సహజము. రాజకీయార్థిక సాంఘిక మతాది సకలవిషయములందును ఆచారాధికార పాశబద్ధమైన హిందూదేశమునకు ప్రారబ్ధకర్మము నశించుటకు మహావర్తన ప్రాయశ్చిత్తము విధికృతము గావచ్చును. ప్రజలు నియత కర్మానుష్ఠాన పరాయణులై స్వధర్మ నిర్వహణమునకు సంసిద్ధులగుట పరమార్థము.

నానాజాతిసమితి ౧౯౨౦ వ సంవత్సరము జనవరి ౧౦ తేదీని స్థాపింపబడినది. సమితియొక్క సంకల్ప మంతర్జాతీయ సాహచర్యమును, ఆయుధవిసర్జనమును జేసి సకల రాజ్యస్వాతంత్ర్యరక్షణమును జేయుచు ప్రపంచశాంతినిగాపాడుటమైయున్నది

నానాజాతి సమితి


సమితియందు ౬౦ చిన్న పెద్ద రాజ్యములు చేరినవి. సమితి కార్యనిర్వహణమునకై అంగోపాంగము లేర్పడినవి. సమితి వ్యవహారములుమాత్ర మారంభమునుండియును సంశయాస్పదములుగ నుండినవి. అమెరికా సంయుక్త రాష్ట్రములు చేరుటకు నిరాకరించినది. జపాను, జర్మనీ, బ్రెజీలు, కోస్టారికా సభ్యత్వమును మానుకొన్నవి. కారణము సర్వసామాన్యముగను తెలిసిన విషయమే. నానాజాతిసమితి సిద్ధాంతమునందు ప్రపంచశాంతి సంరక్షణమున కేర్పడినను వ్యవహారములందు మొదటను పెద్ద రాజ్యముల లాభసంరక్షణమునకును, తదనంతరము శ్వేత జాతుల స్వత్వసంరక్షణమునకును వినియోగపడు చున్నది. ధర్మ స్వాతంత్ర్యరక్షణమునకు నిరర్థకమైనది. పెద్ద చిన్న రాజ్యముల ధర్మములకును స్వాధీనపరాధీనరాజ్యముల ధర్మములకును శ్వేత శ్వేతేతర రాజ్యముల ధర్మములకును భేదము లేర్పడినవి. సమితి వ్యవహారములందు ఫ్రాన్సు గ్రేటుబ్రిటనులకు గల ప్రతిపత్తి జర్మనీ జపానులకు గలుగకున్నది. ఇటలీపట్ల గల భయగౌరవములు అబిసీనియాపట్ల గలుగకున్నవి. జాతిసమితియందు సభ్యత్వముగలఅబిసీనియామీదనుఇటలీదండయాత్రనాపుటకు సమితికి శక్తిలేకపోయినది. సంగ్రామము ప్రారంభమైన తరువాతనైనను సమితి నిర్ణయించిన ఆంక్షలను ప్రయోగించుటకైనను సమితికి శక్తి లేకపోయినది. సమితియందు ఫ్రాన్సు, బ్రిటను, రష్యా, ఆస్ట్రియా మొదలగు రాజ్యము లన్నియును స్వప్రయోజనముల నారాధించుటలు ధర్మప్రయోజనముల నారాధించుటలేదు. ఈడెనుగారు ఆంక్షలను ప్రయోగింపగోరుటయును, లావలుగారు వేగిరింపవలదని మందలించుటయును సమితి నిరర్థకమైన విధమునకు నిదర్శనము. మహాసామ్రాజ్య వైభవముల ననుభవించుచున్న బ్రిటిషు ఫ్రాన్సు రాజ్యము లాచంద్రార్కము స్వీయభుక్తములను సంరక్షించుకొనుటకు ఏర్పడిన సమితి ప్రపంచవిశ్వాసమునకు పాత్రము గాదు. స్వాతంత్ర్యదాహముచేతను, దారిద్ర్య దాహము చేతను పరితపించుచున్న రాజ్యములకును, శ్వేతేతర

జాతులకును తరణోపాయమును సమితి సమకూర్చనంత వరకును సమితిప్రయోజనము లతిస్వల్పములు. సమితి యింతవరకును, కార్మికవ్యవహారములందును, ఆరోగ్యార్థిక వ్యవహారములందును జేసిన స్వల్పప్రయోజనములను సయితము అబిసీనియావ్యవహారములు నిరర్థకము చేసినవి. అబిసీనియాసంగ్రామము శ్వేతజాతుల స్వార్థపరత్వమును, యూరపురాజ్యముల రాక్షసబల ప్రయోగమును, పెద్దరాజ్యముల తంత్రములను వెల్లడి చేసి సమితిగుట్టును బయటపెట్టినది.

అబిసీనియా సంగ్రామము

అబిసీనియా ఒక్కటియే ఆఫ్రికా ఖండమునందు నిలిచియున్న స్వతంత్రరాజ్యము. ౧౧౫,౨౭,౫౩౦ మైళ్ల విస్తీర్ణము గల శేషించిన ఆఫ్రికాఖండ మంతయును శ్వేతజాతుల వశమైనది. ఆదికాలము నుండియును అబిసీనియా స్వాతంత్ర్యము ననుభవించుచు క్రైస్తవ మతమును స్వీకరించినది. అబిసీనియా ౩,౫౦,౦౦౦ మైళ్ల విస్తీర్ణమును, ఖనిజసంపదలను, ౮,౦౦౦ అడుగుల ఎత్తయిన పీఠభూములను గలిగి నైలునది పుట్టిన ప్రాంతములందు విరాజిల్లుచున్నది. అబిసీనియాను మ్రింగుటకు బ్రిటను, ఫ్రాన్సు, ఇటలీరాజ్యములు ప్రయత్నించియును పరస్పర వైరములవలనను విరమించినవి. అబిసీనియా ౧౯౨౩-వ సంవత్సరమునందు సమితియందు చేరదలచినపుడు బ్రిటను ప్రతిఘటించుటయును, ఇటలీ సమర్థించుటయును సంభవించినది. ౧౮౯౧ నుండియును గ్రేటుబ్రిటను అబిసీనియాయందిటలీప్రయోజనప్రాబల్యముల నామోదించినది. ౧౮౯౬ సంవత్సరమునందు అడోవా యుద్ధమునందు అబిసీనియాసైన్యములు ఇటలీ సైన్యములను సంపూర్ణముగ నోడించినవి. విజయానంతరము అబిసీనియా చక్రవర్తి హైలిసిలాసి అబిసీనియా రాజ్యమును సైన్యములను ప్రబలముచేయుట కుపక్రమించెను. అబిసీనియా సమ్మతింపులేకనే ఫ్రాన్సు గ్రేటుబ్రిటనులు సంగ్రామఫలముగను ఇటలీకి అబిసీనియాను సంక్రమింపజేయుట కంగీకరించినవి. గ్రేటుబ్రిటను ఫ్రాన్సులు ౧౯౨౬-౧౯౩౦ సంవత్సరములం దీసంక్రమణము బలపరచినవి. హోరు లావలు సంధి సూచన లీరహస్య సంధినె సమర్థించినవి. ఇతరరాజ్యములను పంచుకొనుటకును దానము చేయుటకును యూరపు రాజ్యాంగవేత్తలు వెనుదీయనివిధమును అబిసీనియాయుదంతము వెల్లడిచేయుచున్నది. ఇటలీ స్వయముగను అబిసీనియాతో జేసికొనిన సంధి నుల్లంఘించినది; సమితి నియమములను నిరాకరించినది; సంగ్రామధర్మ విరుద్ధముగను ఆసుపత్రులమీదను, నిరాయుధులైన ప్రజలమీదను, గ్రామసీమలమీదను విషాదపూరితము లైన బాంబులవర్షమును గురిపించుచు సర్వసంహారము చేయుచున్నను నివారణోపాయములు గనుపడకున్నవి. అబిసీనియాప్రజల మొరలు, రాణీ రాజుల విన్నపములు, ప్రపంచనిరసనములు నిరర్థకము లైనవి. ఇటలీ జయించి ఆక్రమించిన భాగముల పూర్ణస్వాధీనమును, శేషించిన భాగములమీదను నధికారమును ఇటలీకిచ్చి సంధిచేయుటకు బ్రిటీషు ఫ్రాన్సు మంత్రాంగులు ప్రయత్నించుచున్నారు. గ్రేటుబ్రిటను జర్మనీకి కొంచెమైనను ప్రదేశము నిచ్చుటకు నిరాకరించుచు ఇటలీకి అబిసీనియా నంతయును కట్టిపెట్టుట యేమిధర్మమో బ్రిటిషురాజనీతిజ్ఞులే తెలుపవలసిన విషయము. అబిసీనియావిజయాక్రమణములు కాలాంతరమునందు శ్వేతజాతులకు మహాదుఃఖానుభవమునకు మూలము గాగలదు. యుద్ధము ప్రారంభమై ౭ మాసములైనను యూరపురాజ్యముల తటస్థభావము మానవధర్మ విశ్వాసమును నిర్మూలము చేయుచున్నది. ముస్సొలినీగారు విజయోన్మాద దశయందుండినను ఒక్కక్షణము రోమకసామ్రాజ్య చరిత్రమును సంస్మరించుట వివేకోదయమునకు సాధనము గాగలదు. అబిసీనియాభయంకరసంగ్రామము, జర్మనీ రైనులాండు ఆక్రమణము, జపాను మంగోలియాఆక్రమణము తుర్కీ డార్డెనెల్సు సంరక్షణేచ్ఛ ప్రపంచమునకు రానున్న

౩౭ చూ



౫. స్వదేశిప్రదర్శనమున నూలు వడకుచున్న ఆంధ్రస్త్రీలు



౬. స్వదేశిప్రదర్శనమున జముకాణమును నేయుచున్న స్వీడనుయువతి
(శాంతి నికేతనమున నీమె యుపాధ్యాయిని)



౭. అధ్యక్షుని యూరేగింపు ౧, లక్నో




౮. అధ్యక్షుని యూరేగింపు ౨, లక్నో



౧౩. కార్యనిర్వాహక సంఘసమావేశమునకయి ఆనంద భవనమునకు (అలహాబాదు) పోవుచున్న డా. పట్టాభి, రాజేంద్రప్రసాదులు



౧౪. స్వదేశీప్రదర్శనమున పండ్లను కాయలను పరికించుచున్న గాంధిమహాత్ముడు.



౧౫. వాలంటీరులను పరికించుచున్న గాంధిమహాత్ముడు



౧౭. స్త్రీ పురుష స్వచ్ఛంద సేవాదళము నెదుర నుపన్యసించుచున్న మహాత్ముడు




౧౮. విషయనిర్ణయసభయందలి స్త్రీ బృందము



౧౩. స్త్రీ పురుష స్వచ్ఛంద సేవాదళము నెదుర నుపన్యసించుచున్న మహాత్ముడు



౧౪. విషయనిర్ణయసభయందలి స్త్రీ బృందము



మిశ్ర ప్రకృతి (C. G. J.)



ఊటీ ప్రకృతి (C. G. J.)

పంచతంత్రము

కిళాంబి రాఘవాచార్యులు

పంచతంత్రము ప్రాచ్యకథా వాఙ్మయమున నగ్రస్థానమును వహించుచున్నది. ప్రాచీనకాలమునుండియుఁ బంచతంత్ర మెట్టి ప్రాముఖ్యమును గాంచినదో మనకు దాని భాషాంతరీకరణముల వలన విస్పష్టమగును. పాశ్చాత్య విద్వాంసులలోఁ బెక్కురు హిందూదేశమే కథా వాఙ్మయమున కుత్పత్తిస్థానమని యంగీకరించియున్నారు. పంచతంత్రము ప్రథమమున నెప్పుడు రచింపఁబడినదో, దాని మూల మెట్లుండెనో తెలియుటకుఁ దగిన యాధారములు లేవు. ఆఱవ శతాబ్దమున నిది పారశీక రాజగు 'ఖుస్రూ నూషిర్వాన్' యొక్క యాస్థాన వైద్యుఁడగు 'బర్జుయీ' చేఁ బ్రాచీన పారశీకము, లేక పహ్లవీ (Pahlavi) భాషలోనికి ననువదింపఁబడెను. కాని యది మనకు లభించుటలేదు. పహ్లవీభాషనుండి యాఱవశతాబ్దముననే 'సిరియను భాష' లోనికిని, ఎనిమిదవ శతాబ్దమున 'అరబిక్' భాషలోనికిని నిది పరివర్తిత మొనర్పఁబడినది. ఇవియే మనకు లభించిన ప్రాచీనభాషాంతరీకరణములు. ఈభాషలయందుఁ బంచతంత్ర మను గ్రంథనామము గానవచ్చుటలేదు. కరటక దమనకము లను జంబుకనామముల గ్రహించి Kalilag and Damnag అని సిరియను భాషలోను, Kalilah wa Dimnah అని యారబిక్ భాషలోను బిలువఁబడుచున్నవి. వీనిని మన పంచతంత్రముతోఁ బోల్చిచూచినచో మూలగ్రంథమున నైదుభాగములే కాక మఱికొన్ని భాగము లుండియుండు నని విమర్శకు లూహించుచున్నారు.

అరబ్బీభాషనుండి పదునొకండవ శతాబ్దమున గ్రీకుభాషలోనికిని, దానినుండి పదునాఱవ శతాబ్దమున నిటలీభాషలోనికిని, పందొమ్మిదవ శతాబ్దమున జర్మను, ఇంగ్లీషు భాషలలోనికిని నీగ్రంథ మనువదింపఁబడినది. మఱియు నరబ్బీగ్రంథము ననుసరించి క్రీ. శ. 1140 ప్రాంతమున నబ్దుల్ హమీదుచేఁ బారశీకభాషలో రచింపఁబడిన గ్రంథమునుండి పదునైదవ శతాబ్దమునఁ బారశీకముననే 'అన్వారీ సుహైలీ' అను గ్రంథము రచింపఁబడెను. దీనినిబట్టి ఫ్రెంచి, ఇంగ్లీషు, స్వీడిషు, జర్మను మున్నగు భాషలలోఁ బెక్కు భాషాంతరీకరణములు గలవు. పండ్రెండవ శతాబ్దమున 'జోల్' అనువానిచే రచింపఁబడిన 'హీబ్రూ' పరివర్తనమునుండి 'జాన్ ఆఫ్ కాపువా' చే లాటినుభాషలో మఱియొక గ్రంథము రచింపఁబడెను.

కేవలము భాషాంతరీకరణములు ప్రకటన యటుండఁ బంచతంత్రములోని కథలు కొన్ని పాశ్చాత్యవాఙ్మయములఁ గానవచ్చుచున్నవి. గెస్టారోమనోరమ్(Gesta Romanarum) నందును, బొకాషియో (Boccacio), ఛాసరు (Chaucer), లా ఫాంటైను (La Fontaine), గ్రిమ్ (Grimm) మొదలగువారి గ్రంథములందును బంచతంత్రమునందలి కథలు గలవు. లా ఫాంటైను తన గ్రంథమున హైందవ ఋషియగు పిల్పాయి (బిడ్పాయి) నుండి చాల కథలను గైకొంటినని వ్రాసియున్నాఁడు. పిల్పాయియనునది విద్యాపతి యను సంస్కృతపదమునకు రూపాంతర మని పాశ్చాత్యులు వ్రాసియున్నారు. కథావాఙ్మయమంతయుఁ బెక్కువిషయముల హిందూదేశమున నభివృద్ధిగాంచుటచే నచటినుండియే పాశ్చాత్యులు గైకొని రనుట యుక్తము. బౌద్ధగ్రంథపరివర్తకు లగు 'రిస్ డేవిడ్సు' (Rhys Davids) మున్నగువా రటులనే యూహించుచున్నారు. పాశ్చాత్యదేశములనుండి, ముఖ్యముగ గ్రీసుదేశమునుండి హిందువు లీకథలను గైకొనిరను వాదమును గలదు (వీబరు, బెన్ఫే, బెరడీలు కీతు మున్నగువారు). అది సహేతుకము కాదు.

పంచతంత్రము - బౌద్ధ వాఙ్మయము

బుద్ధుని నిర్యాణానంతరము రెండు మూఁడు శతాబ్దములకు క్రీ. పూ. 250 సంవత్సరప్రాంతమునఁ బాటలీ

పుత్ర నగరమున జాతకకథలు సమకూర్పఁబడెనని తెలియుచున్నది. పంచతంత్రములోని కథలు కొన్ని జాతక కథలయందుఁ గలవు. సుప్రసిద్ధమగు బార్హట్ స్తూప (Barhut Stupa) మునఁ బంచతంత్రకథలు కొన్ని చిత్రింపఁబడినవి.

(౧) సిహచమ్మ జాతకము-(Fausboll - Jataka Stories No, 189) సింహచర్మమును ధరించిన గార్దభము కథ.

(౨) కచ్ఛపజాతకము (No. 215) ప్రలాపముచేఁ జెడిన కచ్ఛపవృత్తాంత మిందుఁగలదు.

(౩) వినీల జాతకము (No. 160) హిమాలయమునకుఁ గొనిపోఁబడిన కాకవృత్తాంతము.

(౪) జంబుఖాదక జాతకము (No. 294) జంబుకము వాయసమును మోసగించి యామిషమును గైకొనిన కథ.

(౫) కోతి గుండెకాయ కథ No. 208).

పంచతంత్రము బౌద్ధగ్రంథము కాకపోయినను, గొంతవఱకు బౌద్ధకథలపై నాధారపడియున్నదని మాగ్డొనలు తన సంస్కృతవాఙ్మయచరిత్రమున వ్రాసియున్నాఁడు. ఏడవ శతాబ్దమునాఁటికే బౌద్ధగ్రంథములనుండి చాలకథలు చైనాభాషలోని కనువర్తింపఁబడినటులు దెలియుచున్నది. పైఁ దెలుపఁబడిన జాతకకథలు పంచతంత్రమునఁ జేర్పఁబడినవా, లేక పంచతంత్రకథల ననుసరించి బుద్ధుని యవతారవిశేషములఁ దెలుపుటకై జాతకకథలు రచింపఁబడినవా యనువిషయమున భిన్నాభిప్రాయములు గలవు. రెండును జనసామాన్య గాథలపై నాధారపడి యుండవచ్చునని కొందఱు వ్రాయుచున్నారు. బుద్ధుని యవతారవిశేషములఁ దెలుపుటకై కొన్ని కథలను బౌద్ధులు గైకొనినుటయే యుక్తియుక్తము.

పంచతంత్రము - సంస్కృత కథావాఙ్మయము

ప్రాచీనకాలమున బృహత్కథయొకటికలదనియు, దానిని గుణాఢ్యుఁడు పైశాచిభాషలో రచించెననియు మనకు క్షేమేంద్రుని బృహత్కథామంజరివలనను సోమదేవుని కథాసరిత్సాగరమువలనను దెలియుచున్నది. 'భూతభాషామయీం ప్రాహు రద్భుతార్థాం బృహత్కథాం' అని దండి తనకావ్యాదర్శమున దానిం బ్రశంసించెను. బాణ సుబంధులును బృహత్కథను తమ కావ్యములఁ బేర్కొనియున్నారు. ఈబృహత్కథ క్రీ. 1-2 శతాబ్దములనాఁటికి రచియింపఁబడియుండునని బ్యూలరు (Buhler) మొదలగువారు తలఁచుచున్నారు. క్షేమేంద్రుఁడును, సోమదేవుఁడును దమ గ్రంథములు బృహత్కథానుసారముగ రచించియుండుటచేఁ, వానియందలి కథలు మూలమునఁగూడ నుండియుండునని మనమూహింపనగును. కథాసరిత్సాగరమున శక్తియశోలంబకములోఁ (తరంగ ౬౦-౬౫) గొన్ని పంచతంత్రకథలు గలవు. కొందఱు విమర్శకులు పంచతంత్రములోని కథలెవకో బృహత్కథయం దుఁ జేర్చియుండిరని యూహించుచున్నారు. ఇది విమర్శనీయము.

(౨) పంచతంత్రము ననుసరించి నారాయణ పండితుఁడు తన హితోపదేశమును రచించెను. ధవళచంద్రుని యాస్థానమునఁ గలఁడనుటయే కాని యాతని కాలనిర్ణయమునకుఁ దగిన యాధారములు లేవు. ఈ గ్రంథము పంచతంత్రముకంటెను విశేషముగ మన్ననందుచు బాలురచేఁ బఠింపఁబడుచున్నది. పాశ్చాత్య దేశములలో, నందు ముఖ్యముగ నింగ్లండు దేశమున సంస్కృత విద్యాభ్యసన మొనర్చువారిచే నిది ప్రథమమునఁ బఠింపఁబడుచున్నదని మాగ్డొనలు వ్రాసియున్నాఁడు. ఇందుఁ బంచతంత్రకథలు చాలవఱకుఁ గలవు.

(3) క్రీ. శ. 10-12 శతాబ్దముల నడుమ జైనులచే 'పంచాఖ్యానక, తంత్రాఖ్యాయిక' లను పేరఁ గథలు రెండుమారులు రచింపఁబడినవి. అందు రెండవది పూర్ణభద్రవిరచితము. పంచతంత్రమునకు మొదటి గ్రంథము చేరువుగ నున్నదని పలువు రంగీకరించియున్నారు. పూర్ణభద్రుని గ్రంథమునఁ బెక్కుకథలు తరువాతఁ

...నవి. పంచాఖ్యానకము నెవరు రచించిరో తెలియుట లేదు. కాని పదునేడవశతాబ్దమున దానికి వివరణముగఁ పంచాఖ్యానోద్ధార మను గ్రంథము మేఘవిజయునిచే రచింపఁబడినది.

దేశభాషలలోఁ బంచతంత్రము

పంచతంత్రమును, హితోపదేశమును సంస్కృత మభ్యసించు బాలురకుఁ బఠనీయ గ్రంథము లగుటచే కాక దేశభాషలలోనికిఁ బెక్కుసారు లనువదింపఁబడినవి. అధునాతన గ్రంథము లటుండ నాంధ్రమునఁ బంచతంత్రమును నారాయణకవియు, వేంకటనాథకవియుఁ గావ్యములుగఁ బదునైదవ పదునాఱవ శతాబ్దముల రచించిరి. దుర్గసింహుఁడు పదునొకండవ శతాబ్దమున నే కన్నడభాషలోనికిఁ బరివర్తన మొనర్చెను. వంగభాషయందు దీనికిఁ బ్రాచీనపరివర్తనములు గానవచ్చుట లేదు. కాని పందొమ్మిదవ శతాబ్దారంభమున మృత్యుంజయుఁడను కవి భేతాళపంచవింశతికథలను, హితోపదేశమును వంగభాషలో రచించెను. గుజరాతీ, మహారాష్ట్రము, తమిళము మున్నగు భాషలలోఁగూడ దీనికిఁ బరివర్తనములు గలవు. ఇదియే పంచతంత్రముయొక్క ప్రాముఖ్యమును వేనోళ్లఁ జాటుచున్నది.

పంచతంత్రము - వివిధప్రతులు

పంచతంత్రమునకు వివిధదేశప్రతులు గన్పడుచున్నవి. వాని మూలము లొకదానితో నొకటి సరిపోవుట లేదు. కాశ్మీర, నేపాళ, దాక్షిణాత్యప్రతులు వీనిలో ముఖ్యములైనవి. తంత్రాఖ్యాయిక, కథాసరిత్సాగరము, బృహత్కథామంజరి మున్నగు గ్రంథములలోని భాగము బహుప్రాచీనమైనదని పలువు రంగీకరించియున్నారు. వివిధప్రతులను సంగ్రహించి పాశ్చాత్య విద్వాంసులు హెర్టల్ (Hertel), బ్యూలరు (Buhler), కీల్‌హారన్ (Keilhorn), ఎడ్గర్టన్ (Edgerton) మొదలగువారు తమతమ పంచతంత్రములఁ బ్రకటించియున్నారు. దాక్షిణాత్యప్రతుల మూలములును భిన్నమార్గములఁ బ్రోక్కుచున్నవి. తొంబదియాఱు కథలు గల పంచతంత్రప్రతియుఁ గలదు. అదియే డూబోగారి (Dubois) పంచతంత్రకథలకు మూలమని వారు వ్రాసియున్నారు.

పంచతంత్రము - స్మృతులు, శాస్త్రగ్రంథములు

పంచతంత్రము ధర్మార్థ కామ మోక్షములను గూర్చిన పలువిషయములఁ గథాపూర్వకముగ రాజపుత్రుల కుపదేశించుటకై రచింపఁబడియుండుటవలన నందు పెక్కుశ్లోకములు మన్వాదిస్మృతులనుండి కైకొనఁబడినవి. పెక్కుతావుల 'తథాచ మనుః', 'తతో ధర్మశాస్త్రాణి మన్వాదీని', 'ఇతినారదోఽబ్రవీత్' మున్నగునవి గలవు. మిత్రభేదమునందలి (౧-33౮) "శ్లేష్మాశ్రు బాంధవై ర్ముక్తం......" అనుశ్లోకము యాజ్ఞవల్క్యస్మృతిలో నున్నది. పంచతంత్రకారునికి స్మృతులు, పురాణములు, నీతిశాస్త్రగ్రంథములును దెలియుననుట స్పష్టము. మనుస్మృతి క్రీ. శ. 2. 3 శతాబ్దములనాఁటికి రచింపఁబడియుండునని పాశ్చాత్యులు తలఁచుచున్నారు. పంచతంత్రమునఁ గన్పడు మనుస్మృతి శ్లోకముల నిటఁ జూపుచున్నాఁడను:

పంచ. ౧-౧౭౧ "తృణాని భూమి రుదకం"
మను. 3-౧౦౧

౧-౪౪ "ఆకారై రింగితై ర్గత్యా" ౮-౨౬

౧-3౪౪ "ప్రజానాం ధర్మషడ్భాగో" ౮-3౦౪

౨-౧౪ "శత మేకోఽపి సంధత్తే" ౭-౭౪

3-౮౫ "క్షేమ్యాం సస్యప్రదాం" ౭-౨౧౨

3-౮౬ "ఆపదర్థే ధనంరక్షేత్" ౭-౨౧3

3-౨౬ "భూమి ర్మిత్రం హిరణ్యంచ"

ఈశ్లోకము కొలఁదిమార్పులతో మనుస్మృతి (౭-౨౦౮) యం దున్నది.

స్మృతులేకాక పంచతంత్రమున బృహస్పతి, ఔశనసుఁడు, చాణక్యుఁడు, శాలిహోత్రుఁడు, వాత్స్యాయనుఁడు మున్నగువారి శాస్త్రగ్రంథముల ప్రశంస

పెక్కు స్థలములఁ గలదు. వీరందఱును మిగులఁ బ్రాచీనులు. ఇది పంచతంత్ర కాలనిర్ణయమున కుపకరింపదు.

"ధర్మశాస్త్రాణి మన్వాదీని, అర్థశాస్త్రాణి చాణక్యాదీని, కామశాస్త్రాణి వాత్స్యాయనాదీని"

పంచ. పు. ౨.

"ఇత్యువాచ బృహస్పతిః" ౪-౧౯ శ్లో.

"బుద్ధ్యా యతో హతా నందా శ్చాణక్యే నాసిపాణయః" ౫-౪౭ శ్లో.

"భార్గవోఽబ్రవీత్" ౫-౬౩ శ్లో.

"ఔశనస బార్హస్పత్య చాణక్య మతవి త్తదను స్థాతాచ" ౫-పుట ౫౭.

"శాలిహోత్రేణ పున రేతద ప్యుక్తమ్"

౫-పు. ౫౮.

"ప్రోక్త మృగవిద్యే భగవతా శాలిహోత్రేణ"

పు. ౫౯.

"శాస్త్రంచ యస్యోశనసా ప్రణీతం" ౫-౬౦ శ్లో.

"శాత్రిశేషం యావ ద్వాత్స్యాయనోక్తవిధినా నిషేవ్య" ౧-పుట ౩౮.

ఇందుఁ జాణక్య బృహస్పతు లర్థశాస్త్రములను, శుక్రుఁడు నీతిసారమును రచించిరి. శాలిహోత్రుఁడు పశువైద్యశాస్త్రమును రచించెను. అందలి భాగములు కొన్ని క్రీస్తునకు పూర్వము నాఱవ శతాబ్దమునఁ గలవని విమర్శకులు వ్రాయుచున్నారు.

మఱియుఁ బంచతంత్రమున దామోదరుని కుట్టనీమతము, వరాహమిహిరుని బృహత్సంహిత, కామందక నీతిసారము, రతిరహస్యము మున్నగు గ్రంథములనుండి కొన్నిశ్లోకము లచటనచట నుదాహరింపఁబడినవి. వరాహమిహిరుఁడు తన బృహత్సంహితను క్రీ. శ. 550 ప్రాంతమున రచించెనని తెలియుచున్నది. పంచతంత్రము క్రీ. శ. 531-579 వఱకు రాజ్యమేలిన ఖుస్రూనూషిర్వాన్ కాలమున పహ్లవిభాషలోని కనువదింపఁబడుటచే నప్పటి కొకశతాబ్దమునుండియైనను బ్రాముఖ్యమును గాంచియుండవలయును. వరాహమిహిరుని గ్రంథమును బంచతంత్రకారుఁడు చూచియుండెననుట యుక్తియుక్తము కాదు. బృహత్సంహితలోని శ్లోకములు దరువాతఁ బంచతంత్రమున నెవరో చేర్చియుందురు. కుట్టనీమతకర్తయగు దామోదరగుప్తుఁడు కాశ్మీర దేశ ప్రభువగు జయాపీడుని (క్రీ. శ. 779-813) మంత్రి యగుటచే నాతని గ్రంథములోని శ్లోకములుఁగూడ నిటీవల చేర్చియుందురు. కామందకనీతిసార కాలమును వాఙ్మయ పరిశోధకులు సరిగ నిర్ణయించి యుండలేదు. కామందకి చాణక్యుని శిష్యుఁడనియు, నాతని గ్రంథముపై నాధారపడి తన నీతిసారమును రచించెననియు మాత్రము మనకుఁ దెలియును. కామందకమునుండి యిరువది శ్లోకములు పంచతంత్రమున నీయఁబడినవి. రతిరహస్యముకూడఁ గుట్టనీమతమువలె నాధునికగ్రంథమే కాఁబట్టి గ్రంథములలోని శ్లోకము లిటీవలఁ బంచతంత్రమునఁ జేర్పఁబడియుండవచ్చుననుటయే సమంజసము.

పంచతంత్రము - రామాయణ మహాభారతములు

పంచతంత్రములో మహాభారతములోని శ్లోకములు సుమారు ముప్పది గన్పడుచున్నవి. రామాయణమునుండి రెండుమూఁడు శ్లోకములుమాత్రమే గైకొనఁబడినవి. గ్రంథవిస్తరభీతిచే వాని నిటఁజూపలేదు. మహాభారత రచనము క్రీస్తుపూర్వమే ప్రారంభింపఁబడెననియు, క్రీ. శ. 1, 2 శతాబ్దములనాఁటి కిప్పటి స్వరూపమును గాంచెననియు విమర్శకుల యభిప్రాయము. అది పంచమవేదమని పిలువఁబడి ధర్మార్థ కామమోక్షములు బోధించు వివిధవిషయముల నుద్ఘాటించుచున్నది. అట్టియెడఁ బంచతంత్రకారుఁడు తాను వచింపఁబోవు నీతులకుఁ బ్రమాణముగ మహాభారతమునుండి శ్లోకముల నుదాహరించుకొనెననుటయే యుక్తము. అందువలనఁ బంచతంత్రము క్రీ. శ. 1, 2 శతాబ్దములకుఁ దరువాత రచింపఁబడియుండవలెను.

పంచతంత్రము - కావ్యనాటకములు

పంచతంత్రములోని 'ఏతా హసంతి చ రుదంతి చ కార్యహేతోః,' "సముద్రవీచీవ చలస్వభావాః," (౧-౧౯౨,౧౯౪) అను శ్లోకములు మృచ్ఛకటికములోఁ గలవు (అంక ౪). మృచ్ఛకటికము క్రీ. శ. 3, 4 శతాబ్దముల నాటి గ్రంథమని విమర్శకులు నుడువుచున్నారు. పంచతంత్రములో నీశ్లోకములు యువతీగర్హణవిషయమున చేయఁబడినవి. ఈసందర్భమునఁ బదునాఁడు శ్లోకములు గలవు. 'ఏవ మనేకాని సూక్తాని చింతయతస్తస్య......' అని యాఘట్టము ముగింపఁబడినది. పంచతంత్రమున నివి మృచ్ఛకటికమునుండి గైకొనఁబడెనని తోఁచుచున్నది.

మఱియుఁ గాళిదాసుని కుమారసంభవములోని (౨-౫౫)

"ఇతః స దైత్యః ప్రాప్తశ్రీర్నేత ఏవార్హతి క్షయమ్,
విషవృక్షోऽపి సంవర్ధ్య స్వయం ఛేత్తు మసాంప్రతమ్,"

అని బ్రహ్మ తారకాసురునిగూర్చి చెప్పిన శ్లోకము సంజీవకునిగూర్చి పింగళకుఁడు చెప్పినట్లు గలదు. మహాకవి కాళిదాసుఁడు పాశ్చాత్యు లంగీకరించినట్లు గుప్తరాజులకాలముననే యుండినచో నీశ్లోకమును నాల్గవశతాబ్దానంతరము పంచతంత్రకారుఁడు గైకొనియుండును. పంచతంత్రమునందలి శ్లోకములు కొన్ని శార్ఙ్గధరపద్ధతి, సుభాషితావళి మున్నగు గ్రంథములందు బిజ్జ, ముక్తాపీడ, కృష్ణమిశ్ర, విక్రమాదిత్య, మసూరాక్షి, భట్టోద్భటుల కారోపింపఁబడినవి. వీని సత్యాసత్యనిర్ణయమునకు వలయు నాధారములు మృగ్యములు. సుభాషితావళి మున్నగు గ్రంథములను శ్లోకకర్తలవిషయమునఁ బ్రమాణముగఁ గైకొనరాదు.

ఈక్రిందిశ్లోకములు రెండును మాఘుని శిశుపాలవధ మహాకావ్యమునుండి (స. ౨-౧౦, ౫౪ శ్లో.) పంచతంత్రమునఁ జేర్పఁబడినవి :

"ఉత్తిష్ఠమానస్తు పరో నోపేక్ష్యః పథ్యమిచ్ఛతా,
సమౌ హి శిష్టై రామ్నాతౌ వర్త్స్యంతా
వామయస్స చ." (పంచ ౧-౨౩౪)

"చతుర్థోపాయసాధ్యేతు రిపౌ సాంత్వమపక్రియా,
స్వేద్యమామజ్వరం ప్రాజ్ఞః కోంభసా పరిషించతి."
(3-౨౪)

పంచతంత్రము - భర్తృహరిసుభాషితశతకత్రయము

భర్తృహరిశతకత్రయమునఁ బంచతంత్రములోనివి పండ్రెండు శ్లోకములు కొలఁదిమార్పుతోఁ గన్పడుచున్నవి. భర్తృహరి మిగుల ప్రాచీనుఁడని పలువు రంగీకరించియున్నారు. కాని యతనికాలమును సరిగ నిర్ధారణ మొనర్పియుండలేదు. వాక్యపదీయ, శతకత్రయకర్త లొకరా, యిరువురా యను విషయ మింకను సంశయగ్రస్తమై యున్నది. చీనాయాత్రికుఁడగు 'ఇట్సింగు' వ్రాఁతలనుబట్టి 'మాక్సుముల్లర్' మొదలగువారు వీరి నైక్యమును సిద్ధాంతీకరించిరి. కాని వాక్యపదీయకర్త బౌద్ధుఁ డగుటవలనను, బౌద్ధమతసూచనలు శతకత్రయమునఁ గన్పడకపోవుటచేతను వారిర్వురు ప్రత్యేకవ్యక్తులని 'కీత్' మున్నగువారు వ్రాసియున్నారు. భర్తృహరికి భట్టి విక్రమార్కులతోడి సంబంధము నిరాధారమగు విషయములనుబట్టి యూహింపఁబడినది. శతకత్రయములోని శైలిని బరిశీలించినచో నందలి శ్లోకముల నొకకవియే రచించియుండు నని మన మూహింపవలసియున్నది. కాని కొన్నిశ్లోకము లితర గ్రంథములనుండి యందుఁ జేర్పఁబడియుండెననుట స్పష్టము. పంచతంత్ర శతకత్రయముల పౌర్వాపర్యముల నిర్ణయించుట సులభమగువిషయము కాదు. ఒకవేళ పంచతంత్రకారుఁడు కొన్నిశ్లోకముల శతకత్రయమునుండి గైకొనియుండవచ్చును. లేదా వాని నెవరయినఁ బంచతంత్రమున బటివలఁ జేర్చియుండవచ్చును. రెండు గ్రంథములఁ గన్పడు శ్లోకము లిట చూపఁబడినవి :

౧. ౧-౮౭, ౯౯ "మధుతిష్ఠతి వాచి యోషితాం" శృంగార. ౬౦.

౨. ౧-౧౩౫ "జల్పంతి సార్ధమన్యేన" శృం. ౫౦.

3. ౧-౧౬౯ "దౌర్మంత్ర్యాన్నృపతిర్వినశ్యతి" నీతి. 33.

౪. ౧-౧౯౧ "ఆవర్తః సంశయానాం" శృం ౪౫.

౫. ౧-౩౫౦ "వంతప్తాయసి" నీతి ౫౮.

౬. ౧-౨౭౫ "నత్యాన్ఫృతాచ" ,, ౩౮.

౭. ౨-౧౯ "రవినిశాకరయోర్గ్రహపీడనం" నీతి. ౮౫

౮. ౩-౧౭౭ "ప్రారభ్యతే నఖలు" ,, ౭౨

౯. ౪-౩౨ "నామృతం నవిషం కించిత్" శృం. ౪౪

౧౦. ౪-౩౪ "స్త్రీముద్రాం ఝషకేతనస్య" శృం. ౭౯

౧౧. ౪-౭౭ "శ్వేతం పరం శిరసి వీక్ష్య" వైరాగ్య. ౭౭

౧౨. ౪-౭౮ "గాత్రం సంకుచితం" ,, ౭౬.

౧౩. ౫-౨౬ "తా నీంద్రియా ణ్యవికలాని" ఇది నీతిశతకములోని దని తెలాంగుగారు తమ యుపోద్ఘాతమున వ్రాసియున్నారు.

౧౪. ౧-౨౭౫ "సేవాధర్మః పరమగహనః" ఇందలి నాల్గవపాదముమాత్రమే నీతిశతకమున ౪౭వ శ్లోకమునఁ గలదు. ఈసందర్భమున బొంబాయి సంస్కృత గ్రంథావళిలో బ్యూలరు, కీల్‌హారనుగార్లచేఁ బ్రకటింపఁబడిన పంచతంత్ర ముపయోగింపఁబడినది.

పంచతంత్రము - జైన బౌద్ధమతములు

పంచతంత్రము బౌద్ధగ్రంథము కాదు. అది హిందూధర్మ పునరుద్ధారణమునకే రచింపఁబడిన దనియు, జైనబౌద్ధ యుగముల యనంతరము గుప్తసామ్రాజ్యాధీశుల కాలమున రచింపఁబడియుండు ననియు (క్రీ. శ. 4, 5 శతాబ్దములు) మార్గోసలు మున్నగువారు వ్రాసియున్నారు. అపరీక్షితకారక మను నైదవతంత్రమున మొదటికథయందు జైనబౌద్ధుల ప్రశంసగలదు.

'అథ తస్య స్వప్నే పద్మనిధిః క్షపణకరూపీ దర్శనం గత్వా ప్రోవాచ' (౫. పుట ౩౯)

'క్షపణకవిహారం గత్వా జినేంద్రస్య ప్రదక్షిణాత్రయం విధాయ. (౫. పు. ౩౯)

'జయంతి తే జినా యేషాం కేవలజ్ఞానశాలినామ్' శ్లో-౧౨

'సా జిహ్వా యా జినం స్తౌతి త చ్చిత్తం యజ్జినే రతమ్' శ్లో. ౧౩.

హర్షకృతనాగానందనాటకములోని నాందీశ్లోకము (ధ్యానవ్యాజ ముపేత్య) గూడ పై సందర్భముననే పంచతంత్రమునఁ గలదు. (౫-౧౪)

పంచతంత్రకాలము

పైఁ జర్చింపఁబడిన విషయములవలనఁ బంచతంత్రము రామాయణ, మహాభారత యుగానంతరమున క్రీ. శ. 550 సంవత్సరమునకుఁ బూర్వమే రచింపఁబడి యుండుననియుఁ, దరువాత శిశుపాలవధ, నాగానందము, బృహత్సంహిత, కుట్టనీమతము మున్నగు గ్రంథములనుండి పెక్కుశ్లోకము లందు నీతిశాస్త్రప్రమాణములకై చేర్పఁ బడియుండుననియు విస్పష్టము. పారశీకభాషలోని కాలిక శతాబ్దముననే పరివర్తింపఁబడుటవలన నిది 4, 5 శతాబ్దములనాఁటికే రచింపఁబడియుండ నగును. ఒకవేళ మార్గోసలుగారు వ్రాసినటుల గుప్తులకాలమునాటి దేమో? పాశ్చాత్య భాషలనుండి దీనారము (Latin-Denarius), ద్రమ్మ (Greek-Drachma) మున్నగు పదములు గైకొనఁబడినవి. కౌటిల్యుని దని ప్రకటింపఁబడిన యర్థశాస్త్ర మప్పటికున్నను, లేకపోయినను బంచతంత్రకారునికిఁ గామందకనీతిసారము గాని, తత్పూర్వవిరచితములగు నర్థశాస్త్రములుగాని పరిచితములనుట స్పష్టము. రామాయణాది గ్రంథములవలె నసభ్యమును, సులభమును నగుశైలిఁ రచింపఁబడకపోవుటచేనిది కావ్యయుగమున రచింపఁబడినదని యూహింపవచ్చును. గ్రంథకర్త యెవరో నిర్ధారణ మొనర్చుటకుఁ దగిన యాధారములు లేవు. ప్రథమమునఁ దెలుపఁబడిన విష్ణుశర్మయే గ్రంథకర్త యగునో? వతఁడు మహిళారోప్యనగరమునకుఁ బ్రభువగు నమరశక్తిసూనులకు విద్య గఱపుటకై

దీని రచించియుండుటచే దాక్షిణాత్యుఁడే యగును. ఇదియును నిరాధారమని 'కీత్' తన సంస్కృత వాఙ్మయ చరిత్రమున వ్రాసియున్నాఁడు. హిందూదేశమున విశేషప్రాముఖ్యమును గాంచియుండుటచే నీగ్రంథము పెక్కుమార్పులను జెందియున్నది. వివిధదేశ ప్రతులను కథాసరిత్సాగరాది గ్రంథములతో సంప్రతించి మూలప్రతిని నిర్ణయించుటకు ప్రాచ్యపాశ్చాత్యులు శ్రమపడుచున్నారు. కాని యీప్రయత్నము మింకను సఫలము కాలేదు

గ్రంథప్రాశస్త్యము

వేదయుగమునాఁటినుండియు జంతుజాలమునకు సంబంధించిన కథలు హిందూదేశమునఁ గలవు. కాని వాని నన్నిటిని పుష్పమాలయందువలె నొక్కగ్రంథమున సమకూర్చి యందు ధర్మార్థకామమోక్షములు నుపదేశించు నీతుల నుద్ఘాటించు గ్రంథములలో నిది మిన్నయైయున్నది. అందును గథలలోఁ గథల నిమిడ్చెడి బుద్ధికౌశలములు హైందవులవేయనియు, వీరినుండియే అరబ్బులు మున్నగువారిట్టి కథారచనమును దమ 'అరేబియను నైట్సు' మొదలగువానియందుఁ గైకొనిరనియు, నిట్టిరచనము చైనాదేశీయుల పెట్టెల దొంతరవలె (Like a set of chinese boxes) హృద్యముగ నుండుననియు మాక్డొనెలు ప్రశంసించియున్నాఁడు. కథలన్నియు వచనరూపముననే రచింపఁబడినవి. అందు దుగ్గడింపఁబడిన నీతులుమాత్రము శ్లోకరూపము నందినవి. మానవచేష్టాదికముల ననుకరించు జంతువుల కథలగుటచే నొక యపూర్వమగు హాస్య (Quaint humour) మిందుఁ గలదు. అదియుంగాక ఇవి మానవులందుఁ గల దుర్గుణాదికముల గర్హించుచు వారిని సన్మార్గవర్తనులఁ జేయుచున్నవి. ఇందుపదేశింపఁబడిన నీతులు కేవలము లౌకికమార్గానుసారుల యుపదేశములు కావు. ప్రతివిషయమును ధర్మశాస్త్రానుసారముగఁ బ్రతిపాదింపఁబడియున్నది. అందుననే నాఁటికిని నేఁటికిం ఈగ్రంథ మందఱిచేతను బఠింపఁబడి మన్ననను గాంచుచున్నది.



ఆలోచన



అవన్నియు నీ కనువేనా?

ఆంధ్రవిశారద తాపీ ధర్మారావు.

రంగము 1

[పేద ఇల్లు. సాయంకాలము 3 త్త గంటలవేళ. కోదండరాయల రంగంబున విశ్వకళాపరిషత్తులో "ఆంధ్ర ప్రబంధ వికసనము"ను గూర్చి ఉపన్యసించుటకు సిద్ధపడుచుండును. చినిగినచొక్కా తొడుగు కొనును.]



ఉమ

అబ్బ! జేబుదగ్గర ఎంతచినిగిపోయినది! ఇంకొకచొక్కా ఉన్నదికదా, అది తొడుగుకొనగూడదా?

కోదండరాయలు

అవి ఇంతకన్నను అన్యాయముగా చినిగినది. ఉన్న రెండింటిలో ఇదే మంచిది. (చినుగు సవరించుటకు ప్రయత్నము చేయుచు) కుట్టుటకుగూడ వీలులేనట్లున్నది. పోనిమ్ము. కోటుక్రింద కనబడకుండును. (కోటు తొడుగుకొనుచుండగను. చినుగు కనబడుచునేఉండును)

ఉమ

అయ్యో! కోటు వేసుకొనినను చినుగు బయటికి కనబడునండీ.

కోదండరాయలు

ఆ.........(ఆలోచనతో)...... దారిద్ర్యమును కప్పుట ఎంతకష్టము!......ఉమా, ఆ కండువా తెమ్ము చలానము.

ఉమ

(కండువా అందిచ్చును.)

కోదండరాయలు

(కండువాను మెడమీదుగా వేసికొని, ఎడమకోనను కోటుక్రిందుగా కుడివైపున మప్లరువలె ఇముడ్చును. కండువాచినుగొకటి బయటికి కనబడును.) చొక్కా చినుగు కప్పజూచిన కండువాచినుగు బయట పడుచున్నది. (దానిని సవరించి) ఉమా, ఎందుకయినను మంచిది: సూది, దారము తెచ్చి ఈకండువాను చొక్కాతో కలిపి ఇక్కడ ఒక్క పోగు పోయుము. మరి జారదు.

ఉమ

(అట్లు చేయుచుండును.)

కోదండరాయలు

(మిగిలిన కండువాను మెడచుట్టి వేలవైచుచు)

ఓ! ప్రశస్తముగా ఉన్నది. చొక్కా చినిగినదని ఎవ రనుకొనగలరు? ఆకారమునకు అంతర్యమునకు అంత భేదము!

ఉమ

పాడు చినుగు. సరిగా గుండెమీదనే చినుగవలెనా, మన దినములు గాని ?

కోదండరాయలు

అక్కడే చినుగును. అక్కడే చినుగవలెను. పేదరికములో హృదయము బయటపడవలయును గదా! మ రెక్కడ చినుగును? (కోటుజాత్తాములను తగిలించుచు) ఆంధ్రప్రబంధ వికసనము—ఎప్పుడు అనుకొననయినా లేదు. ఏమి చెప్పుదునో తెలియదు......

ఉమ

మీరు వచ్చునప్పటి కెంత సేపగునో?

కోదండరాయలు

ఏడు ఎనిమిది గంటలలో వత్తును.....చూడుము ఉమా, నారాయణ పంతులుగారిని ఒకరూపాయి బదులు అడిగితిని. వారే ౭ గంటలకు ఇక్కడికి పంపుదుమని చెప్పిరి. ఒకవేళ ఆలస్యమైనయెడల మధుర బాబునుగాని, వాణినిగాని వారిఇంటికి పంపి రూపాయి తెప్పించి రాత్రి వంటప్రయత్నమును చేయుము. బిడ్డలను మాత్రము నేను వచ్చునంతవరకు భోజనము లేకుండ ఉంచనీయకు. మధ్యాహ్నమే వారికి అకలితీర లేదు.

ఉమ

అయ్యో! బిడ్డలు— (ఉప్పుగని చాటుగా కంట నీరు పెట్టుకొనును.)

(వెలుపల పిలుపు)

అయ్యా, కోదండరాయలుగారూ, వస్తారా?

కోదండరాయలు

అయ్యా, అయ్యా, ఇదిగో వచ్చుచున్నాను. ఉమా, వత్తునా? (అని ఉమను చూచి) అదిగో! అదిగో! కంట నీరు పెట్టుకొనుచున్నావు. తప్పు, తప్పు. మ్రింగివేయుము. ఉమా, బిడ్డలు వచ్చువేళ అయినది సుమా! మ్రింగివేయుము. స్సు—

(వెలుపల)

వేగం రండీ, వేళ అయింది.

కోదండరాయలు

ఇదిగో (ఉమ కన్నీరు తుడుచుచు పోవును).

రంగము 2

[విశ్వకళాపరిషత్తుద్వారము. రాత్రి ఎనిమిదిగంటలు. ఉపన్యాసము అప్పుడే ముగిసినది లోపలనుండి ఉత్సాహముతో కరతాళధ్వనులు. చాలమంది ఆమ దిరమునుండి వచ్చుచుందురు. పలువురైదుగురు ఒక్కొక్కసంఘముగా వచ్చుచు ఇట్లు మాటలాడుకొనుచుందురు.]

ఒకగుంపు (సాధారణులు)

ఒకడు

ఎంతమంది వచ్చారు! క్రిక్కిరిసిపోయింది హాల్ అంతాను!

మరొకడు

వచ్చేవాళ్లేగాని కదలి వెళ్లినవాడొక్కడైనా ఉన్నాడా? అంతా అలాగ కొయ్యల్లాగ కూర్చుండిపోయారు.

మరొకడు

ఈహాలులో ఏసభకూ ఇంతమంది ఎప్పుడూ వచ్చి ఉండరు.

మరొకడు

కిటికీలనిండా మనుష్యులే. వరండాలలోనూ మనుష్యులే. ఏదో గారడీ జరిగినట్లు కనబడ్డాది గాని తెలుగుసభలాగ కనబడనేలేదు.

రెండవగుంపు (చదువరిగిన వారు.)

ఒకడు

తెలుగు మీటింగుల పరువు నిలబెట్టాడురా మహానుభావుడు. ఏమి పాండిత్యము!

మరొకడు

మన పండితులలాగనా? ఎన్ని నిదర్శనాలు, ఎన్ని సంగతులు, ఎంత విమర్శన! అంతా, అంత తేలికగా బోధపడేటట్టు ఒకచక్కని కథలాగ చెప్పాడురా.

మరొకడు

ఇవతల తెలుగు, అవతలసంస్కృతము, అవతల ఇంగ్లీషు అన్నిటిలోను బాగా కృషిచేశాడురా.

మరొకడు

కాబట్టే అంతచక్కగా అంత తేలికగా చెప్పగలిగాడు. కాని ఇతనిఫక్కీ అంతా చాలా అపూర్వం. ఇంగ్లీషులోనూ, సంస్కృతంలోనూగూడా ఇలాటిఫక్కీ కనబడదు.

మూడవగుంపు (పండితులు)

ఒకడు

ప్రబంధంఅంటే కలలోనుగూడా అనుకోనిదగ్గర ఆరంభించి ఎంతసక్రమంగా తీసుకవచ్చాడు. మహా సునిశితమైన విమర్శన. ఎప్పడు చూడాలేదు వినాలేదు, ఇలాంటి విమర్శన.

మరొకడు

సారస్వతంఅంతా అలా నాలుకచివరను ఉందన్నమాట గాని వేరుకాదు.

మరొకడు

ఆవాగ్ధోరణి చూడండి, మహా ప్రవాహం! మహా ప్రవాహం!

నాలుగవ గుంపు (పెద్దవారు)

ఒకడు

పేరుపొందినవాళ్ల ఉపన్యాసాలు చాలా విన్నాను గాని ఇలాంటిది నా ౭౦ ఏళ్లవయసులోను నే నెప్పుడు వినలేదండి. అద్భుతంగా ఉంది.

మరొకడు

కోదండరామయ్యలు చాలాగొప్పవాడని విన్నాను గాని ఇంతటివాడని నేను అనుకోలేదు. ఇలాంటివాడు ఒక్కడుంటే చాలదా భాషకీ, దేశానికీ అంతటికీ గౌరవం తేవడానికి? భేష్ భేష్!

మరొకడు

పాండిత్యం అంటే అలా ఉండాలి. కవిత్వంగూడా చాలా బాగాఉంటుందంటారు.

ఐదవగుంపు (తలపాగాలవారు, కోదండరామయ్యలు)

ఒకడు

నా కీవేళ ఇంటిదగ్గర ఎంతో అర్జెంటుపని ఉన్నా, మీ ఉపన్యాసం వదిలివెళ్లడానికి బుద్ధిపుట్టలేదండీ.

మరొకడు

అది ఉపన్యాసంకాదు. అమృతం అలా పంచిపెట్టారు. తెలుగంటే చెవులుమూసుకునేవాళ్లనిగూడా అలా కట్టిపడవేశారు.

మరొకడు

ప్రిన్సిపాల్ గారూ, ఇలాంటి ఉపన్యాసాలు అప్పుడప్పుడు పెట్టిస్తూఉండండి. చెవులుతుప్పయినా పోతుంది.

ప్రిన్సిపాలు

రామయ్యలుగారు ఊ అంటే నా అభ్యంతర మేమీ లేదు. వీరి పేరుచెప్పితే పిలవకుండానే వస్తారు వందలకొద్దీ మనుష్యులు.

కోదండరాయులు

అంతేయు మీఅభిమానముగాని వేరుకాదు. నావలన ఉపయోగము ఏమయిన ఉన్న, తప్పక మీఇష్టము వచ్చి నట్లు చేయుదు.

రంగము 3

[కోదండరాయుల ఇల్లు. వీధి అరుగుమీద ఉమ కూర్చుండి ఎదురు చూచుచుండును. లోపల కిరసనాయిల్ బుడ్డీ వెలుగుచుండును. ఒక చింకిచాపమీద చేతులు తలగడలుగా పెట్టుకొని వాణి, మధురవాణులు నిద్రించుచుందురు.]

ఉమ

ఎనిమిదికొట్టి చాలసేపయిన దే! ఏమి ఇంకనురాలేదు? (చలివలన పిల్లలిద్దరును శరీరములను ముడుచుకొను చుందురు)

ఉమ

(లేచి, ఒక చినిగినచీరను తెచ్చి రెండుమూడు మడతలు వేసి వారిపై కప్పి మరల అరుగుమీద కూర్చుండి)

ఆహా! నిద్ర అని ఒకటి ఉండబట్టి బ్రదుకుచున్నాము గాని, లేకున్న ఈదారిద్ర్యబాధకు అంత ముందునా? ఆకటిచిచ్చుల హతమయిపోవలసిన దేకదా! అయ్యో! బిడ్డలు—

ఒకజట్టు (పోవుచు)

తెలుగుమీటింగులో ౨ గంటలు నాజన్మంలో ఎప్పుడూ కూర్చోలేదురా. చాలా బాగుంది లెక్చరు.

(కోదండరాయులు వచ్చుచుండును)

ఉమ

(కన్నీరు తుడిచివైచి) సభ చక్కగా జరిగినదా?

కోదండరాయులు

జరిగినదిగాని పిల్లలు భోజనము చేసిరా ఉమా?

ఉమ

అయ్యో భోజనము!

కోదండరాయులు

ఏమీ, ఏమి?

ఉమ

౭ గంటలవరకు నారాయణపంతులుగారు వారి ఇంటికే రాలేదట. తిరిగితిరిగి పిల్లలు సొమ్మసిల్లి అదిగో ఆలాగున పండుకొనినారు. నిద్రతోనే కడుపునింపుకొనుచున్నారు.

కోదండరాయులు

అవ్నా — అట్లయిన నేను పోయి నారాయణగారిని చూచివత్తును. ఏదో పనితొందరలో ఉండిఉందురు.

(మెల్లగ పోవుచుండును).

మరొకజట్టు (వీధిని పోవుచు)

ఓహో! ఏమి ఉపన్యాసం!

ప్రవాహంలాగే ఆమాట్లాడడం!

తెలుగంటే తెలియనివాళ్లకిగూడా రక్తికట్టించాడోయ్. బలే!

కోదండరాయులు (నడచుచు)

ఏమైయుండును? తప్పక పంపుకసనే — అయ్యో! ఉమా, ఎంతబాధ ననుభవించుచున్నావు! మిమ్ములను మరల సుఖపెట్టుట కీయభాగ్యుడు నోచుకొనలేదు గాబోలు! తనవారిని పోషించుకొనుటకు శక్తిలేని వానిని బ్రతుకనీయకుండునట్లు ఒకశాసన ముండ వలయును. శక్తిలేనివారిని గుండువేసి కాల్చినను ప్రయోజనములేదే!... నాకు శక్తిలేదా? ఇంతయో అంతయో చదువుకొనినాను. (నవ్వుచు) పట్టభద్రుడను. పట్టి తెలివి తక్కువవాడను కాను. కష్టపడగలను. కష్టపడుటకు ఇష్టమున్నది. కాని బ్రతుకుటకు మార్గము కనబడదు. ఆలుబిడ్డలను అంతులేని దుఃఖములో ముంచివేయుచున్నా ను—ఎక్కడున్నది ఈలోపము?......(పోవుచుండును)

రంగము 4

[నారాయణగారి మందిరము. కుర్చీలు, మేజామీద మందిదీపము.

కోదండరాయులు

నారాయణపంతులుగారూ!

అవన్నియు నీ కనులేనా ?

(జవాబులేదు)

కోదండరాయలు

పంతులుగారూ — పంతులుగారు!

(లోపలనుండి)

ఎవరు వారు?

కోదండరాయలు

పంతులుగారు లేరండీ?

పంతులుకొడుకు (వచ్చి)

మీ రెవరు?

కోదండరాయలు

నారాయణపంతులుగా రున్నారా?

పంతులుకొడుకు

ఉన్నారు గాని మీ రెవరు?

కోదండరాయలు

నాపేరు కోదండరాయడు. కొంచెము పంతులుగారికి చెప్పెదరా?

పంతులుకొడుకు

కోదండరాముడా? కోదండరాముడా ?

కోదండరాయలు

కాదు జే.

పంతులకొడుకు

ఏమీ! కోదండరాముడు అని మార్చుకోకూడదు పేరు?
కోదండరామ కోదండరామ
నీదండ నాకు నీవెందు జోకు......కోదండ.

(అని పాడుకొనుచు నాలుగడుగులుపోయి)

నాన్నగారూ, మీకోసం కోదండరాయడట ఎవరో వచ్చారు. (కోదండరాయలనుచూచి) అవునండీ. మీరు కోదండరాముడు అని పేరు పెట్టుకోండి. మీ ముక్కూ మొఖంకూడా మాపటంలో కోదండరాముడు మొఖంలాగే ఉంటుంది. మీరూ నల్లగానేఉన్నారు...

నారాయణగారు (వచ్చి)

అలో! కోదండరాయలుగారూ! దయచేయండి. (కొడుకునుచూచి) ఒరే! వెధవా! వారెవరో ఎరుగుదువా? మహాపండితులు. బి. ఏ., పెద్దకవి. వారితోనేనా నీ లెక్ఖరూ? ఫో, లోపలికి.

పంతులుకొడుకు

కోదండరామ కోదండరామ....(పాడుకొనుచుపోవును).

నారాయణగారు

అయ్యో, ఆఫీసుగోల 8 గంటలదాకా తీరిందే కాదు. మీమాట పూర్తిగా మరిచిపోయాను. క్షమించాలి.

కోదండరాయలు

ఎంతమాట. పనితొందరలో ఇవి జ్ఞాపకముండుట కష్టము.

నారాయణగారు

ఇప్పుడు దీపాలుపెట్టిన తరవాత ఇస్తే మావాళ్లు ఒప్పుకోరు...

కోదండరాయలు

పోనిండు. రేపు ఉదయ......

నారాయణగారు

అన్నా! రేపు మార్గశిరలక్ష్మివారం అవుతుందే—ఎల్లుండి ప్రొద్దున్న దయచేయండి.

కోదండరాయలు

(నిర్విణ్ణపాటు) హాన్నా! (అని అట్టె చూచుచుండును). మీతో అంతయు...

పంతులుకొడుకు (వచ్చి)

నాన్నగారూ, సినీమాకి డబ్బు అడుగుతున్నాది అమ్మ.

నారాయణగారు

ఎవరెవరు వెళ్తున్నారు?

పంతులుకొడుకు (లెక్కించుచు)

అమ్మా, అత్తయ్యా, పెద్దక్కయ్యా, చిన్నక్కయ్యా, నేనూ, రామిగాడూ ఆరుగురం.

నారాయణగారు

మీరంతా పావులాటిక్కెట్లకు వెళ్లండి. రాముగాడ్ని అణాటిక్కెట్టుకు పంపియ్యండి. తెలుసునా?

పంతులుకొడుకు

అలాగే గాని, మరి డబ్బియ్యండి.

నారాయణగారు

నాకోటుజేబులో పర్సుఉంటుంది. మీఅమ్మనుతీయమను.

పంతులుకొడుకు (పోవును.)

నారాయణగారు

అయ్యా, ఎల్లుండి ఉదయం దయచేయండి. తప్పకుండా ఇస్తాను. ఎంతపని అయింది! నేను సాఫుగా మరిచేపోయాను మీసంగతి. ఆఫీసుకు వెళ్తే మరేమీ తోచనీయకుండా చేసేస్తారు.

కోదండరాయలు

చిత్తం—పోవుదునా?

నారాయణగారు

ఎల్లుండి—మరేమీ అనుకోకండి.

కోదండరాయలు

అమ్మా. ఎంతమాట. సెలవు. (నాలుగడుగులు నడచి) మనుష్యులు పగ కావచ్చును. జంతువులు పగ కావచ్చును. చంచలాతిచంచలమగు కాలము-విధి-పగ కావచ్చును. కాని, మావిశేషమేమిటో! నిర్జీవములగు వారములుగూడ మాకు పగఅగుచున్నవి. రేపటి లక్ష్మీవారము నాపై పగసాధించినది. అందరికిని వెలుగునిచ్చు దీపముగూడ మాకు పగయే. దీపము పెట్టిన తరువాత మాకు ఇవ్వరాదు. ఆహా! అన్ని ప్రయత్నములు నిష్ఫలములయ్యెను. వీరి మాటయే ఆధారముగా చేసికొని, సభకు పోయితిని. ఆసభ! ఆఉత్సాహము! అదొకలోకము. ఈయాతన ఈఆకలి; ఇదొకలోకము. ఈ రెంటికిని సంబంధము లేదు. కాని, ఏది నిజము? ఆప్రశంస నిజమా, ఈ వస్తు నిజమా? ఆకరతాళధ్వనులు నిజమా, ఈ కడుపు చిచ్చు నిజమా?—ఇదే నిజము. ముమ్మాటికి ఇదే నిజము. పాండిత్యమా, చచ్చిపొమ్ము. బి. ఏ. పట్టమా, మంటిలో కలిసిపొమ్ము. బి. ఏ. కొరకు ప్రాకులాడుటకు బదులు భిక్షాటనము నేర్చికొనుట మేలు. సరస్వతిసేవ చేయుటకు మారు చాకలిపని నేర్చుకొనుట శ్రేయము. ఆహా, ఏమివైపరీత్యము! (సొమ్మసిలినట్లయి ఒకగోడను ఆనుకొని, ఆకాశమును చూచును. చీకటిరాత్రి అగుట చేత నక్షత్రములు దివ్యముగా వెలుగుచుండును.)

అవన్నియు నీకనులేనా? చూచుచున్నావా? నెపోలియను ఈనక్షత్రములను చూచియే నీవు ఉన్నావని నిశ్చయించినాడట. నిజముగా నీవున్నావా?—నీవున్నావా—ఉన్నావా—(నవ్వుతో) హుఁ—ఉన్నావు! (అని తలఆడించును.)

[అభాగ్య కోదండమునుండి.]

యతిప్రాసమహాసభ

—ఇంద్రకంటి హనుమచ్ఛాస్త్రి—
(శ్రీనవ్యసాహిత్యమండలి నియంత)

క

తెల్లవారి చూసేసరికి సారంగధరుడి మెట్టమీద ఒక పెద్ద తాటాకుపందిరి. దాని పైనీ - కిందా-మామిడాకు తోరణాలు, రంగురంగుల జెండాలు, ఎరుపు, పచ్చ,నీలం కాగితాలగొలుసులూ, బుట్టలూ శీతగాలికి ఊగుతూ కన్నులపండువుగా కనిపిస్తున్నవి. ఆ పందిరికి చుట్టూ చిన్నచిన్న కొత్త తాటాకుపాకలు అందంగా బారులు తీర్చి వీథులువీథులుగా ఉన్నాయి.

ఉదయం ౬ గంటలయింది. బాలసూర్యుని బంగారుకాంతిలో జైలురోడ్డుమొదలుకొని మెట్టదాకా 'దయచేయుఁడు. దయచేయుఁడు' అన్న ఆహ్వానపు అట్టలకు అంతు లేదు. వీరభద్రపురంనుంచి వీరేశలింగంతోటకు ఏదోపనిమీద పోతూన్న నన్ను చూసి మిత్రులు సూర్యనారాయణశాస్త్రిగారూ,సీతాపతిగారూ తొందరగా వెడుతూ "శాస్త్రీ, చప్పున రావాలి. గొప్ప తమాషా జరిగిపోతోంది. పరుగులమీద పోవాలి ర"మ్మన్నారు. 'ఊఁ. ఏదో రాగిశాసనమో, మరణశాసనమో దొరికింది కాబోలు' అని నవ్వుతూ "ఆగండి. ఏమి టాతొందర?" అన్నాను. "కవిత్వం చేసి చంపక రద్దూ! వస్తేగాని చెప్పం" అన్నారు. 'పదండ్' అని బయలుదేరాను.

చ

సీతాపతిగారు ముందు నడుస్తున్నారు. ఎట్టకేలకు మెట్ట సమీపించాం. పెద్దతాటాకుపందిరి ఏదో సభాభవనంలాగా కనిపిస్తోంది. "కొంపదీసి ఆంధ్రసాహిత్యపరిషత్తు అభినవకవులకు జడిసి ఇక్కడ జరగడంలేదుగదా" అన్నా సూర్యనారాయణశాస్త్రిగారితో. "అంతకన్న ఒక మహాసంస్థ ఇవాళిక్కడ లేవదీశారయ్యా మహానుభావా" అని తీర్చిన 'ఆర్చి' ఒకటి చూపించారు. దానిమీద "అఖిలాంధ్రయతిప్రాసమహాజనసభ" అనే కాకిబంగారంఅక్షరాలు జిగజిగమన్నాయి ఒక్కసారి. సీతాపతిగారు మాతో రహస్యంగా "ఇక్కడ మన మెవరమో ఎవ్వరికీ తెలియగూడదు. తెలిస్తే వీళ్లు మనను చంపేస్తారు. జాగ్రత్త" అని హెచ్చరించారు.

ట

బారులుతీరిన తాటాకు పాకల మొదటిశ్రేణిలో వెళ్లి నిలుచున్నాం. నిదానించి సీతాపతిగారు ఒకపాక దగ్గరకు నడిచారు. మేము వెంబడించాం. ఆ పాకకు ఒకవైపున 'ఓరుగల్లు ప్రతినిధులు' అని వ్రాయబడిన ఒక అట్ట వ్రేలాడుతున్నది. పాకనిండా ప్రతినిధులు 'కోదండరామునకు..జై' అని కోలాహలం చేస్తున్నారు. సీతాపతిగారు చూపుడువేలు తిప్పుతూ "అదిగో అందులో వారికందరికీ నాయకుడుగా 'అజమాయిషీ' చేస్తున్న ఆడబుల్ పన్నా మనిషి 'అనఘం'గారు. ఈయన బమ్మెరపోతరాజుగారికి వరసాన మేనత్తకొడుకు. ఆయనపక్కను పరుపుచుట్ట కానుకుని కూర్చున్నాయన 'అమరం'గారు. యీయనా 'అమలం' 'విమలం' 'ప్రవిమలం' ఒకవేలువిడిచిన పెత్తల్లి పినతల్లిబిడ్డలు. వీరి ఎడంపక్కను కూర్చున్న కుర్రవాడు 'నెజీ.' అతని పక్క వాడు ఆతని ఆత్మబంధువు 'మజీ'." అనిచెప్పి ఈ మూల కూనిరాగాలు తీస్తున్నాయన ఎవరు చెప్మా అని ఆలోచిస్తుండగా ఓస్ ఈయన 'పరగం' గారండీ అన్నా కొంటెగా. 'రైట్. పదండి ముందు' కన్నారు సీతాపతిగారు.

త

అది కొండవీటి ప్రతినిధులున్న బస.

'నమ స్సాంబశివాయ' అనే కలకలం మాకు దూరానికే వినబడింది. అంతా కుస్తీచేసిన వస్తాదుజబర్దస్తీగా ఉన్నారు. దగ్గరకు వెడితే తంతారేమో అన్న భయంమీద ఓరగా నిలుచున్నాం. సీతాపతిగారు ఎవరికోసమో వెదికివెదికి ఉండబట్టక పాకలోదూరి 'అయ్యా, ధరాదేవిగారు రాలేదేమండీ' అని అడిగారు. పాకంతా గొల్లుమని నవ్వి 'ఈసభాకార్యక్రమం మీ కేమీ తెలియదు కాబోలు. ఈమహాసభకు మాధరాదేవిగారే అధ్య

క్షత వహిస్తారు. వారు త్రోవలో సన్మానసభలూ, స్వాగత పత్రాలూ విధీ విరామం లేకుండా అందుకుంటూ ఈవేళ ౯ గంటలరైలుమీద వస్తున్నారు. బ్రహ్మాండమైన ఊరేగింపుతో గోదావరిస్టేషనుకు వెళుతున్నాం' అన్నారు.

'వెళ్లి అంతా గోదారిలో దిగిపొండి. ఆంధ్రకవిత్వంపీడ వదలిపోతుంది.' అన్నారు సన్నగా సూర్యనారాయణశాస్త్రిగారు.

నేను కొంటెగా అందులో ఒకాయనను 'అయ్యా, తమపే రేవరండీ!' అన్నాను. అతడు గూబకు చెత్తేసు చూసినట్టు చూసి 'రాజమండ్రీ కుర్రాళ్లకి బొత్తిగా కళ్లు కనిపించడంలేదు. ఏనాడూ మమ్మల్ని చూస్తేగా' అన్నాడు 'గుస్సా' అయిపోయి. 'పేరడుగుతే తప్పండీ?' అని సీతాపతిగారు సద్ది "శాస్త్రీ, తంటా తెచ్చావూ! వాళ్ల సడక్కు - రంగం చెడుతుంది. నేను చెబుతా వినండి. ఇదిగో! మనమీద మండిపడినవా డున్నాడే వాడు 'కెరలి' గాడు. వాడిపక్కవాడు 'పంబిస' వాడు. ఆద్రాక్షతాంబూలం తీస్తున్నాయన 'ఒరిమ' గారు. అతని కెదురుగుండా ఆవెర్రిమొహంవాడు 'అర్థి'. ఈ హడావడిగా పరిగెత్తేవాడు 'పీకం'గారు." అని చెబుతూ ముందుకు నడిచారు.

౫

ఇంకొకపాక. అది 'జమీందారీ' ఫాయా మనుషు లుండదగినంత 'హోదా' గా తయారుచేశారు. ఆ 'రాతిరియుంబవల్ మరపురానిహాయిలు' చూస్తే ఒక మహాసామ్రాజ్యం పంచుకు అనుభవిస్తున్న దర్జా గోచరిస్తుంది. పరచిన పట్టుతివాసీమీద ఒక పెద్దమనిషి హుక్కా పీలుస్తూ 'ఫక్తుఫాదుషా' లా ఉన్నాడు. సీతాపతిగారు తేరిచూచి "ఓహో! వీరు విజయనగరప్రతినిధులండీ. ఆహుక్కా పీలుస్తున్నాయన 'హారువు మొల్లం' గారు. మాంచి హుషారైనవాడు. ఇటువెంపు చూస్తున్నాడే అతడు 'అల్లన'. ఇతడు పెద్దన్నగారి దత్తపుత్రుడు. ఆ పొడుగాటివాడు 'వావిరి.' ఇతనికీ వసుచరిత్రభట్రాజుగారికీ మహా దోస్తీ. ఈ పొట్టిమనుషు కుర్రాడు 'సారిది'. ఆ పొడుంధట్టిస్తున్నవాడు 'తలకె... ఎలాగో వచ్చి వీళ్లల్లో పడ్డాడు." అన్నారు. అతురక ఎవరం... వీరిలో ఉన్నాడు అన్నారు సూర్యనారాయణశాస్త్రి గారు... నేను గుర్తించి ఇతడు పేకశవకవసాయుబు. అదుగో శ్రీ... ప్రతినిధులు - ఈబక్కపలచని జూకాలావిడ 'అంకజయూ... అవచ్ఛబీరావిడ 'భీతహరిణేక్షణ.' ఆ పడుచు 'శతప... క్షణ.' వారికెదురుగా కూచుని వెర్రిమొహం వేసి యేమి... తో చక 'క్రతూత్సవసంధాయకుణ్ణి' పిలిచి చుట్ట అంటి... స్తూన్నవాడు 'కైతవకుసుమశరాసనుడు.' అనేసరికి మా... వారిద్దరూ పొట్టలుపగిలేట్టు నవ్వుతూ ఈపై ప్రతినిధు... లతో శాస్త్రి ఎట్లాగూ తంటా తెస్తాడు. అసలు మనసు... చెడుతుంది అని సభాభవనంలోకి లాక్కుపోయారు నన్ను...

౬

ఆహ్వానసంఘసమావేశము జరుగుతున్నది. అధ్య... క్షులు 'జగన్నాథం' గారు, కార్యదర్శి 'మానుగ' గారు, తక్కినముగ్గురు సభ్యులు 'పోలగ' 'పెలుచ' 'తద్దయు' గార్లు సభాప్రణాళిక, కార్యక్రమంగూర్చి మాట్లాడుకుంటున్నారు. ప్రణాళిక ఇట్లా సిద్ధమయింది:

(౧) ౮ గంటలకు బ్రహ్మాండమైన ఉత్సవముతో పీ రేకలింగముతోటమీదుగా గోదావరిస్టేషనుకు వెళ్లి ధరాదేవిగారికి ఘనముగ స్వాగత మిచ్చుట.

(౨) యావన్మంది ప్రతినిధులతోను, సభ్యులతోను తిరిగివచ్చి తావన్మందితోను తదుపరి మజ్జన భోజనాదు లాచరించుట

(3) ౨ గంటలకు మహాసభా ప్రారంభము.

(౪) అధ్యక్షుని యెన్నికోలు.

(౫) ఆహ్వానసంఘాధ్యక్షోపన్యాసము.

(౬) అధ్యక్షుపన్యాసము

(౭) అఖండయతిప్రాసకందనము

(౮) క్రొత్తప్రతినిధుల కొన్ని మాటలు.



పక్షితీర్థము — కొండమీద పండార మిడిన ఆహారమును తినిపోవుచున్న పక్షులు



పక్షితీర్థము — కొండమీద పండార మిడు నాహారమును తినుచున్న పక్షులు (C. G. J.)

(౯) అభినందనసతీర్మానములు.

(౧౦) సమాప్తి.

'జగన్నాథం' గారు లేచి "సోదరప్రముఖులారా, కార్యప్రణాళిక కడుంగడు చక్కగ కుదిరినది. ఎనిమిది గంటలైనది. లెండు. మన వంశప్రతిష్ఠ కంతకును మూల విగ్రహరూపిణి యగు సద్ధరాదేవి శుభస్వాగతమునకై కదలిరండు." అని గంభీరంగా పలికేసరికి ప్రతినిధులందరూ సభాభవనం నిండిపోయి, 'ధరాదేవికి- మహీరమణికీ—పుడమితల్లికీ—జై' అని తమ భక్త్యుత్సాహములు వెల్లడించి బారులుదీరి బయలుదేరారు.

స్వరయతులందరూ ఒకజట్టు. వ్యంజనవిరామము లందరూ ఒకగుంపు. బిందువిశ్రాంతుల చెట్టాపట్టాలు వెనుక. తరువాత విశేషవిరతుల శ్రేణి. అందరివెనకా అఖండయతిగాడు అప్పకవిని తిట్టుకుంటూ భావకవుల్లో కలిసిపోదామా అని ఆలోచిస్తూ బయలుదేరాడు. ఇసక వేస్తే రాలని యతిపటాలంతో రోడ్డు ఉక్కిరి బిక్కిరి అవుతూ ఒక మహాప్రబంధంలా ఉంది.

ఊరేగింపు వీరేశలింగంతోట దగ్గరకు వచ్చేసరికి చటుక్కున ఇంకాకొందరిని వెంటబెట్టుకుని 'క్రందుగ' గారు ప్రాసప్రముఖులను వెదుక్కుంటూ వచ్చి కలిశారు.

తిన్నగా ఉత్సవం లక్ష్మీవారప్పేటదగ్గరనుంచి 'సర్కారు పశువుల వైద్యశాల' మీదుగా గోదావరి స్టేషనువద్దకు నడిచింది.

మెయిలువచ్చి స్టేషనులో ఆగింది. అమరప్రకారం అక్షరాలా ధరాదేవికుండే పేర్లజాబితా కంతటికీ జైజై కొడుతూ ఆహ్వానసంఘంవారు ఆమెయెక్కిన పెట్టెకోసం జనాన్ని తోసుకుని పరుగెత్తుతూండగా, ఒకపెట్టెలోనుంచి తలంతా నెరిసి ఒకప్పుడు తులలేని వైభవం అనుభవించిన ఒకముసలావిడ తొంగిచూసింది.

'అదుగో వసుంధరాదేవిగారు' అంటూ జనం అంతా అటువెంపు పరిగెత్తారు. అవయవపటుత్వం తప్పినా సకలాంధ్రకవిత్వరంగమూ అనివారుబయలుగా తిరిగిన ప్రాభవమూ, ఏఆంధ్రకవిఆపత్తులోనైనా అడ్డపడి కాపాడిన ఔదార్యమూ ముఖంలో ప్రతిఫలిస్తూండగా ధరాదేవి జరాభరంతో వణకుతూ దిగింది. ఆమె వెంట 'లీలా' కుమారి, 'లలి' కన్య స్వాగతపత్రాలూ, సంచీ పట్టుకు దిగారు.

'మానుగ', 'జగన్నాథం' గార్లు గబగబ పరిగెత్తుకువచ్చి ధరాదేవిమెడలో కర్పూరపుదండలూ, పూల దండలూ వేసి సాష్టాంగంగా నమస్కరించి లేచారు. వచ్చిన ప్రతినిధులందరూ సాష్టాంగపడదామనుకున్నారు గాని ప్లాట్‌ఫారం పట్టదనీ, పాసింజర్లు తొక్కి చంపేస్తారనీ భయపడి జంకి చేతులతోనే 'దండించి' తృప్తి పడ్డారు.

'సెకండ్‌క్లాస్ కంపార్టుమెంట్' లోంచి నవనాగరికులగు ముగ్గురు యువకులు 'పోజు' లిస్తూ దిగారు. జనంలో కొత్తప్రతినిధులన్న గోల పుట్టింది. కార్యదర్శి 'మానుగ' గారు తెచ్చికోలునవ్వుతో తేరిచూసి 'అయ్యా, దయ చేయండి! తమరు గుంటూరునుంచా, తెనాలినుంచా బయలుదేరారు'అన్నారు. 'అసలు మొన్న గుంటూరిలో బయలుదేరి తెనాలి నిన్నరాత్రికి వచ్చి ఉదయం బెజవాడలో బయలుదేరాం' అన్నాడు అందులో ఒకాయన.

"తమ నామధేయం ?"

"నాపేరు మధురం - ఈయన వలపుబరువు. ఆయన 'సుమమం.' ఏదో మీకుటుంబంలోవాళ్లమే కనక బంధువులనందరినీ చూసిపోదామని వచ్చాం."

"మంచిపనిచేశారు. దయచేయండి"

'మానుగ' వారిని వెంటబెట్టుకుని మహాజనం లోకి వెళ్లాడు. లీలాకుమారి మధురాన్ని చూసి తన చురుకైన కళ్లను ఓరగా అప్పళించి పరిచయసూచకంగా నవ్వింది.

'ప్రేమ గుడ్డిది' అనుకున్నాడు 'వలపుబరువు.' ధరాదేవి కారుఎక్కుటకు నిరాకరించగా రెండెడ్లబండి

మీద ఆమెను ఎక్కించారు. 'లలి' కన్య ఆమెతో బండిలోనే కూచుంది. లీలాకుమారి, కొత్తప్రతినిధులూ కారులో ఎక్కగా కారు బయలుదేరింది.

౫

మూడుగంటలకు ఎట్టకేలకు మహాసభ ప్రారబ్ధమయింది.

స్త్రీల ప్రత్యేకస్థలంలో స్త్రీప్రతినిధులు కూర్చున్నారు. 'లీల' వారందరికీ నాయకురాలుగాక, కొంచెం ముందు కూచుని 'మధురం'మీద ఓకన్నుపారేసి ఉంచింది. అంతట కార్యదర్శి 'మానుగ' లేచి కన్నులుమూసి, '(శ్రీ)వాణీగిరిజా శ్చిరాయ' అని దైవప్రార్థన చేయగా 'ఎవ్వనిచే జనించు' గూడా చదవితీరాలి. చదవకపోతే లేచి వెళ్లి మే మింకోసభ పెట్టుకుంటా" మని ఓరుగల్లు ప్రతినిధులు తీవ్ర-గగ్గోల చేశారు. ఓమూలనుంచిరాజమంద్రి పెద్దమనిషి లేచి "అయితే '(శ్రీ)మద్భానుసహస్ర' వదిలిపెట్టవలిసిందేనా?" అని గద్దించాడు. మధురం జెండాలా లేచి ఫక్తు బంగాలీలో "గీతాంజలిలోవి పదిలైనులు చదివితేగాని వీలుం ఒప్పుకోం"అన్నాడు. చటున 'జగన్నుతం'గారు లేచి కాంగ్రెసువాదిభీకరారావంతో

"నాయనలారా! అమ్మలక్క-నాయనమ్మలారా! బ్రహ్మాండమైన కార్యక్రమము ముందుబెట్టుకొని దైవప్రార్థనకై తగవులాడుట వట్టి ఆంధ్రత్వము. ఆకారతామ్నాయగంగా భగీరథునియందు, ఆవాగనుశాసనునందు మీకు గౌరవము లేదా! వెండియు నఖండ గౌతమీ జలకణహల్లోహల మదబంభర మల్లధ్వనుల నుల్లసిలరు ఉద్దండమండలేశ్వర చండకాండాతికాండ నికురుంబకరంబిత రాజరాజ నరేంద్రచంద్రు పేరోలగమువంటి ఈ పేరోలగమున నింత పూచీలేని పేచీలు లేవనెత్తుట భావ్యమా? సంభావ్యమా" అని గర్జించి అల్లరి సర్ది "ఏదేవి యాధేయభావంబున స్థావరజంగమ ప్రపంచము కాలూని ప్రాలుచున్నదో, ఏదయామయస్వాంత యను గ్రహంబున నన్నయాదికవులు, వేమనాది యోగులు కృత్యాద్యవస్థ దాటి కృతకృత్యులైరో, ఏయుదారశీల గంటముదించి, ఆకుచించి ఆలోచన తెగక తన్నుకొని చచ్చు ఆంధ్రకవుల కడ్డపడి ఆపత్తుదాటించెనో అట్టి (శ్రీ) వసుంధరాదేవిగారు దయచేసి అధ్యక్షపీఠ మలంకరింతురుగాక." అని ఉరిమి కూర్చున్నారు.

"ముసలాళ్లు అధ్యక్షులు కాలు వదులుకుంటేగాని ఈదేశం బాగుపడ"దన్నాడు మధురం. వెంట నేడుణుకుతూ అధ్యక్షపీఠానికి నడుముతున్న ధరాదేవి చేయిపట్టుకుని 'లలి' కన్య పీఠం ఎక్కించింది. కార్యక్రమం ప్రకారం ఆహ్వానసంఘాధ్యక్షులు తమ ఉపన్యాసం ఇట్లా ప్రారంభించారు:

"అయ్యమ్మలారా! అఖిలాంధ్రయతిప్రాస మహాజనులారా! స్వాగతము. సుస్వాగతము. నేడు ఇప్పుడు ఇక్కడ మనము ఎందుకు సమావిష్టులమైతిమో యందఱకుం దెలిసినయది కాదా? ఒకప్పుడు మనమును తులలేని గౌరవమును, వెలలేని కానుకలను నింపుదలుకొని సంపాదించినవారమె కామా! మనవంశము బహుపురాతనమని యిటీవల దొరికిన కరకాయవలన మరణశాసనమునబట్టి సువిదితమైనది కాదా? రాజరాజనరేంద్రుని మొదలు రఘునాథరాయలవఱకు మనధాటి కెదురొడ్డిన వా రున్నారా?

నన్నయమొదలు చిన్నయదాక మనల గాదని కాలుకదిపినవా రున్నారా? బాలకవి పార్థసారథిశతకము దగ్గరనుండి మహాకవిభారతమువరకు మనము పెట్టినది భిక్ష కాదా! (పొంగివచ్చే కన్నీళ్లు తుడుచుకుని) వచ్చి స్వర్గమునకున్న నన్నయతాతగారు పనియున్నను లేకున్నను నన్ను బిలిచి యభిమానపుత్రునిగా జూచిన దినములు తలచుకొన్న నాకు దుఃఖము వచ్చుచున్నయది. కన్నీరు మున్నీరగుచున్నది. 'క్రందుగ బాష్పరోధమున కంఠమునున్' జెడుచున్నది. అయినను గొన్ని సంగతులు మనవిజేసి విరమింతును.

"నేడు కొందరు మనమహాకవు లిచ్చిన ప్రబంధ రాజముల జదివి బాగుపడిపోయి, ఎదురుతిరిగి, పొల్లు

పదములు, పడికట్టురాళ్లు అని మన 'భవిష్యము' తీయుచున్నారు. చెల్లరే యిది కొంత విశ్వాసఘాతుకత్వము! అమ్మక చెల్ల వీరి నమ్మగ జెల్లదు. వంకాయబజ్జీవలె వట్టి గీతపద్య మిప్పటివారి కారాధ్యమైనది. ఇందు యతి సోదరులకు భిక్ష దొరకినను ప్రాసప్రముఖుల ప్రాణములు పోవుచున్నవి. ఉభయులను గౌరవించు తెలివి వీరికి లేదా? నేటికాలపు డిప్రెషన్ పద్యములకుగూడ ప్రాకినదా! (ధీరరంగా) ఆశార్దూలము లేదు! (గర్వంగా) ఆమత్తేభము లేదు! (మృదువుగా) ఆచంపకమాల లేమి? (సువాసనగా) ఆఉత్పలమాలలేమి? వాని 'ఫవందు' ఈ తుక్కుగీతములకు, నీచొప్ప గేయములకు వచ్చునా? మెచ్చు దెచ్చునా? ఇన్నీ యివి లెన్నయే? (సభలో: ఆహా ఏం కొట్టుచున్నాడయ్యా దెబ్బలు. బలే! అనేఅభినందనాలు) ఏమయినను పోయినది - పోయినది. ఆంధ్రకవిత్వప్రతిష్ఠ అడుగంటినది. పాపము గోపాలకృష్ణయ్య ఏమన్నాడు? "కొతిమీరికవిగాళ్ల గతు లరోమామయములై నన్ను వీథిని ట్ట నెన్నుచుండ" అని ఆంధ్రమాత ఆవేదనగా వినిపింపలేదా? లేవరేమి? నడుములు బిగింపరేమి? కాళ్లెగురవేయరేమి? అల్పులము మన మేమి చేయగలమని యోడకుడు. చెప్పలేదా చిన్నయసూరిమహాకవి 'గడ్డిపెంటి గంధగజమును బంధించు'నని. కావున మన ముందరను మన నవమానించిన క్రొత్తకవులను కెక్కురెక్కుమనిపించుట కొక క్రొంగ్రొత్తమార్గము కనిపట్టి ప్రచారము చేయ నీమహాసభ నున్నాకాము జేసితిని. అది యెట్టిదనః— క్రొత్తకవుల యూహాలు విదేశీయములైన భాష స్వదేశీయ కావలయును. కనుక వారు భాషకౌలుకు ప్రబంధములు చదువునప్పుడు మనము మూతిబిగించి బిరబిగిసితిమేని యతడు ఎంత తన్నుకొనినను మన యాంతర్యమును దెలిసికొనలేక చివరకు మనకు దాసోహమయి చెప్పినట్టు వినును. ఈ ఘనకార్యమునకు మీరంద రీకమతులై తోడ్పడినచో కుట్టికవులను ఘడియలో లొంగదీయగలను.

"నేను చిరకాల మీయఖండగౌతమి నఖుపుష్కరణ స్నాన మాచరించి, సారంగధరపర్వతమున ఘనతపమాచరించి ఈ సహాయనిరాకరణోద్యమమును గనిపట్టినాను. గాంధీ నాప్రియశిష్యుడు. చెప్పమరచినాను.

"వజ్ఝలపండితాదులు వసుచరిత్ర విమర్శనాదికములో మనము వ్యర్థులమని దూషించినను నలుగురిలోను మనము లేకున్న రసభంగ మగునని చెప్పుచుంటుటచే వారి నెంతయు మన మభినందింపవలసియున్నది. ఇక మనమనిన నోర్వలేని ముగ్గురను తీవ్రముగ నభిశంసింపవలసియున్నది. సోదరులారా! చాలతడవైనది. నేను సూచించిన ఉత్కృష్టపద్ధతి ననుసరించి వంశప్రతిష్ఠ నిలువబెట్టుడు."

అని జగన్నాథంగారు సుఖాసీనులు కాగా ఉద్వేత్తుగా రేగిన తప్పెటలవంటి చప్పట్లమధ్య ధరాదేవి లేచి "చిరంజీవులారా! ఎందరో మహానుభావు లుండగా నన్ను, ఈముసలిముత్తైదువను అగ్రాసన మెక్కించుట కేవలము తమకున్న శ్రీగౌరవమేయని చెప్పకతప్పదు. ఇంత మహోన్నతపదవికి నేను తగను. శ్రీనాథాదికవిరాజులు నామీద నిష్కారణగౌరవము చూపినట్లే మీరును వ్యర్థురాలనగు నామీద నింతయాదరము, ప్రాముఖ్యము నుంచి మీస్వాభిమానము ప్రదర్శించినందులకు చాల కృతజ్ఞురాలనైనదానను.

"నాజీవము, జవము నేనాడో తెనుగుకవులకే ధారపోసిన నేను ఈ జరాభారమున నేమియు మాటలాడంజాలను. అదియునుగాక శ్రీ జగన్నాథంగారే చెప్పవలసినదంతయుం జెప్పి నాభారము తగ్గించినారు. వారి యమూల్యోపదేశముల ననుసరించి మీరందరు కృతకృత్యులగుదురుగాతమని కోరుచున్నాను" అని చదికిలబడగా చివ్వన అఖండయతి లేచి "క్షాతిశ్చే దనలేన కిమ్మనెడి వాచారూఢి సత్యంబుగా మీరు నన్ను దరిజేరనీక తరిమికొట్టినారు. నామీద ఆదరంచూపిన క్రొత్తకవుల వ్యావహారిక భాషతోనే మాట్లాడుతాను.

...క్రొత్తకవులు నన్నభిమానించినా అప్పకవి వాడి సొమ్మంతా పడిపోయినట్టు నన్ను కాదని అడ్డమైన గడ్డీ


కరచాడు. నాసోదరుడు రలయతికి విషమే పెట్టాడు. నన్ను ఆదరించిన అభినవకవులను నమ్ముకుని మేమిద్దరం వారితోటే ఉంటాం. మేమ్మీతో ఎప్పటికీ కలియం. నాకు మీసంస్థతో సంబంధంలేదు." అని దబాయించి చెప్పి కూర్చున్నాడు. యతిప్రముఖులు మండిపడి "పల చోరంగనిచ్చితిరి యిత్తురకన్ మన సీమలోనికిన్" అన్నట్టు ఉగ్రులై చూశారు. కొత్తప్రతినిధులలో 'మధురం' లేచి 'జగన్నుతంగారి అభిప్రాయాలతో కొంతవరకూ ఏకీభవిస్తాం. ఆట్టే చెప్పవలసింది లేదు' అని కూర్చున్నాడు. కార్యదర్శి లేచి 'మహానుభావులరగు నస్మత్సోదరులారా! తమరందరు సాదరభావముతో సందందు తోడ్పడి సభ జయప్రదముగా జరిపించినందులకు నిదే వేనవేలు కృతజ్ఞతావందనము లర్పించుచున్నాను. ఈతీర్మానములను తామందరు చిత్తగించి సమ్మతింపగోరుచున్నాను.

౧. ప్రస్తుతము, మనసంఘమును బహిష్కరించి క్రొత్తత్రోవలను ద్రొక్కుచున్న ఇప్పటి కవులు ప్రబంధములం బట్టుకొనినచో వారి కడుగడ్డున నడ్డుతగిలి యేడిపించుటకు నీసభవారు తీర్మానించుచున్నారు.

౨. తమ విమర్శనలలో మనము వ్యర్థులమని దూషించి వ్రాసినను,నలుగురిలోను మనవల్ల రస ముప్పతిల్లునని చెప్పు వరుడుపండితాదుల నీసభవారు అభినందించుచున్నారు.

3. మనలను పీఠికలలోను,పత్రికలలోను దూషించి యిహపరములకు జెడిన ఛందోదర్పణపీఠికాకారుడు సీతాపతి, యతిప్రాస లైచ్ఛికములని యుగాదిసంచికలో వ్రాసిన సూర్యనారాయణశాస్త్రి, పద్యములలో యతిప్రాసల త్రోసి మనపై కత్తికట్టిన హనుమచ్ఛాస్త్రి గార్లను నీసభవారు మిక్కిలి గర్హించుచున్నారు.

సభ్యులంతా 'శేష్—బలే—అవును' అని చప్పట్లు కొట్టి, అట్టహాసాలు చేసి తమ ఆమోదమును తెలియజేస్తూ సభలోంచి లేచారు. మే మెవరమో తెలియకుండా బయటపడేటప్పటికి బ్రహ్మాండ మయిపోయింది.





ఆంజనేయశాస్త్రి

అప్పుడే వచ్చింది స్టేషనులోకి రైలు. పల్లెటూరవటంచేత స్టేషను చాలా చిన్నది. అయినప్పటికీ యింజను 'దాహం తీర్చుకొనే ముకాము' అవటంచేత ఆస్టేషనులో రైలు పదినిముషా లాగుతుంది. స్టేషనుకి వెనకాలే, కొంచెం ఎడమప్రక్కగా వుంటుంది స్టేషను మాస్టరు 'వసారాకొంప'—వాతంచేసిన గొడ్డుకున్నట్టు ఆగీతలా అవీని. 'ప్లాటుఫారం' చిన్నదాటంచేత యింజను, యింజనుపక్కని ఒకటి రెండు పెట్టెలు, చిట్టచివరి ఒకటిరెండు పెట్టెలు ప్లాటుఫారం బైటనే వుండిపోతాయి. అంచేత జనం తొక్కిడి ఎక్కనూ, దిగనూ మధ్య పెట్టెల్లోనే వుంటుందిగాని, మిగతావాటిల్లో ఉండదు. ఈసంగతి తెలిసినవాళ్లు సాధారణంగా, విశాలంగా వుంటుందని చివరి పెట్టెలోనే ఎక్కుతారు.

గోపాలం కూర్చుంది చిట్టచివరి పెట్టెలో. ఏంతోచక యథాలాపంగా రైల్లోంచి బయటికి చూస్తున్నాడు. అప్పుడే కాట్లు వెయ్యబడిన ఆచేలూ, మధ్యమధ్య గట్లమీద ఆకుంగలిదుబ్బులూ, దూరంగా ఆకాశంమీద కాపిని తెల్లని మబ్బుతునకలు మాత్రం కనిపిస్తున్నాయి. గోపాలంకళ్లు అప్రయత్నంగా స్టేషనుమాస్టరుఇంటివేపుకి మళ్లాయి. అతనికి ఉలిక్కిపడ్డట్టయింది. ఆయింటి కిటికీలోంచి ఒక స్త్రీమూర్తి చూస్తోంది రైలుకేసి. కిటికీ చిన్నదాటంచేత ఒక్క మొహం మాత్రం కనిపిస్తోంది. కొంచెం తలెత్తినప్పుడు మాత్రమే 'నూనసాయక కంధర' చివరి అలేతకంఠం మెరమెరలాడుతోంది. మొహం నిర్మలంగా రాజ హేమచ్ఛాయ లేతతో ఉత్తి 'ఫేస్ పౌడరు పూత'గాని, 'క్రీం పెట్టుకోగాని ఏంలేకపోవడంచేత, ఆకోలమొహంతో లేత తమలపాకులకంటే కూడా మృదులంగా వున్నట్టున్నా యనున్నని చెక్కిళ్లు. పెదిమెల ఎర్రదనం విస్పష్టంగా కనిపిస్తోంది. రెండువేపులా చుక్కల్లాంటి స్త్రీలని పెట్టుకునికూడ తనివితీరక, రెక్కలు చాచుకు చూస్తున్నట్టుండా సంపెంగిలాంటి పొడవైన నాసిక. మిలమిలలాడుతున్న ఆకాశల్లాంటి కళ్లల్లో చంచలత్వంమాత్రం లేదు. కనిబొమ్మలు కొట్టొచ్చినట్టు కనబడుతున్నాయి. నున్నటి విశాలమైన ఫాలాన్ని తుమ్మెదరెక్కల్లాంటి ముంగురులు ముద్దెట్టుకుంటున్నట్టున్నాయి. నెత్తిమీది ఆకులాటీరంగుపన్నివలువ వింతఅందాన్ని చేకూరుస్తోంది. జుట్టుచాట్నుంచి లోలకులు మబ్బుచాట్నుంచి మెరపుల్లాగ తొంగిచూస్తున్నాయి. మెళ్లో ఆ వక్కపోరవరూ చంద్రుడిచుట్టూ నక్షత్రాల్ని కూర్చినట్టుంది. ఏళ్లెన్నంటాయో స్పష్టంగా తెలీటం లేదు, మనిషి పొంతం కనిపించకపోవటంచేత.

అతని కళ్లలాగే చూస్తున్నా యాకిటికీకేసి. అతను దృష్టి మరల్చదలచుకోలేదు. తలచినా మరలవేమో! ఆ అమ్మాయీ ఆపెట్టెకేసే చూస్తోంది. ఎందుకలా చూస్తోందో వూహించలేకపోయా డతను. ఆపెట్టెలో వుండల్లా యిద్దరు. వెనక స్టేషనులో అతనితోనే ఎక్కిన సిద్దీలాంటి ముసలిసాహేబు. అతనికేసి చూట్టాని కాట్టే సబబు కనిపించలేదు. రెండో మనుడు గోపాలం. ఇహ అతనికేనా? ఏమో? అతనికే ఆట్టే నమ్మకం లేకపోయింది. అయితే, ఆ అమ్మాయి దృష్టి మరల్చకపోవటం తనకేనే చూస్తున్నట్టు నిశ్చయించుకోవాలిసొచ్చింది

గోపాలం. ఆమాట అనుకునేటప్పటికల్లా అతని కేదో ధన్యత పొందినట్టయింది. కాని ఒళ్లుమాత్రం పులకరించలేదు. అతని కేమేమో ఆలోచనలు పోయాయి.

'మెయిల్లు' మనే రైలుకూత అతన్ని ఆలోచనల్లోంచి లేపింది. ఆపిల్ల ఉలిక్కిపడ్డట్టు వెనక్కి తిరిగింది. గోపాలం చూశాడు ప్లాటుఫారమ్మీద పచ్చజెండా చూపిస్తున్న స్టేషనుమాస్టరువేపుకి మరలింది. రైలు కదిలింది. దూరానికంతవరకూ గోపాలం స్టేషనుమాస్టరుకేసి చూస్తూనేవున్నాడు.

బందరు హిందూకాలేజిలో బి. యే. సీనియరు చదువుతున్నాడు గోపాలం. ఇరవైఏళ్లుంటాయి. పచ్చగా, బక్కపల్చగా వుంటాడు. కొంచెం పొడవరికూడాను. క్రాపింగుకాని, జుట్టుపాలు కాని పెంచకపోవటంచేత సహజస్వరూపాని కేం న్యూనత రాలేదు. నూనూగుమీసాలు వున్న అందానికి మెరుగే పెడుతున్నాయి. హాస్టలు భోజనం పడకపోవటంచేత "సీజనుటిక్కట్టు" మీద రోజూ వెళుతూ వస్తూంటాడు కాలేజీకి, స్వగ్రామం బందరుకు సమీపమవటంచేత. సరిగ్గా తొమ్మిదింటికి భోజనంచేసి రైలెక్కితే కాలేజీ 'ఫస్టుబెల్' అయ్యేసరికి చేరుకునేవాడు. మళ్లా సాయంత్రం ౫ గంటలబండీలో తిరిగివెళ్లిపోతాడు. శేషయ్య గోపాలంతండ్రి. ౫౫ ఏళ్లకి తక్కువుండవు. గ్రామకరణమవటంచేత కొద్దో గొప్పో పలుకుబడి లేకపోలేదు. ౫౦, ౬౦ ఎకరాలు పల్లం వుంది. కొంచెం వయసుమళ్లిన తర్వాత భార్యపోవటంచేత మళ్లా వివాహంచేసుకోలేదు. మగపిల్లాడుంటంకూడా ఆయన పునర్వివాహం చేసుకోకపోవటాని క్కారణమని అంటారు కొందరు. నారమ్మ శేషయ్యఅప్ప. చిన్నతనంలోనే విధంతువవటంచేత తమ్ముడిదగ్గిరే వుంటోంది. తమ్ముడిభార్య పోయినదగ్గిర్నుంచీ గోపాలాన్ని మరీజాగ్రత్తగాను, ప్రేమతోను పెంచుతోంది. కొడుకూ, కూతురూ, అంతా అతనే అవటంచేత శేషయ్య అయినా గోపాలాన్ని గారాబంగానే చూస్తూంటాడు. 'గారాబపు పెంపకం' గోపాలాన్ని చిన్నప్పట్నుంచీకూడా ఏమీ పాడుచెయ్యలేదు. తండ్రి అంటే భయంగానే వుండేవాడు. పెద్దవాడవుతున్న కొద్దీగౌరవం చూపటంకూడా నేర్చుకున్నాడు. తండ్రి చెప్పిందెప్పుడూ ఎదిరించేవాడు కాదు. నిజానికి ఎదిరించదగినమాటలు చెప్పేవాడూ కాదు తండ్రి.

పెళ్లివిషయం ఒకటిరెండుసార్లు ప్రస్తావిస్తే "బి. యే. అవనియ్యండి" అన్నాడు గోపాలం. దాంట్లోనూ సబబుంటంచేత తండ్రి కూడా "సరేలే. అల్లాగే కానియ్యి" అన్నాడు. ఇంగ్లీషు చదువుకుంటున్నా కొడుక్కి దురభ్యాసా లేమీ అలవడకపోవటానికి శేషయ్య సంతోషించేవాడు.

ఆరోజు స్టేషనుమాస్టరుయింటికిటికీలోంచి తనకేసి చూసిన ఆపిల్లచూపులు గోపాలంమనస్సుకి కొంచెం కలతకల్పించాయి. మర్నాడుకూడా అలాగే ఆఅమ్మాయి రైలు స్టేషనులో కొచ్చేసరికి అ[...]లోంచి తనకేసి అలాగే నిర్మలంగా చూడటం అతనికి ఆశ్చర్యంకు[...]కలిగించింది. సాయంత్రం బండిలోంచి వచ్చేటప్పుడుకూడా[...] కిస్తుందేమో అని చూశాడు. కాని కనిపించలేదు. ఆ అమ్మాయి[...] రైల్లో వెళ్లేవాళ్లని చూట్టం అలవాటేమో ననుకున్నాడు. [...]తమన్న పెట్టెకేసి, తనకేసి, తనకళ్లలోకి, అసలే పెద్దకళ్లని యి[...]పెద్దవిచేసుకుని, ఎందుకలా చూడాలి? ఆ అమ్మాయి చూపులయొ[...] అర్థం తెలుసుకుందామని గోపాలం కని, ఆదివారాల్లోనూ, ప[...]న్నారైల్లోనూ, ప్రత్యేకం పనిలేకపోయినా రెండుమూడు[...] ప్రయాణంచేశాడు. కాని ఆపిల్ల కనిపించేదికాదు. మళ్లా [...]వారం ౯ గంటలరైల్లోకుటుకు ప్రత్యక్షమయ్యేది 'జేని'. ఆచూ[...] చిలిపితనంకాని, చంచలత్వంకాని ఎప్పుడూ కనిపించేదికాదు. [...] చూపుల్లోమాత్రం కొంటెతనం అదీ వుంటే ఆపిల్ల మళ్లీ [...] చూస్తుందా? కాని అతనికిమాత్రం ఎంతసేపైనా ఆముఖ[...] చూస్తూండా అనిపించేది. వారానికి అయిదురోజులూ, ప్రతిరో[...] ఆపదినిముషాలూ అతనికళ్లకోవిందు. కాని అప్పుడప్పుడు రె[...] మూడురోజులు నాగాపడుతూవుండేది వింటుకి.

*   *   *   *

గాలిబుసాహెబుపూర్వీకు లసలు కాన్పూరు ప్రాంతపువా[...] ఆరోజుల్లో వాళ్ళకి చిన్న జాగీర్దూ అదీ వుండేవి. కాలక్ర[...] ప్రభుత్వాలు మారుతూవుంటంమూలాన వాళ్ల జాగీర్లు క్రమ[...] నశిస్తూవచ్చాయి. గాలిబుకి ఐదుతరాలవెనకవరకూ అసలు [...] హిందూ బ్రాహ్మణులే. అప్పుడు స్వస్త్రీమానసంరక్షణార్థం త[...] వరిస్తే నామకార్థం మహమ్మదీయమతం స్వీకరించాలిసొచ్చి[...] కాని యితరమహమ్మదీయులతో సంబంధబాంధవ్యా లేమీ [...]కునేవాళ్లు కాదు. హిందూసంఘం వాళ్లని వెలేసింది. అ[...] అప్పుడు మహమ్మదీయమతం నామకార్థం పుచ్చుకున్న అ[...]కుటుంబాల్లోనే సంబంధబాంధవ్యాలు జరుపుకుంటూవచ్చా[...] జాగీర్లు సాంతం జీర్ణించేసరికి ఆకుటుంబాలవాళ్లు తలోమూలకీ [...] పోవాలిసొచ్చింది. ఆసందర్భంలో గాలిబుతాత ఆంధ్రదే[...] వచ్చాడు, తన పక్కా కొడుకు, కోడలితోనూ. గాలిబుతం[...] కూడా గాలిబు వక్కడే కొడుకు. ఆరోజుల్లో ఎలాగో తంట[...] పడి, బోలెడుడబ్బు ఖర్చుచేసుకుని, తమకులంలో పిల్లని ఎ[...] అలా గాలిబుకి ముడిపెట్టాడు తండ్రి.

ముఖతిఘటాలు దాటిపోగానే మిగిలిందల్లా గాలిబు, భార[...] మొదట్లో గాలిబుకూడా తండ్రితోపాటే గుంతకల్లులో రై[...] ఎదో ఉద్యోగం సంపాదించాడు. పెద్దవాడౌతున్న కొద్దీ బస్తీ[...] మీద విసుగుపుట్టి శాంతంగా వుండొచ్చని పల్లెటూరుస్టేషను '[...]కు 'ట్రాన్సుఫరు' చేయించుకున్నాడు ఓసెలక్రిందట. గాలిబు[...]

సం, ౫౫ ఏళ్లకి తక్కువుండవు. అయినా కాయకష్టంచేసేవాడవటంచేత అన్నేళ్లున్నట్టు కనిపించడు. దబ్బపండుఛాయ. మాంచి ఒడ్డూ, పొడుగూ గలవాడు. సాహెబైనప్పటికీ బుర్ర దొక్కించి, గడ్డం పెంచి, లుంగీ అదీ తగిలించి, వికృతంగా తయారవడు. మీసాలు మాత్రం మున్నాయి. వెన్నెలతీగల్లాగా మెత్తమెత్తగ మెరుస్తున్న ఆ కృత్రిమపు నల్లరంగు వెయ్యకపోవటంచేత మంచిశోభ నిస్తున్నాయి మీసాలు. నెత్తి సోకలపాగా సాధారణంగా వుంటుంది. ఆంధ్రులపద్ధతిచే పంచకడతాడు. ఏళ్లు ముదిరినప్పటికీ తేజం ఏమాత్రం జంకలేదు. అయినా చూస్తే ఎవరూ తురక అనుకోరు. చెప్పినా నమ్మకుండా ఆశ్చర్యపడతారుకూడాను.

రైల్వేవాళ్లిచ్చే 'కొంప' విశాలమైనది కాకపోవటంచేత యింటి వెనకాల ఓలేకులపాకా కట్టించాడు గాలిబు. వసారా ఓయా తైగలాలు ఆవరణకూడా చేయించాడు. ఆయింట్లో గాలిబు, అతనిభార్య మెహర్, కూతురు జానీ. మొదట్లో పిల్లలంతా నష్టమౌతూవచ్చారు గాలిబుకి. చివరకి జానీ పుట్టి పురుళ్లోనే పెద్దజబ్బుచేసి ప్రాణంమీదికొచ్చి ఎలాగో అలా జానీఅంటే మహాగారాబంగా చూసుకుంటారు. జానీతరవాత అసలు పిల్లలే పుట్టలేదు. నిజానికి అనుకోందు కారణా లేదుకూడాను గాలిబుకి. జానీ కిప్పుడు నేళ్లుంటాయి. కూతురు ఎదుగుతున్నకొద్దీ గాలిబుకు ఓంథ విచారం కలుగుతూండేది. ఒక్కొక్కప్పుడు కూతుర్ని ఒళ్లో పెట్టుకుని, యీమాటా ఆమాటా మాట్లాడుతూ, జానీ అమాయకపుకళ్లల్లోకి తీక్షగా చూసిచూసి ఒక్కమాటుగా చేతుల్లోకి వొక్కుకుని, అదోవిధంగా మొహంపెట్టుకుని, కూతుర్ని ముద్దుపెట్టుకునేవాడు. అతని కళ్లు కొంచెం చెమ్మగిల్లేవికూడాను. వెక్కి మొహం జానీ "ఏమిటి నాన్నా, ఎందు కలా చూస్తారు?" అని అడిగితే "ఏం లేదమ్మా. ఏంలేదు" అని మళ్లా దగ్గరకు తీసుకుని, శిరస్సు నిమిరేవాడు. ఒక్కొక్కప్పుడు మాత్రం చెప్పేవాడు "జానీ పరాయిదైపోతుందిగదా వాతండ్రి నిన్ను చెరికి చెరికి తెచ్చి ముడేసి 'కుసుల్లు' దాటకుండా ము త్తంమీద. వాచిన్ని జానీని ఎవరి కిస్తాము? ఎక్కడని? తిరిగి లేమటువు దొరకుతారా? తురకసాయిబ్బుల కిస్తావా ని? ఏమిటి చేసేది? హిందువుల్లో మనం చెలి" అని.

"అదేమిటండీ? పిల్లపెళ్లి మానేస్తారా, ఏసాయిబ్బు కైనా స్తబుద్ధిమంతుడిని, చదువుకొన్నవాడినిచూసి యివ్వాలి నాకర్మంకాలితే 'నా'అనుకునేవాళ్లెవరూ లేకపోయిరి!" మెహర్ కొంచెం గద్గదతో.

"పోనీలే పోనియ్యి. ఇక్కడి యీపిల్లల్లో ఎవరికి కాకపోతే నాజానీ నాదగ్గిరే వుంటుంది." అనేవాడు కొంచెం పట్టుదలతో.

"ఏనా చూడండి! మీయిష్టమొచ్చినట్టు చేద్దురుగానీండి. పిల్లదగ్గిరలా కళ్లనీళ్లు పెట్టుకున్నట్టుగా వుంటే భయమెయ్యదుటండీ, పసిదయ్యి, దానికి." అని మందలించేది మెహర్.

ఓమూలనుంచి జానీ చాటుగుండా వింటుని విని, తండ్రి అటు వెళ్లగానే "నాన్నగారేమంటున్నారు నీతో" అని తల్లి నడిగింది.

"ఏముందీ?...నిన్నా కేమిటే?...నీ పెళ్లి చేస్తారుట" అంది తల్లి కొంచెం నవ్వుతూను.

"కాదులే అమ్మా...నేనే...చూడు...నిన్నూ, నాన్ననీ విడిచిపెట్టుండలేనే...నాకు పెళ్లి ఒద్దు" అంది జానీ, కొంచెం గద్గదంతోనూ, సిగ్గుతో తడబడుతూ, తల్లివంకోసారి తలమార్చి తన అమాయకపుకళ్లతో, తల కొంచెం పైకెత్తి ఏంచెబుతుందోనని తల్లి మొహంలోకి చూస్తూను.

"నిన్ను విడిచిపెట్టి నేంమాత్రం ఉండగలనా అమ్మా..." అంటూ, కొంచెం చిరునవ్వు తెచ్చుకుని బిడ్డను కౌగలించుకుని, నొసట్లో ముద్దుపెట్టుకుంది మెహర్.

3

గోపాలం రోజూ రైల్లో వస్తూపోతూండడంచేత అతను ఫలానావాడనీ, ఫలానిచదువు చదువుతున్నాడనీమాత్రం తెలుసు గాలిబుకి. గోపాలానికి తెలుసు తనని కిటికీలోంచి రోజూ ఆప్యాయంగా చూసేది గాలిబుకూతురనీ, ఆ అమ్మాయి ఇంకా పెళ్లికాలేదనీని. అంతకితప్పితే గాలిబుకీ, గోపాలానికీ అట్టే గొప్పపరిచయం లేదు. కాని గాలిబంటూవుండేవాడు గోపాలంతో... "ఎప్పుడన్నా రండి మాయింటికి. నాకూ యీూనే పెవరూ బంధువులూ, స్నేహితులూ లేరు. మీవూరూ దగ్గిరేనయ్యె..." అని.

"దానికేం లెండి?...వస్తాలెండి ఎప్పుడైనా" అనేవాడు గోపాలం.

*


సెప్టెంబరుఆఖరువారంలో కాలేజీ మూసేశారు. గోపాలానికి పిచ్చెత్తినట్టయింది. అతను బస్తీ కెళ్లటానికి అవసరం అట్టే కనిపించలేదు. ఒకవేళ ప్రత్యేకం పనికట్టుకువెళ్లినా అక్కడికీ జోక్కుపోయిన మొహంతో ఏమొకళ్లూ పెట్టుకుని వికృతంగా చూసేది. అరవిందం అక్కడుండేదికాదు. ఓరోజు మధ్యాహ్నం రైలులో బందరులో పనుందని యింట్లో చెప్పి బైల్దేరాడు. గాలిబుయింటికే అతను బైల్దేరిందికూడాను. అట్టేవు పొద్దేసరికి గోపాలం రైలు దిగాడు. గాలిబు ఆనందంకూడిస్తూ కరస్పర్శచేసి "చాలా సంతోషమైంది, మీ రిలా వచ్చారు!!" అన్నాడు.

"కలకలిక్షేమ... రోజూ బందరంటే. విసుగుపుట్టి యిలా వచ్చాను!" అన్నాడు గోపాలం...... రైలువెళ్లగానే గోపాలం,

గాలీబు కబుర్లుచెప్పతుంటూ యింట్లోకొచ్చి కమలతపారాలో కిరో తడిచేత్తో కళ్లుతుడుచుకుని కాళ్లుకడుక్కుని ఒచ్చేటప్పుడు ఒక్క-కుర్చీలోనూ కూర్చున్నారు. గాలీబు చెప్పినవిధ్ధాదట రెండు బత్తాయి గులాబిపువ్వు కోసుకుని వాసనచూస్తున్న నెపంతో ఒక్కమాటు ముద్దెట్టుకున్నాడు గులాబిని అబుల్లివనం. జానీచే దోహదంచేయబడిందని. అతని కెలా తెలిసిందో!

వెక్కదిగా బత్తాయితొనలు తింటూ గాలీబు, గోపాలంతలో కుర్చీలో కూర్చున్నారు.

"మీరు మాయింటికి రావటం చాలాసంతోషమైంది." అన్నాడు గాలీబు.



కాయలు, రెండు పీసుకేసుపట్లు టేబిల్ మీదపెట్టాడు నౌకరు. గోపాలం కాళ్లు కడుక్కొస్తానని దొడ్లో మూలగావున్న నూతిదగ్గిరికెళ్లాడు. ఇంతలోకే దుస్తులు మార్చుకుంటానికని గాలీబు లోపలికెళ్లాడు. ఆదిన్నివనాన్ని చూసి గోపాలం సంతోషించాడు. గులాబి, సన్నజాజి కలసిన ఆఘుమఘుమ అతని ఒళ్లు పైదుర పించింది. ఆసన్నజాజిమొగ్గలో జానీ తనవు చూశాడు గోపాలం. గులాబి రెక్కల్లో జానీపెదిమల నిగనిగ కనిపించింది. అప్పుడప్పుడే కొంచెంగా చిగురిస్తున్న ఆలేతతమలపాకుల్లో జానీసన్న టిచెక్కిళ్లు ప్రతిఫలించాయి. ఆ అవిస మొక్కని పెనేసుకున్న ఆ ఒక్క తమలపాకుతీగని మాసిమాసి గోపాలంకళ్లు చెమ్మగిల్లాయి. తనకే వెరపిన్నా చూస్తున్నారేమోనని ఒక్కమాటు కసారావేపుకి తలతిప్పి

"వాసనచూస్తున్న నెపంతో ఒక్కమాటు ముద్దెట్టుకున్నాను..."

"మీరు చాలా ప్రేమస్వభావులు నిజంగా" నవ్వాడు గోపాలం కొంచెం నవ్వుతూను.

"అటువంటిస్వభావం ఉన్నవాళ్లకే ఆస్వభావం యితరుల్లోకూడా కనిపిస్తుంది..." అని "చూడండి...తెలీక అడుగుతాను, మీకు వివాహమైందా?" అన్నాడు గాలీబు. "వివాహమైందా?" అనేసరికి గోపాలం ఉలిక్కిపడ్డట్టు చూసి "......అ......లేదు. యింకా చేసుకోలేదు..." అన్నాడు.

గాలీబు ఆదోరకంగాచూస్తూ "...అయితే...౨౦ ఏళ్లుంటాయనుకుంటా. విద్యపూర్తయింతర్వాత చేసుకుందామనుకున్నారు కామాలు!" అన్నాడు. గోపాలం తన భావాలేమీ బయటకు కనపరచనివ్వలేదు.

"అ...లేదు!...౩, 3 నెల్లలో జరుగుతాయి కూడాను."

అని మొదటిప్రశ్నకి మాత్రం జవాబుచెపుతూ మాటమారుద్దామని... "అయితే...చూడండి...అసలు మీ దీక్షలు కావనుకుంటా" అన్నాడు గోపాలం బత్తాయితొన నోట్లో వేసుకుంటూను. "కాదండి. మా పూర్వీకుల దేశాలు కాశ్మీరప్రాంతం. పెద్ద జాగీర్దారులు కూడాను. కాలక్రమాన మాస్థితి తిలావచ్చింది...సాయిబ్బులనిపించుకోవాల్సి..." అన్నాడు గాలీబు. గోపాలానికి కొంచెం ఆశ్చర్యంవేసింది "సాయిబ్బులనిపించుకోవాలి సొచ్చింది" అనేటప్పటికి.

"అంటే?" అన్నాడు గోపాలం సాశ్చర్యంగా గాలీబుకళ్లల్లోకి చూస్తూ.

"౪ తరాలక్రిందట మావాళ్లు స్వచ్ఛమైన హిందూ బ్రాహ్మణులు. మావాన్న చెపుతూండేవాడు...అప్పుడు కొన్ని కారణాలచేత మావాళ్లు మహమ్మదీయమతం పుచ్చుకోవాలిసొచ్చిందిట" అన్నాడు గాలీబు. గోపాలం నిర్విణ్ణుడయ్యాడు. "మొదట్లోనే అన్నా, మిమ్మల్ని చూస్తే సాయిబ్బులెవరూ అనుకోరని" అన్నాడు గోపాలం.

"అప్పట్నుంచీ మహమ్మదీయమతం పుచ్చుకున్న మాకుటుంబాలెక్కడ్డ వున్నాయో వాటిల్లోనే సంబంధ బాంధవ్యాలు చేసుకునేవాళ్లు మావాళ్లు. మాతండ్రి నాపెళ్లికి పడ్డపాట్లు నాకు బాగా గుర్తున్నాయి. కుదుట్లో పిల్ల దొరక్క. ఇతర మహమ్మదీయులకీ మాకూ ఏమీ సంబంధంలేదు. మతాంతరులైనామని హిందువులు మమ్మల్ని వెలేశారు మొదట్లో. మళ్లా హిందువుల్లో కొస్తామన్నా రానియ్యలేదు. అంచేత వాళ్లకీ మాకూగూడా ఏమీ సంబంధాలు కలవటానికి వీల్లేకపోయింది. ఇదంతా అప్పటిమాట. అసలు నాకిప్పుడు అవుద్దేశమే లేదులెండి. ఇప్పటికీ ఆవేపున మజ్జాతులు హిందూ బ్రాహ్మలున్నారు..."అని ముగించాడు గాలీబు. గోపాలం చెవులు దోరపెట్టుకొని విన్నాడు.

"అయితే యిప్పుడు మీ ఆచారవ్యవహారాలు?" అన్నాడు గోపాలం కాస్సేపుండి.

"ఏముందీ!...నాకు తెలిసినంతవరకు మాతండ్రి మసీదుకెళ్లేవాడు కాదు. దేవాలయాల్లోకి హిందువులు రానిచ్చేవాళ్లూ కాదు. ఇహ చేసేదేముంది? నా కెక్కడికి వెళ్లటానికీ యిష్టంలేదు. భుజించే వస్తువులు అప్పుడూ యిప్పుడూ ఎప్పుడూ ఒకటే! మత్స్య మాంసాదులు వర్జ్యం!" అన్నాడు గాలీబు.

"మీ కిటువేపు బంధువు లెవరన్నా వున్నారా?" అన్నాడు గోపాలం.

"మీలాంటి స్నేహితులే" అని జవాబుచెప్పాడు గాలీబు నవ్వుతూ. గోపాలం చటుక్కున లేచాడు, నేను మళ్లా మీదర్శనం చేసుకుంటా నంటూ. అల్లా లేవటం గాలీబుకి కొంచెం ఆశ్చర్యం కలిగించింది.

"అప్పుడే వెళుతారా?...ఎప్పుడన్నా యిలాగే కనిపిస్తూండండి...ఈస్టేషనుపనిలో నాకు తీరికే వుండదు ఎక్కడికన్నా రావటానికై నాను" అన్నాడు గాలీబు లేస్తూ.

"అఁ...దానికేం లేండి? అలాగే, శలవు." అంటూ గోపాలం పొలాలకేసి వెళ్లిపోయాడు. వడవడిగా గోపాలంతో బైటికొచ్చి, చూపానినంతవరకూ అతనికేసే చూస్తూ, "యూమైన కుర్రాడు" అనుకుంటూ లోపలి కెళ్లాడు గాలీబు.

గాలీబు చిన్నగదిలో కొచ్చేసరికి కిటికీలోంచి గబుక్కున ఉరికింది జానీ. "ఏమిటమ్మా...అలా వురికావేమిటి?...దెబ్బతగలదూ?" అన్నాడు గాలీబు.

"అఁ. ఏంలేదు." అంటూ తలొంచుకొని నీళ్లునములుతూ సావిట్లో కొచ్చింది జానీ. కిటికీలోంచి గాలీబు పొలాలికేసి చూశాడు. దూరాన పొలంగట్లమీదుగా నిమ్మదిగా నడుస్తున్న గోపాలం యింకా కనిపిస్తూనేవున్నాడు. గాలీబు వెనక్కితిరిగి సావిట్లోకి చూశాడు. అతని కళ్లల్లో ఆలోచన కనిపిస్తోంది. "ఆయన వెళ్లాడేమిటీ?" అంటూ మెహర్ గదిలో కొచ్చింది.

౪

మొట్టమొదట్లో అకను ఆపిల్లని చూసింది ఏదోరకమూపాకే. రెండోరోజుకూడా సరిగ్గా అలాగే చూస్తూండేటప్పటికి ఆపిల్లని గోపాలం కేవలం అందం, సౌందర్యంకోసం చూడటం మానలేకపోయాడు. ప్రతిరోజూ అలా తనకేసే చూస్తూండటం గోపాలం దృష్టికి మరికొంచెం అర్థంకల్పించింది. సహజమానవస్వభావం క్రమంగా గోపాలం 'చూపుల'ని ప్రేమచ్ఛాయల్లోకి దింపింది. గాలీబుపూర్వీకులు హిందూబ్రాహ్మలని తెలుసుకునేసరికి జానీ తన హక్కు భుక్తమైందని అనుకున్నాడు గోపాలం — అక్షరశః!

సంఘంచేత వ్యవహరింపబడేది: అతను స్వచ్ఛమైన హిందూ బ్రాహ్మణయువకుడు. ఆపిల్ల కేవలం మహమ్మదీయస్త్రీ. అతనికి

ఆపిల్లకీ మధ్య వెయ్యిహిమాలయా లున్నాయి; కోటిసముద్రా లున్నాయి. పైగా కర్కశహృదయంతో సంఘం ఉంది.

"ఏకురకయువకుడికో యిచ్చి పెళ్లిచేస్తారు ఆపిల్లని వాళ్ల వాళ్ళు. ఆ అమ్మాయీ, ఆ అబ్బాయీ కాపురంచేస్తుంటారు. ఆ అబ్బాయి నేనుచూసే ఆ అమాయికపుకళ్లల్లోకి తన క్రూరదృష్టుల్ని పరపుతాడు. ఆయువకుడు ఆపసిచెక్కిళ్లని తన మొరటుపెదిమెల్తో ... ... అజాజిమొగ్గను అతను నలిపేస్తాడు. అవలిగిపోయిన తనువులోకూడా వాకుమటుకు జీర్ణశృంగారం గోచరిస్తుంది. ఆమే అతనూ భార్యాభర్త లౌతారు ... ... ఛీఛీ! మావాళ్లు నన్ను పెళ్లిచేసుకోమని నిర్బంధిస్తారు. ౫ వేలు కట్నమిస్తాశ. అవును, పిల్ల కూడా బాగానే వుంటుంది. ఔతే ఏం! నా కాపిల్లయం దిష్టం ఉండదు. బలవంతంగా చేస్తారా పెళ్లి? ఎందుకుచేస్తారు? చేస్తే ఆపిల్లని చూడినప్పుడు వాకళ్లు లేలిపోవూ? ముట్టుకుంటే ఒళ్లు గగుర్పొడవనూ? కౌగలించుకుంటే ముళ్లు గుచ్చుకోవూ? కాపురం చేస్తే నాశరీరం భస్మమైపోదూ? ఏమైనాసరే, అటువంటి పిల్లనే చేసుకుని సంఘంకోసం గొడ్డల్లే పిల్లల్నికనాలి! ఇది సంఘమర్యాదా? నాకిష్టమైన, నన్ను యిష్టపడిన ఓఅమ్మాయిని వివాహమాడటానికి — తను కల్పించిన మతభేదమంటూ ఓటి తెచ్చిపెట్టి సంఘం అడ్డుతగులుతుందీ? తరిమివేస్తుందీ? హత్యచేస్తుందీ?"

ఈభావాలు అతని మనస్సులో కొచ్చేసరికి గోపాలానికి పిచ్చెత్తినట్టయ్యింది. మనశ్శాంతికోసం పొలంగట్లంబడీ షికారు కెళ్లేవాడు. పంటకాలువమీది పిల్లగాలులు పిచ్చగా తగిలేవి. లేతపైరుల్లోని శ్యామలచ్ఛవి ఎ డిపోయినట్టు కనిపించేది. పక్షుల కలకలలతనికి వినబడేవేకావు. ఉదయిస్తున్న చంద్రబింబం ఎర్రగా కాల్చిన ఉక్కుసండల్లే వుండేది. తలలోని శైత్యవేగం తగ్గేదికాదు.

"అవును. ఆ అమ్మాయిచూపులు నా కలాగే అర్థమయ్యాయి. ఆ అమ్మాయి నన్ను ప్రేమించకపోయినాకూడా నాప్రేమని నేను మరల్చుకోను. ఆ అమ్మాయి నన్ను ప్రేమించటంకోసం నేను ఆ అమ్మాయిని ప్రేమించడంలేదు ఆ అమ్మాయే నన్ను తిరస్కరిస్తుంది!• నాకు విచారంలేదు. ఆ అమ్మాయితండ్రి మావివాహాని కంగీకరించకపోయినా నేను దుఃఖించను కాని సంఘంకోసం, సంఘానికి భయపడి అలా చేస్తే నేను సహించను. ప్రేమబూదిలో సంఘాన్ని పైశాచికతాండవం చెయ్యనివ్వను" అనుకుని కొంచెం శాంతించేవాడు గోపాలం ఒక్కొక్కప్పుడు.

తండ్రితో చెపుదామనుకున్నాడు తన ఉద్దేశాన్ని. కాని తగిన అవకాశం దొరకలేదు. అసందర్భంగానైనా సరే, చెప్పటానికతని కిష్టంలేకపోయింది. కొడుకుమొహంలో మార్పు లేవయ్యకనిపెట్టకపోలేదు. అయితే ఆయన అనుకుంది, యీడొచ్చిన కుర్రాడు. కాస్త పెద్దపిల్లని త్వరలో ముడిపెడితే సరిపోతుందని. త్వరలో లింటికొస్తే ఎంతబాగుంటుందో అని అతని కుంది.

మేనల్లుడికి విద్యార్హతతోబాటు ఈడైన పెళ్లాంకూ వస్తుందిగదా అని కూరమ్మకి.

కాని గోపాలానికిమటుకు మనోవ్యథ—వ్యథగానేవుంది.

×

"అతను చాలా బుద్ధిమంతుడు. తెలివిగల అబ్బాయికూడా మనిషైనా బాగానేవుంటాడు..." అంది మెహర్.

"ఎవరు?" అన్నాడు గాలీబు.

"ఆయనండీ? మొన్న సాయంత్రం రాలేదూ? ఎర్ర బక్కపల్చగా వుంటాడు! అంతా మరిచిపోయినట్టు?" అంది మెహ

"ఎవరబ్బా? జ్ఞాపకం నుంటుందా?" అన్నాడు మరిచిపో నట్టు గాలీబు.

"మరేసి?...వేసాల్లెండి మీరు....మాకైన కుర్రాడు అన్నా కూడాను. బ్రాహ్మలట...పెళ్లి కాలేదనీ, అదీ చెప్పాడు... కద్దరుధోవతీ అతనూ...జ్ఞాపక మొచ్చిందా?" అంది మెహర్.

"కానియ్యి వర్ణన...యింకా?...ఏళ్లు ముదిరినవాడ్డీ..." కళ్లల్లోకి అదోరకంగా చూశాడు గాలీబు.

"చాల్లేద్దురూ?...మరీ చిన్న పిల్లాడై పోతున్నారు... కాదు కానీండి" అంటూ యింకొంచెం భర్తదగ్గిరగా జరిగి... యీడుకుర్రా డుండాలండీ మన జానీకి" అంది మెహర్ కొం నిమ్మదిగాను.

"ఊహూ!...ఇంకా ఎవరి కెలాంటివాళ్లు కావాలో చెప్ప అన్నాడు గాలీబు తమాషాగాను.

"ఒబ్బ! నవ్వులు గాదండీ! అసలు అది ఎలాగో వుంటోంది మధ్య మరీని...యీడొచ్చిన పిల్లవునా?" అంది మెహర్.

"నాకు మాత్రం తెలీ దేమిటి? సంబంధం కుదరాలి అన్నాడు గాలీబు.

"కుదరాలా అంటే? యింట్లో కూర్చుంటే ఎలా కుదు దేమిటి? ఆ అబ్బాయికి పెళ్లి కాలేదని కాదూ చెప్పింది?" అం మెహర్. ఆమెచూపులలో అర్థం లేకపోలేదు.

"అంటే? నీ కల్లుడవాలనా ఆ అబ్బాయి?" అన్నాడు గా కొంచెంగా నవ్వుతూ, మెహర్ మొహంలోకి చూస్తూను.

"అవాలనుంటే ఔతుందేమిటి?...ఏనా అనుకుంటానికై ఏదోశాస్త్రంచెప్పినట్టు....ఆ అబ్బాయి హిందూబ్రాహ్మలు... మా తురకబ్రాహ్మలమూనయ్యె" అంది మెహర్. ఆమెమాటల్ల కొంచెం విసుగూ, విచారం కనిపిస్తుంది.

"ఏమోలెండి...అదుగో అప్పుడే పదకొండైంది...గడియ వేసొస్తా." అని లేచింది మెహర్.

గాలిబుకి మొట్టమొదట్లో గోపాలాన్ని చూసినప్పుడే అతనంటే మంచి అభిప్రాయం ఏర్పడింది. అతనితో పరిచయం ఎక్కువైన కొద్దీ అతనిమీద ఓవిధమైన అభిమానంకూడా ఏర్పడింది. అతను తనింటికి వస్తూపోతూండడం గాలిబుఅభిమానాన్ని ఓవిధమైన ప్రేమగా మార్చింది. అతనికి పెళ్లింకా కాలేదని తెలుసుకునేసరికి తన ముద్దులకూతురు జానీ చటుక్కున జ్ఞాపకంవచ్చింది. మెహర్ మాటల వల్ల గోపాలాన్ని తన అల్లుడుగా చేసుకోవాలనిపించింది గాలిబుకి కూడా. ఆరోజు తను చిన్నగదిలోకి వెళ్లినప్పుడు 'జానీ' చటుక్కున కిటికీలోంచి దుమకటం, కిటికీలోంచి చూస్తే దూరాన గోపాలం పొలంగట్టుంబడే నడుస్తూండడం గాలిబు నిర్ణయాన్ని స్థిరపరచింది.

కాని—గోపాలం యిష్టపడొద్దూ!...గోపాలం బంధువులు, వాళ్లు అంగీకరించొద్దూ!...అన్నిటికంటె సంఘం ఊరుకో వద్దూ?...ఆప్రశ్నలకి సమాధానం గోపాలమే చెప్పాలనుకున్నాడు గాలిబు. అతన్ని అడిగితే ఏమనుకుంటాడో? ఐనా అడగటానికే నిశ్చయించుకున్నాడు.

జానీమనస్సుయొక్క అస్థితేమిటో ఆమెకే తెలియాలి. అసలు మొదట్లో యథాలాపంగా తూర్పువేపుకిటికీలోంచి రైలుకేసి చూసింది. చూసే చూట్టంతోటే గోపాలంమొహం కొట్టొచ్చినట్టు కనిపించింది. అప్పట్లో ఆమెకి ఏయితరభావాలు లేవు. కాని ఎంతసేపైనా ఆముఖం తిరిగి చూడబుద్ధయేది. నిజాని కాకాసేపు ఆమె కిరను లేక కనిపించేదికాదు. మర్నాడుకూడా రైలొచ్చేవేళకి అతను కనిపిస్తాడేమో చూద్దా మనిపించింది. కిటికీలోంచి చూస్తే ఆసుందర విగ్రహం ప్రత్యక్షమైంది.

అతనికి తనమీద అంతదయ ఎందుకు కలిగిందో ఆమెకి ఆశ్చర్యమేసింది. ఆమె సంతోషించింది. ఆమె అతన్ని మొదట్లో వూరికే సౌందర్యంకోసమే చూసింది. క్రమంగా అతని కళ్లల్లో బుద్ధికుశలత చదివింది. అతనుకూడా తనవేపే చూస్తున్నట్టు ఆమెకి తెలుసు. యౌవ్వనవయస్సువచ్చిన తాను అల్లా ప్రవర్తించటం తప్పేమో అనుకునేది ఒక్కొక్కప్పుడు.తప్పయితే తన కలా చూడాలెందుకుంటుంది? తప్పయితే తన గుండెలు కొట్టుకోవూ? అలా జరగటం లేదుకనక తప్పుకాదని సమాధానపరచుకొనేది. కాని ఎవరన్నా చూస్తారేమోనని భయమేసేది. చూస్తేమాత్రం ఏం తప్పులేదనప్పుడు అనుకునేది వెంటనే. ఏరోజన్నా తను అక్కడ కనిపించకపోతే పాపం అతని కెలా వుంటుందో అని జాలిపడేదికూడాను. అతను తన నలా ఎందుకు చూడాలి తను అతన్ని చూసినట్టు? తనేమో అతన్ని 'సౌందర్యం' కోసం చూస్తోంది. అతనుకూడా అందుకేనేమో? ఔనే, తనూ అందంగానే వుంటుందికామాలు. అతను తనని 'సౌందర్యం' కోసం చూస్తున్నాడనుకునేసరికి జానీకి ముసిముసినవ్వులు, మనసిగ్గు వచ్చేవి.

ఆరోజు గోపాలం వాళ్లింటికి వస్తాడని జానీ అనుకోలేదు. గదిలో ఏదో పుస్తకం చదువుకుంటున్న జానీ బైట కాళ్లచప్పుడు వినబడేసరికి కిటికీలోంచి యిట్టే చూస్తే అతనూ, తనతండ్రీ ఏదో మాట్లాడుకుంటూ వాళ్లింటివేపుకే వస్తున్నారు. అత న్నదివరకెప్పుడూ అంతసమీపంలో చూడలేదామె. అతని మాటకూడా ఆమె ఎప్పుడూ వినలేదు. అంతదగ్గిర్లో ఆమె అతన్ని చూట్టం, పైగా అతను మాట్లాడుతూండటం జానీఒళ్లు పులకరించినట్టయింది. అప్రయత్నంగానే జానీచెయ్యి ఆమెపైట సవరించింది. నిట్టూర్పు రావటం ఎందుకో ఆమెకే తెలియలేదు. మొహంమీది రెండు స్వేదబిందువులూ పైటచెంగుతోనే తుడుచుకుంది. రెండునిముషా లలాగే నుంచుని, పుస్తకం మూసేసి, దక్షిణంవైపు దొడ్డోకున్న కిటికీదగ్గర కెళ్లి కిటికీ కున్న తెరను కాస్త ఒత్తిగించి దొడ్లోకి చూసింది. గోపాలం దొడ్లో నూతిదగ్గర కాళ్లు కడుక్కుంటున్నాడు. అతను తాను పెంచిన సన్నజాజాలకేసి, తమలపాకుతీగకేసి, గులాబిమొక్కలకేసి బహుఆప్యాయంగా చూస్తూండటం జానీకి పట్టరాని సంతోషమైంది. తానుపెంచిన ఆచిన్నివనాన్ని తాను చూసుకున్నప్పుడు పొందే ఆనందంకంటె అతను చూస్తే ఎక్కువఆనందం పొందింది ఎంచేతో జానీ. అత నాలేతతమలపాకును తన సన్నటి బంగారుకణికల్లాంటి వేళ్లతో తాకుతే జానీచెక్కిళ్లు గిలిగింతలుపెట్టినట్టయినాయి. అతను ఒక్కపువ్వు కోసుకుంటే బావుండు ననిపించింది జానీకి. వాళ్ల అమ్మా,నాన్నా అక్కడుండకపోతే తనే కోసిస్తే ఎంతబావుంటుంది అనుకుంది. అతను ఒక్కగులాబిని తుంచాడు. ఆమె సంతసించింది. అత నాపువ్వును వాసనచూస్తూ, యిటూ అటూ చూసి ఆపువ్వుని ముద్దెట్టుకున్నాడు. జానీకి సిగ్గేసింది కాస్త. పెదిమెలు నాలికతో ఒక్కమాటు తుడుచుకొని, ఒక్కగుటక వేసింది. అతని మీద బుల్లికోపం వచ్చిందికూడాను. చిన్నకోపంతో మిళితమైన ముసిముసినవ్వులు వస్తున్నది లోలోపల. ఒక్కమాటు తలవంచుకుని, పైటలోలగిన తన ఉరోభాగాన్ని వక్కమాటు చూసుకొని, మోకాళ్లు ముడిచిపెట్టి, చేతులు రెండూ దగ్గిరికి తీసుకుని, పైటకొంగు ఒళ్లంతా కప్పుకుంది...తమలపాకుతీగకేసి అత నలా చూసినప్పుడు అతనికళ్లు కొంటెముగా ఎందుకు చెమ్మగిలాయో జానీ వూహించలేకపోయింది. జానీకి జాలేసింది. కొంచెంగా భయంకూడా వేసింది. అత న్నడుగుదా మనుకుందికూడాను జానీ. కాని సాహసించలేదు.

తాను అతని మాటలు వింది. దగ్గరలో అతని నడక చూసింది. తా నెంతో ఆనందంపొందింది. అతను గూడా తనని చూస్తే అత నెంతసంతోషిస్తాడో!...అత నింటికి వెళుతుంటే తాను కిటికీలోంచి చూపు అందేదాకా చూస్తునేవుంది. అతను నిజానికి కనిపించనంత

దూరం వెళ్లిపోయినప్పటికీకూడా తన హృదయంలో అతను మెదులుతున్నట్టుగానే వుంది జానీకి...ఆరోజురాత్రి తను నిద్ర పోతున్నాననుకుని ప్రక్కగదిలో తల్లీ, తండ్రీ మాట్లాడుకునే మాటలు తాను విన్నది...... 'అతను నీ కళ్లు దవాలనుందా?' అన్నాడు తండ్రి. ఆమాట వినేసరికి జానీకి కొంచెం సిగ్గేసింది కూడాను. కాని "అంతభాగ్యంకూడానా? అవాలనుంటే మాత్రం అవుతుందీ?" అని తల్లి అన్నప్పుడు మాత్రం తనకి ఎక్కడలేని దుఃఖమూ వచ్చింది 'అతను నన్ను పెళ్లిచేసుకోడూ? ఏం? ఎందుకని? నే నందంగా లేనూ? లేకపోతే అత నెందు కలా అప్యాయంగా నాకేసి, ఆపెద్దకళ్లు పెట్టుకుని చూస్తాడు? అతను చేసుకో నంటే నేనే అతనిదగ్గిరికెళ్లి 'నన్ను పెళ్లిచేసుకోవూ' అని దీనంగా అడుగుతా, అతని మన్నటివేళ్లు నెమ్మదిగా పట్టుకుని, అతుందరమైన మోహంలోకి చూస్తూ. అప్పటికీ చేసుకోనంటాడూ?...అనడు. అత నంత కఠినమైనఆతను కాడు. అతని కళ్లలో కర్కశత్వం లే- అతని అందమైన అచేతులు నన్ను తిరస్కరించలేవు...ఎంతకీ చేసుకోకపోతే నే నిలాగే వుండిపోతా." అనుకుంటూ వుండేది జానీ లోలోపల. జానీమనోవీథిలో యీదృశ్యాలన్నీ తెరమీద సినిమాబొమ్మలల్లే పరుగెడుతుండేవి.

* * * *

ఆరోజు ఆదివారమాటంచేత గోపాలం గాలీబుదగ్గరికి ప్రయాణమయ్యాడు. రైలుదిగేదిగటంతోటే గాలీబు గోపాలాన్ని చిరునవ్వుతో ఆహ్వానించి, రైలు వెళ్లిపోగానే యిద్దరూ యింటికి వచ్చారు. దొడ్డి వసారాలో టేబిల్‌మీద చక్కరకేళీ పండ్లు, మైసూరుపాకం అచ్చులు పెట్టివున్నాయి. రెండు వెండిగ్లాసులతో మంచినీళ్లు కూడా వున్నాయి. ఇద్దరూ మామూలుగా చెరోకుర్చీలో కూర్చున్నారు.

"అలా సందేహిస్తారేం? మొహమాటమల్లే వుంది మీకు?" అన్నాడు గాలీబు కొంచెంగా నవ్వుతూను.

"మీదగ్గిరా? ఉంటే మటుకు? నిజంగా మీ ప్రేమపూరితమైన హృదయం న న్నీ ఆదరణని తిరస్కరించ నియ్యడం లేదు" అన్నాడు గోపాలం.

"స్నేహధర్మం మీ ప్రతిమాటలోనూ కనిపిస్తూనేవుంది.... నిజానికి స్నేహితుల ముందు బంధువు లోలెక్కా? ఒకొక్కప్పు డనుకుంటూవుంటా, స్నేహితులే బంధువులౌతే ఎంత సంతోషంగా ఉంటుందో అని" అన్నాడు గాలీబు. అతని కళ్లలో ఎంతో అర్థం వుందని గ్రహించాడు గోపాలం.

"అనిపిస్తుందిగాని నిజానికి క్రియలో కొచ్చేసరికి మనమే జంకుతాం! స్నేహితులంటే ఒక్క మతంలో వాళ్లుమాత్రమే కాదయ్యె!" అన్నాడు గోపాలం. ఒకళ్ల మొహంలోకి ఒకళ్లు చూసుకున్నారు.

"చూశారూ! యీ మత భేదాలంటే నాకు పరమాసహ్యం. స్నేహ ధర్మానికి ప్రేమ ధర్మానికి అడ్డం ఒచ్చే మతాలంటే మరీని" అన్నాడు గాలీబు. గోపాలం జవాబు చెప్పలేదు.

"అలా చీకాకుగా వెడదామేమిటి?" అన్నాడు గాలీబ్ కాస్సేపాగి.

"ఓ.. అంతకన్నానా?" అన్నాడు గోపాలం. అతనిమనస్సు కేవలం అక్కడే లేదు.

'డ్రస్సు' మార్చుకొస్తానని గాలీబు లోపలి కెళ్లాడు. గోపాలం కుర్చీలో కూర్చునికూర్చుని, ఏం తోచక, వసార్లోనే పచారుచేయడం మొదలెట్టాడు. అతని దృష్టి అప్రయత్నంగానే వసారోలోంచి గదిలోకున్న కిటికీవేపుకు మళ్లింది. కిటికీకున్న తెర ఓమూలకి ప్రక్కకి గించబడుంది. అతను ముగ్ధుడైపోయాడు. అంతదగ్గిరలో జానీ నెప్పుడూ అతను చూడలేదు. పైగా ఆమెవిగ్రహమంతా యిప్పుడు సంపూర్ణంగా కనిపిస్తోంది. ఉల్లిపొరలాంటి గులాబిరంగు పైటలోంచి పట్టుపూలజాకెట్టు స్పష్టంగా కనిపిస్తూ పైటయొక్క ఉనికినే సందేహాస్పదం చేస్తోంది. రెండుచేతులూ పైకెత్తి కిటికీఊచలు పట్టుకుని, ఆ నల్లటి కళ్లలోంచి తనకేసి నిశ్చలంగా చూస్తోంటే గోపాలంఒళ్లు పులకరించింది. ఆమె యీనాటి చూపుల్లో అతను యిదివరదాకా గ్రహించరాని ఓగొప్ప అర్థం గ్రహించాడు. గ్రహించి ఆనందించాడు. ఆనందించి కళ్లుమూసుకున్నాడు. కళ్లు తెరిచేసరికి కిటికీలో ఎవరూ లేరు.

"పంతులుగారూ వెడదామా?" అని వెనకనుంచి గాలీబు మాటలు వినిపించాయి. గోపాలం ఉలిక్కిపడలేదు. మౌనంగా గాలీబుని అనుసరించాడు. గాలీబుకి ఆశ్చర్యం అయింది. తాను జానీకేసి చూస్తానుంచున్నప్పుడు వెనకనుంచి గాలీబు రావటం, తండ్రిని చూసి, జానీ ఉలిక్కిపడకపోయినా అక్కడ నుంచో లేక గిరుక్కున వెనక్కి తిరిగి వెళ్లటం గోపాలానికి తెలీదు.

ఊరికెలుపలి డొంక దాటేదాకా ఎవరూ మాట్లాడలేదు.

"నాజీవితంలోకల్లా నేను చెయ్యాల్సినవాటిల్లో కల్లా మిగిలిందల్లా ఒక్కటి" అన్నాడు గాలీబు, ఆ నిశ్శబ్దాన్ని భంగంచేస్తూ.

"ఆఁ...ఏమిటి అన్నారు?..." అన్నాడు గోపాలం ప్రపంచంలోంచో దిగొచ్చినట్టు.

"అవును...మా జానీపెళ్లి. అదొక్కటంటే ఒక్కటే...మా చిన్నిపెళ్లి..."అన్నాడు గాలీబు. గోపాలంప్రశ్న సరిగా వినిపించుకోలే దతను.

"అంటే?...మీఅమ్మాయిపెళ్లి? ఎప్పుడు చెయ్యాలని మరికిచ్చి?"అన్నాడు గోపాలం. గాలీబుకళ్లలోకి కొంచెం ఆత్రంగా చూస్తూను. గాలీబు కాస్సేపటిదాకా జవాబు చెప్పలేదు. గోపాలం

చూశాడు. అతని కేంవి కేమం కనిపించలేదు. జేబు
మొహం తుడుచుకున్నాడు.

"మీకు అంతర్వర్ణవివాహాలు యిష్టమేనా?" అన్నాడు
ఆశ్చర్యంవేసింది. గాలీబుమొహంలోకి వింతగా
"క్షమించాలి. నే నడిగింది మీ అమ్మాయిపెళ్లి విషయం!
మీ రెందు కలా అడుగుతున్నారో నేను తెలుసుకోలేక
" అన్నాడు.

"క్షమించాలి, సరిగ్గా సమాధానం చెప్పలేనందుకు. అంతర్వర్ణ
మీ ఉద్దేశం చెప్పాలి దయచేసి"...అన్నాడు
మళ్లా మొహం తుడుచుకుంటూను. గోపాలానికి
బాగా అర్థంకాకపోయినా తన అభిప్రాయం చెప్పటం
సమాధానం కనిపించలేదు.

"బాహ్యవర్ణ మేదైనా ఫరవాలేదు, భావవర్ణ మేకమైతేను"
చెప్పాడు గోపాలం, గాలీ బేమంటాడో అని ఆత్రంగా

"అంటే?" అన్నాడు గాలీబు.

"ఒకరొకరి భావాలు కలిస్తే, వారివారి మతాలు ఏవయి
ఫరవాలేదు. నిజాని కది అంతర్వర్ణవివాహమే కాదు. ఏక
పరస్పరవిరుద్ధమైన భావములు గలవారి వివాహమే
మంటేను...క్షమించాలి...యిది నాఅభిప్రా
మాత్రమేనుమండీ!!" అన్నాడు గోపాలం. గాలీబు
అని గోపాలం ఆత్రంగా చూస్తున్నాడు. గాలీబు
లేమీ మాట్లాడలేదు.

"ఔతే ఒక్క విషయం అడుగుతా, మీకు కోపంరాకుంటేను"
చివరకి గాలీబు. గోపాలానికి తొందర ఎక్కువౌతోంది.
సరిగ్గా బోధపడటంలేదు.

"తొందరగా అడగాలి...కోప మేమాత్రమూ లేదు. మీ
తెలుసుకుంటానికి నామన స్సెంత తొందరపడుతోందీ
తెలుసు ననుకుంటా" అన్నాడు గోపాలం.

"మాజానీని మీకిచ్చి వివాహంచేయాలని నాఉద్దేశం, కోరిక,
అన్నాడు గాలీబు. ఆత్రంతో చూశాడు గోపా
. గోపాలం విస్మితుడయ్యాడు. తనచెవుల్నే తాను
. ఆనందంతో ఉప్పొంగిపోయాడు. మొహం
చెమటబిందువులు మెరిశాయి. జేబురుమాలుతో తుడుచు
పెద్దనిట్టూర్పు విడుస్తూ..."మీరు నిజంగా అంటున్నారా?"
గోపాలం. ఈ ప్రశ్నవల్ల గాలీబు ఆదుర్దా తీరలేదు
ఎక్కువైంది కూడాను.

"నిస్సందేహంగాను! ప్రమాణపూర్తిగా కూడాను!!"
అన్నాడు గాలీబు.

"మీ అనుగ్రహానికి కృతజ్ఞుణ్ని." అనిమాత్రం అన్నాడు గోపా
లం జవాబుగా. ఈజవాబైనా గాలీబుకి సంపూర్ణంగా కనిపించలేదు.
గోపాలాన్ని ప్రశ్నించలేకపోతూడు. మౌనంగా యిద్దరూ యింటి
వైపు మళ్లారు. ఇల్లు చేరేదాకా ఒకళ్లతో ఒకళ్లు ఏమీ మాట్లాడుకో
కపోయినా ఇద్దరిబుర్రలూ మాత్రం తీవ్రంగా పనిచేస్తున్నాయి.

గాలీబు యింతత్వరలో తనంతటతానే "మాజానీని పెళ్లి
చేసుకోండి మీరు." అని అంటాడని గోపాలం కలలోకూడా అను
కోలేదు. తాను మనసారా ప్రేమించాడు ఆ అమ్మాయిని. అంత
వరకు తనకి తెలుసు. ఆపిల్లతండ్రి "మాఅమ్మాయిని మీరు వివాహమాడ
గోరిక" అని తనతో అన్నాడు. కాని సంఘం ఒప్పుకోదు తన
పెండ్లికి. కాని సంఘాన్ని లెక్కచెయ్యడు గోపాలం. కాని తన
తండ్రి అంగీకరిస్తాడా? అంగీకరించకపోయినా చేసుకుంటే తన్ను
యింతవానినిగా చేసిన తండ్రికి ద్రోహంచేసినవా డవడూ? లేక తన
హృదయాన్ని చంపుకుంటాడా? ఏమో ఒకవేళ తండ్రికూడా అంగీ
కరిస్తాడా?—ఇదే ఆలోచన గోపాలానికి దారిపొడుగూనూ.

"తండ్రి బుద్ధిమంతుడే. తెలివిగలవాడేకూడాను. తాను
మనస్ఫూర్తిగానే అన్నాడు నాకూతుర్ని మీరు పెండ్లిచేసుకోమని.
కాని సంఘం ఒప్పుకోవద్దూ? సంఘానికి ఎదురీత యీదాలి. తాను
యీదుతాడు తన కూతురికోసం. అతనూ యీదొచ్చు! కాని వాళ్ల
వాళ్లు, అతని తండ్రి ఒప్పుకోవద్దూ? బహుశః ఒప్పుకోడు. కాని నేనవ
టంమాత్రం అనేశా. ఈసంగతి తెలిస్తే లోకు లేమనుకుంటారు?
ఏమో? నేను నాకూతురికోసం సంఘాన్ని ఎదుర్కొనవలచినట్టే
అతనితండ్రికూడా తనకొడుకుకోసం సంఘాన్ని ఎదుర్కోరాదూ?
అలా ఔతే చిక్కలేదు! కాని అలా జరుగుతుందీ?" — గాలీబు
బుర్రలో తిరిగే విషయా లివే ఆకాన్నేపూను.

"ఒకొక్కప్పుడు సంఘంయొక్క కర్కశత్వం మనకి కని
పించదు." అన్నాడు గాలీబు గోపాలంతో యింటికి చేరినతర్వాత.
"అప్పుడు నిజంగా సంఘంలో కర్కశత్వముచేతే లేదనుకుని వ్యవహా
రిస్తేమటుకు ప్రమాదమే సంభవిస్తుంది."

గాలీ బిలా ఎందుకంటున్నాడో గోపాలానికి తెలీలేదు. కాని
సమాధానం ఏకో చెప్పాలికనక "కర్కశత్వం హృదయాలోతుల్లోనే
గంభీరమైన ప్రేమవుంది. కాని ఆసంగతి 'కర్కశుని'కి తెలీదు."
అన్నాడు.

"ఉన్నప్పటికీ అక్కరకొచ్చేది కాదనుకుంటా" అన్నాడు
గాలీబు.

"ధర్మబద్ధమైన విషయాల్లోమాత్రం అప్రేమ సహాయపడు
తుంది. కానప్పుడుమాత్రం ఆ 'కర్కశత్వం' విజృంభిస్తుంది. నిజానికి
ప్రేమ తన హృదయంలోని దని కర్కశత్వానికి తెలిస్తే కర్కశత్వం
అంతక్రూరంగా వుండదేమో!" అన్నాడు గోపాలం ఆదోరకంగా
చూస్తూ.

"అటువంటి ప్రేమ ఎక్కడైనా బయటికొచ్చినా సంఘంలో వుండే మగవాళ్ళ కర్కశత్వమంతా కలిసి దానిని దారుణంగా హత్య చేస్తుంది" అన్నాడు కొంచెం బిగ్గరగా గాలీబు.

"అసలు ప్రేమ ఎప్పటికీ ఎవరిచేతా హత్యచేయబడదేకాదు. ఎవరూ హత్యచేయలేరు కూడాను." అన్నాడు గంభీరంగాను గోపాలం.

వెనకగదిలో నుంచుని వింటూన్న మెహర్‌కి వాళ్ల సంభాషణ ఏమీ అర్థంకాలేదు. కాసేపు ఇద్దరూకూడా మాట్లాడకపోవటంమూలాన మెహర్‌కి ఊపిరి బిగపట్టుకున్నట్టయింది.

"నా భాగ్యంకోసం నా తండ్రిమనస్సుకి శోకం కలిగించలేను. నేను నా తండ్రిని ప్రేమిస్తున్నాను" అన్నాడు గోపాలం శాంతంగా.

"నేను కూడా అంతే! నా చిన్ని జానీ ఏ ఇతర ప్రాణాల్ని హింసించకూడదు..." అన్నాడు కొంచెం గంభీరంగా గాలీబు.

"అటువంటి సందర్భంలో నా జానీని మీ కివ్వలేనుకూడాను" చివరిమాటలు గాలీబు అతికష్టంమీద, గద్గదంతో పలికాడు. గోపాలం అతని మొహంలోకి తీవ్రంగా చూశాడు. గాలీబు దృష్టి నిలపలేకపోయాడు. దృష్టి మరల్చి ఎదుటి గదికిటికీ తెరచాటునుంచి చూస్తున్న మెహర్‌కేసి చూశాడు. నర్మంగా ఇద్దరికళ్లూ మాట్లాడుకున్నాయి. మెహర్‌కేమీ అర్థంకాలేదు.

"కాని సంఘంకోసంకాదు నే ననేది" అన్నాడు గాలీబు రెండునిముషా లాగి.

"అవును... నేను నా తండ్రికోసం బతకాలి. కాని నా తండ్రి మాత్రం సంఘానికి తన ఆత్మని అమ్ముకోరాదు." అన్నాడు గోపాలం. మళ్లా ఎవరూ మాట్లాడలేదు. అనిశ్చితత భరించలేకపోయాడు గాలీబు. పూర్వంమాదిరి సంభాషణ అంతకన్నాను. "రేపు సోమవారం కామాలు. మీరు తీరికుండ దనుకుంటా" అన్నాడు గాలీబు సంభాషణ మార్చటానికి.

"మరి! రైలువేళైనట్టుంది" అని లేచాడు గోపాలం. డ్రస్సువేసుకుంటానికి లోపలి కెళ్లాడు గాలీబు. మెహర్‌కి తెప్పరిల్లినట్టయింది. తొందరతొందరగా భర్త గదిలోకి పోయి

"అతనేమంటున్నాడు!... నా కేం అర్థంకాలేదు మీసంభాషణ. వాళ్ల నాన్నేమన్నా అన్నాడా!" అంది ఆత్రంగా.

"ఏం అనలేదు" అన్నాడు గాలీబు. అంటూనే వెళ్లిపోయాడు గోపాలంతో. మెహర్‌కి "ఏం అనలేదు" అనే జవాబువల్ల ఏమీ ఎక్కువ బోధపడలేదు ఇదివరకుకంటె. గోపాలం, గాలీబు స్టేషనుకి వెళ్లిపోయారు.

3

అతనూ, తనతండ్రీ ఆవెన్యూల్లో స్టేషను కెళుతుంటే చిన్న గది కిటికీలోంచి జానీ చూసింది. తనతండ్రి ముందు నడుస్తున్నాడు. వెనకాలే గోపాలం మెల్లిగా అనుసరిస్తున్నాడు. అతనిలో ఎంతే మునుపటి ఆ ఆకర్షణ ఆ లేతనవ్వుల్లో అగుపడటంలో కనపడ లేదు జానీకి. అతను వెనక్కి తిరిగిచూశాడు. జానీ ఆముఖం అ చూడలేకపోయింది. "జానీ నవ్వుని ఆముఖం" అతనిలో ఎక్కు వైంది. జానీకి భయంకూడా వేసింది. దీనంగా తలవంచుకొని పక్క తప్పుకుంది. తాను ప్రక్కకు తప్పుకున్న తర్వాత గోపాలం మొహంలో కలిగిన ఆమార్పు జానీ కెలా తెలుస్తుంది!

"సెలవండీ" అంటూ గోపాలం రైలెక్కి వెళ్లిపోయాడు. అత మనస్సు పరిపరివిధాల పోతోంది. సమయం దొరికినప్పుడు తండ్రికి తన అభిప్రాయం చెప్పుదా మనుకున్నాడు. ఇహ శేషయ్యగారు కొడుకు మనశ్శాంతిగా లేకుండటం, చికాకు, పరాకు ప్రస్ఫుటంగా తో కుదురుకుం దనుకున్నాడు. పైగా ఆపిల్లలు కొంచెం పెద్ద కళ్లటంచేత వాళ్ల తండ్రులు శేషయ్యగారిని తొందర పెడుతున్నా కూడాను. "ఎవరిపిల్లను చేసుకునేది చెప్ప"మని.

ఆరోజు భోజనాల ముందర కదిలించాడు కొడుకుని "అవి తో అపుకుందయ్యో బి. ఏ. నీయిష్టం వచ్చినపిల్లని రేపు మాఘమాస లోనే చేసుకుంటే వీలుగావుండేట్టు కనిపిస్తోంది. పిల్లలంతా కొంచెం పెద్దవాళ్లే. పాపం, వాళ్ల తండ్రులు కూడా తొందరపడు తున్నారు" అంటూను శేషయ్య. గోపాలం ఏమీ మాట్లాడలేదు అంచేత శేషయ్య "కట్నమున్నారా? ఎవరయినా సరే ౫ వే లిస్తా మంటున్నారు. నీకూ యీడు రాకపోలేదు. ఆపిల్లల్ని చూశావు గనుక ఎవర్నో ఒకర్ని చెపుతే వాళ్లా ప్రయత్నంలో వుంటారు" అన్నాడు.

"క్షమించాలి... పెళ్లిచేసుకుంటాని కేమీ అభ్యంతరం లేదు కాని... మీ రనుకున్న సంబంధాలుమాత్రం కాదు." అన్నాడు గోపాలం. శేషయ్య ఉలిక్కిపడ్డాడు. కొడుకుకేసి ఎగాదిగా చూస్తూ "నీమా టేం అర్థంకావడంలేదు. "ఇంకా ఏపిల్లని చేసుకుంటావని?" అన్నాడు.

"వాళ్ల పూర్వీకులు బ్రాహ్మలే. ఒకత్తె ఆపిల్ల. వేరే ఎవరూ లేరు. ఎంతలేదన్నా ౧౦ వేలకి తక్కువుండదు ఆస్తి. మనపక్క స్టేషనుకూడాను వాళ్లుండేది..." అన్నాడు గోపాలం ఓర్పుగా. శేషయ్యకి కొంచెం ఆశ్చర్యంవేసింది.

"పూర్వీకులు బ్రాహ్మలైతే ఇప్పుడుమాత్రం బ్రాహ్మలు కాకేమిటి? నాకేం బోధపడటంలేదు. వాళ్లింటి పేరేమిటి?.. అయితే నువ్వు తరుచూ వెళ్తూండే దక్కడికేనేమిటి?" అన్నాడు శేషయ్య కొడుకుకేసి కొంచెం విసుగుదలతో చూస్తూ.

"అవును" అని మాత్రం సమాధానమిచ్చాడు గోపాలం "కాన్పూరుప్రాంతంట పూర్వం. ౫ తరాల క్రిందట 'నామక' మ మ్మదీయమతం పుచ్చుకున్నారు స్వస్త్రీ మానసంరక్షణార్థం."

శేషయ్యకి మతిపోయినట్లయింది. అతను ఒణికిపోయాడు. నోటంట మాటరాలేదు. పిచ్చిగా కొడుకుకేసి ఓమాటుచూసి వడ్డి అక్కగారికేసి ఓమాటు చూశాడు. సూరమ్మకి ఏమీ బోధపడలేదు సరిగ్గా. కాని "ఏమిట్రా!" అని అడగలేకపోయింది. కొడుకింతటి మాటంటాడని శేషయ్య స్వప్నంలోకూడా అనుకోలేదు. పిడుగల్లే యిప్పు డిలా మాట్లాడుతూంటే శేషయ్యకి కేవలం మతిభ్రమణం కలిగింది. ఇంతవరకు కొన్నడూ కొడుకుని ఒక్కమాట కూడా అని ఎరగడు. ఇప్పుడూ ఏమీ అనలేకపోయాడు. కేవలం మనస్సులోనే క్షోభించిపోతున్నాడు.

"జాతే పాయిఖ్వాలపిల్లని చేసుకుంటా నన్నమాట?" అన్నాడు ... లాగి శేషయ్య.

"...లోకంచేత అలా అనబడేవారి పిల్లను" అని సవరిస్తూ, "వాళ్లు నిజంగా మనవూదిరిగానే వుంటారు." అన్నాడు గోపాలం.

"అటువంటిసంబంధంవల్ల మన కొచ్చే కష్టాలు, నష్టాలు ఏమన్నా గుర్తించావా?" అన్నాడు శేషయ్య.

"అంతరాత్మ తప్పులేదని చెబితే లోకు లేమనుకున్నా మనం లెక్కచెయ్యనక్కరలేదు." అన్నాడు గోపాలం గంభీరంగానే.

"నా అంతరాత్మ ఒప్పుకోటంలేదు. నామాట పరిగణించే దేమన్నా వుందా!" అని ప్రశ్నించాడు శేషయ్య. గోపాలం జవాబు చెప్పలేకపోయాడు కాస్సేపటిదాకా. చివరికి

"ఒప్పుకోటంలేదూ మీ అంతరాత్మ?...సరే, జాతే చేసు కోను. అయితే దయచేసి మీపుత్రుడి ఒక్క కోర్కె తీర్చాలి. నే నే పెళ్లీ చేసుకోను. క్షమించాలి. మీమాట కెదురాడటం యిదే ప్రథమం. తుదికూడాను." అన్నాడు గోపాలం. అని ఆపోసన పట్టేసి లేచాడు విస్తరిముందున్నంది. శేషయ్యహృదయం దహించి పోయింది. తనకొడుకు కలకాలం బోడల్లే ఘోటకబ్రహ్మచారిగా వుంటాడు. ఆయన ఒళ్లు జలదరించింది. లేకపోతే, వాడు తురకపిల్లని పెళ్లిచేసుకుంటాడు...తనమాట వినకపోయి:తర్వాత కొడుకు కాలేనేం, ఏమైతే నేం? ఎలాపోతే తనకేం? ఒక్కగా నొక్క కొడుకు కొర గాకుండాపోతే ఎలా?...పోనీ వాడిష్టం వచ్చినట్టే చేద్దామంటే లోకం సంఘం బెబ్బులల్లే, ఘోరపిశాచమల్లే గొంతుమీద కూర్చొని కనిపెట్టుకూర్చున్నంది—శేషయ్యతల తిరిగింది. విస్తరి ముందున్నంది అర్థాంతరంగానే లేచిపోయాడు. సూరమ్మ తెల్ల బోయి చూస్తూంది, నోరు మెదపలేక.

* * * *

౮

గోపాలం గాలీబింటికి తరుచు రావటంలే దిప్పుడు. గాలీబు స్టేషనులో ప్రతిరోజూ కనిపిస్తూ ఏవోకుశలప్రశ్నలు వేస్తూనే వుండేవాడు. గోపాలం జవాబూ చెప్తాడు. "శని ఆదివారాల్లో ఎప్పుడన్నా వస్తూండండి" అనేవాడు గాలీబు. గోపాలం ఎప్పుడన్నా వెళ్తూండేవాడుకూడాను. కాని ఎప్పుడూ కూడా గోపాలాన్ని గాలీబు పెళ్లివిషయం అడిగేవాడు కాదు. గోపాలం చెప్పేవాడూ కాదు. గోపాలాని కెప్పుడూ జానీ కనిపించేదికాదు వాళ్లింటి కెళ్లినప్పుడైనా. నిజానికి అతడు జానీని చూట్టానికి ప్రయత్నించనూలేదు. ఇలాగే రోజులు గడిచిపోతున్నాయి. డిసెంబరు శలవులుకూడా అయిపోయాయి. గోపాలం తన చదువువిషయమై ఏమాత్రం అశ్రద్ధ చెయ్యలేదు. అతనిలో ఏమాత్రం వ్యాకులంగాని, చింతగాని కనిపించేది కాదు. నిర్వికారంగా, నిశ్చింతగా వుండేవాడు. గాలీబుకుటుంబంవాళ్లు గోపాలంతో పరిచయంలేనప్పు డెలా వుండేవాళ్లో యిప్పుడూ అలాగే వున్నారు.

కొడుకునిర్వికారావస్థ శేషయ్య కేమాత్రం అర్థం కాలేదు. యౌవనసహజమైన కోర్కెలచేత తన నెదిరించలేక తను చెప్పిన సంబంధమే చేసుకుంటాడేమో అనుకున్నాడు శేషయ్య. అలా జరగలేదు. పోనీ, తురకపిల్లని ఒద్దనటంచేత కొడుకు దిగులాపడి మనోవ్యాధిచేత కృశించిపోతుంటే, కొడుకుమీది ప్రేమచేత 'తురక కోడలి' ఒప్పుకోక తప్పదేమో అనుకున్నాడు కూడాను. అలాగూ జరగలేదు. "ఒకవేళ వాళ్లతో మీపిల్లనే చేసుకుంటానని చెప్పి సమయం చూచుకొని, ఆపిల్లతో వెళ్లిపోతాడేమో" అనుకున్నాడు. కాని అలాగూ జరిగేటట్టు కనపడలేదు, తనకొడుకుస్వభావం శేషయ్యకి తెలుసుకనక. పైగా కొడుకు కలా నిర్వికారంగానూ, ఏమీ జరగనట్టుగానూ వుండటం శేషయ్యకి ఆశ్చర్యం కలిగించింది. భయపడ్డాడుకూడాను. ఎలాగైతేనేం యీ విషయం కొడుకుతో మాట్లాడదామనుకున్నాడు. శనివారమాటంచేత ఆరోజు గోపాలం బందరెళ్లలేదు. పాయంత్రం మామూలుగా పొలంమీదికి షికారెళ్లి లేతవెలుతురుండగానే యింటి కొచ్చేశాడు. అప్పుడే చైత్రమాసం ప్రవేశించింది కూడాను. ఆరుబైట పడకకుర్చీలో కూర్చుని, కూనిరాగాలు తీస్తున్నాడు గోపాలం. ప్రొద్దున్నే ఎప్పుడో వెళ్లి పొలాలపని చూచుకుని అప్పుడే యింటికి చేరాడు శేషయ్యకూడాను. సూరమ్మ "ప్రొద్దున్నెప్పుడో తిన్న మెతుకులు. వంటయింది మడికట్టుకోరా" అంది తమ్ముడితో. శేషయ్య స్నానంచేసి, "అబ్బాయికూడా వచ్చినట్టున్నాడు. ఇద్దరం కలిసే భోజనం చేస్తాం" అంటూ ముందు దొడ్లోకొచ్చాడు. కొడుకు తనని చూడలేదు. నిశ్చింతగా పడకకుర్చీలో కూనిరాగాలు తీస్తూంటే శేషయ్యహృదయంలో ఓవిధమైన ఆవేదన బయల్దేరింది. గోపాలంలో ఆసమయంలో శేషయ్య చదివింది కేవలం అమాయకత్వం. ఆవేదనంతా అణచుకొని, శేషయ్య గోపాలందగ్గిరి కెళ్లి పక్కనున్న పేముకుర్చీ కొడుకుకుర్చీకి దగ్గిరిగా లాక్కుని, తడి గుడ్డతో మొహం తుడుచుకుంటూ "ఏంరా నాన్నా. అప్పుడేవచ్చా వివాళ? బంద రెళ్లలేదేమిటి?" అన్నాడు. గోపాలం గిరుక్కున

మొక్కకి తిరిగి గట్టుక్కన పక్కింది లేచి "నేను చూడనేలేదు. తచ్చి స్నానంకూడా చేశాగూ అప్పుడేను. అబ్బ! ఒకటే తిరుగుడు, యిలా పడకుర్చీలో కూచోండి. భోజనం చెయ్యకపోయారూ" అన్నాడు అతి ఆదుర్దాగాను.

"ఫరవాలేదులే నాన్నా...కూర్చో అమ్మా. లేవకు. నే నిక్కడ కూచున్నాగా" అన్నాడు శేషయ్య.

"ఎంతఎంతేలండీ అప్పుడేనా? మీమొహం ఎంతవాడిపోయిం దండీ? విధవపరీక్షల్లోటి, నేను తిరుగుదామన్నా. అట్టే తిరక్కండి. కులవృత్తివ్యగానే నేనన్నా చూస్తాను. ముందిలా పడకుర్చీలో కూర్చోండి..." అంటూ, గోపాలం తండ్రిని బలవంతంగా పడకుర్చీలో కూచోపెట్టి ఒక్క అంగలో యింట్లో కెళ్లి వట్టివేళ్ల విసనకర్రను, సుగంధపాల మర్చత్తు తీసుకొచ్చి "ముం దిది త్రాగండి. విశ్రాంతిగా వుంటుంది" అంటూ పేముకుర్చీ తండ్రి కింకా దగ్గిరగా లాక్కుని విసరటం మొదలెట్టాడు తండ్రికి. గోపాలంచేసే ప్రతిపనీ శేషయ్యహృదయంలో ఆడుతున్న ఆవేదనాతరంగాన్ని బయటికి నెట్టుతోంది. కొడుకుచేసే ఆదరానికి, చూపించే ప్రేమకి శేషయ్య కుమిలిపోతున్నాడు. తనకొడుకు, ఏకొడుకూ ఏతండ్రికీ చూపని ఆదరమూ, ప్రేమ చూపుతున్నాడు. తనో? ఏతండ్రీ ఏకొడుకుకీ చెయ్యనంత అపచారం చేస్తున్నాడు. తన కొడుకుని ఓ'సన్యాసి'గా తయారుచేశాడు. తనే! తన కొడుకునే! తనకొడుకో? దానికి ప్రతిక్రియగా తనకు పూర్వంకంటేకూడా భక్తిశ్రద్ధలనూ, గౌరవాదరములనూ చూపుతున్నాడు. తనో ఘోర రాక్షసి. తన కొడుకో? అరాక్షసియొక్క కర్కశత్వాన్ని తెలుసుకుని కూడా దానికే పూజిస్తున్న ఓ అమాయిక తపస్వి. తానో క్రూర వ్యాఘ్రము. తన కొడుకో? వ్యాఘ్రంకోసం బలైపోతున్న ఓనిర్మల జీవి. తాను కేవలం పశువు. తన కొడుకు మానవుడు"

శేషయ్య కంపించిపోయాడు... "నాన్నా, విసరకోయి" అన్నాడు. అతని ఆవేదనాతరంగము తీవ్రవేగంతో నేత్రాలదగ్గిర కొచ్చి భంగమై, తుంపురులై, కన్నీళ్లయి ప్రవహించింది. గోపాలం కంగారై పోయాడు, అకారణంగా తండ్రలా కన్నీళ్లు పెట్టుకున్నందుకు. గాభరాతో

"ఎందుకు నాన్నగారూ?... అలా ఎందుకు? నాకు భయమేస్తోంది. చెప్పరూ?...చెప్పండి...వూరుకోండి."

అంటూ పడకుర్చీపట్టెమీద కూర్చుని, తండ్రి మీదికి ఒరిగి ఓచెయ్యి తండ్రిభుజంమీద వేసి ఇంకో చేత్తో తండ్రికన్నీళ్లు ఒత్తుతూ తండ్రిమొహంలోకి చూశాడు. శేషయ్య మాట్లాడలేకపోయాడు. కన్నీళ్లాగటంలేదు. తనమీదికి ఒరిగివున్న కొడుకుమెడ తన చేతుల్తో చుట్టేసి, కన్నీళ్లు యింకా కారుస్తూనే "ఈ దురాత్ముడు కనక బతికాడు......యింకొళ్లైతే యీపరికి చచ్చిపోను, నీవుచేసిన అపచారానికి"

అన్నాడు శేషయ్య గద్గదికతో. గోపాలాని కర్థంకాలేదు మాటలు. అతనికళ్లుకూడా చెమ్మగిల్లిపాయి కొద్దిగా. యువకహృదయ మవటంచేత కన్నీళ్లు క్రిందమాత్రం తండ్రిచేతులు తనమెడకి కాల్చిన ఉక్కుకడ్డీల్లా తగిలాయి.

"నువ్వు వివాహం చేసుకోకపోతే యీఘటం అన్నాడు శేషయ్య దుఃఖం దిగమ్రింగి కొంచెంగా.

"చేసుకుంటా...తప్పకుండా చేసుకుంటా... మీకింత యిదవాలా?" అంటూ గోపాలం తండ్రిమొహం సుష్ఠతో అద్దాడు. తండ్రియొక్క అస్థిత చూడలేకపోయాడు గో... చచ్చిపోకాడంటే భయపేసిందికూడాను. తన కిష్టంలేని పిల్లన్ని పెళ్లి చేసుకుందామనే అనుకున్నాడు తండ్రికోసం. తనని పెద్దచేసిన తండ్రిమాట జవదాటరాదనే ధర్మసూత్రం స్ఫు...



"నువ్వు వివాహం చేసు'కోక'పోతే యీఘటం బ్రతకదు అన్నా..."

...గా వెళ వల్లా అంది. తండ్రిమీద వుండే గాఢ ప్రేమాతిశయం అలా పలికించింది. ఆ సమయంలో గోపాలంమనస్సులో కానీభాయి అయినా కనిపించ లేదు.

'వేసుకుంటా' అనేసరికి శేషయ్యప్రాణం లేచొచ్చింది. 'మరి అప్పిల్లకి పెళ్లికాలేదా యింకాను.' అన్నాడు ఆత్రంగాను. "అప్పుడే పెద్దదన్నా వల్లే వుంది"

"ఏపిల్ల ?" అన్నాడు గోపాలం ఆశ్చర్యపోతూ.

"మనపక్క స్టేషనే అన్నావు?......" అన్నాడు శేషయ్య. గోపాలానికి సంతోషంకంటే ఆశ్చర్యం బహుళమైంది.

"ఆపిల్లా? ... ఒద్దన్నారు ... యిదివరకు ..." అన్నాడు గోపాలం.

"మళ్లీ అప్పటిమాట ఎత్తి నన్ను ఏడిపించకు...చెప్పు అపిల్లకి పెళ్లయిందా ?" అన్నాడు శేషయ్య తొందరపడుతూను.

"లేదు..." అన్నాడు గోపాలం, తండ్రికేసి నివ్వెరపోయి చూస్తూను. శేషయ్య సంతోషంతో కుర్చీలోంచి గబుక్కున లేచాడు..."కళ్ళే కైదేరుకున్న మహాలక్ష్మినిచ్చేయాలి... నీ కేం అభ్యంతరం లేదుగదా?...నన్నేం అడక్క యిహ. లేదు అని చెప్పు"...అన్నాడు శేషయ్య.

"లేదు" అన్నాడు గోపాలం సరిగ్గా చెప్పే దేంలేక.

శేషయ్యకళ్లల్లో మెరిసే విప్పు డానందబాష్పాలు. అతని విప్పును కొడుకుని కౌగలించుకుంది సంతోషసూచనార్థం.

* * *

౨

"గాలిబుసాహెబుగారిక్కడే కదండీ వుండేది ?"

"చిత్తం...దయచేయండి యిలా కుర్చీలో."

"లోపలున్నారాండి?...తమ రెవరు ?"

"క్షమించాలి...నన్నే గాలిబంటారు...తమ దేయూరు ?"

శేషయ్య దిగ్భ్రమ చెందాడు. గాలిబంటే నల్లగా, పొట్టిగా, లోతైనకళ్లతో, మూరెడుగడ్డం పెంచుకుని చుట్టకాలుస్తూ వుంటాడని అనుకున్నాడు. తీరాచూస్తే యితను. గోపాలం అయనమనస్సుకి జ్ఞాపకం వచ్చేసరికి శేషయ్యమొహంలో చిరుమందహాసం తాండవించింది.

"మీరే నన్ను క్షమించాలి...ఎదుటున్న వారినిగూడా తెలుసుకోలేకపోయినందుకు... మీరు మహమ్మదీయులని ఎవరూ అనుకోరనుకుంటా" అన్నాడు శేషయ్య.

"అ...అలాగా ... ఏవూ రన్నారు తమది ?" అన్నాడు గాలిబు.

"యీపక్క స్టేషనే...తమతో మాట్లాడుదామని..." అన్నాడు శేషయ్య.

"నాతోనా?" అన్నాడు గాలిబు ఆశ్చర్యంగా, ఆజంధ్యాలు, పిలకజుట్టుంకేసి చూస్తూ.

"అలా అన్నారేం!...తమతోనే!!...మీకు వివాహం కావాల్సినకూతురుందికదూ?" అన్నాడు శేషయ్య కొంచెంగా నవ్వుతూను.

'ఈపక్క స్టేషనే' అన్నప్పుడే కలిగిన అనుమానం గాలిబుకిప్పుడు కొంచెం దృఢపడ్డది గోపాలం తాలూకేమో నని. "అయినా అదెల్లా సంభవమౌతుంది" అని ఒకవేళ ఏజ్యోతిష్కుడో అయితే అతనవచ్చునని, "బ్రాకే మీరు జ్యోతిష్కులనుకుంటా. నాకైనా అట్టే నమ్మకం లేకపోయినా జ్యోతిషమంటే సరదామాత్రం లేకపోలేదు" అన్నాడు గాలిబు.

"అయ్యే! కాదండీ!! మా అబ్బాయన్నాడు." అన్నాడు శేషయ్య. అతని ముసలిపెదిమెలమీద లేతినవ్వు చిందులాడింది.

"మీ అబ్బాయంటే...గోపాలంగారా?" అన్నాడు ఆత్రంతో గాలిబు.

"మరే?...మీకూ,మావాడికీ చాలాపరిచయమనీ...మీఅమ్మాయి వివాహవిషయం ఆ'ని..." అన్నాడు శేషయ్య. గాలి బనుకుంది గోపాలం తనతండ్రితో ఆవిషయం చెప్పాడనీ, అందేత కూడ తియ్యటాని కిలా వచ్చాడనీ అతనితండ్రి. అందేత దబ్బున వదిలించుకుందామని "బ్రాకే, తమరు నాతో ఏదో పనుందని సెలవిచ్చారు...అసలు విషయం విడిచి చాలా దూరం వచ్చినట్లున్నాం" అన్నాడు గాలిబు.

"లేదులెండి. వచ్చిన విషయమే మాట్లాడుతున్నాం...మీ అమ్మాయి యింకా పెళ్లి కాలేదనీ...అదీ మావాడితో చెప్పారట" అన్నాడు శేషయ్య మళ్లీ.

"ఆఁ... ఏదోలెండి ... స్నేహధర్మంలో, ఏదో లోకాభిరామాయణంగా మాట్లాడుకున్నాం లెండి...మీతో చెప్పాడేమిటి? అనవసరం...పాపం...ఏదో చెప్పాడు కామాల్సి..." అన్నాడు గాలిబు కొంచెం విసుగుతోను, చిరాకుతోను, గోపాలం ఎందుకు చెప్పాడా అనే కోపంతో కూడాను.

"మీకు విసుగు కల్గిస్తున్నా. క్షమించాలి....మీకు మీ అభిప్రాయం మార్చుకున్నట్లు కనిపిస్తోంది" అన్నాడు శేషయ్య. అతను కొంచెం కలవరపడ్డాడు.

"బ్రాకే, మీరెందుకొచ్చారో నాకు బోధపడటం లేదు. ఏదో స్నేహంలో ఏమిటేమిటో మాట్లాడుకుంటాం. నిజానికాయన మీతో చెప్పకూడదు. మీకు కష్టంగా వుండల్లే వుంది...క్షమించాలి... మీకు నాతో యింకేం పనిలేదనుకుంటా" అన్నాడు గాలిబు.

"వివరంగా చెబుతున్నా వినండి...మీరూ మేమూ వియ్యం పొందాలని పుట్టకం. మావాడికో మీ రిదివరకే అనివున్నారట. మీపిల్ల ఇంకా పెళ్లి కాలేదని మావా డన్నాడు. మీ అభిప్రాయం మారకపోతే శీఘ్రంలోనే వివాహం చేద్దామని అభిప్రాయం. నేనిలా చెబుతుంటే మీకు ఆశ్చర్యంగా వుండొచ్చు కావాలకం, అదీ మాస్త్రే. నా కొడుకు కోసం నేను సంఘాన్ని విడిచిపెట్ట దలచుకున్నా..." అన్నాడు శేషయ్య.

గాలీబు తెల్లబోయాడు, ఆశ్చర్య పడ్డాడు, నివ్వెరపొందాడు. ఇలా జరుగుతుందని అత డెప్పుడూ అనుకోలేదు. కాకపోతే తండ్రినీ వాళ్లనీ విడిచేసి గోపాలం తనకూతుర్ని పెళ్లి చేసుకుంటే చేసుకుంటా డనుకున్నాడు తప్పితే.

"ఇవాళ నిజంగా సుదినం...క్షమించాలి... మీ ఉద్దేశం మొదట్లో తెలుసుకోలేక మీమనస్సు కలవరపర చినందుకు" అన్నాడు గాలీబు.

పెద్ద సంభాషణ పక్క గదిలోంచి వింటూన్న మెహార్ సంతోషంతో ఒక్క గెంతేసి గదిలో దుమ్మాలు అల్లుకుంటున్న కూతుర్ని ముంగురులు దిద్దింది. గాలీబు లోపలికి వెళ్లి జానీని తీసుకొచ్చి మామగారికి నమస్కారం చేయించాడు. కోడల్ని చూసుకుని శేషయ్య మురిసిపోయాడు. "సౌభాగ్యమస్తు!! దీర్ఘాయురస్తు!!!" అని దీవించాడు.

"నా ఆనందా న్నెలా వెలిబుచ్చాలో నాకే తెలీటంలేదు," అన్నాడు గాలీబు.

"వివాహం సత్వరం చెయ్యటం మూలంగానే" అన్నాడు శేషయ్య.

"అంతకన్నానా? ముహూర్తనిశ్చయం మీ ఆచార ప్రకారమే కానివ్వండి" అన్నాడు గాలీబు.

"మా ఏమిటి?......మీ ఏమిటి?.........[illegible] బాగుంది. మీబంధువులకి ఆహ్వానాలు పంపండి వెంటనే" అన్నాడు శేషయ్య.

"మీరే బంధువులు..." అన్నాడు గాలీబు.

"పోతే మామా మీరే......మావాళ్లెవరూ ఈ వివాహానికి రారు......" అన్నాడు శేషయ్య.

ఇద్దరూ కలిసి తిరుగు రైల్లోనే శేషయ్య యింటికి వెళ్ళారు. గోపాలం గాలీబుకి నమస్కారం చేశాడు. సూరమ్మ విషయం తెలుసుకుని తెల్లబోయింది. కాని ఏమీ ప్రతిఘటించలేదు.

వివాహం రాజమండ్రిలో జరిపార్చు, ఆర్భాటా లేమాత్రం లేకుండాను. జరిగినట్లా జాతి మత విచక్షణ లేకుండా అయినవాళ్లూ రా(ద్ధాంతాలు) లేకుండా స్పష్టాన్న తృప్తి. సంస్కారవాదులు కొంతమంది వివాహానికి వచ్చేగాని—బ్రాహ్మణులకి సంభావన లియ్యలేదు.

ఆలోచన తనప్రక్కనే ప్రపంచంలో వుండే సౌందర్యవంతుల అందమంతా మూర్తీభవించిన అందపుబొమ్మల్లే కూర్చున్న జానీని చూసుకొని గోపాలం పొందిన ఆనందం వర్ణనాతీతము. గోపాలం పొందిన 'తృప్తి' కేమాత్రం తీసిపోని జానీ పొందినది.

అల్లుడూ, కూతురూ తనకి నమస్కరించటానికి వచ్చినప్పుడు మెహార్ కేవలం ముగ్ధురాలైపోయింది. గాలీబు, శేషయ్యలు పురుషులవడం చేత వారి సంతోషాన్ని దాగనీయకుండా మొహాల్లోనే నిలబెట్టుకున్నారు. సూరమ్మ మేనల్లుడి భార్యని చూసి మురిసిపోయింది.



"ఇవాళ నిజంగా సుదినం"

వాళ్ళందరూ యిప్పుడు రాజమండ్రిలో కాపురం పెట్టారు. ఎవరి పేర్లూ మార్పులేదు. వేషా లంతకన్నా మ. వాళ్లు ఏమతస్థులూ కారు. శాస్త్రీయ లంతకన్నా కారు. హిందూ సంఘం, మహమ్మదీయ సంఘం రెండింటి దృష్టిలోనూ వాళ్లు పతితులు, ధర్మదూరులు. సత్యమైన ధర్మదృష్టిలోమాత్రం వాళ్లు పరమపూజ్యులు. వాళ్లు హిందువులూ కారు, మహమ్మదీయులూ కారు—భారతీయులు.

౧౦

“నీమీద నా కోపం వస్తుందికూడాను ఒక్కొక్కప్పుడు”

“మామీదమాత్రం రాదేం నాకు?”

“నే నేంచేశా?”

“నేనుమాత్ర మేం చేశానమ్మ?”

“ఏంచేశావా? చెప్పనా? ఒకటి. అసలు నువ్వెందు కంతం దంగా వుండాలి?”

“అబ్బ! ...ఏంగడుసుతనమండీ! మీరుమాత్రం...?”

“నేనుగూడా నా?...నీమూలాగేగదా మరి యింత...”

“ఏంటమ్మ? నామూలా నేం కష్టపడ్డారు?”

“కష్టపడటంకాదు!! ఇంతసౌఖ్యం పొందటం...”

“పోతే నామీద కోపమెందుకు?”

“చెప్పనియ్యి మరి...అదుగో అడ్డువస్తాం టేనే?...”

“ఆఁ...అదిగాదు నన్ను చెప్పనియ్యండి...మీమీద నాకు కోపమెందుకో?”

“ఊఁ...సరే...చెప్పు ...పిగ్గిరికో స్త్రీకాని వడవదేమిటి?”

“ఎందుకంటే?...చెప్పనా?...ఆరోజు...సుర్తుందా? మీరు మొట్టమొదటుగా మాయింటి కొచ్చారు?...ఏం?”

“ఊఁ...లేకేం?...అప్పు డేంచేశా?...”

“అబ్బదొంగ! ...చెప్తాను నుండండీ...నాతిదగ్గిర కాళ్లు కూడా కడుక్కున్నారు...”

“కడుక్కుంటే?...”

“ఉండండి...కడుక్కుని రాక,...నేను పెంచుకున్న ఆ మొక్కలకేసి ఎందుకూ అలా చూడటం?...నవ్వుతారేం?...”

“అబ్బ...చాలా తప్పుచేశా...గొప్ప నేరమే...”

“పోనీ...చూస్తే చూశారు... గులాబిపువ్వు కోయ్యాడ మెందుకు ఎవర్నీ అడక్కుండాను?...”

“కోస్తే తప్పా? నువ్వు కనిపించకపోయావే: అమ్మగార్నీ మొక్కపువ్వు యిలా కోసుకుంటా నని అడిగేవాణ్ణి...”

“అబ్బ!...అదే మీదగ్గిరుంది... పోనియ్యిపదయ్యా కోస్తే కోశా రనుకోండి...కోసి ఏంచేశారు మీరే చెప్పండి?...ఆనవ్వు చూడండి...ఉరిచిపోయినట్టు?...నేను చూళ్లేదనుకున్నారేం?”

“ఏంచేశానూ పువ్వుకోసి?...ఆఁ, సుర్తొచ్చింది...చెప్పనా? ఏంచేశానో?...”

“అలా నుంచుని చెప్పరాదేమిటి? దగ్గిర కొందుకు?...”

“సరిగ్గా చెప్పాలా ఒద్దా? ఆపువ్వు యిందాక చెప్పేటట్టుగా యిలా...”

“అబ్బ! చేతులాడకపోతే చెప్పలేరు కామోల్ను..”

“ఇలా...కోసి...ఇ'గో యిలా పట్టుకుని, దాని రేకులమీద...చెప్పనియ్యి...అలా నొక్కి జరక్క. దానిరేకులమీద...యిల్లా ...తెలిసిందా?......ఇలాగ... తెలిసిందా అమ్మ?...”

“మరీ మోటసరస మండీ?...అందుకనే నా కోపం”

“కాని ఆపువ్వు యిలా ఉండుదుకోలేదు...”



“మెహెర్ సంతోషంతో ఒక్కొక్కం తేసి గదిలో రుమాలు......”

...యొందుకన్న నుంచియుండలేదు. అదియు నాటవెలదికి ...లేదు. ఇంకను విచారింపవలసియుండును.

ఇంకను నచటచట సీసద్వాత్రింశద్భేదంబులు పొడకట్టినవి గాని ...స్థలాభావముచే వాని నన్నిటి సమగ్రంబుగ వివరింపనయితి. ఇంత ...నుదాహరించిన పదుమూడు భేదంబులకే లక్ష్యంబులు విరళంబు ...గా గోచరించుచున్నయవి. తదేకదృష్టింగాంచిన నింకను రెండుమూడు ...గోచరించెను. ఇందు మొదటి మూడు భేదంబులకుమాత్రము లక్ష్యం ...లు మెండు గానవచ్చుచున్నవి. ౪, ౫, ౬ భేదంబులకును లక్ష్యం ...బులు మిక్కిలిగా లేకపోలేదుగాని పైవానికన్న కొంచెము తక్కు ...వగా నున్నవి. తక్కిన భేదంబులకు శూన్యంబన్నను సత్యదూరము ...గాదేమో. అయినను పండితులు పరిశీలింపవలసియుందురు.

నన్నియపద్యంబులన్నియు నీపదుమూడుభేదంబులకు పరిపడియే యుండుననిమాత్రము తలంపవలదు. ఈ భేదంబులకొక "బహుళంబు" ...చెప్పవలసియుండును. ఇట్టి భేదంబులు లున్నవియనియే పాఠకులకు నివే దించితిగాని యేతదతిరిక్తంబులు లేవని గాదుసుమీ.

భేదంబుల లక్షణంబులు వివరించుపట్టున నొకచో కర్తరి ప్రయోగంబులను, మరొకచో కర్మణిప్రయోగంబులనుగూడ వాడి యుంటిని. యథార్థంబుగా కర్తృపదం బధ్యాహార్యంబని పాఠకు ...లు గ్రహింపవలసినదని మనవి. నన్నయపద్యంబులందును సరసన్నలను ...వైయాకరణులు క్షమియింతురు గాక.

"నన్నయ"యనియే విశేషముగా వ్యవహారమున్నను కీర్తికతకు నమ్రప్రాశస్త్యంబు నాపాదింపదలంచి 'నన్నియ' యని వాడియుంటిని. 'నన్నియ'యనియు వ్యవహరించువారు గలరుగదా.

మరియు నాటవెలది, గీతము లుపజాతిఛందోభేదంబులయినను జాత్యధికారంబునందె తరచుగా నివి పఠియింపబడియుండుటచేతను, పై హేతువుచేతను జాతులనియే వ్యవహరించితిని.

ఆటవెలదిగీతముల నిట్టినియమంబులతో నన్నియరచించి యుండుట మిక్కిలి విస్మయజనకంబై యాతని రచనాచాతుర్యమును వేనోళ్ల జాటుచున్నది. పరిశీలింపగా వీనిని మిక్కిలి తరచుగా వాడి యుండెనుగూడ. ఒక్కొక్కచో వరుసపద్యంబులకు పదిపద్యములైనను నాటవెలదిగీతములు కానరాకున్నవి. ఆతని భాగంబున నాకు మిక్కిలిగా గానవచ్చిన పద్యంబులు కందంబుల. ఆటవెలదిగీతములు మిక్కిలి విరళములుగా నున్నను నిన్నిరీతుల నిబంధించియుండుట మాత్రము వాగనుశాసనత్వమును శాసించుచున్నదనియ నాతలపు. ఇట్టి భేదములను తిక్కనాదికవీంద్రులును వాడియుండిరేమో పరిశీలింపవలసి యుండును.

ఆంధ్రమహాభారతరత్నరాశియందు నింకెన్ని యపూర్వరత్నంబులు మాటుపడియుండెనోగదా.



చిన్నయసూరి

తుమ్మల సీతారామమూర్తిచౌదరి

౧

ప్రాంజలిలేని పాండితియు
నన్యదురాపదశాబ్దికత్వపుం
బొంకము నీక దక్కినది
పొమ్ము! తెలుంగుల నెల్లకాలముం
గింకరులం జేసికొంటివి బ
లే! కనుసన్నలం గొలిదాళిచే
సుంకము లందుకొంటివి య
శోనిధి వైతిగదోయి చిన్నయా!

౨

గాసటబీసటల్ చదివి
కర్జ మెఱుంగఁగలేక సంతతా
యాసమునందు సోదరుల
నారసి వాఙ్మయవార్ధి ధీముషీ
భాసురమంథదండమునఁ
బట్టి మథించి సుధీజగత్తు "నే
బా" సన లక్షణామృతము
పంచితి వంచితవైభవంబునన్.

౩

పురుషార్థము తురీయము నెఱుంగఁగోరుచో
నుపనిషద్రాజమై యొప్పుదాని
భాషాస్వరూపంబు పరికింప నెంచుచో
శబ్దలక్షణమై యెసంగుదాని
లోకజ్ఞతావిశేషాకృతుల్ సూచుచో
నీతిశాస్త్రంబునై నెగడుదాని
చేతోహర రసానుభూతి నర్థించుచో
నుత్తమకావ్యమై యుండుదాని
సకల ధర్మతత్త్వసారమై విశ్వజ
నీనమై వెలుంగు "నీతిచంద్రి
క"ను రచించి తెల్గుజనయిత్రి కిచ్చు
పుట్టు ధన్య మయ్యెఁబో! కవీంద్ర!

౪

వ్రాయఁగవచ్చుఁ గబ్బములు
వందలు వేలెటులో శ్రమించి దే
శీయులు వానిఁ గైకొని భ
జింపరయే నవి యేల? భాస్కర
ప్రాయులు నీదుసత్కృతులు
సంచరణం బొనరింపకున్నచో
టే యఖిలాంధ్రభూమిఁగ
దే? వలదే యిటువంటిభాగ్యముల్?

౫

ఎందాఁక గౌతమీకృష్ణవేణీ తుంగ
భద్రాస్రవంతులు పఱవులెత్తు
ఎందాఁకఁ దెల్గుల కిలువేల్పుగా వేంక
టేశుఁడు లోకంబు లేలుచుండు
ఎందాఁక నమృతనిష్యంది కవిత్రయ
రచితకావ్యమ్ము భారతము వెలయు
ఎందాఁక "నాంధ్రుఁడ నే" నంచు భావించు
మానిసి జగతిపై మలయుచుండు
ప్రాక్ప్రతీచిదిశాపాణిదత్త
మర్ఘ్యపాద్యాది పూజనం బందికొనుచు
నీ తెలుఁగుతల్లి యెందాఁక నెసఁగుచుండు
నీకుఁ దక్కిన కీర్తి యందాఁక నిలుచు!

మహాత్మ

తులసీదాసుఁడు

శ్రీశ్రీశ్రీ
విక్రమదేవవర్మ

తులసీదాసు మహాత్ముఁడు హిందీభాషయందు రామాయణ మును, వినయపత్త్రికను మఱికొన్ని పొత్త ములను రచించి ప్రసిద్ధిగనినవాఁడు. ఇతని పొత్తము లో నైనను జేర్పఁబడిన కెందును మిగుల వన్నె గాంచెను. అందు రామాయణముయొక్క ప్రసిద్ధి చెప్ప నలవిగాదు. దాని ప్రచారము దక్షిణదేశములందు నంతగా లేకున్నను, ఉత్తరదేశములందు నత్యధిక ముగాఁ గలదు. ఆదేశములందుఁ దులసీరామాయణము లేని యిల్లు లేదనినచో నత్యుక్తి గాఁజాలదు. ఆదేశవాసులకుఁ దులసీదాసరామాయణమునందుఁ గల గౌరవము ఆదికవి-వాల్మీకిరామాయణమునందుఁగాని మఱే రామాయణమునందుఁగాని లేదు. పెఱరామాయణములకంటెఁ దులసీదాసరామాయణమునందు నధిక విషయములు గలవు. తులసీదాసుఁడు కవిమాత్రుఁడే కాఁడు. అతఁడు విమలజ్ఞానియుఁ బరమభక్తుఁడు నగును. అట్టివాని చరితము దెలియుట యుక్తముగదా. దానిని పెక్కురు వ్రాసిరి. ఒకవిషయము ననేకజనులు వ్రాయునపు డది యించుక భేదయుక్తమగుట స్వాభావికము. దాసుని చరిత మాధర్మము నతిక్రమింపలేదు. ప్రధానవిషయములందు ప్రభేదము లేకుండుటవలన వానిని గైకొని తచ్చరితము సంక్షేపముగా నిట నుడువుదును.

తులసీదాసుఁ డుత్తరదేశమునందున్న బాందా జిల్లాలోని రాజాపురగ్రామమునందు క్రీ. శ. పదునేనవ శతాబ్దముయొక్క పరభాగమున మూలానక్షత్రయుత దినమునందు నొక కులీనబ్రాహ్మణదంపతులకు జనియించెను. ఆనక్షత్రము పితృగండమగుటయుఁ దనకు ముప్పవాటిల్లునని యనుమానించి స్వార్థపరుఁడయిన తండ్రి వాత్సల్యదూరుఁడగుచు నాశిశువు నొకయడవియందు నొకానొక చెట్టుమొదట నుంచివచ్చెను. ఆశిశువు క్షుధాతురుఁడయి యేడ్చుచుండఁగా నాదారిని శ్రీరామనామస్మరణముసేయుచు నేగుచున్న యొకానొక సన్యాసి యాయాక్రందనధ్వని విని కృపాంతరంగుఁడయి యాశిశువును గొని నిజాశ్రమమునకు వెళ్లెను; మఱియు నాశిశువునకుఁ దులసీదాసనామ మిడెను. అరక్షితులు దైవరక్షితులు గదా!


ఆసన్యాసియొక్క లాలనపాలనములవలన నాశిశువు శుక్లపక్షసుధాకరుని మాడ్కి దినదినాభివృద్ధి నొందెను. నారదునివలన విష్ణుమహాత్త్వము విని విష్ణుభక్తుఁడయిన ప్రహ్లాదుఁడువోలె నన్యాసివలన రామాయణకథను విని తులసీదాసుఁడు బాల్యమునందె రామభక్తుఁడయ్యెను. సన్యాసి యతనికిఁ జదువు సెప్పుటయె కాక, జ్ఞానమార్గమును భక్తిమార్గము నుపదేశించి దీనబంధుపాఠకుని పుత్త్రికయు, రూపవతియు, గుణవతియు నయిన రత్నావళియను కన్యామణిని బెండిలిచేసి యొకయింటివానిని జేసెను.

తులసీదాసుఁ డొకగడియయైనను బెండ్లము నెడఁబాయక కడుముదముతోఁ గాలమును గడపుచుండెను. దానంజేసి రత్నావళి దన పుట్టినింటికి నొకప్పుడును వెళ్లుటకు వలనుపడకుండెను. ఒకనాఁడు దాసుఁడు దానమాడ గంగ కేగియుండఁగా రత్నావళిసోదరుఁ డామె కడకు వచ్చి "నీ విప్పుడే బయలుదేఱి మాయింటికిరమ్ము. నీమగఁడు వచ్చునేని నిన్ను విడువఁ" డని నచ్చఁజెప్పి యామెను వెంటఁగొని నిజనివాసమునకు నేగెను. పిమ్మట దాసుఁ డింటికి వచ్చి భార్యను గానక మిగులవ్యాకులము నొందెను. ఇరుగుపొరుగువారివలనఁ బ్రేయసియొక్క పోకడను దెలిసికొని యతఁడు గట్టియున్న తడిబట్టతోడనె యత్తవారియింటికిఁ బరుగెత్తెను. అప్పుడు రత్నావళి దనవారితో సంభాషించుచుండెను. ఆమె మగనిని

గని సిగ్గును గినుకను బూని భవితవ్యమును భావింపక యిట్లనియె:—

> నాథ, మీరు సిగ్గున విడనాడి యిట్టు
> లిటకు వచ్చుట తగవౌనె? యిట్టి ప్రేమత
> దగునె? నాథ హేయంబగు తనువునందు
> నిల్పు ప్రేమంబు జానకీనేతయందు
> నిల్పునెడ నిహపరసౌఖ్యములు లభించు.

ఈ పలుకులు వినినంతనె యతని ప్రాక్తనవాసనాఫలముగా జ్ఞానచక్షు వున్మీలిత మయ్యెను. అతఁడు తత్క్షణము బయలువెడలి కాశిని జేరి యక్కడి సాధుజనులతోఁ గలిసి రామభజనలాలసుఁ డగుచుఁ గొన్నియేండ్లు గడపిన నతని మనమునకు నెమ్మది గలుగలేదు. శ్రీరామదర్శనాభిలాష యాతని మనమును బ్రతిక్షణము వేధించుచుండెను. అతఁడు ప్రతిదినము నదికాచమనముకొఱకు వెడలి శౌచము చేసికొనినఁ బిమ్మటఁ జెంబున మిగిలిన జలము నొకమఱ్ఱిచెట్టు మొదటఁ బోయుచుండువాఁడు. ఒకనాఁ డాతఁ డట్లు నీరుపోయ నంతనె యాచెట్టుమీఁదినుండి యొక బ్రహ్మరక్కసి దిగివచ్చి "మహాత్మా, మీరు ప్రత్యేకదినమును బోసిన జలముచేత నాయాత్మ పవిత్రమయ్యెను; నేను సంతుష్టుఁడ నయితిని. మీరు దేని నాదేశించిన నద్దానిం జేయుదు" ననెను. అది విని "మీరు నాకు శ్రీరామునిఁ జూపుఁ" డని దాసుఁ డనఁగా "నేను బ్రహ్మరాక్షసుఁడను; ఆదేవదేవు నెట్లు చూపఁగలను? కాని, యొకయుపాయ ముపదేశింతును. గంగాతీరమునందు సాధుజనులు శ్రీరామాయణపఠనశ్రవణములు సలుపుచుందురుగదా; అక్కడకు నాంజనేయుఁ డొకకుంటివానిరూపున వచ్చి తచ్చరితమును వినుచుఁ బఠనానంతరము వెళ్లుచుండును. మీ రాతనిని బ్రార్థింతురేని యతఁ డాస్వామిని జూపఁగలఁ" డని పలికి తదనుమతిని బొంది యారక్కసి యంతర్హితుఁడయ్యెను. దాసుఁడు ముదమొంది నిజనివాసమున కేగెను. మఱునాఁడు దాసుఁడు గంగాతీరమునకు వెళ్లిచూడఁగా నచ్చోట నొకకుంటివాఁడు సాధుజనుల కొకింతదవ్వున గూర్చుండి శ్రీరామచరితమును వినుచుండెను. దాసుఁడు వేచియుండి పఠనానంతరము కుంటివానిని వెంబడించి యతని పాదములను బట్టుకొని [illegible]రువకుండ నతివినయముతోఁ బ్రార్థించెను. ఆంజనేయుఁడు ప్రసన్నుఁడయి "కొలఁది దినములలో ప్రయాగతీర్థమునందు 'కుంభమేలా' (మకర మాసమునందు జరుగు జనులసమావేశము) యగును; అక్కడకు శ్రీరామలక్ష్మణులు వత్తురు; అపుడు నీ వటకు వత్తువేని వారిని గుర్తింపఁ జేయుదు" నని చెప్పి తిరోహితుఁ డయ్యెను. దాసుఁడు ప్రయాగమునందు నాంజనేయుని కృపవలన శ్రీరామలక్ష్మణులను దర్శించి ధన్యుఁడయ్యెను. తరువాత నతఁడు కాశికి మరలివచ్చి రామాయణమును వినయపత్రికను మఱికొన్ని గ్రంథములను రచించెను; దేశోపకారకార్యములను జేసెను; ధర్మోపదే[illegible] యయ్యెను. అతఁడు క్రీ.శ. ౧౭౩౭నందు వైకుంఠమును జేరెను. అతనినిగూర్చి పెక్కుగాథలు గలవు. వానన్నింటిని వ్రాయఁబూనినచో నొక పెద్దపొత్త మగును.



శ్రీ మారేపల్లి రామచంద్రశాస్త్రిగారు, వారి సహధర్మచారిణి; శాస్త్రిగారి షష్టిపూర్తినాటి యూరేగింపు.



శ్రీ పానుగంటి లక్ష్మీనరసింహారావుగారి షష్టిపూర్తి అధ్యక్షుడు : శ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహముగారు.

కావ్యవినోదము

*

తిరుమల రంగాచార్యులు

"ఏకక్రియా ద్వ్యర్థకరీ" అన్నట్లు ఒకపనివలన రెండింతలు లాభ ముండవలెననుట పెద్దల యభిప్రాయము. ఊబుసుపోకకై మూర్ఖులు ద్యూతాదు లాడఁ బాల్గొందురు. కాలము జరిగిపోవును. కాని తుదకు వారికి మిగులునది ధనమాననష్టమువలని దుఃఖము. కాలము తెలియకనే జరిగిపోయినను కలకాలమువఱకు మఱువరాని మహానందమును గల్గించునది కావ్యవినోదము. దీనివలన ధనహాని యిసుమంతయు లేదనుట యటుండ రసికులకు మానాభివృద్ధియే కల్గును. కావ్యవినోదములఁ బ్రవర్తిల్లువారి కాహారముగూడ నొకప్పుడు రుచింపదు గదా! "కాదంబరీరసజ్ఞానా మాహారోఽపి న రోచతే" అనునట్టివి వట్టిమాటలు కావుగదా!

కడచిన యుపసంచికలో 'గద్య కాలక్షేప' మను శీర్షిక క్రిందఁ గొన్ని యంశముల వ్రాసియుంటిని. ఈసారి మఱికొన్ని యంశములను కావ్యవినోద మను శీర్షికతో వివరింపఁదలఁచితిని. పాఠకమహాశయులు సావధానచిత్తు లగుదురుగాక!

ఈ క్రింద వివరింపఁబడు శ్లోకములకు సామాన్యాభిప్రాయమును 'సా' అను గుర్తుతోను, వాస్తవాభిప్రాయమును 'వా' అను గుర్తుతోను వ్రాసితిని. పాఠకులు దీనిని మనస్సున నుంచుకొనవలయు.

విద్యావంతు లగువా రొక్కచోఁ గూడినపుడు వాస్తవార్థమును మఱుఁగుపఱుచుచు సామాన్యార్థమును మాత్రము స్ఫురింపఁజేయు పద్యములతో నొండొరులను బరీక్షించికొందురు; నేర్పరులు వాస్తవార్థమును గ్రహించి చెప్పుదురు. కాని సామాన్యు లట్లు చేయఁజాలక మిణుకరింతురు. అట్టిశ్లోకము లివి. ఇందు కర్త మఱుఁగుగా నున్నది:

౧. అసితైః కుందకుసుమైః సితైః పాటల కుట్మలైః,
వాసుదేవాలయం గత్వా సోమశేఖర మర్చయ!

సా. విష్ణ్వాలయమునకుఁ బోయి నల్లని మల్లెపూలతోను, తెల్లని కలిగొట్టుపూలతోను శివుని బూజింపుము.

(వా. వాసువా! (నాట్యపరిభాషలో బాలికాయని యర్థము) దేవాలయమునకు వెడలి కట్టఁబడని మల్లెపూలతోను, కట్టఁబడిన కలిగొట్టుపూలతోను శివునిబూజింపుము.

వాసు, సితశబ్దములకు బాలిక, కట్టఁబడినది అను నర్థములు గలుగుటకుఁ బ్రమాణములు:

అమరకోశము, ౧. అథ బాలా స్యా ద్వాసూ రార్యస్తు...... ౨. బద్ధే సందానితం మూత ముద్దితం సందితం సితమ్.

౨. అన్నవస్త్రసువర్ణాని రత్నాని వివిధానిచ,
బ్రాహ్మణేభ్యో నదీతీరే దదాతి వ్రజ సత్వరమ్.

సా. ఏటిగట్టున బ్రాహ్మణులకు అన్నవస్త్రములను, బంగారమును, వివిధములగు రత్నములను ఇచ్చుచున్నాఁడు పొమ్ము. ఎవఁడు?

వా. బ్రాహ్మణుఁడా! రాజు ఏటిగట్టున............పొమ్ము.

బ్రాహ్మణ + ఇభ్యః అని పదచ్ఛేదము చేయవలయు. "ఇభ్య ఆఢ్యో ధనీ స్వామీ" యని యమరకోశము.

౩. నకరోతి నామ కోపం వదతి పరుషం నహంత్యయం
శత్రూన్, రంజయతి మహీ మఖిలాం తథాపి ధీరస్యలోకస్య.

సా. ఇతఁడు కోపింపఁడు, కఠినముగా మాటలాడఁడు, శత్రువులఁ జంపఁడు అనుట ప్రసిద్ధమేకదా! ఐనను ధీరుఁడైన యీ వీరునియొక్క... ......(కర్తృలోపము) సమస్తభూమిని రంజింపఁజేయుచున్నది.

వా. ఈ వీరునియొక్క బుద్ధి సమస్త.........చేయుచున్నది.

ధీః + అస్య అని పదచ్ఛేదము.

ఈక్రింది శ్లోకమున కర్మ గుప్తముగా నున్నది:

౪. శిశిరాసారసంవాహీ సరోజవనమారుతః,
ప్రబోధయతి పాంథస్త్రీనిశ్వాసైరివ మాగులః.

సా. నీటితుంపరల జడివానను మోసికొన్నట్టియు, కమలముల గుంపుపై వచ్చినట్టియు గాలి త్రోవనడచు స్త్రీల నిశ్వాసములచే బలిసినదా యన్నట్లు......(కర్మ గుప్తము) కలఁత పెట్టుచున్నది.

వా. నీటితుంపరల జడివానను మోసికొన్నట్టి వేగవంతమైన గాలి పాంథస్త్రీల నిశ్వాసములచే బలిసినదా యన్నట్లు సరస్సును గలఁతపెట్టుచున్నది.

సరః + జవనమారుతః అని పదచ్ఛేదము.

ఈక్రింది శ్లోకములు క్రియాగుప్తములు:

౫. ప్రాతః ప్రాత స్సముత్థాయ ద్వౌ మునీచ కమండలూ,
అత్ర క్రియాపదం గుప్తం మర్యాదా దశవార్షికీ.

సా. ఇద్దఱు మునులు ప్రతిదిన ముదయమున లేచి రెండు కమండలువులను ... ... (క్రియగుప్తము)

ఇచటఁ గ్రియను గన్గొన గడువు పదియేండ్లు.

వా. ఇద్దఱు మునులు ప్రాతఃకాలమున లేచి రెండుకమండలువులను పూరించుచున్నారు.

'ప్రాతః'అనునది క్రియ. ప్రాపూరణే అనుధాతువు యొక్క వర్తమానార్థక ప్రథమపురుష ద్వివచనము.

౬. విరాటనగరే రమ్యే కీచకా దుపకీచకమ్,
కర్తృక్రియాపదే గుప్తే యో జానాతి స పండితః.

సా. ఇంపైన విరాటనగరమునందు ఒక వేణువు నుండి మఱియొక వేణువునుగూర్చి ... ... (కర్త, క్రియ గుప్తములు) ఎవఁడు కర్తృక్రియలను దెలిసికొనునో వాఁడు పండితుఁడు.

వా. ఇంపైన పట్టణమునందు వేణువునుండి వేణువునకు పక్షి యెగిరెను.

విః + అట అని పదచ్ఛేదము చేయవలెను.

కర్తృకర్మ క్రియాగుప్తము:

౭. భవానిశంకరో మేశం ప్రతిపూజాపరాయణః,
కర్తృకర్మక్రియాగుప్తా యో జానాతి స పండితః.

సా. పూజాపరాయణుఁడవు.....(కర్త,కర్మ, క్రియ మూఁడును గుప్తములు.)

వా. ఓహో స్తమా, ఎల్లపుడును శివునిగూర్చి పూజాపరాయణవు కమ్ము.

భవ + అనిశం, కర + ఉమేశం అని పదవిభాగము చేయవలెను.

సమాసగుప్తము:

౮. విషాదీ శైత్య్య మన్నాతి సదా రోగం నముంచతి,
రుష్టేనాపి త్వయా వీర శంభు నారి స్సమః కృతః.

సా. వీరుఁడా, నీశత్రువు దుఃఖముగలవాఁడై విరి... మెత్తుచున్నాఁడు. రోగము నెపుడును విడువకున్నాఁడు. నీవు కోపించియు నీశత్రువు శివునిసమానుఁడుగాఁ జేయబడెను.

వా. ఇచట విషాదీ, సదారః అనునవి సమా... ములు. నీశత్రువు విషముతినువాఁడై భార్యతోఁ గూ... కొండను విడువకున్నాఁడుకాన శివునిబోలినవాఁడయ్యె... 'విషాదీ' అనునది ఉపపదసమాసము. 'సదారః' అను... సహపూర్వపదబహువ్రీహిసమాసము.

గూఢాభిప్రాయములు గలవియుఁ, బరస్పరవిరు... ర్థముల స్ఫురింపఁజేయునవియు కూటము లనఁబడు... అవేవన,

౯. ఏకో నా వింశతిః స్త్రీణాం స్నానార్థం సరయూం గతాః,
వింశతిః పున రాయాతా ఏకో వ్యాఘ్రేణ భక్షితః.

సా. ఒకటితక్కువయిరువదిమందిస్త్రీలు స్నాన... చేయుటకై సరయూనదికి వెడలిరి. వారిలో నిరువదిమం... వెనుకకు మరలిరి. ఒకఁడు పులిచేత భక్షింపఁబడెను.

వా. ఏకః + నా అని విభజించి ఒకపురుషుఁడు...

...ను అపశబ్దములను దెలిసికొనఁజాలని పండితుని ఛీ! ఛీ! యనవలెను.

వ్యాకరణజ్ఞానము చక్కఁగ లేనివారి కిందు నెట్టి యపశబ్దము కనఁబడదు. కాని "జీవికార్థే చాపణ్యే" అను నది పాణినీయసూత్రము. 'జీవికార్థం య దవిక్రీయమాణం తస్మిన్నర్థే కనో లుప్స్యాత్' అని వ్యాఖ్యానము. దీని ప్రకారము విక్రయింపఁబడునట్టి ప్రతిమ లనునర్థ మిచ్చు నపుడు పదములకు 'కన్' ప్రత్యయము రావలెను. కాన రామకం, స్కందకం, లక్ష్మణకం అనిమాత్రమే చెప్ప వలెను. అపుడు రాముని స్కందుని లక్ష్మణుని ప్రతిమ అని యర్థము సిద్ధించును.

> శ్లో॥ అహంచ త్వంచ రాజేంద్ర లోకనాథా వుభావపి,
> బహువ్రీహి రహం రాజన్ షష్ఠీతత్పురుషో భవాన్.

అభి. రాజశ్రేష్ఠుఁడా, నీవును, నేనును లోకనాథు లమే! కాని నేను బహువ్రీహిని. నీవు తత్పురుషమవు. ఇది యొక యాచకుఁడు రాజుతో నన్నమాట. యాచకుని పక్షమున లోకులు నాథుఁడుగాఁ గలవాఁడని బహువ్రీహి; రాజుపక్షమున లోకులకు నాథుఁడని షష్ఠీ తత్పురుషము.

> శ్లో. దేవరాజో మయా దృష్టో వారివారణమస్తకే,
> భక్షయిత్వార్కపర్ణాని విషం పీత్వా క్షయం గతః.

తా. ఐరావతముపై నింద్రునిఁ జూచితి. అతఁడు జిల్లేడాకులు తిని విషము ద్రాగి నాశము పొందెను.

వా. బావా! సేతువుపై మేఁకను జూచితిని. అది జిల్లేడాకులు తిని నీరు ద్రాగి ఇంటికిఁ బోయెను.


దేవర + అజః అని పదచ్ఛేదము. విష మనఁగా నీరనుటకు 'జీవనీయం కుశం విషం', క్షయమనఁగా నిల్ల నుటకు 'నివేశ శ్శరణం క్షయః' అని యమరము.

ఇట్టివి పెక్కుశ్లోకములు గలవు. మచ్చునకై కొన్నింటిమాత్రము వ్రాసితిని. పై నుదాహరింపఁబడిన శ్లోకములకుఁ గర్త యొక్కఁడు కాఁడు. రాబోవునంవత్సరమున నొక్కొక్కకవినిగూర్చియు, నతని చిత్ర విచిత్రపద్యములఁగూర్చియుఁ జర్చింపఁదలఁచితిని.

ఒకవిద్యార్థి శిరస్తదారుని బాధపడలేక యతని నిందించిన శ్లోకమును వ్రాయుచు నిప్పటికి విరమించెదను.

> ఉరస్థదారో భగవాన్ రమేశః
> పార్శ్వస్థదారో భగవా నుమేశః,
> ముఖస్థదారో భగవా న్విరించిః
> శిరస్థదారో స్తి మనుష్యలోకే.

అభి. విష్ణువు ఎదపై భార్యనుంచుకొనెను. శివుఁడు ప్రక్కను భార్య నుంచుకొనెను. బ్రహ్మ ముఖమున భార్య నుంచుకొనెను. కాని యీమనుష్యలోకమున మాత్రము నెత్తిని భార్య నుంచుకొన్నవాఁడు కలఁడు. అతఁ డెవఁడ నఁగా శిరస్థదారుఁడు.





వృద్ధభిక్షువు.

కథ కోసం

చంద్రుపట్ల రామారావు

కళాప్రపంచంలో చిరుచుకపకి కొన్ని ఉదకెలమీద గమ్యస్థానానికి చేరుకొన్నాడు జయరాం. అందుకు కావలసిన అర్హతాన్ని ముందుగానే అవగాహన చేసుకొన్నాడు. ఒక్కసారిగా రొమ్ము విరుచుకొని బయటపడేసరికి రంగావతావగాల్లో వాళ్లంటు వాళ్లే ఉబులుదేరి బోట్లు బనాయించి కళ్ళలమీద పైకెత్తేశారు జయరాంని. "భారతీయ చిత్రకళ — భారతీయ చిత్రకళ" అంటూ కళాసమ్రప్రస్తుత ముక్కుపట్టుకొని కూర్చున్న ఛాందస విమర్శకులో, నిత్యం పటేట్టుకొనే ఉన్న ఏ ఒకటి రెండు పత్రికలో తప్ప యావదాంధ్ర దేశమూ బ్రహ్మరథం పట్టించనే అవాలి అతన్ని. వలుదిక్కులా అతని యశఘంటికలు ఘల్లున మ్రోగిపోయాయి. అతను చిత్రించేది భారతీయ సంప్రదాయానికి విరుద్ధమనిగానీ, భావలావణ్యం లేక వాస్తవ వస్తువు అనుకరణ మాత్రమే అనిగానీ ఎవరయినా సాహసించి అన్నారో, దైంయమని గాలిదుమారాలూ, వడగండ్ల వానలూ తప్ప వు. ఇంతకీ అతె వార్లించినంత ఉబ్బూ, పేరూ ఏదవ కళ్ళ చంపాటం దాను అని అంతా ప్రశ్నించేవారే. అదే అతని గొప్పతనానికి తార్కాణం. ఏపత్రికలో చూచినా అతని బొమ్మలే. విమర్శనాధన ఎక్కువగాగల పడుచువాళ్ల రక్తాన్ని పొంగించి కళాసామ్రాజ్యానికి పట్టం గట్టించుకొన్న జయరాం బొమ్మలు పత్రికలపైనా తడికల జారుమంటల ప్రతిబింబాలేవని చాటుమాటున అనుకొనేవారూ లేకపోలేదు. ఇది ఉపోద్ఘాతం. సరే, అసలు కథ ఏమిటూ!

పదిరోజుల క్రితం జయరాం భార్య రమణ పుట్టింటికి వెళ్లి తిరిగి వచ్చేటప్పుడు నెలరోజులపాటు ఉంచుకొని పంపిస్తానని చెల్లెల్ని వెంటపెట్టుకొని వొచ్చింది. మీనాక్షి ఇంకా అవివాహిత. అప్పుడే మన్మథుడు మెరుగులుదిద్దిన నవయౌవన.

జయరాం హృదయంలో అతనికి తెలియని ఓ మార్పు వొచ్చి నాటింది మీనాక్షి వొచ్చినప్పట్నుంచీన్నీ. అతనికి మీనాక్షిపైనగల ముద్దూ, ప్రేమ చివరకి పట్టరాని మోహంగా పరిణమించి, క్రమక్రమంగా అతని మనసును గిలకొట్టడం మొదలుపెట్టింది.


అసలు చిన్నప్పట్నుంచీ మీనాక్షికి జయరాం అంటే ఎరవు ఏమీలేదు. జయరాంకూడా ఆమెతో వేళాకోళా లాడుతూ ఉండేవాడు. మన్మథుని మీనాక్షిరూపాన్ని చిత్రించి ఆమెను సంతోష పెట్టేవాడు. రేఖల్లో తనరూపాన్ని అద్భుతంగా వ్రాసేశాడే అని ఎంతో ఆశ్చర్యపడేది. తాను రవివర్మగారిలాగా వ్రాయాలని ఎన్నిరకాల పడ్డా సాధ్యపడేదికాదు. అలాంటిది చూస్తూచూస్తూ ఉండగా తన ఆకారాన్ని ఇట్టే వ్రాశాడు బావ అని అబ్బురపడిపోయేది. తనబొమ్మ చూసుకొని ఆనందంతో మైమరచిపోయేది. అప్పటినుంచి రోజూ అతన్ని తనరూపు వ్రాయమని బలవంతపెట్టడం, అతను రకరకాలుగా ఆమెను చిత్రించి ఏదో పేరుపెట్టి పత్రికలోకానికి సమర్పించడం మామూలైంది. అతని కళావైదగ్ధ్యం నానాటికీ మిన్ను ముట్టిపోతోందని అందరూ ప్రశంసలు కురిపించడం మొదలుపెట్టారు. ఇలా జయరాం మీనాక్షిసౌందర్యాన్ని సాధనంగాచేసుకొని కళాలక్ష్మిని ఆరాధించ వస్తున్నాడు. మీనాక్షి సౌందర్యరేఖలు లేకని అతని పాతరచనలన్నీ ఇప్పుడు వెలవెలగా కనిపిస్తున్నాయి. దానా దీనా మీనాక్షి లేకపోయింతా అతనికి యశస్సు లేదు. ఇలా తేలింది.

సుందరవదనం — చారడేసికళ్లు - మల్లెపువ్వులాంటి కొనదేరిన ముక్కు - 'స్న'నోరు - సుందరములు వట్రువలైన కపోలాలు - సన్నని నడుం - పెద్దపిరుదులు - అరటిబోదెల్లాంటి తొడలు - చేపలబొలిదిక్కు - పద్మాల్ని వలపించే అంఘ్రులు - ఓః, మీనాక్షి అవతారమెత్తిన కళాధిష్ఠాన దేవతగా భావించుకొని తన్మయుడైపోయాడు జయరాం. ఆమె లావణ్యాన్ని, సౌకుమార్యాన్ని, విశేషించి ఆమె అవయవ సౌష్ఠవాన్ని పరీక్షగా చూసి, కళ్లతో ఆమె సౌందర్యాన్నంతనీ త్రాగేసేవాడు. క్రమేణా అతనిలో ఓ విపరీతమైన పశువత్తసూడా కలిగిపోవడంలో ఆశ్చర్యమేముంది! అది ఆమె సౌందర్యాన్ని స్వయంగా అనుభవించాలనే తీవ్రదాహమే. మీనాక్షి ఇంకా వలపుతీపి ఎరుగని అమాయిక బాలిక. కాని, జయరాం మాత్రం అవకాశం చిక్కినప్పుడల్లా మాటల్లో, చూపుల్లో తన ప్రేమను ప్రకటించకుండా ఉండలేకపోయేవాడు.

ఓరోజున సాయంసంధ్యాశోభను చిత్రంలో ప్రతిఫలింపచేయాలని పెన్సిలు, కాగితం తీసుకొని డాబామీద కూర్చున్నాడు

జయరాం. తనకు నచ్చినవిధంగా నీలమేఘాలన్నీ ఓచోట కూడుకొనేవరకూ, సంధ్యారాగం తెల్లమబ్బుల దొంతర్లలో చేరుకొనే వరకూ కనిపెట్టుకొని చూస్తున్నాడు. ఇంతట్లో యాదాలాపంగా క్రిందికి దొడ్డివైపుకు చూచేసరికి రమణీయమైన దృశ్యమొకటి కనిపించి అతని మనస్సు నాహరించింది. ఆదృశ్యం మరేమీ కాదు. నూతి దగ్గర మీనాక్షి స్నానం చేస్తోంది. చీరత్వరగాను సన్నచీర తడిసి శరీరాన్ని అంటిపెట్టుకుపోయి చాయపసుపు నలుచుకొన్నట్టుగా ఉంది. యౌవనోద్రేకంతో మిసమిసలాడిపోతున్న ఆమె శరీరంలోని ఉన్నతభాగాలు స్ఫుటంగా పైకి కనిపిస్తూ సంజనీరెండల పసిడి కాంతుల్లో మిలమిలలాడుతున్నాయి. ప్రకృతిచిత్రం వ్రాయాలని కూర్చున్న జయరాందృష్టి ఒక్కసారిగా మారిపోయింది. గబగబా క్రిందకి దిగి మీనాక్షిదగ్గరకు చేరుకున్నాడు. మీనాక్షి ఇతన్ని చూచి కొంచెం సిగ్గుపడింది. “మీనం, తడిబట్టలిప్పకుండా అలాగే ఉండు. నీబొమ్మ వ్రాస్తాను” అన్నాడు. “ఇప్పుడు కాదు.” అంది మీనాక్షి. “ఇప్పుడే వ్రాయాలి. ఇక్కడ నుంచోడానికి సందియంగా ఉంటే గదిలోకి పదు.” అంటూ బలవంతపెట్టాడు. తాను అడిగినప్పుడల్లా తనమాట తీసివెయ్యకుండా అతను వ్రాస్తున్నప్పుడు అతను కోరినప్పుడు తాను అంగీకరించకపోవడం భావ్యంకాదనుకొంది. సరేనని లేతనవ్వు మనుబుగ్గలమీద చిందులాడగా అతనివెనుక నడిచింది.

నల్లని శిరముందు జుట్టుతో పూలు పెట్టుకొంటూ నిలబడమన్నాడు మీనాక్షిని. అర్ధంగిమంతో ముందుకు ఒరిగే ఆమె రొమ్ముల అందాన్ని తడిబట్టలోంచి తనివితీరా చూడాలనే ఆతని కాంక్ష. మీనాక్షికి ఈమాయ ఏమీ తెలియదు ప్రక్కనుంచి వెలుతురు ఆమెమీద పడేటట్టు అద్దాలకిటికీ తెరచి ఎదురుగా కూర్చుని బొమ్మగీయడానికి మొదలుపెట్టాడు. మీనాక్షిమీదకు వ్రాలిన చూపులు వెనక్కు మళ్లడంలేదు. మళ్లినా, పెన్సిలు తన ఇష్టం చొప్పున నడవడంలేదు. ఎంత ప్రయత్నించినా ఒక్క గీతయినా సరిగా రావడంలేదు. మనస్సులో సంకల్ప వికల్పాలు శతసహస్ర ముఖాలుగా విజృంభిస్తున్నాయి. అలాగే ఆసౌందర్య[illegible] పైపు విస్తుపోయి చూస్తూకూర్చున్నాడు. కొంతసేపటికి “అబ్బా”అని [illegible] విరుచుకొంది మీనాక్షి. జయరాం కాగితం క్రిందపడేసి చేరువ[illegible] మొఖం కందుకొని ఒక్కసిగరెట్టు విడిచాడు. నెమ్మదిగా గొంతుక పె[illegible]లించుకొంటూ “ఊపోజు చాలాబా[illegible]గుంది.” అన్నాడు.



“ఊపోజు చాలాబాగుంది.” అన్నాడు.

“అయిందా?”

“కాలేదు.”

“ఎంతసేపు ఇంకా? చలికేస్తో[illegible] నడుం లాగుతోంది కూడాను.”

జయరాంకి మెచ్చుమటలుపోశా[illegible] ఒణుకుతున్న కంఠంతో “వ్రాయలే[illegible] మీనం” అన్నాడు సన్నగొలుసున.

“ఏం? అలావున్నావేమిటి?”

“ఎలాగో ఉంది.”

“అంటే?”

“అంటే అంతే.”

“అదేమిటి బావా! ఇందా[illegible] ఉత్సాహమంతా ఏమైపోయి[illegible]దిప్పుడు?”

“నాకు తెలుసుకాని చెప్పలేను[illegible]”

“అదేమిటి?”

"నువ్వేమంటావో నని."

"బలేబాగుంది. నేనేమంటాను? ఎందుకంటాను?"

"అంటావులే."

"నీకేమన్నా పిచ్చా? బొమ్మ వ్రాయమందుకు నేను చిన్న బుచ్చుకుంటావని ముందుగానే ముందరికాళ్లకు బంధాలేస్తున్నావు."

"అదికాదు. నువ్వు కోప్పడనంటే చెబుతా."

"ఎందుకు కోప్పడతానూ అసలు. చెప్పరావా."

"నువ్వు ఉత్తఅమాయికవు సుమా మీనం."

"ఏం?"

జయరాం హృదయం చింపుకొని తనమనస్సు పొందుతూన్న ఆరాటాన్నంతనీ దీనంగా ఏకరువు పెట్టాడు. మీనాక్షి కేలాగో అనిపించింది. ఆమెరెండుచేతులూ పట్టుకొని ప్రణయభిక్ష పెట్టుమని ప్రాధేయపడ్డాడు. ఆమెను ప్రేమపుష్పాలతో అభిషేకించి తనహృదయ సామ్రాజ్యానికి పట్టంకడతానని చెమ్మగిలిన నయనాలతో, రాగ [illegible] హృదయంతో చెప్పుకొన్నాడు. మీనాక్షి కేమీ తెలియలేదు. ఇంతవరకు ప్రణయమంటే ఏమిటో ఎరుగదు. ఇతని ప్రసంగం ఆమె కేమీ అర్థం కాలేదు. కాని, అతన్ని చూచి జాలిపడింది. "ఏమంటావు" అని జయరాం హఠాత్తుగా ఆమెను గుండెల కదుముకొన్నాడు. ఆమె [illegible] చలించిపోయింది. దొండపండు లాంటి ఆమె పెదవి మునిపళ్లతో నొక్కి ఊ[illegible] గాలితీసుకొని, ఆమెఅత[illegible] పొంగు అణగేటట్టుగా శక్తికొద్దీ కౌగిట్లో నలిపేశాడు. మీనాక్షికి పాదాల క్రింద భూమి కదిలినట్టయింది. నిమిషాలకొద్దీ అతని కౌగిలిలో చైతన్యం లేకుండా అలా ఉండిపోయింది.

మొదట్లో అతనిమీద తనకున్న గౌర[illegible] మర్యాదకీ, మొగమాటానికీ తనకిరీ [illegible] అతని ఇష్టంచొప్పున ఒప్పగించి [illegible]కొంది. కాని, ఆమెకు తెలియకుండా [illegible] ఆమెలో ప్రవేశించింది, అది క్రమంగా పరవరానికి [illegible] తర్వాత తెలుసుకొంది. ఆ [illegible]ర్తంనుంచీ ఆమెలో విచిత్రమైన [illegible] ప్రారంభించింది. ఆమె [illegible] యౌవనాళ, శృంగారచిహ్నాలు, [illegible] గోచరిస్తున్నాయి. మున

పటి మార్గానికి ఓడినదైన లజ్జ మెరుగులు పెడుతోంది. పురుషుని స్పర్శ జ్ఞప్తికి వచ్చినపుడల్లా మేన పులకలు జనిస్తున్నాయి. అలాంటి తియ్యని కౌగిలింతకోసం, కల్పనాతీతమైన అమృతపానకళ్యంకోసం ఆమె కన్నె మనసు ఉరకలువేయడం మొదలుపెట్టింది. మీనాక్షిలో కలిగిన ఈమార్పును చూచి రమణ చకితఅయింది. వయస్సుతోపాటు ఆమెలో మధురభావనలు పెరుగుతున్నాయని ఊహించి ఊరుకొంది.

కాని, తెరవెనుక జరిగిన ఈప్రణయనాటకం కొంత చూచాయగా తెలిసింది రమణకి. ఓరోజున చెల్లెలికి జడవేస్తూ మృదువుగా చిన్న ఉపన్యాసం ఇచ్చింది, ఇలాంటిచర్యలవల్ల కన్యలజీవితం ఎంత అధోగతిపాలవుతుందీ నిరూపిస్తూ. మొదట్లో మొదట్లో తన రహస్యం తెలుసుకొన్నందుకు రమణమీద కోపంకలిగినా, వెంటనే తెప్పరిల్లి తనలో తాను చాలా పశ్చాత్తాపపడింది మీనాక్షి. తన అక్కగారి ప్రణయధనాన్ని తానే దోచుకోడానికి ప్రయత్నించడం ఎంతటి ద్రోహం అనుకొంది. పైగా, తనజీవితం ఎంతదుఃఖభాజనం కావలి వుందోనని భయపడింది. ఎప్పటికీ తాను జయరాంకి అర్థాంగికావడం కలచరాని మాటగదా. అలాంటప్పుడు తానే తన పరీక్ష్యాన్నందుకు



"ఏమండీ, మీ కిది భావ్యంగా ఉందా?"


భంగపడుకోవాలి. ఇలా యోచిస్తూ ఆరాత్రంతా దుఃఖిస్తూనే ఉంది. జయరాంప్రవర్తనతో అపవిత్రమైపోయిన తనదేహం తనకే రోతగా తోచింది.


ఇక, జయరాం పట్టరానిఆవేశంతో, కైపుతో తనలోతాను తికమకలు పడిపోతున్నాడు. పరస్త్రీని, అందులోనూ అవివాహితను అవినీతికరంగా వాంఛించి ఆమెబ్రతుకును పాడుచేయడానికి చూస్తున్నాననే యోచనేలేదతనికి. నిర్మలమైన ఆమె ప్రణయమధువు, ముఖ్యంగా ఆమెఅంగసంపద తనకోసమే, తన అనుభవంకోసమే, తన ఆనందంకోసమే, తన కళారాధనకోసమేనని అతనిభావం. కాని, రమణ ఆదిలోనే తన ప్రణయనాటకపు మొదటిరంగంలోనే మధ్యగా వల్లె తెరదించేసి అంతా అభాసుచేసేసిందని గ్రహించి తనలో తాను కుమిలికుమిలిపోయాడు. ఆగ్రహంతో మండిపోయాడు. రమణ అతనిపట్లసంమన కరకరలాడిపోయింది. కానైతే బహిరంగంగా ఆమెను ధిక్కరించి తన వాంఛితాన్ని నెరవేర్చుకోగలిగిన ధైర్యం, సాహసం అతనికిలేదు. కారణం అతని ఆశయానికి ధర్మబలం లేకపోవడమే కదా.

రోజులు గడచిపోతున్నాయి. మీనాక్షి ఎప్పుడూ రమణ వెంటే తిరుగుతోంది. ఒక్కసారైనా తనతో ఏకాంత సమావేశానికి సందీయడంలేదు జయరాంకి. పైగా, పుట్టింటికి వెళ్లిపోతానని తొందరచేయడం సాగించింది. జయరాం కేమీ పాలుపోవడంలేదు. రమణను ప్రతిఘటించలేడు. మీనాక్షిని వదిలించలేడు. పోనీ, మనస్సైనా ఉండబట్టుకోలేడు. ఇలా వ్యథపడిపోతున్నాడు. కళారాధన నిలిచిపోయింది. అతని తూలికాసన్యాసానికి లోకం విభ్రమంతో ప్రశ్నిస్తోంది. నిద్రాహారాలులేక అతనిమొగం నిస్తేజమై పోయింది. శరీరం కృశిస్తోంది. క్రమేణా బెంగ వ్యాధికిలోనై [illegible] జయరాం మంచంపట్టేశాడు. రమణ హఠాత్తుగా కలిగిన [illegible] స్థితికి చాలా బెంగపెట్టుకొంది. ఉపచారాలుచేస్తోంది ఒక్క నిముషమైనా అతన్ని వొదలకుండా. ఎప్పుడైనా మీనాక్షి కంటపడితే [illegible] మొగంపెట్టుకొని కళ్లలో నీళ్లు తొణుకులాడగా ఆమెవైపు [illegible]గా చూస్తున్నాడు. [illegible], [illegible] పుచ్చుకోడు. తనకి మర[illegible] సమయం మాసన్నమైనదని చెప్పేవాడు భార్యతో. రమణ ఎంతలాలి[illegible]చినా మందు పుచ్చుకోవడంలేదు. తన హృదయంలో ఉన్న క[illegible]పాన్ని విశదంచేసుకోవడం లేదు. రమణ కళ్లనీరుకారుస్తూ ఒయ్య[illegible] పాదాలమీదపడి అతని బెంగకు కారణం చెప్పమని వేడుకొంది. [illegible] మీద ఒట్టుపెట్టుకొంది. చివరికి అతికష్టంమీద తన కోరికను [illegible] [illegible] జయరాం. రమణ అనేకవిధాలుగా నచ్చచెప్ప[illegible] చూసింది అతనికోరిక సరియైనదికాదని. అతను ససేమిరా అని ప[illegible] పట్టు వొదలలేదు. అతన్ని ఎలాగైనా బ్రతికించుకోవలిసిన బాధ్య[illegible] రమణదే. ఆమె వెంటనే లేచివెళ్లి మీనాక్షిని అంగీకరింప[illegible] ఆమెను తీసుకొచ్చింది. మీనాక్షిని తనతో లీనంచేస్తానని రమ[illegible] సమ్మతంపుట్టించగానే జయరాం ఔషధం పుచ్చుకొన్నాడు. త[illegible]కోసం ఆమెచూపిన త్యాగానికి, ఉదారతకు జయరాం కృతజ్ఞ[illegible]పూర్వకంగా ఆమెను ప్రశంసించాడు. మీనాక్షి కన్నీటిబిందువుల[illegible] లేనవ్వు తళుకుచూపింది. రమణ అడిగింది మందహాసంచేస్తూ జయ[illegible]రాంని "ఏమండీ, మీకిది భాగ్యంగా ఉందా?"


"నాకోసమా ఏమిటి? కళకోసం" అన్నాడు జయరాం కళ్లలో బ్రహ్మానందాన్ని వ్యక్తీకరిస్తూ.

జయరాంగారి బొమ్మలు నూతనమార్గం త్రొక్కి జగాన్ని ఆనందింపచేస్తాయని పత్రికలో ఒకవిలేఖరి వ్రాశాడు. సరే. చూడా[illegible]





బ్ర. శ్రీ. మహామహోపాధ్యాయులు తాతా సుబ్బరాయశాస్త్రిగారి షష్టిపూర్తి, విజయనగరము
అధ్యక్షులు : బ్రహ్మశ్రీ మహామహోపాధ్యాయులు యస్. కుప్పుస్వామిశాస్త్రిగారు.



కవితాసమితి వార్షికోత్సవము, విశాఖపట్టణము. అధ్యక్షుడు : శ్రీ శివశంకరశాస్త్రిగారు.



శ్రీహిందూయువజనసంఘము, ముప్పదవవార్షికోత్సవము, ఏలూరు. అధ్యక్షుడు : శ్రీ యస్. రాధాకృష్ణ పండితుడు.



ఆంధ్రసారస్వత-పరిషత్తుసభ, నరసారావుపేట. అధ్యక్షులు: బ్రహ్మశ్రీ మదిగొండ నాగలింగ శాస్త్రులుగారు.

నా పూర్వపరిచితులు

శ్రీయుత కూచి నరసింహముపంతులు

రాయసం వెంకటశివుడు

నదీనదయందు నదులలో భేదము లనేకములు గలవు. కొన్ని నిడివికిఁ దగిన వెడలుపు, వీని కనువగు లోఁతును గలిగి, గంభీరగమనమున విలసిల్లుచున్నవి. కొన్ని లోఁతు పొడుగు వెడల్పుల లోపములు గప్పిపుచ్చుటకా యనునట్టుగ నతివేగమునఁ బరుగులిడుచున్నవి. ఈ రెండు గతులకును మధ్యస్థమగు వేర్వేఱు నడకలతో నొప్పారు వాహినులును పెక్కులు గలవు. జీవిత పద్ధతులందు మనుజులలోఁగూడ నిట్టి వ్యత్యాసములు గానవగును. ఈ తారతమ్యము ననుసరించి నరులలో ఘనులు, నల్పులు, సామాన్యులు నను భేదము లేర్పడుచున్నవి. దీనను నదీప్రవాహామునకు నరజీవితమునకు నొక గొప్ప భేదము గన్పట్టుచున్నది. ఎంతటిమహానదియును మొదట సామాన్యముగ సూక్ష్మరూపముననె దా ప్రయాణమును. హరిద్వారమునొద్ద గంగా నది, నాసికదగ్గఱ గోదావరియును నట్టి వేయేలాతె. మనుష్యులలో మాత్రము కొందఱు బాల్యము మొదలు వార్ధక్యము వఱకును సమాన గాంభీర్యము గల జీవితమువారు కేవలము వారికీర్తనీయులై. అవస్థాపరిణతులను లెక్కసేయక, ఎగుడుదిగుడులు లేని సమభావమున మెలంగుచు, నిత గమను జేకలిగిన తోడివారల మన్ననలఁ దగినను నిట్టి పుణ్యపురుషులలో శ్రీయుత కూచి నరసింహముగారొకరు.



కూచి నరసింహముపంతులుగారు

విద్యార్థిదశనుండియును వీరి పరిచయభాగ్యము నాకుఁ గలదు. రాజమహేంద్రవరమున నరసింహము గారు విద్యాన్వేషణార్థ మున్నప్పు కాలమున, ఆ నగరమందే యిన్నిసుపేట పాఠశాలలోను, కళాశాలలోను నేనును జదువుచుండువాఁడను. వీరి తమ్ములగు శ్రీ రామలింగము గారు, నేనును పిమ్మట సహపాఠులము. కుశాగ్రబుద్ధికిఁ దీసిపోని శీలసౌష్ఠవము చేత నరసింహముగారు తమ యధ్యాపక సహాధ్యాయుల మన్ననల నందుచుండుట నా కెఱుకయే. అంతట నుపాధ్యాయులై, ఎనలేని బోధనాప్రజ్ఞచేతను, నిష్కళంక ప్రవర్తనముచేతను ఆంధ్రదేశమున నుతికెక్కుటయు, ఇపుడు వార్ధకమునఁ బ్రశస్తగ్రంథరచనచేఁ గీర్తి గడించుచుండుటయును లోకవిదితవిషయములు.

నిమ్నోన్నతములు లేని యిట్టి సమజీవితభాగ్య మనుభవించు మహనీయులు లెక్కకు మిక్కిలి తక్కువ!

ధనము, పలుకుబడి మున్నగు లౌకికసంపదలందు సామాన్యముగ వెనుకఁబడియుండు నుపాధ్యాయుఁడు మన దేశమునఁ బ్రకృతమున నంతగ జనులకు గౌరవాస్పదుఁడు గాకున్నాఁడు. లేమి వలన వచ్చిన కక్కుఱితి, అనావశ్యకమగు వినయము, ఆశయములు సాధించుటలో బిడియము, నియమరహితమగు నడవడియును, బోధనావృత్తిని జనులకు

మక్షింత చులుకన చేయుచున్నవి. బోధకలోకమున కాపాదిల్లిన యీయపవాదమును తమ యసమాన ప్రజ్ఞాసాక్ష్యముల చే దొలఁగించి, ప్రాచీనకాలపు గురుసంప్రదాయముల నాంధ్రావనిని బునరుద్ధరింపఁ బూనిన యుపాధ్యాయులలో నరసింహముగారొకరు. ఉపాధ్యాయత్వము గౌరవముం దే వృత్తికిని దీసిపోదని వాక్కునసేకాక క్రియారూపమునను తెలుఁగువారికి నచ్చఁజెప్పిన బోధకవీరులలో వీరు ముఖ్యులు.

శ్రీయుత నరసింహముగారు పశ్చిమగోదావరి మండలమందలి కుంచనపల్లిలో ౧౬-౧౨-౧౮౬౬ తేదీని యాజ్ఞవల్క్య బ్రాహ్మణ సద్వంశమున జన్మించిరి. తండ్రియుఁ, బినతండ్రియును పీఠికాపురాధీశుని యాస్థానమున నుండుటవలన నరసింహముగారు పట్టణమున నాంగ్లమారంభించి, ఉన్నతవిద్యకు రాజమహేంద్రవరము పోయి, అప్పటి "ఆస్తికపాఠశాల"లో ౧౮౮౨-వ సంవత్సరమున మాధ్యమికపరీక్షలోను, ప్రభుత్వకళాశాల నుండి ౧౮౮౪ లో ప్రవేశపరీక్షలోను, ౧౮౮౬ లో ప్రథమశాస్త్రపరీక్షయందును మొదటితరగతియందుత్తీర్ణులయిరి. ఆ కళాశాలనుండియె పట్టపరీక్షకుఁబోయి, ౧౮౮౮-వ సంవత్సరాంతమందాపరీక్షలో రెండవ తరగతిని గృతార్థతనొందిరి. కళాశాలతరగతులలో శ్రీయుతులు పానుగంటి లక్ష్మీనరసింహారావు, ఆసూరి కాంతయ్య, చెన్నాప్రెగడ భానుమూర్తి, న్యాపతి హనుమంతరావు, పాలావజ్ఝల లక్ష్మీనారాయణగార్లకు నరసింహముగారు ముఖ్యసహాధ్యాయమిత్రులని చెప్పవచ్చును. మేధాశక్తికిని, ఋజువర్తనమునకును విద్యార్థిదశనుండియును వీరికిఁగల ప్రతిష్ఠను వేఱె వర్ణింపనక్కఱలేదు. ఆ కళాశాలాధ్యక్షులగు కీ. శే. మెట్కాఫుదొర మున్నగు నుపాధ్యాయులు నరసింహముగారియందుఁ గానవచ్చిన శక్తిసామర్థ్యములకును, నయవినయములకును వారి నెంతో ప్రేమించుచుండిరి.

విద్యాబోధనము తమ మనస్తత్త్వమున కనుగుణమగు వృత్తియని గ్రహించి, నరసింహముగారు యలమంచిలిలోని బోర్డు ఉన్నతపాఠశాలకు ౧౮౮౯-వ సంవత్సరమునఁ బ్రధానోపాధ్యాయులై, అచట ౧౮౯౧ వఱకు నుండిరి. ఇట్టి బుద్ధిమంతునికి బోధనాభ్యసనకళాశాలలోని శిక్షితు అనగత్యమని, అపుడు పాఠశాలాపరీక్షాధికారియుద్యోగమునుగూడఁ జేయుచుండు మెట్కాఫుదొర దొరతనమువారికి వ్రాసిరఁట. అంతట ౧౮౯౨-వ సంవత్సరమున నరసాపురమందలి మైబరో న్నతపాఠశాలలో మూఁడుసంవత్సరములు నరసింహముగారు ప్రథమసహాధ్యాయులుగను, ౧౯౦౧ వఱకు ప్రధానోపాధ్యాయులుగను పనిచేసిరి. తమ బోధనాకౌశలమువలన విద్యార్థులలో దాదాపుగ నంతటిని ప్రవేశపరీక్షలో గెలుపొందింపఁగల సమర్థత వీరియందుఁ గలదను పేరు దేశమున నప్పటికి వెల్లడియగుటచేత నరసింహముగారికి నూజవీడు పాఠశాలలోఁ బ్రధానోపాధ్యాయపదవి లభించెను. వీరి కృషివలన నావిద్యాశాలకు మంచిపేరువచ్చుట కానందపరవశులై పాఠశాలాధికారులగు శ్రీ రాజారంగయ్యప్పారావుబహద్దరుగారు నరసింహముగారి నెంతో గౌరవించి బంగరుమురుగులు వీరికి బహుమతి చేసిరి. ౧౯౦౩ మార్చి నెలలో పిఠాపురమందలి మాధ్యమికపాఠశాల యున్నత విద్యాలయమైనప్పుడు అందలి ప్రధానోపాధ్యాయపదవి నరసింహముగారి కొసంగఁబడెను. జననీజనకులు, సోదరులు, బంధువులు నివసించు ఇచ్చటనుండి పిఠాపురమే పుట్టినదిగాక, కుటుంబభారము తమ శిరమునఁ బడుటచేత స్వస్థలమున సమకూరిన యీ యుద్యోగము నరసింహముగారి కెంతయు శాంతిదాయక మయ్యెను. ఇచటనే వీరు ౧౮ సంవత్సరములు ప్రధానోపాధ్యాయులుగ నుండి, ౧౯౨౧ లో నుద్యోగవిరామ మొనర్చిరి. పిదప ఆర్థికకష్టములచేత నరసింహముగారింకను ద్రవ్యమార్జింపవలసివచ్చుటచేత పిఠాపురమునందు నెలకొల్పఁబడిన శ్రీ సూర్యారాయాంధ్రనిఘంటు కార్యస్థానమున వీరు ప్రవేశించి నేఁటివఱకును ఉద్యోగముచేయుచున్నారు. వీరి యభిమానపుత్త్రుఁడగు శ్రీ గౌరాంగశర్మగారిటీవల పరీక్షలో జయమంది, ప్రభుత్వోద్యోగమున కర్హు

జగుటచేత కుటుంబపోషణభార మాయన కొప్పగించి, కొలఁదికాలములోనే నరసింహముగారు విశ్రాంతినొంద నాసించుచున్నారు.

నరసింహముగారికి ఆంధ్రాంగ్లములం దసమాన పాండిత్యము గలదు. కవిత్వమందును, గానకళయందును మొదటినుండియు వీరి కభిరుచి మెండు.

“ కవిత
యందు నాసక్తి పుట్టించినట్టి గురుఁడు
కందుకూరి వీరేశలింగ కవివరాళి ”

యని నరసింహముగారు తమ “ శ్రీరామకృష్ణ పరమహంసచరిత్రము ” నఁ జెప్పుకొనియున్నారు. ఆ గ్రంథమును వీరు ౧౯౦౭ లోఁ బద్యరూపమునఁ బ్రచురించిరి. ౧౯౧౩ సంవత్సరమున “శ్రీ గౌరాంగచరిత్ర” ప్రథమభాగమును, ౧౯౧౮ లో ద్వితీయభాగమును రచించిరి. ౧౯౧౬ లో వీరు రచించిన “ రూపలత ”యను చక్కని సొంత నాటకమును “ ఆంధ్రపత్రిక ” లోనో, వేఱొక పత్రికలోనో నేను విమర్శించితిని. ౧౯౧౮ లో వ్రాసిన “ వనవాసి ” పార్నెలువిరచితమగు నింగ్లీషు కావ్యమునకు భాషాంతరమె. ఇవిగాక వీరు “శ్రీ వివేకానందస్వామి యుపన్యాసములు ” మహాత్మా గాంధీగారి “ ఆత్మసంయమనము — అమితవిషయాసక్తి ” యను పుస్తకములను వచనరూపమున భాషాంతరము చేసిరి. చక్కని చిన్నపుస్తకములు, వ్యాసములునుగాక వీరిటీవల “ ఆదర్శసుఖజీవనము ” అను శ్రీ కుశీరాముగారి యాంగ్ల గ్రంథమునకుఁ దెలుఁగు వ్రాసిరి. విద్యార్థులకు జనసామాన్యమునకు నుపయోగించునట్టి పురాణకథలును, వార్తాపత్రికలలో వ్యాసములును ఈయన వ్రాయుచుందురు. “ ప్రహసనములు — పత్రికావిలేఖనము ” అను వీరి వ్యాసముల పుస్తక మొకటి నేనిటీవల చదివి, నరసింహముగారికి హాస్యరస ప్రధానమగు రచనలందును గల దక్షతను జూచి సంతోషించితిని.

“ పెద్దవానికి బితరుండు పిన్నవాఁడు ”

అని వర్డ్సువర్తు కవీశ్వరుఁడు నుడివినట్లు మనలో శైశవమున నణఁగియుండెడి గుణబీజములు జీవితక్షేత్రమున వికాసమందుచుండును. స్వతస్సిద్ధమగు సౌశీల్యమున నొప్పారు నరసింహముగారి మనస్తత్త్వమునకు ఋజువర్తనము, నియమపూర్వక జీవితమును ముఖ్యాశయము లయ్యెను. ఉపాధ్యాయత్వ మిట్టి జీవితపద్ధతి కనుగుణమగు వృత్తియని విశ్వసించి వీరు విద్యాబోధకులుగనే జీవితమును గడపిరి. అట్లుగాక కీర్తిధనాదులె వీరి కపేక్షణీయములై యుండినచో అప్పటి పరిస్థితుల ననుసరించి యేన్యాయవాదులో యై వేలకొలఁది రూపాయలు నిలువ చేసియుందురు; లేదా, ఏ మండల న్యాయాధిపతులో యై గొప్పపలుకుబడికీర్తులను సంపాదించియుందురు. అట్లుగాక సంతృప్తి, మనశ్శాంతియును ముఖ్యములుగఁ జేసికొని నరసింహముగారు తమ స్వల్పవేతనముతోఁ దనివినొంది సంసారయాత్ర నడపిరి. ఆదర్శప్రాయులగు బోధకు లయిరి. నిరాడంబరులగు సత్పురుషులయ్యును తమ విధుల నెఱవేర్చుపట్ల నసమాన సాహస సామర్థ్యములు వ్యక్తపఱిచిరి. వేలకొలఁది దమపాఠశాలలోనుండి పరీక్షకేగు విద్యార్థులలో దాదాపుగ నందఱిని గృతార్థులఁ జేయుట యనునది ప్రథమోపాధ్యాయునియందు సామాన్యప్రజ్ఞ కాదని బోధకలోక మెఱుఁగును. ఇట్టి పాఠశాలాధ్యక్షుఁడు ఒకమూల తనతోపాటుగఁ దన సహోపాధ్యాయు లందఱును విద్యాబోధనమం దప్రమత్తతతోఁ గృషిసల్పునట్లును, ఇఁకొకమూల బోధకుల పాటనకుఁ దగినట్టుగ విద్యార్థులు ప్రాలుమాలిక లేక పరిశ్రమించునట్లును నిరతము చూచుచుండవలెను. తమ బోధన బాలుర మనస్సులలోని కెక్కి, వారినెల్లరఁ బరీక్షలో నెగ్గించుట సాధారణబోధనాప్రతిభ కానేరదు. దీనికిఁ దోడుగ నరసింహముగారియొద్ద తరిబీతయిన శిష్యులు గురువువలెనె యాదర్శవిద్యార్థులుగ నుండిరని స్వానుభవమును, ఇతరుల యనుభవమునుబట్టి చెప్పుచున్నాను.

గురువులు తమకును లోఁబడం
తెరువులు చెప్పెదరు; విష్ణుదివ్యపదవికిన్
తెరువులు చెప్పరు; చీఁకటిఁ
బరువులు వెట్టంగనేల బాలకులారా!

అని ప్రహ్లాదుఁడు బోధకలోకముపైఁ దా మోపిన నిందను కల్ల చేయుటకుఁ బాటుపడి, తమశిష్యులు చదువు సందెగాక శీలసంపదలోను, దైవభక్తియందును విశిష్టులగునట్లు కృషి చేసిన బోధకోత్తములలో నరసింహముగారొకరు. నేఁటి విద్యార్థి యెడపు దారిఁ బడుచున్నాఁడు. తమ శిష్యులను క్రమశిక్షలో నుంచి, మెలఁకువతోను, మంచితనముతోను సువిద్యయు, సదాచారములును వారికి వెన్నతోఁ బెట్టినవిగఁ జేసి, లోకమును సుజనులకు వాసయోగ్యముగఁ జేయు నుపాధ్యాయులు నిజముగు దేశోపకారు లగుదురేని, ఆంధ్రావనిలోఁగల దేశారాధకులలో నరసింహముగా రొకరని చెప్పవచ్చును.

చదువు పుస్తకములు, చేయు సహవాసమును, ఒకపురుషుని శీలమును సూచించు ననునపుడు, రచియించిన గ్రంథావళి యాతని స్వభావమున కద్దమువంటిదే కదా. నరసింహముగారి రచనములు వారి సుశీలమునకుఁ బ్రతిబింబములే. గ్రంథకర్తకు నాతని కావ్యకథానాయకునకును శీలమునందు సామ్య మేర్పడియుండును. చర్చించిన విషయములు, వర్ణించిన పాత్రములును కృతికర్త స్వభావలక్షణముల కమోఘమగు చిహ్నములు. నరసింహముగారి కవిత కాశ్రయ మయిన వివేకానందుని మేధాశక్తియొక్కయు, గౌరాంగుని నిర్మల ప్రేమయొక్కయు, పరమహంస రామకృష్ణుల భక్తిసాధనయొక్కయు పోకడలు ఈ రచయిత హృదయము నలరించు నున్నతాశయముల నీడలే!

నరసింహముగారికి సంస్కృతమం దంతగఁ బ్రవేశము లేకున్నను, ఆంధ్రాంగ్లములం దసమాన వైదుష్యము గలదు. ఈ సంవత్సరమే వీరు వ్రాసిన "ఆదర్శ సుఖజీవనము" చదివినవారు సులభమును, మనోహరమును నగు వీరి వచనశైలి మెచ్చుకొనకమానరు. ఈ పుస్తకము కింతటి రుచిరత గలుగుటకుఁ గారణము విషయప్రాశస్త్య మెంతవఱకో, సరళము, నిర్దుష్టము నగు శైలిసొబ గెంతవఱకో నిశ్చయించుట కష్టము. కొన్నిపట్టులు చూచినచో పుస్తకము స్వవచనమువలెఁ దోఁచుచున్నది. యువకులకు హితబోధనము చేయువిషయమున నరసింహముగారి నాలుకవలెనే కలముగూడ సర్హత గాంచియున్నది. ప్రస్తుతకాలమందలి యువకులకు విద్యార్థులకును ఆదర్శజీవిత మలవఱుచుకొను విషయమున నుపయుక్తములగు పుస్తకము లింకను వీరు రచింపఁబూనుట ముఖ్యము.

నరసింహముగారు గ్రాంథికభాషావాదులు. గ్రామ్యభాషలో పత్రికలు, పుస్తకములు నింతగ వ్యాపించుట విద్యార్థు లాంధ్రభాషాజ్ఞానమున వెనుకఁబడియుండుటకు ప్రబలకారణమని వీరి నిశ్చితాభిప్రాయము. అరితేఱిన గ్రంథరచయితలయ్యును వక్తృత్వవిషయమున వీరి కంత యభిరుచిగాని, యనుభవముగాని యున్నట్లు కానఁబడదు.

పదునాఱుసంవత్సరముల క్రిందట వీరికిఁ గళత్రవియోగము గలిగెను. సంతానము లేకున్నను, "అపుత్రస్య గతి ర్నాస్తి" అనువాక్యమునందుఁ దమ కంతగ విశ్వాసము లేకుండుటచేత తాము దత్తుచేకొనలేదనుచున్నారు. ఐనను, పుత్రులులేని లోపము వీరి కేమియు లేదు. తమ్ములు కీ. శే. గోపాలముగారి యేకపుత్రుండు గౌరాంగశర్మగారు వీరియొద్దనే పెరిఁగి, వీరికిఁ జేయూతయగు నభిమానపుత్రుఁడై.

నరసింహముగా రంతగ సంఘసంస్కరణాభిమానులుగాకున్నను, ప్రజలలో నీతిపునరుద్ధరణము చేయువిషయమున నెట్టి సంఘసంస్కర్తకును దీసిపోని పట్టుదల గలిగియున్నారు. హిందూసంఘాభ్యున్నతికి జనులలో నీతిబలము పెంపొందుటయు, ముఖ్యముగ ప్రస్తుతకాలపు విద్యార్థులు సచ్ఛీల మలవఱుచుకొనుటయు నత్యావశ్యక మని వీరి విశ్వాసము.

చిరకాలము బోధకులుగ నుండి విద్యార్థుల హృదయము, పాఠశాలాధ్యక్షులుగ నుండి సహోపాధ్యాయులమీఁదను అధికారము చెల్లించుట కలవాటుపడిన యుపాధ్యాయులయందు ప్రాయికముగఁ గానఁబడు నేగిరపాటు, కాఠిన్యమును నరసింహముగారియం దించుకయును గానరావు! "నిండుకుండ తొణకదు" చందమున వీరి శాంతిగాంభీర్యము లెట్టి క్లిష్టపరిస్థితుల కౌఁకునకును జలింపకున్నవి. సహృదయతకుఁ దగు మృదువాక్యతతో వీ రొప్పుచుందురు. శాంతరసము చిందు మందహాసవదనమున విలసిల్లు సాధుపురుషులు, సతత శ్రీరామభక్తి పారవశ్యులును.

౧౯౩౦ వ సంవత్సరమున నరసింహముగారు ఉన్నతపాఠశాలనుండి విశ్రాంతిగైకొను సందర్భమున వీరి సహోధ్యాయులగు శ్రీ జనమంచి సీతారామస్వామిగారు చదివిన యొకపద్యముతో వీరి వృత్తాంతమును ముగించుచున్నాను:

కన్నతండ్రియటులు కడు గారవంబున
  శిష్యకోటికి విద్య చెప్పినావు
చేతిక్రిందను బనిసేయు నొజ్జల కెల్ల
  మిత్రభావంబున మెలఁగినావు
మనసునొప్పించెడి మాటాడి యెఱుఁగక
  భృత్యవర్గమును బాలించినావు
పైవారియందలి భయభక్తు లొప్పార
  నెల్ల విధులు నిర్వహించినావు
అందఱకు నన్నివేళ నన్నిగతుల
హితుఁడ వనిపించుకొన్న నీ కెవరు సాటి?
యింకనైనను సుఖియింపు మీశుకృపను
శ్రీకళానాథశరణా! కూచి నరసింహా!



ఉదయనృత్యము

అడివి బాపిరాజు

ఉదయరేఖ
చెదిరె దెసల.

మధురలాస్య పరవశరతి
పదము లల్లె లయలు గతులు.

* * *

నవ్యప్రణయావేశము
అవ్యక్తప్రథమోత్సవము
హావభావ విభ్రమాలు
హాస్య కరుణ రాగమ్ములు
వ్రీడాపూరితమాధుర్యము
విప్రలంభసంవేగము
కరుగు కనులు కలరవాలు
కలల తలపు లుత్సాహము
మధురలాస్యపరవశరతి,
పదము లల్లె లయలు గతులు.

౨

అరుణధవళమిశ్రమాలు
చరణయుగళసుమగళాలు
కాలాతీతపథమ్ముల,
నీలాంచితనృత్తమ్ములు.

* * *

అర్థమెరుగరాని శిశువు
కూర్దనములు, ముద్దుపలుకు
భావరహితవ్యంజనమ్ము
గోవత్సపు పేరెమ్ములు
హరిణనేత్రసంచలనము
అలవోకకు వెసలుపాట
స్వరలహరీవిహరణమ్ము
మురజధింధిమిధ్వానము
మధురనృత్తపరవశరతి,
పదము లల్లె లయలు గతులు

ఉదయరేఖ
పొడిచె దెసల.

కర్ణపిశాచి

డాక్టరు పుట్టపర్తి శ్రీనివాసాచార్యులు

కర్ణపిశాచినిగూర్చి విననివారు అరుదు. కర్ణపిశాచిని వశముచేసికొన్నచో భూతభవిష్యద్వర్తమానవిషయము లేవి గావలసియున్నను చెవిలో రహస్యముగ చెప్పుచునేయుండును. కొందరుమంత్రోపాసకులు ఈకర్ణపిశాచికి భవిష్యత్స్వరూపాంతము లేవియు తెలియవనియు, భూత వర్తమాన విషయములను మాత్రము ఇది తప్పులు లేక తెలియజేయగలదనియు చెప్పుచున్నారు. వర్తమాన విషయములయినను మనము ఉన్న స్థలమునుండి కదలకనే మరొక గ్రామమునందుగాని, లేక కాలాంతరమునందున్న ఇంకొక ప్రదేశమునందుగాని జరుగుచున్న విషయములను ఆలస్యమేమాత్రమును లేకయే తెలిసికొనుట యసాధ్యమని సుమారు నూరేండ్లకు ముందు జనసామాన్యము తలచియుండును. కాని శాస్త్రజ్ఞుల శక్తిసామర్థ్యములచేత కర్ణపిశాచిని గాకపోయినను కర్ణపిశాచివంటి శక్తిని వశీకరణము చేసికొనియున్నారు. నేడు మనము ఎన్నివేలమైళ్ల దూరములో నున్నవారికైనను తలచుకొన్న సంగతిని ఏమాత్రమును ఆలస్యము లేకయే తెలుపగలము. ఒక యామకాలపరిణతి యందు వేలకొలది మైళ్లదూరమునందున్నవారితోగూడ ఉత్తరప్రత్యుత్తరములు నడుపగలము. వలయునన్నచో ఇంతమాత్రమే గాక మన సమీపమునందున్నవారితో నేరుగనే మాటలాడగలము. మనమాటలను ఒక్కసారిగా నానాదేశములందున్న జనులు వినవలయునన్నను ఏమాత్రము శ్రమలేకయే మనకోరికను నెరవేర్చుకొనగలము.

ఈసంగతి ప్రతి పల్లెటూరివానికిని తెలిసియున్నను ఈవిచిత్రమునకు పరిపూర్ణ అర్థము చాలమందికి తెలియదు. ప్రమాదకరమగు వ్యాధితో బాధపడుచున్నప్పుడుగాని, మరి యే యితర అవసర కార్యమున్నప్పుడు గాని సమీపమునందుండు ఏ పెద్ద తపాలాఫీసునకో వెళ్లి తంతివర్తమాన మంపనివారరుదు. జాబుమూలముగ విషయము తెలుప రెండుమూడు రోజులకాలము పట్టు సందర్భమునందు కూడ కొన్నిగంటలలోనే తంత్రీవార్త ద్వారా వర్తమానము పంపవచ్చును. ఒకయూరినుండి మరియొకయూరికి మాత్రమే గాక ఒక దేశమునుండి మరొకదేశమునకును, కడకు ఈ భూమిపైనున్న ఏపట్టణమునుండి మరి ఏయితరపట్టణమునకైనను తంత్రీవార్త పంపవచ్చును.

ఇదిమాత్రమే గాక మదరాసు, బెంగుళూరు మున్నగు గొప్ప పట్టణములందు మైళ్లకొలది దూరమునందున్న ఇరువురు టెలిఫోను ద్వారా మాటలాడుకొనుచుండుటను మనలో చాలమంది చూచియే యుందురు. ఈ టెలిఫోను మార్గమున ఒకయూరియం దుండువారితో మాత్రమే గాక ఖండాంతరములం దుండువారితోగూడ మాటలాడవచ్చును. కాని తంత్రీవార్తను తెలుపుటకుగాని, టెలిఫోనుద్వారా మాటలాడుటకుగాని ఏప్రదేశమునకైనను తంతులతో సంబంధ ముండియే తీరవలయును. మనము రైలులో ప్రయాణము చేయునప్పుడు మన మెన్ని యూర్లుదాటి ఎంతదూరము ప్రయాణించినను టెలిగ్రాఫ్ తంతులు ఏమాత్రమును ఎడతెగక యుండుట జూచియేయున్నాము. ఇట్టితంత్రీ సంబంధములేని జిల్లాపట్టణములుగాని, కడకు తాలూకా పట్టణములుగాని యుండుట యరుదు. దూరదేశములకుగూడ ఇట్టి తంత్రీ సంబంధము గలదు. భూగోళము నెరుగని ఖేచరులెవరయిన పైనుండి భూమిని పరీక్షించినచో ఎక్కడజూచినను భూమిని తంతులతో బంధించినట్లగపడును. ఐనను ప్రతిపల్లెకును ఈతంత్రీ సంబంధమును కలిగించుటకు హిందూదేశమువంటి బీదదేశమునందు సాధ్యముగాదు. అందువలననే పల్లెటూళ్లందలి చాల తపాలాఫీసులనుండి తంత్రీవార్త నంప సాధ్యముగాదు.

ఇటీవల శాస్త్రపరిశోధనలవలన తంత్రీసంబంధము లేకనే వర్తమాన మంపుటకును, మాటలాడుటకును శాస్త్రజ్ఞులు కనిపెట్టియున్నారు. దీనినే తంత్రీరహిత శాస్త్ర (Science of wireless) మని యందురు. టెలిఫోనుద్వారా నాలుగు వేర్వేరు ప్రదేశములం దుండువారు మనమాటలను వినుచుండవలయునన్న మనతో ఆ నలుగురికిని ప్రత్యేకతంత్రీ సంబంధ ముండవలెను. కాని తంత్రీరహిత పద్ధతి మూలముగ ఎన్ని ప్రదేశములవారయినను మన వచనములనుగాని, కడకు మనపాటలనుగాని, సంగీతమునుగాని వినగలరు. టెలిఫోను ద్వారా సంభాషణ జరుగుచున్నప్పుడు టెలిఫోనునుండా వినబడు మాటలు సంభాషించుచున్నవానికిమాత్రము వినబడునుగాని ప్రక్కనున్నవానికి వినబడవు. కాని శబ్దప్రవర్ధకము (Loud - speaker) అను చిన్నయంత్రమును టెలిఫోనునకు చేర్చి ప్రక్కనున్న ఒకరిద్దరికే గాక ఎక్కువమందికిగూడ వినబడునట్లు చేయవచ్చును. ఈశబ్దప్రవర్ధక యంత్రమునే తంత్రీరహితమైన టెలిఫోనువంటి శబ్దగ్రాహకయంత్రమునకు చేర్చి మనము ఏదేశమునందో పాడుచున్న పాటలను, మాటలను వినగలము. ఇట్టి యంత్రములవలననే మదరాసునందు తిరువల్లిక్కేణి సముద్రతీరమునందో, లేక మైలాపూరు సముద్రతీరమునందో సుఖముగ గూర్చుని సముద్రవాయువును పీల్చుచు కార్పొరేషను (Corporation) ఆఫీసునందు పాడబడు పాటలను, సంగీతమును విన

గలము. ఇట్టి శబ్దగ్రాహకయంత్రముచేత కలకత్తానుండియు, బొంబాయి నుండియు, మరి యింకేదైన ప్రదేశమునుండియైనను మదరాసునందు పాడుచున్న సంగీతమును వినగలము. మార్చి మొదటి తారీఖున ఎడ్వర్డుచక్రవర్తిగారు ఇంగ్లాండుదేశమునందుండి తమ సామ్రాజ్యదేశ ప్రజలకును ఒకసందేశ మివ్వగా ఆసందేశమును ప్రపంచమునందలి అన్ని దేశములవారును తమ శబ్దగ్రాహకయంత్రముల మూలముగ వినగలిగిరి. మదరాసునందు ఇట్టియంత్రముల నుంచిన వివిధప్రదేశములందును రాత్రి ౯-౪ గంటలకు చాల జనులు సమిగూడి ఇంగ్లాండుదేశమునుండి మాటలాడుచున్న చక్రవర్తిగారి మాటలను వినగలిగిరి.

ఈయంత్రమునకు ఇట్టి విచిత్రశక్తి ఎట్లు కలిగినదో తెలిసికొనవలయునన్న తంత్రీవార్తాహర యంత్రమునుగూర్చియు, టెలిఫోను యంత్రమునుగూర్చియు గూడ కొంత తెలిసికొనవలయును.

తంత్రీవార్తాసందేశము సంజ్ఞలమూలముగనే జరుగును. తంత్రీవార్తాకార్యాలయమునందు మనకు కట్టు, కడకట్టు అని హ్రస్వముగను, దీర్ఘముగను నుండు చిన్నశబ్దములేగాని ఇంకేమియు వినబడదు. ఈ శబ్దములు మనకేమియు అర్థము గాకున్నను, అచ్చట పనిచేయువానికి మాత్రము అవి ఫలానా అక్షరములను దెల్పు సంజ్ఞలని తెలియుచుండును. పాశ్చాత్యభాషలన్నిటికిని సమానమగు అక్షరసమామ్నాయమున ౨౬ అక్షరములు మాత్రమే గలవు. వానిలో ప్రతిదానికిని సాంకేతికముగ ఈ హ్రస్వదీర్ఘ శబ్దములను వివిధములుగ జేర్చి ఒక పద్ధతి నేర్పరచియున్నారు. ఈపద్ధతిని మోర్సు శాస్త్రజ్ఞునిపేర మోర్సు పద్ధతియని అందురు. ఈపద్ధతియందు పాశ్చాత్యభాషలందలి అక్షరములలో దేనికి ఎట్టి సంజ్ఞ కలదో ఈక్రిందిపట్టికయం దివ్వబడినది:

[సం:—హ్రస్వశబ్దమునకు చుక్కను, దీర్ఘశబ్దమునకు గీతను గుర్తుగ వాడియున్నాము.]

ఏ . —	యన్ — .
బి — . . .	ఓ — — —
సి — . — .	పి . — — .
డి — . .	క్యూ — — . —
ఇ .	ఆర్ . — .
ఎఫ్ . . — .	యస్ . . .
జీ — — .	టి —
హెచ్	యు . . —
ఐ . .	వి . . . —
జె . — — —	డబ్ల్యు . — —
కె — . —	ఎక్స్ — . . —
యల్ . — . .	వై — . — —
యమ్ — —	జెడ్ — — . .

సంఖ్యలకు ఈక్రింది గుర్తులు గలవు:

౧ . — — — —	౬ — . . . .
౨ . . — — —	౭ — — . . .
౩ . . . — —	౮ — — — . .
౪ . . . . —	౯ — — — — .
౫	౦ — — — — —

ఉదాహరణముగ ఒక చిన్నసందేశమును గైకొందము. మదరాసు పట్టణమునందున్న ఒకరిని మనము త్వరలో రాగోరెద మనుకొందము. మనము తంత్రీవార్తా కార్యాలయమునకు వెళ్లి అతని పేరివిలాసమును, మన సందేశమును ఒక నియమిత కాగితముపైన వ్రాసి డబ్బు చెల్లించిన వెంటనే అచ్చటి యంత్రజ్ఞుడు మన సందేశమునందలి ప్రతియక్షరమును సంజ్ఞారూపముగ దెలియునట్లు సందేశహర యంత్రమునందు హ్రస్వములును, దీర్ఘములును అను శబ్దములను చేయును. మన సందేశము ఆంగ్లమునందు కమ్ సూన్ (Come soon) అని యున్నదనుకొందము. ఈరెండు పదములందున్న అక్షరములను పై వ్రాసిన సంజ్ఞారూపముగ నిట్లు వ్రాయవచ్చును:

—.—. ——— —— . ... ——— ——— —.

ఈసంజ్ఞల దెల్పు హ్రస్వదీర్ఘ శబ్దములను తంత్రీవార్తా కార్యస్థానాంతరమునందు వినబడినంతనే అచ్చటివారు వాడుకవలన ఈసంజ్ఞలు తెలియజేయుచున్న అక్షరములను త్వరత్వరగ గుర్తించి మన సందేశమును వ్రాసుకొందురు.

కాని ఇట్టి చిన్నశబ్దములు నూర్లకొలది మైళ్లదూరమునందున్న తంత్రీవార్తా కార్యాంతరస్థానమున ఎట్లు వినబడును నను ప్రశ్నకు సమాధానము విద్యుచ్ఛక్తియే. విద్యుచ్ఛక్తి తంతెల మూలముగ ప్రవహించునని అందరికిని తెలిసినవిషయమే. కాని విద్యుచ్ఛక్తి ధనశక్తి (Positive) యనియు, ఋణశక్తి (Negative) యనియు రెండు విభాగములు నున్నదనియు, ఈరెండుశక్తులకును సంబంధము గలిసినగాని శక్తి ప్రవహించదనియు జ్ఞాపక ముంచుకొనవలయును. దీనినే విద్యుద్వలయము (Electric circuit) అని యందురు. సందేశహరయంత్రమున నున్న ఒక గుండిని వ్రేలితో ఒత్తినవెంటనే ఒక విద్యుద్వలయము యేర్పడి, సందేశగ్రాహక యంత్రమునందుండు అయస్కాంతము గుండ విద్యుచ్ఛక్తి ప్రవహించునట్లు చేయును; వెంటనే ఆ అయస్కాంతము దాని దగ్గరనుండు ఒక చిన్న ఇనుపముక్కను ఆకర్షించును. ఈ ఇనుపముక్క నంటియుండు మరొకముక్క కదలి టక్కుని శబ్దముచేయును. ఇంతలో సందేశహరస్థానమున నున్న యంత్రజ్ఞుడు గుండినుండి వ్రేలిని తీసివేయగనే విద్యుద్వలయము భగ్నమై సందేశగ్రాహకయంత్రమునందలి అయస్కాంతమునకు ఆకర్షణశక్తి తొలగించి ఇనుపముక్కను స్వస్థానమునకు పోవిడచును. టిక్ అను శబ్దమైన వెనువెంటనే ఇనుపముక్క స్వస్థానమునకు మరలివచ్చి చేరినయెడల హ్రస్వశబ్దమనియు, దీర్ఘ

కాంగ్రెసు అధ్యక్షుని ఆంధ్రదేశ సంచార చిత్రములు :



౧. కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ రాజేంద్ర ప్రసాదగారికి చెన్నపురి సెంట్రల్ స్టేషనువద్ద స్వాగతము.



౨. కాంగ్రెసు అధ్యక్షులు రాజేంద్ర ప్రసాదగారికి ద్రావిడదేశసంచారానంతరము చెన్నపురి కాంగ్రెసు భవనమున సమ్మానము.



౩. ఏలూరున శ్రీ రాజేంద్ర ప్రసాదగారు, హరిజనులు.



౪. తిరుత్తనిలో శ్రీ రాజేంద్ర ప్రసాదగారు.

ఫ్లెక్షి మూలముగ చుక్కలయనియు, అట్లు తిరిగివచ్చి స్వస్థానము జేరులోపల కొంత తామసించినయెడల అది గీతయనియు పరిగణింతురు. ఈవిధముగ నిమిషమునకు సుమారు ౩౦ పదముల చొప్పున వార్తలను సంజ్ఞారూపముగ తెలియజేయవచ్చును.

కాని నేడు ఈమాత్రము నిదానముగగూడ నుండకుండునట్లుగ శాస్త్రజ్ఞులు ఈయంత్రము నింకను చాలవిధములుగ నభివృద్ధిచేసి నిమిషమునకు ౨౦౦, ౨౫౦ పదముల చొప్పున వార్తాసందేశము చేయగలిగియున్నారు. ఇంత త్వరగా చేతితో వ్రాసికొనుటకుగాని, సందేశము నంపుటకుగాని ఏమానవునికిని సాధ్యముకాదు. కాన ఇంచుమించుగ మొత్తమంతయు యంత్రమూలముగనే జరుగుచున్నది. ఒక్కొక అక్షర సంజ్ఞయందుండు చుక్కలు గీతలను తెలియజేయుటకు నుండిన వ్రేలితో నొక్కు విధమునకు బదులు టైప్‌రైటరువంటి యంత్రముమీద వివిధాక్షరముల గుండీలపై వ్రేళ్లను నొక్కినయెడల ఒక్కొక్క నొక్కునకును ఆయక్షరమునకు సంబంధించిన చుక్కలు గీతలన్నియును ఏర్పడును. సందేశగ్రహణముగూడ యంత్రమే చేయుచున్నది. ఈయంత్రము ను సంజ్ఞలను వ్రాయుటమాత్రమేగాక ఆయాసంజ్ఞలను దెల్పు అక్షరములను పదరూపముగ రిబ్బనువంటి పొడుగాటి కాగితముపైన వ్రాయును.

ఈతంత్రీవార్తాపద్ధతియందు కొన్ని మార్పులుజేసి దీనిని క్రమముగ విదేశవార్తాహరణమునకుగూడ ఉపయోగపడునట్లు చేయగలిగిరి. కాని ఇట్లు చేయుటకు పూర్వము ఎన్నియో ప్రయత్నములు వ్యర్థములాయెను. నేలమీద దగ్గరదగ్గరగ స్తంభములను పాతి వానిమీదుగా తంతెలను తీసికొనిపోయి ఒకదేశమునందలి రెండుపట్టణముల తంత్రీసంబంధములను ఏర్పరచవచ్చును. కాని మహాసముద్ర మధ్యమైనపుడు రెండుదేశములకు తంత్రీసంబంధము కలిగించుట చాలకష్టము. ఇట్టి సందర్భములందు తంతెలలో కొన్ని మార్పులుజేసి అట్టితంతెలను సముద్రపుటడుగున పడవేతురు. ఇంత పొడవుగల తంతెలను తయారుచేయుటయు, ఆతంతెలు మధ్య విరిగిపోకుండ సముద్రమునందు వేయుచు పోవుటయు ఎంతకష్టమో యూహించుకొనవచ్చును. అమెరికాకును ఇంగ్లాండునకును సుమారు ౨౫౦౦ పడమ మైళ్లుండును. ఈరెండుదేశములకును తంత్రీసంబంధము కలుగజేయుటకు చేసిన ప్రథమప్రయత్నమునందు సుమారు ౨౦,౦౦౦ మైళ్లపొడవుగల రాగితంతెను, దానిచుట్టును వర్తులాకారముగ చుట్టబడియుండిన ౩,౬౮,౦౦౦ మైళ్లపొడవుగల ఇనుపతంతెను తయారుచేసిరి. నీటిలో పడవేయుచున్న తీగె ఎన్నియోమారులు విరిగిపోవుటచేత నీటబడినతంతె కనబడక రెండువేల మైళ్ల పొడవుగల తంతెనుగూడ వదలిపోవలసివచ్చెను. అట్లాంటిక్ సముద్రము కొన్నిచోట్ల ౩.౨౩౩ పాదములు, అనగా సుమారు ౩⅔ మైళ్ల లోతుగలదు. కాన తంతెను వేయుచు పోవుటకు ముందు ఒక యోడ నియమితమార్గమును పరీక్షించుచు ముందు పోవుచుండవలయును. ఈయోడ సముద్రపులోతును మాటిమాటికిని పరీక్షించుచు నీటియడుగునయందు నీటిని, మట్టిని యంత్రసహాయముతో పైకితెచ్చి మాటిమాటికిని పరీక్షించుచుండవలెను. తంతెను నీటిలో పడవేయుటకుముందు ప్రతిభాగము నిర్దుష్టముగనున్నదా, లేదా యని పరీక్షింపవలెను. నీటిలో పడవేసిన పిమ్మటగూడ మాటిమాటికిని సముద్రతీరమునందుండి ఓడకు ఆతంతె మూలముగనే సంజ్ఞల నంపి తంతి సరిగా నున్నదా, లేదా యనునంశమును పరీక్షించుచునే యుందురు. దీనినిబట్టి అంతర్దేశీయ తంత్రీవార్తాహరణ పద్ధతిని ఎట్టి కష్టముల నిర్జించి సాధించిరో తెలియును.

అంతర్దేశీయ వార్తాహరణ పద్ధతికిని సామాన్యతంత్రీవార్తాహరణ పద్ధతికిని కొన్ని భేదములు గలవు. కాని వాని నన్నిటిని ఇక్కడ విశదీకరింప బనిలేదు. ఇక టెలిఫోనునుగూర్చి కొంత యోచింతము. సంజ్ఞల నంపుట మన కంతయాశ్చర్యకరముగ దోచదుగాని మనమాటలే కడుదూరమునన్న మరొకరికి వినబడుట ఆశ్చర్యకరముగదోచును కాని సూక్ష్మముగ పరిశీలించినచో ఇదికూడ సామాన్యవిషయముగనే గన్పడును.

శబ్ద మన నేమి? శబ్దమును మన మెట్లు వినగలుగుచున్నాము? అను ప్రశ్నలకు మనముందు సమాధాన మొసగవలెను. ఒక తంబురతంతెను మీటినచో ఒక విధమైన శబ్దము కలుగును. తంతెను మీటి జాగ్రత్తగ పరీక్షించినచో తంతె పరిస్పందనము చేయుచున్నట్లు తెలియును. మీటిన తంతెమాత్రమేగాక దానికి సన్నిహితముగనున్న తంతెగూడ పరిస్పందనము చేయుచున్నట్లే తెలియును. మన మొక నిశ్చలకూపజలమున నొకచిన్నరాయిని పడవేసినచో నీటియందు చిన్నచిన్న యలలేర్పడి సంద్రముగ గట్టువరకును వ్యాపించి నీటిలో తేలుచున్న చిన్న బెండుముక్కనో, లేక పండుటాకునో పైకి క్రిందికి అలలతోపాటు ఆడునట్లుచేయును. అట్లనే మనము తంబురతంతెను మీటినయెడల తంతెయొక్క పరిస్పందనమువలన దాని నావరించియుండు గాలిలో కల్లోలము గలిగి గాలియందుండు రేణువులకును, అణువులకునుగూడ ఈపరిస్పందనము కలుగును. ఈ పరిస్పందన శక్తి అలలవలె ప్రసరించునుగాన ఈఅలలను ధ్వనికెరటము లనవచ్చును. ధ్వని కెరటములు మన చెవియందుండు నగారవంటి చర్మముమీద పడినవెంటనే అచ్చటి నరముల నిర్దిష్టగుణములవలన మనకు శబ్దజ్ఞానము కలుగుచున్నది. ధ్వని కెరటములు వాయుపదార్థమునకన్న ద్రవపదార్థమునందును, అందున కన్న ఘనపదార్థమునందును సులభముగ ప్రయాణించగలవు.


దీని నుదాహరించుట కొక చిన్నపరిశోధన జేయవచ్చును. దీనికి కావలసిన యుపకరణములు రెండు చిన్న అట్టపెట్టెలును, ఒక పొడుగాటిదారమును మాత్రమే. దారముకొనల రెంటిని చెరియొక పెట్టె క్రిందనుండు రంధ్రమునుండి పెట్టెలోనికి జొనిపి లోన ఒక ముడివేసి భద్రపరచవలెను. ఇప్పుడీపెట్టెలను గట్టిగ లాగిపట్టి ఒకకొన నుండు అట్టపెట్టెవద్ద గుసగుసలాడినచో ఇంకొక కొనవద్దనుండు పెట్టెవద్ద స్పష్టముగ వినబడును. ఈవిధముగ ౨౦, లేక ౩౦ గజముల దూరము,

కరకును వినబడగలదు. దీనినే ఇంకను కొంతవృద్ధిచేసి దారమునకు బదులు లోకతంతెను, అట్టపెట్టెలకు బదులు పలుచని లోహపు రేకులను ఉపయోగించినచో ఇంతకన్న బాగుగ చాలదూరము ధ్వనికెరటము లను ప్రయాణింపచేయవచ్చును. కాని ఇట్టిపద్ధతులచే ధ్వనికెరట ములు మైళ్లకొలది దూరము ప్రయాణింపజాలవు గాన టెలిఫోనునందు విద్యుచ్ఛక్తియొక్క సాయము గావలసియుండును.

టెలిఫోనును మనలో చాలమంది చూచియే యుందురు. దీని లో రెండుగొట్టము లున్నవి. మొదటివాని కొననుండు డొప్పలోనికి మనము మాటలాడుదుము. రెండవగొట్టపుకొనను మనయొక్క చెవియొద్ద నుంచుకొని ఇతరుని మాటలను విందుము. ఈరెండు గొట్టములునువల్లని ఫౌంటెన్ పేనాను చేయుటకు వాడుఎబొనైటు అనబడు పదార్థముతో చేయబడును.

టెలిఫోనును కనిపెట్టి దాని సహాయముతో చాలదూరమున నున్నవారితో ప్రప్రథమమున మాటలాడగలిగినవాడు గ్రాహాము బెల్ అను అమెరికా దేశపు శాస్త్రజ్ఞుడు. అతని టెలిఫోను యంత్ర మునకును, నేడు మన ముపయోగించు యంత్రమునకును కొంచెముభేద మున్నను ముఖ్యవిధాన మంతయు నొక్కటే.


టెలిఫోనుగొట్టముల రెంటియందును ఏమున్నదో చూతము. వదనిక మొదట నైకొందము. ఇందు క్రిందనున్న బొమ్మయం దగపడు మూడు ముఖ్యభాగము లుండును.



1. అయస్కాంతము, 2. చుట్లతీగె, 3. పరిస్పందనముచేయు పలుచనిరేకు

మూడవది మాటలాడు గవికెదురుగనుండు పలుచని ఇనుపరేకు. మనమాటల శబ్దపుతీరునుబట్టి ఈరేకు చలించుచుండును. ఈరేకుయొక్క సంచలనమువలన లోనున్న అయస్కాంతముచే వ్యాపించియుండు రంగమున పరిస్పందనము కలుగును. వెంటనే అయస్కాంతమును చుట్టుకొనియున్న తీగయందు హెచ్చుతగ్గుగ విద్యుచ్ఛక్తి ఏర్పడి[౨] తీగెగొనసాగుచు [illegible] ప్రవహించును. ఈ శక్తి ఇంకొక టెలిఫోను యంత్రమునందు ప్రవేశించి మాటలు వినబడునట్లు ఎట్లు చేయగలదో శ్రోత్రేంద్రియవ్యాపార సాదృశ్యమును బట్టియే బోధపడగలదు. ఉచ్చారణభేదములనుబట్టియే టెలిఫోనునం దున్న తీగెలయందు ప్రవ హించు విద్యుచ్ఛక్తి మారుచుండును గాన అట్టి మార్పులతోనే ఆశక్తి ప్రవహించి దానికి సంబంధముండు ఇంకొక టెలిఫోనునందలి అయ స్కాంతమునకును, దానిని చుట్టియుండు చుట్లతీగకును అట్టిమార్పు లనే కలిగించును. వెంటనే ఈరెండవ టెలిఫోనునందలి ఇనుపరేకును గూడ మొదటి టెలిఫోనునందలి రేకువలెనే పరిస్పందనము చేసి అక్కడ చెప్పుచున్న మాట లట్లనే వినబడునట్లు చేయును. అనగా ఈరెండవ టెలిఫోనునందు వినబడుమాటలు మొదటి టెలిఫోనునందలి మాటలకు ప్రత్యక్షమైన యనుకరణము. విద్యుచ్ఛక్తిసహాయముచే ఈరెండవ టెలిఫోనునందు మొదటిదానియందు చేయుచున్న ధ్వనుల వంటి ధ్వనులనే లేశమాత్రభేదమైనను లేక యుత్పత్తి చేయుచున్నది. కనుకనే యొంతమంది టెలిఫోనునందు వినబడు వాక్యముల శబ్దము నను సామాన్యవాక్యశబ్దములవలె నుండదు.

దీనినిబట్టి వదనికకును, కర్ణికకును భేదమేమియు లేదని తెలి యుచున్నది. కాని ఈపద్ధతిమూలముగ మనము చాల దూరస్థలములలో వ్యవహరించునపుడు మాట లంతసుస్పష్టముగ వినబడవు. కావున వద నికయందు కొన్నిమార్పులను చేసి టెలిఫోనును నేడు చాల ఉపయోగ కరముగ చేసియున్నారు. నేటి టెలిఫోనునందలి వదనిక ఈక్రింద జూపబడిన పటమునందువలె నుండును.



1. చిన్నచిన్న కార్బనుముక్కలు, 2. కార్బనుగడ్డ,
3. పరిస్పందనముచేయు రేకు

ఈపటమునందు చుట్లతీగ, అయస్కాంతములకు బదులు ఒక కార్బనుగడ్డయును, దానికిని పరిస్పందనముచేయు రేకునకును మధ్య చిన్నచిన్న కార్బనుముక్కలును ఉండును. ఈకార్బనుముక్కలకు [illegible] విశేషమేమన, ఇవి విడివిడిగా నుండినయెడల వీనియందు విద్యుచ్ఛక్తి ప్రవహింపజాలదు. కాని వీనికి యెంతమాత్రము ఒత్తిడి కలిగినను ఒత్తిడి యాధిక్యమునుబట్టి విద్యుచ్ఛక్తిప్రవాహమునకు అవకాశము ఎక్కువగుచుండును. మనమాటల ధ్వనికెరటములకలన ఇనుపరేకు చలించుచు దాని కంటుకొని వెనుకనున్న ఈకార్బనుముక్కలను హెచ్చుగ, తగ్గుగ నానావిధముల ఒత్తుచుండును. ఈఒత్తిడికి అనుగు ముగ ప్రవహించు విద్యుచ్ఛక్తియందు మార్పులు కలిగి మారను న్న టెలిఫోనునందు ఉత్తశబ్దానుకరణము కలుగును.

రెండవ టెలిఫోనునందలి శబ్దములు మనకు గట్టిగ వినబడ వనియు, చాలమందికి వినబడవలెననియు మొదటి టెలిఫోనునందలి [illegible]

---

౧. ఇటువంటి శక్తి అయస్కాంతముచుట్టును పరిమితముగ నుండును.

౨. అయస్కాంతముదగ్గర నొకచుట్లతీగను వడిగ త్రిప్పినచో తీగెయందు విద్యుచ్ఛక్తి ఏర్పడునని యందరికిని తెలిసిన విషయమే.

[illegible] విద్యుచ్ఛక్తిప్రవాహమునకు ఒకచిన్న విద్యుచ్ఛక్త్యుత్పత్తిస్థానముతో సంబంధము కలుపవలెను. దీనివలన విద్యుచ్ఛక్తియొక్క ప్రవాహ మధిక మైనను మిగుల యింకేమి మార్పులను కలుగక యుండుటచే టెలిఫోనుకం దమును పలుచనిపలక ఎట్లు పరిస్పందనము చేయుచుండునో ఈరెండవ టెలిఫోనునందును కూడ అట్లే పరిస్పందనమును కలిగించును. విద్యుత్ప్ర వాహమునకు సమానముగా నుండిన పరిస్పందనము తీవ్రమై ఉత్పన్నశబ్దములు చాల స్పష్టముగ వినబడును.

ఇటీవల టెలిఫోనుయంత్రమునందు కొన్నికొన్ని మార్పు లను, కొన్నికొన్ని కూర్పులను కలుగజేసి అనేకవిచిత్ర కార్యములను సాధించుచున్నారు. వానిలో కొన్ని ఇవి. టెలిఫోనునకు ఇంకొక చిన్నయంత్రమును అంటగట్టిన యెడల ఇంటనెవరును లేనపుడు అది టెలిఫోనులోని పిలుపువారి సందేశమును గ్రామఫోనురికార్డునందువలె వ్రాసియుంచును, ఇంటివారు వచ్చినవెంటనే సందేశమును తెలియ వచ్చును. ఈ ఈ కార్యములను ఎట్లు సాధించుచున్నారో, వీనికొరకు యంత్రమునందు గావించినమార్పులను, కూర్పులను ఎవ్వియో వివర ముగ తెల్పుటకు సాధ్యముగాదు.

తంత్రీవార్తాపద్ధతి జనసామాన్యమున కలవాటైనకొలదిని ఈపద్ధ తిని మరింత అభివృద్ధిచేయుటకు శాస్త్రజ్ఞులు ప్రయత్నించుచున్నారు. ఈ పద్ధతిలో వార్తల నడపించుటకు తంత్రీ సంబంధ మత్యవసరము. సందేశము నియమిత గమ్యస్థానముక కొక్కదానికే పోయిచేరును. ప్రత్యేకముగాకుండ తంత్రీసంబంధము కలిగించుటకు సాధ్యము గాదు. యొక్క దూరప్రదేశములకు సంబంధము కలుగజేయు తంతెలు సముద్ర మెచ్చట తెగిపోయినను, మరి ఏవిధముగ చెడిపోయినను సందేశ ములు పంపుట సాధ్యముగాదు. ఇక చలనములో నుండు ఓడలకుగాని, వాయు యానములకు గాని తంత్రీసంబంధ మేర్పరుప సాధ్యముగాదు. కావున ఈపద్ధతి సందేశహారణ మసాధ్యము. ఇంతమాత్రమే గాక పలువురు ప్రజలకు ఏకకాలమున తెలుపవలసిన విషయము ఈపద్ధతిని కష్టసాధ్యము. ఒకరాజు దేశప్రజలకు సందేశ మంపవలసినను, ఒక గొప్ప శాస్త్రజ్ఞుడు ఒక ఉపన్యాస మొసగించినను, ఒక గానశిఖామణి సంగీతకచేరి చేసినను ఈపద్ధతిని నానాప్రదేశములవారును విను టకు సాధ్యముగాదు. కావున తంత్రియాధారము లేకయే సందేశములనుగాని, సంజ్ఞలనుగాని తెల్పుటకు శాస్త్రజ్ఞులు మార్గము కృషింప బోయిరి.

ఆధునిక తంత్రీ రహితవార్తాహరణ పద్ధతికి ఇటలీ దేశము నకు మార్కోని జనకప్రాయుడైనను, మాక్స్వెల్ (Maxwell), లాడ్జ్ (Lodge), హెర్ట్జ (Hertz) అను శాస్త్రజ్ఞుల పరిశోధనలే ఈపద్ధతియొక్క ఉత్పత్తికి మార్గము కలిగించెను. ఈమహామహుల ప్రయత్న ములను మార్కోనియే, శాస్త్రవిజ్ఞానమునకై వారనుభవించిన కష్టములను ఎన్నియో హృదయాకర్షకరములగు నంశము లున్నను వాని నన్నిటిని వ్యాసవిస్తరభీతిచే వదలివేయవలసినది. కాని తంత్రీసహాయముకూడ లేకుండ వార్తాహరణ మేవిధముగ చేయ గలరో, ఏవిధముగ వేలకొలది మైళ్లదూరమునందున్న ఒకస్థలమునందు మరల ఆ దేవార్తలను, ధ్వనులను విన సాధ్యమగునో కొంత తెలిసి కొనవలయును.


ధ్వని తరంగరూపముగనే ప్రసరించునని మన మిదివరకే కనుగొనియున్నాము. ఈ తరంగములలో ఒక తరంగముయొక్క అగ్రమునుండి రెండవదాని యగ్రమువరకుగల దూరమునకు తరంగ ప్రమాణ మని పేరు. శబ్దతీక్ష్ణత్వ మెక్కువగుకొలదిని ఈ తరంగప్రమాణము హెచ్చుచుండును. కాని ఎంతతీక్ష్ణమైన శబ్దమైనను దూరదేశములకు వినిపించదు. క్రీ. శ. ౧౮౮౩ వ సంవత్సరమునందు క్రాకటోవా అగ్నిపర్వతము విజృంభించినపు డుత్పన్నమైన శబ్దములు సుమారు 3000 లమైళ్ల దూరమువరకును వినిపించెనట. కాని ఇట్టి సందర్భ ములు చూపనయోగ్యమున విశేషముగ లేవు. ఎట్టికర్ణకఠోర ధ్వనిగల ఉరుమైనను ౧౫ మైళ్లదూరమున కెక్కువగ వినిపించదు కావున తంత్రి రహితముగ శబ్దహరణము చేయవలెనన్న సామాన్యములగు ధ్వనితరంగ ములను ఏవిధముగనైన విస్తృతి నొందింప నేర్పరచవలెను. ఈ విస్తృతమైన తరంగముల తరంగప్రమాణము చాలయధికముగ నుండును గాన ఈ ధ్వనితరంగములు చాలదూరము వ్యాపించగలవు. దూరమున నుండివచ్చు ఈ తరంగములను ఆకర్షించి సామాన్యధ్వనులుగ నెట్లు మార్చుచున్నారో ఇక గమనింతము. తంత్రీవార్తా, టెలిఫోను పద్ధ తులనుగూర్చి వ్రాయునపుడు శబ్దస్వరూపము లేవిధముగ భిన్న పరిణామము నొందించగలమో, అట్లు అవస్థాభేదమును చెందిన శబ్దస్వరూపములను మరల ఎట్లు కేవలశబ్దములుగ మార్చగలమో తెల్పియున్నాము. ఈపరిణామ పరివర్తన స్వరూపములకు ఆధార హేతువు విద్యుచ్ఛక్తియే యని కూడ తెల్పియున్నాము. తంత్రీ రహితవార్తా పద్ధతికి గూడ విద్యుచ్ఛక్తియే ఆధారహేతువు.

రెండు లోహపురేకులను గైకొని వాని నొక గాజుపలక కిటు నటు చేర్చియుంచి, ద్వివిధశక్తి వికారమైన విద్యుచ్ఛక్తియందలి ధన శక్తిని ఒకరేకునందును, ఋణశక్తిని రెండవ రేకునందును నిక్షేపించిన యెడల ఈ రెండు రేకుల మధ్య నుండు గాజుపలకగుండ విద్యు చ్ఛక్తిప్రవహింపజాలదు గాన ఈ ద్వివిధశక్తులును సమ్మేళనము చెంద జాలవు. ఇప్పు డీరెండు రేకులకును ఒక లోహపుతీగచేత సంబంధ మును గల్పినచో ఈ రెండు శక్తులను ఒక దాని కొకటి యాకర్షి యించి ధనశక్తి నిక్షిప్తమైన రేకునకు ఋణశక్తియు, ఋణశక్తి నిక్షి ప్తమైన రేకునకు ధనశక్తియు ప్రవహించును. కడకు రేకులు రెంటి యందును రెండుశక్తులును సమానమై సమ్మేళనమగును. కాని అట్లు సమ్మేళన మగుటకు పూర్వము పరస్పరాకర్షణోద్వేగముచేత ఈ శక్తులు రెండును ఒకరేకునుండి ఇంకొక రేకునకు చుండుటను, మరల

వెనుకకును ప్రవహించుచుండును. అనగా ఋణశక్తిపూరితమైన రేకు నుండి విద్యుద్భృణ పరమాణువులు ఒక్కపెట్టున ధనశక్తిపూరితమైన రేకునకు ప్రవహించును. కాని వెంటనే అవి యద్భుట అధికమగుటచే గాబోలు మరలఋణశక్తిపూరితమైన రేకునకు వెనుకకు మరలివచ్చును. మరలివచ్చుటలో గూడ చాలయధికముగ మరలివచ్చినందువలన ఇంకొకమారు ధనశక్తిపూరితమైన రేకునకు పరుగెత్తును. ఈ విధముగనే కొన్నిమారులు ముందునకును, వెనుకకును తిరిగిన పిమ్మట గాని యవి కుదుటుబడవు. ఈ రెండురేకులకును సంబంధము కలిగించక వానిని రెంటిని దగ్గరకు తెచ్చినయెడల విద్యుచ్ఛక్తి గాలి యందు ప్రవహింపజాలకపోయినప్పటికిని శక్త్యావేగముచేత రేకులకు మధ్యనుండు కొంచెము దూరమును దుమికి దాటగలదు. కాని అప్పటికిని ఒకమారుమాత్రమే దాటియుండజాలక శక్త్యుద్రతిచేత ముందునకును, వెనుకకును చాలమార్లు మధ్య ప్రదేశముమీదుగ దుముకుచుండును. ఈసూత్రముపై నాధారపడియే తంత్రీరహిత వార్తాపద్ధతిని కనుగొనగలిగిరి.

పై చెప్పిన విధముగ విద్యుద్భృణపరమాణువులు వేగముగ దుముకునప్పుడును, చలించునప్పుడును వానికి చుట్టునున్న అంతరాళ ప్రదేశమున కొంత క్షోభ కలుగును. ఇది కెరటరూపముగ నానాదిశలకును వ్యాపించును. ఋణపరమాణువుల ప్రవాహావేగ మెక్కువైన కొలదిని ఈ కెరటము లధికములగుచు వీని సమ్మేళనమున ఒక పెద్దకెరటము తయారగును. ఈ కెరటములను విద్యుదయస్కాంతకెరటము లనియు, వీనిని కనుగొన్న శాస్త్రజ్ఞుని పేర హర్ట్సు (Hertz) కెరటము లనియు అందురు.

తంత్రీరహితవార్తాహరణ మీ హర్ట్సు కెరటముల మూలముగనే జరుగుచున్నది. ఈ కెరటముల నుత్పత్తిచేయుటకు వలయు యంత్రము ఈ క్రిందజూపబడిన పటమునందలి పద్ధతి ననుసరించి యుండును.



'త' యనునది విద్యుచ్ఛక్తి జనకస్థానము. విద్యుద్వలయ మేర్ప... విద్యుచ్ఛక్తి ప్రవహింపజేయుటకు సంబంధము కలుగ జేయు... 'ట' యను గుండి. దీనిని ఒత్తినయెడల విద్యుచ్ఛక్తి ప్రవహించి 'చ' దగ్గరకు వచ్చును. వెంటనే 'చ' దాని నాకర్షించి దాని యొ... డిని ఎక్కువగ చేయగలదు. శక్తియొక్క ఒత్తిడి (Voltage) ఎ... ముగనున్న గాని విద్యుద్భృణపరమాణువులు 'క' 'క' యను రెం... చిన్న ఇత్తడిగుండ్లనుండి మధ్యనున్న స్థలముమీదుగ ముందునకును, వెనుకకును దుముకజాలవు. ఈ 'చ' నే విద్యుత్ప్రేరకవల్లరి (Induction coil) అని యందురు. ఒకచుట్లతీగయందు విద్యుచ్ఛక్తి ప్రవహించుచున్న దనుకొనుడు. దానికి ప్రక్కన మరొక చుట్లతీగ యున్న యెడల మొదటి తీగయందలి విద్యుచ్ఛక్తిలో మార్పులు కలిగినప్పుడెల్ల రెండవతీగ విద్యుత్పూరితమగును. విద్యుత్ప్రవాహముగల మొదటితీగ రెండవతీగయందు తనశక్తిని కొంతపంపి దానిని విద్యున్మయముచేయు చున్నది గనుక ఈయంత్రమును విద్యుత్ప్రేరకవల్లరి యని అందురు.

ఇం దొక విశేషమున్నది. మొదటిదానియందున్న చుట్లకంటె రెండవదానియందు చుట్లు ఎన్నిరెట్లు ఎక్కువగ నున్నయెడల విద్యుచ్ఛక్తియొక్క ఒత్తిడి మొదటిదానియందుకంటె రెండవదానియందు అన్నిరెట్లు ఎక్కువగ నుండును.

ఇంత ఒత్తిడి ప్రమాణముతో వచ్చుచున్న శక్తికి 'క' 'క' ల మధ్యనున్న స్వల్పదూరము ప్రతిబంధకము కాజాలదు. కానపై చెప్పిన విధముగ విద్యుద్భృణ పరమాణువుల డోలనము (Oscillation) సంభవించి తజ్జనిత మగు హర్ట్సుకెరటములు ఆకాశతంతె గుండ బహిర్గతమగును. సాధారణముగ ఈఆకాశతంతెను ఒక ఎత్తయిన స్తంభాగ్రమునకు గొనిపోవుటవలన ఈకెరటములు నేలపైన ... ముగనుండు ధ్వనికెరటములు మొదలగువానితో కలిసి స్వరూపభే... చెందకుండగనే దశదిశలకును ప్రసరించగలవు. ఇట్టి ఎత్తయిన రెం... ఆకాశ స్తంభములు మనరాష్ట్రమునందుగూడ పైకోట్టునకు దక్షిణము... గలవు.

పై పటమునందలి 'ట' యనుగుండిని ఒకసారి ఒత్తి విడిచినయెడల కొంతశక్తియే ఉత్పన్నమగును గాన తత్ఫలితముగ బహిర్గతమగు హర్ట్సుకెరట సముదాయము స్వల్పమే. కాని ఈగుండిని యొ... పట్టి నిదానముగ వదలినయెడల ఉత్పన్నమగు శక్తి యధికముగ... బహిర్గతమగు హర్ట్సుకెరటసముదాయముగూడ నధికము. వీనిని మోర్... పద్ధతి ననుసరించి చుక్కలగను, గీతలగను ఎన్నవచ్చును.

పై చెప్పినపద్ధతి చాలా సులభమైనదిగాని చాల దూరప్రదేశ... ములకు వార్తాహరణము చేయవలసివచ్చినప్పుడు ఇది అంత అనుకూల... ముగ నుండకపోవుటచేత ఈ పద్ధతియందు చాల మార్పులను ... యున్నారు. శాస్త్రజ్ఞుల ప్రతిభవలన నీయంత్రములు నానాటికిని ... బొందుచున్నవి.

ఈ కెరటములు నిమిషమునకు ౧౮౬,౦౦౦ మైళ్ల వేగముతో, అనగా వెల్తురుకిరణముల వేగముతో నానాదిక్కులకు ప్రయాణించ గలవు. అట్లు ప్రయాణించుచు మార్గమధ్యమున ఏతీగెయున్నను దాని యందు విద్యుచ్ఛక్తి నుత్పన్నము చేయ ప్రయత్నించును. కాని అంత దూరమునుండి వచ్చుటవలన ఈకెరటములశక్తి చాలదుర్బలముగనుండు టచేత వానిని టెలిఫోనునందలి కర్ణికవంటిదానియందు పోనిచ్చినగాని లాభములేదు. ఈచిన్నయంత్రము దుర్బలమగు విద్యుచ్ఛక్తి నేవిధముగ నాకర్షించి వృద్ధిపొందజేయగలదో ఇదివరకే తెలిసికొనియున్నాము. కాని ఇందును ఒక విశేషము గలదు. వచ్చుచున్న ప్రవాహము నట్లనే టెలిఫోను యంత్రముగుండా పోనిచ్చిన యెడల ప్రవహించు శక్తులు వేగముగ నొకమార్గమునకు ప్రవహించి మరల వెంటనే ఇంకొక మార్గమునకు ప్రవహించుచుండుటచేత వీమాత్రమును ఉపయోగకరము గా కాలవు. కాన ఈశక్తులను ఏకముఖగతులుగ జేయ నొకచిన్నయంత్రమును గనిపెట్టియున్నారు. ఈ యంత్రమును పలువిధములుగ జేసియున్నారు. వానిలో ముఖ్యమైనది స్ఫటికశోధని (Crystal Rectifier). స్ఫటికాకారము గల కొన్ని పదార్థములలో దేనినయినను దీనికై నిందు నుపయోగింపవచ్చును. స్ఫటికములు తమగుండా ఒక మార్గమునకే విద్యుచ్ఛక్తులను ప్రవహింపనిచ్చునుగాని మరల వెనుకకు ప్రవహింపనీయవు. ఈ లఘుయంత్రసహాయమున సందేశహరస్థానమున మోర్సుపద్ధతి ననుసరించి పంపబడు సంజ్ఞలనన్నిటిని చాలదూరమునందున్న సందేశగ్రాహకస్థానమునందు ఎట్టి తంతిసంబంధము లేకయే విని సందేశమును తెలిసికొనవచ్చును.

కాని ఇంతకన్న మాటలను, పాటలను విను ట్లు చేయుటయే ప్రపంచవిచిత్రములలో నొక్కటి. ఇక్కడికి ఐదారువేలమైళ్ల దూరమున నున్న ఇంగ్లాండుదేశపువారితో ఢిల్లీనగరమునుండి కాని, మదరాసునుండిగాని ప్రైవేటుగా నైనను, లేక మరెవ్వరైనను సంభాషణ జరుపవచ్చును. ఫిడేల్ వాద్యసాధనమున లోకైక పురుషుడగు క్రయిస్లరుగాని, భూలోక గాయకశిఖామణులలో నగ్రస్థానమును వహించిన గాలియపీముగాని నేడు లండనునగరమునందో, లేక పారిస్ నగరమునందో సంగీత కచేరీని జరిపినయెడల మదరాసునందుండియే మనము విని ఆనందించవచ్చును.

ఇది అత్యంతాశ్చర్యకరముగ దోచుచున్నను పై పద్ధతులను బట్టి చూచినచో ఇది దురవగాహముగ గన్పట్టదు. తంతులమూలముగ సంజ్ఞల నంప మొదలిడినవెనుక సంభాషణమును జరుప టెలిఫోను యంత్రమును కనుగొనవెట్లు సులభసాధ్య మయ్యెనో అట్లనే తంతిరహితముగ సంజ్ఞల నంపగలిగినపిమ్మట ఈ యంత్రమునందే కొన్ని మార్పులు చేసి సంభాషణోపన్యాసములను, గానమునుగూడ తెలియ జేయుటకు నేర్పరచుకొనిరి.


ఈ యంత్రాభివృద్ధికి కడుంగడు ముఖ్యమైన యంశము విద్యున్నియామక ద్వారయంత్ర నిర్మాణమే. ఇది చూచుటకు విద్యుద్దీపగోళములవలె నుండును. ఇందు మూడు ముఖ్యభాగములు గన్పించుచుండును. మొదటిది గొట్టమువంటిదేను. కాని ఈ గొట్టమునకు రెండువైపులను మూతలు లేవు. దీనిమధ్యను దీని నేమాత్రము అంటుకొనకుండ తీగెచుట్ట (సన్నని తీగె) అడ్డముగ నుండి దాని రెండుకొనలును వేరువేరుగ యంత్రపు క్రిందిభాగమునకు జేరియుండును. ఈ తీగెచుట్టనుచుట్టును ఒక సాధన ముండును. ఇది ధనశక్తిపూరిత మైనయెడలనే ఋణపరమాణువులను దానిగుండ పోనిచ్చునుగాని ఋణపూరిత మైనచో నట్లు చేయదు.


వాయురహితాంతర్భాగము గల ఈ చిన్ని యంత్రమునందు గొట్టమువలె నుండు దేనను ధనశక్తిపూరితముగ జేసినయెడల ఋణశక్తిపూరిత మగు తీగెచుట్టనుండి ఋణపరమాణువు లధికముగ దేనవైపునకే గుమిగి ప్రవహించును. కాని మార్గమధ్యమున జాల ముండుటచే ఈజాలము ధనశక్తియుతమైననే ఋణపరమాణువుల నాకర్షించి దేనవైపునకే ప్రవహింపజేయును గాని ఋణశక్తిపూరితమైనయెడల అట్లు సాగనీయదు. ఈ జాలమునకు ఆకాశతంతితో సంబంధము కలిగించినచో దానియందు కలుగు మార్పుల కనుగుణముగ దీనియందు కూడ మార్పులు కలిగి ధనశక్తియుతముగను, ఋణశక్తియుతముగను మారుచుండును. ఇందువలన ఋణ పరమాణువులు ఒక మార్గమున ప్రసరించుటయే గాక వీని ప్రసరణము ఆకాశతంతియందు కలుగు మార్పులమీద నాధారపడియుండును. ఈ చిన్నియంత్రము సందేశహరణయంత్రమునందును, సందేశ గ్రాహక యంత్రమునందును గూడ సహాయమగును.

ఇంకొక చిన్నవిషయమును గూడ జ్ఞాపకముంచుకొన్న యెడల తంతిరహిత సంభాషణాపద్ధతియందున్న శాస్త్రవిధానము సుబోధ మగును. ఇదివరకును హర్ట్సు కెరటములను గూర్చి మాటలాడినపుడెల్ల సాధారణముగ నుండు ఒకవిధమైన హర్ట్సు కెరటములను గూర్చియే చెప్పితిమి. ఈకెరటములు ఈక్రింది రూపమును దాల్చి యుండును.

అనగా ఈకెరటముల రూపము క్రమక్రమముగ హ్రస్వమగుచు ఆకారము మారుచుండును. (మొదటివరుస) వీనిని చెమ్మకెరటములని యందురు. పాడికెరటముల యాకారము ఎంత దూరము పోయినను చిన్నగిల్లక రెండవవరుసను జూపబడిన విధముగ నొక్కరీతి నుండును.

చెమ్మకెరటములు






పాడికెరటములు

తంతిరహిత పద్ధతిని సంభాషణమును, సంగీతమును స్థలాంతరమునకు బంపవలెనన్న పాడికెరటములే ఉపయోగకరములు. వీనిని తయారు చేయు విధానమునందున్న సూక్ష్మాంశము లన్నిటిని ఇట వివరింప సాధ్యముగాదు.

ఇప్పుడీ క్రిందిపటమునుండి తంత్రీరహితముగ దూరప్రదేశములతో సంభాషణము జరుప నెట్లు సాధ్యమగునో విశదమగును.


1. ఆకాశతంతి, 2. వదనిక, 3. పాడికెరటములు, 4. విద్యున్నియామక ద్వారయంత్రము, 5. భూమితంతి, 6. పాడికెరటములను తయారుచేయుయంత్రము.



సందేశహారయంత్రము　　　సందేశగ్రాహకయంత్రము

ప్రథమమున ఆకాశతంతియందు పాడికెరటములను 1వ సంఖ్యగల యంత్రముచేత ప్రవేశపెట్టుదురు. ఇవి టెలిఫోనువంటి యంత్రమునుండి ప్రవహించి 2వ సంఖ్యగలచోట చెప్పబడుచున్న మాటలచేతనో, లేక గానముచేతనో మరి ఏ ఇతర ధ్వనుల చేతనో తత్తద్ధ్వానుగుణముగ వికృతి నొందుచుండును. అట్లు వికృతినొంది ఈ పాడికెరటములు 1వ సంఖ్యగల ఆకాశతంతినుండి నానాదిక్కులకును ప్రసరించి దూరమునందున్న ఒక సందేశగ్రాహకయంత్రమునందలి ఆకాశతంతిని తాకిన వెంటనే అందుండి ఆయంత్ర గర్భమునకు ప్రసరించి విద్యున్నియామక ద్వారయంత్రముచే సంస్కృతములై వరల టెలిఫోనువంటి యంత్రమునుండి ప్రయాణించి 2వ సంఖ్యగలచోట కర్ణిక (Ear-piece)నుండి మనకు వినబడును.

దీనినిబట్టి ఒకదేశమున నున్నవారితో దూరదేశమునందున్న ఇంకొకరు సంభాషణము నెంతసులభముగ జరుపగలరో విశదమగును. క్రింది పటమును చూడుడు.



ఎడమవైపునందు భూభాగము హిందూదేశమునందలి మదరాసుపట్టణ మనుకొందము. కుడివైపు నందు భాగము జపానుదేశమునందలి టోకియో నగరభూభాగ మనుకొందము. మదరాసునందున్న 'క'యను నొకగొప్ప వర్తకుడు జపానునందలి 'య' అను నొక గొప్ప వర్తకునితో మాటాడగోరును. 'క' తనసాధారణ టెలిఫోను తీసికొని దానియందు 'ట' యను టెలిఫోనుకార్యస్థానమువారికి తాను జపానుదేశమునందొకనితో మాటాడగోరుచున్నానని చెప్పును. వారు వెంటనే ఆ టెలిఫోనునకును, 'హా'యను సందేశహార స్థానమునకును 'గ'యను సందేశగ్రాహక స్థానమునకును తంత్రీసంబంధము గలుపుదురు. సందేశహార స్థానమువారు పంపు హార్ట్సు కెరటములవలన జపానునందలి టోకియోసందేశగ్రాహకస్థానము వారు 'య' అనువానితో హిందూదేశీయు డొకడు మాటాడ గోరుచున్నాడను సంగతిని టోకియో టెలిఫోను కార్యస్థానమువారికి తెల్పుదురు. వారు 'య' వర్తకుని ఇంటనుండు టెలిఫోనుతో అచ్చటి సందేశహార, సందేశగ్రాహక యంత్రములకు సంబంధము గలుగజేతురు. అప్పుడు 'క' 'య' లకు సంభాషణ జరుగును. 'క' మాటలు మదరాసు టెలిఫోను కార్యస్థానమునుండి సందేశహార స్థానమునకు వెళ్లి అచటినుండి హార్ట్సు కెరటరూపముగ ప్రసరించి జపానునందలి సందేశగ్రాహకయంత్రముల మూలముగ టోకియో టెలిఫోను కార్యస్థానమునను, అటనుండి 'య'కును వచ్చి వినబడును. 'య' యొక్క మాటలును అట్లనే తననగరమునందలి సందేశహార యంత్రమునుండియు, మదరాసునందలి గ్రాహకయంత్రమునుండియు 'క'కు వచ్చి వినబడును.

వీరి మాటలను వీరిద్దరేగాక ప్రపంచమునందెవ్వరు గాని యున్నను తమ సందేశగ్రాహకయంత్రముతో వినగలరు. తంత్రీరహితపద్ధతిని ఈదిక్కొకటి కలదు. ఈచిక్కును తొలగించుటకై చాలపరిశోధనలు జరుగుచున్నవి. కాని రహస్యముగనుంచ సాధ్యము లేక అందరును వినదగు విషయములందు ఇట్టికష్టము లేవియు నుండ జాలవు. కావుననే మనము మూడునాలుగు నూర్ల రూపాయలవెలకు ఒక మంచి సందేశగ్రాహక యంత్రమును కొని మన ఇంటియందుంచుకొన్న యెడల నానాదేశములందుండు సందేశహారక యంత్రములనుండి పంపబడు వార్తలను, వృత్తాంతములను, సంగీతమును వినగలము.

కాని ఇందొక యనుమానము గలుగవచ్చును చాలసందేశహార యంత్రములు ఒకటేసారి హార్ట్సుకెరటములను బంపుచుండిన యెడల మన సందేశగ్రాహకయంత్రమునందవియన్నియు చేరి విన


టికీ అవసరముగలుగదా యని తోచవచ్చును. ఈగందరగోళమును తొలగించుటకే వేరువేరు సందేశహర స్థానములకు వేరువేరు కెరటపు నిడివిని నియమితము చేసియున్నారు. గాన మన సందేశగ్రాహక యంత్రములను అభిమత సందేశ హరస్థానమునకు గల కెరటపు నిడివికే శ్రుతిచేసి (Tuning) అక్కడనుండి వచ్చు కెరటములు దప్ప మిగత వేవియును ప్రవేశించి యనర్థము చేయకుండునట్లు జేయవచ్చును. ఈ విషయమునకు సంబంధించినట్టియు, తంత్రీరహిత సందేశ హరగ్రాహక పద్ధతికి సంబంధించినట్టి మిగిలిన అంతర్జాతీయ విషయములను గూర్చి యోచర్చించి నిర్ధరించుటకై ఒక అంతర్జాతీయసంస్థగలదు. ఆ సంస్థ యొనరించు నియమ నిబంధనలకు లోబడి నానా దేశములవారును తమదేశమునందలి తంత్రీ రహిత పద్ధతిని నడుపుకొనవలెను.

తంత్రీరహిత పద్ధతి మూలముగ ప్రజలకు ఉపన్యాసముల నొసగియు, వార్తల దెలియజేసియు, గాయకశిఖామణుల సంగీతమును వినిపించియు, నానా విధములుగ ప్రజలకు జ్ఞానాభివృద్ధిని గలిగించ ప్రయత్నించని దేశమే లేదు. కొన్ని దేశములందు ఈ భారమంతయు ప్రభుత్వమే వహించియున్నది. కొన్నికొన్ని ప్రదేశములందు ప్రత్యేకసంస్థలీ కార్యములను జరుపుచుండ ప్రభుత్వము ఆసంస్థలకు తగు సహాయముమాత్రము చేయుచున్నది. దగ్గరగనున్న దేశము లందలి గానమును, ఉపన్యాసములను వినుటకుగుం లేక ౩౦ రూపా యలస్వల్పమూల్యమునకు వచ్చు చిన్న సందేశ గ్రాహక యంత్ర ములను గొని ఇంట నుంచుకొననివారు ఇంగ్లాండు మొదలగు దేశము లందు అరుదు. కూలివారి ఇండ్లలో గూడ ఇది చాల ఇండ్లలో నుండును. కావునే ఇంగ్లాండు దేశమునందు ఎట్టివారికిని జ్ఞానాభి వృద్ధికి ఎంతయో అవకాశము గలదు. ఇంతప్రయత్నమునకు ప్రభు త్వమువారికి సందేశగ్రాహకయంత్రము నింట నుంచుకొనువారు చెల్లించు రుసుము చాల స్వల్పమే. కొన్ని దేశములలో ఈ రుసుము సంవత్సరమునకు ౪ రూపాయలైన గూడ లేదు.

ఈ శాస్త్రజ్ఞానాభివృద్ధివలన మానవునికి ఎన్ని యనుకూలము లేర్పడినవో మానవజీవిత మెంత ఆనందప్రదమైనదో చెప్ప నలవి గాదు. ఓడలో ప్రయాణించునప్పుడు సముద్ర మధ్యమున నేదైన అపాయము సంభవించినయెడల దిశదిశలకును వర్తమానమంపి ప్రాణ సం రక్షణము చేసికొనవచ్చును. వాయువిమానములనుండి సంభాషణము నడిపించుటకు సాధ్యమగుట ఎంత ఉపయోగకరమో చెప్పనవసరమే లేదు. నానా దేశములవారును ఒకరినిగూర్చి యొకరు సామరస్యము వహించి వివిధ హేయభావములను వహించుటకు బదులు నేడు తంత్రీరహిత పద్ధతిమూలముగ ఒకరొకరిని గూర్చి ఎక్కువగ తెలిసి కొనుచు పరిచయముచేసికొనుచు అన్యోన్య స్నేహమభివృద్ధి చేసికొను టకు అవకాశము మెండుగ గలదు.

ఇట్టి మానవాతీతములగు కార్యములను నెరవేర్ప గలిగిన శాస్త్రజ్ఞుల నేమని కొనియాడగలము! జ్ఞానాభివృద్ధికై, శాస్త్రాభి వృద్ధికై తమ జీవితములను ధారవోసిన శాస్త్రజ్ఞులు పాశ్చాత్య దేశములందెందరో గలరు. జనసామాన్యము గూడ జ్ఞానార్జనమునకై వలయు శ్రద్ధ గైకొనుచున్నది. అట్లనే మనముగూడ జ్ఞానార్జనము నకును, జ్ఞానాభివృద్ధికిని పాటుపడిన గాని హిందూదేశము ప్రపంచమున నగ్రస్థానము వహింపజాలదు.






శ్రీ రాజేంద్రప్రసాదగారు; అనంతపురంజిల్లా, పెనుగొండలో శ్రీ యస్. వెంకటరావుగారి చిత్రశాలయందు.



గుంటూరు ఖద్దరు సంస్థానమున శ్రీ రాజేంద్రప్రసాదగారు.



శ్రీ రాజేంద్ర ప్రసాదగారు; భీమవరంలో శ్రీ అంకోల వెంకటసుబ్బారావుగారి



శ్రీ రాజేంద్ర ప్రసాదగారు; మదనపల్లిలో.

హృది; గెలువఁ దలఁచు నన్నా
సుదతి రతివెు రతియితరము సుతయుజ్ఞమగుఁగా.

అవ:—ఒకతె యొకని ప్రవాసదినము
నాఁటి ముచ్చటను దెలుపుచున్నది:

వేమాఱు లరుగుచుండును;
వేమాఱులు మరలుచుండు వెనుకకుఁ, గలికీ
వేమాఱుఁ గౌఁగిలించును;
వేమాఱులు చనుదుననుచు వీడ్కోలిచ్చున్.

అవ:—నాయకుని ప్రేమాతిశయము
వచసి యభిమానవతియగు నాయికను గని
పరనాయికాసఖ యన్యోక్తితో ననుచున్నది:

హారుసిర సెక్కితి వని తెగ
మురిసెదు శశిరేఖ! యట్లు మురియకు; చండీ
చరణాబ్జధూళి దుఃసెడు [త్రుటిన్.
తతి నెఱిగెదు దీనిఫలముఁ దడయు తొుక

అవ:—ఒకతె యొకనితో నన్యోక్తితో
ననుచున్నది:

దమలం దూఱుచుఁ, దిట్టులు
వడుచుం దెంచుకొని కాలిబందము, సిగ్గున్
బిడియంబు విడిచి యేటికిఁ
కేడఁ దిరిగెదు పరుల దొడ్లఁ జేలను వృషమా!

అవ:—చౌర్యరత మింపుగా దని
వాదించు సతనితో నొకఁ డనుచున్నాఁడు:

తడికసందు నుండి తమి నిచ్చు పూఁబోఁడి
యధరబింబ మానునట్టి నన్ను
వేయికనులవేల్పు వేడుకపడి చూచు
నమృతరసముఁ గ్రోలు చవులఁ బెట్టి.

అవ:—ఒకఁ డొకదంపతుల ప్రవాస
మునాఁటి ముచ్చటను దెలుపుచున్నాఁడు:

అశ్రు లురులుఁగఁ గన్నుల నతివ! పొమ్ము
వెనుక కని పల్కుఁ; బ్రియకాంత! వెళ్లి రమ్ము
యనుఁ బరస్పర మిటు సాఁగ నంపు లంప
నాలుమగలకుఁ బాలిపోర ప్రాఁకెఁ బ్రొద్దు.

అవ:—ప్రణయకోపమును వహించి
యున్న తన వెనుకఁబడిన నాయకునితో
నాయిక యనుచున్నది:

ఓయి! వెన్నిచ్చిన సధర్మయుద్ధమునకుఁ
బూని వలరాజు వదలు తూపులను బోలి
నాదు వీపున గ్రుచ్చెడు నీదు నూర్పు
లుల్లమును వ్రీల్చుచున్నవి పెల్లిదముగ.

అవ:—చెలికత్తె నాయకునితో ననుచున్నది:

పగట నణఁగి మణఁగి వర్తిల్లుఁగాని యీ
పిల్ల చిడ్వెలాన మెల్ల కేల్క
బగటిపూట నడఁగి ప్రజ్వరిల్లును రాత్రి
తీతినిఁ గొన్ని మందుచెట్లు ప్రియుఁడ!

అవ:—నాయికానాయకు లెల్లపుడు
రతిక్రీడలఁ జేలు గృహామె గృహమని
యొకతె యనుచున్నది:

వలరాచకయ్యమునఁ గ
ట్టలుకఁ జెలులు జుట్టువట్టి యన్యోన్యము ని
చ్చలుఁ బెనఁగు పాడుకొంపయు
విలపత్సోధంబు లాఁతి విపరీతమగున్.

అవ:—నాయకుఁడు రజస్వలయగు
నాయికతో ననుచున్నాఁడు:

అశపుట్టంగ ముద్దాడ నాఁపఁజాల
కెదురుపలితెంచు నాకు ని ల్లెంతదవ్వు
పరుగువాఱుదు వందక తరుణి! నీడ
కరణి నెం తేఁగినను గోడవలకుఁగాదె?

అవ:—ఒకతె యొకనితో ననుచున్నది:

ఘాటిచివి లోకమున నోటిపేఁటదీఱ
లలనవగు రూపరేఖావిలాసవిభావ
యువకదంబంబు నీయింటి యుతకలెత్తఁ
బ్రతిదిన మమర్చుచుఁ బ్రయాసపడెద విపుడు.

అవ:—అసమయమున రతి నభిల
షించు నాయకునితో నాయిక యనుచున్నది:

ఒకమూల గురులు వాకిట; [చెలుల్
నొకమూలం జిలుక మొకరి, యొకమూలఁ
ఒకమూలఁ బిల్ల; కేక నో
పికఁబట్టుము ప్రొద్దుగ్రుంకు వేగమె ప్రియుఁడా!

అవ:—ఒకరి ముచ్చట నొకతె చెప్పు
చున్నది:

కాళులం జిమ్మియున్న పలాలరాశిఁ
గని యలుక చేస్తు వృషభంబుఁ గట్టి మోఁకఁ
గాఁపుపిల్లయు మఱఁదియు దాఁపునిలిచి
యొండొరులఁ జూచుకొని నవ్వుచుండి రెదఁద.

అవ:—ఒకదంపతుల ముచ్చట నొకతె
తెలుపుచున్నది:

మరుని తూపుల పిండు దగ్గఱకుఁ దార్ప
వదలకయు మానదీక్షను మదనకేళిఁ
దేలుచున్నను దంపతుల్ త్రెస్సిపోక
ప్రిదులకయు మానపు గ్రంథి పొదలు నల్లె.

ఆంధ్రుని చిత్తవృత్తి



లాలోచీ

ఏ.యన్.భూషన్

[ఏకాంకనాటిక]

*　　*　　*　　*

పాత్రలు

*　　*　　*　　*

శేషూబాయి:—నేపాళిఅంగన. పాతికేళ్ల వయస్సు. భర్తను కోల్పోయి ఆరునెలలైంది. అంతగా విచారంతోగాదు, సంఘభీతిచే బయటికి పోవటంలేదు యింకా.

నరహరి:—మాధవరావు బ్రతికివుండి వకీలువృత్తి సాగిస్తున్న కాలంలో గుమాస్తా. ఆయనగతించినా యజమానురాలి అనుగ్రహంతో యింకా నౌకరీలోవుండి, ఆవిడలావాదేవీవ్యవహారాలు చూస్తున్నాడు. నలభైయేళ్ల పడిలోవున్నా ఓకన్ను శేషూబాయిమీద వేసేవుంది, క్షేమభీరు అందుకోదానికి మనస్సు దృఢపర్చుకొన్నాడు.

జగన్నాథం:—తీవ్రమైన వడ్డీవ్యాపారంతో మిద్దెలు మేడలు కట్టి యింకా డబ్బుల్లోనే మునిగి తేలుతున్న వైశ్యశిఖామణి. అతని వృత్తికి వుండవలసిన కఠినహృదయం, నిర్మొహమాటం పూర్తిగా గలవాడు. ముప్ఫైఅయిదు నలభై మధ్య వుంటుంది వయస్సు.

రత్నాబాయి:-అరవై దాటిన ముసలి. శేషూబాయికి దూరంగా సంబంధి. తనవా రెవ్వరూ లేకపోవడంచేత చాలాకాలంనుంచీ శేషూబాయిని భర్తని కనిపెట్టుకొని వుంది. కష్టకాలంలో శేషూబాయికి వంట చేసిపెడ్తూను, ఓదార్పుమాటలు చెప్తూను వున్నది.

*　　*　　*　　*

[శేషూబాయి ఇల్లు- రెండస్తులది. క్రిందిహాల్లో దృశ్యం. సోఫాలు, కుర్చీలు, టేబిళ్లు. ఓ కుర్చీలో మూలగా శేషూబాయి కూర్చున్నది విచారంగా. తెల్లని అంచు మైసూరు సిల్కు చీరకట్టుకుంది. ముఖాన బొట్టుమాత్రంలేదు. కాని దూరాన్నుంచి చూచి ఆమెను విధవని అనుకోడానికి వీల్లేదు. అయిదుపాయల వాలుజడ బుజంమీదనుంచి ముందు వక్షోజంమీదికి వ్రేలాడుతోంది. టైము సాయంత్రం. కాని యింకా దీపాలవేళ కాలేదు. హాల్లోవున్న పటాల వంక వెర్రిగా చూస్తూ ఏదో తీవ్రంగా యోచిస్తూంది శేషూబాయి.]

రత్నాబాయి:—(వంటసాలలోనుంచి హాల్లోకి ప్రవేశిస్తూ) శేషూ, ఎన్నిమాట్లుచెప్పినా వినవుగదా. ఎందుకిల్లా పెంకెపట్టు

వస్తావు? ఏం ప్రయోజనం చెప్పు, ఆరోగ్యం చెడ్డమేనా మరేమన్నా వుందా? అనుకున్నాం అంతా సరిగావుంటుంది, సంసారం వృద్ధి అవుతుంది-సుఖంగావుంటావు అని. కాని విధితప్పుతుందా మరి? ఆయన కాలంతీరింది- వెళ్లిపోయినాడు. ఇక వున్నవాళ్లం మనకే కష్టం. అంతేపోయె అప్పుడే ఆరునెలలు. ఎంతకాలమని అట్లే తల్చుకుంటూ ఏడుస్తావు? లాభమేమన్నా వుందా? అట్లామార్చుని దొడ్లో తోట లోకైనా ఒక్కమారుకూడా కాలుకదపకుండా ఏమిటిచెప్పు? నీఆరోగ్యం ఎందుకేనా పనికివస్తుందా? చెడ్డ తర్వాత చేసేదేముంది ఇక? చెప్పి చెప్పి నా ప్రాణం విసుగు వస్తోంది. లే, పద. తోటలో అట్లా షికారుచెయ్యి కాస్సేపు. లే, రోడ్డువెంట పోయేవాళ్లు కనపడరులే. చీకటిపడును. పద శేషూ.

శేషూబాయి:—ఎందుకుపిన్నీ, అన్నిసార్లు చెప్పడం? నీచేత చెప్పించుకోడం, బతిమాలించుకోడం నాకోసరదా అనుకున్నావా ఏం? నామనస్సు బాగుంటే నాకొకరు చెప్పాలా ఏం? నా యౌవనం - నాఆశలు - నాస్వప్నాలు - నాసౌఖ్యం - అన్నీ ఒక్కమారుగా మట్టిలో కలిసిపోయినాయే యని నేను దిగులుపడ్తూంటే, ఏమిటో చెప్తావు. పారితేకళ్లు నిండినయ్యోలేదో అప్పుడే నాజీవితం అస్తమించింది. ఇక—నాకు ఆరోగ్యమెందుకు-చల్లగాలి ఎందుకు-షికార్లెందుకు-హాయి ఎందుకు? నట్టేట మునిగిన నావ నయ్యాను. అదృష్టవశాన మంచి పెళ్లిసంబంధం కుదరడం, ఆయన వెంటనే ప్లీడరీ వృత్తిలో ప్రవేశించడం, మంచి రాబడివుండడం అంతా నా అదృష్టమే అని పుర్విళ్లూరాను. తడవారం ఎనిమిదేళ్లేనా గడవలేదు. అంతా బోర్లపడ్డది. ఇంకెందుకు బతికి. అయ్యోరామ! నాదీ ఒకబ్రతుకే!

రత్నాబాయి:—అవును శేషూ, నువ్వు అనుకున్నావు, మేమూ అట్లాగే సనుకున్నాం......కాని విధి తప్పుతుందా మరి? విచారపడ్తే పోయిన అవకాశం, ఆనందం తిరిగి లభిస్తాయా? దేవుడు నీయందుంటే అన్నీ తిరిగి సమకూర్తాయి నీకు.

శేషూ:—ఎందుకు అట్లా ఎత్తి పొడుస్తావు! ఏం మళ్లీ పెళ్లి చేసుకొని సుఖపడతా ననుకున్నావా? నాచేత కాదు అల్లాంటిపని. ఒకరి దగ్గర హృదయపూర్వకంగా అన్నీ తీసుకొని, అనుభవించి, తిరిగి మరొకర్నా? అబ్బా! నాకు చెప్పకు అల్లాంటి మాటలు.

రత్నాబాయి:—శేషూ, నీకింకా చిన్నతనం పోలేదు. నా మాటలు అర్థంచేసుకోలేకున్నావా ఏం? ముందుజీవితంమాట ఆలోచించు. ఈ ఆరుకెల్లకేం, ముందు అరవై ఏళ్లూ ఎట్లా గడుస్తాయో ఆలోచించు. నేను నిన్ను కనిపెట్టుకుంటూ ఎంతకాలం కాశ్వతం. నీకుమాత్రం ఎవరున్నారు? వున్న పదివేల ఆస్తి ఎంతకాలమని మన్నుకుంటుంది చూసికోం, మొదట మోహం ఎవరికేనా వుంటుంది, మమకారం, అభిమానం. కాని అవసరాన్ని బట్టి నడుచుకోవాలి? మొగాడుగాని, ఆడదిగాని జీవితంలో అందులో చిన్నవయస్సులో ముఖ్యంగా, ఒంటరిగా వుండడానికి

సాధ్యం లేదు. రెండు అరసున్నాలు కలిస్తేగాని సున్నాగానట్లు స్త్రీపురుషులు కలిస్తేగాని జీవితంలో సుఖంలేదు. పెద్దదాన్ని నాకి మాత్రం తెలుసు.

శేషూ:—పిన్నీ, ఆయుష్కాలం దానికైనా వాదనలో గట్టి పోవవు. కాని నువ్వు ఎంత చెప్పు వెయ్యి చెప్పు, నా మనస్సు మారుతుందని తోచదు......(కొంచెం చెవియొగ్గి) అదిగో, బయట ఎవరో పిలుస్తున్నారు. గేటు తీస్తున్నట్టుంది. వెళ్లి చూడు.

(రత్నాబాయి హాల్లోంచి తొందరగా నడిచిపోయి చూస్తుంది. మూడు నాలుగు నిమిషాల్లో తిరిగి వచ్చి) శేషూ, ఎవరో జగన్నాథంట. అవసరంగా నీతో మాట్లాడాలిట. వీల్లేదంటే వినడంలేదు.

శేషూ:—గట్టిగా చెప్పు. నావంట్లో బాగుండలేదనికూడా చెప్పు. వెళ్లి గుమాస్తావుండగా రమ్మను.

రత్నాబాయి:—(వెళ్లి, తిరిగి రెండునిమిషాల్లో తిరిగివచ్చి) చెప్పాను శేషూ. కాని వినడం లేదు. శుద్ధ మొండిమనిషిలా వున్నాడు. ఎవరో ప్రాణం పొయ్యేపనిట, అత్యవసరంట, వరండా మెట్లెక్కాడు అప్పుడే. లోపలికి తోసుకువస్తాడేమోనని (ద్వారంవంక చూస్తూ) అదిగో రానేవచ్చాడు. అమాయకంగా (వెనుకకు రత్నాబాయి మండువాలోకి పోతుంది. శేషూబాయి పైట సవరించుకొని కుర్చీలోంచి కదలకుండా పెడముఖం పెడుతుంది.)

జగన్నాథం:—(కొంచెం జంకు చూపులున్నా, నిర్భయత్వం ప్రకటించే గమనంతో ప్రవేశిస్తాడు. నడివయసు. ఆజానుబాహువు. నైష్ఠిక బ్రహ్మచారి వుండాలిసిన లక్షణాలన్నీ పూర్తిగా వున్నాయి. చేతిలో కాగితాల దస్తరం.) క్షమించాలండీ బాయమ్మగారూ, తోసుకు లోపలికి వచ్చినందుకు. మొహమాటం పోతే లాభం లేదు. పని అవసరం కాబట్టి, ఆలస్యంచేస్తే నాకు నష్టం కాబట్టి-

శేషూబాయి:—(ఓరగా, కొంచెం కోపం స్ఫురింపజేసే కళ్లతో చూస్తుంది.)

జగన్నాథం:—క్షమించాలి...కోపంవద్దు...మీరే నమకుంటా బాయమ్మగారు, పొరపాటుకాదుగదా, నాది.

శేషూబాయమ్మ:—(ఉరిమిచూస్తూ)......బాయమ్మగారు ఏమిటి...శేషూబాయమ్మగారూ అని పూర్తిపేరు అనడానికి నోరు తిరగదా ఏం?

జగన్నాథం:—చిత్తం, చిత్తం...క్షమించాలి...అసలు పేరు ధపన్యాస జ్ఞాపకంరాలేదు. అట్లాగే పూర్తిపేరు నోటినిండాపట్టి ఉచ్చరిస్తాను...అంతకన్నానా, నా పనిఅయితేసరి.

శేషూబాయి:—(ఇంకా కోపంగానేచూస్తూ) మీరెవరో నాకుతెలీదు. మర్యాదలేకుండా ఎందుకిల్లా తోసుకురావడం? అ

వున్నామని తెలీదూ ?... అదీగాక మావొంట్లో
ఓపి, రేపుప్రొద్దున గుమాస్తావుండగా

కూడ వసూలు లేదు. అయినా మీరు పెట్టిన సెల గడువుదాకా ఆగే వాణ్ణే. కాని నాకు చిక్కులన్నీ ఓమారుగా చుట్టుకున్నాయి. నేను బాకీ వున్నవాళ్లందరూ పీకుతున్నారు. రేపు ఆఖరురోజు. చెల్లించక పోతే నా దుకాణంల్లో సరుకులన్నీ జప్తుచేస్తారు. ఇంటికి మీదకు కూడా దండెత్తుతారు. అంచేత మీదుమిక్కిలి కల్గి వచ్చాను.

శేషూబాయి:—(అతని అమర్యాద ధోరణికి కొంచెం నవ్వుకుంటూ) అంతా నిజమే కావచ్చు. కాని రేపటిలోగా యివ్వలేను. కావచ్చు మీ కష్టాలన్నీ...నిజమే.

జగన్నాధం:—నాతోడు, క్షమించాలి మాటుమాటికి, కల మీదికి వచ్చింది. మీరు యిచ్చితీరాలి సైకం, తప్పదు.

శేషూబాయి:—తప్పదూ? ఏమి టా ధిమాకి? సెలదాకా యివ్వడానికి వీలుపడదు. ఏమి టా మొటతనం, చెప్తూంటే?

జగన్నాధం:—మొటుతన మేమిటమ్మా. నాకు యివ్వాలి కింది అడుగుతున్నానా, ధర్మం చెయ్యమంటున్నానా? నా అవసర మేమిటో గ్రహించారా? రేపు ఆవెస్గలంతా నన్ను చుట్టుకొస్తే ఏం చెయ్యను? (ఆవేశంతో) ఏంచెయ్యనంట?

శేషూబాయి:—ఏమి టా కేకలు? త్రోవా పోయేవాళ్లంతా వింటారు.

జగన్నాధం:—వింటే విన్నీ. నాకే మంచిది. భయమ నాకు? ఆమాత్రం తెలీదు మీకూ.

శేషూబాయి:—అంతా తెలుసు. సెలలోపలగా దమ్మిడీ గూడా యివ్వడానికి వీల్లేదు. ఈ అవసరానికి ఎక్కడేనా సర్దుకో.

జగన్నాధం.—దమ్మిడీగూడ వీల్లేదూ? ఏం కాకాకనమమ్మా. ఆ చిక్కనీరుసీట్లదొంగ్తరు సోపేం వేయా, లక్షలూ గదిలో సెల్లో పొరేసి దాచానను కున్నావా?...(ఆవేశంతో) నాకు యివ్వాలిసిన తొత్తుగాడుకులు, క్షమించాలి మాటుమాటకి, ఒక్కడూ యివ్వడు. రమణయ్యాత్రియింటి కడితే ఊళ్లో లేరన్నారు. నరసింహారావు దగ్గర కడితో జబ్బుతో మంచంలో వున్నాడు. శేషాచలపతి, తల్లి చావుతో కర్మలోవున్నాను. నేనేం ఉరిపోసుకు నేదా రేపు. ఇవ్వ లేకపోయినాకా. నామాట ఎట్లావున్నా, నావ్యాపారం ఖూనీ కాస్తా మున్గుతుంది. బుద్ధి గడ్డితిని యీ అడ్డమైనవాళ్లకీ అప్పిచ్చాను. వడ్డీమాట దేవు డెరుగున్నాడు. అసలుగూడా అంతర్ధానమయ్యేట్టుంది. మీ లేమీ యిట్లా ఏడిపిస్తున్నారు నన్ను. నోళ్లమండిపోతోంది. బాయి-క్షమించాలి-శేషూబాయమ్మగారూ.

శేషూబాయి:— ఎందుకు వృథాగా గొంతుచించుకోవడం? నా మనస్సు మనస్సులో లేదు.

జగన్నాధం:—"మనస్సు మనస్సులో లేదు!" నా మనస్సు మనస్సులోవుందీ? యమదూతల్లాగ వచ్చిపడ్తారు, రేపు ఆ బాకీదార్లు. ఏడుకొట్టేటికి తయారవుతారు, ప్రొద్దున. అరికాలి క్రింద నిప్పు… నట్టుంది. శరీరం,మనస్సు,మెదడు,కళ్లు, … అబ్బా అబ్బా ఎల్లాంటి చిత్రకూటంలో యిరుక్కున్నాను. … యిరుక్కున్న ఎలుకపని నయం. బాయమ్మ, క్షమించాలి, బాయమ్మగారూ, మీకు తప్పదు. ఇచ్చితీరాలి. ఏమైనా సరే.

శేషూబాయి:—అబ్బా! నీవెర్రితనం, మొటతనంతో మనస్సు యింకా చెదిరిపోతోంది. ఆఖరుమాట చెప్తున్నాను. లోభిగా ఏమీఅందదు. కచ్చితంగా అంతే. గలభాచేసి లాభం …

జగన్నాధం:—(కోపంతో వొణుకుతూ) ఆఖరుమా… అది?

శేషూబాయి:—అవో. ముమ్మాటికీ.

జగన్నాధం:—అందాకా నన్నేంచెయ్యమంటా… కేం బదులుచెప్పను? నాఅవస్థ కాస్తయినా ఆలోచించారా. … మీకా? మెల్లిగాచెప్తూంటే తెలీటంలేదు కాబోలు. ఆఖరుమాట … చెప్తున్నాను. సొమ్మిచ్చిందాకా యిక్కణ్ణుంచి కదలను-ఏం… చూస్తా.

శేషూబాయి:—మనిషివా దున్నపోతువా చెప్తూంటేను … దాన్ని ఒక్క తెలుసుచేసి ఏమిటి దౌర్జన్యం? మర్యాద తెలీదు బుద్ధి…

జగన్నాధం:—(ఆగ్రహంతో లేచి, కోరమీసాలతో) … ఓపికపట్టి వింటున్నాను. ఏమిటమ్మ మాటలు … సొ… యిచ్చి, మాటలాడుతావా? చూస్తాను ఎవరడ్డంవస్తారో. చ… యిక్కడనుంచి. (కొట్టవచ్చేటట్టుగా చెయ్యిఆడిస్తాడు.)

[శేషూబాయి కెవ్వుమంటుంది, ప్రక్కనవున్న … గబగబ మేడమీదికిపోతుంది...లోపలనుంచి రత్నాబాయి … చీకటిగాళ్వంచసెంచూచి, కృష్ణ కొక్కకుంది. హాలుమధ్యనున్న … చలువరాతిదోమలో లైటు వెలుగుతుంది. జగన్నాధం … కుర్చీలోవుంటాడు. అదిదే సమ్మానికి ఆవకాని మెల్లగా...]

రత్నాబాయి:—ఏమిటయ్యా, యిందాకటినుంచీ … న్నాను, మహాదర్భన చేస్తున్నావు. పరాయిస్త్రీతో మాట్ల… నన్న ధ్యాస లేకుండా యిష్టమొచ్చినట్టు వాగుతున్నావు. అమ… చెప్పింది తెలీడంలేదు. ఒంటరిది ఏంచేస్తుంది. సమాస్తా తర్వాత.........

జగన్నాధం:—(విసుగుతో) చాలు, చాలేనమ… చెప్పవచ్చావు. అసలు అదిదేమయింది, యిహానీవు. ప్రాణం కొచ్చికేసుకొస్తే, ఏమి కే మర్యాద?

రత్నాబాయి:—ఏమిటయ్యోయ్, మాటలు బరిగా రా… ఎవ్వరనుకున్నావో, ఏమిటో, పోలీసుకు కబురంపింది, గెంటిస్తాను బయటికి. అసలు ఎవరి అనుకూలంమీద వచ్చా…

జగన్నాథం:—(లేచి, చేతుల్తో సవరదీస్తూ) పో, పోరమ్మా. రౌడీవాళ్లను చాలామందిని చూశాను. కోపమొస్తే కదా, అదిరిస్తే చాలనుకు న్నారేమో. రానీ, పోలీసులు రానీ, ఏం చేస్తారో చూస్తాను. (చేతుల తో తెరుస్తాడు... రత్నాబాయి కూడ కన్పించ లేదని లోపలికి వెళ్ళిపోతుంది.)...అబ్బ...ఈదినం ఎక్కడికిపోయి దాక్కోవటాలు ఎందుకా యిల్లాగ? మొక్క ఎదురౌతోంది. తెల్లవారితేచాలు ఎవరిమొహం చూస్తానో. ఇదో...రాను, రాను. అరిచి అరిచి గొంతుకూడ అరి పోతోంది. మనస్సు బేజారయింది...నెలఆగాలిట. నెలగాదు ఒక్క క్షణం ఎల్లా? తెల్లవారితే వచ్చిపడ్తారు. ఇక్కడుంటేటట్టుకుని రాత్రే ఎక్కడికైనా ఎగిరిపోనా? ఏమంత్రగాడిదగ్గరకైనా వెళ్లి బుట్టలో కాని మాయమైపోనా? దిక్కుమాలినలోకం, పోనీకదా కష్టాల్లో వున్నాడని అప్పిస్తే, యిదీ పితలాటం. ఇదిగదా అవస్థని ఎవ్వరికీ చెప్పుకోలేకపోతే వచ్చేకష్టం. అబ్బ! వొళ్లంతా మండిపోతోంది. ఏంచె య్యను ఏంచెయ్యను? మనస్సు బాగులేదుట ఆడదానికి. నామనస్సు పాడైపోయింది. ఆపని అయిపోయిందిగాని, మీదపడి రక్కేద్దును, కొరికేద్దును. అట్లా అనిపిస్తోంది నాకోపం (పైనగదిలో సంభాషణ వినబడుతోంది. మాటలు స్పష్టంగాలేవు) అదిగో ఆడాళ్లు యిద్దరూ మాట్లాడుకోవటం ప్రారంభించారు. కొంపతీసి చావగొట్టరుగద యిద్దరూ కలిసి. లేకుంటే పోలీసుల్ని పిలవనంపలేదుగద. వున్నదంతా చాలక మోసంగా వస్తుంది. అయ్యో బాబోయ్! చల్ల గాజారి యింటికి వెళితే? పోతే, అదేగొడవతిరిగి, ప్రొద్దున్నే సిద్ధమవుతారు మూకలంతా. ఇహ ఆగరు.

(ఇంతలో మెట్లమీద కాళ్లచప్పుడు. తర్వాత మాటలు. "అమ్మాయి! నామాటవిను. వొద్దు. ఆపనివొద్దు. వాడు కాటకుడిసి." "ఫర్వాలేదు, పిన్నీ, నాకుతెల్సు ఏంచెయ్యాలో.")

బాబోయ్, ఏదో కొంపముంచేందుకే వచ్చింది. కానీ, యిం కా వచ్చి అదిరిపోతే ప్రయోజన మేమిటి?

(శేషూబాయి మెట్లుదిగివచ్చి అక్కడున్న అర్చినంటి, దీపం వెలుగులో నిల్చుంటుంది. తల్లో గంపెడు మల్లెపూలు. బంగారు పట్టు చీరెలు ఎలెక్ట్రిక్కు కాంతిలో ధగధగా మెరు స్తాయి. నాటకంలో నటకురాలు కొస్తరు, సినిమాలో నాయకురాలు చేస్తరు చమకుతో, భావవికలతకల్గించే వయ్యారంతో, చక్కలిగిలి పెట్టే చూపులతో నిల్చుంది...జగన్నాథం ఒక్కమారుగా నిర్ఘాంత పోయి నుదురు మిటకరించి, నిదానించి రెప్పవాల్చకుండా చూస్తాం డిపోయి, కనపడేవ్యక్తి నిజమా కల్లా అని.)

శేషూబాయి:—ఊం.

జగన్నాథం:—ఆం.

శేషూబాయి:—తర్వాత.

జగన్నాథం:—క్షమించాలి.

శేషూబాయి:—తర్వాత.

జగన్నాథం:— (తడబడుతూ) క్ష-మిం-చా-లి.

శేషూబాయి:—(చిక్కరింపు నవ్వులో) ధైర్యమంతా-

జగన్నాథం:—మాయమైంది.

శేషూబాయి:—ఎందుకో?

జగన్నాథం:—(తనలో) చచ్చినంత వొట్టు, యింతవరకు కన్న దేనా యీలాంటి పిల్లని చూస్తే! ఇందాక చీకట్లో ఆ నల్లచీరలో వుంటే ఏమీ గుర్తించలేకపోయినాను ఆడదాని అందాన్ని! మనుష్యులు అందంగా వుంటారని తెలుసుగాని యింతా? ఇదేమిటి, వొళ్లంతా కంపరమెత్తుతోంది. ఏం వానుతానో కొంపతీసి. దబ్బురాకపోతే పోయింది గాని, తప్పానిదయ్యా కళ్లతనివి తీరుతోంది.

శేషూబాయి:—(కొంచెం ముందుకువచ్చి పైట ముందుకూ వెనక్కూ విసురుతూ) ఏమిటి ఆలోచన?

జగన్నాథం:—(గాబరాతో) ఏ-మం-దీ

శేషూబాయి:—అయినా?

జగన్నాథం:—మీరేనా అని చూస్తు-న్నా-ను.

శేషూబాయి:—నేనుగాక మరి?

జగన్నాథం:—నిజంగా చె-ప్తా-ను.

శేషూబాయి:—తెలుసు-చెప్పబోయే దేమిటో.

జగన్నాథం:—క్ష-మిం-చా-లి.

శేషూబాయి:—తర్వాత?

జగన్నాథం:—మాట రావ-టం-లే-దు.

శేషూబాయి:—రానీవద్దు.

జగన్నాథం:—(వణుకుతో) ఇంత-అం-దం-చే-సెక్క-దా

శేషూబాయి:—నా అందంతో నీకేం పని?

జగన్నాథం:—క్ష-మిం-చా-లి. ఆగక-చెప్తు-న్నా-ను.

శేషూబాయి:—ఆడవాళ్లని ఎప్పుడూ చూడలా?

జగన్నాథం:—చూ-చా-ను. మా-బట్టల-షాపుకు వస్తూంటారు చాలా-మంది.

శేషూబాయి:—మరి?

జగన్నాథం:—కాని-ఇ-ల్లాం-టి-అం-దం-ఎప్పుడూ,

శేషూబాయి:—చాలు అంతటితో ఆగప్పు.

జగన్నాథం:—క్ష-మిం-చా-లి. ఆ-గ-క

శేషూబాయి:—వచ్చిన పని?

జగన్నాథం:—పూర్తిగా మరిచిపోయి-నా-ను.అది-త-ర్వా-త చూడవచ్చు.

శేషూబాయి:—అందాకా?

జగన్నాథం:—మీ-దయ-, నా-అ-దృ-ష్టం.

శేషూబాయి:—(రెండుచేతులతో నూ- జడలోపూలు సవరించుకుంటూ- రెండడుగులు ముందుకువేసి-) ఎంత-మొ త్తం?

జగన్నాథం:—(అవిడెపోజుకు భ్రమసిపోయి, అప్రయత్నంగా) అబ్బా

శేషూబాయి:— (పెదవులమీద చిరునవ్వు ఆడిస్తూ) ఏమిటి బాధ?

జగన్నాథం:—అబ్బా!-ఏం-చెప్ప-ను.

శేషూబాయి:—మొత్తం?

జగన్నాథం:—దానికేం గానీండి, శేషూబాయమ్మగారూ, నాళ్లు ఎంతో పుణ్యంచేసుకున్నాయి, యివ్వాళ! నాతోడు-క్షమించాలి, నిజం చెప్తున్నాను- మిమ్మల్ని- యీ విధంగా- యింత అందంతో- మొదలేచూచి వున్నట్టయితే- నిజం చెప్తున్నాను. ఆవిధంగా, కటువుగా- మోటుగా- మాట్లాడకపొయ్యేవాణ్ణి.

శేషూబాయి:—అంటే- అందమైన ఆడవాళ్లతో ఎట్లా మాట్లాడాలో తెలుసన్నమాట.

జగన్నాథం:—యథార్థం చెప్తున్నాను- బాయమ్మ- క్షమించాలి- శేషూబాయమ్మగారూ- ఇప్పుడంటే- ఏళ్లువచ్చి మీద పడ్డాయిగాని- ఒకప్పుడు నేనూ- వయస్సులోనూ, వయస్సుయొక్క ఆవేశంతోనూ మిలమిల లాడుతూండేవాణ్ణి. కనీసం ఎనిమిదిమంది పిల్లలతో నేనా ప్రేమసాగరంలో యీదివుంటాను. మామూలు రకంవాళ్లుగాదు సుమండీ- కళ్లలు వత్తిస్తారే- అలాంటి అందం- పోకడలు గలవాళ్లు. కాని ఒక్కమాట చెప్తాను. అనుభవంవల్ల. ఆడదానంత-చంచలత్వంగలదాన్ని మరోటి ఎరగను- క్షమించాలి. ఎంచేతా?

శేషూబాయి:—పాపం! విచారకరమైన విషయమే! ఎవరుండుగురు మోసం చేశారుగాబోలు! ఆడవాళ్లంటే భిన్నాభిప్రాయం. స్త్రీలంటే మా అయిష్ట అమితాభిమానం.

జగన్నాథం:—అశాభంగమే కాకుండా, మనోవ్యథే కాకుండా పైసాక్కూడా మోసం. కనీసం ఎనిమిదివేలేనా తగలేసివుంటాను, ఆ ఎనిమిద పాదరసంబుడ్లమీదా, నమ్ముతారో లేదో.

శేషూబాయి:—పాపం, అంచేతే కా

జగన్నాథం:—మీరు లభించడం కేవలం ఆయన పూర్వ సుకృతం. కాని విధివశంచేత ఆ స్వల్పకాలం మీ సౌఖ్యం ... దానికి......పాపం! నోంభరితాన్ని లేని యీచిన్న వయస్సులో విడిచివెళ్లాడు.,.పాపం!...ఎంత ధీరుడు? క్షమించాలి- అడుగుతున్నాను.


శేషూబాయి:—నా వయస్సుతో నీకేం పని? పాతికేళ్లు అప్పుడు?



“ఏమిట్రా చేస్తున్నావు” అని




అ. భా. రాష్ట్రీయమహాసభా కార్యనిర్వాహక సంఘసమావేశము, చెన్నపురి.



౧౭-వ ఆంధ్రరాష్ట్రీయ మహాసభ, విషయనిర్ణయసంఘము, కాకినాడ.



15-వ ఆంధ్రరాష్ట్ర మహాసభ, కాకినాడ; పతాకా ప్రతిష్ఠానంతరము.



౧౫-వ ఆంధ్రరాష్ట్ర మహాసభ, కాకినాడ; పతాకా ప్రతిష్ఠకు పూర్వము.



...ఆర్. సుబ్బమ్మగారు, బి. ఏ.
...శ్యపట్టభద్ర, మదనపల్లి థియసాఫికల్ కాలేజి విద్యార్థిని.



అత్యం సత్యవతీదేవిగారు.
డిస్ట్రిక్టుబోర్డు మెంబరు, పడమటి గోదావరిజిల్లా.



డా. సుమిత్రాబాయి శ్రీఖండే.



శ్రీమతి అంగుళీయబాయి, ౧౫. సం. వయస్సు
[illegible] ఆస్పిరిపరు వి. యస్. శివస్వామిగారి కూతురు.
విమానముల నడపుటకు నేర్చుకొన్న భారతీయ యువతి.



శ్రీమతి కుముదవల్లమ్మాళ్ళు, ౧౯. సం. వయస్సు
చెన్నపురి అడ్వకేటు వి. యల్. నరసింహాచారియారుగారి కూతురు.
విమానములను నడపుటకు నేర్చుకొన్న భారతీయయువతి.



శ్రీ మాడపాటి హనుమంతరావుగారు,
నిజామురాష్ట్రాంధ్ర మహాసభాధ్యక్షులు.



శ్రీమతి మాడపాటి మాణిక్యమ్మగారు,
నిజాంరాష్ట్రాంధ్ర చతుర్థ మహిళాసభాధ్యక్షురాలు.



శ్రీ డా. అచ్చమాంబగారు,
ఆంధ్రరాష్ట్ర మహిళాసభాధ్యక్షురాలు, గుంటూరు.



శ్రీ బి. కామేశ్వరమ్మగారు,
ఆంధ్రరాష్ట్ర మహిళాసభాధ్యక్షురాలు, కాకినా

జగన్నాథం:—నిజంగా? పద్దెనిమిదని నేను నిశ్చయించు న్నను. ఎందరు హిందూ స్త్రీలనో చూచాను. పాతికేళ్లకే అర పిల్లల్నికని, ...క్షమించాలి...యాభైయేళ్ల ముసల్లు అవుతారు. కే సంతాన మేమీ కల్గలేదు గాదూ?

శేషూబాయి:—లేదనుకో...అ పైన?

జగన్నాథం:— పొరపాటు క్షమించాలి... మాధవరావుగారికి వుండే వేన్నివారీత్య...పాపం- వీరిట్లా వొంటరి అయినారే

శేషూబాయి:—ఒంటరినైన మాట నిజమే...కాని ఒంటరిని గా కాలేదు. (రెండడుగులు ముందుకు నడుస్తుంది.)

జగన్నాథం:— రామ, రామ...నే నా అభిప్రాయంతో ... అంటే నాలుక కోస్కుంటాను.

శేషూబాయి:— అవునవును, నాకుతెలుసు...(నీలపు బల్బు వున్న స్విచ్ నొక్కుతుంది. నాటకంహాల్లో మెరుస్తరు, హాలంతా వింత రంగుతో నిండిపోతుంది. ఆకాంతిలో శేషూబాయి కళ్లను మెరపిస్తూ అతనికి అడుగుదూరంలోకి పోయి)...ఎంతమొత్తం అన్నారు. ఇచ్చే ఏర్పాటుచేస్తాను త్వరగానే.

జగన్నాథం:—(అందుబాటుదూరంలో తిరుక్కుతుంటున్న ఆ అపూర్వవ్యక్తిత్వానికి గాబరాపడి తత్తరపాటుతో) ఆఁ- దానికేం లెండి ... తర్వాత చూడొచ్చు. అబ్బా. (మెలికరిస్తాడు.)

శేషూబాయి:—(అతని ఆవేశాన్ని గమనించనట్టుగా, అతను యిదివరదాకా కూర్చున్న కుర్చీమీదున్న కాగితాలకట్ట పైదాన్ని తీసి చూస్తూ) ఓహో ఇది మాఆయన వస్తూరే. నాక్కూ తెలుసు... (చదువుతూ) రెండువేలు...నాతో ఎప్పుడూ చెప్పనైనా లేదు. (కాగి



తాన్ని యింకా ఉలకిస్తూ, ఎక్కువ వెల్తురుకోసం ఓరగా తిరుగుతుంది. ఆ తిరుగుడులో ఆమెనాలుజడ జగన్నాథం బుజానికి కొట్టుకుంటుంది. కదలికలో కల్గినగాలికి పైట చెరుగుజారి అతనిశరీరాన్ని స్పృశిస్తుంది........ఆ అపూర్వ స్పర్శసౌఖ్యంలో వొళ్లుమరచి, శేషూబాయినీ వక్షం వెనక్కునుంచి వొరి గి—చుంబనక్రీడలో ... తా మూ నిగాయని ఊహిస్తుంటాడు......

శేషూబాయి ప్రోనోటును చూస్తున్నట్టుగానే వుంచి, చప్పున దాన్ని ముక్కలు ముక్కలుగా చింపి ...లున వెనక్కు తిరిగేసరికి జగన్నాథం డీలౌతాడు...లేనిపోనికోపం తెచ్చిపెట్టుకొంటూ)...ఏమిటి చేయబోతున్నావ్ బద్మాష్ గా—(అని ఉరికేసరికి అతను నిలుబెల్లా వొణికి—కుతూ పణమూచకంగా కొంగుపట్టుకొని "ఒక్కమారు, దాంతో లాలోచీ-రాత్రి" అంటూండగా—తటాలున ప్రక్క తలుపు తెరుచుకొని "ఏమిట్రా చేస్తున్నావు" అని గర్జిస్తూ నరహరి దుడ్డుకర్రతో ప్రవేశిస్తాడు. జగన్నాథం కుక్కిన పేనులాగా ప్రాణాలు బిగబట్టుకొని సింహద్వారంవేపు మెల్లగా దారితీస్తుండగా, చింపిన కాగితంముక్కల్ని అతనినెత్తిమీద ..., శేషూబాయి ముందువాసైపు వెళ్తుంది......జగన్నాథాన్ని వాకిట్లోకి తరుముతూ—)

నరహరి:—ఛీఛీ సిగ్గు...యింతధైర్యంవచ్చిందిగా. నాడెన్నుంచి ఆశతో కనిపెట్టుకుంటి, యీ ఆరునెల్ల

...దుడ్డుకర్రతో ప్రవేశిస్తాడు."

నుంచీ అడ్డమైనవాళ్ళకి చేస్తూ, ప్రేమభిక్షను ఆశిస్తున్నా నే నిట్లాగే వున్నాను...మధ్య పానకంలో పుడకలాగు నువ్వొచ్చావేం?... రాణీ బాగానే అయిందిలే...పో...ఎక్కడన్నా యీ ప్రస్తావన దగ్గరగా అన్నావా అంటేచూడు (లాఠీఅందిస్తూ) దీంతో నడ్డివిరిగిపోతుంది. ప్రాణాలతో పోతున్నావు...గుళ్లో కొబ్బరికాయలు కొట్టు...పో

రత్నాబాయి:—(ఉద్వేగంతో లోపలికివస్తున్న శేషాబాయిని కలుసుకొని) ...ఎంత ఘోరకార్యం శేషా...వెనకా ముందూ ఆలోచించకుండా ఆకోమటాడితో అంతసేపు...ఆఁ- ఏం మాట్లాడావు...ఏంచేశావు......బయటికిపోయి వాడు చాటిస్తే... పరువూ మర్యాదా- ఏమన్నా -ఆఁ- కల్పించుకు మధ్యవస్తావా అంటే, వాడు కోటమనిషి, ఏంచేస్తాడో అని భయంతో వూరుకున్నాను- ఏంపని శేషా యీవేషం నువ్వు.

శేషాబాయి:—ఛీస్సి, నేనేం మతిమాలినదాన్ని అనుకున్నావా? ఆత్మగౌరవం, నీతినియమం తెలియనిదాన్నా? ఆకోమటి పిరికి, అల్పసంతోషి అని నాకుతెలుసు. చూపుల్తోనే కరిగిపోయి, కరిగించే రకం. అదిగోచూడు చించిన దస్తావేజు కాగితాలు... ఒక్కటే ఎత్తుతో రెండుపిట్టలు రాలి, పొదుపు... ఇక దుగా తప్పుచేసినా, ప్రయోజనం లేదు... ఈలాభానికి మన్నా తిరిగి వాడికి యివ్వాలనుకున్నావేమో!... ఇదిగో చూడు, తడన్నా తాకలేదు. సమయానికి కంగారుపడేసి, సాధించాను. కాదూ?

రత్నాబాయి:—మా అమ్మే...ఎంతపన్నాగండేవి ...కొంగుమాత్రమే తాకించి కొనసాగించావు కార్యం.

నరహరి:—అంతకు పైగాపోతే కూడా తప్పులేదుగా ...తపస్సుచేస్తూ కాన్స్టిట్యూయెన్సులు ప్రాక్సీజులకోసం కున్న నే నిట్లాగే వున్నాను. అరగంటక్రితం వచ్చి ఆ వెధవాయకు మిలమిలచూపులు, పైటకొంగుతాకులు, నవ్వులు, కిలకిల మాటలు, ఉపోద్ఘాత చర్యలన్నీ! రోజాలా రూపి! కాలమహిమకాదూ? రాణీ, లాలో...

అలవాటు ౧.



జేబుదొంగ పరధ్యానముతో తనజేబునేతాను——

ఆంధ్రవాఙ్మయాభివృద్ధికి కొన్ని సూచనలు

దేశిరాజు రామదాసు

పదియవ శతాబ్దము నుండి ౧౯౩౫ సం. వరకు గలకాలములో సద్భవమందిన గ్రంథములను సింహావలోకనము గావించుచో, నింకను తెలుగు భాషయందలి గ్రంథరచన ప్రారంభదశయందే యున్నట్లు విస్పష్టము కాగలదు. పందొమ్మిదవ శతాబ్దమున వీరేశలింగముగారు జన్మించినవఱకును గల వాఙ్మయములో నొక్కశాఖయైన పద్యవాఙ్మయమే యభివృద్ధి నందుచువచ్చినది. ఆ వాఙ్మయమైనను వివిధ వాహికలతో ప్రవహించినదనుటకు వీలులేదు. పురాణములు, ప్రబంధములు, శతకములు. వానియందైనను ఒక్కొక్క తెగకు చెందిన యుత్కృష్ట గ్రంథములు ఇరువది యిరువదియైదువరకు మించియుండవు. ౧౯౫౧ సం. నందు ఇంగ్లీషుభాషలో ఒక్క నవలలే పదునొకండువేలు వెలువడినవి. అట్టియెడ ౧౯౫౦ సం. వరకు గల తెలుగువాఙ్మయము పరిశీలించినచో పట్టుమని పదివేల గ్రంథములు లేవు. అందులోను ముక్కాలు మువ్వీసమువఱకుపైని 'నూకాలమ్మ దండకము', 'పోలేరమ్మదండకము', 'అచ్చన్న శతకము', 'బుచ్చన్న శతకము' మొదలైనవి. ఇట్టివానివలన వాఙ్మయాభివృద్ధియైనదని యెవ్వరనగలరు? "అంతా కవులముగామా! అంతింతగ కందపద్యమల్లగలేమా?" అన్నలోకోక్తిని సార్థకపరచుటకు పుట్టినవేగాని వేఱుకాదు.

పందొమ్మిదవ శతాబ్దమువఱకు కవిత్వమొకటే కావ్యాలలో ప్రవహించుటకు కొన్ని కారణములు కలవు. అప్పటివఱకు కవీశ్వరులకు వృద్ధియో, గొప్పయో రాజపోషణ ముండినను లేఖనసౌకర్యమును, ప్రచురణ సౌలభ్యములు నుండెడివికావు. అదిగాక కవీశ్వరులను పోషించువారి యభిరుచినిబట్టియు కవిత్వమునకు శృంఖలము లేర్పడెను. కావున నంతవరకు గల లోటు క్షంతవ్యము.

పందొమ్మిదవ శతాబ్దమున వీరేశలింగముగారు కవితాప్రవాహమున కానకట్టుకట్టి అనవసర సాగరసంగమునుండి తప్పించి వివిధమైన కాల్వలగుండ ప్రవహింపజేసి ప్రజోపయోగమునకు బనికివచ్చునట్లుగా వాఙ్మయాభివృద్ధికి బునాదిరాయి వైచిరి. కాని నిజమైన ప్రారంభదశ ఇరువదియవ శతాబ్దముతోడనే ప్రారంభమైనదని చెప్పవలెను. ఈ ముప్పదియైదు సంవత్సరములనుండియు వాఙ్మయసౌధమునకు బునాదు లేర్పడుచున్నవేగాని నిజమైన యభివృద్ధి లేదు. విజ్ఞానచంద్రికాగ్రంథమండలి, ఆంధ్రభాషాభివర్ధనీసమాజము, సరస్వతీ గ్రంథమాల, ఆంధ్రప్రచారిణీ గ్రంథనిలయము, వేగుచుక్క గ్రంథమాల మొదలైనవన్నియు భాషయం దొకవిధమైన చంచలనమును గలిగించినమాట నిక్కయము. అయినను విజ్ఞానచంద్రికా గ్రంథమండలివారి గ్రంథములు తప్ప భాషకు నిజవికాసమును, శాశ్వతత్వమునుగూర్చు గ్రంథములు పొడమలేదనియే చెప్పవచ్చును. కాని యీ దరిమిలా నెలకొల్పబడిన యాంధ్రగ్రంథమాలయు కొంతవఱకు స్థిరత్వమువహించు గ్రంథములను ప్రకటించుచున్నది. ఈ సందర్భమున సంవత్సరాది సంచికలను ఏటేట ప్రకటింపబడు ఆంధ్రపత్రికానుబంధ గ్రంథములుగా నూహించునది.

ఏదెట్లయినను ప్రస్తుతము ఇంగ్లీషు, ఫ్రెంచి, జర్మనీ మొదలగు పాశ్చాత్యభాషలతో సరిపోల్చకొనుట మన తిలకు తగని పనియైనను మన హిందూదేశమునందలి బంగాళి, మరాటీ, గుజరాతి మొదలగు భాషలతో సరిపోల్చుకొన్నను మన భాషయందలి గ్రంథరచన సౌధసౌధముయొక్క ప్రథమసోపానమునం దున్నదని చెప్పుటకు మిక్కిలి విషాదము గొల్పుచున్నది.

దీనికి కారణ మేమి? గ్రంథకర్తలా? దేశముయొక్క ఆర్థికదుస్థితియా? ప్రజలయందు విద్యాసక్తి లేకనా? తగినప్రచారము గావించు సాహసికులైన విద్యాప్రచారకులు లేకనా?

దేశమందలి యార్థికదుస్థితి దీనికి కారణమనుటకు వీలులేదు. ఏలనందురా, యుద్ధఋణము, వీరుల భూకంపనిధి, క్వెట్టా భూకంపనిధి, రజతస్వారాజ్యనిధి మొదలగు నెన్నియోనిధుల కాంధ్రులు తమ న్యాయమైన సహాయము జేసి పేరొందిరి. నిత్యమును క్రిమినల్ సివిల్ వ్యాజ్యములకం ననవసరమైనదానికంటె నధికమైన ధనప్రవాహమును పారించుచున్నారు. తమ కవసరమైన యేకర్చులను త్యజించలేదు. తమ దర్జాలను, షోకులను యథారీతిగనే సాగించుచున్నారు. అట్టి కూడ నార్థికదుస్థితి కారణము కాజాలదు.

ప్రజలయందు విద్యాసక్తి లేమియా యనుచో నదియును గాదు. గయోపాఖ్యానమును లక్షప్రతులను గొని, భక్తచింతామణి, ప్రసన్నయాదవము మొదలైనవి యేబదివేలకుపైగా చలామణి సాగించి, పనికిమాలిన యే రైల్వేపుస్తకమునైనను ఇచ్చవచ్చినట్లుగా గొని యాదరించు ప్రజలకు విద్యాసక్తి లేదని చెప్పుటకు వీలులేదు. అయిన దీని కారణము లేమిటి? గ్రంథకర్తలులేమి, అంతకంటెను ముఖ్యాతిముఖ్యమైనది సాహసికులైన విద్యాప్రచారకులు లేమి.

గ్రంథకర్తలు భాషాసేవ చేయుచున్నను, నిజమైన దీపకళికలాంధ్రభాషయం దుద్భవింపలేదు. మినుకు మినుకు మనుచున్న వారైన

ప్రజాబాహుళ్యమున కప్పుకుల్లు. దీపకళిక యెట్టివాడని మీరు ప్రశ్నింపవచ్చును. ఎవడు విపులగ్రంథకర్తయో, ఎవని గ్రంథములు ప్రజారంజకములై యాహ్లాదమును గొలుపుచు, నూతన సమస్యలను సూచించుచు నూతన సందేశ మొసంగునో, ఎవని గ్రంథములు భాషాం తరీకరణమున కనువై, యందును హృదయంగమములై యొప్పారునో యట్టివాడు నిజమైన దీపకళిక. విపులగ్రంథకర్త లున్నారు. కాని వారి గ్రంథములు నిస్తేజములు. "మాలపల్లె", "రేంకిపాటలు", "సుభద్రావిజయము" మొదలగు నే కొద్దిపాటి హృదయంగమ మైన గ్రంథము లున్నను, "మాలపల్లె", "రేంకిపాటల" గ్రంథకర్తలు ఇంచు మించుగ నా గ్రంథములతోనే యణగారియున్నారు. అదిగాక కొం దఱు గ్రంథకర్తలకు, తమ రచనల కాదర్శ మేమియు లేక తమ పరిసర ముల నున్న యే కొద్దిపాటిమంది ముఖస్తుతివలె కాన్పించుచున్నది. ఆకారణముచే వారి గ్రంథములకు స్థిరత్వము లేదు. చేడు పొగడ బడెడు గ్రంథము రేపు దూషింపబడుచున్నది. ఈ జడను ఆదర్శము నుండి తప్పకుండ గలవారే నిజమైన భాషాసేవకులు. అట్టివారికొఱకే మన మెదురుచూడవలసియున్నది.

అట్లు చెప్పుటచే నేపాటివారైనను చెప్పుకోదగ్గ కవీశ్వరులు లేరా యన్నచో వావిలికొలను సుబ్బారావుగారు, విశ్వనాథ సత్యనారా యణగారు, తిల్లావఝ్ఝల శివశంకరశాస్త్రిగారు, చిలకమర్తి లక్ష్మీ నరసింహంగారు మొదలగు కొద్దిమంది యుండుటచేతనే వాఙ్మ యము ప్రారంభదశలో నున్నదని చెప్పుటకు వీలైనది.

కవీశ్వరులలో నింకొకలోపము కనుపించుచున్నది. నాట్యకళ కును, నవలావాఙ్మయమునకును నేమాత్రమును భేదముపాటించుటలేదు. ప్రదర్శనయోగ్యములగు నాటకములు సాధారణముగా నెంత చిన్న విగా నుండిన నంత మంచిది. చదువుకొని యానందింపదగ్గ నవల యెంత విపులముగా నుండిన నంత మంచిది. విపులమైన నవల వివిధ ములైన, స్వభావసిద్ధములైన పాత్రలనిర్మాణమునకును, కల్పనలకును ననుకూలపడును. ఆకారణముచేతనే పాశ్చాత్యదేశమున నవలారచయిత లును, నాటకకారులును వేరు. షేక్స్పియరు, ఇబ్సను, మీటర్లింకు మొదలగు నుత్తమోత్తమనాటకకారులు నవలారచనకు గడంగరైరి. అట్లే హాల్కేయిన్, విక్టరుహ్యూగో, అలెగ్జాండరు డ్యూమాసు, స్కాటు మొదలగువారు నాటకరచనకు గడంగరైరి. అట్లే బంగాళీ భాషయందు పేరెన్నికగన్న పాంచకాడీదేవు, బంకించంద్రచటర్జీ మొదలగువారు నవలలనేగాని నాటకములను వ్రాయ దొరకొనలేదు. ద్విజేంద్రుడు నాటకములనేగాని నవలలను వ్రాయ పూనలేదు. కాని యిది యొక కేవలనియతి యని తలపరాదు. రవీంద్రుడు, టాల్స్టాయి మొదలగు కొందరు దీనికపవాదము. ఇది నిక్కముగా కవియొక్క అభిరుచిశక్తిసామర్థ్యములలో నున్నది.

ఈసందర్భమున విపులగ్రంథకర్తలగు బళ్లారి కృష్ణమాచార్యులు గారు, కోలాచల శ్రీనివాసరావుగారును నాటకరచనకు గావించిన సేవ ప్రశంసాపాత్రము గాకపోదు. ఇరువురును కేవలము నాటకము లనే రచించిరి. ఇరువురును విపులగ్రంథకారులు. నాట్యకళ ననుసరించి కొద్దిపాటి సవరణ లవసరమైనను, ఇరువురి కథాసంవిధానములును మనోజ్ఞమై ప్రజల కుత్సాహమును, దృశ్యకావ్యములయం దాసక్తియు జనింపజేసినవి. వీరియనంతరము తిరుపతి వేంకటేశ్వరకవులు, బలిజే పల్లి లక్ష్మీకాంతముగారు, కాళ్లకూరి నారాయణరావుగారు, చిలకమర్తి లక్ష్మీనరసింహంగారు మొదలగువారు పలువురు నాటక రచనకు సమర్థతతో గడంగెను. ఆంధ్రభాషకు పాంతిసాహిత్య భాషకు ఘనత తెచ్చి గర్వింపదగిన నాటకములు ... ము లేదనుట నిర్వివాదాంశమైన సంగతి. నవలావాఙ్మయము నాటకవాఙ్మయముకన్న మరి యున్నతదశలో లేదు. సరస్వతీ గ్రంథమాల, ఆంధ్రప్రచారిణీ గ్రంథమాల మొదలగువారు నవ లలు, నాటకములు ప్రచురించుచున్నను, అవియన్నియు ననువాద ములే. నూటికొకటి రెండు స్వతంత్రము లున్నను అవి చెప్పదగి నంత బాగుగాలేవు. నవలారచనలో కొంతవఱకు పేరొందదగ్గవారు వేంకట పార్వతీశకవులు, భోగరాజు నారాయణమూర్తిగారు, శేషవరపు వేంకటశాస్త్రిగారు, చిలకమర్తి లక్ష్మీనరసింహముగారు మొదలైనవారు.

వీరందఱిలోను ఆంధ్రదేశమందు దీపశిఖవలె ప్రకాశించువారు చిలకమర్తి లక్ష్మీనరసింహకవి. ఇతను వీరేశలింగముగారివిధమ సంతరిం చెను సామర్థ్యముతో భాషను వివిధవాహికలలో ప్రవహింపజేసెను. నాటకములు స్వతంత్రములు, అనువాదములు, నవలలు స్వతంత్రములు, అనువాదములు, జీవచరిత్రలు, వాచకపుస్తకములు మొదల నవి పెక్కు రచించి భాషాసేవ గావించెను వీరి శైలియు భావ పుట్టని సొమ్ము. ఇతని గ్రంథములయందే నిజమైన యాంధ్రత్వ భావయందును, భావశబలతయందును ఉట్టిపడుచుండును. విపులగ్రంథ కర్త యనుటయేకాదు. ఇతని గ్రంథములకున్న విపుల ప్రచారము ఆంధ్ర భాషయందింకెవ్వరి గ్రంథములకును లేదు. గణపతి గ్రంథమును లక్షప్రతు లకు పైగా అమ్ముడుపోయినది. ప్రసన్నయాదవము మొదలగు కొన్ని గ్రంథములు ఏబదివేలకు పైగా నమ్ముడుపోయినవి. హేమలత ... భాషలకుకూడ పరివర్తింపబడినది. కావుననే కొంతవఱకు కాశాజ ముగా నున్నను, రెండు విషమపరిస్థితులలో బడి భాష నలిగిపో చున్నది. సాహంకారులై యూరక ఒసంగినను పుస్తకముల వ్రాల్లని కవులు, గ్రాంథిక గ్రామ్యభాషావాదజనిత మాత్సర్యము కొరకు గ్రంథముల కొకరు లఘుత్వ మాపాదించు కుత్సితభాషాసేవకు

విద్యావ్యాప్తికంటెను, ఆర్థికదుస్థితికంటెను, గ్రంథకర్తల ద శతకంటెను గూడ ముఖ్యాతిముఖ్యమై భాషకు చెదుగు చేదుకు తెరికట్టుచున్నది సాహసికులైన విద్యాప్రచారకులు లేమియే. ఆం భాషకు మొదటిదియు, పేరెన్నికగన్నదియు నగు వావిళ్ల రామస్వా

శాస్త్రిలు అండు సన్సువారి కంపెనీ తప్ప మఱియొకటి సర్వతోముఖ ప్రచారము గావించు కంపెనీ లేదు. అదియును చెన్నపట్నములో నున్నది. దాని నామమాత్రమైన "బ్రాంచీలు" బెజవాడ, రాజమండ్రి, విశాఖపట్నంలలో నున్నను, అందులో నేవియు సకాలమునకు పోజ నగా నుండవు. ఇకను గ్రంథమాలలో నొకమారు ప్రకటింపబడిన గ్రంథములు పునర్ముద్రణ నొందవు. అదియునుగాక గ్రంథమాలాధి కారులు తమపద్ధతులకు విరుద్ధములైన గ్రంథములను ప్రకటింపజాలరు. ప్రకటించిన నైనను కాలనియమాదులచే నే కొద్ది గ్రంథములకంటెనో హెచ్చు ప్రకటింపజాలరు. అందుచే నుత్తమాదర్శములతో వ్రాసిన గ్రంథములైనను కర్తలు తమ పెట్టుబడులున వైచుకొనవలసినదే. ఈ నిరుత్సాహామే యుత్తమగ్రంథము లుద్భవించుట కాటంకకారి యగు చున్నది.

బెజవాడ, ఏలూరు, రాజమండ్రి మొదలగు పట్టణములలో నచ్చటచ్చట కొద్దిగా విద్యాప్రచారకసంఘములు లేచుచున్నవి. అవి గ్రంథాలయ పుస్తకముల ప్రచారమునకేగాని తదితర గ్రంథప్రచారమున కింతగా పూనుకొనలేదు. నిజమైన విద్యాభివృద్ధియు, భాషాభివృద్ధియు జేకూరవలె నన్నచో నాంధ్రదేశమునందు ప్రతి పెద్దపట్టణమునందును విద్యాప్రచారకసంఘముల యేర్పడుటయే గాక వారు గొందఱు సంచారకుల నేర్పాటుచేసి పల్లెలయందును గ్రంథవిక్రయప్రచారములు గావింపవలెను. ఇట్లు గావించినచో నుత్తమగ్రంథములు రచించుటకు ప్రోత్సాహము గల్గుటయేగాక, ఆంధ్రదేశమున మూలకందములగు నెప్పుడును పల్లెలలో విద్యాప్రచారము సాగును. తమ కిష్టమగు అనేక గ్రంథములు వారు సులభముగా కొనుక్కొని పఠించుటకవకాశము లేర్పడును. అబ్బూరి రామకృష్ణరావు, రాయప్రోలు సుబ్బరావు, విశ్వనాథ సత్యనారాయణ, గుండిమెడ వెంకటసుబ్బరావు మొదలగు వారి గ్రంథములు చదువుకొన నుద్దేశించువారికైన లభించు నవకాశము లేకున్నది. ఈ విద్యాప్రచారకులందఱును వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండు సన్సువారివలెనే తమ సొంత ప్రచురణములే గాక కవులు సొంతముగా ప్రచురించుకొను గ్రంథములను కొంత కమిషన్ పద్ధతులపై నమ్మిపెట్టుటయైనను జేసినచో చాల బాగుండును. అప్పు డాంధ్ర రాష్ట్రమునందంతటను ప్రతిగ్రంథకర్తపుస్తకమును లభించుటకు వీలగును. పుస్తకము బాగుండినచో మంచి చలామణి కలిగియుండును. ఏలనందురా యనేకులకు పుస్తకములు చదువవలెనని యాసక్తి గలిగినను పోష్టువార్జి వగైరాలకు జడిసి తెప్పించుకొనువాని సక్తి యుండదు. పై చెప్పిన రీతిగానైనచో పోష్టు ఖర్చులు భరింప నవసరము లేకయే తమకు వలసిన పుస్తకములు తెప్పించుకో వచ్చును. లేదా తమకు వలసిన మఱికొన్ని గ్రంథము లు కొంచెము స్వల్పమైన యంచెకూలితో సులభముగా తెప్పించుకో వచ్చును. కాని ఒక్కొక్క గ్రంథ మొక్కొక్క గ్రామమునుండి శ్రమకోర్చి తెప్పించుకొనుట అత్యధిక విద్యాభిమానులపని గాని సామాన్యులపని గాదు.

ఈ రీతిగా గావించిన నిస్సహాయులగు గ్రంథకర్తలకు కొంతవఱకు బాధ్యత తగ్గించి సహాయముచేసినవా రగుదురు. ఒకవిషాదకరమైన యంశమును మీ రెఱిగియున్నారుకదా. విశ్వవిద్యాలయముచే బహుమతి పొందిన గ్రంథములును ఇంతవఱకు ముద్రింపబడలేదు. న్యాయముగా బహుమతినొందిన గ్రంథములు వెన్వెంటనే ప్రచురింపబడినచో నా యుత్సాహమున నా గ్రంథముల కెంతయో చలామణి యుండును. కాలము దాటించి ప్రకటించినచో వాటికంత విలువ యుండదు. ఈ విషయమున విశ్వవిద్యాలయముకంటెను విజ్ఞానచంద్రికాపరిషత్తువారు మాఱుమడుంగులు సముచితమైనపని గావించిరి. బహుమతి పొందిన గ్రంథములను ప్రకటించుట, బహుమతినొసగుటయు నొక్కసారియే గావించుచుండిరి. కావున విశ్వవిద్యాలయము బహుమతినొందిన గ్రంథములను ప్రచురింప సాహసింపలేనిచో నింక భాషయొక్క దుస్థితి వేరేవచింపవలెనా? గ్రంథకర్తలు జన్మించియు దేశమున కేమి సేవ చేయగలరు? ఇంకను ఒకచిత్రాతి విచిత్రమైన విషయము. అనేక ముద్రితగ్రంథముల నామములేగాని గ్రంథము లిప్పుడు లభించుటలేదు. అవియు సనామకగ్రంథములు కావు. ఆంధ్రవిశ్వవిద్యాలయమువారిచే నింటర్మీడియటుతరగతికి పఠనీయ గ్రంథముగా నేర్పఱుపబడిన నారాయణరావుగారి కాటసారితంత్రి యుత్తమగ్రంథములు విద్యార్థులకు లభింపలేదు. ఎంతటి దుస్థితి! విజ్ఞానచంద్రికా గ్రంథమండలివారిచే బహుమతుల నొందిన విమల, రాణీసంయుక్త మొదలగు నమూల్యగ్రంథములు కొనుటకు బజారులో నిలువలేవు. అవి తిరిగీ ముద్రింపబడునో, లేదో ఎవ్వరికిని తెలియదు. ఇంతకంటెను ఆంధ్రభాషకు దుస్థితి వేరొండు కలదా?

ఆంధ్రభాషయందు చెప్పదగిన నిఘంటువులు లేవు. చెన్నపురి విశ్వవిద్యాలయమువారి(?)ధర్మమా యని శబ్దరత్నాకరమును, నాగేశ్వరరావుగారి ధర్మమున ఆంధ్రవిజ్ఞాన సర్వస్వమున రెండు భాగములును వెలువడినవి. సూర్యరాయాంధ్రనిఘంటువు, వావిళ్ల నిఘంటువు, తక్కిన వన్నియు నెప్పటికిని తయారులోనే యుండును. ఇది ఆరంభదశయొక్క సూచనయే గదా!

ఈ యారంభదశలోనున్న వాఙ్మయమును వివిధశాఖోపశాఖలుగా నభివృద్ధిచేయ మార్గములు లేవా యన్నచో నవశ్యముగాగలవు. ఆంధ్రభాషయం దుద్భవించిన ప్రతి గ్రంథమునకును పదివేలుగాని, అధమపక్షమైదువేలుగాని చలామణికి తగిన మార్గ మేర్పాటు చేయవలెను. ప్రారంభదశలో దీనికై కొందఱు ప్రచారకుల యేర్పఱచిన యేర్పఱుపవచ్చును. పై నుదాహరింపబడిన ప్రచారకులు యావన్మంది వారి వారి ప్రాంతములలో పుస్తకపఠనముయొక్క ఉత్కృష్టతనుగూర్చియు, ప్రకటింపబడు గొప్పగ్రంథములనుగూర్చియు తగిన ప్రచారముచేసి ప్రజ

లలో విద్యాభిలాష హెచ్చింపవలెను. రెండవది గ్రాంటి ప్రోత్సాహము కలిగిన ప్రతి గ్రామమునందైనను రిజిస్టర్డు గ్రంథాలయముల నేర్పరచి ఆంధ్రభాషయందు ప్రకటింపబడు సమస్త గ్రంథములను విధిగా తెప్పించుకొను నేర్పాటు చేయవలెను. దీనివలన పల్లెలలో విద్యాభివృద్ధి, భాషకు గ్రంథాభివృద్ధియుగూడ కలుగును. ఇవి విద్యాభిలాషులును, ద్రవ్యవిహీనులును నగు పేదలకు పెన్నిధులు కావా?

మూడవది స్థానికప్రభుత్వముల యాదరణ. జిల్లాలో సేకముగా జూచినను, హయ్యరు ఎలిమెంటరీపాఠశాలలు, మాధ్యమిక పాఠశాలలు, ఉన్నతపాఠశాలలును కలిసి యారువది డెబ్బదివఱ కుండును. అందుచే స్థానికప్రభుత్వములు (మ్యునిసిపాలిటీలు, జిల్లాబోర్డులు వగైరాలు) రాష్ట్రమందంతటను సుమారొక వెయ్యిప్రతులకు హామీ చెయ్యవచ్చును. దీనికి ధనాభావ మడ్డురాకుండుగాక. ఏలనందురా, నవరు గ్రంథాలయములు విద్యార్థులయొక్కయు, ఉపాధ్యాయుల యొక్కయు విద్యాభివృద్ధికి సర్వవిధముల తోడ్పడును. ఈవిషయములో నొక హెచ్చరిక. జిల్లాబోర్డువారు హయ్యరు ఎలిమెంటరీపాఠశాలల నెంత యధికముగా నెలకొల్పిన నంత మంచిది. ఇట్లు కొలది సంవత్సరములు గడచినచో ప్రాథమికవిద్యాసమస్య చాలవఱకు చులకబడగలదు.

నాలుగు-ధనికులయభిమానముకూడ నీవిషయమున నత్యావశ్యకము. ధనికు లనగా లక్షాధికారులును, కోటీశ్వరులును నని మాత్రమే కాదు నాయాశయము. ఎవని యాయము ఖర్చులకంటె నధికముగా నుండి కొద్దిపాటి మిగులుతో నీలగునో, వారెల్లరు ధనికులనియే చెప్ప వచ్చును. అట్టివారు తమ నిలువలో నంతయు గాకున్నను ఒకటి నాల్గవవంతో, ఒకటి అయిదవవంతో పుస్తకపఠనమునకు వినియోగించుట శ్రేయోదాయకము. ధనాఢ్యులు తమ సంతతివారికి భూవసతి, నగదుమూలమైన యాస్తియేగాక సొంతగ్రంథాలయ మనెడు యాస్తి కూడ నిలువచేయుట యుత్తమోత్తమము. పెద్దవాడిమహాకవీశ్వరు లెల్లరును తమతాతతండ్రులు నిలువజేసిన గ్రంథసముదాయమువలనే అంతటి గొప్పవారైరి. ఆంగ్లభాషయందు పేరెన్నికగన్న రాబర్టు బ్రౌనింగు తమ తాతతండ్రులు నిలువజేసిన యపార గ్రంథరాసులమూలముననే మహాకవి యయ్యెను. నగదుఆస్తికంటె గ్రంథరూపమైన యాస్తిహెచ్చు స్థిరమై శ్రేయోదాయకమైనది. ఇట్టి స్వంత గ్రంథాలయముల నిలువ చేసుకొనదగ్గవారు ఆంధ్రరాష్ట్రమున రెండుమూడువేలకు తక్కువగా నుండరుకదా! కాబట్టి ధనికులు, విద్యాప్రచారకులు, గ్రంథాలయాధిపతులు యావన్మందియు తగిన శ్రద్ధవహించి పుట్టిన ప్రతిగ్రంథమునకును ఐదువేలకు తక్కువకాని చలామణి హామీచేసినయెడల గ్రంథకర్తల కుత్సాహమును, దేశమున భాషాభివృద్ధియు కలిగి యచిరకాలములో నుత్తమోత్తమగ్రంథము లుద్భవించుటకు వీలేర్పడును. పడతెగని ప్రచార మైదారుసంవత్సరములపాటైనను నవంతరము పుస్తకములను కొని చదువవలె ననెడు వాంఛ పెంపొందెత్తి, దేశకాల యుత్తమగ్రంథములకు లక్షలకొలది యేర్పడగలదు.

గ్రంథప్రచారమున కనువైనమార్గములను సూచించి గ్రంథ[ము] తెగలనుగూర్చి చెప్పకుండుట భావ్యముకాదు. అనుకరణము, అనువాదము, స్వతంత్రము అని గ్రంథములలో మూడుతెగలు. అనుకరణము నిన్నివిధముల నధమశ్రేణిలో చేరును. శక్తిహీనమైన స్వతంత్రరచనకంటెను శక్తివంతమైన యనువాదము శ్రేష్ఠము. కాని గుణములుకాని శైలీవంతమైన స్వతంత్రరచన అట్టి యుత్తమరచనలకొఱ కాంధ్రదేశ స్వతంత్రరచన గ్రంథకారుని పటిమను వెల్లడిచేయును. శక్తియుత యనువాదము మూలగ్రంథకారుని యొక్క ప్రతిభను వెల్లడిచేయు కాని యనుకరణ మధమశ్రేష్ఠత చేకూర్చును. అనువాదము శ్రేణిలో చేరినను భాషాసందర్భమున నది విడనాడతగ్గది భాషాంతరీకరణములవలననే ఆంగ్లభాష యంత గొప్పదియై ప్రపంచమునందలి మేటికవీశ్వరుల నందరిని మనము ఇంగ్లీషు ము చేరగలము. వాని యనువాదములు మూలమును బురిడించుచు కవీశ్వరు డాంగ్లభాషయందు రచించెనా యన్నట్లు భ్రమింపజేయు అట్టి మహాకుదిన మాంధ్రభాష కెప్పుడు చేకూరునో!

ఆంధ్రభాషయందు మూలము ననుసరించి పరివర్తింప గ్రంథములు లేవని కాదుగాని, అవి కేవలము బంగాళీభాషనుండి మరి లేక కొద్దిపాటిగా మరాటి, గుజరాతీభాషలనుండి య వచ్చును గాని, ఆంగ్ల, ఫరాశ, జర్మన్యాది భాషలనుండి చక్క పరివర్తనలు లేవు. విద్యుద్వేగముతో పరుగులిడుచున్న పాశ్చాత్య భాషా మహాకవులను విడిచినచో మన సారస్వతము సంపూర్ణత వహింపజాలదు.

ఇదుపరి నవలలు, నాటకముల మాట యటుండనిచ్చినను నాది శాస్త్రములు, చరిత్ర, భూగోళాదులయందును ప్రతీచీభా నుగూర్చి తెలుసుకొని గ్రహించుకున్నచో మనకు గతిలేదు. ఎప్పుడు ఈ. రెండులకు పరీక్షల నందినవారుసహితము వైజ్ఞానికాది విష లలో నాంగ్ల భాషాసాహిత్యమునకు సరము లేక యాంధ్రమున నుటకు వీలగునో, అప్పుడే తెలుగుభాష యభ్యున్నతి పొంది తలపవలెను. అంతవఱకు భాషాభిమాను లెన్నటికిని హాయిగా నిద్రి జాలరు. అట్టి సుదిన మెప్పటికి చేకూరునో!

రంపపితూరీలు

వెంద్యాల వేంకటసుబ్రహ్మణ్యశాస్త్రి

దక్షిణ హిందూస్థానమునందుగల పడమటి కనుమలు ఇంచుమించుగ 'తపతీ'నదిమొదలు కన్యాకుమారివరకు నవిచ్ఛిన్నముగా వ్యాపించియున్నవి. తూర్పుకనుమలు 'మహానది' మొదలు దక్షిణముగా వ్యాపించియుండినను, వీనికి నవిచ్ఛిన్నతకలుగక, గోదావరి, కృష్ణ, పెన్న, కావేరి మొదలగు మహానదులు భేదించుటచే విచ్ఛిన్నత నొందినవి. మఱియు, పడమటి కనుమలు మహారాష్ట్ర కర్ణాటకాది ద్రావిడార్య జాతులకు నివాసములైయున్నవి. అందువల్ల పడమటికనుమలు ప్రయోజనకరములగు శివాజీ మొదలగువారి దండయాత్రలకు నిలయములైయుండెను. కోయ, శబరా ద్యనార్యజాతుల కునికిపట్లగు తూర్పుకనుమలు అప్రయోజనకరములగు కోయశబరాదుల దండయాత్రలకు స్థానములైనవి. మఱియు నవిచ్ఛిన్నములగుటచే పడమటికనుమలలోనుండి బయలుదేరిన దండయాత్రలు శత్రుజనదుర్భేద్యము లగుటకును, విచ్ఛిన్నములగు తూర్పుకనుమలనుండి బయలుదేరిన దండయాత్రలు పరాజయముల నొందుటకును గూడ హేతువులైనవి. మనకుఁ దెలిసినంతవరకు, తూర్పు కనుమలలోనుండి బయలుదేరిన దండయాత్ర(పితూరీ)లలో రంపపితూరీ లనబడునవి ప్రసిద్ధికెక్కియున్నవి.

'రంప' యనునది తూర్పుగోదావరిజిల్లాలో రాజమహేంద్రవరమునకు రమారమి నలువది మైళ్లుత్తరముగా నేటి 'చోడవరము' డివిజనునం దున్నది. ఈ 'రంప' కేంద్రస్థానమై 'ద్వారబంధము చంద్రయ్య' నాయకుడుగాగల పితూరి క్రీ. శ. ౧౮౭౯, ౮౦ సం. రములవాటిది. ౧౯౨౨ సం. రపుప్రాంతమునందలి 'అల్లూరి రామరాజు' పితూరీకిఁగూడ రంపపితూరి యను పేరు కలిగెనుగాని ఆ పితూరీ దారులలో కొక్కఁడును రంప వాఁడుగ డని చెప్పవచ్చును. ఇందు ముఖ్యుల నా పితూరీదారు లందఱును విశాఖపట్టణముజిల్లాలోని నరసీపట్టణపు తాలూకావారే. పితూరీ ప్రదేశములుగూడ గొలుగొండ, ఎల్లవరము (అడ్డతిగిలి), తుని, పెద్దాపురము తాలూకాలలోనివే కాని రంపప్రాంతమున పితూరీ జరిగినట్లే లేదు. కాని అల్లూరి రామరాజుగారి పితూరీకి రంపపితూరీయని పేరు పెట్టుట విచిత్రాంశము. ౧౯వ శతాబ్దాదిని అల్లూరి రామరాజుగారు పితూరీచేసిన ప్రదేశములందే 'శాంతభూపతి' గారి పితూరీ గూడ జరిగెను. దానికి రంపపితూరీ యను పేరు కలుగలేదు.

ఆలోచింపగా ౧౮౭౯ సం. రపు 'ద్వారబంధము చంద్రయ్య, కారం తమ్మయ్య'గార్ల నాయకత్వమున జరిగిన పితూరీనే రంపపితూరీ యని చెప్పవలసియున్నది. ౧౮౭౯—౧౯౨౨ సం. రములలో జరిగిన పితూరీలవంటి పితూరీ లించుమించుగ నాప్రదేశములయందే స్వదేశరాజుల పరిపాలనకాలమునందును జరిగినట్లు గ్రంథస్థ నిదర్శనములు కలవు. నాకుఁ దెలిసినంతవఱకుఁ గొన్ని పితూరీలను గూర్చి వ్రాయుచున్నాఁడను.

(1) కాటయ వేమారెడ్డి (క్రీ. శ. ౧౪౧౬) కాలమున జరిగిన పితూరి,

కొమరగిరిరెడ్డి (క్రీ. ౧౩౮౬—౧౪౦౨) పరిపాలించుకాలమున రంపపితూరీలు జరిగిన ప్రదేశమునందే పితూరీలు జరుగగా నామహారాజు తన బావమఱఁది యగు 'కాటయ వేమారెడ్డిని' ఆ పితూరీల నణఁచుటకుఁ బంపఁగా నాతఁడు ససైన్యుఁడై వచ్చి పితూరీదార్ల నణఁచి వారి ప్రఖ్యాతదుర్గములను బట్టుకొనియున్నాఁడు. పిమ్మట నెప్పుడును ఆప్రదేశములలో పితూరీలు లేకయుండుటకుఁ గాబోలు నాప్రదేశములతో గూడిన ప్రాగ్గోదావరీమండలరాజ్యమునకుఁ గాటయవేముఁడు కొమరగిరిరెడ్డి మహారాజుచే నధిపతిగాఁ జేయఁబడినాఁడు. ఆ యంశములు కాటయవేమకృతమును, కొమరగిరిరెడ్డి కంకితము చేయఁబడినదియు నగు 'వసంతరాజీయము' అను పేరుగల శాకుంతల నాటకవ్యాఖ్యానపీఠికం బట్టియు, నితరశాసనములం బట్టియుఁ దెలియఁగలదు. శాకుంతలనాటకవ్యాఖ్యానమున నిట్లు గలదు:

శ్లో॥ ధాటీఘోటీఖురాగ్రత్రుటితగిరితటే యత్ర 'మాలేతిదుర్గం'

దుర్గం 'కిమ్మూరు' సంజ్ఞం దళితరిపుబలే దుర్గమం 'రెండపూడిం'

దుర్భేద్యదుర్గ కుముద్రపతి రధపా ... రామగిర్యాఖ్యం దుర్గం ... నేక్షణ ముఖ్యకాలమునందు 'ఆంధ్రదేశపు శివాజీ' [illegible]
విఖ్యాతం 'విరఘట్టం' నళిత మనువ్యాదాం వీరసన్నాహదార్ఢ్యం.

శ్లో. పల్లవపంచక్ర ముఖరే
త్రృతనే నిక్షిప్య వైరిణో రాజ్ఞః,
వైరికులపరశురామః
కాటయవేమస్తు వార్ధిశతమ్.

తాత్పర్యము. కాటయవేముని యుద్ధయాత్రయందలి సప్తపు దిక్కులందు పశ్చిమోత్తర ప్రదేశములు ... 'మాచెర్ల' దుర్గము, 'శివాజీ' దర్గము ఖండింపఁబడిన, శత్రుబలములు కలిగి దుర్గమును చెందుర్తి, అకాశదుర్గమును వజ్రకూటము, రామగిరిదుర్గము, ప్రసిద్ధమైన వీరఘట్టము, వేగముగా జయింపఁబడఁగా శత్రువుల వీర సన్నాహదార్ఢ్యము జారిపోయెను.

పరశురాముఁడు యుద్ధమున శత్రువులను జయించి యైదు చిన్న సరస్సులను జేసెను. వైరికులపరశురాముఁ డను కాటయవేముఁడో నూఱుసముద్రములం జేసెను. పైశ్లోకమునందు చెప్పఁబడిన 'మాచెర్ల' దుర్గము పదునేడవశతాబ్దాదినుండి నేఁటివఱకు 'మొగ్లేర'ను పేరితో నొప్పుచున్నది. (మొగ్లేరు ఱంపకు సమీపమునఁ గలదు) 'చెందుర్తి, వజ్రకూటము' లనునవి నాఁడును నేఁడును నొక్కపేరు కలవిగానే యున్నవి. (ఇవి పిఠాపురమునకు ౧౦ మైళ్లదూరమున గలవు) శివాజీ దుర్గము పదునాఱవశతాబ్దమధ్యమునుండి నేఁటివఱకు పెద్దాపురపు కోట యను పేరుకలదిగా నున్నది. వీరఘట్టము కోతామైనది. ఈ సంస్థానమునకు 'కోటాము' సంస్థానమని పేరు. 'రామగిరి' యునికి సమీపమునం దున్నది. పదునేనిమిదవ శతాబ్దమునం దుండిన కేశపల్లి సోమప్పకవి ఈ రామగిరిని పుణ్యక్షేత్రమని తన 'శ్రీకృష్ణకేళిపరిణయము' న విశేషముగా వర్ణించియున్నాఁడు.

పైప్రదేశము లించుమించుగ ౧౬౫౦-౧౬౬౧ సం.రపు పితూరీలం జరిగిన ప్రదేశములుగా నేయున్నవి. పైప్రదేశములనే కాటయవేముఁడు జయించిన ట్లుండుటచే నాదుర్గము లాకాఁడు ముస్లిందొరలచే నాక్రమింపఁబడఁగా వారిని గాటయవేముఁ డోడించియుండు నని తెలంపవలసి యున్నది. కాటయవేముని నాఁటి పితూరీ క్రీ.శ. ౧౩౭౬ సం.రం ప్రాంతమునందైనట్లు కాన్పించును. మనకుఁ దెలిసినపితూరీలలో నిది మొదటి పితూరీ. ఉత్తరాంధ్రము రెడ్డి పరిపాలనానంతరము 'ఓఢ్రరాజుల' వశమైనది. ఓఢ్రుల కాలమున పితూరీలు జరిగెనో లేదో తెలియదు. ఓఢ్రులనుండి బహమనీసుల్తాను శ్రీ యుత్తరాంధ్రమును నైరసము నేపథ్యముకాలమునందు 'ఆంధ్రదేశపు శివాజీ' [illegible]

వత్సవాయి చతుర్భుజ తిమ్మజగపతి మహారాజాగా శ్రీ [illegible]
గిన ప్రదేశములతోఁ గూడిన పెద్దాపురం సంస్థానమును [illegible] 'తాళికోట' యుద్ధమువంటి మహాయుద్ధములోను, పెక్కు [illegible] యుద్ధములలోను ముక్కాకలందేరిన చతుర్భుజ తిమ్మ [illegible] రాజుగారి నిరంతరపరిపాలనమువలన పితూరీల పేరె [illegible] కాని, వారి కుమారులగు రాయ జగపతి మహారాజాగారు [illegible] క్రీ. శ. ౧౬౦౬-౧౬౪౯ కాలమున రాఘవరాజపేట [illegible] చేరినది. అపితూరీనిగురించియు, దానిలోని నాయకులం [illegible] దానిని రాయ జగపతిరాజుగా రణఁచుటను గూర్చియు, [illegible] నందుండెనే * వేఁగను పెదలక్ష్మణకవి తన [illegible] రెండవ లక్ష్మణకవి 'రామవిలాసము' నందును [illegible] మఱియు 'రాఘవరాజీయమైక్షేత్రము' కూడ పై [illegible] స్పష్టపఱచియున్నది.

కుల్యామాహాత్మ్యమునం దిట్లు గలదు :

సీ. అరిమరి తురక సైన్యము మస్తదేయించె
  గట్టిగా నమ్మయ్యగట్టుదరిని,
వంకుకు వచ్చు భూవరుల పేరడఁగించె
  వీడిచే లంపక లోవయొద్ద
రాఘవరాజగర్వము మాపి పాత్రాజు
  రాజని జేసెఁ దద్రాజ్యమునకు
గూడెమునందయును గర్గోలుగా శరభభూ
  పతిఁ గొట్టి పిదపఁ బ్రభుని జేసె

గీ. రాజమాత్రుండె పరమన్న రాయజగపతిఁ దను
చంప వచ్చిన రాజుల నుండె నిపుడు
పెక్కుచపు మన్నెరాజుల దిన్నతరటి
తిమ్మభూపాలరాయధాత్రీవిభుండు.

ఇందు పేర్కొనఁబడిన (i) 'అమ్మయ్యగట్టు' అనునది [illegible] నాలుగైదుమైళ్లదూరమునం గలదు. అచట తురకసైన్యము [illegible] డిట్లు చేరెనో దురూహ్యముగా నున్నది. కాని యీ తురుష్క [illegible] కోయదొరలను పెద్దాపురసంస్థానాధీశులపై బరికొ[illegible]


(ii) 'లంపకలోవ' ఇది ఇప్పటి పెద్దాపురము [illegible] 'ప్రత్తిపాడు'నకు నైదుమైళ్లదూరమున నున్నది.

'వంకకు వచ్చు భూవరుల పేరడఁగించె' అనుటను [illegible] 'రాఘవరాజు, శరభభూపతులు' తనసహాయముతో నే [illegible]

* భర్తృహరిసుభాషితము నాంధ్రీకరించినట్టియు, రామవిలాస, జాహ్నవీమాహాత్మ్యాది బహు గ్రంథములను రచించిన [illegible] లక్ష్మణకవియొక్క పితామహుఁడును లక్ష్మణకవియే! అతఁడు కుల్యామాహాత్మ్యము, ధ్రువచరిత్రము, ద్రౌపదీపరిణయము, భీమసేన [illegible] యము మొదలగు బహు గ్రంథములను రచించెను.




కాంగ్రెసుభవనము, మదరాసు.




ఆంధ్రకాంగ్రెసుభవనము, రాజమహేంద్రవరము. భవనదాత: శ్రీ అరవ తిరుపతిరాయలు



తెనాలిలో కాంగ్రెసు సువర్ణోత్సవము



వల్లూరు రేపల్లెసత్యాగ్రహశిబిరమున కాంగ్రెసు సువర్ణోత్సవము



చెన్నపురమున కాంగ్రెసు సువర్ణోత్సవము

రాజాగారి కెరీర్ను రను సంకలనంక్రింద ప్రాయబడు 'రాఘవరాజు సీమ' పై పితూరీలవలన తెలియగలదు చూడుడు.

(రాఘవరాజు సీమ పై పితూరీలలోని యంశములు)

"పెద్దాపురమునకు ఉత్తరభాగమున పన్నెండు క్రోసులదూరమున జంగిలి పట్టిని కొండలమధ్య కొన్ని కొన్ని చిల్లర పల్లెలు వుంటూ వుండేగా అక్కడికి రాఘవరాజు అనే ఆయన పదిమంది స్త్రోతులు చేస్కొని ప్రవేశించి ప్రబలుడై కొండపల్లెలు అరణ్య ప్రదేశము స్వాధీనం చేసుకొని అక్కడ వాళ్లవల్ల చిన్న పల్లెకు వరహా చొ॥ పెద్దపల్లెకు రెండేసి వరహాలు చొ॥ పుచ్చుకుంటూ పాళెముల (పాళెము - అధికారి) తర్పున వచ్చినవారివద్దికి వచ్చి మంచిమాటలు ఆడుకుంటూ వుండేవారు. ......రాఘవరాజు అనే ఆయన 'రాజా వొమ్మంగి' అనే గ్రామంలో నివాసం చేసుకుని వుండడంచేత ఆతను ఆక్రమించుకున్న పల్లెలకు రాఘవరాజుసీమ అనే వక ప్రసిద్ధనామం యేర్పడ్డది. కొన్నాళ్లలో వుండడం చేత మన్యపురాజులు అనిపించుకున్నారు.

(ఈ రాజ వమ్మంగిని ఇపుడును రాజవమ్మంగియనే అంటురు. ఇది జడ్డంగి కేడు మైళ్లుత్తరమున ఎల్లవరము (డివిజనులో) గలదు.

ఆయనకు బల్ రాఘవరాజు అనేటు కొమార్డు వుండేవాడు. ఆయన తండ్రిగారయిన రాఘవరాజుగారు పోయిన తరువాత క్రమక్రమంగా బలువనయి, నవాబులకు యేమి వారితరపున వచ్చిన సాజా దారులకు యేమి స్వాధీనంకాక రాఘవరాజు సీమ అనే స్థలమును ప్రత్యేకం అనుభవిస్తూవుండేవాడు. అప్పటిలో 'షేక్ మహమ్మద్ ఖాన్' వారు తిమరాలూకు కొంత ఫౌజును రాఘవరాజు సీమమీదికి పంపించినందులో వారికి స్వాధీనం కానందున శ్రీ పెదరాయపరాజు గారిని పిలిచి రాఘవరాజుసీమ మాకు స్వాధీనం అయినదికాదు. గనుక కొట్టి సాధించి అనుభవించవలసినదని శలవియచ్చి ఫర్మానా వ్రాయించినందున శ్రీ పెదరాయపరాజుగారు సన్ ౧౧౭౫ ఫసలీ * ౧౬౯౭ శాలివాహనశకం 'రాక్షస' సంవత్సరంలో విస్తరించి ఫౌజును తీసుకొని రాఘవరాజుసీమమీదికి వెళ్లి అనేక విధాల ప్రయత్నంచేసి బల్ రాఘవరాజు కొల్లకు కొంత ఫౌజును కొట్టి పికస్తుచే న్నిమీదట బల్ రాఘవరాజు స్వాధీనం అయి తేరుదస్తులోకి వచ్చి సాలు ౧కి వొ. ౧౦౦౦ లు చొ. జమాబందీయియ్యకం చెల్లించుకో టకున్న ౫౦౦ మంది సిబ్బందితో నౌకరీ చెయ్యుటకు ఒప్పందులకుంద్రన్నా వప్పుకుని ఖరారునామా వ్రాసి దాఖలు చేసి కొన్ని సంవత్సరములు షైకం చెల్లించి వవు చనిపోయినాడు. ఆబల్ రాఘవరాజు కొమార్డు రాఘవరాజు' అనే ఆయన తండ్రివలెనే కొంత్తకాలం పెద్దాపురం జమీందారుగారి ఆజ్ఞలో తిరుగుతూ పయిశం చెల్లించి నౌకరీ చేస్తూవుండేవాడు. పిమ్మట స్థలం సంపాదనకర్త రాఘవరాజు అపుడు దార దరిమిలాను వారి తండ్రులున్న చివర రాఘవరాజు అనేకబాబు వాడకలో తెచ్చుకుంటూ ఆ ప్రకారమే వ్రాసుకుంటూ వుండేవారు. ఈలాగు కొంత్తకాలం జరుగుతూవుండగా ౧౧౯౨ ఫసలీ ౧౭౦౪ శ, శాలివాహనశకం దుందుభి సంవత్సరంలో........రాఘవరాజు సీమ మన్యపుస్థలంగనుక పెద్దాపురపు జమీందారుగారికి స్వాధీనంగాక తిరగబాటు చేసినందున శ్రీ పెదరాయపరాజుగారు విస్తరించి జనమును స్త్రోతుచేసి పంపించి మళ్లీ రాఘవరాజును కొట్టివేసి స్థలం స్వాధీనచేసుకున్నమీదట వారి సన్నిహితజ్ఞాతి అయిన పోట్రాఘవరాజు అనే ఆయన వచ్చి అనేక విధాల ప్రార్థీయపడి కొంతకాలము నజరుదాఖలు చేసినందున ఆయనను యథాప్రకారం రాఘవరాజు సీమకు అధికారిని చేసి సాలు ౧కి వొ ౧౦౦౦ పుచ్చుకుంటూ ౫౦౦ సిబ్బందిచేతను నవుకరీ చేయించుకుంటూ వుండేవారు........"

పోట్రాఘవరాజుగారి కుమారుడు 'శరభరాజుగారు' కూడ రాఘవరాజు సీమను పాలింపుచు వత్సవాయివారికి లోబడి కొంతకాల ముండి పిమ్మట పితూరీని చేయగా, రాయ జగపతిరాజుగారు పితూరీ నణచి రాఘవరాజుసీమను మూడు భాగములుగా చేసి శరభరాజుగారి మంత్రియగు సెనముల బాపన్నదొరకు రెండు భాగములను, సేనాని యగు 'బొగ్గుల గన్నంరెడ్డి దొర' కొక భాగము నిచ్చినట్లు గోదావరి డిష్ట్రిక్టు మాన్యూలువలన దెలియుచున్నది. దీనికి తుల్యార్థ పాళెగ్రామున

"గూడెమంతయును గగ్గోలుగా శరభభూ
పతిఁ గొట్టి బీరన్న ప్రభునితోను"

అని కలదు. బాపన్నకు బీరన్నయను పేరుగూడఁ గలదేమో? మొత్తమునకు శ్రీ వత్సవాయి రాయ జగపతిరాజుగారు పాలించు కాలమున మూఁడు పితూరీలు జరిగియున్నవి. అందు బల్ రాఘవరాజు పితూరీ క్రీ.శ. ౧౭౫౪ సం. రమునను, మల్ రాఘవరాజు పితూరీ ౧౭౭౦ సం. రమునను, శరభరాజు పితూరీ ౧౭౪౦ సం.ర ప్రాంతమునను జరిగియున్నవి. పిమ్మట పెద్దాపురసంస్థానమును పాలన తిమ్మ జగపతిరాజుగారు, పాలించుకాలమున ౧౮౭౦-౧౮౯౭ సం. రముల నడిమికాలమున తోటపల్లిమఠా సేలుమన్న 'జగ్గన్నదొర' పితూరీని లేపెను. ఇది క్రీ. శ. ౧౮౪౦ సం.రమున జరిగియున్నది.

ఆపితూరీని తిమ్మ జగపతిమహారాజుగారి సేనానియగు వత్సవాయి జగ్గరాజుగా రణఁచిరి. ఆయుద్ధమున జగ్గరాజుగారు గండ్ర గొడ్డళ్ల నుపయోగించుటచే వారయనను 'గొడ్డళ్ల జగ్గరాజు'గా రను చుండిరి.

పితూరీదారుఁడు జగ్గన్నదొరను పాలెంద్రోలి యారని జ్ఞాతియగు 'రాజన్నదొరకు' తోటపల్లిముఠాను, తిమ్మజగపతిమహారాజుగారు

* తేదీలు సరిగాలేవు. కాని ఆ తేదీల ననుసరించియే పితూరీ సంవత్సరాలు వ్రాసితిని.

సం.రమునకు ౭౦౦ కలుపువరహాలు పన్ను నిచ్చునట్లును ౫౦౦ మంది సిబ్బందిని కావలసినపుడు సిద్ధపఱచుటకును నిర్ణయించియిచ్చిరి.

ఈపితూరీ నణఁచుటలో వాకాలమునసే చామర్లకోటలో నింగ్లీషువారు నెలకొలిపిన పటాలపు సిపాయీలనుగూడ శ్రీరాజావారు కోరుటచే నాంగ్ల ప్రభుత్వమువారు తోడుగ నంపిరి. పిమ్మట రాజన్న దొరయు ౧౭౮౦సం.రమున నొకపితూరీని లేపెను. దానిని గొడ్డళ్ల జగ్గ రాజుగారే యణఁచి ముఠాను స్వాధీనపఱచుకొనిరి.

అటుపిమ్మట ౧౭౮౧ సం. రమున 'మల్లు' దొరయనువాఁడు పితూరీని లేపి, పెద్దాపురసంస్థానపు గ్రామములను గవర్నమెంటు వారిగ్రామములను దోఁచుకొనఁగా నింగ్లీషుపటాలమునకు పెద్దాపురపు వారి సైన్యము తోడై యాతనిని రణనిహతుఁ జేసినట్లును తోటపల్లి ముఠాను ౧౭౮౪ సం.రమున ఎనుముల బాపన్న దొరకు సం. రమునకు ౧౦౦౦ కలుపువరహాలు పన్నునిచ్చులాగున పెద్దాపురాధీశులిచ్చినట్లును 'తోటపల్లి కైఫీయతు' వలనఁ దెలియనగుచున్నది.

మొత్తమునకు నాల్గవ తిమ్మరాజుగారి కాలమున జగ్గన్న దొర పితూరీ౧౭౭౦సం.రమునను, రాజన్న దొరపితూరీ౧౭౮౦సం.రమునను,

మల్లుదొర పితూరీ ౧౭౮౧ సం. రమునను మూఁడుపితూరీలు జరిగియున్నవి.

పిమ్మట ౧౮౫౮-౧౮౬౨సం.రముల నడిమికాలమున కోయదొరలు 'గోకవరము' సమీపమున (ఇది రంపకు సమీపము) నొక పితూరీని లేపగా రెండవ వత్సవాయి రాయజగపతిమహారాజుగారు ససైన్యులై స్వయముగ యుద్ధముచేసి యా పితూరీ నణఁచినట్లును ఆయుద్ధమున 'ఈటెల' నుపయోగపఱిచినట్లును పద్యములు కలవు. ఆ పితూరీనాయకులపేరు తెలియరాదు. గ్రంథవిస్తరభీతిచే పద్యములను వ్రాయలేదు.

పిమ్మట ప్రసిద్ధికెక్కిన ౧౮౭౯-౮౦ సం. రపు 'రంప పితూరి' ఇందు కోయదొరల నాయకుఁడు ద్వారబంధము చంద్రయ్య. దీనిని గురించి గోదావరిజిల్లా గెజటీయర్సున విస్తారముగ కలదు.

అది రంపలోనె బయలుదేరుటచే రంప పితూరి యన నొప్పుచున్నది.

ఆ పితూరీ కాలమున రంపను స్వయముగాఁ జూచినట్టియు రావుబహద్దరు కందుకూరి వీరేశలింగముపంతులుగారి కాంగ్రమున స్వల్పకాలము గురువైనట్టియు * పన్నాల రామబ్రహ్మశాస్త్రిగారిట్లు రంపను వర్ణించియున్నారు:

ఉ. రంప గణింపరాని జనరాజిని జంపెడు దుంప కాకస్టిబిల్
గుంపులపెంపు సొంపణపఁ గూర్చిన యాజెము కొంప దొర్లము
యింప జనించురొంప ధరణీశుల టొంప పితూరిదార్లకు
సంపద లిచ్చి ప్రోచుటకు చాలిన మేరువుచెంప యిమ్మహిన్.

(ఇందలి 'టొంప' శబ్దమున కర్థము నిఘంటువులలోఁ గాన్పింపదు కాని గంజాముమండలమున 'టొంప' యన లోఁగని పసువునకు పరుగిడకుండ మెడకుఁగట్టు గుదెగా వాడెదరు. ఆయర్థ మీపద్యమున సమర్థమయినదై యున్నది.)

౧౯౨౨-౨౪ సం॥రపు పితూరీని బ్రిటీషు గవర్నమెంటువారే యణఁచిరి.

పిమ్మట భరతఖండమంతయు విసకరిపొందిన 'అల్లూరి రామ రాజుగారి ౧౯౨౨ సం॥ ప్రాంతమునందలి పితూరి.' దీనికిని రంపకు సంబంధ మెంతమాత్రము లేదని యిదివఱకె వ్రాసితిని.

మొత్తమునకు పది పితూరీ లీక్రింద వివరించినవారి [illegible] కత్వమున నైయున్నవి.

	పితూరీ కాలము	పితూరీ నాయకులు	పితూరీ నణఁచినవారు
1.	క్రీ. శ. 1836	పేరు తెలియదు	కాటయ వేమారెడ్డి
2.	1657	బల్ రాఘవరాజు	వత్సవాయి రాయజగపతి మహారాజుగారు
3.	1660	దుల్ రాఘవరాజు	,,
4.	1670	శరభరాజు	,,
5.	1770	జగ్గన్న దొర	వత్సవాయి తిమ్మజగపతిరాజుగారు
6.	1780	రాజన్న దొర	,,
7.	1781	మల్లుదొర	,,
8.	1800	పేరు తెలియదు	వత్సవాయిరాయ జగపతిరాజుగారు
9.	1879-80	ద్వారబంధము చంద్రయ్య	బ్రిటీషువారు
10.	1922, 23	అల్లూరి రామరాజు	,,

* పన్నాల రామబ్రహ్మశాస్త్రిగారు తణుకు తాలూకా 'విప్పఱ్ఱు' నివాసులు. ఆస్తివారి యాస్తి కలియుటచే రాజోలుతాలూకా 'సీనుగులమహాలు' అను గ్రామమున నివసించి ౧౯౦౪సం.ర ప్రాంతమున 'ఎనుబది' యేండ్ల వయస్సున స్వర్గస్థులైరి. వీరు బహు గ్రంథములను రచించిరి. అందు (1) శంతను చరిత్ర, (2) కులకర్ణ విపాణము(3) పూచికపుల్ల శతకము అనునవి ప్రసిద్ధములు. రెండవ గ్రంథము ద్వ్యర్థికావ్యము. అది యొక రాజోద్యోగిని దిట్టుచు రామాయణకథ వచ్చునట్లు చెప్పినది; పిండిప్రోలు లక్ష్మణకవి 'రావణదమ్మీయము' వంటిది; మూఁడవది వీరేశలింగము పంతులుగారు కోరగా వాకుధారను చెప్పిన యన్యాపదేశ శతకము. వీరు పంతులుగారి 'వివేకవర్ధని పత్రికకు' ఛాల వ్యాసములు వ్రాసియున్నారు.

చమత్కార చాటువులు

మొదటి రెండవది పితూరీలలోను ధనవ్యయము దేశీయప్రభుత్వముల కెంతయయ్యెనో తెలియదు గాని ౧౮౭౯-౮౦ సం.రముల పితూరీకి రూ. ౩౫ లక్షలును, ౧౯౨౨-౨౪ సం.రపు పితూరీకిగూడ రూ. ౩౫ లక్షలును గవర్నమెంటువారికి వ్యయమయ్యెనను నైతిహ్యము కలదు. మొదటి రెండవ పితూరీల వ్యయము కలిపినను నిరువదిలక్షలుండునా? కారణమేమన రాజ్యవేమని విడచిన లక్ష్మీ పెద్దాపురసంస్థానాధీశుల కంటెద్రవ్య మెక్కడిది! ప్రాచీనుల బాహుబలముచేతనే శత్రులం జయించువారుగాని యంత్రపు టాయుధములు వారికి లేవు. గండ్ర గొడ్డళ్లు, ఈటెలు, ధనుర్బాణములు మొదలగునవియే వారి యుద్ధపరికరములు. అల్లూరి రామరాజుగారి పితూరీయందు బ్రిటీషుభటులు మర ఫిరంగులంగూడ నుపయోగించిరి. ఒకసారి ఫిరంగిని గాల్చుటకు కొన్నివందలరూప్యము లగునని విందుము.

మొత్తమునకు పదిపితూరీలను జరిపించిన గోదావరీమండల మన్యప్రదేశము మహావీరక్షేత్ర మన నొప్పుగదా! ఆ వీరక్షేత్రమున నేకదేశమగు 'తోటపల్లె' యందు 'శాంత్యాశ్రమము'ను ఓంకారస్వాములవారు స్థాపించుట విచిత్రాంశమై యున్నది.

చమత్కారచాటువులు

దీపాల పిచ్చయ్యశాస్త్రి

(సంపాదకుఁడు)

నడవకయు నడచివచ్చితి
　నడచిన నే నడచిరాను నడచెదనటులన్
నడపింప నడవనేరను
నడవడికలు చూచి నన్ను నడిపింపరయా!

పరువపుఁ జంద్రునికైవడిఁ
బరిమళజలరాశిలోనఁ బరితృప్తుండౌ
ధర మూఁడడుగుల నిలుచును
వరుఁడెవ్వఁడుఁగాఁడు, పద్మనాభుఁడు గాఁడున్.

కరచరణంబులు గలిగియుఁ
గరచరణవిహీనుచేతఁ గడు దుర్బలుఁడై
పరిభవ మందఁగఁ గనుఁగొని
శిరహీనుఁడు నవ్వె నిట్టి చిత్రము కలదే?

నేలం బడి పొరలాడును
గాలికి నో రావులించి గ్రక్కున మ్రింగున్
వాలమున మంట తుండును
పోలంగా దీనిఁ దెలుపు పురుషులు గలరే?

ఇనుఁ జూచిన వికసించును
మునుకొని శీతాంశుఁ జూడ ముకుళించునయా
కనుఁగొనఁ గమలము కా దది
పనిగొని ముఖ్యముగనుండు పాంథులయొద్దన్.

పంచభాషాపద్యము

బావ యెటుందిని గని యా
యావుల నొకదానిఁ దెమ్మ యనఁగా నపుడే
యావని యడిగిన నుడు గది
కావలయున్ భాష లైదుగా బుధు లెన్నన్.

దక్షిణధ్రువాన్వేషణ, పరిశోధన

(Discovery and Exploration of the South Pole)

పుల్లేపు సూర్యనారాయణ

౧

ధ్రువాన్వేషకుల కథలు తలచుకొన్నచో గుండె లదరును. ఈ యన్వేషణలో అనేకమంది నావికులు ప్రాణములు పోగొట్టుకొనిరి. కొందరు బ్రతికియున్నప్పటికి జీవితభాగ్యములను గోల్పోయిరి; వికలాంగులైరి. ఒక్కసారి ఈయన్వేషణలో ప్రవేశించినచో వ్యాసక్తి వది వదలదు, ప్రాణములనైనను పోగొట్టును గాని. దీనియందలి యాకర్షణకు కారణము దైవమునకెరుక; మనుష్య మాత్రునికి గోచరముగాదు.

నౌకాయానమున పేరెక్కిన అన్నిజాతులవారు వారి నావికా ప్రముఖులను ధ్రువాన్వేషణకై పంపియుండిరి; వేనకువేలు సొమ్ము ఖర్చించిరి. అమెరికా, జర్మని, ఇటలీ, ఫ్రాంసు, బ్రిటను, జపాను, ఆస్ట్రేలియా రాజ్యములన్నియు నీ ప్రయత్నములలో పాల్గొనియున్నవి. తుట్టతుదకు దక్షిణధ్రువాన్వేషణగౌరవము నార్వేవారికి దక్కినది. ఉత్తర ధ్రువాన్వేషణగౌరవము అమెరికా సంయుక్తరాష్ట్రముల వారికి దక్కినది.

౨

౧౭౬౮-౯ సంవత్సరములో రాయలుసొసైటీవారు జేమ్సుకుక్కు అనే నావికుని శుక్రగ్రహపరివర్తనం పరీక్షించుటకు దక్షిణార్ధగోళమున ప్రయాణముచేయ నియమించిరి. ఇది వీనియాత్రకు ప్రధానకారణము. దీనితోపాటు నెరవేర్పవలసిన మరికొన్నివిధులు వీనికి నియమించిరి. ప్రధానకర్మము నెరవేర్చి ఇంకను దక్షిణమునకు ప్రయాణము చేయవలయును. ౪౦° ద. వరకు ప్రయాణముచేసిన మార్గమధ్యమున నొకఖండపు భూభాగము కనబడవచ్చును. అట్లు కనబడకపోయినను, ఆనిదర్శనమైన సూచనలు లేకపోయినను, ౩౫° ౪౦° ద. అక్షాంశములమధ్య పశ్చిమముఖముగా ప్రయాణంచేయవలసియున్నది. అప్పటికిని ఏ భూభాగము కనబడకపోయినచో టాస్మనుకనిపెట్టిన న్యూజీలాండు తూర్పుతీరమునకే ప్రయాణముచేసి, ఆ భాగపు అక్షాంశ, దీర్ఘాంశలు సరిగా నిర్ణయించి, అంతర్భాగము నెంతవరకు పరిశోధింపగలవో అంతవరకు పరిశోధించవలసియున్నది. వీనికి పూర్వ విభాగమునకు ప్రయాణముచేసియున్న ఫ్రెంచినావికుల వృత్తాంతము కుక్కునకు సహాయ్యముచేసియున్నది.

౧౭౬౮ సంవత్సరము ఆగస్టు ౨౬ వ తేదీని బయలుదేరెను దక్షిణయాత్రకు. జూను నెల మూడవ తేదీకి ‘టాహైటీ’ ద్వీపమును చేరెను. చేరి తన డైరీలో నీవిధముగా వ్రాసియున్నాడు. “పరిస్థితు లన్నియు ప్రధానవిధికి అనుకూలముగా నున్నవి. ఆకాశం స్వచ్ఛముగా నున్నది. శుక్రగ్రహపరివర్తనం కనిపెట్టుటకు సర్వము వీలుగానున్నది.”

సకాలంలో న్యూజీలాండు చేరగలిగెను. అచ్చటినుండి దక్షిణంగా ప్రయాణంచేసెను. తర్వాత ఉత్తరముఖముగా తిరిగి ఉత్తర ద్వీపమువరకు పోయెను. తనుపరి దక్షిణద్వీపము చుట్టి తిరిగెను. కనుక న్యూజీలాండు ద్వీపముగాని దక్షిణఖండముయొక్క భాగముగాదని నిర్ణయించెను.

కుక్కు చేసిన రెండవయాత్రలో అంటార్కిటికో విషయమైన కొన్ని విషయములు స్పష్టపడినవి. మొదట గుడ్‌హోపు మార్గమున ప్రయాణముచేసెను. అచ్చటినుండి తూర్పుగా దక్షిణసముద్రంలో ప్రయాణంచేసెను. ఖండముగాని, ద్వీపమేదైనగాని కనబడలేదు.

ఆరువారములు దక్షిణసముద్రములో నిటు నటు ప్రయాణం చేసినాడు; న్యూజీలాండు దక్షిణభాగముచేరెను. తుదకు అచ్చటినుండి దక్షిణమునకు పోవుట అపరిస్థితులలో ప్రమాదమని తెలిసికొనెను. అచ్చట ఆవరించియున్న హిమము ధ్రువమువరకు వ్యాపించియుండవలెనని యూహించెను. డైరీలో నీవిధముగా వ్రాసియున్నాడు: “ఈ ప్రాంతమున భూభాగ మొకటి యున్నదనుటకు ఏవిధమైనసాక్ష్యలు కనబడుటలేదు. కాని యీ హిమమువెనక కొంత భూభాగ ముండవచ్చును. అట్లున్నను, అది ప్రాణికోటి కేవిధమునను నివాసయోగ్యము గాదు.” ఇంటికి తిరిగిపోయెను. ప్రయాణాంతమున తన డైరీలో

...విధముగా మరల వ్రాసినాడు: “ధ్రువసమీపమున భూభాగమున్న ...నిర్జీవాధాంశము, వానిలోని కొన్ని భాగములు మేము చూచితిమి ...చునవచ్చును. అధికశీతలము, ద్వీపసమూహము, తెలియున్న హిమ... ఈ విషయమును చెప్పక చెప్పుచున్నవి.”

ఇతడు దక్షిణఖండముగాని, అంటార్కిటికాగాని చూడ...కపోయినను కొన్ని ముఖ్యవిషయములు స్థిరపరచినాడు. అతిశీతల...మైనను దేహస్వస్థత చెడకుండ ప్రయాణము చేయుట అసంభవము ...గాను. అతని ప్రయాణములలో చనిపోయినవారిసంఖ్య మిక్కిలి తక్కువ. అపాయము లేవియు సంభవించలేదు.

౩

కుక్కు తరువాత సుమారు ఏబదిసంవత్సరములవరకు దక్షిణ ధ్రువమును గురించి ఆలోచించినవారు లేరు. ఈ లోపున బెల్లింగ్సు హౌసెను కొంతపాటుపడెను. ఇతడు రష్యాదేశస్థుడు. బయలుదేరి ౧౮౧౯ సంవత్సరములో దక్షిణజార్జియాను చేరినాడు. అచ్చటినుండి సాండ్విచ్ ద్వీపసమూహముచేరి, తరువాత ౬౦° ద. రేఖ వెంబడినే తూర్పుగా ప్రయాణముచేసి అంటార్కిటిక్ మహాసముద్రమును చుట్టి, బయలుదేరినచోటు చేరుకొనెను. కుక్కుకంటె ఒకడిగ్రీ యెక్కువ దక్షిణంగా ప్రయాణంచేసెను. అంతకంటె దక్షిణధ్రువమున కెక్కువ సమీపముగా పోలేదు.

ప్రయాణాంతమున నీతనికి పామరు అనే వర్తకునితో పరిచయము కలిగినది. అతనితో ప్రస్తావింపగా నతడు షెట్లెండు ద్వీప ప్రాంగణము సాంతముగా తెలిసినవానివలె కనబడెను. బెల్లింగ్సు హౌసెను ఆశ్చర్యపడెను. దక్షిణఅమెరికా తీరమువాండ్రు ఆ భాగములకు పోవుట మామూలు. పామరుమొదలైనవారందుచే కుక్కు బెల్లింగ్సుహౌసెనులు చూచినవానికంటె ఎక్కువ [illegible] చూచియున్నారు. కాని వారు తెలిసిన విషయములు రహస్యముగా నుంచియున్నారు.

బెల్లింగ్సుహౌసెనుతర్వాత మరికొందరు ప్రయాణికులు అంటార్కిటిక్ వలయమునకు దక్షిణమున, ఎండరుబీలాండు (౧౮౩౧) కెంపులాండు (౧౮౩౪), ఆడిలైడులాండు (౧౮౩౨) బాలెనీద్వీపములు మొదలైన భూభాగము లున్నవని కనిపెట్టిరి.

౪

ఇంతటితో యూరోపు, అమెరికాలలోని ప్రజలయందు పరిశోధనాభిలాష పట్టరాకుండెను. అందుచేత ననేకములు అంటార్కిటిక్కు ప్రయాణములు సమకూర్పబడినవి.

ఈ ప్రయాణములలో “విల్కిసు” ప్రయాణము ముఖ్యమైనది. (౧౮౪౦) హిమావృతప్రదేశపువ్యాపనను సరిగా నిర్ణయించ గలిగినాడు. ...యించుటలు, సరిహద్దులు మిక్కిలి నిర్దుష్టముగా గుర్తించగలిగెను. ఆ భాగములలో రక్తముసహితము శరీరములో పేరుకొని పోవునంతటి హిమ ముండును. అట్టి ప్రదేశములలో ౨౦౦౦ల మైళ్లు ప్రయాణము చేసినవాని ఖ్యాతికి అంతములేదు.

అన్నిటికంటెను ముఖ్యమైన ప్రయాణము ‘రాసు’ ప్రముఖునిది (౧౮౪౦-౪౩). అతని ఓడపేరు టెరరు (Terror). ఇది దాని సార్థనామము. సముద్రం దీనిని చూచి భయపడినదనవచ్చును. ఇతని ప్రయాణమునకు ముఖ్యోద్దేశము కాంతత్వము (Magnetism) విషయమై కొన్ని పరిశోధనలు వేర్వేరు అక్షాంశములపై గావించి, కాంతధ్రువము (Magnetic Pole) ను కనుగొని గుర్తించుట. ఇందుల కితడు మూడుప్రయాణములు కావించెను. ఇట్టి శాస్త్రీయ పరిశోధనలకు (Scientific Observations) తోడు ఇదివరకే కనిపెట్టబడిన ధ్రువ ప్రాంతములకు విక్టోరియాలాండును చేర్చెను. పూర్వపు యాత్రికులకంటె ఎక్కువ సమీపముగా ధ్రువము చెంతకు పోగలిగెను.

౫

ఇంతటితో ౧౯ వ శతాబ్ది అంతమొందెను. ౨౦ వ శతాబ్ది లోనే సరియైన పరిశోధనలు జరిగినవి. ‘స్కాటు’ అనే పరిశోధక నాయకుడు ౧౯౦౧ సంవత్సరము ఆగస్టునెలలో ఇంగ్లాండునుండి బయలుదేరెను. ఆరునెలలలో ‘అడేరు’ అగ్రమును సమీపించెను. ‘రాసు’ సముద్రమును పరిశోధించెను. కింగ్ యెడ్వర్డు సెవెంతులాండు కనిపెట్టెను. ఆసముద్రపు తూర్పుతీరమును చేరి ఎరిబిరస్, టెరర్ అనే పర్వతములు ప్రత్యేకద్వీపములేగాని, యతని పూర్వు లనుకొనినట్లు అంటార్కిటిక్ భాగములు కావని స్పష్టపఱచెను. అనుచరులతో కలిసి విక్టోరియాలాండు హిమభూమిపై కొంతదూరము ప్రయాణము చేసెను. స్లెడ్జి బండ్లమీద మరికొంతదూరము ప్రయాణంచేసిరి. ఇట్లు అంటార్కిటికా భూభాగపు దరి కొంతవరకు చూడగల్గిరి.

ఇతనితర్వాత నల్గు రొకరితర్వాత నింకొకరు నాల్గు అయిదు సంవత్సరములలో ప్రయాణంచేసిరి. ౧౯ వ శతాబ్దంలో అంటార్కిటికా విషయమై తెలియని కొన్ని సంగతులు బైటపడెను. కాని పరిశోధకులు చేయవలసినపనులన్నియు నట్లేయున్నవి. ‘రాసు’ నావికుడు కనుగొనలేయిన కాంతధ్రువము ఎవ్వరును చేరలేదు. దక్షిణ ధ్రువము నెవ్వరును కనుగొనలేదు. అంటార్కిటికా అజ్ఞాతముగనే యున్నది. అది యేకఖండమా, లేక మరికొంద ఱూహించినట్లు రెండుదీవులా అను విషయము లింకను తేలలేదు.

౧౯౦౭ సంవత్సరములో నొక విషయము తేలియున్నది. “షాకిలుటను” అనే నావికుడు తాని యనుచరులతో కలిసి కాంత ధ్రువము చేరగల్గెను. (౭౦°౨౫'ద; ౧౫౫°౧౬' తూ) దక్షిణధ్రువం చేరుటకు తీవ్రప్రయత్నం చేసెను. ఫలమునపడలేదు. ౮౮°౨౩' ద. వరకు పోగల్గెను. కాని భోజనసంభారము లయిపోయెను. శీతగాలు లతితీవ్రముగా వీవప్రారంభించెను. కాని తగిన యేర్పాట్లతో ప్రయా

త్నించినచో దక్షిణధ్రువమును చేరుట అసంభవముకాదని ప్రపంచమునకు స్పష్టపరిచెను. షాకిలుటను తన చివర ప్రయాణమున జార్జియాలో చనిపోయెను. వాని జ్ఞాపకార్థమై నేటికిని అచ్చట రాతికట్టడ మొకటి యున్నది.

దక్షిణధ్రువమును చేరు గౌరవము అముండ్సెనుకు దక్కి అస్పష్టమున్నది. ఇతడు ఉత్తరధ్రువం విషయంలో కూడ పేరు పొందిన వాడే! ఇతడు తన జీవితమును ధ్రువముల పరిశోధనకే ఆహుతిచేసెను. శీతకాలమును వేల్సు అఖాతములో గడిపి, దక్షిణంగా ప్రయాణము చేసెను. ౧౯౧౧ సంవత్సరము డిసెంబరు నెల ౧౪ వ తేదీని దక్షిణ ధ్రువము చేరకలిగెను. ఇంతకుపూర్వ మెవరును చూడని భాగములు కొన్ని చూచెను. ఖండపులోపలి భాగమును కొంతవరకు పరిశోధించ గలిగెను. అన్నిటికంటెను ముఖ్యమైన విషయము - దక్షిణధ్రువము భూభాగమునకు మధ్యమన్నదిగాని ఉత్తరధ్రువమువలె మహాసముద్ర మధ్యమున లేదని స్పష్టపరచినాడు.

ఐరోపాలో ఆర్. యఫ్. స్కాటు పేరును వినని వారుండరు. దక్షిణధ్రువమును మొదటమొదట చేరు ఖ్యాతి ఇతనికే రావలసినదే] కాని దురదృష్టవశమున అముండ్సెనుకంటె ౩౫ రోజుల దక్షిణధ్రువమును చేరుటలో ఆలస్యమయ్యెను. దారిలో ఓట్సులాండును కనిపెట్టెను. వాని యనుచరులందరును దారిలో చనిపోయిరి. చివరకు తానుకూడ దారిలో చనిపోయెను. ౧౯౧౨ సంవత్సరము మార్చినెల ౨౯వ తారీఖున తనడైరీలో దీనముగా వ్రాసియున్నాడు. ఇవి వానితుది పలుకులు. " ఈ ప్రయాణ ఫలితం విషయమై నాకు విచార మావంతయు లేదు. ఇంగ్లీషువా రొకరికొకరు సాహాయ్యం చేయుదురనియు, అష్ట కష్టములు పడుచున్నను ధైర్యమువీడకుండ ప్రాణములు సమర్పించ గలరనియు విదితమైనది. ఈ ప్రయాణమున నిట్టికష్టము లున్నవని మాకు తెలియకపోలేదు. ప్రాణభయ మున్నదనియు తెలియక పోలేదు. ఇవన్నియు తెలిసియున్నను కీర్తికాంతకై యీ ప్రయాణము చేసియున్నాము. దైవికమునకు వగవబనిలేదు. కంఠమున ప్రాణము లున్నంతవరకు చేయసాధ్యమగునది చేయ నిశ్చయించుకొంటిమి"

ఈవాక్కులు పరిశోధకులకు ఇంకను ఉత్సాహము కలుగ జేసినవి.

ఇంతవరకు అంటార్కిటికా యొక్క అభ్యంతరములు చూచుట పడలేదు. ౧౯౨౧ సంవత్సరము షాకిలుటను తిరిగి 'క్వెస్టు' అనే ఓడలో బయలుదేరెను. ఎండర్బీలాండు తీరమును పరిశీలించి దక్షిణ షెట్లెండు ప్రాంతపు సముద్రమును సంపూర్ణముగా పరిశోధింప తలచు కొనెను. కాని ప్రయాణమధ్యమున సౌతు జార్జియాలో చనిపోయెను (౧౯౨౨).

ఇతని తరువాత 'వైల్డు' అనే యితని యనుచరుడు మిగి[illegible] యత్నమును సాగించెను. ఇతడు హిమవ్యాపన అభ్యంతరములు, [illegible] లక్ష్యము, లక్షణముల కనుగొనెను. ౧౦° తూర్పు మొదలు ౫౩° పశ్చి[illegible] మువరకును, ౬౩° దక్షిణము మొదలు ౭౦° ద. వరకు హిమ[illegible] వ్యాపించియున్నదని నిర్ణయించెను.

౬

అంటార్కిటిక్కు పరిశోధనకు అంతములేదు ; జరుగుచు యున్నది. ౧౯౨౮, ౧౯౨౯ సంవత్సరములలో ధ్రువప్రాంతపరిశోధనకు నాల్గు ప్రయాణములు జరిగినవి. ఈప్రయాణములు [illegible] పై జరుగలేదు. అప్పటికి వాయువిమానము లింకుల [illegible] లోనికి వచ్చినవి. ౧౯౨౯ లో బైర్డువైమానికుడు చేసిన వా[illegible] ప్రయాణము మిక్కిలి ముఖ్యమైనది. ఇతడు వేల్సు వేలో బయలుదే[illegible] మేరీబర్డులాండు శోధించి, దక్షిణధ్రువమునుచేరి తిరిగివచ్చెను.

'విల్కిన్సు' వైమానికుడు ప్రయాణముచేసి, శోధించి గ్రా[illegible] లాండు అనబడునది అంటార్కిటికా యొక్క అగ్రభాగముగా[illegible] రెండుద్వీపములు అని నిర్ణయించెను. గ్రాహంలాండుకు దక్షిణమ[illegible] 'హెరస్టులాండు' అను ఒకభూభాగ మున్నదని కనిపెట్టెను.

తరువాతి వైమానికులు కెంపులాండుకు తూర్పుగా మా[illegible] రాబర్టుసన్ లాండ్, ఎండరుబిలాండుకు పశ్చిమంగా క్వీన్మా[illegible] లాండు, ప్రిన్సుహారాల్డులాండు ఉన్నవని కనిపెట్టి, సముద్రగర్భ[illegible] శిలాశాస్త్రము (Oceanography) విషయములను కొన్నింటి[illegible] నిర్ణయించిరి.

౧౯౩౧ సంవత్సరమున " నార్వేజియా " విమానము అంటా[illegible] ర్కిటికా ఖండమును ఒకమారు చుట్టినది. ఈ ప్రయాణవిషయము సవిస్తరముగా "స్కాటుపోలారు రిసెర్చి ఇన్స్టిట్యూటు" అనువా[illegible] " పోలారు రికార్డు అనే పేరుతో ౧౯౩౨ సంవత్సరమునుండి ప్రకటి[illegible] చుచున్నారు. దీనినుండి అనేకముగ విషయములు తెలిసికొన[illegible] యున్నవి.

ఈ విధముగా అంటార్కిటికాతీరరేఖ యేర్పడుచున్నది. ఒకొ[illegible] క్కనావికుడు వేసిన యుంచనాలలోని లోపములు క్రమక్రమము[illegible] తేలుచున్నవి. అందుచే మొదటినావికులు మేధావంతులు కారన[illegible] యొక తెలివితక్కువతనము. అప్పుడున్న పరికరములతో నావా[illegible] నిర్వహించుటయే అధికము. వారంతవరకు చేయుటచేతనే పరిశో[illegible] ఇంతవరకు రాగల్గినది. పరిశోధనాప్రపంచకములోని తప్పొప్పు[illegible] తప్పవు.

భీమరాజు - గోకర్ణుఁడు

శేషాద్రి రమణకవులు

అనుమకొండలోని రుద్రదేవుని శాసనమువలన భీమరాజు, గోకర్ణుఁడు అను నిరువురు వ్యక్తులు మనకుఁ బరిచయులగుచున్నారు. వీరెవరు? వీరి రాజధాని యేది? వీరినిగూర్చిన ప్రత్యేకచరిత్ర యేది యను సంశయమునకుఁ దగిన పరికరములు నిజాము రాష్ట్రమునఁగల అజ్ఞాత శాసనసముదాయమున మరుఁగుపడియున్నవి. వాని నాధారముగఁ జేసికొని ఈ వీరపురుషుల జీవితచరిత్రము సంగ్రహముగాఁ దెలుపుటయే ఈ వ్యాసరచనోద్దేశము.

భీమరాజు పెద్దవాఁడు. అతని సహోదరుఁడు గోకర్ణుఁడు. వీరు ఆంధ్రచోడవంశమునకుఁ జెందినవారు. తమ కులగోత్రాదికములను వీరిరువురును గలిసి మహబూబునగరుజిల్లాలోని అమరాబాదు తాలూకా మామిళ్ళపల్లిలోని నృసింహాలయమున నొకశాసనము స్థాపించిరి. అందు దిగువ చరిత్రాంశములు గలవు:

"శ్రీవాంశుదంశతిలకః కలికాలకర్ణో
గోకర్ణ ఇత్యుదభవ ద్భువనైకవీరః,
రోమమిత్రమండల అపత్రప ఏకయుద్ధే
ముక్తింగతోన ఘనరావ మృధే కదాచిత్.

అథాభూ దుదయాదిత్య స్తస్యనంద స్సతాం స్తుతిః
చోడఖ్యాతిమయా యస్య మయూఖవితతిః కృతా.
తస్యధర్మసుతం దేవం ధార్మికత్వం కిముచ్యతే,
ప్రాప్తాయుద్ధే మృతే తస్య మిత్రైః పుణ్యాంపరాం రతిః.
అథ తత్కృతి పత్రౌగుణ ప్రసుణతేజసౌ,
భీమగోకర్ణ భూపాలౌ సూర్యచంద్రా వివోదితౌ.
నిష్కృత్రేమబంధేన సమానసుఖయో ర్ద్వయోః,
ఏకాత్మ్యంమన్యతే లోకా ద్యథాపురమురద్విషోః."

ఈ శాసనమునందుఁగల చరిత్రాంశము లింతవఱకే. శకాబ్దము లేదు. "విళంబికార్తికమాసే విశుద్ధద్వాదశీతిథౌ" అని సంవత్సరాదికము మాత్రము సూచింపఁబడినది. పైశ్లోకములవలన ఈ క్రింది వంశవృక్షము ఏర్పడుచున్నది.

సూర్యుని వంశమునందు గోకర్ణుఁడు
→ ఉదయాదిత్యుఁడు
→ భీమరాజు, గోకర్ణుఁడు

భీమరాజు తుమ్మటి గ్రామమునందలి కొలువును, గోకర్ణుఁడు మంచిగంటి గ్రామభాగమును వ్యవహారికి సమర్పించిరి. ఇందుసూచిత పురుషుఁడను మొదటి గోకర్ణుఁడు కలికాలకర్ణుఁడు చోడవంశమునకుఁ గీర్తి కలిగించినాఁడు. గోకర్ణచ్ఛందస్సు, శ్రీగింద్రుని శిష్యత్వము లోనగునవి ఈ మొదటి గోకర్ణునకు సంబంధించినవి కావచ్చును. ఉదయాదిత్యుఁడు చరిత్రప్రసిద్ధుఁడు. రుద్రదేవుని శాసనమునందు ప్రోలరాజును ప్రశంసించు భాగమున ఈ యుదయరాజు ప్రశంస యీ క్రిందివిధముగాఁగలదు:

"మోహం కోరిప తేరకుం కుంతపరశుక్లిణ్యాగ్రధారోల్లసత్
ధారాపాతనిపాతనైకచతురం గోవిందరాజాహ్వయం,
బద్ధ్వాముక్తవ్యతిరోదయక్షితిభృతే రాజ్యం దదౌ లీలయా"

ప్రోలరాజు వీరుఁడగు * గోవిందరాజును బంధించి విడిచిపెట్టి యాతనిరాజ్యమును ఉదయరాజునకు నొసంగెను. ఈ యుదయరాజే మామిళ్ళపల్లి శాసనములోని ఉదయాదిత్యుఁడు. గణపేశ్వరము శాసనములోని ప్రోలరాజు ప్రశంసయందుఁగల "కేచిత్ స్వస్వపదేషు యేన నిహితా శ్చ్రోదయక్ష్మాభృత్" అనుభాగముగూడ నీ యుదయాదిత్యున కన్వయించునదే. ఆంధ్రచోడవంశజుఁడును, వీరుఁడును నగు ఉదయాదిత్యుఁడు పశ్చిమచాళుక్య సామ్రాజ్యము క్షీణించిన పిమ్మటఁ గాకతీయచక్రవర్తియగు ప్రోలరాజునకులోఁబడి రాజ్యము పాలించుచు రాజద్రోహియగు గోవిందరాజు శిక్షితుఁడైన పిమ్మట వతనిరాజ్యమునకుఁ గూడ ప్రభువైనాఁడు. ప్రోలునియనంతరము రుద్రదేవుఁడు రాజ్యమునకు వచ్చినపుడు ఉదయాదిత్యుని కుమారులగు భీమరాజు, గోకర్ణుఁడు పితృరాజ్యమునకుఁ బరిపాలకులైరి. కొంతకాల మీ సోదరు లిరువురు ఏకభావముతో శివకేశవులవలెఁ గలసి యుండిరి. పిమ్మట నెవరికి

* ఈ గోవిందరాజు కందూరునకు ౨౦ మైళ్లదూరమునగల అమ్మాపురము పాలించినరాజనియు, ఇతఁడు బలవంతుఁడై ఉదయరాజు రాజ్యమును హరింపఁగాఁ గాకతి ప్రోలరాజు వానిజయించి ఉదయావనీపతికిఁ దిరుగ రాజ్యము నొసంగెననియు, కోఫూరు భరతయ్యగారను పరిశోధకులు దెలుపుచున్నారు.

వారున్ తిలి ధర్మములు గావించిరి. అందు భీమరాజశాసనములు లభింపలేదుగాని గోకర్ణుని శాసనములు మాత్రము అందందు గోచరించుచున్నవి. గోకర్ణుఁడు దయాసత్యశౌచసంపన్నుఁడగుటచే దుర్మార్గుఁడగు భీమరాజును వ్యతిరేకించెను. తత్ఫలితముగా రుద్రదేవునిశాసనమునందలి ఈక్రింది శ్లోకానుసారముగ దుర్మరణము నొందెను.

> "భీమేన భీమవపుషేవ వృకేవహీనో
> గ్రస్తో మయూర గృహమామకవత్ కృతేన,
> మార్జారడింభకవరేణ మహాంధకారే
> గోకర్ణనామభుజగో భువి శూరమానీ."

భీమరాజునకుఁ గల విశేషణములలో "హస్తాభ్రాతృవరస్య భోజనవిధా" అనునది యొకటి. కాన భీమరాజు గోకర్ణుని భోజనకాలమున సమ్మంధి చంపినది వాస్తవము. ఇంతటితో గోకర్ణుని చరిత్రము సమాప్తమైనది.

భీమరాజు సోదరుని రాజ్యము నాక్రమించుకొనినాఁడు. అంతఁ గొంత పితృమరణానంతరము అతనిభార్యలలో నొకతెను (చవితితల్లిని) ఉంపుడుకత్తెను చేసికొనినాఁడు. దురాశాపరవశుఁడై పరరాజ్యములఁ జైకొన్నాఁడు. చిన్నచిన్న సామంతరాజులఁ దిరుగఁదీసి కాకతీయ సామ్రాజ్యము నేలు రుద్రదేవచక్రవర్తికిఁ దిరుగఁబడినాఁడు (చూ. అనుమకొండశాసనము ౨౦-౨౧ శ్లో.) అంతియగాక రుద్రదేవుని పరాక్రమమునకు వెఱచి మరణించిన చోడోదయుఁడగు తైలపుని రాజ్యమును దనరాజ్యములోఁ గలుపుకొన్నాఁడు. అందులకై రుద్రదేవుఁడు భీమరాజును వధించి తద్రాజ్యము గైకొనవలసిన యవసరము తటస్థించినది. భీమరాజు రుద్రదేవుని ధాటికి వెఱచి మరణించిన తైలపదేవుని రాజ్యమును హరించెనని ఈక్రింది శ్లోకమువలన స్పష్టపఱుపఁబడినది:

> 'యాతేఽపి తైలపనృపే దివమస్య భీత్యా
> సర్వాతిసారకబళీకృతిగాత్రయష్ట్యా,
> శ్రీరుద్రదేవనృపతేః పృథువిక్రమస్య
> భీమోఽపి రాజ్యపదవీం క్షణికాం స లేభే.'

ఇట రుద్రదేవుని ప్రత్యర్థియై యాతనిధాటికి మరణించిన తైలపదేవుని వృత్తాంతము గ్రహించినగాని భీమరాజచరిత్రము సంపూర్ణము గాదు. హనుమకొండశాసనములో నొక తైలపదేవుని ప్రశంస ప్రోలుని చరిత్రమునఁ గలదు. ప్రోలరాజు చాళుక్యచూడామణియగు తైలపదేవుని బంధించి భక్త్యనురాగములచే విడిచెను. ఈ చాళుక్యతైలపదేవుఁడును, రుద్రదేవుని ధాటికి వెఱచి మరణించిన తైలపదేవుఁడును భిన్నవ్యక్తులు.


ప్రోలరాజువాఁటి చాళుక్యచూడామణియగు తైలపుఁడు ఆఱవవిక్రమాదిత్యునకు మనుమఁడు. మూఁడవసోమేశ్వరుని తనయుఁడు. ఇతనిని మూఁడవతైలపదేవుఁడని యందురు. ఈ తైలపదేవుఁడు క్రీ. శ. ౧౧౪౯ నుండి ౧౧౬౨ వఱకు రాజ్యమును పాలించినాఁడు. క్రీ. ౧౧౫౭లో కాలచుర్యవంశజుఁడును, సామంతుఁడును నగు బిజ్జల[...] ఈతైలపుని రాజ్యము నాడలాగుకొని దూరముగఁ బోఁదోలెను. అంత తైలపుఁడు తొలుత ధార్వాడమండలములోని అన్నిగిరిలో న[...] రాజ్యము నెలకొల్పెను. బిజ్జలుఁ డచటకును వచ్చి ముట్టడించుట[...] నారాజ్యము వదలిపెట్టి ఇంకను దూరముగనున్న వనవాసిలో రాజ్య[...] నెలకొల్పి క్రీ. శ. ౧౧౬౨ లో మరణించినాఁడు. హనుమకొండ శాసనము క్రీ. శ. ౧౧౬౩ న నెలకొల్పఁబడినది. అం దంతకు నెం[...]ముందు గతించినటులఁ జెప్పఁబడిన తైలపుఁ డింకొక వ్యక్తియై యుం[...]డును. ఆ వ్యక్తిరాజ్యము భీమరాజు ఆక్రమించుకొనుటకుఁ దగిన సందర్భములయును. ఉపలబ్ధములగు నాధారములచే నీమరణించిన తైల[...]దెవరో తెలిసికొనుట కవకాశములు గలవు.

రుద్రదేవుఁడు అనుమకొండరాజ్యమును పాలించుకాల[...] చోడవంశజుఁడు, భీమరాజునకు జ్ఞాతికుటుంబములోనివాఁడును తైలపదేవుఁడనురాజు కొడూరు రాజధానిగఁ జేసికొని పరిసర భూ[...]గములను పాలించుచుండెను. భీమరాజు రాజధానియగు వర్ధమా[...]మునకు ఈకొడూరునకు నాలుగామడలదూరము. ఇరువురిరాజ్య[...]ములు సరిహద్దు ఒకటియే. త్రిభువనమల్లదేవుని సామంతుఁ[...] చోడవంశజుఁడగు తైలపదేవుఁడు చందలదేవికి భర్త. వీని ప[...] రాణి లక్ష్మదేవి. కుమారుఁడు పెమ్మనడిదేవుఁడు. కొడలు వీరి[...] యాదవపూరులోనను, నెల్లూరుయందును విక్రమశకవర్షములు ప్లవసంవత్సరము శ్రావణ అమావాశ్య ఆదివారమునందు శాసనము నెలకొల్పు తైలపదేవుఁడు తాను చోడవంశజుఁడననియు, కొడూరు తన రాజధానియనియుఁ జెప్పుకొనినాఁడు. ఈతైలపదేవుఁడు చే[...] వంశోద్వహన, ప్రోరమకేయకరనాది బిరుదములను యాదవపు[...] నెల్లూరుండశాసనములలో ఘనముగఁ జెప్పుకొనెను. ఈరెండు [...]నములందును కొడూరు తన రాజధానియనియు, కందూరులోని భు[...] రామేశ్వరునకు దానముగ నిచ్చితిననియు వాకొనుటచే నీతఁడు ర[...] మారుమండలములోని కొంతభాగమునకును, వర్ధమానపురము పరి[...]లలో నున్న కందూరునకును రాజని తెలియును. ప్రోరమకేయ[...]యను విశేషణముచేఁ గాకతిప్రోలరాజున కితఁడు ప్రత్యర్థిగ [...] యాతని నెదిరించినకతన యనంతరము రుద్రదేవునకుఁగూడ విరో[...] బరిణమించెనని విశ్వసింపవచ్చును. కావుననే రుద్రభూవల్లభుఁడు [...]పుని జయింపవచ్చి విజయము నొందెను. రుద్రదేవునకు వెఱచి చోడతైలపుఁడు మరణింపఁగనే సమీపమునున్న భీమరాజు త[...]దేవుని రాజ్యమునంతయు నాక్రమించుకొనెను.


తైలపదేవుని నిర్యాణానంతరము భీమరాజు అతని రాజ్య[...] హరించెను. ఇది క్షణికము. ఈయంశము చారులవలన విని భీమ[...] దుశ్చేష్టల నాలించి యాతనిపైకి దండయాత్రకు రుద్రదేవచక్ర[...] బయలుదేరెను. తొలుత రుద్రదేవుఁడు గొప్ప ప్రాకారముతో

దక్షిణ ధ్రువాన్వేషణ పరిశోధన

అంటార్కిటికా



B



'కడవా నెత్తినబెట్టి' —ఎస్. వి. ఎస్. రామారావు.

కట్టిన దుర్గముగానున్న వర్ధమానపురమును ముట్టడించి దానిని దవళోప ద్విన్నాదేశేర్పైపైచేను. ఈయంశము ఈ క్రింది శ్లోకములలో పానుమ గొండ శాసనమునందు జెప్పఁబడెను:

"గత్వా జవా త్త్రిదగురాణి పదాని రాజా
సన్నహ్య ఖండన మివ ప్రథమాహుతింవా,
ప్రాథంగపీతుఖ వివర్ధితశోపవహ్నా
యన్వర్ధమాననగరీం ప్రథమం జఘాన"

రుద్రదేవుఁడు వర్ధమానపురమును ముట్టడించి ప్రతిపక్షసైన్యము నుఱెండాడుటజాది పరాజయములచే భీమరాజు రాజ్యమును, భోగభాగ్యములను విడిచి అవరోధకాంతలను వెంటఁగొని లజ్జావిహీనుఁడై ప్రాణరక్షణముకొఱకు అరణ్యములకుఁ బోయెను. వర్ధమానపురము నందు భీమరాజు జేలలోని సొరంగమునుండి పోయినటుల నేఁటికిని గ్రామవాసులు కొన్ని దృష్టాంతములను జూపుచున్నారు. రుద్రదేవుఁడు కొంతదూరము భీమరాజును వెన్నంటి యాతఁడు గనఁబడక పోవుటచే జనకుని మఱలి చోడోదయుఁడనఁబడు భీమరాజు శిరము దహించి మొఱకించి నగరమధ్యమునఁగల యుద్యానవనము మార్చివేసెకించి దుర్గమును ధ్వంసించి నగర ప్రాకారమును గట్టఁజేసి నగర మధ్యమునం దొక గోపురతటాకము చేర్పఁబడి విరోధికి ఆనగరము నరు ఆశ్రయము గాకుండఁజేసెను. శిథిలమగు వర్ధమానపురమున నేఁటికిని రుద్రదేవునిపరాక్రమచిహ్నములు గోచరించుచున్నవి.

కందూరు తోలుత తైలపదేవుని రాజ్యములోని దగు కోదూరు శాఖానగరము. తైలపదేవుని మరణానంతరము భీమరాజునగర రాజమును ఆక్రమించుకొని పూర్వరాజకుటుంబమును నిర్బంధమునం దుంచి కాకతీయరాజ్యమునకు ఎదురుతిరిగెను. రుద్రదేవుఁడు వర్ధమాన పురము శాశ్వతముగావించిననిదప చోడోదయుల క్రౌర్యముగా నున్న కందూరుజయించి యచటి సర్వభాగ్యములను జూరగొని తైలపదేవుని పుత్రికయగు పద్మావతిని బరిగ్రహించెను. రుద్రదేవుని ధాటికి తాళి తైలపదేవుఁడు మరణించుటచే వాతని భార్యలు సహగమనము నొనరించిరి. కోదూరులో ఈ సహగమనస్థలమున నొక స్థూపముగట్టి వారి వంశజులు గతించిన వీరుల జ్ఞాపకార్థముగ వీర విగ్రహములను స్థాపముచుట్టును ప్రతిష్ఠచేసిరి. నేఁటికిని కోదూరులో నీ వీరవిగ్రహ ములుగల భాగము పూజనీయప్రదేశముగఁ "బిండమువీర" చరిత్ర స్థలముగ భావింపఁబడుచున్నది. తైలపదేవునితో కోదూరు కందూరు రాజ్యములును, భీమరాజుతో వర్ధమానపురరాజ్యము అంతరించి కాక తీయసామ్రాజ్యములోఁ గలసిపోయెను. ఇంతతో నీయాంధ్రచోడుల రాజ్య మంతరించుటచేఁ దద్వంశజులు కాకతీయరాజ్యమున కంకితులై రాజసేనోద్యోగులుగ మారిపోయిరి. మహబూబు నగరమండలము నుండి పశ్చిమోత్తరస్థానమున నేను త్రోవలో ౩౦ మైళ్ళున్న కందూరు, జడచర్లనుండి నాగర కర్నూలుపోవు త్రోవలో ౩౦ మైళ్ళున్న వర్ధమానపురము మహబూబునగరు జైలుష్టేషనునకు ప్రక్కనున్న కోదూరు నేఁటికిని వాటిచరిత్రములకు జ్ఞాపకచిహ్నములుగ నున్నవి.

భీమరాజు చాళుక్యుఁడను మాండలిక తైలపుని జయింపఁజేసిన టులఁ జరిత్రాధారములు లేవు. బిజ్జలుఁడు స్వతంత్రుఁడై కల్యాణ నగరమున రాజ్యము నెలకొల్పియుండ వాతనిఁ దిరస్కరించి యాకలవెంక నూతనరాజ్యము నెలకొల్పిన తైలపదేవుని జయింప భీమరాజు పోవుటగాని, క్రీ. శ. ౧౧౮౫ వఱకు జీవించిన మాండలిక చాళుక్యతైలపుఁడు క్రీ. శ. ౧౧౬౩ లోని రుద్రదేవుని శాసనము నాఁటికి మరణించుటయుఁగాని పొసఁగదుగాన పరిహార్యులలో జ్ఞాతులగు చోడతైలపదేవుఁడు, భీమరాజులతో రుద్రదేవుని శాసనాంశము లకు సమన్వయము కుదురుచున్నదిగాననిదియె విశ్వసింపఁదగు మార్గము. భీమరాజు అనపులపాలకులతోఁ జోడరాజ్యమంతయుఁ గాకతీయుల హస్తగతమయ్యెను. మల్యాలవంశజులగు దన్న సేనానాయకుఁడును, అతనికుమారుఁడగు జాయసేనానియుఁ జోడరాజ్యమునకుఁ, గాకతీయ సామ్రాజ్యమునకుఁ బ్రతినిధులుగ రుద్రదేవునిచే నియోగింపఁబడిరని బూదపూరులోని గుండయసేనానిశాసనమువలన గ్రహింప వీలగుచున్నది.

వల్లగొండయొద్దగల పానుగంటిలో నొకశాసనఖండము లభించినది, అడ్డముగా వ్రాయఁబడిన ఆశాసనశిలయందుఁజివరభాగము విరిగి పోయినది. అందుచే ౭౦వ శ్లోకము లసంపూర్ణముగ నున్నను అందుండి యీక్రింది చరిత్రాంశము నిర్ణయింప వీలగుచున్నది.

పోడురాజు భార్య జిడగాదేవి

|

పుత్రి మేలాంబిక

|

౧. ఉదయాదిత్యుఁడు   ౨. భీమరాజు   ౩. గోకర్ణుఁడు

ఇందుఁగల మేలాంబిక యెవనిభార్యయో తెలియదు. ఉదయాదిత్యుఁడనువాఁడు పానుగంటిరాజ్యమునకుఁ బాలకుఁడుగానుండి పండితారాధ్యుఁడనఁబడు మల్లికార్జున పండితారాధ్యులను ద్వేషించి శాపగ్రస్తుఁడై మరణించినటుల పాలకురికి సోమనాథుని పండితారాధ్యచరిత్రములోఁగల యీక్రిందిభాగములవలన మనము గ్రహింపవచ్చును.

కాదింకనీ పానుగంటి నుండఁగ న
హాదేవుభక్తుల గనుచుఁగట్టలుక
మనలక పండితమల్లికార్జునుఁడు
జనఁదలిర్పఁగఁ ఉదితవెలంగ జెనక
నక్కజంబుగఁ బూచి సంతకల్పొప్ప
కొక్కొక్కకో పుట్టని కూడి కల్పొక్క

పురిమహోత్పాతముల్ పుట్టె బెండితుగు
పురము పాడగునని బుధులుగలంగ
విదితశాపోద్ధతవిలయోగ్రవహ్ని
కుదయాదవీకుఁ డాహుతియయ్యెఁ బుత్ర
పౌత్రులక్షోణపశ్రాత్రశిభిరతి
శస్త్రులై చీఁకటి చప్పరంబులను
దడయ కాఁగురియచేఁ దన పురిజనము
లదరంగ నిర్మూలమై రట్లుగూడ
సంతానమెల్ల నిస్సంతాన మయ్యె.

మహిమాప్రకరణము, పుట ౩౦౧.

పండితారాధ్యుల శాపముచేఁ పానుగంటి ఉదయరాజు కుటుంబము నిశ్శేషముగ నశించినది. ఉదయరాజు శాసనము తర్కాబ్ధిజిత్వతే కాలేయమటచే శా. శ. ౧౦౮౬ క్రీ. శ. ౧౧౬౪ అగుచున్నది. నిస్సంతతిగా నశించిన యీ కుటుంబము కాకతిరుద్రదేవుని ప్రతిపక్షివర్గమునకుఁ జెందినదికాదు. కాన నీ వంశమువకున్న వర్ధమానపురము పాలించిన భీమరాజ గోకర్ణుల వంశమునకును ఎట్టి సంబంధము లేదు. రెంటికిని గూటస్థులలోఁగూడ వ్యత్యాసము గలదు. శే. వి. లక్ష్మణరావుపంతులువారు మల్లికార్జునపండితారాధ్యుల నాఁటి ఉదయరాజాదులు వనపర్తి సంస్థానముచెంత గల పానుగంటి పాలకు లనిరి గాని యీపానుగంటిచోడోదయుల శాసనములు, రాజ్యచిహ్నములు లేవు. ఉదయచోడుని శాసనములు ఉదయసముద్రము, ఉదయచోడ సోమేశ్వరాలయము కల్గి చోడులకు రాజధాని యని శాసనాదులచే తెలుపఁబడు నల్లగొండ చెంతఁగల పానుగల్లే పండితుని ప్రత్యర్థియగు ఉదయచోడుని రాజధాని.

భీమరాజశాసనములు ప్రత్యేకించి లభింపకున్నను నాతఁడు పరాక్రమశాలియగు గొప్పరాజు. తనతండ్రియగు ఉదయరాజు కాకతి ప్రోలరాజునకు లోఁబడి యాతఁడొసంగిన రాజ్యమునకుఁ బ్రభువగుట తన వీరత్వమునకుఁదగనిదిగఁదోఁచెను. కానచే రుద్రదేవునికాలమున స్వతంత్రపతాకము నిలుపఁబెట్టి వర్ధమాననగరము రాజధానిగఁజేసికొని బలసంపత్తి మిగుల నభివృద్ధిపఱచెను. ఓరుగంటి వంటికోటకు సమానముగఁ దననగరికి మంటికోటగట్టి యగాధమగు పరిఘ త్రవ్వించెను. రాజధానిలో మనోహరశిల్పములు గల ఆలయములను కొన్నింటిని గట్టించెను. కాకతీయుల నెదుర్కొనవలయునని తన సోదరుఁడగు గోకర్ణుని వధించి నిరంకుశపరిపాలనము స్థాపించెను. ఇట్లుండి తైలపదేవుఁడను కోదూరుపాలకుఁడు సైతము కాకతీయ రుద్రదేవుని నెదిరించెను. సామ్రాజ్యము విస్తరింపఁజేయు కాంక్షగల ప్రతాపశాలియగు రుద్రదేవుఁ డింతులకు సహింపక తైలపదేవుని [illegible] శిరమ్మని గావించెను. ఈయదను గ్రహించి [illegible] గలుపుకొని భీమరాజు సరిహద్దులలోనున్న తైలపుని [illegible] లోఁగొని సమీపమునఁగలి కందూరిలో బలము నుంచి [illegible] సామ్రాజ్యముచే కబళింపఁబడెను. దైవబలము, స్థానికబలము చాలకుంటచే భీమరాజు ప్రాణభీతితో నడవులలో డాఁగి [illegible] మరణింపవలసివచ్చెను. బూదపూరు, నెల్కొండలలోని తైల[illegible] చోడుని శాసనములు విక్రమశకము ౮౬ లోనివికాన క్రీ. శ. ౧౧౩౧ నాఁటివి. గోకర్ణునిశాసన మొకటి ఏలేశ్వరమున లభించినది. అది విక్రమశకము ౩౩ క్రీ. శ. ౧౧౧౦ లోనిది. ఇవి వీరల రాజ్యారంభము[illegible] నెలకొల్పఁబడిన శాసనములుగ నున్నచో రుద్రదేవుఁడు రాజ్యము[illegible] వచ్చిన క్రీ. శ. ౧౧౩౦ నాఁటికి ప్రత్యర్థులు నశించుచున్న దాఁటి[illegible] రుగ నుందురు. అందుచే భీమగోకర్ణులు, తైలపదేవులు రుద్రదేవు[illegible] రాజ్యారంభమున నుండి ప్రత్యర్థి కోటిలోఁ జేరినవారను నమ్మ[illegible] వచ్చును. భీమరాజు, గోకర్ణుఁడు మామిళ్ళపల్లి శాసనమునకు సంబంధించినవారనియు, వీరిరాజ్యము మహబూబునగరమండల మంతయు నావరించి దాదాపుగ శ్రీశైలమువఱకు వ్యాపించి దుర్భేద్యముగ నుం[illegible] ననుట సత్యము. మహబూబునగర మండలములోని వర్ధమానపురము, కందూరు, కోదూరు పరిసరములలో నీచోడవంశజాల శాసనము[illegible] పెక్కులు మరుగుపడియున్నవి. అవి పరిశీలించినమీఁదట భీమరాజ చరిత్రము, రుద్రదేవుని విజృంభణము, గోకర్ణుని నిధనము గూర్చిన వి[illegible] రము లింకను దెలియఁగలవు.

శ్రీయుతులగు జయంతి రామయ్యపంతులుఁ వారుగోనగన్నారెడ్డి[illegible] బంధులరాయ మారుకోటసయిగల శాసనము ఆంధ్రసాహిత్యపరిష[illegible] త్రికలోఁ బ్రచురించుచు వర్ధమానపురమునుగూర్చి స్థలనిర్ణయము చే[illegible] టలో వర్ధమానపురము వర్ధమానకోటగ మాఱెననియు, అదియే యిప్పు[illegible] మానుకోట యను గ్రామమనియు వ్రాసియున్నారు. వర్ధమానపుర[illegible] ఇప్పుడు వడ్డమాని యని అపభ్రంశనామముతో మహబూబునగర మండ[illegible] మున నున్నది. వారు పేర్కొనిన వర్ధమానకోట మహా[illegible] ముగా నూర్యాపేటతాలూకాలో భువనగిరినుండి నూర్యాపేటకు పోవుమార్గమున నున్నది. మానుకోట బెజవాడనుండి [illegible] పోవు రైలుమార్గములో మహబూబాబాదు అను నూతననామముతో నొప్పుచున్నది. కాకతీయ రుద్రదేవుని కాలమునఁగల భీమరాజు రాజధాని మహబూబునగరుమండలములోని సుప్రసిద్ధ చరిత్రస్థలమై [illegible] మానిత్తునఁబడు వర్ధమాననగరమని చరిత్రాధారములచేతను, స్థల[illegible] ములచేతను బుజువగుచున్నది.

సదాచారము

జనమంచి శేషాద్రిశర్మ

మానవజన్మమునకు ఫలము సదాచారము. అనఁగా మంచియలవాటులు కలిగియుండుట. అది రెండు తెఱంగుల నుండును. అం దొక్కదాని నంగీకరించి రెండవదానిని వదలిన లాభము పూర్ణముగఁ గలుగదు. బాహ్యమని, ఆంతరమని యీ రెండువిధము లుండును. జనులందఱకుఁ దెలియునట్లు నటించుచు నది మంచిదని యితరులు గ్రహించి మెచ్చునట్లుండుట బాహ్యాచార మనఁబడును. పరిశుద్ధమనస్సు కలిగి భగవద్విషయకచింతయందే యాసక్తి గలిగియుండుట యాంతరము సదాచార మని పెద్ద లందురు. ఇందుఁ బ్రధానము రెండవది. మొదటిది రెండవదిగాఁ బరిగణింపఁదగినది. మనఃపావనత్వము ప్రాక్పుణ్యపరిణతిచేఁ గలుగఁదగినది. బాహ్యములగు సదాచారముల నలవడఁ జేసికొనుటయు సామాన్యకార్యము కాదు. కాని దీనికిఁదోడు మానసికశుద్ధియు నుండిన ననంతఫలము లభించునని మహాత్ముల యాశయము. కేవలస్నాన ప్రముఖములు నిరుపయోగము లనరాదు. వీనిమూలమున నెప్పటికేని మనఃపారిశుద్ధ్యము లభింపవచ్చును. కాని యనేకజన్మములకుఁగాని యట్లు లభింపదు. కావున నద్దానికొఱకు మానవుఁడు నిరంతరము ప్రయత్నించుచుండ వలయును. పూర్వపుణ్యమున నది తనంతన లభించునని యూరకయుండరాదు.

తీర్థయాత్రాదు లద్దానికిఁ దోడ్పడుననియే పెద్దలవ్వాని నియమించిరి. అద్దానియందును సద్భావన కలిగినఁగాని యాయాత్రాదులు ఫలము నీఁజాలవు. యత్కించిత్ఫలము లొసంగినను సంపూర్ణఫలము లద్దానం గలుగవు.

> న హ్యమ్మయాని తీర్థాని న దేవా మృచ్ఛిలామయాః,
> తే పునం త్యురుకాలేన దర్శనాదేవ సాధవః.

అని భాగవతమున భగవద్వాక్యము కలదు. జలమయములగు తీర్థములు, మృచ్ఛిలామయములగు దేవతలు చిరకాలమునకుఁగాని భక్తుని పావనునిఁగఁ జేయఁజాలరు. సాధువులు దర్శనమాత్రముననే పావనుని జేయుదురు. అనఁగా సారమేమి? భక్తులు తీర్థములు, విగ్రహములు లోనగు వానిని భగవత్స్వరూపములుగా భావించి సేవించిన వారి భగవంతుఁ డా రూపమున వారికిం దోఁచి పరిశుద్ధులను జేయఁగలఁడు. ఆకార్యము నకుఁ జాలకాలము పట్టును. సాధువులో, ఈ క్రమమును పడియూతి తేలినవారు గాన నందలి రహస్యములను దెల్పుదురు. కావున భక్తుఁ డంతగా శ్రమములపాలు గానక్కఱలేదు. సులభముగా నందలి సారము గానఁ గలఁడు. సాధుసమాగమము తీర్థయాత్రాదులకన్న మిన్న యనుట కిదియే కారణ మని చెప్పవచ్చును. స్వానుభవమున నిట్టివిషయములఁ దెలిసికొనుటకుఁ జాలకాలము పట్టును. అట్టిశ్రమము పడినవారే తెల్పిన నది సులభముగా గ్రహింపఁదగును. దీనిభావము: భావనయే ప్రధానము, నయ్యది లేనిచో నా యాత్రాదులు సంపూర్ణఫలదములు గాఁజాలవు.

భావనచేతనే మనస్సు పరిశుద్ధమగును. దానిమూలమున సదాచారములు (భగవద్ధ్యానాదులు) అలవడును. అట్టిస్థితియం దుండువానికి బాహ్యాచారము లక్కఱలేదు. కాని తనమూలమునఁ బామరులు వాని నేర్చుకొనవలయునను నూహచే నతఁడు వాని నాచరించుచుండ వలయునని

> యద్య దాచరతి శ్రేష్ఠ స్తత్తదేవేతరో జనః,
> స యత్ప్రమాణం కురుతే లోక స్తదనువర్తతే.
>
> యదిహ్యహం న వర్తేయం జాతు కర్మణ్యతంద్రితః,
> మమ వర్త్మానువర్తంతే మనుష్యాః పార్థ సర్వశః.
>
> ఉత్సీదేయు రిమే లోకా నకుర్యాం కర్మ చేదహమ్,
> సంకరస్య చ కర్తా స్యా ముపహన్యా మిమాః ప్రజాః
>
> సక్తాః కర్మణ్యవిద్వాంసో యథా కుర్వంతి భారత,
> కుర్యా ద్విద్వాం స్తథా సక్త శ్చికీర్షు ర్లోకసంగ్రహమ్.
> న బుద్ధిభేదం జనయే దజ్ఞానాం కర్మసంగినామ్,
> జోషయే త్సర్వకర్మాణి విద్వాన్ యుక్త స్సమాచరన్.

అను నీ గీతావాక్యములు శాసించుచున్నవి. కావున మహాత్ములకు బాహ్యాచారములతోఁ బనిలేకున్నను దమ్ముఁజూచి నేర్చుకొనవలసిన పామరులకొఱకు వాని నాచరించుచుండవలయునని యేర్పడుచున్నది. బాహ్యాచారములు కూడ మంచివియే యని దీని సార మని గ్రహింపవచ్చు. కాని మానసికశుద్ధి గలిగియుండినఁ గాని

యని ఫలదాయకములు కాలాల కనుమాటమాత్రము మనము మఱువరాదు.

ఈ పదాచారములన్నియు మతముపై నాధారపడియున్నవి. మతబోధకుల యుపదేశమూలముననే యాపదాచారములు వృద్ధి యగుటయో, క్షీణించుటయో, మార్పునొందుటయో జరుగుచుండును. మతము లన్నియు మానవునభివృద్ధికొఱకే నియమింపఁబడినవి. ఇన్ని మతము లేలయని ప్రశ్నించువారికిమతతత్త్వ మించుకంతయుఁ దెలియ దనవచ్చును. కర్మములు పెక్కువిధములు. వాని ననుష్ఠించువా రనేకులు. ఒకరికి రుచించునది వేఱొకరికి రుచింపదు. వారి వారి కర్మముల ననుసరించి భగవత్సేవ చేయు ధర్మములు రుచించును. ఒక్క రీతిగ నుండు నారాధనము సర్వజనసమ్మతము గాదు. కావుననే మతము లిన్ని యేర్పడినవి. మహాత్ము లాలోచించి యెట్టికర్మము చేసినవాని కెట్టిమతధర్మములు రుచించునో వాఁడు వాని ననుసరింపవచ్చుననియుఁ, ఏనూర్గాలమున నుత్తమమార్గమునకుఁ బోవచ్చుననియు మతస్థాపకుల యాశయము. ఈ కారణమువలననే యేమతము గాని పనికిరాని దనరాదనియు, హెచ్చుతగ్గులు పాటింపరాదనియు మన మూహింపవచ్చును. భగవంతుని సేవించుట కెల్లరకు నధికారము గలదు. కాని యొకరీతిగా సేవించుట కెల్లరు నర్హులుగారు. అనేక మార్గములలో నే మార్గ మెవరికి మంచిదిగాఁ దోఁచిన దాని ననుసరించి వారు గమ్యస్థానముఁ జేరఁ బ్రయత్నింపవచ్చును. ఇతరుల కదియంత మంచిదిగాఁ దోఁపకయున్నను వాని కది యుత్తమమే యని తోఁచుచుండెనేని వాఁడు దానిని శ్రద్ధాభక్తులతో నాశ్రయించిన నా మార్గమే కొంతకాలమున కతని చిత్తవృత్తిని మార్చి యంతకంటె నింకొక్క యుత్తమమార్గమునకుఁ జేర్చును. ఈ ఫలము గలుగఁగలదనియే యన్నిమతములు కల్పింపఁబడినవి. ఇది కల్పించుటకు భగవదిచ్ఛయే కారణము. భిన్నభిన్న కాలముల నివి కలుగఁజేల యను ప్రశ్నము రావచ్చును. ఏకాలమున నంతకుముందున్న మతధర్మముల నన్నింటి ననుష్ఠింపఁదగినవారు లేకుందురో యట్టివారి కనుకూలముగా నుండు ధర్మముల నిర్ణయించుచు నొకమతమును స్థాపించువా రొక్కరు భగవదిచ్ఛచేఁ బుట్టుదురు. వారాకాలమునఁగల మానవులు కాచరింప నర్హములగువాని నియమించి దురాచారములను వారినుండి తొలఁగింపఁజూతురు. అట్టిమతధర్మముల నాచరింపఁదగినవా రెల్ల నామతము నంగీకరింతురు. దాని కర్హులు కానివార లద్దాని నంగీకరింపరు. కావున నన్ని మతములు మానవజీవితమును బవిత్రముచేయుటకొఱకే యేర్పడినవని మనము నిశ్చయించుకొనవలయు.

మతస్థాపకులు భగవదిచ్ఛచేఁ బురికొల్పఁబడి తత్కాలమునను జనుల కనుష్ఠేయములగు ధర్మముల నియమింతురు. ముందున్న మతముల కవి విరుద్ధములుగాఁ దోఁచునుగాని విరుద్ధములు కావు. ఆమతధర్మముల నన్నింటి ననుష్ఠింప నర్హులగువారికి నందుఁ గొన్ని మాత్రమే యనుష్ఠేయములని నియమింపఁ బడును. అతత్త్వ మెఱుంగక యిది కాని విరుద్ధమని పామరు లూహింతురు. సత్యవచనాదులు గణములుగా నుండుటకుంగల కారణ మిదియే కదా. నుండి తపస్సుచేయుట యొక పద్ధతి. యాచరించుట యింకొక పద్ధతి. మౌనదపమొనరించుట యింకొకపద్ధతి. నాత్మహృత్కమలమున గిలిపి తద్దర్శనము చేయుచుండుట యింకొక పద్ధతి. ఇట్లే యనేకపద్ధతు లుండఁ ననుసరించి భగవంతు నారాధింప వచ్చుననియే కదా. భావన గామన్న విన్నియు సమానఫలదములే కాని వేఱుగావు. బలమే లేకున్న నిన్నియు నిరర్థకములే.

మతాభిమానులు పరమత ధర్మములఁ దూలనాడుట సమ్మతము కానేరదు. పరమత నిరాకరణ పూర్వక స్థాపనము విధి యని కొంద రందురు. కాని స్వమత ధర్మ ప్రకటనము ముఖ్యము కావచ్చుంగాని యన్యమత ధర ముఖ్యము కానేరదు. ప్రాయికముగా మతస్థాపకులకంటె ప్రతిష్ఠాతే యాకార్యమును మిన్నగఁ జేయుదురు గాన మతస్వరూపము తెలియదని మన మూహింపవచ్చును. మతమునం దొక్కొక్క ధర్మ ముత్కృష్టముగా నున్నది. మునం దహింస ప్రధానముగా నున్నది. అనఁగా హింసా కర్మములనే యాచరించువారు పెక్కండ్రుండుటచేఁ ప్రయత్న మావశ్యకమే, కాన బౌద్ధమత మావిర్భవించినదని మూహించినచో దానితత్త్వము నరయఁ బ్రయత్ని జ్ఞానమున కహింసావ్రత మత్యంత ముఖ్యముగదా. ములు తగ్గించుకొనుట కెల్లరును ప్రయత్నింప వలసినదే కాని పెంపొందింపఁ బ్రయత్నింపరాదు. "ప్లవా హ్యేతే అదృఢా యజ్ఞరూపాః" అని యుపనిషత్తులు ఘోషించుచుండలేదా. మానవుఁ డుత్తమగతికి రావలయునన్న హింసాకర్మముల కొనుచు నహింసాకర్మములకు జపయజ్ఞాదులఁ సర్వభూతసమత్వ మరయువాఁడై వృద్ధిపొందవలయును.

> అహింసా సత్య మక్రోధ స్త్యాగశ్శాంతి రపైశునమ్,
> దయా భూతేష్వలోలత్వం మార్దవం హ్రీ రచాపలమ్.
>
> తేజః క్షమా ధృతిశ్శౌచ మద్రోహో నాతిమానితా,
> భవంతి సంపదం దైవీ మభిజాతస్య భారత.
>
> దంభో దర్పోఽభిమానశ్చ క్రోధః పారుష్యమేవచ,
> అజ్ఞానం చాభిజాతస్య పార్థ సంపద మాసురీమ్.
>
> దైవీ సంపద్విమోక్షాయ నిబంధా యాసురీ మతా,
> మాశుచస్సంపదం దైవీమభిజాతోఽసి పాండవ.

అని గీతాశాస్త్రము(అధ్యా. ౧౬)తెలుపుచున్నది. జ్ఞానిం మహింసా వ్రత పరాయణత్వమని స్పష్టమగుచున్నది. కావున

శ్రీకృష్ణుఁడు "యజ్ఞానాం జపయజ్ఞోఽస్మి" అనిరి. అనఁగా హింసాప్రధాన యజ్ఞములు కావుఁ బ్రీతికరములని తెల్పినట్లే కదా. "మహాయజ్ఞైశ్చ యజ్ఞైశ్చ బ్రాహ్మీయం క్రియతే తనుః" అని మనుస్మృతి తెల్పెను. "మహాయజ్ఞైః బ్రహ్మయజ్ఞాదిభిః పంచయజ్ఞైః, యజ్ఞైః జ్యోతిష్టోమాదిభిః" అని కుల్లూకభట్టు వ్రాసెను. స్వలాభమునుగోరి పరహింస చేయు కర్మము లుత్కృష్టములు కాఁజాలవనియె వాని భావము. ఫలమునుగోరి చేయు సత్కర్మములకంటె ఫలాభిసంధిరహితకర్మము లుత్కృష్టములు, భగవత్ప్రీతికరములు నగును.

నహి దేహభృతా శక్యం త్యక్తుం కర్మాణ్యశేషతః,
యస్తు కర్మఫలత్యాగీ సత్యాగీత్యభిధీయతే.

గీతావాక్యము(౧౮-౧౧) పైయర్థమునే బోధించుచున్నది కదా. ...యలవాటులు హింసాకార్య విరహితములో యనియే సదాచా...లనఁబడుచున్నవి.

బాహ్యాచారములు నిష్ఫలము లనుట వాని నెల్లభంగుల వదలి ...ంతరశుద్ధిని ప్రధానముగా భావించి భగవంతుని ధ్యానించుట ...చిదని కొందఱందురు. అట్టివార లగుణరులనఁబడుదురు. ఏలయనఁగా ...సామాన్యులకు శక్యమైనదిగాదు. ఆచారములయందుఁ బ్రీతి లేనివారి ...యాసక్తిఁ బున్నదు రనవచ్చును. మహాత్ములే పామరుల నుద్ధరించు...ంటె బాహ్యాచారముల మానక తొనరింతురు. సమదర్శకులగు ...రుకూడ యాత్రాకర్మమున వానసక్తులగుదురు. ఏల? పామరులు ...నింగూడ మాని చెడుదురను భయముననేకాని వేఱుగాదు. అట్టి ...రే యట్టులుండ సాధారణుల కట్టిధ్యానము శక్యమా? కాదు. లక్ష్య ...మాత్రము దానియందుండు టుత్తమమే. కాని నిత్యనైమిత్తిక కర్మ...లమానుట మంచిది కాదు. వాని నాచరించుచు వానిమూలమున ...ఫలముం గోరక భగవదర్పణము చేయుచుండిన మనస్సు తనయంతనే ...శుద్ధమగును. అదియే భగవదనుగ్రహము.

అనన్యాశ్చింతయంతో మాం యే జనాః పర్యుపాసతే,
తేషాం నిత్యాభియుక్తానాం యోగక్షేమం వహామ్యహమ్,

అన్న భగవత్ప్రతిజ్ఞ కర్థమేమి? సత్కార్యానుష్ఠానము ఫలాభిసంధిరహితముగాఁగా నట్టిభక్తులను రక్షించుభారము నాది యనియేకదా ప్రతిజ్ఞాఫలము. భక్తులమని పరమతముల దూషించువారిని భగవంతుఁడు ప్రేమింపఁడని మన మెఱుంగవలయుఁగదా. "ప్రణమేద్దండవద్భూమావాశ్వచండాల గోఖరమ్" అను భాగవతవచనమునకుఁ దాత్పర్యమేమి? "యో మాం పశ్యతి సర్వత్ర సర్వం చ మయి పశ్యతి" అన్న గీతార్థమేకదా. అట్లు భగవదభిప్రాయ మొప్పఁగా నన్యమతములనధి వానిని స్థాపించిన మహాత్ములను సర్వజ్ఞుల మనుకొనువారు దూషించుచు భగవత్తత్త్వము మాకే తెలియునని వారికంటె మూర్ఖులెవ రుండుదురు? సదాచారముల నభ్యసించువారు పరమత దూషణమునకుఁ బాల్పడరు. కావున బాహ్యాభ్యంతర సదాచారముల నెఱుఁగుచు కొనఁగాని సర్వేశ్వరానుగ్రహమునకుఁ బాత్రు లట్టివారును గాఁజాలరు. పరమత సహిష్ణుత సుగుణములలో నుత్తమోత్తమము. దానికెల్లరు నభ్యసింపవలయు. అహింసావ్రత సత్యాదులకంటె ముందుగాఁ బ్రయత్నింపవలయును. దేవాలయములలోనే భగవంతుఁ డున్నవాఁడను భావము వదలి సర్వవ్యాపకుని ధ్యానింపవలయును. ఇంద్రియనిగ్రహ మందులకుఁ బ్రధానము. యోగాభ్యాసమునఁగాని యది యలవడదు. అది యలవడినఁగాని మనోమాలిన్యములు తొలంగవు. అది తొలంగినఁగాని సదాచారములు పట్టుపడవు. అది పట్టుపడినఁగాని భగవంతుని నిర్మలత్వము బోధపడదు, భావఁగాని భగవంతుని మహత్త్వము తేటపడి ముక్తిమార్గము దొరకదు. కావున మంచిమార్గమున నేక్రమముల పాలుగాక యాత్మను నేరూపమున, నేనామమునైనఁ దలంచుచు మనః పదమున నధివసింపఁజేసి తత్పదారవింద ద్వంద్వమున దృష్టినిలుపఁ జను. ఉత్తమోత్తమమార్గ మిదియే. నిరపాయమగు నుపాసన యిదియే. మహర్షి సమ్మత మిదియే. ఇట్టియుత్తమోత్తమ మార్గమున నడుచు కెల్లర నాపరమేశ్వరుఁ డాశీర్వదించుఁ గాక. భారతభూమి యట్టిప్రజలు నెలయు సత్కీర్తి వడయుఁ గాక.



లక్ష్మి D. P. E.

నానాజాతి సమితి

(League of Nations)

భావరాజు సత్యనారాయణ

సృష్టిలోని ప్రతిపరిణామమునకును, క్షేమమునకును కొన్ని నిబంధనలు గలవు. ఆర్థికరాజకీయాభివృద్ధియు కొంతవరకు ప్రకృతి నియమముల ననుసరించియుండును. నాగరకత చెందినదని పేరుగాంచిన ప్రతిజాతియును, జాతీయజీవనమునకు ముఖ్యమైన అంశములను, తత్సంబంధమైన పరికరములను నిర్మించుట కర్తవ్యము. ఆర్థికాభివృద్ధి, రాజకీయాభివృద్ధి, విద్యాభివృద్ధి - ఇవి ప్రపంచమునందు శాంతి యున్నపుడే రాణించును. కాబట్టి మానవనిర్మితమైన యంత్రజాలమును శాంతిని స్థాపనచేయుటకు వినియోగింపవలెను.

గతయూరపు మహాసంగ్రామానంతరము 'శాంతము లేక సౌఖ్యము లేదు' అని అందరికి తట్టినది. పాశ్చాత్యభావప్రపంచము శాంతి కొరకు పాటుపడినది. పాశ్చాత్యులకు యంత్రములన్న కడుప్రీతి. వారు యంత్రనిర్మాణమునందు బహు కుశలబుద్ధికలవారు; వర్తక వ్యాపారమునందు అసామాన్యులు; రాజకీయపు పన్నాగములలో అగ్రగణ్యులు. అందుచే వారికి ఒక నూతనయంత్రము స్ఫురణకు వచ్చిన దనిన ఆశ్చర్యము లేదు. ప్రెసిడెంటువిల్సన్ అధ్యక్షత్వంప ప్యారిసులో మిత్రమండలివారు సంభాషించారు. ఏ యంత్రమైనాసరే, రెండుపనులకు తగియుండాలి అన్నారు - జర్మనీని నొక్కిపట్టుకోవాలి - ప్రజాప్రభుత్వమును రక్షించాలి. ఆయంత్రమును పరిశోధించి చూడదన్నారు, ఏదినాలో దానిని స్థాపనచేయుటకు అంగీకరించినారు. 'నానాజాతిసమితి' అని నామకరణము చేసినారు. వర్సేయిల్సు సంధి (Treaty cf Versailles 1919) లో యీ జాతిసమితిని చేర్చి, దాని నిర్మాణవిధానమును సృష్టించినారు.

జాతిసమితి నిర్మాణ విధానము (Covenant of the League of Nations) :— ఈ చట్టమునందు ౨౬ ఖండములు గలవు. ఈ విధానము ననుసరించి నానాజాతిసభ (Assembly of the Leagus , నానాజాతి కార్యనిర్వాహకసభ (Council cf the Leagus , నానాజాతి కార్యదర్శిశాఖ, (League Secretariat), అంతర్జాతీయ న్యాయసభ (Permanent Court of International Justice)— ఇవి స్థాపింపబడినవి. అంతకుపూర్వమే పనిచేయుచున్న అంతర్జాతీయ కార్మికవర్గము (International Labour Office) సమితికార్యవర్గములలో చేర్చబడెను.

నానాజాతిసభ :—ఇందు ప్రస్తుతము ౫౬ రాష్ట్రములుకలవు. సభ్యత్వము పొందిన ప్రతిదేశమును ముగ్గురు ప్రతినిధులవరకు పంపవచ్చును. కాని వారు ముగ్గురు కలసి ఒక వోటును మాత్రమే ఉపయోగింపవలెను. ఈసభయందు అన్ని దేశములు సమానముగా పరిగణింపబడును. ఈ సభవారు న్యాయసభయందలి న్యాయాధిపతులను ఎన్నుకొందురు; అంతర్జాతీయ సమస్యలను పరిష్కరించుటకును, ప్రతిసంవత్సరము నానాజాతిసమితిఆదాయవ్యయముల అంచనాలను (Budget) పరిశీలించుటకును, సమితినిర్మాణ విధానమును మార్చుటకును (Amendment) ఈ సభకు అధికారము కలదు. కాని యిందు గొప్పలోటు ఎక్కడనంటే, యీ సభయందు సామాన్యమైన కొన్ని చిన్న విషయములందు తప్ప అన్నివిషయములందును ఏకగ్రీవసమ్మతముగా (unanimity) నిర్వర్తింపవలసియున్నది. ఈ 'బంధనవలన యీసభకున్న అధికారములన్నియు వ్యర్థములగుచున్నవి. ఒకవిషయమందు ౫౫ రాష్ట్రములు ఒప్పుకొనినను ఏ కార్యమును చేయుటకు వీలులేదు. అన్ని రాష్ట్రములును ఏకగ్రీవముగా ప్రతివిషయమందును అంగీకరింపవలెను.

కార్యనిర్వాహక సభ :—జాతిసమితికి యీ సభ సుందరకాయ వంటిది. ఇంగ్లండుకు మంత్రివర్గము (cabinet) ఎట్టిదో సమితికి యీసభ అట్టిది. ప్రతి రాష్ట్రమునందుగల కార్యనిర్వాహక సభకు శాసనములుచేయు అధికార ముండదు. కాని సమితియొక్క కార్యనిర్వాహక సభకు చట్టములుచేయు అధికారము కూడ కలదు. ఈ సభలో కొన్ని ముఖ్యమైన దేశములకు శాశ్వతస్థానము ఒసగబడినది. దీనికి శాశ్వత భాగము (Permanent part) అంటారు. ఇంగ్లండు, ఫ్రాన్సు, రష్యా మొదలయిన ముఖ్యమైన రాజ్యములకు మాత్రమే యీ స్థాన మొసగబడెను. మిగతా దేశములకు తాత్కాలిక స్థానము

(temporary part) యిర్వబడును. ఇందుకూడ నానాజాతిసభలో వలెనే అన్ని విషయములందును 'ఏకాభిప్రాయము' ప్రకారము అనుస రించవలెను. ప్రతి సంవత్సరమును యీ సభవారు అయిదారు సార్లు కలిసికొని సమితి వ్యవహారములను విచారింతురు. ఈసభకు ప్రత్యేక ముగా కొన్ని వ్యవహారములను విచారించుటకు అధికారము కలదు. ఏ రెండు రాష్ట్రములకైనా తగవు వచ్చినయెడల, ఆతగవును పరిష్క రించుటకు యీ సభవారు ఒక వివాద పరిష్కార సంఘము (Arbitration board) ను నియమింతురు. లేదా, ఆరాష్ట్రములు న్యాయసభకు విన్నవించుకొనవలెను. వీటివలన ఏమియూ తేలనప్పుడు కార్యనిర్వాహకసభ ఆ తగవును విచారించి ఒక రిపోర్టును ప్రకటిం చును. ఈరిపోర్టును ప్రచురించుటకు ఏకగ్రీవముగా ఆమోదింప బడవలెను. అది వెలువడిన మూడు నెలల వరకు ఏరాష్ట్రము యుద్ధ మునకు పోరాదు. రాష్ట్రాంతరంగికసంబంధమైన తగవులను పరిష్కరించుటకు జాతిసమితికి అధికారములేదు. అందుచే ప్రతి రాష్ట్రము ఏతగవువచ్చినా అంతరంగిక సంబంధమైన తగవని ప్రకటించి యుద్ధమునకు కాలుద్రవ్వుచున్నది. ఏకాభిప్రాయ సూత్రము వలన యీ సభయందు మూడు కార్యములు కానేరకున్నవి.

న్యాయసభ:—౧౪ వ ఆర్టికిలు ప్రకారము ఈ అంతర్జాతీయ న్యాయసభను హేగుపట్టణమందు స్థాపించిరి. ఇందలి న్యాయాధిప తులను నానాజాతిసభవారు ఎన్నుకొందురు. ప్రస్తుతము పదునైదుగురు న్యాయాధిపతులుకలరు. ఏ రాష్ట్రమునుండియూ ఒక న్యాయాధిపతి కంటె ఎక్కువమందిని ఎన్నుకొనుటకు వీలులేదు. ఇందు అంత ర్జాతీయసమస్యలు, వివాదములు, తగవులు పరిష్కరింపబడును. దీనికి ప్రాతిపదిక అధికారమే (Original jurisdiction) కలదు; అప్పీలు అధికారము లేదు. అంతర్జాతీయ సంధిపత్రములు ఇందలి న్యాయాధిపతు లచే అన్వయింపబడును. కార్యనిర్వాహక సభవారు కోరినవిషయము లందు యీ సభన్యాయాధిపతులు సలహోయిచ్చెదరు. ప్రతి న్యాయాధి పతి ౯ సం. లు పనిచేయును.

ఈ విధముగా నానాజాతిసమితికి ప్రాతినిధ్యహోదా (Representation), కార్యనిర్వాహకహోదా (Executive), న్యాయపరిపాలనహోదా (Judiciary) యును కలవు. మరియు కార్యదర్శకశాఖవలన నిరంతరహోదాను (Continuous) పొందు చున్నది. అంతర్జాతీయ కార్మికవర్గశాఖ మూలముగా పెట్టుబడిదార్ల యొక్క, కర్షకులయొక్క తగవులు పరిష్కరింపబడుచున్నవి. అనగా వారి ఐకమత్యముకొరకై పాటుపడుచున్నది.

అంతర్జాతీయ కార్మికవర్గశాఖ:— ౧౩ వ ఆర్టికిలు ప్రకారము దీనివిధానము నిర్మింపబడినది. ప్రతిరాష్ట్రము నుండియూ కార్మిక పక్షము (Labour) నుండి ౨ మందిన్ని, పెట్టుబడిదార్ల పక్షమునుండి (Capital) ౨ మందిన్ని ప్రతినిధులు ప్రతిసంవత్సరము కలిసికొందురు. వీరు ప్రపంచపుఆర్థిక సమస్యలను పరిష్కరించుట యందు శ్రద్ధతో పనిచేయుచున్నారు. జాతిసమితి సభ్యత్వము లేక పోయినను యీ సభయందు ప్రతిరాష్ట్రము చేరవచ్చును. అమెరికా దేశము జాతిసమితిలో ఎన్నడును చేరలేదు. కాని యీ కార్మిక వర్గమునందు ప్రారంభమునుండియూ ప్రారంభము చేసికొన్నది. వేతనములు నియమించుట (Regulation of wages) యందును, పని చేయుగంటలను శాసించుటయందును (Regulation of hours of labour), శ్రమకరుల జీవనమును అభివృద్ధిచేయు ఏర్పాటులందును కడు శ్రద్ధతో ఈ సభవారు పాటుపడుచున్నారు.

కార్యదర్శకశాఖ:—ప్రతిరాష్ట్రమునందు సివిలు సర్వీసు (Civil Service) వలెనే యీశాఖ నానాజాతిసభకు, కార్య నిర్వాహక సభకు, కార్మికవర్గశాఖకు సంబంధించిన ఏర్పాటులు, వ్యవస్థలు చక్కబెట్టుచుండును. జాతిసమితికి కావలసిన విషయ ములను పరిశోధించుట (Investigation) యందును రాయబారము నకు సంబంధించిన ఏర్పాటులయందును (Negotiations), సమితి సమాచారమును ప్రకటించుటయందును (Publicity) యీ శాఖ వారు పనిచేయుచున్నారు. మరియు యీశాఖకు అనేక విషయము లతో సంబంధ మున్నది. అందు ముఖ్యమైనవి:

- అల్పసంఖ్యాక పక్షము (Minorities)
- సాంఘికసంస్కరణపక్షము (Social questions; Opium traffic etc.)
- పరిరక్షితరాజ్యపక్షము (Mandates)
- ఆయుధ విసర్జన పక్షము (Disarmament)
- అంతర్జాతీయ తపాలాశాఖ (Communications Postal Service)
- ఆరోగ్య శాఖ (Health)

బౌద్ధిక సహకార శాఖ * (Intellectual Co-operation) జాతిసమితియొక్క ఘనత అంతయూ డిపార్టుమెంటుల మూలముననే చాటింపబడుచున్నది. జాతిసమితి ప్రతిదినము చేయుచున్న పనులు ఇందుకనబడును.

* ఈసభకు ఇండియా ప్రతినిధి సర్ యస్. రాధాకృష్ణన్ గారు, కె. టి

1. "No one will study the League's work, its work on dangerous drugs, its work on slavery now developing the beginnings of financial and economic contribution what it has done through the mandates system & what the International Labour Organization has done already in regard to labour legislation, without realising that this is indeed the greatest creative enterprise in the history of political thought." (Viscount Cecil)

ములకు సంపూర్ణాహారముగా మారుచున్నవి. ఆకాశము నుండి వర్షరూపమున నేలమీద పడు నీరే బావులు, చెరువులు, తటాకములు, నదులలోను చేరి జీవకోటికి వలయు నుదకముగా నేర్పడుచున్నది.

నేలమీద పెరుగు సమస్త వృక్షాదులకు ముఖ్యాహారమగు నత్రజనిని, పప్పు దినుసులను ఇచ్చు అపరజాతి సస్యగణము మాత్రమే, వాటివేళ్లనాధారము చేసికొనియుండు కొన్ని సూక్ష్మజీవులు గ్రహించి పైర్లకు ఆహారముగా నుండునట్లు సమకూర్చగలుగుచున్నవి. మిగిలిన వాటన్నిటికి సకలాహారపదార్థములు నేలలోనుండి మాత్రమే చేకూరుచున్నవి.

ఓషధులు, వృక్షాదులు నిచ్చు ధాన్యము, కంద, మూల, ఫలాదులు, పచ్చికసువులు, ఎండుగడ్డి, చొప్ప, ఆకులలములు, పశ్వాదు లిచ్చుపాలు, మానవకోటికి పశుపక్ష్యాదులకు జీవనాధారమగు ఆహారముగా నేర్పడుచున్నది. సమస్తవృక్షజాలము, సస్యాదులు నిచ్చు ఫలితములు సకల జంతుకోటికి ఆహారమగుచు అవి విసర్జించు హేయములగు మలమూత్రాదులు భూమిలో పక్వమై వాటికి ప్రతిఫలముగా నాహారముగా మారుచున్నవి. ఇందులో గమనించవలసిన ముఖ్యవిషయ మేమన, ఒక జాతిజీవకోటి విసర్జించు వస్తువులే మరియొకజాతికి ఆహారముగా నేర్పడుచున్నవి. అందుకనే వృక్షాదుల కృతజ్ఞత నీరీతిగా వర్ణించియున్నారు:

"ప్రథమవయసి పీతం తోయ మల్పం స్మరన్తః
శిరసి నిహితభారా నారికేళా నరాణామ్,
సలిల మమృతకల్పం దద్యు రాజీవితాన్తం
నహి కృత ముపకారం సాధవో విస్మరంతి."

చిన్నవయసున తమకుపోయబడిన కొంచెము నీటిని తలచుకొనుచు, పెద్దవైనతరువాత నెత్తిని కాయలను మోయుచు వాటి జీవితకాలమంతయు అమృతతుల్యమగు జలమును నరులకిచ్చుచు నీరీతిగా సజ్జనులెన్నడు తమకు చేసిన మేలును మరవరని కొబ్బరిచెట్లు లోకమున కొక గొప్పనీతిని బోధచేయుచున్నవి.

ఇంతేకాక, పట్టణములలోని సకలకశ్మల వస్తువులను బళ్లమీద తోలుకొనిపోయి పరిసరములలో నివసించు గ్రామవాసులు తమపొలముల కెరువుగా నుపయోగించుకొని వాటిమీద పెరుగు పాడిపంటలను, కూరగాయలను పట్టణవాసులకు ప్రతిఫలముగా నిచ్చి పట్టణములలోని ఆరోగ్యమున కెల్లప్పుడు సహకారు లగుచున్నారు.



కర్ణాటక రాగపద్ధతి: : జన్యరాగములు

విం జమూరు వరాహనరసింహాచార్యులు

శ్రీముఖ ఉగాదిసంచికయందు భారతీయ రాగపద్ధతిని జర్చించుచు రాగముల త్రయోదశలక్షణము శార్ఙ్గదేవ రామామాత్య సోమనార్య వేంకటమఖి ప్రభృతుల మతము ననుసరించి పేర్కొనబడెను. ఆయాకాలములందు వారువారెట్లు రాగవిభాగము గావించిరియు తెల్పుచు మేళపద్ధతికాలమున (క్రీ. శ. ౧౬౬౦) రామామాత్యుడు సోమనార్యుడు వేంకటమఖి * తమతమ మేళరాగములందు ఏయే జన్యరాగములను పేర్కొనిరియు జూచియుంటిమి. భావసంవత్సరాదిసంచికలో ననంతరకాలమున ప్రస్తారమేళము లెట్లు పేర్కొనబడినదియు, నందులకు గారణములు నెంచబడెను. యువనామ వత్సరసంచికయందు రెండువిధములగు ప్రస్తార మేళముల పేర్లగూర్చి చర్చించుచు దేశమునందు వీనివ్యాపకమును, ఆదరమును గూర్చియు జెప్పియుంటిమి. ప్రకృతము ప్రస్తార మేళములందలి జన్యరాగముల గూర్చి చెప్పవలసియున్నది.

మేళరాగములు మరి ప్రస్తారమేళరాగములు జనకరాగములనియు, వీనినుండి కలిగినవి అనగా ఆయారాగముల స్వరావళిచే కలిగిన రాగములు జన్యములనియు చాల కాలమునుండియు నీదేశమున గ్రహింపబడుచుండెను. శార్ఙ్గదేవుని కాలమునను (౧౩ వ శతాబ్దివరకు) మరియంతకు బూర్వము గ్రామరాగకాలమునను ఈజన్యరాగములు కలవనుట తథ్యము. ఆకాలమున శుద్ధ, భిన్న, గౌడ, వేసర, సాధారణములను అయిదు గ్రామరాగములందు ముప్పది జన్యరాగములు చెప్పబడెను. అనంతరము షడిహాను భాషరాగములందు జన్యములు కొన్ని పేర్కొనబడుట విదితము. కొంతకాలమున కీపద్ధతి మారి రాగాంగ భాషాంగోపాంగక్రియాంగపద్ధతి క్రమముగ నమలునకు వచ్చినప్పుడును రాగాంగములందు తక్కిన భాషాంగాదులు జన్యములుగ నెంచబడెను. ఇట్లు ప్రతికాలమునను రాగాంగములు లేక జనకరాగములు కొన్నిటినుండి పెక్కులు జన్యరాగములు షాడవౌడవ స్వరప్రస్తార మూర్ఛనలచే గలిగింపబడుట విదితము.

పెక్కురాగములు ఆయా జనకరాగములయొక్క స్వరావళి చొప్పున వెలయింపబడుటచే నివి జన్యము లనబడును. ఉత్తరదేశమున నివి పుత్రికాపుత్రరాగము లనబరును. జన్యరాగములు వక్రరాగములగ నుండుట చూతుము. కొన్ని వక్రరాగములు జన్యములయ్యు ఆరోహణావరోహణములందు సంపూర్ణస్వరములు కలవిగనే యున్నవి. ఒక్కొక్క మేళకర్తయందు పెక్కు జన్యరాగములు గ్రహింతుము. ప్రకృతిపై చిత్ర్యము ఘటియఘటియను మనస్సున మారెనదు ముల నెట్లు ఘటించుచునే యున్నదో జన్యరాగములను పెక్కు భావయుతములై, రసానుభవోచితములై, భావవైశిష్ట్య ప్రదములై విలసిల్లుచుంట తథ్యము. ఆయారాగముల ప్రభావమును మహనీయులు కనుగొనుచునే యున్నారు. "కోభిల్లు సప్తస్వర సుందరుల భజింపవే మనసా" అని పాడుకొనుచునే యున్నారు. ఇట్లు అక్బరుకాలమునాటి మహాగాయకుడు "తాన్‌సేన్" దీపకరాగమును పాడి ఆరాగ ప్రభావముచే వసువుల బాయవలసినవాడాయెను. కొలదికాలముక్రితము సంగీత వాగ్గేయ నిర్మాతలు శ్రీ త్యాగరాజు అమృత వాహిని రాగమున "శ్రీరామపాదమా" కీర్తన పాడి ఒకానొక భక్తుని మృత్యువుముఖము నుండి తప్పించ గలిగెను. ముద్దుస్వామి దీక్షితులు "అమృత వర్షిణి" రాగ మాలపించి వర్షము సంభవింపజేసెను. † ఇట్లు ఆయా రాగముల ప్రభావమును మహనీయులు ప్రదర్శించుచుంట యీ దేశమున విదితము. కొందలు ఆయారాగాను భవమున్నలై చిరంతన కీర్తిని సంపాదించినవారి నీ దేశమున చూతుము. ప్రత్యేకరాగములను ప్రత్యేక ప్రత్యేకముగ వారువారు స్వాధీనమందు కలిగియుంటయు విదితము. తోడి సీతారామయ్యరు తాను తోడిరాగమును ఘనముగ నలపించుటగాని యద్దాని నొక రసికాగ్రగణ్యునకు ధనాఢ్యునకు తాకట్టుపెట్టి తనకు వలయు ధనమును పొందెనని తెలియుచున్నది. ఈ సంగతి ఈయన యసమాన రాగజ్ఞానమును చాటుచున్నది. నారాయణగౌళరాగమం దమిత ప్రజ్ఞ సంపాదించియుంటచేగాబోలు త్యాగరాజుశిష్యుడు కుప్పయ్యగారు నారాయణగౌళకుప్పయ్య అని పిలువబడుచుండెను. ఇట్లు ఆయారాగములం దసమానకౌశల్యమును చూపజాలినందున శంకరాభరణము నరసయ్యగారు, దర్బారు సీతారామయ్యగారు, అఠాణ అప్పయ్యగారు, బేగడ సుబ్రహ్మణ్యయ్యరు, ‡ భైరవి శంకరయ్యరు, సావేరి దొరస్వామి అయ్యరు ఇట్లు ఆయా రాగముల పేర్ల చొప్పున వారు పేర్కొనబడుట చూతుము.

---

* వేంకటమఖి తనకాలమున వాడుకయందుండిన ౧౯ మేళములను పేర్కొనెను. ఇప్పుడు వాడబడు ౭౨ ప్రస్తార మేళములు తాను నిర్మించినట్లు చెప్పుకొనినాడు.

† చూడుడు నావిరచిత "శ్రీ దీక్షితుల చరిత్రము."

‡ ఈయనను పట్నం సుబ్రహ్మణ్యయ్యరు అందురు. శ్రీ త్యాగరాజుగారి కీర్తనలను బోలు పెక్కు కీర్తనలు ఈయన రచించెను.

రాగవిభాగము

శ్రీముఖ సంవత్సరాదిసంచికయందు గ్రామరాగకాలము నాటి భాషా విభాషాంతర భాషా రాగముల గూర్చి చెప్పుచు నిది శార్ఙ్గదేవుని కాలమున గ్రహింపమి రాగాంగోపాంగభాషాంగ క్రియాంగములు జనాదరణ నొందుట గూర్చి తెల్పితిమి. శార్ఙ్గదేవుని మతము ననుసరించి వీనియందలి రాగములు కూడ చేర్కొనబడెను. ఈ రాగ విభాగమునకు అనంతరము కర్ణాటక దేశమందలి వాగ్గేయులు రామామాత్యుడు, సోమనార్యుడు, వేంకటమఖి మున్నగువారు ఆదరించియుండిరి. వేంకటమఖి తన ప్రస్తార మేళము లందు గల జన్యరాగముల నిట్లే విభాగించియుంటయు విదితము.

ఉపాంగ భాషాంగ రాగములు నేటికిని జనసమ్మతము నొంది యుంటచే నీ విభాగము తక్కినవానికన్న నవ్యమగునదిగ నెంచవలసియున్నది. ఘననయ రక్తిరాగములను పద్ధతి ఔడవషాడవ వక్రరాగములను విభాగము, పంచమాంత ధైవతాంత నిషాదాంత రాగములని ఎంచుట ఈ విధమున రాగవిభాగమును తెలియుట ప్రతిసంగీతజ్ఞుని, సంగీతప్రియుని ముఖ్యకర్తవ్యమని వేరుగ చెప్పనక్కరలేదు.

౧. ఉపాంగాదిజన్యరాగములు

పైన తెలిపినట్లు జన్యరాగములు ఉపాంగములు, భాషాంగములు, క్రియాంగములు అని మూడువిధములు.

౧. ఉపాంగములన జనకరాగము, లేక మేళకర్తరాగముయొక్క స్వరములనే కలిగియుండునవి. అనగా జనకరాగములందు ఏ యే స్వరములు కలవో వానినే కలిగియుండి, ఔడవషాడవాది భేదముల నొందినవని చెప్పబడును. ఉ. ధన్యాసి, హంసధ్వని మున్నగునవి ఆయా జన్యరాగములందలి ప్రకృతి వికృతస్వరములనే కలిగియుండును.

౨. భాషాంగరాగములు ఉపాంగములవలె జనకరాగముల యొక్క స్వరావళిచొప్పున తమ స్వరములను కలిగియుండియు నన్యస్వరములనుకూడ స్వీకరించును. ఈ అన్యస్వరములే ఆయా రాగభావములను ఆయా స్వరమూర్ఛనలందుండి కరము పోషించునవి. రాగములు రక్తివంతములగుటకు వీనిని కొంత నియమముతోనే చేర్చబడుట విదితము. భైరవి రాగమున చతుశ్శ్రుతి ధైవతము ఆరోహణమున మాత్రము చేర్చునగునవియు, అవరోహణమున శుద్ధధైవతమే కలుగుననియు నిట్లు నియమముతోనే చతుశ్శ్రుతి ధైవతము చేర్చబడుచున్నది. బిలహరి, నీలాంబరి, దేవగాంధారి - ఇట్టి రాగములలో కైశికి నిషాదము కలుగుచున్నది. ఇట్లు కొన్ని రాగములందు అన్యస్వరములు నియమబద్ధముగ నాయా ప్రయోగములందుమాత్రము వచ్చును. ఈ స్వరము లెట్లు చేర్చునది తెలియుటకు మనశ్శాస్త్రము (psychology) సమ్మతమగు "అల్పనిరోధధర్మము" (Law of least resistance) నెరుగవలసి యున్నది. ఈ సంగతిని గూర్చి మరియొకతావున చెప్పవలసియున్నది.

ఇక క్రియాంగములగూర్చి చెప్పునప్పుడు ఈవిధమగు జన్యరాగము లిప్పుడు కానమని కొందరు ఎంచుదురు. కాని ఇది సత్యదూరము. వేంకటమఖి క్రియాంగరాగముల నెంచినాడు. క్రియాంగరాగములు అన్యరాగఛాయలను కలిగినవందురు. ఉ. జుజావంతి, ఆహిరి మున్నగు రాగములు ఈవిధముగ నన్యరాగకళలనుకూడ పొంది యుండును.

౨. ఘననయ దేశీయములు

రాగములను ఘననయదేశీయములను మూడువిధములుగ గొందరు చేర్కొనిరి. (౧) గమకాదులచే నాభితానముగా ననంతముగా గానము సేయదగినవి ఘనరాగములని యెంచిరి. ఇట్లు ఆరభి, నాట, వరాళి, గౌళ, శ్రీరాగములు ఘనరాగపంచకముగ జెప్పబడును. ఇందుకు మరియొక కారణము కలదు. ఈరాగములందు పరిస్ఫుటమగునదియు, రాగపోషక మగునదియు నగు ఆయా శ్రుతి వ్యక్తీకరింపబడును. అందుచే ప్రాచీనులు వానిని పాటకులు పాడిన వారిని పాండిత్యమును కనుగొనుట యగునని యభిప్రాయపడిరి. ఇట్లు గౌళయందు ఏకశ్రుతి ఋషభము, ఆరభియందు ప్రత్యేకధైవతము శ్రీరాగమున ప్రత్యేకశ్రుతిగలనిషాదము, మరి తక్కినవానియందు నిట్టి ప్రత్యేకశ్రుతిపూర్వక స్వరము కలుగుట, యట్లుపాడుట విదితము. ఇయ్యవి పండితాళి గ్రాహ్యములై యున్నవి.

౨. నయరాగములనే రక్తిరాగములనిరి. ఇయ్యవి రంజనకరములై యుంటచే గట్టుబొట్లు నంతగ చాటింపవు. ఈవిధమగునవి భాషాంగములుగ నిర్వచించబడుట కలదు. కాని రక్తిరాగములుగ చేర్కొనబడినవి కొన్ని ఉపాంగములుగను చూతుము. నాదరామక్రియ, మధ్యమావతి, మోహన మున్నగునవి రక్తిరాగములుగ జెప్పబడును.

3. దేశీయరాగములు ఔత్తరీయరాగములని చెప్పనొప్పు నని సుబ్బరామదీక్షితులు తలంచెను. వీనియందు అన్యరాగఛాయలను చూతుము కావున నివి క్రియాంగములుగ మరియొకవిధముగ గొందరెంచిరి. కాని దేశీయములుగ నెంచబడిన నాయకి, దర్బారు, కాఫీ, జంఝూటి, సారంగ మున్నగునవి అన్యరాగఛాయలను పొందక అన్యస్వరములనుమాత్రము గ్రహించి భాషాంగములుగ నుంటయు విదితము. వీనిని సుబ్బరామదీక్షితులు మున్నగువా రెంచినట్లు ఔత్తరీయరాగములుగ జెప్పుటకు కారణము అఠాణ, కానడ, యమునాకళ్యాణి, కాఫీ మున్నగు నీవిభాగమున చేర్కొనబడినవి ఉత్తరదేశపు ఫక్కిగ నావిధమగు గమకములతో పాడుటచే నని యనవచ్చును.

3. శుద్ధచ్ఛాయాలగసంకీర్ణములు

సోమనార్యుడు మున్నగువారు కొందరు రాగములను శుద్ధచ్ఛాయాలగసంకీర్ణములను మూడువిధములుగ మరియొకపద్ధతిని వర్ణించిరి. (౧) శుద్ధరాగములు స్వకీయముగ శ్రోతల మనములను రంజింపజేయజాలినవనియు, (౨) ఛాయాలగములు అన్యస్వరాశ్రయమువలన

టను మనస్సును పల్లవింప జేయుననియు, (౩) సంకీర్ణములు ఈరెండు విధములకు ప్రజ్ఞ కలిగి హాయి నొదవించుచో తమపనిగ గొనినట్లైనం దున అన్యరాగాశ్రయము లగునవనియు నిట్లు తెలియుదుము. ఈ విధ ములరాగములు ఉమాపతి గ్రహించెనని సోమనాథుడు తెలిపినాడు. కాని వీనిని మతంగముని చెప్పెనని "సంగీతదర్పణ" కర్త దామో దరుడు వాక్కొనినాడు. సోమనాథుని వాక్య మిట యాడుము.

"దేశజమసో౽ప్రసిద్ధాస్తే౽ప్యతిరంగా ఇవ త్వసంఖ్యాతాః,
శుద్ధచ్ఛాయాలగ సంకీర్ణ తథా త్రిరితి తా౽న్యేష్వేవహమ్.
శుద్ధో రంజకకారీ స్వేనచ్ఛాయాలగః పరాశ్రయతః,
సంకీర్ణ స్తూభయథా మతి ముదిత ముమాపతే రేవమ్."

—రాగవిబోధ.

౪. ఉత్తమ మధ్యమ అధమరాగములు

సోమనాథుడు మరియొక ఉత్తమ మధ్యమ అధమములను రాగవిభాగమును కూడ చెప్పెను.

(౧) ఉత్తమరాగములు :— గీతప్రబంధాలాపాల స్థితియోగ్యము లగు రాగములు ఉత్తమము లనబడెను.

(౨) మధ్యమరాగములు :— గీతప్రబంధాలాపాల స్థితియోగ్యము లయ్యు నల్పప్రచారము గొంటినవి మధ్యమము లనబడెను.

(౩) అధమరాగములు:— దేశమున బహుళప్రచారమున గల దయ్యు నైవిధమున గీతప్రబంధాల స్థితియోగ్యత లేని రాగములు అధమము లనబడెను.

"యే౽స్త్రీలాపాల స్థితి ప్రబన్ధయోగ్యా స్త ఉత్తమాః కథితాః,
అపి తాదృశా యే౽ల్పప్రచారిణో మధ్యమాస్తేస్యుః.
అతిబహుతర ప్రచారా స్తద యోగ్యాస్తే౽ధమా ఇతిత్వన్యే."

అనంతరము సోమనాథుడు దేశమందు ప్రసిద్ధమగు రాగవిభాగము సంపూర్ణషాడవౌడవముల గూర్చి చెప్పినాడు.

"యద్యపి దేశీరాగా దేశే దేశే౽న్యథేలాఖ్యాః,
పూర్ణాడవషాడవతా స్వంశన్యాసగ్రహోషుచానియతాః."

౫. సంపూర్ణ షాడవౌడవములు

రాగములు ఆరోహణావరోహణములందలి స్వరసంఖ్య ననుస రించి సంపూర్ణములనియు, * షాడవములనియు, ఔడవములనియు నిట్లు చేర్కొనబడుట ప్రాచీనకాలమునుండియు జాతము. భరత ముని తన 'నాట్యశాస్త్ర'మున జాతిరాగములందు షాడవౌడవముల గూర్చి కొంతమేర చెప్పియుండెను. అనంతరము వాగ్గేయులు నీవిధ మగు రాగములను గ్రహించి యాదరించిరి. పాశ్చాత్యదేశములందు సహితము షాడవౌడవరాగములను చూతుము. మోహన మున్నగు మన ఔడవరాగములను పాశ్చాత్యులు గ్రహించి వానిని Pentatones అని మనము చెప్పునట్లు వచింతురు. కాని వారు ఏవో కొన్ని ఔడవ షాడవరాగములను మాత్రము గ్రహించి రనునది మరువకూడదు. మనవా రట్లుకాక ప్రతిమేళకర్తయందు స్వరములను క్రమముగ ప్రస్త రించి చెక్కు రాగములను గ్రహించి పాడుచుండిరి. కొలదిరాగములు మాత్రము గ్రహించు పాశ్చాత్యులకు భారతీయుల కేనవేలు రాగములు వింతగ దోచుటయే కాక సులభగ్రాహ్యములుగకూడ గావనవలయును. పాశ్చాత్యులు కొలది రాగములందే తమ ప్రజ్ఞానైపుణ్యము చూపునవి స్వరమూర్ఛనల చేర్పరచి అట్లు శ్రావ్యగాన పద్ధతి (Hormonic type of Music) నాదరించి యుండిరి. ఈ పద్ధతియు భారతీ యుల గ్రాహ్యమునకు దూరముగ లేదు. కొన్ని కొన్ని తావుల గొందరు కొందరు మన వాగ్గేయులు ఈవిధమగు పోకడలను తమ కృతులందు చూపియుంట గందుము.

కొంతకాలమునుండి చెక్కుడు † ప్రస్తారమేళములు, లేక మేళకర్తలు సంపూర్ణ సంపూర్ణములుగ నెంచుచుండిరి. అనగా మేళ కర్తలందలి ఆరోహణావరోహణములు సప్తస్వరయుతములై సంపూర్ణ ములుగ నుండవలెనట్లు ఎంచుచుండిరి. కాని వేంకటమఖిచే చెప్పబడిన మేళకర్తలు చెక్కులు సంపూర్ణ సంపూర్ణములుగ లేవనువది మరువ కూడదు. మేళకర్త లీనియమానుసరణీయములని రెంచుటకు వలయు సంగతులు వీరు చేర్కొనలేకయున్నారు. ఇప్పుడు వాడుకలోగల జన్యరాగములు హంవీని, మాంజి మున్నగునవి స్వరవర్జయుతములుగ లేక సంపూర్ణ సంపూర్ణములుగ నుంట తెలియుదుము. వీని జనకరాగములు కూడ నిట్లు సంపూర్ణ సంపూర్ణములయ్యు నివి వ్యక్తములుగనే యున్నవి. జనకరాగములనుండి వీనిని వ్యక్తపరచునది రాగరంజకస్వరమూర్ఛని లనవచ్చును. ఈ స్వరమూర్ఛనలనే దక్షిణమున 'పిడుప్పు' అని చెప్పుదురు.

రాగము వ్యక్తీకరింపబడుటకు అధమము అయిదు స్వరము‡ లావశ్యకము లగుచున్నవి. ఒకస్థలము నావరించుటకు త్రికోణమందు వలె మూడురేఖలు (విడుపుగీతలు) ఆవశ్యకము లగునట్లు రాగములు వ్యక్తీకరింపబడుటకును, స్వరూప మేర్పడుటకును అయిదు స్వరములై నను కావలయు ననునది పెద్దకాలమునుండియు నిటు నేమి, పాశ్చాత్య దేశములందేమి గ్రహింపబడుచున్నది. కాని భారతావనియందు కొన్ని రాగము లిప్పుడు వకరసకన్నడ (పగమపస-సనిదమగరిస) వివర్ధని

* సప్తస్వరములుగల రాగములు సంపూర్ణములు. ఆరుస్వరములు గలవి షాడవములు. అయిదుస్వరములుగలవి ఔడవములు.

† ఆంధ్రపత్రిక యువ సంవత్సరాదిసంచికయందు తెలిపినట్లు కనకాంగి, రత్నాంగిమేళములు గ్రహించువారు.

‡ తారస్థాయి షడ్జము లెక్కలో చేర్చబడదు.

(స రి మ ప స - స ని ద ప మ గ రి స) మున్నగునవి నాలుగుస్వరములచొప్పున జారుము. కాని ఆవరోహణము దిద్యవి ఆరు, లేక ఏడుస్వరములను కలిగినవగుటచే రాగవిన్యాసయోగ్యము లగ నున్న వందుము. ఈ సందర్భమున పూర్వపువాగ్గేయులు ఒక్క స్వరము, రెండుస్వరములు, మూడు స్వరములు గల రాగములనుగూడ గ్రహించి చెప్పవచ్చు ననునది మరువకూడదు. ఒక్క స్వరముతో గల రాగము 'ఆర్చిక' మనియు, రెండుస్వరములు కలది 'గాథిక' మనియు, మూడు స్వరములు కలది 'సామిక' మనియు నిట్లు వాక్కొనిరి. నాలుగు స్వరములు కల రాగము స్వరాంతర మనిరి.

౬. వక్రసక్రమ రాగములు

జన్యరాగములు సక్రమములు, వక్రములు అని రెండువిధములుగ జాతుము. వక్రరాగములందు స్వరావళి ఆరోహణమునగాని, అవరోహణమునగాని, లేక యీ రెంటియందు గాని వక్రసంచారము చొప్పున నుండును. ఉదాహరణముగ ఆనందభైరవి సగరిగమ పదపనిస-సనిదప మగరిస చొప్పున అసావేరి సరిమపదస- సనిస పదమపరిగరిస, కేదార సరిగమపమదనిస - సనిదపగమరీగరిస ఇట్లు సంచరింపబడును. స్వరములు సక్రమముగ సంచరింపబడనప్పటి జన్యరాగములకన్న వక్రరాగములు ప్రతిమేళమందు | పెక్కులు గ్రహింతుము. అట్టు లయ్యు మిగుల కొలది వక్రరాగములు మాత్రము వాడుకలో నున్నవి. అందుచే మేధావంతులు, సంగీత జితప్రజ్ఞులు అప్పుడప్పుడు మాత్రవ వక్రరాగములు నిర్మించి పాడుటకు వీలుకలదు. కొలదికాలము వెనుక నుండి యభినవ త్యాగరాజై పెక్కుకీర్తనలు రసవంతముగ రచించి పాడి ఘనతగాంచిన పట్నం సుబ్రహ్మణ్యయ్యరు "కదన కుతూహలము" రాగమును సరిమదనిగపస- సనిదపమగరిస అను స్వరవక్రసంచారముచొప్పున నిర్మించి తన "రఘువంశసుధాంబుధిచంద్ర" కీర్తన పాడెను. ఇట్లు కొందరు క్రొత్తరాగములను పాడగలుగుచున్నారు.

సక్రమజన్యరాగములు

స్వరములు ఆరోహణావరోహణములందు సక్రమముగా కొన్నిటి వర్జించియు చొప్పింపబడిన జన్యరాగములు ప్రతిమేళకర్తరాగము నను ఎనిమిది విధములుగ నిట్లు గ్రహింతుము:

(౧) షాడవ- సంపూర్ణములు
(౨) సంపూర్ణ- షాడవములు
(౩) ఔడవ- సంపూర్ణములు
(౪) సంపూర్ణ-ఔడవములు
(౫) షాడవ-షాడవములు
(౬) షాడవ- ఔడవములు
(౭) ఔడవ-షాడవములు
(౮) ఔడవ- ఔడవములు

ఈ ఎనిమిది విధములను రాగములందు బాగుగ వ్యాపకమునగల రాగము లిటు వివరములతో జాడవగును:

	స్వరసంచారము	రాగముపేరు	మేళకర్తసంఖ్య	విభాగవివరము
1	స రి గ మ ప ద స - స ని ద ప మ గ రి స	కాంభోజి	28	షాడవ - సంపూర్ణము
2	స రి గ మ ప ద ని స - స ద ప మ గ రి స	భైరవము	17	సంపూర్ణ - షాడవము
3	స రి గ ప ద స - స ని ద ప మ గ రి స	బిలహరి	29	ఔడవ - సంపూర్ణము
4	స రి గ మ ప ద ని స - స ని ద మ గ స	సారమతి	20	సంపూర్ణ - ఔడవము
5	స రి గ మ ప ద స - స ద ప మ గ రి స	శుద్ధసీమంతిని	8	షాడవ - షాడవము
6	స రి గ మ ద ని స - స ని ద మ గ స	నాటకురంజి	28	షాడవ - ఔడవము
7	స రి మ ప ద స - స ద ప మ గ రి స	సామ	28	ఔడవ - షాడవము
8	స రి గ ప ద స - స ద ప గ రి స	మోహన	28	ఔడవ - ఔడవము

ఒక్కొక మేళకర్తయందు ఈవిధములను జన్యరాగములు ౪౮౩ కలవని ఇట్లు ప్రస్తరించి కనుగొనవచ్చును.

(౧) సప్తస్వరములలో ఒక్కొకస్వరమును వర్జించి ఆరేసి స్వరములను ఆరోహణమున చేర్చిన గలుగు రాగములు ఆరు కలవు. ౬

(౨) ఇట్లు అవరోహణమున ఒక్కొక్కస్వరమును వర్జించినచో గలుగు షాడవరాగములు. ౬

(౩) ఔడవ సంపూర్ణములు: సప్తస్వరములలో ఆరోహణమున మాత్రము అయిదేసి తీసికొనినప్పుడు ౧౫ రాగములు గలుగును. ౧౫

(౪) ఇట్లు సంపూర్ణఔడవములు అవరోహణమున అయిదేసి స్వరములు మాత్రము గ్రహించునప్పటి రాగములు. ౧౫

(౫) షాడవషాడవములు: ఆరోహణమున ఆరేసిస్వరముల చొప్పున తీసికొనునవి యారును అవరోహణమున ఆరేసిస్వరములు తీసికొనునవి యారును కలుగును కావున ఆరోహణావరోహణము లందు ఆరేసిస్వరములు గల రాగములు ముప్పదియారు గ్రహింతుము. ౩౬

(౬) ఔడవషాడవములు: ఆరోహణమున అయిదేసి స్వరములు మాత్రము గ్రహించునప్పటివి ౧౫ కలవు. కావున అవరోహ

మున ఆరేసిస్వరములుగల యారురాగములతో వానిని చేర్చిన తొంబదిరాగములు వ్యక్తములగును. ౯౦

(౪) షాడవౌడవములు : ఈవిధమున ఆరోహణమున ఆరేసిస్వరములుగల యారురాగములతో అవరోహణమున అయిదేసిస్వరములుగల ౧౫ రాగములు చేర్చగ గలుగునవి మరితొంబది కలవు. ౯౦

(౫) ఔడవౌడవములు : ఆరోహణమున అయిదేసిస్వరములు తీసికొనునప్పటి పదిహేనురాగములతో అవరోహణమున పైజేసి స్వరములు గల పదిహేనురాగములుచేర్చిన ౧౫ X ౧౫ = ౨౨౫ రెండువందల యిరువదియైదురాగములు కలుగును. ౨౨౫

ఇట్లు ౯ విధములగు విభాగములందు మొత్తము ౪౮౩ రాగములు ప్రతిమేళకర్తరాగమందును గ్రహింతుము.

ఇందలి కొన్నిదోషములు

పైవిధమున కనుగొనిన జన్యరాగములందు కొన్నిదోషములు చూడగలము. హరికాంభోజి శంకరాభరణమేళములకు నిషాదమే వ్యత్యాసముకద! ఈ జనకరాగములందు నిషాదములేని రాగములు

i స రి గ ప ద స - స ద ప గ రి స

ii స రి మ ప ద స - స ద ప మ రి స

iii స గ మ ప ద స - స ద ప మ గ స

iv స రి మ ప ద స - స ద ప మ గ రి స.

ఇట్లు కొన్ని కలవు. ఇవ్వని పై జనకరాగములు రెంటియందు లేని జన్యమైనను పునరుక్తిగ తెలియుచుము. మరియు ౧ వ రాగమువలె మధ్యమము లేని జన్యములు ప్రతిమధ్యమయుతములగు మేళకర్తలందును పునరుక్తిగ గలుగును. పై మేళకర్తలందలి జన్యములు ప్రతిమధ్యమయుతములగు ౬౪, ౬౫ మేళములు, అనగా వాచస్పతి మేచకల్యాణి జన్యములుగ కూడ యెంచవచ్చును. ౨౨ వ జన్యరాగము ౨౨ వ ఖరహరప్రియ జన్యముగను, ౨౩ వ గౌరిమనోహరి జన్యముగను కూడ చెప్పవచ్చును. కాని పునరుక్తిగ నిట్లు దోచు రాగములు ఒక్క జన్యరాగమందుమాత్రము ఎంచబడుట విదితము.

పునరుక్తిలక్షణము

(౧) రాగములందు ఆరోహణము కాని, అవరోహణము కాని సంపూర్ణముగ సప్తస్వరములు కలిగియున్న వారాగములు పునరుక్తిగ గలుగవు. షాడవ సంపూర్ణములు, సంపూర్ణ షాడవములు, ఔడవ సంపూర్ణములు, సంపూర్ణ ఔడవములు ఇట్లు పునరుక్తిలేని రాగములే. ఇవ్వని ప్రతిమధ్యమ మేళకర్తలందును పునరుక్తిగ రావు.

(౨) ఏదే మేళకర్తయందు వర్జస్వరము, లేక స్వరములు ఒక్కటే యగుచున్నదో వానియం దిట్లు పునరుక్తిరాగములు చూతుము. ఋషభవర్జముగునవి స గ మ ప ద స - స ని ద ప మ గ స అను సంచారముగల ఖరహరప్రియయందలి జన్యరాగము (జయంతిసేన) నాటకప్రియయందును జన్యముగ నెంచవచ్చును. ఈ రెంటికి వ్యత్యాసము ఋషభమందుమాత్రముకద!

(౩) షాడవషాడవములు, షాడవౌడవములు, ఔడవ షాడవములు, ఔడవౌడవములు పునరుక్తిరాగములు కలవయ్యె వీనిలో

i స రి మ ప ద స - స ని ప మ గ స

ii స రి గ మ ప ద స - స ని ద ప మ గ స.

ఇట్లు ఆరోహణావరోహణములు కలసి సప్తస్వరములు కలిగినచో నట్టి రాగములు పునరుక్తిగ సంభవింపవు.

(౪) అ. శుద్ధమధ్యమ మేళకర్తలందలి పునరుక్తిరాగములు ప్రతిమధ్యమ మేళకర్తలందును అట్లు అగుచున్నవి.

స రి మ ప ని స - స ని ప మ రి స అను సంచారముగలిగి చతుశ్శ్రుతిఋషభ శుద్ధమధ్యమ చతుశ్శ్రుతిదైవత కైశికి నిషాదముతో గల రాగము ౨౦, ౨౨, ౨౬, ౨౮ మేళకర్తలందును మరి వీనికి ప్రతిమధ్యమము చేర్చబడిన ౫౬, ౫౮, ౬౨, ౬౪ మేళకర్తలందును పునరుక్తిగ సంభవించును.

ఆ. ఇట్లు గాంధారము వర్జమగు ఔడవరాగము శుద్ధమధ్యమ మేళకర్తలందు నాలుగుచోట్ల పునరుక్తిగ దోచుటచే షాడవరాగములు నాలుగు మేళకర్తలందు పునరుక్తిగ గలుగునని ఎంచవచ్చును. ఉదాహరణము—స గ మ ప ద స - స ద ప మ గ స అను సంచారముగల రాగము ధీరశంకరాభరణము, చక్రవాకము, సూర్యకాంతము, హరికాంభోజి మేళములందును స రి మ ప ద స - స ద ప మ రి స అను స్వరావళి గల రాగము ధీరశంకరాభరణము, ఖరహరప్రియ, గౌరిమనోహరి, హరికాంభోజి మేళములందును పునరుక్తిగ ఇట్లు గ్రహింపవలెను.

ఇ. దైవత స్వరవర్జముగల రాగము ఈస్వరముమాత్రము వ్యత్యాసముగల మేళకర్తలందు పునరుక్తిగ గలుగును. ఉ. స రి గ మ ని స - సనిపమగరిస అనుసంచారముగల (రుద్రప్రియ) ౨౨-వ మేళమందును, ౨౦ వ మేళమందును జన్యముగ నెంచవచ్చును.

ఈ. నిషాదవర్జ జన్యరాగములు ఈ స్వరమందు వ్యత్యాసము గల మేళకర్తలందు పునరుక్తిగ గలుగును. ఉ. స రి గ మ ద స - స ద ప మ గ రి స- ౨౨-వ మేళకర్తయందలి రాగము ౨౩-వ మేళమందును పునరుక్తిగ దోచు.

౫. అ. పంచమము వికృతిమొందనిదగుటచే నీస్వరము వర్జమగు ఔడవషాడవము లేక షాడవౌడవము లేక షాడవషాడవము జన్యరాగములు ఏ మేళమునను పునరుక్తిగ రావు.

౫. కాని పంచమస్వరవర్జ ఔడవరాగము మరియొక్క మేళకర్తయందు మాత్రము పునరుక్తిగ రాదు.

౬. పూర్వాంగస్వరము లన్నియు గల (సరిగమ) జన్యరాగము ఆచక్రమందలి మేళకర్తలందు పునరుక్తిగ గలుగును.

౭. ఉత్తరాంగస్వరము లన్నియు గల జన్యరాగము ఆయామేళకర్త వరుససంఖ్య చొప్పున ఇతర చక్రములందలి మేళకర్తలందు పునరుక్తిగ గోచరించును.

ఇట్లు పునరుక్తిరాగములు క్రమముగ నెంచిన పైజన్యరాగముల సంఖ్యలో హెచ్చుతగ్గులు కలుగుట తథ్యము. కాని మనవారు ననరు జన్యరాగమును ఆయా మేళకర్తయందు మాత్రము చేర్చుకొనుటకు నుత్సాహులము చూపుచుండిరి. ఇట్టులయ్యు కొన్ని భిన్నాభిప్రాయము లీయంశమందును చూతుము. ఉదాహరణముగ-సరి గ ప ద స - స ద ప గ రి స అను స్వరావళిగల మోహనరాగము ధీరశంకరాభరణరాగ జన్యముగ గొందరు, కాంభోజిమేళ జన్యముగ గొందరు, మేచకళ్యాణి జన్యముగ గొందరు ఇట్లు చెప్పినారు. స రి మ ప ని స - స ని ప మ రి స అను సంచారముగల మధ్యమావతిరాగమును ఖరహరప్రియ, నటభైరవి, చారుకేశి, హరికాంభోజి ఈమేళకర్తల జన్యముగ వేరువేరు రీతుల నెంచుదురు. ఆయా జన్యరాగమునందలి రాగకళాపోషకములగు స్వరములకును జనకరాగముయొక్క ఈస్వరములకును గల సంబంధము ననుసరించి చేర్చుకొనుటలో నుత్సాహము జూపుదురు గొందరు, వరుస నెంబడి ప్రథమమేళ జన్యముగ నెంచుటే యాచారమని ఎంచికొందరు అంశస్వరము మున్నగునవి జన్యజనకరాగము లందు ముఖ్యము కావున నాస్వరముల ననుసరించి చెప్పుటచే గొందరు ఇట్లు పునరుక్తిరాగములను మేళకర్తలందు చేర్చుటలో భిన్నాభిప్రాయములకు లోనైరి. ఇందుచే నీరాగములగూర్చి చర్చించునప్పుడు ఆయ్యది ఏమేళకర్త జన్యమైనదియు దెల్పుట యావశ్యకముగుచున్నది. రాగముల లక్షణము గూర్చి చర్చించుచుండిన మద్రాసు సంగీతపరిషత్సభ మున్నగునవి ట్లీవిషయమునుగూర్చియు జర్చించుట కర్తవ్యమగుచున్నది.

వక్రరాగములు

వక్రరాగములను మూడు విభాగములుగ నెంచవచ్చును. (౧) ఆరోహణావరోహణములు రెంటియందు స్వరములు వక్రసంచారమున నుండునవి (౨)ఆరోహణమున మాత్రము స్వరములు వక్రసంచారముకలిగి అవరోహణమున సక్రమ సంచారముతో నుండునవి (౩) ఆరోహణమున స్వరములు సక్రమ సంచారముతోనుండి అవరోహణమున స్వరములు వక్రసంచారముతో నుండునవి. ఒక్కొక్క విభాగమందు తొమ్మిది విధములగు వక్రరాగములు తెలియుచున్నవి. ఇందుచే నిరువదిఏడు విధములగు వక్రరాగములు ఈ మూడు విభాగములందు గ్రహింపనగును. ప్రతిమేళకర్తయం దీవిధములగు వక్రరాగములు కలవనుటచే నీ రాగములు హెచ్చుతగ్గులు డెబ్బదిరెండు మేళకర్తలందు చెప్పవచ్చును. భారతీయులు ఈ విధముగ ననంఖ్యాకములగు రాగములు పాడగలుగుట పాశ్చాత్యులకు ఆశ్చర్యకరమగుటయేకాక యాదర్శప్రాయమునై యున్నది.

౧వ విభాగమందలి నవవిధ వక్రరాగము లిట్లు చూపవచ్చును.

౧ సంపూర్ణ సంపూర్ణములు

౨ సంపూర్ణ షాడవములు

౩ షాడవ సంపూర్ణములు

౪ సంపూర్ణ ఔడవములు

౫ ఔడవ సంపూర్ణములు

౬ షాడవ షాడవములు

౭ షాడవ ఔడవములు

౮ ఔడవ షాడవములు

౯ ఔడవౌడవములు

ఈ తొమ్మిది వక్రరాగములు తక్కిన రెండు విభాగములందును గ్రహింతుము. అందుచే నిరువదియేడువిధములగు వక్రరాగములు ప్రతిమేళకర్తయందు కలుగుచున్నవి.

పంచమాంతాదిరాగములు

జన్యరాగములు కొన్ని మరియొక్క విధమునను చూతుము. తారస్థాయి షడ్జము వరకు స్వరసంచారము లేనిరాగములు కొన్ని గలవు. ఆయాస్వరముతో నంతమొందు రాగములాయాస్వరముపేరుతో వ్యవహరింపబడును. ఇట్లు పంచమాంతరాగములు,మరి ధైవతాంతములు,నిషాదాంతములు అని పిలువబడుట విదితము. ఈ విధముగ ప్రాచీన వాగ్గేయులు రాగముల నెంచకపోయినను కొన్ని కర్ణాటకరాగము లీవిధముగనుంటచే కర్ణాటక వాగ్గేయులచే గొంతకాలమునుండియు నిట్లు గ్రహింపబడుట చూతుము.

౧ పంచమాంతరాగములు : మధ్యస్థాయి పంచమమువరకు స్వరసంచారము కలవి - ఉదాహరణము - నవరోజ (ప ధ ని సరిగప- మగరిసనిదప)

౨ ధైవతాంతములు : మధ్యస్థాయి ధైవతమువరకుమాత్రము స్వరసంచారముకల రాగములు- ఉదాహరణము. కురంజి (స ని స రి గ మ ప ద- ద ప మ గ రి స ని స)

౩ నిషాదాంతములు : మధ్యస్థాయి నిషాదమువరకు స్వరసంచారము కలరాగములు. ఉదాహరణము- నాదనామక్రియ (స రి గ మ ప ద ని - ని ద ప మ గ రి స ని)

వాడుకయందలి కొన్ని జన్యరాగములు

	రాగము పేరు	మేళకర్త నెంబరు		ఆరోహణము — అవరోహణము
1	ఆభేరి	20	ఉ.	స గ మ ప ని స - స ని ద ప మ గ రి స
2	ఆభోగి	22	—	స రి గ మ ద స - స ద మ గ రి స
3	అహిరి	8	భా. ర.	స రి స గ మ ప ద ని స - స ని ద ప మ గ రి స
4	అమృతవాహిణి	20	—	స రి మ ప ద ని స - స ని ద మ గ రి స
5	ఆనందభైరవి	20	ఉ. ర.	స గ రి గ మ ప ద ప ని స - స ని ద ప మ గ రి స
6	ఆరభి	29	భా. ఘ.	స రి మ ప ద స - స ని ద ప మ గ రి స
7	అసావేరి	8	భా. ర.	స రి మ ప ద స - స ని ద ప మ గ రి స
8	అఠాణా	29	భా. దే.	స రి మ ప ని స - స ని ద ప మ ప గ రి స
9	ఈశామనోహరి	28	భా.	స రి గ మ ప ద ని స - స ని ద ప మ రి మ గ రి స
10	ఉదయరవిచంద్రిక	20	ఉ.	స గ మ ప ని స - స ని ప మ గ స
11	ఉమాభరణము	28	—	స రి గ మ ప ద ని స - స ని ప మ రి గ మ రి స
12	కళ్యాణి	65	ఉ. ర.	స రి గ మ ప ద ని స - స ని ద ప మ గ రి స
13	కమలామనోహరి	27	—	స గ మ ప ని స - స ని ద ప మ గ స
14	కాంభోజి	28	భా. ర.	స రి గ మ ప ద స - స ని ద ప మ గ రి స
15	కన్నడ	22	భా.	స రి గ మ ప మ ద ని స - స ని ప ద ని ద ప మ గా మ రి స
16	కన్నడగౌళ	22	ఉ.	స రి గ మ ప ని స - స ని ద ప మ గ స
17	కాఫీ	22	భా. ర.	స రి గ మ రి ప మ ప ద ని స - స ని ద ప మ గ రి స
18	కాపినారాయణి	28	—	స రి మ ప ద ని స - స ని ద ప మ గ రి స
19	కదనకుతూహలము	29	—	స రి మ ద ని గ ప స - స ని ద ప మ గ రి స
20	కేదారగౌళ	28	—	స రి మ ప ని స - స ని ద ప మ గ రి స
21	కేదారము	29	భా.	స మ గ మ ప ని స - స ని ప ద ప మ గ రి స
22	ఖమాసు	28	భా. దే.	స గ మ ప ద ని స - స ని ద ప మ గ స
23	కోకిలధ్వని	28	—	స రి గ మ ద ని ద స - స ని ద ని ప మ గ రి స
24	కుంతలవరాళి	28	—	స మ ప ద ని ద స - స ని ద ప మ స
25	కురంజి	29	ఉ.	స ని స రి గ మ ప ద - ద ప మ గ రి స ని స
26	గమకక్రియ	53	ఉ. దే.	స రి గ మ ప ద స - స ని ద ప మ గ మ రి స
27	గరుడధ్వని	29	—	స రి గ మ ప ద ని స - స ద ప గ రి స
28	గౌళ	15	ఉ. ఘ.	స రి మ ప ని స - స ని ప మ రి గ మ రి స
29	గౌళిపంతు	15	భా.	స రి మ ప ని స - స ని ద ప మ గ రి స
30	గౌరి	75	—	స రి మ ప ని స - స ని ద ప మ గ రి స
31	గోపికావసంత	20	—	స మ ప ని ద ని ద స - స ని ద ప మ గ స
32	గుండక్రియ	15	ఉ.	స రి మ ప ని స - స ని ప ద ప మ గ రి స
33	చంద్రజ్యోతి	41	—	స రి గ మ ప ద స - స ద ప మ గ రి స
34	ఛాయాతరంగిణి	28	—	స రి మ గ మ ప ని స - స ని ద ప మ గ రి స
35	చిత్తరంజని	19	—	స రి గ రి గ మ ప ద - ని ద ప మ రి గ రి స
36	జగన్మోహిని	15	—	స గ మ ప ని స - స ని ప మ గ రి స
37	జనరంజని	29	—	స రి గ మ ప ద ప ని స - స ద ప మ రి స
38	ఝంఝూటి	28	—	ద స రి గ మ ప ద ని - ద ప మ గ రి స ని ద ప ద స
39	జయమనోహరి	22	—	స రి గ మ ద స - స ని ద మ గ రి స
40	జయంతసేన	22	—	స గ మ ప ద స - స ని ద ప మ గ స
~~41~~	~~జయంతశ్రీ~~	20	—	స గ మ ద ని స - స ని ద మ ప మ గ స
42	జింగ్ల	20	—	స రి గ మ ప ద ని ద ప స - స ని ద ప మ గ రి స

	రాగము పేరు	మేళకర్త నెంబరు		ఆరోహణము — అవరోహణము
43	తోడి	8	—	స రి గ మ ద ని స - స ని ద మ గ రి స
44	దర్బారు	22	భా. దే.	స రి మ ప ద ని స - స ని ద ప మ రి గ రి స
45	దేశాక్షి	29	—	స రి గ ప ద స - స ని ద ప మ గ రి స
46	దేవగాంధారి	29	భా. దే.	స రి మ ప ద స - స ని ద ప మ గ రి స
47	దేవక్రియ *	20	ఉ.	స రి మ ప ద స - స ని ద ని ప మ గ రి స
48	దేవమనోహరి	22	—	స రి మ ప ద ని స - స ని ద ని ప మ రి స
49	దేవామృతవర్షిణి	22	—	స రి గ మ ని ద ని స - స ని ద ప మ గ రి స
50	ధన్యాసి	8	భా. ర.	స గ మ ప ని స - స ని ద ప మ గ రి స
51	ద్విజావంతి	28	—	స రి మ గ మ ప ద ని స - స ని ద ప మ గ రి గ స
52	నభోమణి	40	—	స రి గ రి మ ప స - స ని ద ప మ గ రి స
53	నాదచింతామణి	22	—	స గ మ ప ని ద ని స - స ని ద ప మ గ రి గ స
54	నాదనామక్రియ	15	ఉ. ర.	స రి గ మ ప ద ని - ని ద ప మ గ రి స ని
55	నళినికాంతి	27	—	స గ రి మ ప ని స - స ని ప మ గ రి స
56	నారాయణగౌళ	28	—	స రి మ ప ని ద ని స - స ని ద ప మ గ రి గ రి స
57	నాట	36	ఉ. ఘ.	స రి గ మ ప ద ని స - స ని ప మ రి స
58	నాటకురంజి	28	భా. ర.	స రి గ మ ద ని స - స ని ద మ గ స
59	నవరోజు	29	భా. ర.	ప ద ని స రి గ మ ప - మ గ రి స ని ద ప
60	నవరసకన్నడ	28	—	స గ మ ప స - స ని ద మ గ రి స
61	నాయకి	22	భా. దే.	స రి మ ప ద నీ ద ప స - స నీ ద ప మ రి గ రి స
62	నీలాంబరి	29	భా. ర.	స రి గ మ ప ని స - స ని ప ద ని ప మ గ రి గ స
63	ఫలమంజరి	22	—	స గ మ ద స - స ని ద ప మ గ మ రి స
64	పంతువరాళి	51	—	స రి గ మ ప ద ని స - స ని ద ప మ గ రి స
65	పూర్ణచంద్రిక	29	భా.	స రి గ మ ప ద ప స - స ని ప మ రి గ మ రి స
66	పూర్వకల్యాణి	53	—	స రి గ మ ప ద ని ద ప - స ని ద ప మ గ రి స
67	ప్రతాపవరాళి	28	—	స రి మ ప స - స ద ప మ గ రి స
68	బహుదారి	28	—	స గ మ ద ప ద ని స - స ని ప మ గ స
69	బలహంస	28	ఉ.	స రి మ ప ద స - స ని ద ప మ రి మ గ స
70	బంగాళ	29	—	స రి గ మ ప మ రి ప స - స ని ప మ రి గ రి స
71	బేగడ	29	భా.	స గ రి గ మ ప ద ప స - స ని ద ప మ గ రి స
72	బేహాగ్	29	—	స గ మ ప ని ద ని స - స ని ద ప మ గ రి స
73	భైరవం	17	భా. దే.	స రి గ మ ప ద ని స - స ద ప మ గ రి స
74	భైరవి	20	భా. ర.	స రి గ మ ప ద ని స - స ని ద మ గ రి స
75	భూపాలం	8	ఉ. ర.	స రి గ ప ద స - స ద ప గ రి స
76	బిలహరి	29	భా. దే.	స రి గ ప ద స - స ని ద ప మ గ రి స
77	బౌళి	15	ఉ. ఘ.	స రి గ ప ద స - స ని ద ప గ రి స
78	మధ్యమావతి	22	ఉ. ర.	స రి మ ప ని స - స ని ప మ రి స
79	మలహరి	15	ఉ. ర.	స రి మ ప ద స - స ద ప మ గ రి స
80	మలయమారుతం	16	—	స రి గ ప ద ని స - స ని ద ప గ రి స
81	మందారి	50	—	స రి గ మ ప ని స - స ని ప మ గ రి స
82	మణిరంగు	22	ఉ.	స రి మ ప ని స - స ని ప మ గ రి స
83	మాంజి	20	భా. దే.	స రి గ మ ప ద ని స - స ని ద ప మ ప గా రి స

* దీక్షితులు శుద్ధసావేరిసంచారము నెంచిరి.

	రాగముపేరు	మేళకర్త నెంబరు		ఆరోహణము — అవరోహణము
84	మార్గహిందోళ	22	ఉ.	స రి గ మ ప ద ని స - స ని ద ప మ గ స
85	మోహన	28	భా. ర.	స రి గ ప ద స - స ద ప గ రి స
86	ముఖారి	22	భా. ర.	స రి మ ప ద ని ద స - స ని ద ప మ గ రి స
87	యదుకులకాంభోజి	28	భా.	స రి మ గ మ ప ద స - స ని ద ప మ గ రి స
88	యమునాకల్యాణి	65	భా. దే.	స రి గ ప ద స - స ని ద ప మ గ మ రి స
89	రవిచంద్రిక	28	—	స రి గ మ ద ని ద స - స ని ద మ గ రి స
90	రేవగుప్తి	15	—	స రి గ ప ద స - స ద ప గ రి స
91	రీతిగౌళ	20	—	స గ రి గ మ ని ద మ ని ద ని స-స ని ద మ గ మ ప ద ప మ గ రి స
92	లలిత	17	ఉ.	స రి గ మ ద ని స - స ని ద మ గ రి స
93	వరాళి	39	ఉ. ఘ.	స గ రి గ మ ప ద ని స - స ని ద ప మ గ రి స
94	వసంత	17	—	స గ మ ద ని స - స ని ద మ గ రి స
95	వివర్ధని	28	—	స రి మ ప స - స ని ద ప మ గ రి స
96	శహన	28	భా దే.	స రి గ మ ప మ ద ని స - స ని ద ప మ గ మ రి గ రి స
97	సాలగభైరవి	22	ఉ.	స రి మ ప ద స - స ని ద ప మ గ రి స
98	సామ	28	ఉ.	స రి మ ప ద స - స ద ప మ గ రి స
99	శంకరాభరణం	29	—	స రి గ మ ప ద ని స - స ద ప మ గ రి స
100	సారమతి	20	—	స రి గ మ ప ద ని స - స ని ద మ రి గ స
101	సారంగ	65	భా. ర.	స రి గ మ ప ద ని స - స ని ద ప మ రి గ మ రి స
102	సావేరి	15	భా. ర.	స రి మ ప ద స - స ని ద ప మ గ రి స
103	సౌరాష్ట్రి	17	—	స రి గ మ ప ద ని స - స ని ద ప మ గ మ రి స
104	శ్రీరాగం	22	—	స రి మ ప ని స - స ని ప ద ని ప మ రి గ రి స
105	శ్రీరంజని	22	—	స రి గ మ ద ని స - స ని ద మ గ రి స
106	శుద్ధబంగాళ	22	—	స రి మ ప ద స - స ద ప మ రి గ రి స
107	శుద్ధదేశి	20	ఉ.	స రి మ ప ద ని స - స ని ద ప మ గ రి స
108	శుద్ధన్యాసి	22	ఉ.	స గ మ ప ని ప స - స ని ప మ గ స
109	శుద్ధసావేరి	29	ఉ.	స రి మ ప ద స - స ద ప మ రి స
110	శుద్ధసీమంతిని	8	—	స రి గ మ ప ద స - స ద ప మ గ రి స
111	సుపోషిణి	28	—	స రి స మ ప ని ద స - స ద ని ప మ రి మ స
112	సుప్రదీపం	17	—	స రి మ ప ద ని స - స ని ద ప మ గ మ రి స
113	సురటి	28	భా. దే.	స రి మ ప ని స - స ని ద ప మ గ ప మ రి స
114	హమీరుకళ్యాణి	65	భా. దే.	స రి గ మ ప ద ని స - స ని ద ప మ గ రి స
115	హంసధ్వని	29	ఉ.	స రి గ ప ని స - స ని ప గ రి స
116	హంసనాదం	60	—	స రి మ ప ద ని స - స ని ద ని ప మ రి స
117	హిందోళము	22	ఉ.	స గ మ ద ని స - స ని ద మ గ స
118	హిందోళవసంత	22	ఉ.	స గ మ ప ద ని ద స - స ని ద మ గ రి గ స
119	హుసేని	22	భా. ర.	స రి గ మ ప మ ప ని ద ని స - స ని ద ప మ గ మ ప మ గ రి స

సు ప థి కు డా!

కనకదండి గోపాలకృష్ణశాస్త్రి

భువనాంతర
సుపథికుడా
దారినిపో!
దారినిపో!

మలుపున మరి
మరచితివో?
తెలిసియె యిటు
తరలితివో?
వెనుకకుపో—
వెనుకకుపో—

కెరలుచు పడు
తరగలలో—
నురు గుమిసెడు
తరగలలో—
కలియకుమీ!
కలియకుమీ!

వడివడి పరు
గిడు నావలు—
జనముతో బరు
వగు నావలు—
అటుపోవును
అటుపోవును

అదె! కదలకు
మదె! హద్దును
గతికనుగో—
నిముసములో—
తొందరగా—
తొందరగా—

గిర గిర గిర
సుడిగుండము—
గిర గిర గిర
సుడిగుండము—
ఇక మళ్లదు
ఇక మళ్లదు

ఈ రాతికి—
ఈ కోనపయి—
జేలకి వే
లెన్నెన్నో—
పళ పళ పళ
విరిగినవో?
బుడ బుడ బుడ
మునిగినవో?
ఎరుగవుమీ!
ఎరుగవుమీ!

ఎటుదాటితో—
ఎటు చేరితో—
ఈ శిలపయి?
ఈ కోనపయి?
ఎరుగుదువా—
ఎరుగుదువా—

భువనాంతర
సుపథికుడా!
దారినిపో!
దారినిపో!

అన్యమతస్వీకరణము

వల్లూరి సూర్యనారాయణరావు

హరిజనుడగు డాక్టరు అంబేద్కరుగారు తన శాఖవారి నందరిని సవర్ణహిందువులు అతినీచముగా చూచుచుండుటచేత, ఇతరమతములలో చేర్చినయెడల సాంఘికసమానత్వము దొరకునని భ్రమపడుచున్నారు. విద్యయో, ధనమో కలిగియున్నపుడు హరిజనునకు కూడ తనకువలెనే యెక్కువ సాంఘికఅంతస్తు దొరకుచునేయున్నది. ఈయన కనపరుచు బాధ ఒక్క హరిజనసంఘమునకే వర్తించుటలేదు. ఈవర్ణ-కట్టుబాట్లు అన్ని వర్ణములను బాధించుచున్నవి. ఈయనయభిప్రాయమునుబట్టి బ్రాహ్మణవర్ణము తప్ప తక్కిన క్రిందివర్ణములవారు ఆర్యమతమును వీడి, అన్యమతములలో చేరవలసియుందురు. ఇప్పుడు ప్రచారములోనున్న హైందవమతమున సాంఘికజీవనములో క్రిందివర్ణములవారు స్వగౌరవము చెడగొట్టుకొని పైవర్ణములవారిచే త్రృణీకరించబడుచున్న మాట వాస్తవము. నాయింటికి విద్యాధికుడును, సన్మార్గప్రవర్తనుడును నగు నాశూద్రస్నేహితుడు అతిథిగా వచ్చినయెడల నేను లోపలివంటయింటిలో నా భార్యచేత వడ్డించుకొని భోజనము చేయుచు, నాశూద్రస్నేహితునికి ప్రత్యేకముగా బయట ఒక వసారాలో విస్తరివేయించి, యితరులచేత వడ్డింపించునపుడు, ఆయన యేమాత్రము స్వగౌరవముకలవాడైనను నా యాతిథ్యమును తాను తప్పక నిరాకరించవలసియుండును. ఇట్టి భేదము వేదకాలములో లేదని సాకులుచెప్పిన లాభమేమి? దానివలన ఆయనకు మనశ్శాంతి కలుగునా? ఇట్టి వర్ణాచారములు నశించినగాని బుల్లభభాయి దేశాయిగారు మొదలగు సవర్ణహిందువుల యుద్బోధవలెంతమాత్రము ప్రయోజనకారులు కావు. అమెరికా, స్విట్జర్లెండు, ఐర్లెండులను ఆయన దృష్టాంతములుగ తీసికొని, జాతి, భాష, మతము, రంగులలో ప్రజలలో ఎన్నిభేదము లున్నను, స్వగౌరవము, స్వార్థత్యాగము, ఐకమత్యమువలననే స్వరాజ్యము రాగలదనియు, స్వమతమును వదలనక్కర లేదనియు ఆయన సెలవిచ్చిరి. కాని యీయన సూక్ష్మదృష్టితో చూచినయెడల, పై దేశములలో మనలోని వర్ణములవంటివి లేవు. భోజనప్రతిభోజనములకుగాని, అన్యోన్య వివాహములకుగాని అడ్డంకులు లేవు. దుస్తులు మార్చుకొన్నట్లే అక్కడ మతములను మార్చుకొనుచున్నను వారికి సాంఘికబాధలు లేవు. వారు అన్యోన్యస్నేహముతో, సమస్తవిషయములలోను కలసి పనిచేయుట కెట్టియాటంకములు నుండవు. హెచ్చుతగ్గులు విద్యాధనములనుబట్టి యుండునుగాని జన్మనుబట్టి యుండవు. ఈభారతదేశములో అట్లుకాదు. మన హిందువులు ఇతర మతములవారితో బొత్తిగా కలియకపోగా, తమలోని ప్రతివర్ణమునకును, దానిలోని ప్రతి అంతఃశాఖకును చుట్టు రాతిగోడలు కట్టుకొని జీవించుచున్నారు. ఆగోడలను దాటిపోలేక చిన్నచిన్న సంఘములుగా ప్రత్యేకజీవనము సాగించుచు, హైందవమతమనుపేరున మనసంఘము నడచుచున్నది. ఇట్టి యసంతృప్తికరమగు సాంఘికాచారమును నశింపజేయుటకు ఈ హిందూమతమునుండియే బౌద్ధమతము, జైనమతము, ఆర్యసమాజమతము, బ్రహ్మసమాజమతము మొదలగునవి యుద్భవించినవి. కాని యివి యేవియు జనబాహుళ్యముచేత స్వీకరింపబడుటలేదు. దీనికి ముఖ్యకారణము ఏమతమునందును విశ్వాసములేక, కొన్ని

సాంఘికాచారములను పట్టుకొని వ్రేలాడుట మనలో నాధార మగుటయే.

ఇట్టి వర్ణభేదములు ప్రపంచములో మరియెచ్చటను కనుపడవు. ఈ శిలారూపము దాల్చిన వర్ణభేదములను బ్రద్దలుగొట్టజాలక అంబేద్కరుగారు తనవాండ్రను ఇట్టి హైందవమతమును వీడవలసినదని సలహా యిచ్చుచున్నారు. దీనివలన నెట్టి ప్రయోజనములేదు సరికదా, ప్రతిమాలపల్లిలో నున్న తనవారు అట్లే నీచదశలో నుండుటయేగాక సవర్ణహిందువుల సానుభూతిని బడయజాలక దుర్భరజీవనమునకు గురియగుట నిశ్చయము. వీరు తమ గ్రామములను విడిచిపోజాలరు. అట్లు పోయినను వీరు మహమ్మదీయులు, క్రిస్టియనులైనను, వీరి అంతస్తు హెచ్చునది, నీచముగ వారి చేతను, మన చేతనుకూడ చూడబడుదురు. ప్రస్తుతమున్న కొద్ది ఐకమత్యము కూడా చెడిపోయి, భారతీయులు ఇంకను స్వరాజ్యసంపాదనకు దూరమగుదురు.

నిజ మేమనగా, ఈ వివిధమతములకు మనరాజకీయ సాంఘికార్థిక వ్యవహారములలో చోటీయరాదు. ఆధ్యాత్మికవిషయములు ఊహాలమీద ఆధారపడి యుండును గనుక వానిని వ్యక్తులకు వదలివేసి, సాంఘికాచారములలో ఇప్పటి అన్ని మతములవారును ఏకమగునట్లు చేయవలెను. మన భారతీయులందరు ఆర్యులుగనే యెంచబడవలెను. మహాత్మగాంధిగారు వర్ణాశ్రమ ధర్మము లున్నను వానిలో హెచ్చుతక్కువ లుండకూడదని వాదించుచుందురు. సాత్త్విక రాజస తామస గుణములనుబట్టి యేకకుటుంబములోని మెంబర్లే వేరు వేరు వృత్తుల నవలంబించినంతమాత్రమున, వర్ణాశ్రమ భేదములు కలిగినను, వీరిలో హెచ్చుతక్కువలు లేక కలసి యుండవచ్చునని యాయన నమ్మకము. అటు ప్రస్తుతహిందూమతము నశించిన దనియే ఈ ప్రస్తుతవర్ణములను, వీనిలోని యంతఃశాఖలను సమర్థించజాలనపుడు ఇక హిందూమతమనునది లేదు. అంబేద్కరుగారు ఈ పనికిమాలిన సాంఘికాచారములు మన దేశములోని ప్రతివర్ణమును పీల్చి చేయుచున్నవని తెలిసికొన్నయెడల, అవి ప్రత్యేకము తన సంఘమునే బాధించుచున్నవని యనుకొనుట పాటు. అంత్యజాతులగు మాలమాదిగలు కలియనపు వీరందరు అన్యమతస్వీకరణమునకు ఎంతమాత్రమును ఒప్పుకొనరు. దీనికి మందు సాంఘిక విప్లవమునకును, మతవినాశమునకును సదా ప్రయత్నించుటయే. ఇక్కడ మతశబ్దము సాంఘికాచారమునకే వర్తించును. మనకును దేవునికిని గల సంబంధవిషయము కాదు. ఈ వేదాంతమంతయు వ్యక్తులకు వదలివేసి, మానవసౌభ్రాత్రమునకు ఈ ప్రత్యేకవర్ణభేదములను, మతభేదములను ఆయామతగ్రంథముల యనుల్లంఘ్యత మొదలగువాని రూపుమాపవలయును. ఈ ప్రత్యేక మతములే ప్రపంచములోని వివిధజాతుల రాజకీయార్థిక స్వాతంత్ర్యమునకును, ఐకమత్యమునకును ఆటంకములు కలుగజేయుచున్నవి.

కాలమానము

సూరి రామసుబ్బరాయశాస్త్రి

వేదాహి యజ్ఞార్థ మభిప్రవృత్తాః
కాలానుపూర్వ్యా విహితాశ్చ యజ్ఞాః,
తస్మాదిదం కాలవిధానశాస్త్రం
యో జ్యోతిషం వేద స వేద యజ్ఞాన్.

వేదములు యజ్ఞములకొఱకు ప్రవృత్తమైనవి. యజ్ఞములు కాలము ననుసరించియున్నవి. కావున కాలవిధానశాస్త్రమగు జ్యోతిషమును తెలిసికొనినవాఁడు యజ్ఞములఁ దెలిసికొనుచున్నాఁడని వృద్ధ శిక్ష సిద్ధాంతమునందుఁ జెప్పఁబడియున్నది. అట్టికాలమును గూర్చి కొంత తెల్పెదను.

కాలస్వరూపము, తద్విభాగము సూర్యసిద్ధాంతమునందు—
లోకానా మంతకృత్ కాలః కాలోఽన్యః కలనాత్మకః,
స ద్విధా స్థూలసూక్ష్మత్వాన్ మూర్తశ్చామూర్త ఉచ్యతే.

భగవద్రూపమై యఖండ దండాయమానమగు కాలము సృష్టి స్థితిసంహారకారక మగుచున్నది. "కాల స్సృజతి భూతాని కాల స్సంహరతి ప్రజాః" అనియుఁ జెప్పఁబడుచున్నది. ఈ మహాకాలము జ్ఞాన విషయకము కాఁజాలదు. జ్ఞానవిషయ స్వరూపమైనది ఖండకాలము. అది స్థూలసూక్ష్మ భేదములచే మూర్తమనియు, నమూర్తమనియు ద్వివిధము. స్థూలమై ప్రాణాది స్వరూపమున వ్యవహార యోగ్యమగు కాలము 'మూర్త'మనఁబడుచున్నది. సూక్ష్మమై ప్రాణాంతర్గత త్రుటితత్పరాది నామములచే నవ్యవహారికత్వమగు కాలము 'అమూర్త' మనఁబడుచున్నది.

కలనాత్మక కాలముయొక్క ప్రవృత్తి సిద్ధాంతశిరోమణి యందు—

లంకానగర్యా ముదయాచ్చ భానో
స్తస్యైవ వారే ప్రథమం బభూవ,
మధోః సితాదే ర్దినమాసవర్ష
యుగాదికానాం యుగపత్ప్రవృత్తిః.

సృష్ట్యాదిని లంకానగరమున చైత్రశుద్ధ పాడ్యమి ఆదివారమున సూర్యోదయకాలమందయ్యెను. తత్సమయమునుండి దిన, మాస, వర్ష, యుగ కల్పము లారంభమయ్యెను.

వెనుక నొక సంవత్సరాది సంచికయందు 'వారప్రవృత్తి నిర్ణయ' మను శీర్షిక క్రింద నీ యంశమును వివరించియుంటిని.

కాలమానమునందు భేదములు జ్యోతిర్విదాభరణమునందు—
సౌరంచ సావనక మైందవ మార్క్ష మానం
పైత్ర్యం గురో రథ మనోర్మరుతా మపీవ,
మానం విధేరితి నవాఖిలకర్మసిద్ధ్యై
మానాని మానసవకేన సునిశ్చయా స్స్యాత్.

౧. సౌరము సూర్యసంబంధము, ౨. సావనము భూమి సంబంధము, ౩. ఐందవము చంద్రసంబంధము, ౪. ఆర్క్షము నక్షత్ర సంబంధము, ౫. పైత్ర్యము పితృసంబంధము, ౬. బార్హస్పత్యము గురుసంబంధము, ౭. మానవము లేక ప్రాజాపత్యము మనుసంబంధము, ౮. దివ్యము దేవతా సంబంధము, ౯. బ్రాహ్మ్యము బ్రహ్మసంబంధము. ఇట్లు కాలమానము నవవిధము. ఇదియే సూర్యసిద్ధాంతము నందు

బ్రాహ్మ్యం దివ్యం తథా పైత్ర్యం ప్రాజాపత్యం గురో స్తథా,
సౌరంచ సావనం చాంద్ర మార్క్షం మానాని వై నవ.

అని చెప్పఁబడినది.

(౧) ఇందుఁ బ్రథమమున సూక్ష్మమానమును గూర్చి సిద్ధాంతశిరోమణియందు

యోఽక్ష్ణోర్నిమేషస్య ఖరామ (౩౦) భాగ
స్స తత్పర స్తచ్ఛతభాగ ఉక్తా,
త్రుటిర్నిమేషై ర్ధృతిభిశ్చ (౧౮) కాష్ఠా
తత్త్రింశతా (౩౦) సద్గణకైః కలోక్తా.
త్రింశత్కలాక్షీ ఘటికా క్షణస్స్యాత్
నాడీద్వయం తైః ఖగుణై (౩౦) ర్దినంచ.

కనురెప్పపాటుకాలము నిమేషమనఁబడును. నిమేషములోని ముప్పదవవంతు 'తత్పర' యనియు, తత్పరలోని శతాంశము 'త్రుటి' యనియు చెప్పఁబడును. పదునెనిమిది నిమిషములు 'కాష్ఠ' యనఁబడును. ముప్పది కాష్ఠలు 'కల'. ముప్పదికలలు నాక్షత్ర 'ఘటిక'. రెండు ఘటికలు 'క్షణము'. ముప్పది క్షణములు నాక్షత్రదినము.

ఇదియే ప్రకారాంతరమునఁ జెప్పఁబడుచున్నది—

> సర్వాక్షరైః ఖేందు (౧౦) మితైరసు స్సై
> షడ్భిః పలం తైర్ఘటికా ఖ షడ్భిః (౬౦),
> స్యాద్వా ఘటీషష్టిరహఃఖరామైః (౩౦)
> మాసోదినై స్తైర్ద్విగుణేశ్చ (౧౨) వర్షమ్.
> క్షేత్రేసమాద్యేన సమావిభాగాః
> స్యుశ్చక్రరాశ్యంశ కలావిభాగాః.

స్వస్థుఁడై కూర్చుండి శ్వాసోచ్ఛ్వాసాంతరితకాలము ప్రాణ మనఁబడును. ఇది దశ గుర్వక్షరోచ్చారణకాలము, లేక వింశతి లఘ్వక్షరోచ్చారణకాల మగును. ఆరుప్రాణములు పానీయపలము, లేక విఘటిక యగును. అరువది విఘటికలు ఘటిక యగును. అరువది ఘటికలు నాక్షత్రదిన మగును. ఈ విషయమై సోమసిద్ధాంతమందును

> దశగుర్వక్షరః ప్రాణః షడ్భిః ప్రాణై ర్వినాడికా,
> తత్ షష్ట్యా నాడికా ప్రోక్తా నాడీషష్ట్యాఽహోరాత్రకం దినమ్.

అని చెప్పఁబడినది.

ముప్పదిదినములు మాసము. పంన్రెండుమాసములు వర్షము. ఈ దినమాసవర్షము లార్క్షమానమున నగునని జ్యోతిర్విదాభరణమున నిట్లు చెప్పఁబడినది—

> సర్వాక్షరాణా ముదితం చ షష్ట్యా
> పలం పలానాం ఘటికా కిలైకా,
> షష్ట్యా ఘటీనాం భదినం తదాద్యైః
> త్రింశతా విశ్రుత మార్క్షమాసం.

సంవత్సరమున మాస దిన ఘట్యాదివిభాగమువలెనే క్షేత్రమునందు రాశ్యంశకలావిభాగము గలదు. అనఁగా చక్రమునందు ౧౨ రాసులు. రాశియందు ౩౦ భాగలు. భాగయందు ౬౦ కలలు. కలయందు ౬౦ వికలలు. ఇట్లు క్షేత్రవిభాగము చేయఁబడుచున్నది.

నాక్షత్రమానోపపత్తియును, దివ్యవ్యవహారమును సూర్యసిద్ధాంతమునందు

> భచక్రభ్రమణం నిత్యం నాక్షత్రం దినముచ్యతే,
> నక్షత్రనామ్నా మాసాస్తు జ్ఞేయాః పర్వాంతయోగతః.

నిత్యమును నక్షత్రచక్ర మొక్కసారి సంపూర్ణముగాఁ బశ్చిమమునకుఁ దిరిగివచ్చుట కగు కాలము నాక్షత్రదిన మనఁబడుచున్నది. ఇట్టి నాక్షత్రదిన మరువదిఘటికల ప్రమాణముకలది యగును. కావుననే ఘటికలు నాక్షత్రము లని చెప్పఁబడినవి. నక్షత్రములఁబట్టి చాంద్రమాసములకుఁ బేర్లు కలిగినవి. పూర్ణిమయందు చంద్రుఁ డే నక్షత్రమునందునో ఆనక్షత్రనామముచే నామాసము వ్యవహరింపఁబడుచున్నది. పూర్ణిమయందుఁ జంద్రుఁడు కృత్తికానక్షత్రమున నున్న మాసము కార్తిక మనఁబడుచున్నది. ఇట్లే తదితరమాసములును పిలువఁబడుచున్నవి.

పూర్వోక్త చంద్రసంస్థితియందు భేదము సూర్యసిద్ధాంతమునందు

> కార్తికాదిషు సంయోగే కృత్తికాది ద్వయం ద్వయమ్,
> అంత్యోపాంత్యౌ పంచమశ్చ త్రిధా మాసత్రయం స్మృతమ్.

కార్తికమాసము మొదలు పూర్ణిమయందుఁ జంద్రుఁడు కృత్తిక మొదలుగ రెండేసినక్షత్రములం దుండును. అనఁగా కార్తికపూర్ణిమయందుఁ జంద్రుఁడు కృత్తికయందైన, రోహిణియందైన నుండును. ఇట్లే తదితరమాసములందును నగును. కాని యీకార్తికమున కంత్యోపాంత్య పంచమమాసములందు, అనఁగా ౧౨, ౧౧, ౫ మాసములు ఆశ్వయుజ, భాద్రపద, ఫాల్గునములందు చంద్రుఁడు మూఁడేసినక్షత్రములలో నుండును. అనఁగా నాశ్వయుజ పూర్ణిమయందు రేవత్యశ్వినీభరణులలో నొకదానను, భాద్రపదపూర్ణిమయందు శతభిషక్ పూర్వాభాద్రోత్తరాభాద్రలలో నొకదాన నుండును. ఫాల్గునపూర్ణిమయందు పూర్వఫల్గున్యుత్తరఫల్గునీ హస్తలలో నొకదాన నుండును.

(౨) చాంద్రమానము, తదుపయోగము సూర్యసిద్ధాంతమునందు:—

> అర్కాద్వినిస్సృతః ప్రాచీం యద్యాత్యహరహః శశీ,
> తచ్చాంద్రమాన మంశైస్తు జ్ఞేయం ద్వాదశభి స్తిథిః.
> తిథిః కరణ ముద్వాహః క్షౌరం సర్వక్రియా స్తథా,
> వ్రతోపవాసయాత్రాణాం క్రియా చాంద్రేణ గృహ్యతే.

సూర్యుని విడిచి చంద్రుఁడు ప్రతిదినము తూర్పునకుఁ బోవుకాలము చాంద్రమాన మనఁబడును. అమావాస్యనాఁడు సూర్యచంద్రు లేకరాశిగతు లైయుందురు. అధికగమనము గల చంద్రుఁడు సూర్యునతిక్రమించి తూర్పునకుఁ బోవుచు ౧౨ రాసులు, లేక ౩౬౦ భాగలు తిరిగివచ్చి మరల సూర్యుని రాశ్యాదిఁ జేరునప్పటికి నగు కాలము చాంద్రమాసము, లేక ౩౦ చాంద్రతిథులగును. ఇట్లు సూర్య చంద్రాంతరము ౩౬౦ అంశ లగునప్పటికి ౩౦ తిథులగును గావున నొక్కొక్క తిథిచే ౧౨ అంశ లంతరమగును. ఇవియే చాంద్ర దినములనఁబడును. ఈ చాంద్ర దినములు నాక్షత్రములకంటె నల్పమైనవి.

చాంద్రమానమున తిథులు, బవాదికరణములు, వివాహము, క్షౌరము, వ్రతము, ఉపవాసము, యాత్ర, పిత్ర్యకర్మ మొదలగు సర్వకార్యములును గ్రహింపఁబడుచున్నవి. ఈ విషయమై జ్యోతిర్విదాభరణమునందును

> తిథ్యర్ధ ముండన కరగ్రహ పిత్ర్యకర్మ యాత్రావ్రతోపవసనాద్య
> ఖిలక్రియాసు, గ్రాహ్యం బుధై రనిశమైందవ మానమేవ...

అశ్విన్యాది నక్షత్రములందుఁ జంద్రుఁడు చరించునపుడు కొంతకాలము త్యాజ్యమగుచున్నది. తత్సాధనమునకై సుత్పిత్ర్యపద్యములు—

త్యాజ్యా మిత్రహరిద్వయే శరయుగా (౧౦) దింద్వింద్ర సూర్యానిలే లోకాత్ (౧౪) ప్రోష్ఠపదిప్రభో (౧౬) కృతభిష క్తార్యమ్ణి చాంకద్వయాత్ (౧౮), విశ్వేత్వష్ట్ర భగార్యభేద్విదశకః (౨౦) తీక్ష్ణాంశు మృత్యుంజయే త్రిస్తప్రమితే (౨౧) స్త్రీకా ముఖ యమాంభో భే చతుర్ద్వింశతేః (౨౪)

వహ్న్యాదిత్య మఖాంత్యభే తిథియుగా (౩౦) త్సార్పకురా జద్వయాత్ (౩౨) రోహిణ్యాం వసుపంచకాచ్చ (౪౦) తురగే పంచాశతో (౫౦) మూలభే, దేశా (౫౬) ద్వ్యంకతిథేశ్చ (౨౦) సంగుణిత భాద్యంతం హారేదబ్ధితో (౯౦) లబ్ధాలబ్ధి (౪) హతాబ్ధ (౯౦) భక్తభమితే ర్నాడ్యో విహాద్యస్సదా.

ఇష్టదిన నక్షత్రమునఁ జంద్రుఁడు ప్రవేశించినది మొదలుగఁ [..]ాతి నక్షత్రమునఁ బ్రవేశించువరకు గతకాలముఁ దెలిసికొనవలయును. ఇది భుక్తాద్యంతమనఁబడును. ఈ భుక్తాద్యంతము ౬౦ ఘటికలైనపుడు నక్షత్రముల త్యాజ్యకాలములు ముందుగాఁ జెప్పఁబడుచున్నవి— అనూరాధా శ్రవణ ధనిష్ఠానక్షత్రములకు ౧౦ ఘటికలమండియు, మృగశిర్ష, జ్యేష్ఠ, విశాఖ, స్వాతీనక్షత్రములకు ౧౪ ఘటికలమండియు, పూర్వాభాద్రకు ౧౬ ఘటికలకును, శతభిషక్, ఉత్తరఫల్గునీ నక్షత్రములకు ౧౮ ఘటికలమండియు, ఉత్తరాషాఢా, చిత్రా, పూర్వఫల్గునీ, పుష్యమీనక్షత్రములకు ౨౦ ఘటికలమండియు, హస్త, ఆర్ద్రానక్షత్రములకు ౨౧ ఘటికలమండియు, ఉత్తరాభాద్రా భరణీ పూర్వాషాఢలకు ౨౪ ఘటికలమండియు, కృత్తికా పునర్వసు మఖ రేవతులకు ౩౦ ఘటికలమండియు, ఆశ్లేషకు ౩౨ ఘటికలమండియును, రోహిణికి ౪౦ ఘటికలమండియును, అశ్వినికి ౫౦ ఘటికలమండియును, మూలకు ౫౬ ఘటికలమండియును, ౨౦ ఘటికలమండియును, ద్వివారము త్యాజ్యకాలము ప్రారంభమగును. ఈ ఘటికాదినుండి ౪ ఘటికలు విషఘటిక లగును. భుక్తాద్యంతము ౬౦ ఘటికలైనపుడే చెప్పఁబడినకాలమునుండి ౪ ఘటికలు త్యాజ్యకాలప్రమాణమగును గాని భుక్తాద్యంతము ౬౦ ఘటికలకంటె న్యూనాధిక్య మైనపుడు త్యాజ్యారంభకాలమును, త్యాజ్య ప్రమాణకాలమును దదనుగుణ్యముగ న్యూనాధిక్య మగుచుండును. తన్నాదయార్థ మనుపాతమునకై "సంగుణిత భాద్యంతం హారే దబ్ధితో" అనఁగా పూర్వోక్తసంఖ్యచే హెచ్చింపఁబడిన భుక్తాద్యంతమును ౬౦ చే భాగింపవలయునని చెప్పఁబడినది. భుక్తాద్యంతము ౬౦ ఘటికలైనపుడే చెప్పఁబడిన కాలమునకుఁ త్యాజ్య మారంభమైన యెడల నిష్ట భుక్తాద్యంతముచే నెపుడు త్యాజ్యారంభమగునను ననుపాతమున నీసంఖ్యచే భుక్తాద్యంతమును హెచ్చించి ౬౦ చేత భాగింపవలయునని చెప్పఁబడినది. ఈ త్రైరాశికముచే త్యాజ్య మెన్ని ఘటికల కారంభమగునదియుఁ దెలియఁగలదు. ఇఁక త్యాజ్యప్రమాణమును దెలిసికొనుటకు మరియొక యనుపాతము—"లబ్ధా లబ్ధిహతాబ్ధ భక్తభమితే ర్నాడ్యో విహాద్యస్సదా త్యాజ్యా" పూర్వోక్త త్రైరాశికమువలన లబ్ధమైన ఘటికాదినుండి భుక్తాద్యంతమును ౪ చే హెచ్చించి ౬౦ చే భాగింపఁగా వచ్చు నాడ్యాదిప్రమాణకాలము వర్జింపఁదగియున్నది. ౬౦ ఘటికల భుక్తాద్యంతముచే ౪ ఘటికలు త్యాజ్యప్రమాణమైనయెడల నిష్ట భుక్తాద్యంతముచే నెంత కాలమగునను త్రైరాశికమున భుక్తాద్యంతమును ౪ చే హెచ్చించి ౬౦ చే భాగింపఁగా త్యాజ్యప్రమాణము వచ్చును.

ఉదాహరణము:—మాఘ శు ౭ బుధవారమున మఘ ౧౪-౨౦ ఘటికాదివరకును, శు ౮ గురువారము పూర్వ ఫల్గుని ౧౬-౪౦ ఘటికాదివరకును నున్నవి. శు ౭ బుధవారమున నక్షత్ర త్యాజ్య మెప్పుడారంభమై యెంతకాలమువర కుండునని విచారింపవలసియున్నది. బుధవారమున మఘ ౧౪-౨౦ ఘటికలవరకు నున్నది. ఈ నక్షత్రమునందు ౩౦ ఘటికలకు మధ్యమవర్జ్యకాలమని చెప్పఁబడియుండుటచే గత దినమున నీ మఘానక్షత్ర త్యాజ్యము గడచిపోయినది. కావున నిఁక నీ దినమునఁ బూర్వ ఫల్గునీవర్జ్యమే విచారింపఁదగియున్నది. అందులకై భుక్తాద్యంతము సాధింపవలసియున్నది. ఈ దినమున పూర్వఫల్గుని ౧౪-౨౦ ఘటికాదికిఁ బ్రారంభమై మరుదినమున ౧౬-౪౦ ఘటికాదివరకు నున్నది. కావున సావనదిన ప్రమాణమగు ౬౦-౧౦ నాక్షత్రఘటికాదినుండి ౧౪-౨౦ తీసివేయఁగా నగు ౪౫-౫౦ ఘటికాదికాల మీ బుధవారమునను ౧౬-౪౦ ఘటికాది గురువారమునను పూర్వ ఫల్గుని వ్యాపించియున్నది. కావున భుక్తాద్యంతము ౬౨-౩౦ ఘటికాది యైనది. భుక్తాద్యంతము ౬౦ ఘటికలైనపుడు పూర్వ ఫల్గునికి మధ్యమ త్యాజ్యారంభ కాలము ౨౦ ఘటికలు గావున భుక్తాద్యంతము ౬౨-౩౦ అయినపుడు త్యాజ్యారంభ మెపు డగునను ననుపాతమున ౬౨-౩౦ ని ౨౦ చే హెచ్చించి ౬౦ చే భాగింపఁగా ౨౦-౫౦ ఘటికాదికమునకు త్యాజ్య మారంభ మగునని తెలిసినది. ఇఁకఁ ద్యాజ్య ప్రమాణకాలమును సాధించుటకు భుక్తాద్యంతమును మధ్యమత్యాజ్య ప్రమాణమగు ౪ చే హెచ్చించి ౬౦ చే భాగింపఁగా ౪-౧౦ ఘటికాది యగుచున్నది. కావున పూర్వఫల్గునీనక్షత్ర మారంభమైన పిమ్మట ౨౦-౫౦ ఘటికాదినుండి ౪-౧౦ ఘటికాదికాలము వర్జింపఁదగియున్నది. కాని బుధవారమున సూర్యోదయమునుండి౧౪-౨౦ ఘటికాదివరకు మఘానక్షత్రమే యుండుటచే ననంతరము ౨౦-౫౦ ఘటికాదికి, ననఁగా సూర్యోదయాది ౩౫-౧౦ ఘటికాదికి త్యాజ్య మారంభమగును. ఇందుండి అహః ప్రమాణకాలమును ౨౮-౩౦ ఘటికాదిని తీసివేయఁగా నస్తమయాది ౬-౪౦ ఘటికాదికమునకు త్యాజ్య మారంభమయి ౪-౧౦ ఘటికాది కాల ముండునని తెలిసికొనఁదగియున్నది.

(౩) సావనమాసము, తదుపయోగము సూర్యసిద్ధాంతమునందు—

ద్దగుఁ జూన న్హరి దీని, యోజనముల
న్బద్దానిగ్గటి న్దాఁటెడు,
న్బగలొక్కంటికిఁ గట్టనశ్వతరుల
న్బత్తేర దర్పింతుఁ గా,
నక్క శ్రీకృష్ణున కెన్ని వాహనములెం
దర్మానుసు ల్సేవకుల్.

ఇచ్చెద నాలెక్కఁ గెనిమిదిరెట్టులు
భోజ్యము లెపుడు నాపుత్రపౌత్త్రు
లెల్లరు దుర్యోధనేశరు ల్మేలితే
ర్లెక్క జనార్దను నెదురుకొందు
రాభరణమ్ముల కాభరణమ్మలై
పాదయానములనె వారముఖ్య
లును గన్నెలును సాధ్వులును ననావృతలు శ్రీ
హరిఁ గనఁ జనుదురు పురమునుండి
ప్రజలు భానునివలెఁ బరవాసు లతివ
లర్భకులు యువవృద్ధులు హరిమహాత్మ్యుఁ
గంద్రుగా, కెల్లచోఁ బతాకలు సెలందుఁ
దనరు హరిదారి మృష్టసిక్తమ్ము విరుల.
మించు దుశ్శాసనాగార మెంచనన్న
గృహము నదినేఁ డలంకృత మొనర్తు
రందుఁ బ్రాసాదములు గనువిందు సేయు
నఖిల ఋతువుల సుఖము మహాధనంబు.

నారత్నమ్ములు ధారిణీదయితుర
త్నమ్ము లగ్రహమ్మందు నిం
దేరాజిల్లెడు సంశయింప కిడుదు
న్గ్రేణైహార్హ మెల్లన్దరా
దారుండి ట్లనఁ బల్కెయంత
నృపతీ! త్రైలోక్యమాన్యుండ వో
ధీరా! వృద్ధుఁడ వర్కునందు
రుచిరీతి న్ధర్మ మెల్లప్పుడున్.
నీయం దందురు నీగొనమ్ములు ధర
న్నిండె న్బ్రియత్నింపుమీ
చేయ బ్రతుసబాంధవుండు
విడు మీజిహ్మాత్వము న్బక్కలా

పాయుల్గా నోపరింప కీవృతను భూ
పౌత్త్రాప్తుల న్సర్వము
న్దేయంబా భుజగేంద్రశాయి కగు
దుర్నీతుంకవే ముట్టెదన్.
మైనశ్యమ్మున మాయ నేనెఱుఁగుదుం
బ్రచ్ఛన్నము న్బూజచే
నాసింపంబడు నాళులై డిడి శమం
బ్ఢింప వర్ధమ్మున
న్వ్యాసవ్యన్యుఁ బొనర్పఁ గోరెదవు శ్రీ
వైకుంఠు శక్యంబె ము
ఖ్యాసుప్రాయుని వీడునే హరి నరు
న్హార్దంబు మాహాత్మ్యమున్.
మురవిద్వేషి యెఱుఁగఁడే కలశముం
బూర్ణంబుతోయంబునం
జరణక్షాళన మాత్రముం గుశల సం
ప్రశ్నంబు గాంక్షించెడి
న్హరి సత్కారముఁ జేయు దత్ప్రియము
మానార్హుండు కృష్ణుండు భూ
వర! నచ్చె న్గురుభద్రకాంక్షి
యిటకు న్వ్వేష్ణేయ నిర్దిష్టమున్.

త్రోవ న్గైకొని తన్పుమా హరిని. గో
రు న్నీ సుతు ల్పాండవు
ల్సేవింప న్నినుఁగూడి చేయు మటులే
శ్రీకృష్ణు నుక్తంబు దే
వా! వార్పుత్రులు నీవు తండ్రి
శిశువు ల్వారీవు వృద్ధాత్మ భూ
భావం బుంతురు వారు నీ
యెడఁ బితృత్వం బుంచుమీ వారిపై.
అనియె సుయోధనుఁ డనినట్టు విదురుఁడు
కృష్ణునం దఖలము గీర్తనీయ
మచ్యుతుఁ డనురక్తుఁ డర్జును ననువృత్తి
మాన్ప నశక్యుఁడు మాధవునకు
నర్థమీరా దనర్హతఁగాదు హరియెన్న
నర్పించు నన్నభయమ్మున నని

యాచరింపఁగ జన దవమతియును గల్గు
పని పంపితుం డైన జనవరుఁడని
యేఁ దలంచెద నిక్కము కృష్ణుఁ డఖిల
భవనపూజ్యుఁ డెఱుంగుడు మురహరునకు
నీగి కర్జముగాదు మహీప! పోరఁ
దొడఁగ దానమునం జేయఁ దుష్టి నరిది.

విని సుయోధనువచనము భీష్ముఁ డంబి
కేయు నిట్లనెఁ గినియఁడు కృష్ణుఁ డాద్భు
తుఁ డవమతుండునే ధిక్కృతుని నొనర్ప
నరిది యచ్యుతు నఖిభవ మశుభకరము.

కృష్ణు సంకల్పితం బెదో కృత్య మరిది
యది యొనర్పఁగ నొందు పగిది నెవనికి
నెల్ల వెరవుల నావీరుఁ డేది చెప్ప
నయ్యె దీకొను మవిశంక హరి వెరవున.

జవమున న్జేయు సంధి పాండవులతోడ
ధర్మశ్రీ మాడుము శ్రీహరి ధర్మపరుఁడు
ధ్రువము హరియెడ నీవు బంధులు ప్రియోక్తు
లాడఁ దవుదురు నాథ రేశాగ్రసుతుఁడు.

పలికె న్గాదుక్రమంబు ధాత్రిపతి! యా
వర్జనము న్వారితో
నిలనేఁ బంచియు నేలఁ దాత యిదిగో
నేఁ జేయు నీకర్జము
న్బలయుక్తంబు గ్రహింపు పాండవులకుం
బట్టచ్యుతుం గట్టెద
న్జలజాక్షుండు నియంత్రితుం డయినచో
తన్మార్గములు న్పాండవుల్.


నాకు విధేయు లౌదురు జ
నార్దనుఁ డిచ్చటి కేగుదెంచెడి
న్వేకువ దీనికిం దెలుపు
భీష్మ! యుపాయముల న్విబుద్ధము
ల్గా కెటులుండుఁ గృష్ణునకుఁ
గాదెటు లేనియు మాకపాయము
న్వీకరమాసుతోక్తి విని,
విప్రియము న్హరికిన్ ధరేశుఁడున్.

సచివులు గంపమొందిరి ర
సాపతి పల్కె ధరేశ! మాను దు
ర్వచనము గాదిదెప్పుడును
భవ్యము కేశవుఁ డిప్డు దూత, పూ
తచరిత్రాలి వింధు చెలి
తండ్రి తలంచెదు నన్మదన్వయో
పచయము నెట్లు గట్టుటకుఁ
బాత్రుఁడు దేవనదీసుతుం డనెన్.

ధృతరాష్ట్రి! యతిమందధీ నీసుతుండు
హ్యాతవివేకుఁడు కోరు నెపు దనర్థంబు
మతియుతు లేఁడిన మన్నింపఁ డార్య
మానిహిత మ్మనన్మార్గుఁడు వీని
ధృతదురితుని బాపకృతమైత్రుఁ బట్టి
హితుల పల్కులు గొన వీవుడు కృష్ణు
కృతిశిరోమణి నిరాకృతుఁ జేసి, మంత్రి
వృతుఁడై కళేబర మిపుడు ద్రోణుం

వీఁడు నృశంసుఁడు విగతధర్ముండు
విమతి యాలింపను వీనిపలుకుఁ
బోఁడు సన్మార్గముపొంతకు నదుదు
ముదుసలి గినుక పెంపున నటవెడ
నాడు రవ్యుదయమునం గ్రియ ల్దీర్చి
నారాయణుం డనంతాసురుల నుతి
వాఁడు వృకస్థలవారణ నగర
వర్త్మముం జెందిన వాహినీసుతుండు

గురుఁడు శరద్వదాత్మజుఁ డ
కుంతమదుండు సుయోధనుండుగా
కొరులు నృపాత్మజు ల్గన య
దూద్వహు వచ్చిరి సమ్ముఖమ్ముగాఁ
బురజనులెల్ల యానముల
భూరివిధమ్ముల గాల్నడ న్పృతి
న్హరి, గురు భీష్మరాజతన
యానుగతుం డిభరాజధానికిన్.



ఆంధ్రపత్రికా కార్యాలయమున జరిగిన వినాయకోత్సవము — ౧౯౩౫.



శ్రీరామాశ్రమము, తాళ్లపాలెము.



జంధ్యాల సూర్యనారాయణ




డా. రాజ వెంకట నరసింహారావు



కొసరాజు రాఘవయ్య చౌదరి



పొందువ్వ గ్రంథాలయ భవననిర్మాత, మంతె ఫల్లంరాజు



పెద్దిరెడ్డి సత్యనారాయణ

సంగీతము—స్వల్ప మగు సూచనలు

మహీధర వెంకటరామశాస్త్రి

ఆనందోత్పాదనమే సంగీతశాస్త్రమునకు ఫలితమని పెద్దలచే చెప్పబడినది. శిష్టులచే వ్యవహరింపబడు లోకాచారములె ధర్మశాస్త్ర నిబద్ధములై, కాలక్రమమున శాస్త్రములచేతనే శోధింపబడుచు కాలము ననుసరించినైనను మార్పబడ కూడదని చెప్పబడునట్లుగా ఈ శాస్త్రము గూడ నియమ బద్ధమైనది. అందుచేతనే జన్యజనక విభాగము ప్రతిరాగమునకు ఆరోహణావరోహణ క్రమమును నేర్పరుపబడినది. కాలముననుసరించి విజ్ఞానము మారుచుండును గదా! విజ్ఞానమును బట్టి రుచులు మారుచుండును. దాన శాస్త్రములును గూడ మారుట సహజమే. కావున నవీన సంగీత మశాస్త్రీయమని దూషించుట తప్పు. ఆలోచింపగా నొక రాగమునకు మరియొక రాగము జన్యమని గాని, ఒక రాగములోని శ్రుతులను మార్చుటచే మరియొక రాగమగుననిగాని చెప్పుట సమంజసము కాదు. ప్రతి రాగము, ననన్య సాధారణమైన ప్రయోగములను గలిగియున్నది. సమానమగు శ్రుతిగల జనకరాగములోను, తజ్జన్య రాగములోను కొలది మార్పుతో నుచ్చరింపబడుట పండిత వేద్యమే. ఐనను పండితులు, సహృదయులునగు శాస్త్రకర్తలందరూ విభాగములను ననకు సూక్ష్మముగా సంగీతము బోధించుటకే చేసియుందురనుట సమంజసము. ఈరీతిగనే ప్రతి రాగములోను వారిచే చేయబడిన శ్రుతి నియమము గూడ ఆయారాగములయందు తచ్ఛ్రుతి ప్రయోగమునకుగల బాహుళ్యమే కారణముగా గలదై యున్నది. ఇందుచే కొన్నికొన్ని ప్రయోగములలో రాగశ్రుతులు మారుట తప్పుకానేరదు. రక్తికై కొన్ని ప్రయోగము లలో నియమితశ్రుతులు మారుట సహజము; అనుభవసిద్ధము. శాస్త్రకారకుల నియమము లన్నియు 'ఉపాయాః శిక్షమాణానాం బాలానా ముపలాలనాః' అనునట్లు కల్పితములైనవి.

ఖరహరప్రియాజన్య మని చెప్పబడు శ్రీరాగమునకు "ఆ" స, రి, మ, ప, ని, స – స, ని, ప, మ, రి, గ, రి, స అను క్రమమే ప్రాచీనుల వ్యవహారములో నున్నట్లు కన్పడుచున్నది. ప్రాచీనములగు గీతములలోను, అట తాళవర్ణము మొదలైనవానిలోగూడ నిట్టిక్రమమే కనబడుచున్నది. కాని యాధునికులు స, రి, మ, ప, ని, స– స, ని, ప, ధ, ని, ప, మ, రి, గ, రి, స అని మార్చినట్లు స్పష్టము. ఆదితాళవర్ణములోగూడ నిట్టులనే మారినది (చూ. అను. స, నీ, ప, ద, ని, ప, మ, రి, గా, రి (౨) చిట్టస్వరం ౫; స, ని, ప, ద, ని, ప, మ, రి, గా, రి) క్రిందిస్థాయిలో కొన్నికొన్ని ప్రయోగములలో నిషాదమునకు కైశికత్వభంగముకూడ అనుభవసిద్ధము. హరికాంభోజిజన్యమైన కాంభోజిరాగమునకు నిషాదము కైశికమని చెప్పబడినను స, ని, ప, ధ, స అను ప్రయోగములో 'కాకలి' గానే వాడబడుచున్నది. తజ్జన్యమైన ఖమాసు రాగమునకు స, గ, మ ప, ద, ని, స, – రి, స, ని, ద, ప, మ, గ, స లేదా స, ని, ద, ప, మ, గ, రి, స అను క్రమము నిబద్ధమైనను ప్రయోగములో మార్పులు చాల కనబడుచున్నవి. ఆరోహణ మొకప్పుడు స, రి, గ, మ అని సంపూర్ణముగాను,


(౧) (ఉ. సదాశివరావుగారి కృతి.
పల్లవి:— నా.........తరమ
స, రి, గ, మ, పద–సా, నీ, దా మొదలగునవి)
(౨) (ఒకప్పుడు కాకలీనిషాద ప్రయోగమును ఉ. స, ని, స) గూడ వాడబడుచున్నది.

"షాడవౌడవ సంపూర్ణ భేదా ద్రాగ స్త్రిధా మతః.

ఔడవః పంచభిః ప్రోక్తః స్వరైః షడ్భిస్తు షాడవః.
సంపూర్ణ స్సప్తభిర్జ్ఞేయ ఏవంరాగ స్త్రిధామతః."

అనుటచే రాగము షాడవము, ఔడవము, సంపూర్ణము అని మూడు భేదములుగా చెప్పబడినది. షాడవము ఆరోహణావరోహణములందు ౬ స్వరములు గలది. ఉ. స, రి, గ, మ, ప, ధ (స)-(స) ధ, ప, మ, గ, రి, స. ఔడవము ఆరోహణావరోహణములందు ౫ స్వరములు గలది. ఉ. స, రి, మ, ప, ని (స)—(స) ని, ప, మ, రి, స. సంపూర్ణము సంపూర్ణ స్వరములు గలది. ఉ. స, రి, గ, మ, ప, ద, ని, స—స, ని, ద, ప, మ, గ, రి, స. ఒక్కొక్క రాగము ఆరోహణమున షాడవమై, అవరోహణమున పూర్ణమైనప్పుడు షాడవ సంపూర్ణమని చెప్పబడినది. ఇట్లే ఔడవ సంపూర్ణము, ఔడవ షాడవము, షాడవ ఔడవము మొదలైనవి ఊహ్యములు. ప్రతి రాగమును పైని చెప్పబడిన తరగతులలో దేనిలో నైనను చేరక తప్పదు. కాని ధీరశంకరాభరణ రాగజన్యమగు 'వివర్ధని' రాగము పైతరగతులలో చేరదు. ఈ రాగము ఆరోహణమున స, రి, మ, ప, (స) అను నాలుగు స్వరములును, అవరోహణమున సంపూర్ణముగాను గనబడుచున్నది.

ఇట్లిన్నిని గలవు. ఇంతకును రసజ్ఞులగు పండితుల ప్రయోగములే గ్రాహ్యములు.



వికాసము K. M. R.

ఔడవః పంచభిః ప్రోక్తః స్వరైః షడ్భిస్తు షాడవః.
సంపూర్ణ స్సప్తభిర్జ్ఞేయ ఏవంరాగ స్త్రిధామతః."

అనుటచే రాగము షాడవము, ఔడవము, సంపూర్ణము అని మూడు భేదములుగా చెప్పబడినది. షాడవము ఆరోహణావరోహణములందు ౬ స్వరములు గలది. ఉ. స, రి, గ, మ, ప, ధ (స)-(స) ధ, ప, మ, గ, రి, స. ఔడవము ఆరోహణావరోహణములందు ౫ స్వరములు గలది. ఉ. స, రి, మ, ప, ని (స)-(స) ని, ప, మ, రి, స. సంపూర్ణము సంపూర్ణ స్వరములు గలది. ఉ. స, రి, గ, మ, ప, ద, ని, స-స, ని, ద, ప, మ, గ, రి, స. ఒక్కొక్క రాగము ఆరోహణమున షాడవమై, అవరోహణమున పూర్ణమైనప్పుడు షాడవ సంపూర్ణమని చెప్పబడినది. ఇట్లే ఔడవ సంపూర్ణము, ఔడవ షాడవము, షాడవ ఔడవము మొదలైనవి ఊహ్యములు. ప్రతి రాగమును పైని చెప్పబడిన తరగతులలో దేనిలోనైనను చేరక తప్పదు. కాని ధీరశంకరాభరణ రాగజన్యమగు 'వివర్ధని' రాగము పైతరగతులలో జేరదు. ఈ రాగము ఆరోహణమున స, రి, మ, ప, (స) అను నాలుగు స్వరములును, అవరోహణమున సంపూర్ణముగాను గనబడుచున్నది.

ఇట్లెన్నెని గలవు. ఇంతకును రసజ్ఞులగు పండితుల ప్రయోగములే గ్రాహ్యములు.



వికాసము K. M. R.

ఉపమావింశతి (ప్రేమస్వరూపము)

బెజవాడ గోపాలరెడ్డి

౧. ప్రేమాంకురము యౌవన వసంతావిర్భావమున, హృదయమున జాగృతమైయున్న సౌందర్యస్మృతిచ్ఛాయయందు, నిశిత నయనశరములచే పోషింపబడుచున్నది.

౨. ప్రేమస్ఫులింగము తన్వీనయనవహ్నిచే జన్మమెత్తి, ఎఱుగని ఆశామారుతములయొక్కయు, ఎఱిగిన నిరాశాప్రభంజనములయొక్కయు క్షుద్రరూపము లగు ఉచ్ఛ్వాసములచే పెంపొందుచున్నది.

౩. ప్రేమసాగరము ప్రేయసీ ముఖచంద్రావలోకనమున ఉప్పొంగి, సంసారపు అలల ఆటుపోటులచే జీవిత నౌకను ఊపుచున్నది.

౪. ప్రేమకోరకము అధరపల్లవముల చెఱనుండి తప్పించుకొనిన స్మిత చంద్రికలచే విరియబూచి, అజ్ఞాత యౌవనకు సిగ్గు గఱపుచున్నది.

౫. ప్రేమభుజంగము ప్రియురాలి మధురగానముచే సుషుప్తి చెడి మేల్కాంచి, అపేక్షా వేణీబంధముతో వియ్యమును వాంఛించుచున్నది.

౬. ప్రేమజ్యోతిరింగణము కాళరాత్రి, అభిసారమునకై వెడలిన గోపికకు, మురళి మ్రోయుచున్న తమాలవాటికకు త్రోవ చూపుచున్నది.

౭. ప్రేమప్రదీపిక విరహిణీవీక్షణజ్యోతిచే వెలిగింపబడి, మందమలయమారుతుని మృదుస్పర్శచే వ్యాకులమున కంపము నొందుచున్నది.

౮. ప్రేమతరంగములు శారద పూర్ణిమారాత్రమున, వాసకసజ్జికయొక్క ఉచ్ఛ్వసితవక్షమున, ఆనంద పులకములరూపమును దాల్చుచున్నవి.

౯. ప్రేమమురళి నిగూఢ అస్పష్ట వేదనాగానమును ఆలపించుటకు, విరహతప్త అరుణఅధరముల బుజ్జగింపుల ఆశించుచున్నది.

౧౦. ప్రేమమయూరము ప్రాసాదశిఖరమున వసంతసమీరములచే సడలింపబడిన కామినీకేశరాశినిగాంచి అకాలనృత్య మొనర్చుచున్నది.

౧౧. ప్రేమవల్లిక చకితనయనతరళ భామినులచే గిలిగింతలుపొంది, నవనవభావమంజులచే విరాజిల్లి, గృహస్థాశ్రమ వనస్పతిని ఆశ్లేషింప బాహువుల చాపుచున్నది.

౧౨. ప్రేమవిపంచిక విరహిణి వాడిన వ్రేళ్ల తాకుడులచే విషాదరాగిణుల ఆక్రందించి, శ్రావణ శర్వరిని భేద్యించుచున్నది.

౧౩. ప్రేమపికము మదిరాక్షుల అరుణ అపాంగ ప్రవాళముల మెసవి, హృదయ నికుంజతలమున వీక్షణ గీతికల పాడుచున్నది.

౧౪. ప్రేమజ్యోత్స్న ప్రవాసుల వియోగమువేదిమి అంతరించుననియు, ప్రేమికుల భావకళికలు వికసించుననియు సూచించుచు ఆశావాదమును ప్రకటించుచున్నది.

౧౫. ప్రేమప్రసూనము పరివేష్టించియున్న తరుణ కంటకములను, వృద్ధ పర్ణములను, కిశోర కోరకములను మోసగించి, పరిమళ సందేశములచే భ్రమరేంద్రుని బిలుచుచున్నది.


౧౬. ప్రేమ మరాళము, ప్రియురాలి మనస్సరోవరమును చేరి తేలియాడుటకు, అభ్రభేది హిమాద్రి శిఖర శిరఃసంక్తిని గూడ కాలదన్న సంశయింపకుడని హెచ్చరించుచున్నది.

౧౭. ప్రేమ విహంగము శుక్రాచార్యులవారు, అంతేవాసులగు అరుణోదయ దీధితుల వెంట నిడికొని, తూర్పుదిశనుండి వేంచేయుచున్నాడని అభిసారమునకు వెడలి తారసిల్లుచున్న 'తార'ను మేల్కొలుపుచున్నది.

౧౮. ప్రేమరసము శుష్క-హృదయ మరుభూముల సించిత మొనర్చి, పుష్పిత నికుంజతలముల సృజించి, స్వర్గలోకపు సౌందర్యచ్ఛాయను తన బిందువులలో ప్రతిబింబించి, కవులకు చూపుచున్నది.

౧౯. ప్రేమస్రోతము కలస్వనమున ప్రేమమంత్రమును జపించుచు, అంతరాయముల ఉల్లంఘించుచు, ఏక క్షణావిలంబనమునయిన సహించనేరక ప్రియదర్శనార్థమై అహర్నిశమును పరువులిడుచు వచ్చి, నీలగాత్రుడు, లవణజిహ్వుడు, భైరవప్రలాపములప్రేలు, భయంకరుడగు సాగరుని తరంగముల కౌగిలిలోనే ఆత్మోత్సర్గమునుగావించి, 'ద్వంద్వముయొక్క పూర్ణవినాశముమీదనే ప్రేమతన్మయత్వపుప్రతిష్ఠ' యని తన అంత్యసందేశమును చాటుచున్నది.

౨౦. ప్రేమకమలము శతపత్రములను విప్పి, సౌరభతన్మయత్వముచే లోకముయొక్క స్తోత్రమునకు పాత్రమగుచున్నది. హీనకులజయైనను లోకస్తుత్యమైనది. లక్ష్మికిని, బ్రహ్మకును ప్రియతరమైనది. ప్రియురాలి ముఖ, నేత్ర, కర, పాదములతో అవిచ్ఛిన్నమగు బాంధవ్యమును కవివరప్రసాదమున సంపాదించినది. సంసారమున నున్నను దాని అలజడులచే అశాంతి నొందకుమని స్త్రీయజీవితమున ప్రదర్శించుచున్నది.



రాత్రి

K M R.

రామ సంకీర్తనము

కె. వి. ఎస్. యం. గిర్మాజీరావు

కేదారగౌళ రాగము - ఆదితాళము.

ప॥ పరసువ నన్ను బ్రోవ - సమయము రా రామ సరసిజదళనేత్ర - సరస సంగీత లోల॥

అ॥ పరమ దయాకర - పరాశరాదినుత వరవైకుంఠవాస - వరదశ్రీ శేషశయన॥

చ॥ శరణని వేడిన - సురరిపు సోదరుని కరుణతో బ్రోచిన - కీర్తిని విన్నానులే

అరమరలేటికి శ్రీ - హరి నిన్నే నమ్మితి గిరిధర మురహర - గిర్మాజీవినుత॥

—: పల్లవి :—

; + రీ, గపా రిమా - పా, నిదప - మగరి	; , గ పానిధ్ధా	ధ్సరీ - మగ పరి గా
; + ప, . ర సువ - న, . న్ను . బ్రో - వ	; స, . మ - య . ము	రా . . . . రా . .
రి + రీ, గపా పమా - పా, నిదప - మగగరిరీ	; ,,	,,
మ + ప, రసువ - న, . న్ను . - బ్రో . . . వ	; ,,	,,
రి + రీ, గపా - రీ, పమా - పా, నిదపనిదదప మగరీ	; ,,	,,
మ + ప, . ర - సు, . వ - న, . న్ను . బ్రో . . . వ . .	; ,,	,,
రి + రీ, గపా - రిపమా ; రిమపనిసరిసా - నిదపా మగరి	; ,,	,,
మ + ప, . ర - సు . వ ; నా . . . . . న్ను బ్రో . . వ . .	; ,,	,,
రి + రిగరిగ - రిపపా - ధ్సరిమ - రిమపని - పనిసరిసా	; సరిగసా, సని . పా,	మపనిస - రిగరిస - నిదపప - మగరిగ
మ + స . ర . సి . జ - ద . . . ళ . . . నే . . . త్ర	; స . . ర, స . . సం,	గీ . . . త . . . లో . . . ల . . .
రి + డిటో	సరిసప - మపనిస - నిసరిగ - సరిమా	మగరిగరి - నిదపదపా - మగరిగ
. + డిటో	. . . . - స . ర స . . . . . . సం	గీ . . . త - లో . . . . - ల . . .
రి +		
సరసువ:—		
. +		

—: అనుపల్లవి :—

; + పా, నిప - నిసా రీ - మగరీ - మగగరి	సా - సరీగసా	సా రిసనిద - నిదదా పా
; + ప, . ర - మ ద యా . . . . క . . .	ర - ప రా శ రా	ది . . వి . - ను . . త
; + పా, నిప - నిసా - మపనిసరిసపమగగరిరిమగగరి	సా - సరీగసా	సరిగరి - నిసరిస - నిదదా పా
; + ప, ర - మ ద - యా . . . . క . . .	ర - ప రా శ రా	ది . . . వి . . . ను . . త
; + మపానిసా - నిసరీమగగరి - సనినిదపా	; మ పా ద పా	నిమపనిపా - నిదపదపా మగరిగ
; + వరవై . . - కుం . ఠ . . . - వా . . . స	; వరద శ్రీ	శే . . . ష శ . . . య న . . .
రి +		
పరసువ:—		
. +		

; + పపా పపా - పమమగ - పరిగా రి

; + శరగని - శే ... డి .. న

; + రిపపా మమా, పమమగమగగరి పరిగా రి

; + శర , గని , శే ... ... డి .. న

; + పారిసా - నిదాపా - నిదదప - మగగరిపా

; + స , మగ , తో (తో ... చి ... న

; + పా, నిప - నిసా - రీమగరీ - మగగరి

; + అ , . ర - మర - లే టి - ని ...

; + పా, నిప - నిసా - రీరిమ గా - గరిరీమగగరి

; + అ , . ర - మర - లే ... టి .. ని ...

; + పా, నిప - నిసా - మపనిస - రీరిమగ - గరిరీ - మగగరీ

; + అ , . ర - మర లే ... ... టి .. ని ...

; + మపా నిసా - నిసరీమ గగరి సనినిపపా

; + గిరిధర - ము .. ర ... హా ... రి

రి +

చరణః:— }

. +

—: చరణం :—

; రిపమగా రిపా

, మర .. రిపు

"

"

; నిపా రిపా

; శ్రీ . త్రిని

సా - సరీగసా

శ్రీ - హరిని శ్కి

సా - పరీరిపా

శ్రీ - హరిని శ్కి

సా - సరీగసా

శ్రీ - హరిని శ్కి

; మపా పపా

; గి . ర్య్క .

రిమపని - నిపదాపా

పా . ద . - ము .. ని

"

"

నిధధధ - సిపా

ని , వ్వా , - మలే

సారిసనిద - నిదదాపా

వా .... మ్మ .. తి

"

"

సరిగరి - నిసరిస నిదదా

వ .... మ్మ .. తి

రిమపనిపా - నిదపదపా - మగరి

శ ... రి - ము .... తే ...



నిరీక్షణ

బుద్ధుడు - కాపుపడతి

దువ్వూరి సూర్యనారాయణమూర్తి

[ముత్యాలసరములు]

ఉండె నొక గ్రామంబునందున
దండిగా ధనధాన్యములతో
నిండియుండిన కాపవారిది
గొప్ప యిల్లొకటి.

అన్నదమ్ములు, పిల్లపాపలు
ఆలుమగలతో, అంత యిలూ
నిండి కలకల్లాడుచుండురు
దోనపాదువలెన్.

ఒక్కదినమున పిల్లలందరు
తల్లిదగ్గర చేరిపలికిరి
అమ్మ! పండుగరోజు నేడూ
ఏమివండెదవే?

పండుగలలో ఇతరులెన్నో
పిండివంటలు చేసుకొందురు
నేడు మాకే పిండివంటలు
చేసిపెట్టెదవే?

తల్లి

బిడ్డలారా! పిండివంటకు
కోడి ఉన్నది కోసిపెట్టీ
కూరవండెద నింతకన్నా
పిండి వంటుందా?

ఇంతలోనే ఒకడు పోయీ
కోడిపెట్టను పట్టితెచ్చెను
కత్తిపీటను తెచ్చె నొక్కడు
కోడినే కోయన్.

కత్తిపీటను, కాపకాంతను
కళ్లచూచిన యంతలోనే
కంఠగతమై కోడిప్రాణము
కొట్టుకొనుచుండెన్.

కోడి

మీకు పండుగ నాకు మరణము
అన్నలారా! అక్కలారా!!
న్యాయమా? నాపిల్ల లిపుడు
ఏమి కావలెనో?

అమ్మ! నాహతమార్చి మీరూ
హాయిగా తిన కలచియుండిరి
మీకు పండుగ నాకు మర
న్యాయమేనమ్మా?

నేడు నీ పిల్లలకు పండుగ
నేడు నాపిల్లలకు ఎండుగ
తల్లి ఉన్నది నీదు పిల్లల
కేది నా కటులూ?

గర్భవాసము ఒక్కటేగద!
కన్నతల్లీ! నీది నాదీ
ప్రేమలో నీహెచ్చుతగ్గులు
పెక్కె నెవ్వాడో?

ండుగైతే నీదుబిడ్డకు
ండివంటలు పెట్టుకొంటివి
చ్చినా పిల్లలకు నేనటు
జరుపుకోగలనా

అక్కడక్కడ పడినగిం
మెక్కిప్రాణం నిలుపుకొను వ
కడుపులోపల పురుగులుగాదులు
కట్టుకున్నామా?

అన్నలారా! అక్కలారా
పండుగైతే పర్వమైతే
ఉత్తరోజులకన్న అప్పుడు
కొత్తయేముందీ?

అనుచునుండగ నింతలో నా
వనిత రుసరుసలాడుకొంటూ
మాటలేవో పలికినంత ని
మనసు కరిగెడునా?

కాపుపడతి

మాటకన్నను మనసుమెత్తా?
మనసుకన్నను మాటమెత్తా?
మాటమనసులు ఏకమైతే
చంపకేపోదున్.

అనుచు కాళ్లను తొక్కిపెట్టి
చేత మెడనూ మెలిపెతిప్పుచు
కంఠనాళము తెంపతలచీ
కాంత యుండగనూ.

కోడి

బతుకు కప్పుడో చావుకోరకే
చావుకూడా బతుకుకోరకే
బతుకుచావులు లేకయుండిన
లోకమెక్కడిదీ?

అనుచు గుడ్లను నీరుకుక్కుకు
ప్రేమపాశము పెనగులాడగ
చావుగొంతుకతోడ అరచెను
కడుపు చెరు వవగన్.

కూతవినగనె కోడిపిల్లలు
అమ్మ కేదో బాధవచ్చెను
అమ్మకేదో కీడుమూడెను
అమ్మ వేదనుచూ,

పిల్లలు

అమ్మయేదే? అమ్మయేదే?
అమ్మఅక్కడ అమ్మయిక్కడ
అనుచు బెదరుచు తల్లియొద్దకు
పరుగు లెత్తినవీ.

కోడి

పిల్లలారా! తల్లులారా!
పాలబుగ్గల పాపలారా!
ఇంటపండుగ మీకు ఎండుగ
నాకు చావుసుడీ!

పాపమెరుగని పాపలారా
గడుసుతెలియని కన్నెలారా!
తల్లిలేనీ పిల్లలారా!
నాకు చావిపుడూ.

అనుచు బాధభరింపజాలక
కళ్లుమూసీ బుద్ధదేవుని
ఆర్తరక్షాదక్ష!! ఓ
బుద్ధా!! అనుచు తలచెన్.

కాపకాంతకు కళ్లకేదో
కమ్మినట్టులు తోచెనంతలో
ఎదుట నెవ్వరో దివ్యతేజము
తోడ నిలబడిరీ.

బుద్ధుడు

అయ్యయో! తల్లీ!! వలదువల
దంత ఘోరము; చంపబోకుము
ఆత్మవత్సర్వాణి భూతా
న్యనిరి మన పెద్దల్.

చూడవమ్మ! దానిపిల్లలు
మేతమానీ ఎట్లులున్నవో?
తల్లిఅంటే రాతికైనా
తప్పదా ప్రేమా.

కాపుపడతి

ఎవరవోయీ? నీవు ఇక్కడి
కేలవచ్చితివోయి? ముందుగ
మెట్ట వేదాంతాలు చెప్పట
కట్టిపెట్టోయీ!

బుద్ధుడు

అల్లిబిల్లికబుర్లు కావో
తల్లి! మాహింసావ్రతంచును
కులముపెద్దలు చెప్పినారూ
కూడ దే తల్లీ!!



ముద్దా విశ్వనాథము



బలిజపల్లి కృష్ణరావుగారు



కె. ఎమ్. రత్నవేలు మొదలియారు



రామమోహన రాయి



మద్దా విశ్వనాథము



బలిజపల్లి కృష్ణరావుగారు



కె. ఎమ్. రత్నవేలు మొదలియారు



రామమోహన రాయి



మంతెన తిమ్మరాజు.



కెల్వపిళ్లాచార్యులు



డి. పురుషోత్తమగారు



ప్రతాపగిరి రామమూర్తి



ఆర్. రత్నం.



గ. శ్రీ. న. ఆచార్యులు



పొట్నూరి స్వామిబాబు



మందలపర్తి ఉపేంద్రశర్మ



జె. సదాశివరెడ్డి



బెజవాడ గోపాలరెడ్డి



అంధవరపు లక్ష్మణమూర్తి



సర్దారు బి. వీరాసామినాయుడు
(నెటాలు)



రాళ్లపల్లి నటేశయ్య



టంకాల శశిభూషణగుప్త

కాపుపడతి

ఏమిమాటలు పలకనేర్చితి
వెంతకైనా తగుదువయ్యా!
జీవహింసకు అగ్రజాతులె
పుట్టినిల్లుగదా?

జీవహింసే కూడదంటూ
చెప్పిరంటివి; వారె మళ్లీ
జీవమే జీవులకు జీవన
మనిరి యిదియేమిరా?

బుద్ధుడు

మతము వేరూ మనిషి వేరూ
ఎందరెందరో? ఎన్ని మతములో?
నివర కెవరిష్టమ్ము వారలు
చెప్పినారమ్మా!

కాపుపడతి

కాయకూరలు, దుంప, ధాన్యము
న్యాయమగునా తినుట? దానిలో
జీవహింసే లేదటయ్యా?
చెప్పవేమయ్యా!

బుద్ధుడు

తల్లి! నిజమే; నీవుచెప్పిన
దల్ల హింసేకాని, దానిలో
ఎట్టిహింసను చేయకుండా
నిలవనేలేమో?

అట్టిహింసను చేయవచ్చును
అందు జీవము బాధపడదూ
బాధపడినను కానుపించదు
మనిషికన్నులకున్.

కాపుపడతి

యజ్ఞములలో మేకపోతుల
నెంతో బలవంతముగ చంపర?
నీ అహింసాసూత్ర మప్పుడు
నిద్దరోయిందా?

బుద్ధుడు

కటికిగుండెల కర్మవాదుల
కపటవేదకుతంత్ర మయ్యది
దేవతలు పశుమాంస మిమ్మని
దేవురించేరా?

కాపుపడతి

కాలుకదిపిన, మాటలాడిన
కంటచూసిన, ఏమిచేసిన
మనిషిహింసను చేయకుండా
మసులుకోగలడా?

బుద్ధుడు

సృష్టినిలుచుట కేదియవసర
మట్టి, నిలో హింసకావను
కట్టిగుడుపును దారుణం బిటు
కూడ దేతల్లీ!

కాపుపడతి

ఎట్టిజాతికినైన హింసయె
పొట్టకోసం చేయతప్పదు
ఎన్ని చెప్పిన హింసముందూ
వెనక మనమయ్యా!

బుద్ధుడు

కాయకసరులు తిన్న నిండే
మాయపొట్టకు మాంసమెందుకు?
నిండుజీవము నిట్లు తిండికి
చెండగా నేలన్?

అనుచు కొలుకుల నీరుపెట్టుకు
కోడినెత్తుకు బోధ చేసెడి
బుద్ధభానుని జ్ఞానకిరణము
సోకె నాయమనూ.

అంతలోనే కాపుపడతికి
మాయతెప్పెను, మనసువిరిగెను
బుద్ధదేవుని పుణ్యపాదం
పట్టి యిట్లనెనూ.

కాపుపడతి

కన్నతండ్రీ! కన్నుగానక
యెన్ని యిట్టివి చేసినానో?
నన్ను దరిచేర్చితివి నేటికి
తెలివి కలిగినదీ.

తల్లినిచ్చిన బుద్ధదేవుని
పదము పట్టిన విధముగా
కోడిపిల్లలు అతని కాళ్లను
చుట్టివేసినవీ.

జ్ఞానబుద్ధుడు మాయమవ్వన
కాపుకన్నకు జ్ఞానమబ్బెను
చచ్చిబతికితి నంచు కోడియు
పిల్లలను కలసెన్.

అలవాటు ౮.



రైలు టిక్కట్లు కొనుటకు వెళ్లినవర్తకుడు పరధ్యానముతో:
"డజను కొంటే ఎంత కమీషనిస్తారు?"

ప్రాచీనహిందువులకు చారిత్రకజ్ఞానము తక్కువయను వాక్యము ఆధునికులకును, పైదేశీయులకును విశేషముగా గలదు. విమర్శించి చూచిన యీ వాక్యమునకు తగినంత యాధారము లేదని స్పష్టము కాగలదు.

చరిత్ర యనగా పూర్వవృత్తాంతము. పూర్వులపట్ల హిందువుల కున్న శ్రద్ధ, భక్తి మఱియేయితర జాతికిని లేదను సంగతిని నంగీకరించియే యున్నారు. అట్టి స్థితిలో పూర్వుల చరిత్రపట్ల హిందువు లితరజాతులవారికంటె తక్కువశ్రద్ధతో నుండుట యసంభవము.

మనవారికి పూర్వులవలెనే పూర్వుల చరిత్రములును మిక్కిలి పవిత్రములుగ నుండెననుట కెన్నియో యాధారములను జూపవచ్చును. శ్రాద్ధములలో పూర్వులచరిత్రములను గానము చేయవలెనని మనుస్మృతిలో గలదు.

స్వాధ్యాయం శ్రావయేత్ పిత్ర్యే ధర్మశాస్త్రాణి చైవహి,
ఆఖ్యానానీతిహాసాంశ్చ పురాణాని ఖిలానిచ (మను ౩-౨౩౨)

(శ్రాద్ధములలో వేదమును, ధర్మశాస్త్రములను కథలను నితిహాస ములను, పురాణములను, ఖిలగ్రంథములను వినిపింపవలెను.)

గతించిన పెద్దలనుగూర్చి చేయుకర్మలలో పూర్వులచరిత్రము లను చదువుట యుచితముగనే యున్నది. అన్ని కర్మలకంటె పిత్ర్య పూజనే, యనగా పూర్వులపూజనే మనవారు తక్కువశ్రద్ధతో చేసెడి వారు కారు. కావుననే దానికి శ్రాద్ధమను పేరు వచ్చినది. పితరుల నారా ధించునపుడెంత శ్రద్ధతోనే వారిచరిత్రలనుగూడ మనవా రారాధించు చుండిరి. కావుననే యాచరిత్రములను వేదములతోను, ధర్మశాస్త్రము లతోను పాటుగ శ్రాద్ధకర్మలలో చదువుట కాదేశించిరి. పూర్వుల చరిత్రకు మతవిషయకముగ నింత ప్రాముఖ్యమునిచ్చిన జాతి మఱియొ కటి లేదనియే చెప్పవలెను.

మన పూర్వుల చారిత్రకశ్రద్ధ వేదములలోగూడ గన్పట్టు చున్నది. వేదములలో ముఖ్యముగ దేవతాస్తుతియు, దేవతావృత్తాంత మును, దేవతాప్రార్థనలును గలవు. మానవుల వృత్తాంతములు లేకపోలేదు. అట్టి వృత్తాంతములకు నారాశంసులను పేరుగలదు. ఈ నరవృత్తాంత ములు దేవతాసంబంధములగు మంత్రములంత పవిత్రములుగ భావింప బడెడివికావు. ఇది సహజమే.

దేవావై బ్రహ్మణశ్చాన్నస్య చ శమల మపాఘ్నన్ యద్బ్రహ్మ ణశ్శమల మాసీత్ సాగాథా నారాశంస్య భవత్ యదన్నస్య సాసురా తస్మాద్గాయతశ్చ మత్తస్య చ నప్రతిగృహ్యం యత్ప్రతిగృహ్ణీ యాత్ శమలం ప్రతిగృహ్ణీయాత్. (తైత్తిరీయ బ్రాహ్మణము, ౧-౩-౨)

(దేవతలు, వేదముయొక్కయు, అన్నముయొక్కయు మలముల దీసిరి. నరుల ప్రశంసలతోగూడిన గాథలే వేదముయొక్క మలము, సురయే యన్నముయొక్క మలము. కావున గానపరునివద్దనైనను, మద్య పానపరునివద్దనైనను ఏమియు దానిని పరిగ్రహింపరాదు. అట్లు పరి గ్రహించునో మలమును పరిగ్రహించినవాడే యగుచున్నాడు.)

వేదములలో నరస్తుతిపరములై యుండిన యనేకమానవ ప్రశంసలు కాలక్రమమున లుప్తములై యుండవచ్చును. అందులకు కారణ మది వేదముయొక్క మలముగ భావింపబడి పవిత్రతను కోల్పోవుటయనుట స్పష్టము.

కొన్ని నరగాథలు మాత్రమేకాక, దేవతలకునుగూడ సంబం ధించియున్నవి. అవి యితిహాసములను నామముచే వ్యవహరింపబడును. ఈ చరిత్ర స్పష్టార్థవిషయములకును, సంకల్పవచనములకును సంబంధిం చినదగుటచే దానికి పురాణమనిపేరు. ఇతిహాసపురాణపఠనము వేదపఠ నముతోపాటు పవిత్రమైనదిగ వైదికయుగములోగూడ భావింపబడు చుండెను. చారిత్రకజ్ఞానము లేనివాని విద్య పూర్తికానట్లు భావింప బడుచుండెను. నారదుడు తత్త్వవిద్యను పొందుటకై సనత్కుమారుని యొద్దకు పోయినపుడు సనత్కుమారుడు నారదుని నీ విదివరలో నేమి చదివియున్నావని యడుగగా, నారదుడు తాను చదివినవని చెప్పిన వానిలో చరిత్రముగూడ కలదు.

ఋగ్వేదం భగవో ఒధ్యేమి యజుర్వేదం సామవేద మాథ ర్వణం చతుర్థ మితిహాసపురాణం పంచమం వేదానాం వేదం పిత్ర్యం రాశిం దైవం నిధిం వాకోవాక్య మేకాయనం దేవవిద్యాం బ్రహ్మ విద్యాం భూతవిద్యాం క్షత్రవిద్యాం నక్షత్రవిద్యాం సర్పదేవజన విద్యా మేతద్భగవో ఒధ్యేమి. (ఛాందోగ్యోపనిషత్తు ౭-౧)

ఆఖ్యాయికలు, గాథలుగూడ చరిత్రభేదములే. ఇవియు నితి హాసమునుగూడ వేదములో గౌరవముతో పేర్కొనబడినవి.

యదృచో ఽధీత, తా పయ ఆహుతయో దేవానా మభవన్, యద్యజూంషి ఘృతాహుతయః, యత్సామాని సోమాహుతయః, యద్బ్రాహ్మణానీతిహాసాన్ పురాణాని కల్పాన్ గాథా నారాశంసీర్మేదా హుతయః

(తైత్తిరీయారణ్యకము ౨-౯)

(దేవత లేఋక్కులను పఠించిరో యాఋక్కులు వారికి పయ ఆహుతులైనవి. వా రేయజుస్సులను పఠించిరో యాయజుస్సులు వారికి ఘృతాహుతులైనవి. అట్లే వారు పఠించిన సామములు సోమా హుతులును, అథర్వమంత్రములు మధ్వాహుతులును నయినవి. వారు

పఠించిన (బ్రాహ్మణములు, కల్పములు, గాథలు, నారాశంసులు మాంసాహుతులైనవి.)

అర్వాచీనసంస్కృత వాఙ్మయములోగూడ మనపూర్వుల చారిత్రకశ్రద్ధ వ్యక్తమగుచున్నది. నేడు కేవలచరిత్రగ్రంథములు సంస్కృతములో స్వల్పసంఖ్యాకములుగ నున్నంతమాత్రమున మన పూర్వులు చరిత్రపట్ల నశ్రద్ధతో నుండిరని చెప్పుటకు వీలులేదు. ఏలన, పూర్వము మనదేశమున ననేకములగు చరిత్రగ్రంథములు బయలుదేరిన వనియు, నవి యిప్పుడు నశించిన వనియు నమ్ముటకు మన కనేకాధారము లున్నవి. క్రీ. శ. ౪౦౦ ప్రాంతమున నివసించిన కాళిదాసు క్రీ. పూ. రెండవశతాబ్దిలోని శుంగవంశమునకు జెందిన యగ్నిమిత్రుని నాయకునిగా జేసి మాళవికాగ్నిమిత్ర మను నాటకమును వ్రాసెను. తననాటికి ౬౦౦ సంవత్సరముల క్రిందట పాలించిన రాజుల నామాదికములను కాళిదా సెఱిగియుండె ననుటవలన నాతనినాటికి చరిత్రగ్రంథములు తప్పకయుండెడివను నంశము స్పష్టమగుచున్నది. ఆనాడు చరిత్ర యంతయు గ్రంథముగగాక ప్రజలనోటనే యుండెడి దని భావింపరాదా యన నట్లు భావించినను గూడ మనపూర్వులకు చారిత్రకజ్ఞాన ముండెడివనియే చెప్పవలసియుండును. ప్రాచీనకాలమున గ్రంథస్థములై కాని ప్రజాముఖస్థములై కాని యుండిన చరిత్ర లనేకములు నేడు లుప్తములై యున్నవనుట కింకను నెన్నియో యాధారములు కలవు. మహాభారతములో నెన్ని శతాబ్దములచరిత్ర క్రోడీకరింపబడియున్నది? ఎన్ని గాథలు, ఉపాఖ్యానములు, ఇతివృత్తములు నందుగలవు? అవన్నియు కల్పితములే యనుట సాహసము. అందు కల్పితాంశములు కొన్ని యుండవచ్చును. ఆచారిత్రకాంశముల నన్నిటిని భారతకర్త క్రోడీకరింపగల్గుట కాతనికి పూర్వగ్రంథములును సంప్రదాయసిద్ధగాథలును నాధారము కాకతప్పదుకదా! ఏవి యాధారమైనను గూడ ప్రాచీనభారతీయు లనేక శతాబ్దములనాటి చరిత్రను స్మరించుచుండి రనుట స్పష్టము. పురాణములను బట్టికూడ నీయంశము తెలియుచున్నది. శాసనములవలనను, నితరచరిత్రాన్వేషణసాధనముల మూలమునను కనుగొనబడిన రాజులనామములు మొదలగు ననేక చారిత్రకాంశములు పురాణములందు లిఖింపబడియేయున్నవి. గౌతమీపుత్ర శాతకర్ణి కొండఱురాజుల ప్రశంస పురాణములలో మాత్రమే కన్పట్టుచుండినంతకాలము చారిత్రకులు వానిని నమ్మకుండిరి. పిమ్మట నాసికప్రాంతములో లభించిన కొన్ని శాసనములను బట్టి యీపురాణస్థరాజుల ప్రశంస యథార్థమని పరిశోధకులు గ్రహించిరి. పురాణకర్తలకు చరిత్ర చక్కగ తెలియుననుట కింకా నెన్నియో యాధారములు గలవు.

భారతపురాణములోని చారిత్రకాంశముల కాధారములైన గ్రంథము లీగ్రంథముల ప్రచారమువలన కాలక్రమమున లుప్తములై యుండవలెను.

మతముతో నతుకుటకు వీలుకాని చారిత్రకాంశములెన్నియో క్రమముగ విస్మృతములైనవి. మతముతో గలుపుటకు వీలైనవి మాత్రమే మన మతగ్రంథములలో నిలచియున్నవి. మనపూర్వులకు కేవల లౌకికవిషయములపైగల నిరాదరణమే యిందులకు కారణము. ఆముష్మిక సంబంధములేనిది వారికి వర్జ్యమే. కావుననే యాదిలో సామాన్య చరిత్రవాచకముగనుండిన యితిహాసశబ్దము కాలక్రమమున నాముష్మికవిషయములకు సంబంధించిన చరిత్రను తెల్పునదిగ మారెను. సామాన్య చరిత్రకు ఇతిహాస మను పవిత్రనామము తగదని మన పూర్వులు భావింపదొడగిరి. ఇతిహాసశబ్దమున కీ క్రింది నిర్వచనము చెప్పదగును. 'ఇతి హైవమాసీదితి య ఉచ్యతే స ఇతిహాసః.' (ఇట్లు జరిగెనని చెప్పునది యితిహాసమనబడును.) దీనికేర్పడిన రూఢ్యర్థమును మన పూర్వు లీక్రిందిశ్లోకములో వివరించిరి:

ధర్మార్థకామమోక్షాణా ముపదేశసమన్వితమ్,
పూర్వవృత్తకథాయుక్త మితిహాసం ప్రచక్షతే.

(ధర్మార్థకామమోక్షముల యుపదేశముతోను, పూర్వము జరిగిన చరిత్రతోను కూడుకొనినదాని కితిహాస మనిపేరు).

మనదేశమున నతిప్రాచీనకాలమున చరిత్ర మతప్రచారకులచేతబడి ధర్మార్థకామమోక్షోపదేశయుతమైన చరిత్రగ మారిపోయి నట్లే యర్వాచీనకాలమున నది కవులచేతులలోబడి కావ్యముగ మారిపోయినది. ఇట్లు మతముచేతను, కవిత్వముచేతను కలుషితముగాని శాస్త్రీయమైన చరిత్రలు మనపూర్వులకు మిక్కిలి యరుదుగ మాత్రమే యుండెను. శాస్త్రీయమైనచరిత్రకు రెండులక్షణము లుండును: (1) అందసత్యము లుండవు, (2) అందు వర్ణింపబడిన యంశములకు స్థలకాలాదినిర్దేశము, కార్యకారణసంబంధము వివరింపబడును. మనకు నేడుగల ప్రాచీనచారిత్రక గ్రంథములలోనెల్ల కల్హణుని రాజతరంగిణియే యీలక్షణములను చాలవరకు గల్గియున్నది. కావుననే కీత్ మున్నగు సంస్కృత సారస్వత పరిశోధకులగు పాశ్చాత్యులు గూడ దానిచారిత్రకత నంగీకరించియున్నారు. మొత్తముపైన హిందువుల చారిత్రకగ్రంథములలో కాలవిషయక శ్రద్ధ లేదనియు, నతిశయోక్తులుగూడ నందు చాలకలవనియు చేయబడు నాక్షేపణలో సత్యము కలదని యొప్పుకొనవలెను.

పైనతెల్పబడిన శాస్త్రీయ చరిత్రలక్షణములు చరిత్ర కంత యవశ్యములైనను నవి చరిత్రకు దేహమున కస్థిపంజర మెట్టిదో యట్టివేయని గుర్తింపవలెను. ప్రాచీనభారతీయచరిత్ర కీయస్థిపంజరము లేనిమాట వాస్తవమే కాని చరిత్రమూర్తికి మజ్జామాంసాదికమని చెప్పదగిన ఉక్తిచమత్కృతి యందు విశేషముగ గలదు. అంతకంటెను ముఖ్యమగునది యాత్మ. చరిత్ర కాత్మయనదగు లక్షణ మొకటి మన ప్రాచీన వాఙ్మయమునందెల్ల కలదు. ఏరాజేకాలమున పాలించినాడో యాతడేనాడే యుద్ధము చేసినాడో మున్నగు నంశములకంటె దేశ

మన వివిధకాలములలో సాంఘికార్థికనైతిక రాజకీయ ధార్మికాది పరిస్థితు లేయే విధముగ నుండెడివో తెల్పునదియే చరిత్రశబ్దమున కర్థము. అట్లు దేశమునకు సంబంధించిన వివిధపరిస్థితులను తెల్పు లక్షణమే చరిత్ర కాత్మ యని చెప్పదగును. ఈ లక్షణము మన శ్రుతి స్మృతి పురాణేతిహాసములలో నతిప్రస్ఫుటముగ గలదు. యథార్థమును, విపులమును నగు భారతదేశీయచరిత్ర వ్రాయబూనుకొనువా డెవడయినను నీవాఙ్మయమునందు రెండుమూడు దశలకాలము గడపునో నెన్నిచారిత్రకవిషయములనైనను సంగ్రహింపవచ్చును. మనప్రాచీనులను గూర్చిన సమస్తాంశములు నందుగలవు. ఒకయంశము క్రీస్తుపూర్వమా, క్రీస్తుపరమా క్రీస్తుశక మెన్నవ వత్సరమున జరిగినది యన్న యంశములను పరిశోధించుటమాత్రము కష్టమగును. కాలవిషయము నట్లుంచుదుమేని మనజాతియొక్క చరిత్ర చాలవఱకు మనవాఙ్మయములో నున్నదని చెప్పవచ్చును. వేదము లేకాలపువి కానిండు, నాటి ప్రజల సాంఘికాది పరిస్థితులును, నాశయాదర్శములును నందు నిబద్ధములై యుండలేదా ? భారతజాతియొక్కయే కాక విశ్వమానవజాతియొక్కయు ప్రాచీన మానసిక పరిణామమును తెలిసికొనుటకు వేదములు గొప్పసాధనమని మాక్డొనలు తెల్పియున్నాడు. వేదము లెట్టి చారిత్రకగ్రంథములో మాక్సుముల్లరు చెప్పిన యీక్రింది వాక్యమువలన తెలియగలదు.

" తమకొఱకును, తమపూర్వుల చరిత్రకొఱకును, బుద్ధివికాసముకొఱకును శ్రద్ధగలవా రెల్ల వేదములను చదివితీఱవలెను."

మనపూర్వవాఙ్మయమంతలోను చరిత్రాత్మ నిక్షిప్తమై యుండుటయేకాక ప్రాచీనార్యులందఱును తప్పక ఆవాఙ్మయమును చదివెడివా రనునదికూడ మన ప్రస్తుతవిషయమున కవసరమే. శ్రుతిస్మృతీతిహాసాదిపఠనము లౌకికాముష్మికములు రెంటికినిగూడ నవశ్యముగ భావింపబడుచుండెను. ప్రాచీనుల సాంఘికనైతికాది చరిత్రను గ్రహించి యాప్రకారము నడచుకొనుటయే యార్యులకెల్ల ధర్మముగ భావింపబడుచుండెను. చరిత్రాస్థిపంజరమును గాక చరిత్రాత్మనే చరిత్రతుల్యముగ భావింతుమేని ప్రాచీన భారతీయుల కున్నంత చారిత్రకవాఙ్మయముగాని, చారిత్రకజ్ఞానముకాని మఱియే యితర జాతికిని గూడ లేదనియే చెప్పవలెను.

దైవయోగముచే పాశ్చాత్యులతో మనకు సంపర్కము గల్గుటచే మనకు కొఱతయై యున్న చరిత్రలక్షణములను వారినుండి నేడు మనము గ్రహించుచున్నాము. పాశ్చాత్యులు మనకిచ్చు చరిత్రదేహములో మన ప్రాచీనవాఙ్మయసారమగు చరిత్రాత్మను ప్రతిష్ఠించు విమర్శకులును, పరిశోధకులును బయలుదేరుచో శోభావంతమును, సర్వాంగపూర్ణమును నగు భారతీయేతిహాసము బయల్వెడలగలదు. చాలదేశములలో చరిత్రయన దేశపాలకుల చరిత్రయనియే యర్థము. పైనతెల్పబడిన విధముగ రచింపబడు భారతీయచరిత్ర యట్లుకాక భారతదేశీయప్రజల చరిత్రయై విరాజిల్లగలదు.

సీత

మల్లవరపు విశ్వేశ్వరరావు

ఆ యశోకతరుచ్ఛాయ నలసి చాయ
రూపుగొన్న విశీర్ణ స్వరూపచిత్ర
మదియ నాస్మృతి పీఠమ్ము నాక్రమించు!
అదియ నీరవగీతమై ఆలపించు!

ఆర్తివిదళిత! గంభీరమూర్తి! ఓత
పస్వినీ! ఓరహోవృథా బాష్పతప్త!
దివ్య పరిదేవనమున రోదింపవేల
నీయగాధహృదయశోక నిర్ఝరములు?

హోరని కలగు నంబుధివారి ఘోష
నీరవసమాధి నడగు నీఘోరతాప
ముగ్ధనిశ్వసనమ్ములు మునిగిపోయి
మాటుమణిగినవా శోకమహిత! సీత!

బొబ్బిలితో విజయనగరము విరోధించుటకు గారణములు

గర్బాం అప్పారావు

[ఇయ్యది గ్రంథకర్తృనామము తెలియని 'బొబ్బిలిసంస్థాన చరిత్ర' అను గ్రంథములోని భాగము. తక్కినభాగములో పద్మనాయకవంశవివరణము, వారి డెబ్బదియేడు గోత్రములు మున్నగు చారిత్రికవిషయములు ప్రమాణగ్రంథములతో గూర్చ వ్రాయబడియున్నవి. చరిత్ర అసంపూర్ణము. విడికాగితములపై వ్రాయబడి కథాక్రమము భంగము కలిగియున్నది. కొన్ని పుటలు పోయినవి. ఈ భాగములో చరిత్ర సంగ్రహముగా తెలుపబడుటచే కలవరు తెలిసికొనుటకు వీలుయున్నదని పత్రికకు ప్రకటనార్థమై పంపబడినది.]

ఈ విషయమై పూసపాటివారు పూర్వోత్తరమను గ్రంథములో వివరింపబడినవిధముగా గొన్ని సంగతులు వ్రాయవలసియున్నది. ఎట్లనగా విజయనగరము కోటకట్టి అందులోకి ప్రవేశించిన విజయరామరాజ మహారాజ చరిత్రము వ్రాయును "ఈ తీరున సకలసంతోషములతో నున్నా విజయనగరముకోటలో నుండి రాజ్యముచేయుచుండి కొన్నిదినములకు బొబ్బిలివారిగడీమీదికి లడాయికి పోవలయునని తమ సైన్యము యావత్తు తయారుచేసుకొని లోతక్కువవా రెగాంగ్రస్ నున్నా, వారివారి రాణువతో రమ్మని తలబుచేసి పిలువించి బరోబస్తు ఫౌజను తీసికొని ఫిరంగులు మొదలైనవి కెన్ని తయారుచేసుకొని సకల సంతసలతో నున్నా బొబ్బిలిమీదికి పోయేవరకు వారున్నూ భుజపరాక్రమముగలవారున్నూ రణశూరు లనిపించుకొన్నవారు గనుక తమసరదారులతో సైన్యయుక్తముగావచ్చి రాజగారితో లడాయికి తారసిల్లేవరకు యుభయులున్నా ఆ ఘోరయుద్ధముచేసి బొబ్బిలివారి ధాటికి విజయరామరాజగారు నిలువలేక పరారీచూపేవరకు వారు వెంటదగిలి కుమిలె కోటవరకు పొడిచినారు-" అని యొకచో నున్నది.

పై గ్రంథములోనే మఱియొక స్థలములో బొబ్బిలివారిని జయించుటకు విజయరామరాజగారు చేసిన ప్రయత్నములం గూర్చిన ప్రయత్నముల వివరమున్నది. అది ఎట్లన్నను "ఈ తీరున శత్రువులను జయించేస్తూ బొబ్బిలివారిని యేతీరునసైనా సాధించవలయునసే కార్యముచేసను తమజహాగీరుపరగణాలలో బెలగాంఅనేగ్రామములో కోట పెట్టించినారు. అక్కడనుంచి బొబ్బిలి ప్రజలను విడదీయుటకు యత్నకృతం- ఈబెలగాంకు బొబ్బిలికి రెండామడదూరము రమారమి యుంటుంది. ఈబెలగాం, నారాయణపట్నము బొబ్బిలిసందున నున్నది. నారాయణపట్టణానికి అయిదు ఆమడ- అక్కడనుంచి నారాయణపట్టణము వశీకరించుకున్నారు. ఆ మీదట తిరుగా సరంజా చేసుకొని బొబ్బిలిమీద పోయి లడాయి అయిన వెనుక బహుమంది ప్రజలు పోవడమున్నూ గాయాలు తగలడమున్నా ఈ తొస్సన రాజవారి ఫౌజు పరారు అయినది. ఆ సమయముచూచి రాజుసని మించయుకు బారీలోనున్నది కాదని కాశీపతిరాజగారు పేష్కస్తు వుడాయించినారు. ఈ మాటలు విజయనగరములో ఉండే ఉద్యోగస్తులు రాజగారు బెలగాంకోటలో యుండగా ఈ స్థితి వ్రాయించి పంపించేవరకు అక్కడనుండి విజయనగరము వచ్చిరి.


మరియొక స్థలములో "అంతట విజయరామరాజగారు వారిని (కాశీపతిరాజగారిని) ఇంతటనుంచి

...రుపట్ల భయము కల్గియుండమని సెలవిచ్చినారు. ఈ తీరుననుండగా నారాయణపట్నంవారికి బొబ్బిలి వారు బోధచేసిన సంగతి- మీరు పూసపాటివారికి ...బంటీ యెందుకు యిస్తారు- వారు మీమీదికి యుద్ధానికి వచ్చినపుడు కనిపించుకున్నాము కాము గనుక నా యిప్పుడున్నూ మీరు ఝడియవద్దు. యింతకు పూసపాటి విజయరాముడు నీమీద దండుయెత్తుతే మాకున్నూ సమాచారము తెలియనే తెలుస్తుంది - మా[illegible]దనుంచి రావలెను. కాబట్టి అప్పుడు మీకు మేము మద్దతువస్తున్నాము- అని వారికి మద్దతు మాటయిచ్చి బోధపరచి రాజుగారికి పలకకుండా చేసి నారు. ఈ సమాచారము యావత్తు రాజుగారికి ఫౌజు దారుడు బెలగాంకోటలోనుండీ విని తమ ఖామందు విజ యనగరముకోటలో నుండగా వ్రాయించి పంపించేన కు రాజుగారు విని బహుకోపము తెచ్చుకొని ఫౌజుయా వత్తూ కూర్చుకొని బొబ్బిలిమీదుగా దిగినట్టుగా దిగి దారాయి చేస్తూ ఉండీ అక్కడ సమాచారము నారాయ ణపట్నమువారికి తెలియకుండాచేసి నారాయణపట్టణము మీదికిన్ని కొంత లష్కరు పంపించి నారాయణ పట్న ముసమాచారము బొబ్బిలివారికి తెలియకుండాచేసి నారా యణపట్నమువారిమీద తమపరాక్రమం యావత్తూ అగు పరచినారు. గనుక రాజుగారి రాణువ యుద్ధమువల్ల నేమి బహు చలిజ్వరాలవల్లనేమి అనేకమంది పరలోకా నికిపోయిరి...


“ఈ నారాయణపట్టణము వచ్చేవరకు రాజుగారి (విజయరామరాజుగారి) దగ్గిర సలక్షైవేల ఫౌజువున్నది. గనుక చలము సాధింపవలెనన్న కార్పణ్యము విచారించిరే గాని యెంత ఫౌజువచ్చినా పరవాలేదనుకున్నారు. ఈ నారాయణపట్నములోని నీరువంటి విషపునీరు ప్రపంచములో యెక్కడలేదు. ఆసమయమందు బొబ్బిలి నారాయణపట్నమునందునా రాజుగారి సైన్యము నాలుగు వేలు హతమైనది. నారాయణపట్నము వారి సైన్యమున్ను అలాగుననే విచ్ఛేదమైనది. గనుక దుర్బలులై యిదివర దనుక రాజువారితోటి విహితంగానుండీ సుఖముగా నుండుకుంటిమి. బొబ్బిలివారి మాటలువిని యింత మోస పోతిమి. ప్రజలు యావత్తు చనిపోయిరి. యికను మన బ్రతుకు ఏమియున్నది. యింతటికిన్ని బలవంతుడితోటి విరోధముచేసి సరితూగవలెనంటె పులినిచూచి నక్క వాత పెట్టుకోవలెననే సామెతగానే క్రియలేదు. అని అక్కడనుంచి వారు విజయరామరాజుగారివద్దకే తమ వకీలును పంపించినారు. సమాధానముచేసుకొని రమ్మని నారు. గనుక అతడువచ్చి అన్నమాటలు - “మా తా లూకు ఫౌజున్ను విస్తారము హతమైనది. మీ రాణు వయున్ను చాలా హతమైనది. తమరు దయచేసి సెలవు యివ్వవలెను.” అంటె రాజుగారు సెలవిచ్చినారు. “మాటలు యేమంటె ఇక పదివేలు లయమైనా గాని మాకు ఫర్వాలేదు. చలము సాధించడము మాకు సామ్రాజ్యము చేకూరుట” అని రాజుగారు పలికే వరకు వకీలు మనవిచేసుకొనిన సంగతులు. “మాకు గ్రహచారము చాలనందుచేతను రంగారావు మాటలు విన్నాము. కనుక మాకు యింత అనుభవము అయినది. కాబట్టి మాతక్షీరు మాఫుచేసి మమ్మును బాగుచెయ్య వలెను.” అని అనేవరకు ఆ మాటలు రాజుగారు విని “మీర మాకు యెక్కువకట్నము కానికెలు యివ్వ వద్దు. మేము విజయనగరము తర్లివచ్చిన నాటి నుంచీన్ని నేటివరకు అయిన దండుఖర్చులు ముజరా యిప్పిస్తే తాలూకా మీ ఆధీనము చేయుచున్నాము. ఈ సలహా మీకు సమ్మతిలేకపోయెనా మాకు యెంత శక్తి ఉంటే అంత యుద్ధము చేయడమున్నూ మాకు మంచిది.” అని ఉత్తరము చెప్పినారు గనుక తిరుగా వకీలు మనవి చేసుకొన్నది. “మీరు దండు ఖర్చులు ముజరాయివ్వమని సెలవిచ్చినారు. ఈ ప్రకారము యిచ్చేవరకు మాకు సంస్థానముఆశ లేనేలేదు. మా తాలూకా యెంతమాత్రము గనుక మా అహవాల్ తెలిసియుండిన్ని ఈప్రకారము సెలవిస్తే మేము యే లాగున భరించిపోతాము. అదియునుగాక మీరు దం

డెత్తడము మామీద మాత్రమే కాదు. బొబ్బిలివారి మీద ప్రతిసంవత్సరము మీరు దండెత్తుచు నే యున్నారు. మా గ్రహచారదోషమువల్లనూ, బొబ్బిలి వారిమాటలు వినబట్టి యింత రోగము పొసగింది. కాబట్టి ఈ ఖర్చు లివ్వడమునకు మాకు శక్తిలేదు గాన జీతాలు మినహా బత్యాలు మాత్రము యిస్తామని" నిండా మనివి చేసుకొనేవరకు రాజుగారు సమ్మతించి బక్షీలను పిలిపించి లెక్కలు చూపించి అర్థం దాఖలు చేసుకొని కొలు యిప్పించినారు. ముందు జరుగవలసిన సంవత్సరములకు జమాబందీ నిర్ణయించుకొని వారికి సెలవు యిప్పించినారు. తదనంతరము బొబ్బిలి రంగా రావుగారిమీదికి లష్కరు యావత్తు తయారుచేసి దేశస్థులను అందరినీ రమ్మని తలబు వ్రాయిస్తె దేశస్థు లన్నమాటలు "యీతూరి వెలమలు అంతా అభిమానించుకొని యేకస్థులై యున్నారు. మనము వారితో యుద్ధముచేసి జయించలేమని" అన్నారు. అందుకు రాజుగారు బహుకోపము చేస్తె అప్పుడు బుర్రా బుచ్చన్నగారు (దివాను, విజయనగరము) విని శాంతపరిచి చెప్పిన ఆలోచన ఏమంటే యీతూరి మీరు లడాయికి పోవడము మోఖూజచేసి మీకు ప్రతిగా పూసపాటి రామచంద్రరాజుగారిని అంబారీలో కూర్చుండబెట్టి సకల సంతనలతోటి సైన్యము పంపించడము వుత్తమ మని మనవిచేసేవరకు ఆ మాటలకు రాజుగారు సమ్మతించి ఆ ప్రకారముగానే బొబ్బిలి మీదికి పంపించేవరకు అక్కడ రాజా బొబ్బిలి రంగారావుగారి తాలూక సరదారు లందరు అభిమానించుకొని అట్టహాసముతోను మేలైన మన్యదొరలు యుద్ధసన్నద్ధులై వచ్చి మన ప్రాణములు పోతే పీడాపోయెను. నేటిదినము ఏలాగైనా విజయరామరాజును పొడిచి పారవెయ్యవలయును. ఇతని తోటి గాని మన సంస్థాన పీడ వదలదని ఆలోచన చేసి మేలైన సరదార్ల నంతా మొక్కు మొనచేసుకొని వచ్చి రాజుగారి సైన్యముమీదపడి అంబారీచుట్టునున్న ఫౌజను యావత్తు చంపి అంబారీలో వాడు విజయరామ రాజుగా తలచి యీటెలు వేసి గుబ్బ క్రిందికి దింపేవరకు అంతట రామచంద్రరాజుగా నగపడువరకు అంతట వెలమవారు విజయరామరాజు అని యింత బాహాటుపము చేసి హరి వీరులైన సరదారులను గోలుపోయితిమి. అని యింత ప్రయత్నమున్ను నిష్ఫలమై పోయెను. అని దుఃఖించి రామచంద్రరాజు తలకాయ పుత్తెకు పంగనామాలు పెట్టి సాయంకాలమునకు విజయనగరము పంపించేవరకు అప్పుడు ఆయన కుమాళ్లుచూచి బహుదుఃఖపడేవరకు విజయరామరాజుగారు వారికి దుఃఖోపశమనము చేసి, పోయిన వాడే విజయరామరాజు అనిన్నీ ఉన్నవాడే రామచంద్రరాజు అనిన్నీ ఖిలాసాగా యుండుమని తన జాగీరులో రేగులవలస అనేపరగణా జమీదారీ వ్రాయించి యిచ్చి కోటపెట్టించి యిచ్చినారు.


మరియొక స్థలములో ఈయనయొక్క ఆయాసము తీర్చుకొనిన తరువాత పరాసువారి సర్దారుడు బుస్సీ బుస్సే తూర్పుదేశానకు వచ్చియే యే జమిందారులచేత పెష్కష్ తీసుకొంటూ కళింగ సర్కారులోనికి రావలెనని వస్తూఉండగా విజయరామరాజుగారు యీ వర్తమానము విని రాజు చాలా భయపడి విస్తారము ఫౌజతోటి యెదురుగుండా పోవలెనని బొబ్బిలి రంగారావు వారిని తమతో రమ్మన మను వర్తమానము అంపించే వరకూ రంగారావువారికి రాజుతో కలసిపోవడమునకు సరిపడక మీకు మాకు యున్న సంబోధనకు మాకు వర్తమానము పంపించినారు. మీ యింటిమీదికి వచ్చినపుడు మీరు మాయింటిమీదికి వచ్చునపుడు మేము యింతే కాని మీకు మేము మద్దతు రావలసినవారము కాము. మీకు లొంగియున్న వారము కాము. యిదిగాక మీరు శత్రువులుచేత దెబ్బలు తిని నివారించి పోతే నేత్రోత్సవముగా చూడగలవారము అని ఈలాగంటిమాటలుగా తిరిగీ రంగారావురాజుగారికి వర్తమానము పంపించినారు కనుక ఈ మాటలు రాజుకు కర్ణకఠోరమై మీసము దువ్వి ఈ సంవత్సరము యేలాగునైనా రంగారావువారిని సాధించి బొబ్బిలికోట గాడిదల



యస్. వి. రావు, గారెటెపతి, వాదిన్ కన్య, పి. భావ్యంగార్లు, రాజమున్ద్రి.



మదరాసు యం. సి. సి. క్రిక్కెటు కెట్టుమాచి ఆస్ట్రేలియనులు — భారతీయులు అన్ని జట్లులు.




ఉదకమండలము టెన్నిసు టూర్నమెంటు - సింగిల్సు చివరజట్టు




కడప యునైటెడ్ క్లబ్బు టెన్నిస్ టూర్నమెంటు
డబుల్సు : కూర్చున్నవారు విజయమును గాంచినవారు





సీతా ఓపెన్ చాంపియన్‌షిప్ గేమ్సు, పాలకొల్లు



హిందూసమాజము టెన్నిసు పోటీ పందెములు గెలిచినవారు, ఓడినవారు.




మదరాసు మార్కర్సు టెన్నిస్ టూర్నమెంటు ఫైనల్సు
గెలిచినవారు - పాలయముగారు
ఓడినవారు - తులసింగముగారు.



కడప యూనైటెడ్ క్లబ్ టెనిస్ టూర్నమెంటు
సింగిల్సులో గెలిచినవారు, ఓడిపోయినవారు.



హిందూసమాజము బి. డెలామొంటీకన్య
లేడీ సింగిల్సులో గెలిచిన యువతి.



ప్రెసిడెన్సీకాలేజి సింగిల్సు చివర టూర్నమెంటు
పోటీదారులు శివస్వామి రామరావుగారులు



యునైటెడు క్లబ్ టెన్నిస్ టూర్నమెంటు. జూనియర్
సింగిల్సులో జయముగాంచిన యల్. తివి, పరాజయమును
పొందిన పి. వి. రామచంద్రముగారులు.



కీ. శే. బి. కే. నాయుడు, బి. ఏ. ఆటకాడు



స్టాన్లీ కప్పు టెన్నిస్ టూర్నమెంటులో గెలుపునంది
కప్పునుబడసిన కే. యస్. శాస్త్రి, ఓడిపోయిన వర్ఘీసుగార్లు

చేత దున్నించకపోతే నా పేరు విజయరామరా
కాదని ప్రతిజ్ఞ చేసి సంతసతో కూడా ము
మహేంద్రము దగ్గర దిగియుండగా పో
కొన్నారు గనుక ముకేబుసి
మర్యాదలు చేసినారు. ఆ తర
యిచ్చినారు. గనుక ప్రాణీవ
ఉండేటప్పుడు బొబ్బిలి మాట
వారి దుబాష్ లక్ష్మన్నకు లక
యిచ్చి తమ మాటలు యా
పరచి తన మాట కరారుగా
కాని అక్కడనుంచి
బొబ్బిలివిగాదికి తె
పోయించినాడు. అ
వారు లేచిమాచేవర
గులు ఎవళ్ళై చేలకు
కొన్న మాటలు ఈ
వారిని కూడా కలుస
కాలము కాదని అ
తమ తాలూ
గనుక అక్కడ
గణము లేకపో
బూసాబూసీ

అనేటటువంటి బ్రాహ్మణస్త్రీ వుండగా ఆచిన్న బాలుని ఆమెవొళ్లో వేసి యీశిశువును బ్రతికించమని చెప్పి తానున్ను చిచ్చు పెట్టుకొన్నది. అంతట రంగారాయని గారు మొదలైనవారు స్త్రీలు హతమైన వర్తమానము విని సర్వసంగపరిత్యాగము చేసుకొని వెలమదొరలు యావత్తు వీరశౌర్యము ధరియించి తమతమ ఆయుధం బులు పైకొని లష్కరుమీదికిపోయి చేతులుపొక్కులు పొక్కిందాక శత్రువులను పొడిచి రంగారాయనివారు అయిదువేల సైన్యముతోటి ఎనభైవేల ఫౌజుమీద పడి చిత్రకౌశలముచేతను రామరావణయుద్ధానికి సరిగా యుద్ధముచేసి యిరువైవేలకు శత్రుసైన్యము లయముచేసి నారు. పయినవ్రాసిన చిన్నవాణ్ని తీసికొని బ్రాహ్మణ స్త్రీ పోతూవుండగా మార్గములో ఫిరాదాకీల దగ్గర అటకాయించి శిపాయిలు యీచిన్నవాడు యెవరు అని అడిగి పోనీయకపొయ్యేవరకు అంతట ఆమె తనకొమా రుడు అనేవరకు యెంగిలి తినమన్నందున ఆచిన్నవాని చొంగ నాలికను రాసుకొని ప్రాణసంరక్షణ చాయడము యెక్కువధర్మమని విచారించి ఈప్రకారము చేసినందున పారావాండ్లు ఆమెకొమారుడని నిశ్చయించి విడిచిపెట్టి నారు. గనుక రాతోరాతున నడచి ప్రాణాలు తప్పించు కొని బయటవచ్చినది. ఈచిన్నవాడు శానాదినములు బ్రతికినాడు. బాల్యమందు అయిదేసంవత్సరములువాడై ముప్పైఅయిదు సంవత్సరములు పర్యంతరమును పెద్ద విజయ రా మ రా జు ఆ న ం ద రా జ గా రు గతిం చినవెనుక విజయరామరాజుగారి అమలులో వీరి అన్న గారైన శీతారామరాజుగారు ఖయిదులో ఉండినాడు గనుక పద్మనాభముదగ్గర కుంఫిణీవారి లడాయిలో పోయినరాజు బహు ఆర్ద్రహృదయుడు గనుక రంగా రావు కొమారుడైన వెంకటరంగారావుయందు దయ వచ్చి ఖయిదులోనుంచి సంకెళ్లు తీసివేయించి తమ సము ఖానకు పిలుపించి బహుమానపూర్వకముగా పూర్వము వారితాలూకాలో రాజాంపరగణాకు మాత్రము జమీం దారి వ్రాయించియివ్వవలెనని ప్రయత్నముచేస్తే శీతా రామరాజుగారికి సమాధానము కానందున ఈ బొబ్బిలి స్థలం సాధించడానికి మనపెద్దలు విస్తారము అర్థవ్యయము చేసి లెక్కలేనిఫౌజుబందీ హతముచేసుకొని అనేకవ సల సాధించలేక బహు ప్రయాసపడి దైవవశాత్తు సాధించినారు. కాబట్టి ఈఆలోచన సర్వదేవా చేయ వద్దు అని బోధపరచి తాలూక యివ్వకుండ చేసినారు గనుక అంతట అన్నగారిమాటలు అతిక్రమించజాల ఖయిదుమాత్రము వదలించి విజయనగరములో సంతపేట డాబాలో ఉంచి వివాహముచేస్తానని చెప్పితే ఆమాట వెంకటరంగారావుకు సమ్మతిగాక నాకు వివాహము అక్కరలేదు. మాకు సమ్మతిఅయి శెలవిస్తే మా యింటి దాశీవానికూతురు ఉన్నది. దానిని పిలుపించుకొంటాను అని అన్నందున ఆప్రకారమే చేసుకొమ్మన్నారు గనుక ఆదాసీకొమార్తెను పిలిపించుకొని దానితో సంయోగ ముగా యుండి మరికొన్నిదినములకు రహస్యకృతముగా తాను యున్నట్లుగాయుండి లంబుసానినిమాత్రము నివాస స్థలమందు ఉంచి తాను పరారియైనాడు. అంతట దాసీ దిన్ని పదిదినములు ఉండి పరారిఅయిపోయి ఆవెలమ కొమారుణ్ని కలుసుకొనేవరకు దాన్ని వెంటనే తీసికొని హైదరాబాదుకు వెళ్లిపోయినారు. తదనంతరము రాజు గారి మనుష్యులకు తెలిసి వీరు ఉన్నస్థలములో చూచి లేకపోయినందున విజయరామరాజుగారికి మనవిచేస్తే మేము నాడే శెలవు యిచ్చినాము, పోనియ్యమన్నారు ఆదినము శీతారామరాజుగారు శత్రుశేషము బ్రతికి తప్పించుకుపోయెనని చాలా విచారపడుతున్నారు. ఆ మీదట వెంకటరంగారావు హైదరాబాదు పోయి నిజాంవారిదర్శనము చేసుకొని తమ హాకీకత్ యావత్తు తెలుపుడుచేసుకొని తిరిగీ తమ జమీందారీ తాలూ కాకు కుంఫిణీవారి దగ్గరికి పరవాణా తెచ్చుకొనేవరకు యింతలో పూసపాటివారి పనులు సీరసములో వచ్చెగ నుక తమ తాలూకా యావత్తు కుంఫిణీవారు దయచేసి నందున నాలుగు సంవత్సరములు వ్యవహారము చేసు కొని తిరిగీ సంస్థానం ఉన్నదనుపించి కాలప్రమాణ

మైనందున పరలోకగతుడైనాడు. యీప్రకారము పరా
క్రమశాలులైన రావు రంగారావు వెంగళరావు మన్న
గారలు తమ అయిదువేల సైన్యముతోటి యిరు
వేలకు శత్రుసైన్యము హతముచేసి రణభూమియం
వారిని స్వర్గపదాన్వేషం చేసినమీదట పెద్దవిజయ
మరాజుగారు యావత్తు శత్రువులు హరించిపోయిరిక
మని సంతోషముచేతను లడాయి తీరిన మూడు దిన
లకు బొబ్బిలికోటలో డేరా వేయించుకొని సుఖము
ముండగా రంగారాయుని బావమరిది మల్లమ్మగా
కేవలము సహోదరుడైన తాండ్ర పాపయ్యగారు రా
పుకోటలో ఉండి యుద్ధ ప్రశంస విన్నవాడు కాడు.
తరువాతను తమ బంధు జనులను యావత్తు విజయ
మరాజు చంపించి కోటలో టాణ్యము వేసుకొని ఉన
దని విని రోషశోక దందహ్యమాన మానసుండై కో
సేపు విచారించి రాజవధార్థమై రాజాపు కోట బయ
లేక యుక్తినలన చంపవలెనని వచ్చేటప్పుడు ఆన
రాజుగారివద్దనుంచి వచ్చినట్టుగా తెల్లకాగితాలు
రాలు మడిచి పైని విజయరామరాజుగారి బిరుదావళి వ్రా
ఉత్తరాలు చేత తీసికొని [illegible]

మాత్రము వచ్చేవరకు అక్రతోటి ఈపాపయ్యను వొంగతీసి కంఠంక్రిందికి దిగింది. రాజు బహు ఒడ్డు పొడుగు అయిన మనిషిన్ని బహు బలవంతుడున్నూ కనుక వంగినపాటున తాండ్ర పాపయ్య బాకు తీసికొని కడుపు చీరినాడుకనుక ఈతీరున యిద్దరున్నూ హతమైనారు. తదనంతరము రాణువవారు అంతా వచ్చి చూస్తూయుండగా, పాపయ్యతో కూడా వచ్చిన సేవకుడు పులి పులి అంటూ బొబ్బిలివారి పులి అంటూ రభసం చేస్తూఉండగా దగ్గిర ఉన్నవారు కమ్ముకొని ఈ సేవకుని నరికి పారవైచినారు. వీడు ఒకడున్నూ ఇద్దరిని చేసినాడు. ఆమీదట మరినాలుగు ఘడియలకు మూసెబుసీవారికి రాజు గతమైన వర్తమానము తెలిసినందున భయపడి ఈస్థలములో ఇటువంటి శూరులు యెంతమంది యున్నారో యికను యిక్కడ ఉండరాదని తత్క్షణము అక్కడనుంచి లేచి ఇవతల నాలుగు క్రోసులు దూరము వచ్చిరి."

హృదయ మిచ్చి తీసుకోవడం మాత్రం స్త్రీజాతి సహించదు



"ఇప్పుడు నన్ను చూసి పరిహసించేవాళ్లేగాని జాలిపడేవారు లే రన్న సంగతి నాకు తెలుసును. గట్టిగా పదిసంవత్సరాలయింది (ప్రజ లో 'దయ' అనే పదార్థాన్ని చూసి. జాలి, దయ, సాను భూతిఅనేవి ఈయుగధర్మంలో ఉండవ్వకాబోలు!"

"ఒకరు నాయందు దయచూపలేదనీ, నన్ను గౌరవించలేదనీ నాకు విచారంలేదు. మొదటినుంచీ ఒకరిని లక్ష్యపెట్టని జీవనమే నాది. కాని మానవుల్లో సంఘజీవనపువాంఛ యుగయుగాలనించీ ల్యగతమైపోయి ఉండాలి.

"లేకపోతే ఈ ప్రపంచకంతో ఉండేసంబంధాలన్నీ తెగిపోయి వపుడు నేను ఏ అడివిలోకోపోయి ఎందుకు నివసించకూడదు? ఈ నిండుప్రాణాన్ని—ఇంకా జీవించి సౌఖ్యపడాలనే ఆశలచే ఉద్రిక్తమైన నవయౌవనపు రక్తంతో తొణికిసలాడుతూ ఉన్న ఈ నిండు ప్రాణాన్ని ఇల్లా ఆకస్మికంగా నశింపుచెయ్యాలనే తొందర నా కెందుకు?

ప్రపంచకంలో కష్టాలు భరించరానివైపోయినపుడూ, ఐహికం మీద విరక్తి జనించినపుడూ అరణ్యాల్లోకి పోయి తపశ్చర్య నవలం బించడమనేది పూర్వపుయుగాల కథలుగాని ఈనాటివాళ్ల కది సాధ్య మౌతుందని తోచదు. ఎక్కడికెళ్లినా ఈ విచారం నన్ను దహిం చేస్తుందిగాని నిలవనియ్యదు. దయారహితమైన సంఘంలో ఉండడం దుర్భరమైపోయినపుడు మరణమే సుఖంగాని ఎక్కడో దూరంగా ఒంటిజీవనం గడపడం నా తత్వానికి బొత్తిగా సరిపడదు,

నాకు బాగా జ్ఞానం వచ్చినతరవాత నామనస్సంతా ఒక్క వ్యక్తికే సమర్పించేశాను. నాహృదయంలో పిసరేనా తావులేకుండా పరిపూర్ణమైన ప్రేమతో నింపేశా డతనుకూడా. ఆ ప్రేమకి నాహృదయ వైశాల్యం చాలకపోవడంచేత ఒక్కొక్కప్పుడు ఉక్కిరిబిక్కిరై పోయేదాన్ని.

ఇప్పుడు ఈ హృదయం హఠాత్తుగా శూన్యమైపోయింది. తుపానుచేత సముద్రము మహోత్సాహంతో పొంగి, అల్లకల్లోలంగా ఉన్నప్పుడు ఆకస్మికంగా వాతావరణం ఒక్కనిముషంలో ప్రశాంతమైపోయిం దనుకోండి. ఆసముద్రం వెంటనే శాంతపడి మామూలు స్థితిలోకి వస్తుందా? దాని ఉరవడి అంతా ఒక్కవేపుకి తిరిగి ఏదేశాన్నో తుడిచెయ్యకమానదు.

ఇంతవరకూ అన్నిదిక్కులనుంచీ నాలో ప్రవేశించే దివ్యజ్యోతి ప్రసారములు ఒక్కసారిగా నిలిచిపోయాయి. విద్యుద్దీపాలన్నీ టప్ మని ఆరిపోతే భయంకరగాఢాంధకారం ప్రవేశించి దృశ్యపదార్థాల నన్నిటినీ గభీమని మింగేసినట్లయింది నా హృదయస్థితికూడా.

అది విశ్వాసరాహిత్యమే కావచ్చును, ఆముష్మికచింతనమే కావచ్చును, మాతృభక్తియే కావచ్చును. ఏదైనా ఫలితంమాత్రం ఒక్కటే. ఎంత ప్రబలకారణమైనా హృదయమిచ్చి తీసుకోవడం మాత్రం స్త్రీజాతికి సహించరానిది. తన స్వేచ్ఛాసామ్రాజ్యంలో ఇంకొకర్తె అడుగుపెట్టడానికి ఒప్పుకోదు స్త్రీస్వభావం.

అతనికీ మాకూ ఏదో దూరపుబంధుత్వం కూడా ఉన్నాది మానాన్నగారితరపున. స్కూలుఫైనలు ప్యాసైనతరవాత అతన్ని మానాన్నగారికి అప్పజెప్పారు వాళ్ల తండ్రిగారు. మాకు విజయనగరంలో విశాలమైనయిల్లున్నాది. మాయింట్లోఉండి కాలేజీలో చదువుకుంటూ ఉండేవాడు కృష్ణారావు. భోజనంమాత్రం హోటల్లోనే.

కృష్ణారావుమనస్సు బహుమెత్తనిది. మాయింట్లో ఉన్న నాలుగైదు సంవత్సరాల్లోనూ అందరికీ తలలో నాలుకవలె సంచరించాడు. మాతమ్ముళ్లు చిన్నవాళ్లవడంచేత మావాళ్లతన్ని పెద్దకుమారుడిలాగ చూసుకునేవారు.

అతను మాయింట్లో ప్రవేశించేసరికి నాకు పదిహేను సంవత్సరాలుంటాయి. ఆ సంవత్సరమే మూడవఫారం ప్యాసయాను. మాబస్తీలో అంతవరకే చదువు ఉండడంచేత నే నక్కడితో చదువు మానివేయవలసివచ్చింది.

మిగిలినవాట్లో ఎలాగున్నా మాతల్లిదండ్రులకి రెండువిషయాల్లో నేను కృతజ్ఞురాలనై ఉండాలి.

నాన్నగారు ఆంగ్లేయవిద్యాధికులై ప్లీడరుగా ఉన్నప్పటికీ మాది శుద్ధ చాదస్తం ఓడే వైదికులయిల్లు. ఆచారాలన్నీ కుప్పపడి పోయిన పాతతుక్కులు. మాయింట్లో ముదివాళ్ల పటాలం లావు. ఏ కొత్తపద్ధతి ఇంట్లో ప్రవేశపెట్టబోయినా కచేరీసావిడి దాటి లోపలికి రానిచ్చేవారు కారు. ఇంటలోపలిభాగమంతా చాదస్తం నిక్షిం[illegible]కున్న దుర్భేద్యమైన కోట.

ముసలాళ్ల పట్టుదల ఎక్కువగా ఉన్నా, నాతలవెంట్రుకలు తీయించడానికి నాన్నగారు ఒప్పుకోలేదు. ఒక్క బొట్టుతప్ప పుణ్యస్త్రీ పిల్లలకుండే సర్వస్వాతంత్రాలు నేను అనుభవించాను. చీరలు, రైకలు, నగలు అన్నీ నాఇష్టంవచ్చినవాటిని నాన్నగారు కొనేవారు. తొలికాపు ఆడబిడ్డను కదా అని ఆయనకి గారాబం లావు.

నాలుగోతరగతి పూర్తికాగానే చదువు మానిపించమని మా నాయనమ్మ పోరుపెట్టింది. "కాస్త జ్ఞానంవచ్చే అవకాశమేనా కలగ చెయ్యాలా వద్దా" అంటూ నాన్నగారు వాళ్లమాట వినక ఇంటి వరకూ నాచదువు సాగేటట్లు చేశారు. కన్నకుమార్తె[illegible], భర్తకి వ్యతిరేకించలేకనూ మా అమ్మ ఈ రెండువిషయాల్లోనూ ఆయనకి అడ్డుతగలలేదు.

నాకు పదకొండోయేడు నడుస్తూంది నాభర్త పోయేసరికి. పెళ్లి అయినతరవాత రెండుమూడుసార్లు వారు పండుగలకనీ, పబ్బాలకనీ మాయింటికి రావడం ఎరుగుదును. నా చదువుగొడవ యేమిటో, ఆటలగొడవ యేమిటో అంతేగాని భర్తవచ్చినందుకు వేరేవిశేషభావాలేమీ నాలో అప్పుడు కలిగాయని చెప్పలేను.

కొన్నాళ్లకి వారు చనిపోయారని వార్తరావడం, ఆచారం పేర తరవాతజరిగే ఘోరకృత్యాలు కొన్నీ ఇప్పటికీ నాకళ్లకి కట్టినట్లుగా నామనసులో ఉండిపోయాయి. అవి తలుచుకున్నప్పుడల్లా నాశరీరం కంపించిపోయి, అసహ్యమూ, భయమూ తలమునకలై పోతాయి. లేనివిచారం ప్రదర్శించమని నిర్బంధించారుకూడాను నన్ను మావాళ్లప్పుడు. నాలుగైదునెలలదాకా ఇంట్లో ఖైదు.

ఆపైని నన్ను మావాళ్లు అంతగా బాధించలేదు. నేను వ్యక్తురాల నైనరోజున మా అమ్మావాళ్లూ కొంత దుఃఖించారు. అప్పటికి మాత్రం వాళ్లెందు కేడుస్తున్నారో కా[illegible]గ్రహించగలస్థితిలోకి వచ్చింది నామనస్సు. అది నాకు పదమూడోయేడు దాటేసమయము. కాని భావిజీవితంలో ఉండే బ్రహ్మాండమైన శూన్యత్వము నాకు బోధపడలేది కాను.

కృష్ణారావు మాయింటికి వచ్చేసరికి నేను చదువురూ చేసి అప్పుడే మా మమూనము లైపోయింది. ఒకి మానివతరువాత సాధారణంగా ఇంట్లో ఏమీతోచేదికాదు నాకు. కలచెడ్డ ఆడవాళ్లు చాలా ఉండడంచేత ఇంట్లో పనిపాటలతోలికి నేను పోవలసిరం ఉండేదికాదు భారతి మొదలైన పత్రికలతో కొంతకాలక్షేప ము చేసేది.

నెలకొకసారి వచ్చే ఈ పత్రికలు నా కెక్కడిమాట? రోజుకి అయిదారుగంటలు విసుగులేకుండా చదవగల ఓపికఉంది నాకు. ఆకర్షణీయమైన కథావస్తువు ఉండాలికాని భోజనం, నిద్రా లేకుండా దినాలనిపిస్తుంది. పాత్రలతోపాటు సంతోషించి, దుఃఖించి, విశ్వ మైపోయి భావవిభంలో తాదాత్మ్యం చెందడం నాకు చాలా యిష్ట మైన పని

చిన్నప్పటినుంచీ భావోద్రేకంగల స్వభావమే నాది. విచారం వచ్చినా పట్టలేదు. సంతోషంవచ్చినా పట్టలేదు. ఏదేనా విషా దాంతమైన కథ చదివానో ఆరాత్రి మరి నాకు నిద్రఉండదు. ఆయా సంఘటనలను తలపోసుకుంటూ విచారిస్తునంతో తెల్లారిపోతుంది.

ఊళ్లో 'సరస్వతీ గ్రంథాలయానికి నాన్నగారు మెంబరు. సంస్థాపకులు కోరినందుకు గౌరవార్థం మెంబరుగా చేరారేకాని ఆలై బ్రరీని ఉపయోగించుకోడానికి వారికి తీరుబాటెక్కడిదీ? ఇప్పటికి వచ్చింది తగిన సమయం అనుకున్నాను. ఏవయినా పుస్తకాలు తెప్పించమని నాన్నగారితో చెప్పాను.

'చదువుకొందుకు కొన్ని పుస్తకాలు పంపించవలెను' అని ఒక చీటీమీద రాసి, సంతకం చేసి నాచేతికిచ్చి మా నాన్నగారు 'ఈచీటీ అప్పలస్వామి కిచ్చి లైబ్రరీకి వెళ్లమను. పుస్తకాలు తెస్తాడు' అన్నారు.

అప్పలస్వామి తెచ్చినపుస్తకా లివి: "సంగీత హరిశ్చంద్రనాట కము, సీతారామాంజనేయసంవాదము, హిందూదేశ ఆర్థికచరిత్ర, వ్యాసుని భారతరచనా సంవిధానము, హంసవింశతి పద్యకావ్యము"

ఇందులో నాకు నచ్చినపుస్తకం ఒకటీ లేకపోయింది. పద్య కావ్యాలన్నా, అందులో శ్లేషార్థాలతో నిండే ప్రబంధాలన్నా నాకు తలనొప్పి. ఈసంగతి నాన్నగారితో చెప్పి "లైబ్రరీలో ఉండే పుస్త కాలజాబితా తెప్పించండి" అన్నాను.

'పుస్తకాల జాబితా తెప్పించడం, మళ్లీ పంపుతూఉండడం ఈ గొడవఇతా దేనికు? నా మెంబరుషిప్పు (Membership) కృష్ణా రావుపేర ట్రాన్స్ఫరు చేయిస్తాను. కాలేజీ కెళ్లేదారిలోనే లైబ్రరీ ఉందిగనుక ఆతనే మంచిపుస్తకాలను ఎంచి తేవచ్చును.'

అది మొదలు అతనే తెస్తూఉండేవాడు పుస్తకాలు. తెలుగు లో మంచి అభిరుచి ఉంది అతనికి. అప్పుడప్పుడు పత్రికలకి కథలూ పద్యాలూకూడా రాసేవాడు. పాతచుక్కలు మానేసి, ఆధునికపద్ధ తులమీద రాసిన పుస్తకాలను ఎంచి తెచ్చేవాడు. అందుచేత అవి నాకు నచ్చేవి.

ఒక్కొక్క పుస్తకం ఎంతో జ్ఞానదాయకంగా ఉండేది. రాజ కీయాలు, సాంఘిక దురాచారాలు, పుణ్యము పేరిట చేసే పాపాలు కొన్ని పుస్తకాల్లో హృదయంలో శాశ్వతముద్రితము లైపోయేటట్లు వర్ణింపబడేవి. అవి చదవడంవల్లనే ప్రపంచకంలో మంచీ, చెడ్డా న్యాయాన్యాయ విచక్షణా, స్వతంత్రాలోచనాశక్తీ నాలో కలి గాయని నాదృఢనిశ్చయము. ముఖ్యంగా సాంఘికనవలలూ, కల్పనలే నన్ను ఎక్కువగా ఆకర్షించేవి.

అలాంటి పుస్తకాలను ఏర్చితీసుకొచ్చి, నాకు జ్ఞానప్రదాన ముచేసిన కృష్ణారావు యెడల కృతజ్ఞతాభావములు నాలో కలగడం లో ఆశ్చర్యం ఏమున్నాదీ?

౨

ఏదేనా ఒక సాంఘికసమస్యను తీసుకొని దాన్ని పరిష్క రించడంవిషయములో ఒక్కొక్క గ్రంథకర్తకీ నానా తగాయిదా వచ్చేది. రాత్రి భోజన మవనిచ్చి కథకులకీ, నాకూగల భేదాభిప్రాయా లను గురించి మానాన్నగారితో చర్చించేదాన్ని. సెలవురోజు లయితే కృష్ణారావుకూడా మా చర్చలలో పాల్గొనేవాడు.

ఏచర్చ వచ్చినా సరే నాన్నగారు లాయరుదృష్టితోనే వాదించేవారు.

ఒకస్త్రీ ఉందనుకొండి. ఆస్త్రీని ఒకజడపదార్థంగా చూసే వారు. ఇష్టం లేకపోయినాసరే, దుర్మార్గుడైనా సరే ఆమె వివాహ మాడిన భర్తవాడు అని ఆయన. ప్రేమా, మనస్సూ అనే వాటితో ఆయనవ్యాఖ్యానశాస్త్రానికి అవసరం లేదు.

ఈచర్చలలో నా అభిప్రాయాలూ, కృష్ణారావుఅభిప్రా యాలూ సాధారణంగా సరిపోతూఉండేవి. సమవయస్కులగు వారికి ఒండొరులయందు సహజంగా ఉండే ఒకవిధమైన సానుభూతి యొక్క ఫలితమనుకుంటాను ఇది. నాన్నగారు 'మితాక్షర'లో ఉన్నాడన్నాడనీ, 'మనుస్మృతి' అల్లా చెబుతుందనీ, 'పరాశరుడు' అంగీ కరించడనీ, 'కైలా మెడ్రాసు' ఖండిస్తూందనీ లాయరుపని చేసేవారు. కాని మేము వదలం. ఆయన ఒక్కరు. చివరకి మా వాదనకే ఒప్పించే వాళ్లం ఆయన్నికూడా.

కొన్నాళ్ళతరువాత చాలారోజులవరకూ కృష్ణారావు నాతో మాట్లాడ్డానికి సందేహిస్తూ జంకుతూ ఉండేవాడు. ఏదేనా అవసరం

వచ్చినప్పుడేనా ముఖాముఖంగా అడగడంగాని, ఎవరిచేతనయినా అడి గించడంగాని చేసేవాడు.

మొదటినుంచీ ఖండితమైన జన్మ నాది. జంకూ, అధైర్యమూ, దాపరికమూ నాకు పనికిరావు. అందుచేత నేనుమాత్రం "ఈ వేళ పుస్తకాలు తెచ్చిపెట్టండి, బజారునుంచి ఈ వస్తువుకావాలి" అని స్పష్టంగా అతనితో చెప్పేదాన్ని. అతను తీసుకొచ్చిన వస్తువు నాకు నచ్చకపోతే నాలుగుసార్లైనా బజారుకి తిరిగేవాడుకాని నా కేలాటిది కావాలో అడిగి వివరాలు తెలుసుకోడానికేనా అతనికి మొగ మాటమే.

అతని సాధుస్వభావమూ, మెత్తదనమూ నాకు చికాకు కలి గించేవి ఒక్కొక్కప్పుడు. ఎందులోనూ కాఠిన్యం పహించని స్త్రీహృద యానికి పురుషుడిలో కాస్తంత కరుకుదనం ఉంటేనేగాని నచ్చదు కాబోలు!

క్రమేణా మాచర్యలవల్లనూ, అలవాటుచేతనూ కొంత భయం తగ్గి ఎదురుగా నిలబడి నేనడిగినదానికి కాస్త జవాబు చెప్పగల ధైర్యం చేర్చుకున్నాడు కృష్ణారావు. అతని మితభాషిత్వమూ, మొగమాటమూ కొన్ని సందర్భాలలో చికాకుకలిగించినా మొత్తంమీద నా కతని యెడల ఉండే గౌరవభావాన్ని వృద్ధిచేశాయనే చెప్పాలి.

ఏతత్ఫలితంగా అతనిగదినీ, పరుపునీ, లాంతర్లనీ శుభ్రపరిచిందో లేదో దాసీదాన్ని శ్రద్ధగా కనుక్కోవడం, ఇంట్లోచేసిన ఫలహారా లను అతనికి అందే యేర్పాటు చెయ్యడం, పండుగపర్వాలలో అతన్ని మాయింటికి భోజనానికి పిలిపించడం ఏమరకుండా చేసేదాన్ని నేను. ఇందులో కేవలం నావిధిని నిర్వహిస్తున్నాననే నానమ్మకం. ఏసహాయమూ మావల్ల లేనప్పుడు అతనికి మాయింట్లో ఉన్నందుకు సౌఖ్యమేమిటి?

*   *   *   *

రోజులు గడిచిపోతాయి. కృష్ణారావు బి. ఏ. చదువుతు న్నాడు. అప్పటికి నాకు పదహారోయేడు దాటిపోయింది. దినములు సాధారణంగా సుకరంగానే జరిగిపోయేవి.

కాని ఒక్కొక్కప్పుడు రాత్రివేళ పక్కమీద పడుకున్న చాలాసేపటికిగాని నిద్రపట్టేదికాదు. నిద్రవచ్చేదాకా చదువుకుందా మంటే మనసు వెళ్లేదికాదు. పేజీలకి పేజీలు నూరుకు తాగేసేదానికి ఒక్కపంక్తికూడా అర్థమవందే! ఇంట్లో అంతా గాఢనిద్రలో ఉండే వారు.

మేడమీద ఉండేది నాగది. తలుపుతెరుచుకొని నాగదికి ఆను కొనిఉన్న డాబామీదికి వెళ్లేదాన్ని వేడెక్కిపోయిన తలకి కొంచెం చల్లగాలి తగిలిద్దామని అలాంటిరోజుల్లో.

నేను నిలబడ్డ డాబాకిందనే ఉండేది కృష్ణారావుగది. "అతనిప్పుడేంచేస్తున్నాడో" అని నాతలపులు అప్రయత్నంగా అనుకునేవి. దానితో అతనినమ్రస్వభావమూ, వినువుదలపుట్టించినా గౌరవనీయమైన మొగమాటం, చెప్పినట్లు వినే మెత్తదనం, నాకోసమని అతడు పుస్తకాలూ, బజారువస్తువులూ తేవడం, అన్నీ ఒక్కసారిగా నామనసులో పరుగెత్తి 'ఎంతమంచివాడు కృష్ణారావు! బంగారంలాంటి మనిషి!' అనిపించేవి నాచేత. నిద్రపట్టకపోయిన చీదరచేతనూ, తోచకనూ నిట్టూర్పులు అవిరళంగా వచ్చేవి.



"సంజ్ఞ చేసి పిలుద్దామని గంటలకొద్దీ కనిపెట్టుకొని చూసే దాన్ని."

ఒక్కొక్కనాడు అంతటా నిశ్శబ్దము - భరించరాని నిశ్శబ్దము. నిద్రరాక గదిలోకి పోదామని మనస్సు ఒప్పేదికాదు. వాకిటి మీద నిల్చొని నిద్రాధీనమైనట్టున్న ప్రకృతిని చూసేదాన్ని. మా దొడ్డి విశాలమై అనేక ఫలవృక్షాలతోనూ పూలజాతులతోనూ నిండిఉండేది.

ఆరోజుల నాటికే నా స్మృతిపథాన్ని విడిపోవు. అవి తలుచుకున్నప్పుడు నాశరీరం రోమాంచితమైపోతూఉంటుంది. సంతోషమూ, విచారమూ ముప్పిరిగొంటూ ఉంటాయి నాహృదయంలో.

వెన్నెలవేళలో మా దొడ్లో ఉన్న కొబ్బరిఆకులు మెరిసిపోయేవి. వెన్నెలకన్నెలు విలాసార్థం వచ్చి ఆకొబ్బరిచెట్లపై నృత్యం చేస్తున్నట్లు ప్రశాంత మనోహరమై ఉండేవి అనిగనిగలు. మిగిలిన చెట్లన్నీ నిశ్చలంగా ఉన్న నిశ్శబ్దంలో పిల్లగాలులకి కొబ్బరి ఆకులు ఒకవిధమైనగానం చేస్తుకుంటూ ఉంటాయి. అవ్యక్త మధురమైన ఆదివ్యగానము వినేసరికి నాహృదయం ఒక్కసారిగా వికసించి పట్లయిపోయేది. అట్లాంటి సమయాల్లో నా ఆనందాన్ని వివరించడానికి తగిన పదజాలము లేదు నాకు.

'ఈ ప్రకృతిసౌందర్యము నాకు సమకూర్చే సంతోషాన్ని చెప్పుకొని ఆనందించడానికి ఎవరైనాఉంటే ఎంతబాగుండును!' అని కోరేది నామనస్సు.

మా అమ్మతో చెబితే నన్ను పిచ్చిదానికింద భావించి పసుకొంటుందని నాకు తెలుసు. నాన్నగారైతే 'లా'లో ఇలాంటివి లేవంటారు. అదిగాక వయస్సులో ఉండే తారతమ్యాన్ని బట్టికూడా నాన్నగారికీ నాకూ ఒకవస్తువుయందు సమానమైన సానుభూతి ఉండదు.

పాపం! కృష్ణారావు ఒక్కసారి ఇక్కడికి రావడానికి వీలుంటే ఎంతబాగుండును! అతడైతే నామాటకి ఎప్పుడూ తప్పకుండా, దేన్ని చూడమంటే దాన్ని చూసి ఆనందిస్తాడు. రసాస్వాదనశక్తి ఆ మెత్తని హృదయంలో ఘనీభవించిఉంది. ఒకసారి అతన్ని 'పైకివచ్చి ఈ ప్రకృతివైభవాన్ని చూసిపొమ్మంటాను' అనుకునేదాన్ని. కాని పిలుపు నాలుకచివరకు వచ్చి ఆగిపోయేవి.

నిద్రలేచి ఏకారణంచేతనైనా అతను దొడ్లోకి వస్తాడేమో పోనీ చేతితో సంజ్ఞచేసి పిలుద్దామని గంటలకొద్దీ కనిపెట్టుకుని చూసేదాన్ని. కాని అతడెన్నడూ అల్లారాలేదు. వస్తే చెయ్యికూడా పిలవడానికి నిరాకరించేదేమో తెలియదు. అప్పట్లో అంతకంటె ముందుకి అడుగు పెట్టలేకపోయాను పసితనమైన పిచ్చిచేత.

అదిమొదలు నాజీవితంలో ఒక బ్రహ్మాండమైన శూన్యభావం ప్రవేశించింది. ఏవేపు చూసినా ఆశూన్యత్వమే ప్రత్యక్షమయేది. పగటివేళ పనిపాటల్లోనూ, చదువులోనూ కాలం ఓమోస్తరుగా గడిచేది కాని, రాత్రి పడడంతోటే భరించరాని ఒంటరితనం నన్ను ఆవహించేది.

పుస్తకం తియ్యడానికైనా ఎందుకైనా కృష్ణారావు ఇప్పుడిప్పుడు కాస్తమేక యొక్క నాగదిలోకి వచ్చి పోతూ ఉండేవాడు. రాత్రి అవడంతోటే అతనుకూడా నన్ను శూన్యత్వానికి అప్పచెప్పేవాడు దయలేకుండాను! 'పగలు చూపించే స్నేహభావమూ, మెత్తదనమూ అంతా దొంగవేషాలు. నే నేమైపోయినా సరే తొంగిచూడడు రాత్రివేళ అతను' అని కొంచెం ఉడుకుమోతుతనంతో బాధపడేదాన్ని.

ఒకమారూ అతనితో చెప్పనికే ఎల్లా బాగల దత అన్న జ్ఞానం లేదు అప్పుడు నాకు. 'నామనసులోని సంక్షోభం తెలుసుకొని ఎందుకు ప్రవర్తించకూడదూ అతను? నేనేం తప్పుపనిచెయ్యమనలేదు కదా! కాస్త నిద్రపట్టేదాకా కాలక్షేపార్థం ఉండి తరువాత వెళ్లిపోకూడదేమి?' అని నా వాదన.

ఇలాగ కొన్నాళ్లు బాధపడ్డతరువాత నాకు జ్వరంవచ్చింది. రెండురోజులకే నేను ఎంతో నీరసపడిపోయాను. ఎప్పుడూ ఎవరో ఒకరు దగ్గర కూచోవాలని ఉండేది. ఇంట్లో ఆడవాళ్లు కూడుంటే నాకు హితవుగా ఉండేది గాదు. వాళ్ళకీ నాకూ ఎప్పుడూ మనసులు కలియలేదు. పక్కపాపిడి తీసుకుంటున్నాననీ, పాపిటచేతుల రైకలు తొడుక్కుంటున్నాననీ, ఎప్పుడూ పత్రికలూ నవలలతోటే కూచుంటాననీ, పురాణాలు ముట్టుకోననీ, నే నేపనిచేసినా మాయింట్లో తలకొద్ది వాళ్లంతా విమర్శించేవారు. తాను స్వయంగా పూనుకుని రాకపోయినా వాళ్ళందరిచేతా కంటగింపు పడుతున్నానని మాత్రం మాఅమ్మ నన్ను కోపపడేది.

వయసు చెల్లిన ముసలాళ్లు అల్లా అన్నారంటే అర్థం ఉంది. నాకంటె విశేషం పెద్దవాళ్లుకారు మాపినత్తలిద్దరూను. భర్తలు పోయినక్షణం మానాయనమ్మ పట్టుబట్టి వాళ్ల జుట్టు తీయించేసి, వంటయింట్లో ప్రవేశపెట్టేసింది. వాళ్లుకూడా క్రమంగా ఆపాడు జీవితానికి అలవాటైపోయారు.

నేను కాస్త శృంగారంగా తిరిగానంటే చాలు మానాయనమ్మతోపాటు పినత్తలుకూడా నామీదికి దండెత్తుకొచ్చేవారు. హీనస్థితిలో ఉండేవాళ్లకి ప్రపంచకంలో అందరూ తమతోపాటు అధోగతిలోనే వుండాలనివుంటుంది కాబోలు! సౌఖ్యజీవనులను చూసి వారు సహించలేరు.


పైకారణాలచేత వాళ్లెవరు దగ్గరకొచ్చినా జ్వరంలో నాకిష్టం వుండేదికాదు. నాన్నగారు కూచుంటేమాత్రం సౌఖ్యం పొందేదాన్ని. ఆయన తరుచు కూచోడాని కాయనకి తీరికెక్కడిది?

ఆరోజుల్లో కృష్ణారావు నాయెడల జూపిన స్నేహభావము నిరుపమానము. నేను తలనొప్పితో బాధపడుతూ వుంటే నామంచం దగ్గిరకివచ్చి నావేపు జాలిగా చూసేవాడు. ఆహృదయంలో ఎంత విచారించేవాడో ఆకరుణచూపులే తెల్లియచేసేవి. లైబ్రరీకి వెళ్ల నక్కరలేకపోవడంచేతా, కథలమీద చర్చలు తగ్గిపోవడంచేతా తన దినచర్యలో పూర్తిచేయరాని లోటేదో ఏర్పడిపోయినట్లుండే దని తరువాత ఎన్నోసార్లు అతడు నాతో చెప్పేవాడు. మా రెండుజీవితాలనూ ఐక్యం చెయ్యడానికి విధిచే నిర్మింపబడిన పవిత్రవేదికలాగు కనుపిస్తుం దా జ్వరం నామట్టుకి. జ్వరం రోజుల్లో (నాన్నగారు కూచోమన్నా రుకాబోలు. లేకపోతే అంతధైర్యమెక్కడిదాసాధువుకి) నామంచంప్రక్కనే కుర్చీలో కూచుని పత్రికలూ, కథలూ చదివేవాడు కృష్ణారావు. డాక్టరుచెప్పినట్లు ఔన్సు లెక్కచూసి టైము ప్రకారం మందుఇచ్చేవాడు.

ఆరోజులు తలచుకున్నప్పుడల్లా నాకళ్లు అశ్రుపూర్ణములు కాకమానవు. ఒక సుఖస్వప్నం లాగు ఆస్వల్పకాలమూ నామనోవీధిని పోడకడుతూ ఉంటుంది. మాకు తెలియకుండానే మాయిద్దరిలోనూ అనురాగలతలు ఏర్పడి వృద్ధిపొందుతూ ఉన్న దినా లవి.

చదివినదే మళ్లీ చదవమనీ, మెల్లిగా చదివితే బిగ్గరగా చదవమనీ,బిగ్గరగా చదివితే తలనొప్పివస్తుందనీ,మందు పుచ్చుకోననీ ఎన్నో విధాల చంటిపిల్లలాగు మారాము పెట్టేదాన్ని. ఆహృదయం ఎంత గంభీరమో ఆఓపికకి అంత మెక్కడిదో తెలుసుకోలేకపోయాను. నేనెం చేసినా సరే ఆముఖంమీద చిరునవ్వేగాని విసుగుకల కనబడేదికాదు.

క్రమక్రమంగా జ్వరం తగ్గిపోయింది. ఔషధాలకంటె రెట్టింపుగా కృష్ణారావు మంచిమనస్సే పనిచేసిందనే నానమ్మకం



"నా మంచంప్రక్కనే కుర్చీలో కూచుని పత్రికలూ, కథలూ, చదివేవాడు కృష్ణారావు"

హృదయమిచ్చి అనుకవడం మాత్రం స్త్రీజాతి సహించదు

...తేని. ఆరోజుల్లోనే మాయిద్దరి హృదయాలూ మా ప్రయత్నం లేకుం డానే కలిసిపోయాయనుకుంటాను. అతను కాలేజీకి వెళ్లడం చే స్తేదాకా తోచేదికాదు. కాలేజీ వదిలిపెట్టే వేళకి మేడమీద నిల బడి వీధివేపు చూస్తూ వుండేదాన్ని. వీధిమలుపులో ఒక్కసారిగా, హుందాగా చేతిలో పుస్తకాలతోటి అతనివిగ్రహం కనబడేసరికి నా హృదయంనుంచి ఏదో పెద్దబరువు తగ్గిపోయినట్లుగా ఉండేది.

లైబ్రరీపుస్తకం తెచ్చేరోజున మేడమీదకి పట్టుకొస్తాడో, లేకో చూడాలని నేను నాగదిలోనే కూచునేదాన్ని. అతను నాదగ్గి రకి రావాలనేకదూ నాకోరిక! గదిగుమ్మందాకావచ్చి లోపల అడు గుపెట్టడానికి ఇరవైసార్లు సంకోచించేవాడు.

ఒక్కొక్కసారి అతనిమనస్సు కనిపెడదామని నేను నాన్న గారి గదిలో ఉండి కనబడకుండా అతన్ని గమనిస్తూ ఉండేదాన్ని. నాగదిలో నేను లేకపోవడం చూసేవాడు. ఏమీ తోచనివాడులాగ పుస్తకం చేత్తో పట్టుకునే నాగదిఅంతా కలయచూసేవాడు నాలుగుమూలలానూ. కిందనుంచి పైకి వస్తున్నానేమో అని మెట్లవేపు నిముషనిముషానికి చూస్తూ ఉండేవాడు.

నేను లేనందుకు అతనికి కలిగిన ఆశాభంగమూ, విచారమూ ఆముఖంలో స్పష్టంగా కనబడేవి. వాటిని చూచినకొద్దీ నాకు చూడా లనే అనిపించేది. నేను కనబడాలని ఆ హృదయంకూడా ఆతురత పొందుతూండడానికి అవి నిదర్శనములు కదా. అందుచేత అతని ఆవేదన నాకు తీపిగానే ఉండేది.

ఇలాగ అయిదారునిముషాలు చూసి పుస్తకాన్ని పట్టుకునే కిందకి దిగిపోయేవాడు. నాగదిలోకి వచ్చిన పెద్దమనిషి టేబిలుమీద పుస్తకాన్ని పడేసిపోకూడదూ! స్వయంగా తన చేతుల్లోంచి నా చేతు ల్లోకి ఇవ్వాలని లోపల ఉబలాటం!

ఈమోస్తరుగా రోజూ ఏదో ఒకమిష కల్పించుకునేవాడు నాతో మాట్లాడేటందుకు. లైబ్రరీపుస్తకాలు, కాలేజీనుంచి అంద మైన బొమ్మల మాసపత్రికలు, ఊళ్లోనుంచి వింతసమాచారాలు ఇవ న్నీ అతనికి ఉపయోగపడేవి నాతో మాట్లాడేటందుకు అది ఒక నిముషమేనా సరే!

3

కాలం గడిచిపోయింది. కృష్ణారావు బి. ఏ. పరీక్ష పూర్తి అయిపోయింది. బి. ఏ. ప్యాసైతే ట్రైనింగుకూడా చదివి మేష్టరు పని చెయ్యడమే తన ఉద్దేశమని అతను చాలాసార్లు చెప్పాడుమాతో.

సెలవుల కింటికిపోయి మళ్లా అతను విజయనగరం వస్తానన్న ఆశలేదు. రాజమండ్రి వెళ్లి ట్రైనింగు చదువుతాను. ఎక్కడో ఉద్యోగం చూసి, పెళ్లిచేసుకొని పిల్లలను కనమ్మని సుఖజీవనం చేస్తాడు. మరి మా ఇంటికి రావేరాడు. వచ్చినా ఒకరోజు చుట్టపు చూపుమాత్రమే.

ఉద్యోగమైతేగాని వివాహమాడనని అతని ప్రతిజ్ఞ. కాని అది ఎంతసేపు? ఏడాదిలో ట్రైనింగు పూర్తిచేసేస్తాడు. ఉద్యోగమూ అవుతుంది. ఎవర్తెతో చక్కనిపిల్లనిచూసి పెళ్లిచేసుకుంటాడు.

ఆ స్నేహపాత్రత, శాంతస్వభావమూ, నిర్మలప్రేమ అన్నీ ఎవరో అదృష్టవంతురాలు అనుభవిస్తుంది. చెప్పేటట్టూ వినే ఆ సౌమ్య హృదయంమీద ఏ నమ్మరాలో అధికారం చెలాయిస్తుంది. అతను రాసే పద్యాలనూ, కథలనూ తనకొర్త రాసినవని అందరికీచూపించి ఏముద్దరాలో గర్విస్తుంది. ఇంత దేనికుకు? ఆ శాంత సౌందర్య మూర్తిని పూర్తిగా ఎవర్తో స్వాధీనపరిచేసుకుంటుంది.

“కాని నామాట యేమిటి? అతను వెళ్లిపోయినతరవాత ఏకాకినిగా నేను బతకడమెలాగ? కాలేజీ సెలవు లిచ్చినప్పుడు వాళ్ల ఊరు వెళితే చాలు తిరిగివచ్చేదాకా ఇల్లలు వేగిపోయేది నామనస్సు. ఇప్పుడు శాశ్వతంగా నన్ను విడిచిపెట్టి పోతూఉంటే ఓర్చుకోగలనా? అతను కేవలం ఇంకొకరిసొమ్ము అయిపోతే నేను భరించగలనా?” ఈ ఆలోచనలు ఒక్కసారిగా నన్ను ముంచేశాయి.

ఈసమస్య ఇదివరలో నన్ను ఎదురుకోలేదు. పైతలపులు వచ్చినప్పుడల్లా నాహృదయం బద్దలైపోతుందా అన్నట్లు కొట్టుకునేది. నాచుట్టూ ఏదో మహాప్రళయం చెలరేగుతున్నట్టు గాభరాపుట్టేది. ఆబాధ అనుభవైకవేద్యంగాని చెప్పలేను.

ఆరోజుల్లో ఒక్క ఆలోచనమాత్రం నాకు కొంచెం ఉప శాంతినిచ్చేది. ‘కేవలం నోటితో చెప్పకపోయినా చేతలవల్లనే అతనికి నామీదగల ప్రేమను ఎన్నోసార్లు స్పష్టపరిచేడు. ఖండించడానికి స్థైర్యం చాలకగాని ఆహృదయం ప్రేమపూరితమై ఉందని అతని శరీ రంలోని ప్రతి అవయవమూ చాటిచెబుతోంది. ఆభాష ప్రేమికులకే గాని ఇతరుల కర్థంకాదు. అంత ప్రేమ ఉన్నప్పుడు నన్ను తను మరిచిపో గలడా? ఉద్యోగమైనతక్షణం నన్ను వివాహం చేసుకోవాలనే అతని ఊహ. అక్కడైతే పూర్వాచారులైన తల్లిదండ్రుల ప్రాపులేకుండా తను స్వతంత్రంగా జీవించవచ్చును. అందుచేతనే అంత పట్టుదల వహించాడు’.

ఇల్లా అనుకునేటప్పుడు కొంత మనస్సు కుదుటబడేది. కాని అది ఎంతసేపు నిలుస్తుంది? ‘ఇక్కడనుంచి వెళ్లగానే తల్లిదండ్రుల ఒత్తిడిచేతనూ, సంఘం జలిభయంచేతనూ అతను వేరువిధంగా నడవ వచ్చును. ఎంత ప్రేమ ఉంటే ఏంలాభం?’ అనే సందేహాలు బయలు దేరి నన్ను మళ్లీ దుఃఖంలో ముంచేసేవి.

“ఇంక రెండురోజుల్లో వెళ్లిపోతాడు కృష్ణారావు. ‘నన్ను విడిచిపెట్టడం అతనికి కష్టంగానే ఉండవచ్చును. సహజంగా మొగ

మాటమిచేత మనసులోనిమాట చెప్పడానికి సిగ్గుపడతాడు. ఇప్పుడు నేను ఊరుకున్నట్లయితే బతికున్నంతకాలమూ విచారించవలసివస్తుంది. యావజ్జీవమూ సౌఖ్యమో, దుఃఖమో ఇప్పుడే తేలిపోవాలి. సమయం చూసి అతనితో ఈవిషయం తేల్చెయ్యాలి' అని నిశ్చయించుకున్నాను.

సాయంత్రందాకా ఆలోచించినా ఈవిషయాన్ని అతనితో స్వయంగా ఎల్లా ప్రస్తావించడమో తోచలేదు నాకు. చివరకొక ఉత్తరం రాశాను. జాబు అంతా ప్రస్తుతం అవసరంలేదు. కాని అందులో చివరవాక్యంమాత్రం—అది నాకు కంఠస్థ మైపోయింది—ఇక్కడ రాస్తున్నాను: 'మనజీవితాలు రెండూ చాలాకాలంనుంచీ—మనకి తెలియకుండానే—పెనవేసుకుపోయి ఉండాలి. లేకపోతే ఇంత బాధ ఉండదు. ఇది మనకి పరీక్షాసమయం. ఈ జీవితాలు విడదీయడంతోటే వాడిపోయి చనిపోవడం నిశ్చయం.'

నా ఉత్తరం పుచ్చుకుని అతడొక్కడూ సాయంకాలం షికారు వెళ్ళిపోయాడు. అతనిముఖం దీర్ఘాలోచనానిమగ్నమైఉంది. అదివరలోలాగు డ్రెస్‌నిగురించి విశేషశ్రద్ధ పుచ్చుకున్నట్టులేదు అతడారోజున.

మర్నాడు సాయంకాలం ఆరుగంటలప్పుడు మేము కలుసుకోడానికి వీలు దొరికింది. డాబామీద నిలుచునే ఇద్దరమూ మాట్లాడుకున్నాం. కిందనించి వచ్చేవారిని మేము చూడవచ్చును అస్థలంనుంచి. నాన్నగారు సినీమాకి వెళ్లిపోయారు. ఆడవాళ్లెవరూ భోజనాలయితే గాని మేడయెక్కరు. అందుచేత మేము సావధానంగానే మాట్లాడుకున్నాం.

ఆ సంభాషణలో ఒకరిహృదయాలు ఒకరికి దాపరికం లేకుండా విప్పి చెప్పేసుకున్నాం ఇద్దరమూను. చాలాకాలంనుంచీ తనలో వృద్ధిపొందుతూవచ్చిన ప్రేమభావాలను సహజకవితాధోరణిలో వర్ణించాడతను. అతని వాగ్ధోరణికి ముగ్ధురాలనై పోయాను నేను. ప్రేమ ప్రకటించే ఆ ఉపన్యాసాన్ని ఒక మనోహరవీణాగానములాగు తన్మయతతో విన్నాను. అంతసొగసుగా అతను మాట్లాడడం అదివరకెన్నడూ చూడలేదు నేను.

మీ రేంచేసినా సరేగాని నాభావిజీవితమంతా మీ అధీనం చేశాను' అన్నాడతడు నాకేసి నిదానంగా చూస్తూ.

'మనకు కలియక నేపోవాలికాని స్త్రీ తనప్రేమించిన వాడికోసం ప్రాణం అర్పించడానికికూడా వెనకతియ్యదు. స్త్రీకి సహజగుణం అది'.

'అందుచేతనే యుగయుగాలనుంచీ స్త్రీని దేవతామూర్తిగా చేసి పూజిస్తున్నాడు పురుషుడు.'

'కవులతోటి మాట్లాడ్డం కష్టం.'

'ముమ్ముందు మనం ఎదురుకోవలసిన కష్టాలనుగురించి మీరు ఒక సారేనా ఆలోచించారా?' (ఎప్పుడూ నన్ను బహువచనంలో 'మీరు' అనే పిలవడం.)

'ఆహా! కొంత ఆలోచించాను. ప్రేమకోసం ఎటువంటి బాధనైనా సహించగల ఓర్పు స్త్రీకి ఉందనే నా నమ్మకం. ఇంక మీ విషయం. అన్నివైపులనించీ మీకు ఒత్తిడి రావచ్చును. వివాహ, నిస్సహాయత, నిర్బంధము పేదరికము అన్నీ ఒక్కుమ్మడిగా మిమ్మల్ని ముంచివేయవచ్చును. కాని మీకు నేను మనఃపూర్తిగా ఒక్కటి చెబుతాను వినండి. ఈ పైనిచెప్పిన బాధలకన్నిటికీ - ప్రేమపూరితమైన స్త్రీ హృదయం తగిన ప్రతిఫలం ఇయ్యగలదు అనే నమ్మకం మీకు ఉన్నట్టయితే, నేను మీకటువంటి ప్రతిఫలాన్ని సమర్పించగలనని ధైర్యంగా చెబుతున్నాను. ఇంతకంటె విశేషం నేను చెప్పవక్కరలేదు.'

'ఆమాత్రం నమ్మకం లేకుండానే నా జీవితాన్ని మీ హస్తాలలో పెట్టలేదు నేను.' అని నన్ను దగ్గరగా చేరదీసుకున్నాడు కృష్ణారావు. అతనిమనస్సు ఇంకాకొంచెం తొందరపడిందికాని నేను సాగనియ్యలేదు. "ఇప్పుడు మనం కర్తవ్యం ఆలోచించాలి. ఈ తక్షణమే మనం పైకి పోయేటట్లయితే చాలా ప్రమాదపరిస్థితులు వస్తాయి. ట్రైనింగుకు నేను రాజమండ్రి వెళ్తానుకదా. అది పూర్తైనదాక, ఏదో ఉద్యోగంలో ప్రవేశించావంటే ఒకరిలక్ష్యంలేకుండా మనం జీవించవచ్చు. ఆ రాజమండ్రిలోనే వితంతు వివాహ సహాయక మండలివారి యాజమాన్యంలో మనం పెళ్లిచేసుకోవచ్చుకూడాను.

'పెళ్లిమాట ఇప్పుడెందుకులెండి. ప్రస్తుతపద్ధతులప్రకారం పెళ్లి అంటేనే నాకు అసహ్యంగా ఉంది. చిన్నప్పుడు నన్ను కూనో పెట్టి పెళ్లిఅంటూ ఏవో రెండుమంత్రాలు చదివేసుకట్టికదా మనమిప్పుడిలా భయపడవలసివస్తోంది! ప్రేమకీ, మనసుకీ స్థానంలేని ఈ వివాహకర్మ అంతా ఉట్టిప్రహసనం మాత్రమే. అక్షరానికైనా మొగాడికైనా నీతి ఉండాలికాని పెళ్లిచేసే ఉపకారం నాకేం కనపడ్డంలేదు. శాస్త్రప్రకారం చేసుకున్న భార్యలను ఎందరు నిర్దయులై వదిలి పెట్టేసి ఏడిపించడంలేదు! వివాహం, పీటలమీదకూర్చోడం, అరి[illegible]ఘంటూ, ఈ ప్రకటన అంతా నాకిష్టంలేదు. మనలను శాశ్వతంగా బంధించడానికి ప్రధానమైనది మననిశ్చలప్రేమా? ఆ పెళ్లితంతా? ప్రేమలేనినాడు నాకీజీవితమే అక్కరలేనప్పుడు ఈ పెళ్లి నాటకంతో నిమిత్తమేముంది? అది లేనిదే మనం సుఖజీవితం చెయ్యలేమా?'

'మరి మీ అభిప్రాయ మేమిటి?'

'మీ ఉద్యోగం అయేదాకా కనిపెట్టి ఉండమన్నారు గనక అలాగే ఉంటాను. అసలు మీప్రేమకోసం యుగయుగాలు కనిపెట్టుకుని ఉండగలను. కాని ఉద్యోగం అయినతర్వాత ?"

"తరువాత మీ నాన్నగారితో ప్రార్థించి చెబుతాను. మావాళ్లు ఇందుకు ఎలాగూ అంగీకరించరు. మీ నాన్నగారు కష్టపడితే సంతోషమే. లేకపోతే కష్టమో, సుఖమో భాగస్వాములమై అనుభవించాలి మనం. వేరేపోయి.'

'సరే.'

కృష్ణారావు నన్ను కౌగిలించుకున్నాడు. నాలుగు మూలలనించీ చేతులు కమ్ముకొచ్చి ఏకీభావమునందిన మమ్మల్ని కప్పేశాయి.

* * * *

ట్రైనింగయినతరవాత కృష్ణారావుకి విజయనగరం హైస్కూలులోనే ఉద్యోగమయింది. అనుకున్నట్లుగా మేమిద్దరమూ వేరే ఇంటిలో ప్రవేశించాము. ఇందుకు మావాళ్లకీ కృష్ణారావుకి తల్లిదండ్రులకీకూడా సమ్మతిలేదు. నాన్నగారిదిమాత్రం అర్ధాంగీకారం. ఆయన మాకు అప్పుడప్పుడు ఆర్థికంగా సహాయపడుతూఉండేవారు.

విజయనగరంలో మాది ఒక్కటే ఒక ప్రపంచకం. మిగిలిన దంతా ఇంకొకటి. మనస్సులో పొందాల భాగ్యాలన్నీ మాకు ఉండేవి. బంధువులు, రాకపోకలు, సాంఘికంగా ఉండే సదుపాయాలు మాత్రం లేవు. ఒకరియింటికి నే నెన్నడూ వెళ్లలేదు. వెళ్లవలసిన అవసరంకూడా లేకపోయింది. ఇంట్లో ఉన్నంతసేపూ కృష్ణారావుతోనూ, తరవాత పుస్తకాలతోనూ నాకు కాలక్షేపమైపోయేది.

౭

ఆరుసంవత్సరాలు జరిగిపోయాయి. ఈకాలంలో అంతా సంపూర్ణసంతృప్తితోనూ, నిర్మలానందంతోనూ మా గృహజీవితం నడిచింది. అతనికి నేనూ, నాకు అతనేగాని వేరే ప్రపంచకం లేదు మాకు ఆరోజుల్లో. నాశరీరంలోని ప్రతిరక్తకణమూ కృష్ణారావుకి సౌఖ్యం సమకూర్చటంకుకు తన యావచ్ఛక్తినీ వినియోగించిందని స్పష్టంగా చెప్పగలను.

ఈమధ్యకాలంలో కృష్ణారావుమనసు అనేకపరీక్షలకి ఆగి నిల్చింది. తల్లిదండ్రులూ, ఆత్మబంధువులూ, మిత్రులు అందరూ అతనికి బోధించేవాళ్లు. వాళ్లదృష్టిలో అతనొక మహాపాపంచేసినట్లుండేది కాబోలు! ఏదో సంబంధంచూసి అతనికి వివాహం చెయ్యాలని వాళ్ల పట్టుదల.

కానీ అతడు చలించలేదు. 'మీ స్నేహలాలనలో తన్మయుడనై పోయిన నాకు ఇతరప్రపంచకమే కనబడదు.' అనేవాడు కృష్ణారావు నామంగురులు చదివినట్టు. 'వీథిలోకి వెళితే ఎంతబాధ! ఇంట్లో ఎంత శాంతి! ఎంత ఆనందం! ఇల్లు నాకు స్వర్గం. మీరొక దేవస్వరూప మూను'

తల్లిహృదయముమీదని సర్వమూ మరిచి నిద్రించే చిన్నపిల్లలాగ అతని వక్షఃస్థలంమీద నాతలను ఆనుకొని నిద్రపోయేదాన్ని అపరిమితమైన నమ్మకంతో. మాగృహజీవితాన్ని వర్ణించడం ప్రారంభిస్తే భారతమంత గ్రంథమవుతుంది. అది ఒక సుఖమయసామ్రాజ్యం! ఒక మనోహరసుఖస్వప్నసీమ! ఒక పవిత్రతరత్రివేణీ!

* * * *

ఆరుసంవత్సరాలూ ఆరునిముషాల్లాగ ఎగిరిపోయాయి. మేము అనుభవించే సౌఖ్యంచూసి మొదటినుంచీ లోకం సహించలేకపోయింది. ఏకారణమూ లేకపోయినా ఒకరి ఆనందాన్ని పాడుచెయ్యడమే కాబోలు ప్రపంచకస్వభావం!

ఇప్పుడు నా ఆశలన్నీ అడుగంటిపోయాయి. మృత్యుదేవతా సన్నిధిని కల్పించుకుని బతికిఉన్న ఈ స్వల్పకాలంలోనూ నేననుభవించిన రకరకాల అనుభవాలను నలుగురికి తెలియపరచాలనే అభిప్రాయంతో ఈవిషయాన్ని ఇల్లా రాస్తున్నాను. ఇప్పటికి ప్రజలందరికి కనువిప్పులా నిండా యనుకుంటాను.

ఈ ఆఖరుదశలోకూడా ఈచరిత్ర రాసేటప్పుడు గతించిన సౌఖ్యదినములను తలపుకు తెచ్చుకోవడంవల్ల నాహృదయం మళ్లీ ఒక్క క్షణకాలమే అనండి—పూర్వపు రోజుల్లోలాగే నిండుతనంతో కొట్టుకోబోతూ ఉంటుంది.

మళ్లీ మొదలుపెట్టి ఇంకొక్కసారి ఆ ఆరుసంవత్సరాలూ నేను తిరిగి జీవించగల అవకాశం ఉన్నట్లయితే—శాశ్వతనరక కూపంలో పడిపోడానికైనా సంతోషంతో ఒప్పుకుంటాను. ఇంతకాలమైన తరువాత ఇప్పుడుకూడా గతించినరోజులు, నిర్మలానందదాయకములైన సంఘటనలతో—మనోహరమైన చిత్రమాలికలలాగ—ఏకాకినై, మృత్యుముఖమున పడిఉన్న నామనోవీధిని తోచి నన్ను ఏకకాలమందే సంతోషదుఃఖ తరంగాలమధ్య కొట్టాడిస్తున్నాయి.

మేము ప్రపంచకాన్ని మరిచిపోయినా అది మమ్మల్ని మరిచిపోలేదు. వీథిలోకి వెళితే చాలు రోజూ కృష్ణారావుకి నన్ను విడిచిపెట్టమని బోధించేవాళ్లే అందరూను. ఎప్పటికప్పుడు జరిగినసంగతంతా అతడు నాతో చెప్పేవాడు. ఈబోధించే వారందరిలోనూ ఒక్కరికైనా నేను అపకారంచేసి ఎరుగను. నామీదని వీరందరికీ కోప మెందుకో?

మెత్తనిమనసు గల వాడవడంచేతగాని ఒక్కసారి తెగిన సమాధానం ఘాటుగా చెబితే ఎవ్వరూ దగ్గిరికి రాకుండాపోయేవారు. ఆ దర్పం లేదు కృష్ణారావుదగ్గిర. వాళ్లెన్ని చెప్పినా వినేవాడుగాని నన్ను వదిలిపెట్టను మనేసరికిమాత్రం అతను గభీమని లేచి పోయే వాడట.

* * * * *

ఒకనాడు రాత్రి ఎనిమిదిగంటలవుతుంది. యథాప్రకారంగాక కొంచెం ఆలోచనాధీనుడై ఉన్నాడు. కృష్ణారావు ఆలోచన.

పనులు ముగించుకుని నేను గదిలోకి వెళ్లాను. నేను వచ్చానంటే ఏపని ఉన్నా మానెయ్యవలసిందే. ఆనాడుమాత్రం నేను వచ్చిన తరవాత కూడా అతను ఏదో పుస్తకం చదువుతూ అలాగే కుర్చీలో కూచున్నాడు.

క్రొత్త బడిలోకి కావలసిన విషయం కాబోలనుకుని నేను పక్కనే వేరొకకుర్చీలో తమలపాకులకి సున్నంరాస్తూ, అతనిముఖంకేసి చూస్తూ కూచున్నాను. మంచో, చెడ్డో ఎంతసేపైనా తనివితీరేది కాదు నా కతనివేపు చూసేటప్పుడు. ఆరోగ్యసూచకమైన గులాబీ వర్ణంతో దీపపుకాంతిలో నిగనిగలాడే విశాలఫాలమూ, ప్రకాశవంతములైన కళ్లూ రాత్రిపడుకునే టప్పుడైనాసరే చెదిరిపోకుండా, సముద్రపు కెరటాలవలె నొక్కులతో గంభీరంగాఉండే క్రాపింగూ, తీరైన లక్షణాలూ కలిగి అముఖము సాదృశ్యులను తీవ్రంగా ఆకర్షించి పైకిచెదరనిచ్చేది కాదు.

అల్లాచూస్తూఉండగానే అరగంట దాటిపోయింది. మరి పావుగంటకూడా నడిచిపోయింది. మొదట నేనుప్రవేశించినప్పు డేపేజీ చదువుతున్నాడో అదేకాని ఈ ముప్పావుగంటకాలంలోనూ అతను మరి పేజీ తిరగ వెయ్యలేదు. దానితో నాకు బోధపడింది అతనిమనసు చదువుమీదలేదని.

నేనులేచి అతనివద్దకువెళ్ళి రెండుచేతులతో నా చనువుగా అతని ముఖాన్ని నావేపుకి తిప్పి 'చదువుకుంటున్నట్టా?' అని అడిగాను.

అప్పుడు నేను తాంబూలం నవులుతున్నాను. తాంబూలసౌరభంతో గదినిండిపోతూంది. నాముఖానికి దగ్గరగాఉంది అతని ముఖం. పుస్తకంమూసేశాడు. ఒక్క అరనిముషంచూశాడు నాకళ్లల్లోకి. 'ఈచురుకు చూపులముందు ఆగలేను' అంటూ కొంచెంపైకిలేచి నాపెదిమలను అందుకుని గాఢంగా ముద్దుపెట్టుకుని కుర్చీలోనుండి లేచిపోయాడు.

* * * *

అరమరలులేని హృదయంతో, అంతరాయమెరగని ప్రేమతోనే ననుభవించిన ఆఖరుసౌఖ్య మదే.

* * * *

అప్పటికి పదిగంటలు దాటిఉండవచ్చును. ఊహాప్రపంచంలోనించి ప్రస్తుత ప్రపంచంలోకి దిగాం ఇద్దరమూను. 'ఏదోఆలోచిస్తున్నట్లుంది సాయంత్రంనించీని' అన్నాను నేను.

ఒక్కనిముషంమాత్రం ఊరుకున్నా డతను. దీర్ఘనిశ్వాస మొకటి వెలువడింది. అంతవరకూ ముఖంలో తాండవిస్తూఉన్న తేజస్సూ, ఉత్సాహమూ అనిమిషంలోనే సీరియస్‌నెస్ (Seriousness) కింద మారిపోయాయి. మళ్లీఅప్రస్తావన తెచ్చి అతనికి బాధ కలిగించినందుకు పశ్చాత్తాప పడ్డాను నేను.

'ఈ వేళ మానాన్నా వాళ్లూ వచ్చారు. ఇంటిదగ్గిరనుంచి. వాళ్లు చెప్పినసంగతులను గురించి ఆలోచిస్తున్నాను' అన్నాడు.

'అదేదో నేను వినవచ్చునా?'

'విధిగాను. మీరలా అడగడం వల్ల అవమానించడమవు



"అంటూ పైకిలేచి నాపెదిమలను అందుకొని గాఢంగా ముద్దుపెట్టుకొని"

...టం. విషయం కొంచెం సున్నితమైనది కనుక మీతో ఎలాగు చెప్పడమా అని ఆలోచిస్తున్నాను. అంతే.'

'పరవాలేదు చెప్పండి.'

'అయితే వినండి. మా అమ్మకి రెండుమూడేళ్లనించీ క్షయప్రవేశించిన సంగతి మీకుతెలుసుకదా. ఆవిడనుకూడా ఇక్కడికి తీసుకొచ్చారిప్పుడు. పాపం! శల్యావశిష్టమై పోయింది. (కన్నీళ్లుకుడుచుకున్నాడు కృష్ణారావు) ఇంక కొనఊపిరిమీద ఉంటున్న ఆమె ప్రాణం. మా మేనమామ కుమార్తెలలో ఒకర్తెని నేను పెళ్లిచేసుకోవాలని ఆవిడకి నాచిన్నప్పటినించీ కోరిక.

మనం ఇల్లావచ్చేయ్యాగానే కొంతకాలంచూసి మా మేనమామ పెద్దకూతురికి వివాహంచేసేశారు. ఇప్పుడు రెండో పిల్లకి పదహారేళ్లట. ఆ పిల్లనైనా నన్ను చేసుకోమని మాఅమ్మ ఎంతో దీనంగా చెప్పింది నాతో ఈ ఉదయం.

'దానికి మీరేం చెప్పారు జవాబు?'

తొందరపడకుండా వినండి. ఇదివరలో వాళ్లు నాదగ్గిరకివచ్చేటప్పుడు ముందు మిమ్మల్ని విడిచిపెట్టమని బాధించేవారు. ఆమాటతో నాకూ వాళ్లకీ అక్కడే సంబంధం తెగిపోయింది. నా ప్రాణాలనే నా ముందు బలిచేస్తాను గాని మిమ్మల్ని వదలనని వాళ్లకి తెలిసిపోయింది. ఇప్పుడు మాఅమ్మ చనిపోవడానికి సిద్ధంగా ఉందికదా. కడసారి కోర్కెగా ఆమె చెప్పినదేమంటే మిమ్మల్ని విడిచిపెట్టనక్కరలేదనీ, మా మేనమామ కుమార్తెను పెళ్లాడమనీ, మీరిద్దరూ కూడా ఉండవచ్చుననీ ఆమె అభిప్రాయం.'

'తనభర్తగారికి ఇంకొకర్తెని చూసి చెయ్యవలసింది మీ అమ్మగారు అంతవిశాలభావం ఉన్నప్పుడు' అప్పుడు తెలుసును దానిసంగతి'

నన్ను పూర్తిగా చెప్పనియ్యండి మరీ. ఇల్లా నాతో చెబుతూన్నప్పుడు ఆమెకన్నీళ్లు ఎడతెరిపిలేకుండా వచ్చేశాయి. కుచించుకుపోయిన చెయ్యిని నావీపుమీదవేసి కొడుకూ,మాతృవాత్సల్యం పొంగిపోతూఉండగా, ఎంతో ఆయాసంతో బాధపడుతూ చెప్పిందామె ఈమాటలని. అసలీవిధవజబ్బు ఆమెకి మొదటినించీ ఉందికాని నాయెడబాటు ఆమెకు భరించరానిదెబ్బఅయిపోయి మరణావస్థను శీఘ్రపరిచేసింది.

'కనుచూపుమేరలో స్వర్గద్వారాన్ని చూస్తూ ఆఖరుఘడియకోసం నిరీక్షిస్తూఉన్న మాతృమూర్తిని ఆరుసంవత్సరాల తరవాత చూసేసరికి నావిచారం హద్దుమీరిపోయింది. ఆమెఋణం తీర్చుకోలేదు సరికదా ఆమెశీఘ్రమరణానికి కూడా కారకుడనైన దుర్మార్గుడిలాగ ఎంతో వేదనను అనుభవించాను నేనప్పుడు.

'అసలుసంగతి తెలనియ్యండి!'

'ఆవిడచెప్పినదంతావిని' ఆలోచించి జవాబుచెబుతానన్నాను. అల్లాగకాకుండా తనకోర్కెప్రకారం చేస్తానని తక్షణం తనచేతులో చెయ్యివెయ్యాలని ఆవిడ ఎంతో బలవంతపెట్టింది.

'అయిదు నిముషాలు తలను చేతుల్లో పెట్టుకుని యోచించాను. ఆమెకోరికలో మీకు హానికలిగించేది ఏదీలేదుకదా. మిమ్మల్ని విడిచిపెట్టనవసరంలేదని ఆవిడేచెప్పిందికూడాను. అందులోనూ మరణావస్థలోఉన్న తల్లికన్నీళ్లతో అడిగిన ఆఖరుకోరిక. ఇవన్నీ ఆలోచించి చివరకి ఆమెచెప్పినట్లు చేస్తానని నేను వాగ్దానంచెయ్యక తప్పిందికాదు. మీతో ఆలోచించేదాకా వాళ్లునాకు వ్యవధి ఇయ్యలేదు, క్షమించాలి.'

దీర్ఘమై, బాధాసూచకమైన నిట్టూర్పు ఒకటి నాలోనుంచి వెడలింది.

మళ్లీ చెబుతున్నాడతడు.

'నాప్రవర్తన మీకు బాధకలిగిస్తుందని నాకు తెలుసును. కాని మంచంమీద పడిఉన్న ఆఎముకలపోగును చూసేటప్పటికి నాకు ధైర్యంచాలలేదు. భావోద్రేకంచేత వడవడ వణికిపోయాను నేనాసమయంలో. మనప్రేమను తలుచుకుని మీరు నాకోసం ఈపాటి త్యాగబుద్ధి చూపించి నన్ను క్షమించకపోరనే నమ్మకంతో వాగ్దానం చేసేశాను.'

'ఒక్కటిమాత్రం స్పష్టంగా చెబుతాను. ఏది ఎలాగైనా నా వరే కాని ఈ శరీరమూ, మనస్సూ, సర్వకాలమూ మీవే. వృద్ధురాలికోరిక తీర్చక వీలులేకపోబట్టి ఇల్లా చేశాను కాని అణుమాత్రమైనా మీయందు ప్రేమతగ్గిందని మీరు అనుకోకూడదని నా ప్రార్థన.'

ఇల్లాచెబుతూ కృష్ణారావు నారెండుచేతులూ పట్టుకున్నాడు.

ఈమాటలు నాలో కలిగించిన భావాలను నేను రాయలేను. హృదయంలో తుపానుచెలరేగి భావాలను అల్లకల్లోలంచేసేసింది. ఇది జరిగి ఇప్పుడు నేను ఇల్లారాసేటప్పటికి రెండేళ్లు అయిపోయినా ఆరోజు జ్ఞాపకానికొచ్చినప్పుడల్లా నామట్టుకు జగత్తంతా చీకటై పోతుంది. ఆరోజు దాటి ఇంతవరకూ ఎల్లాగ జీవించగలిగానని నాకే ఆశ్చర్యంవేస్తుంది.

ఈసంభాషణ జరిగేటప్పుడు కృష్ణారావు మంచంమీద పడుకునే ఉన్నాడు. నేను అతనిపక్కనే కూచున్నాను. సంభాషణసమయం దాటగానే అతడుకూడా కూచుని నాభుజంమీద చెయ్యివేసి ఎంతో ప్రేమ ప్రదర్శిస్తూ మాట్లాడాడు. ఎంతో జాలిగా చూసేవాడు నావేపు.

అప్పుడు నాహృదయంలో కలిగిన సంక్షోభముముందు అతని అనునయవాక్యాలూ, ప్రేమచేష్టలూ నాకు కనబడనేలేదు. కళ్లు తిరిగి

పోయినట్లయితే 'అబ్బా!' అని ఒక నిట్టూర్పువిడిచి అల్లాగే మంచం మీద వాలిపోయాను నేను.

ఆ రాత్రి అంతా మరి నాకు నిద్రలేదు. ఇలాంటివని చెప్పడానికి వీల్లేని బాధలోపడి వేగిపోయాను. నానోటివెంట రెండో మాట రానేలేదు. నాపక్కలోపడుకుని తెల్లవార్లూ ఏవేవో ఓదార్పు మాటలు చెబుతూనే ఉన్నాడు కృష్ణారావు. కాని ఏం లాభం!

※

లోకంలో జీవకోట్ల కన్నిటిమీదకంటే ప్రాణంమీద తీపి అధికం. ఎటువంటి కష్టపరిస్థితుల్లోనైనా జీవితం వదలడానికి ఇష్టం ఉండదు. వదుంవిరిగి ఇంక బతకడం దుర్లభమైనప్పటికీ ఎక్కడికో పారిపోయి జీవించాలని తలభాగాన్ని వంకరటింకరలు తిప్పుతూనే ఉంటుంది తాచుపాము. మొదలు నరికేసినతరువాత రెండునెల్లవరకూ చిగురు పెడుతూనే ఉంటుంది చింతచెట్టు.

మానవజాతికి ఈ జీవితవాంఛాదౌర్బల్యం ఇంతికి వెయ్యిరెట్లు ఎక్కువ. చేతు లుండవు, కాళ్లుండవు బజారులో ఒక్కొక్కచోట మనకి కనబడే ముష్టివాళ్లకి. కుష్టువ్యాధి తినేస్తూఉంటుంది శరీరాల నిండి. ప్రజాసామాన్యాని కంతటికీ అసహ్యం కలిగించే ఆ ఆపద్భావం ... పైసా ఇవ్వడానికి కనికరించే దయాపరుడు కూడా ఆ అసహ్యం చూడలేక మొహం ఇటు తిప్పి డబ్బు అటు గిరవాటేస్తాడు. 'వీళ్లెల పెట్టుకుని జీవిస్తున్నాడువీడు?' అని ఆశ్చర్యమేస్తుంది చూసే వాళ్ళందరికీని.

జీవితానికి 'ఆశ' (Hope) అనేది ముఖ్యావసరం. అది లేనిదే ప్రాణం నిలవదు. అయితే, ప్రాణంమీద తీపి ఎంత అధికమంటే, నిజమైన 'ఆశ' లేనప్పుడుకూడా మానవుడు ఏదో ఉన్నట్లుగానే భావించుకొని ఇంకా జీవించాలని చూస్తాడు. 'మాయ' (Illusion) అంటే ఇదే.

కృష్ణారావువివాహానికి ముహూర్తంకూడా పెట్టేశారు. పెళ్ళి ప్రయత్నాలు చురుగ్గానే జరుగుతున్నాయి. అయినా ఆఖరు నిముషంలో కూడా నాయందుండే ప్రేమను స్మరించుకుని పెళ్లిపీటల మీదనుంచి లేచివచ్చేస్తాడు కృష్ణారావని నాపిచ్చినమ్మకం. పెళ్లి అయిన తరవాత ఇప్పటివరకూ 'తల్లికోరిక ప్రకారం తప్పనిసరికింద వివాహం చేసుకున్నాడుగాని ఆవిడని తీసుకొస్తాడా, ఆవిడముఖం చూస్తాడా!' అనే మొండిధైర్యంతో ఇన్నాళ్లూ జీవాన్ని ఉద్ధరించుకొన్నాను. నదిలో కొట్టుకుపోతూ ఒడ్డునవున్న గడ్డిపరక కోసం చెయ్యిచాపినట్లుంది నా ప్రయత్నం.

లేకపోతే నానిరాఘాట. ప్రేమసామ్రాజ్యంలో ఇంకొకర్తె అడుగుపెట్టినపుడు నా నిర్మలసౌభాగ్యానికి దారుణమైన విఘాతం కలిగినపుడు ఏమొహంపెట్టుకుని ఇన్నాళ్లు బతికాను. 'ఛీ'. నిష్ఠుర స్వార్థపరత్వం!

కృష్ణారావుకి వివాహమై రెండేళ్ళయింది ఇప్పటికి. ఇంత వరకూ జీవించిఉన్నానన్నమాటేగాని ఒక్కనాడైనా పూర్వపు ఆనందం తిరిగీ నేను అనుభవించలేదు. తనవివాహం మా సౌభాగ్యానికేవిధాన్నా అడ్డురాదని ఎన్నోసార్లు అతడు బోధపరచబోయేవాడు గాని ఆవిషయమే నాకు అసహ్యకరంగా ఉండడంచేత వేరొకర్తెలోకి మార్చేసేదాన్ని. ఇంకొకర్తెతో నాప్రేమనిధానాన్ని పంచుకోడానికి తగినంత ఔదార్యం నాకు లేదు.

ఇప్పుడు ఈచరిత్రలోని ఆఖరుపుట రాసి ముగించేస్తూన్న ఈసమయం. రమారమీ అర్ధరాత్రి దాటిపోయింది ఎక్కడా చీమ చిటుక్కుమనడంలేదు. ఒక్కనేనుతప్ప జీవకోట్లన్నీ సుఖనిద్రలో ఉన్నాయి. నాకు నిద్ర ఎలావస్తుంది? ఈసమయంలో వారి ఊళ్లో గర్భాధానపుగదిలో, మంత్రపూతమైన భార్యతో ఎన్నెన్నో విలాసాలు పోతూఉంటారు కృష్ణారావుగారు. ఈ అపవిత్రురాలి ఊసు వారి కెందుకు? దీనిమాట తలపెడితేనే పాపం.

ఓ! ఎన్నిఓదార్పుమాటలైనా చెప్పవచ్చు. కడుపులో చిచ్చు మండుతుపోతూఉంటే తనకెంతెలుస్తుంది అనుభవించేవాళ్ళకి గాని. తనకడూ కొత్తభార్యతో మహానందం పొందడానికి ఉత్సాహంతో బయలుదేరుతున్నాడు! ఎన్నిచిలకపలుకులైనా వస్తాయి.

అయ్యో! ఎంత తెలివితక్కువ! ఎంతో బలీయమైన కారణం ఉండబట్టి అత డీపనికి తప్పుకున్నాడు. అతని కిష్టమైనపని నాకెందుకు కష్టంగా ఉండాలి? ఒకవేళ నాకు అంగీకారంలేకపోతే అడ్డురాకుండా తప్పుకోవాలిగాని అతన్ని బాధించడానికి నే నెవరు!

రేపు ఈవేళకి — ఈయింట్లో — ఈగదిలో — నేనూ తనూ ఆరు సంవత్సరాలు నిరంతరాయంగా గడిపిన ఈగదిలో నూతనంగా వచ్చిన ప్రియురాలితో ఆనందాబ్ధిలో తేలిపోతూఉంటారు పరస్పరులు. నేను చక్కమాలినదానిలాగున ఒక్కర్తెనే ఏమూలనో పడి ఏడవాలి. అబ్బా! ఈ అవమానం నేను సహించలేను.

ఇంక నాలుగుగంటలలో తెల్లారిపోతుంది. కాస్త్రయుక్తంగా వచ్చిన పెండ్లికుమార్తెతో వారంతా వచ్చిచేసి ప్రవేశిస్తారు ఈయింట్లో. నేను బతికిఉండగా ఈ యింట్లో ఇంకొకరు నాస్థానాన్ని భాగించుకోడానికి ఎంతమాత్రం అంగీకరించలేను. వీరంతా నాశవాన్ని తొక్కుకుంటూ ఇందులోకి రావాలి కాని ఇంకొకలాగు వదరను.

అదుగో గడియారంలో ఒంటిగంట అవుతూంది. ఇంక ఒక గంటమాత్రం ఉంది నే నీలోకంలో ఉండవలసిన గడువు. ఇంక జీవించి ఉండడానికి తగిన ... నాకు లేదు. ఈ సీసాలోని ద్రావకం ఒక అమృతంలాగు కనిపిస్తూ ఉందినా దృష్టికి. నామనస్సు పొందుతూఉన్న నిరంతరవేదననుండి నాకు విముక్తి దయచేస్తుంది ఈఅమృతం.

మీ రందరూ నాశవాన్ని తొక్కుకుంటూనేరావాలి ఇంట్లోకి రేపు ఉదయం. నూతన దంపతుల భావిసౌభాగ్యానికి నా మరణ మొక ప్రోత్సా

హృదయమిచ్చి తను వడలనూత్రంత్రి తి నహించదు



కల్లూరి వేంకటసుబ్రహ్మణ్యదీక్షితులు

['కాంగ్రెస్' స్వర్ణోత్సవసందర్భమున మహిళాసభలోఁ జదువఁబడినది.]

భరతదేశీయ జనసభా భాగ్యమాత-కిదె సువర్ణోత్సవముహూర్త మేగుదెంచె
మఱచినావేమొ! బాలికా! మఱపులేని-శాంతిసమరాంగణాల విశ్రాంతిలేమి
పేరంటాండ్రను బిల్వఁబెట్టవలె లేవే తేలునా నేఁడు సిం
గారం బమ్మ సువర్ణగోళికల నూఁగం బాటపాడంగ నీ
వే 'రావాలి' కదమ్మ; జాప్యమిది మేలే బాలికా! కుంకుమ
శ్రీరత్నాంకిత భర్మపేటిఁ గొను రాజీవాక్షి! రార మ్మిఁకన్.
శ్రమవాఱఁ జెదరెనో సౌభాగ్యచిహ్నంబు దీర్చి కస్తురిరేక దిద్దవమ్మ
కన్నీటఁ గాటుక కరఁగి చెక్కులజాఱెఁ దుడిచి నూతనరేఖ నిడఁగదమ్మ
వీథివీథులధూళి విరిసి మాసెనొ క్రొత్తపారాణి రేక గూర్పంగదమ్మ
తడవాటునన్ వేణి విడివడంగాఁబోలు జడయల్లి పూరేకు ముడువవమ్మ!
తనువె మఱచితో శాఁతియుద్ధాల నినుని-వాఁడి కరఘాతమున వసివాడె వదన
కళ; నిలువుటద్దమునఁ జూచి కలఁతవడక-తల్లి సరిదిద్దుకొనవె యుత్సవపువేళ.
ఖద్దరుచీరఁ గట్టి, తిలకంబిడి, కన్నులనిండఁ గాటుకన్
దిద్ది, నిసర్గశాంతరస దివ్య సుధామధురస్మితాంకురం
బద్దిన మోవి కెందలిరుటాకునఁ దేనియలొల్కు గీతముల్
ముద్దుగఁ బాడి యూపు మతి మోహనస్వర్ణలతాంతడోలికన్.
తళుకుం బంగరుచాయ నుత్సవము సంధానించి, కేలూని విం
తలఁ జూపించుచు శాంతిలక్ష్మి యిదె కాంతా నీదుచెక్కిళ్ళపైఁ
గళలం దేరెడు నవ్వువెన్నెలలలోఁ గల్యాణగాథాంకముల్
విలిఖించున్ బదవే స్వతంత్రపదవీ విఖ్యాతసౌధాళికిన్.

సనాతన చైనా

వాసిరెడ్డి మల్లికార్జున

చైనా దేశపు జనసంఖ్య చాల గొప్పది. హిందువులవలెనే వారికిని ఆచార, వ్యవహారములు, మూఢనమ్మకములు మెండు. వారు రొట్టెకై కాయకష్టపడువారు. బీదభూమిక నేలల కేరుకొనక వాటిని వారు పూర్వమునుండి పండింపగల్గిరి. వారు టీ యాకును ఉపయోగించుటలో ప్రథములు. పచ్చియాకును ఎండనెండించి ఉపయోగించువారు. మత్స్యములను తూకముద్వారాగాక కొలతగ్లాసులతో కొలచి అమ్మువారు. వాటిని కడుశ్రద్ధతో కొలనులలో పైచి పెంచువారు. వారిపండుగబల్లలను ఉప్పుతో మాగిన బాతులు అలంకరించవలెను. అమ్మకములందు అవాస్తవము లుండెడివి. ప్రతిదుకాణము నందు ఒక విగ్రహ ముండును. అది ధనమున కధిదేవత. ప్రతిఉదయమున ఆవిగ్రహము నెదుట దీప ధూపముల నెరవేర్తురు. "కనీసము మూడు దుకాణములకేని వెడలి బేరమాడి ధరను నిర్ణయించు"మను నీతి వారల పరిపాలించుచుందురు.

వారివైద్యము మహోన్నత కెందియుండెడిది. హిందువులవలె వారు నాడిని స్పృశించియే వ్యాధిని నిర్ధారణజేయువారు. ఘోష స్త్రీలను పరదాచాటున ఉంచి, వారిమణికట్టుకు పట్టుదారముగట్టి, ఆదారమును స్పృశించియే వ్యాధిని నిర్ధారణచేయగల్గిన వైద్యనిపుణులను చైనాదేశము గల్గియుండెను. వ్యాధి కుదిరినపక్షమునను డబ్బు పుచ్చుకొనువారు. పెద్దపులి ఎముకలు, సర్పచర్మము, జానిమలముతో నేత్రాంజన మొకటి తయారుచేయువారు. రోగులు తాజామూలికల లోని కషాయము గాచి పుచ్చుకొనువారు. కాని వారి శస్త్రచికిత్స కొంత అజ్ఞానముతో గూడియుండెడిది. చికిత్సకుడు వ్రణములను సూదితో రంధ్రముచేసి, చీమువచ్చుపక్షమున, ఆచీమురాకుండుటకు వల్లని మలామును అంటించుదురు. చీము పోవుచో దేహమందలి శక్తి పోవునని నమ్మిక. దుష్టపదార్థమైన చీము వేరొకరంధ్రము చేసికొని వచ్చుచున్న, అచట మరొకపట్టీ వేతురు. వైద్యుడు శుభలగ్నమందు, చంద్రపక్షమందు మూలికల సంగ్రహించ జాగరూకుడైయుండును. వారికి పాలయొక్క విలువ తెలియక ఆహారముగా నుపయోగించు వారు కారు. జున్ను, వెన్నదీయు టెట్టిదో అసలె వారికి తెలిసెడిది గాదు.

రాత్రిళ్లు వారిపట్టణద్వారములు మూతవేయబడియుండెడివి. ఎవరైన రేయి వీధిని పోవలయుచో, తమనామముగల దీపమును బట్టుకొని వెళ్లవలెను; ఇట్టి లాంతరు లేకుండ జెయిల్పక్షమున బంధించువారు. కొన్ని వీథుల గుంట మొరకలుండి కష్టముగా నుండెనది.

వారికి విద్యయందు ఆసక్తి లేకుండెను. ఏకొద్దిమందియో ఉన్నత విద్యకై శ్రమపడువారు. అట్టి ఉన్నతవిద్యకు గావలసిన గ్రంథములు కొద్ది షిల్లింగులకే కొనగల్గెడివారు. వారికి ఉద్యోగములందు ఆసక్తి లేకుండెను. పాఠకప్రజనము ధనికులమధ్య ఎట్టివివాదములును లేకుండెను. వ్యక్తుప్రయాసలకోర్చిన బోధనాపద్ధతి అక్కరలేకుండెను. విద్యయున్నచో దొంగతనము చేయు తెలివిగామారి, దొంగతనములు జేయు నని వారివిశ్వాసము. వారు జ్ఞానమునకు స్థానము మెదడుకు బదులుగా గర్భకోశమని తలతురు.

బాలురకన్న బాలికల ఉత్పత్తియే మెండు. అందుచే, స్త్రీని తక్కువభావముతోనే చూచువారు; కాని వారియందు నిర్దాక్షిణ్యము చూపుటలేదు. ముఖవికాసమునకు బదులు పాదపుష్టియే స్త్రీలసౌందర్యమును నిర్ణయించుచుండును. అందుకై ముక్కాలిపీటపై పాదముల నునిచి వీక్షింతురు. ఇందుకై ఎట్టి అభ్యంతరమును లేకుండ దారినబోవు వారెవరైన వచ్చి చూడదగును. చిన్నిపాదములను సౌందర్యలక్షణముగా, లక్ష్మీచిహ్నముగానెంతురు. స్త్రీలు ముఖములను సుగంధపుపొడులతో దట్టముగానద్దువారు. వారు దుస్తులు మొదటినుండి చాల మార్పులుగలిగియుండెను. వారిచిత్రకళ త్వరితగతిని అభివృద్ధి జెందెను. మంచితరగతి గృహములు ఇటుక, పెంకులతో నిర్మించుకొనువారు. వయస్సే వారిమర్యాదల నిర్ణయించును

వారు పెండలకడ పరుండి, పెండలకడనె మేల్కొనువారు. ఇంతకుపూర్వము యజమానితోపాటు సేవకుడును మరికొంత మందు దిరి నలంకరించవలసెడిది. వారి ఆరోగ్యము దీర్ఘశ్వాసలందు, ఉదయవాయుసేవనమందు, ప్రతిరెండు ఘంటలకును ముమ్మారు ఉమ్మిని మ్రింగుటయందు, కొన్ని ఆసనములందు నిమిడియుండెడిది. క్రీ. పూ. ఐదవ శతాబ్దమున ఒక హోతాదు ఔషధమిచ్చి నిస్పృహంజేసి శస్త్రచికిత్స చేయగల్గెడివారు. బాలురకు పెద్దలపై అభిమానము మెండు. వృద్ధురాలు గొట్టిన పిల్లలు ఏడ్తురు. వృద్ధురాలైనందున ఇకముందు కొట్టలేదను విచారముచే ఏడ్తురట.

క్రీ. పూ. ౧౦౦. లో ఒక పీరురిచే రథము కనిపెట్టబడెను. సుయ్‌జన్ అనువాడు కర్రసంఘర్షణచే అగ్నిగల్గుటని కనిపెట్టెను. యుగచోరి కర్రలతో గుడిసెల నిర్మించుట బోధించెను. పులిని వేటాడుట, వలవేయుట మొదలైనవాటిని బోధించెను.

వారికి పెద్దదిక్కులకు పిశాచములందు గొప్పనమ్మకము గలదు. నీకటివూలల దయ్యములుండునవియూ, దారినపోవువారిని గ్రసించునవియూ వారు భీతిల్లుదురు. అందుకై వాటికి భోజనము, పానీయముల నర్పించుచుందురు. మరణానంతరమందు జీవకుటుంబమందు మను కారము లేనిచో, వాటిఅభివృద్ధుల గనిపెట్టుచుండునని నమ్ముదురు. చైనాలో మృతమానవాత్మలవలెనె, మృతమృగాత్మలు, పిల్లలలో ప్రవేశించెడినట. వాన్కీంగు రాజప్రతినిధిని చిన్నతనమున మరణించిన మర్కటమొకటి ఆవేశించెను. అది అతనితండ్రి గృహములో నుండి అతని జన్మకాలమందు స్ఫురించెను. అతని చేష్టలు దానివలె యుండెను. అతని శరీరము దానివలె గన్పించెను. టాయిషాన్ అను పర్వతము గలదు. అందలిరాతిని వారిగృహాంతరముల నిల్పిన పిశాచబాధ యుండదని తలతురు. పిశాచముల పోషించుటలో చైనావారు తెల్లకాగితముల నుపయోగింతురు. దహనసంస్కారమునకు ఒకకోడిని శవముపై నుంతురు. అది జీవిని గృహమునుండి వల్లకాటికి తీర్చునని అభిప్రాయము. మరణమందగానె మతాచార్యులు పిశాచముల కొరకు అతని సమాధిస్థలము గుణించి వ్రాయుదురు.

పూరగాయల తినువారు దీర్ఘకాలము జీవింతురనియూ, మాంసభక్షకులు ధైర్యశాలులగుదురనియూ, ధాన్యముపై జీవించువారు విజ్ఞానులగుదురనియూ, వాయుభక్షకులు దైవబుద్ధిశాలులగుదురనియూ వారిగ్రంథములు చెప్పుచుండును. ఉద్యోగులు లంచగొండివారు.

Chrysanthemum అను పుష్పమును చైనావారు ఎంత దివ్యముగా చెంతురు ; అది ఆకురాలు కాలమందె పుష్పించుటచే కారణమైయున్నది. ఏదేశీయులును వారి ధారణాశక్తికి పోటీ రాజాలరు.

కన్ఫ్యూషియస్ చైనా ఆదర్శపురుషుడు. అతను నవీన రాజ్యమైన షాంటంగులో క్రీ. పూ. ౫౫౧ లో జన్మించెను. అతడు దుస్తులందు, ఆహారమందు ప్రత్యేకశ్రద్ధగల్గి యుండెడివాడు. భోజనానంతరమందు కొంతముక్కను నములుచుండువాడు. "గొప్పపర్వతమేని పాడిగావలె ; బలవత్తర కిరణమేని విచ్ఛిన్నము ; విజ్ఞానియూ మొక్కవలె నశించును" అని తుదిపాటగా పాడిన విజ్ఞానవేత్త; ఆకాశమును, స్వర్గమును, భూమిని పితృదేవతల నుపాసించుటే చైనీయుల మతమందలి ప్రాముఖ్యము. అదృష్టము, పిశాచముల నమ్మువాడు. వేదాంత శాస్త్రమును తెలిసికలవారే గాని నీతిశాస్త్రమున శ్రద్ధజూపరు. బాలికలు సాధారణముగా ౧౫ మొదలు ౧౭ వత్సరమందు, బాలురు ౧౬ మొదలు ౨౦ లో వివాహమాడుచుందురు. సమీపబంధువుల, ఒకేగృహనామము గలవారలను వివాహమాడరు. వారికి ద్వితీయవివాహములు నిషిద్ధము. జీవించినవారివలె మృతులను సేవింతురు. ౬౫ క్రీ. శ. లో మింగ్ టి అను చక్రవర్తి స్వప్నమొకటి గాంచెనట. "పడమరగాలులో మనిషి కన్పించి అతనికోర్కెల తీరగలందులకు బౌద్ధ రాజులవారిని తెచ్చెట్టు పర్వతములనుండి దక్షిణముగా పంపినట్లు అతడు బుద్ధమత విద్వాంసుల, ముగ్గురు హిందువుల, కొన్ని సంస్కృత గ్రంథముల తెప్పించెను. ఇదియే విగ్రహారాధనకు చైనాలో ప్రథమము.

కన్ఫ్యూషియస్ మతమునకు ఐదుముఖ్య సూత్రములు : కరుణ, సత్యము, మంచినడత, జ్ఞానము, మంచివిశ్వాసము ; ఐదు సంబంధములు :— రాజు - సత్యము, పెద్దసోదరుడు - చిన్నవాడు ; భార్యభర్తలు ; తండ్రి - కొడుకు ; స్నేహితులు. ఇవి పవిత్రబంధములు. నీయందు అవలంబించబడిన క్రియ నీ తోటుల యెడ పరులందాచరించకు. హానిని న్యాయముతో పోరాడుము ; దయను దయతో చూపుము. కన్ఫ్యూషియస్ దయ్యములను నమ్మును. జీవుడు మరణానంతరమందు కొంతకాలముండి నశించుననును. పితృవుల పూజింపుమనును. ప్రతికుటుంబము ఐదు కోళ్ళను, ఐదు పందుల పెంచియుండ గోరును. అల్పత్వములో గొప్పదనము గాంచుమనును. ఉత్పత్తిచేసి విడచుట ; ఉత్పత్తిచేసి పోషించుట ; క్రియచేసి ఫలితము గోరకుండుట ; విస్తరింపజేసి త్రెంచకుండుట అనునవి మాతృసూత్రములు ; దుర్మార్గుల సన్మార్గుల పనికరములని చెప్పెను. స్థూల, సూక్ష్మ కారణములై ఆత్మ మూడువిధములందురు. మనిషిని నమ్మకున్న నీపనిలో నుంచకు ; పనిలోనున్న నమ్మకుండ నుండకను నీతిగలదు. మానవుడు సాధ్యము గోలుటలేదు - అతడె గోలబడుచున్నాడను నీతి గలదు.

వారిలో విశేషములు గలవు :— ఎత్తువీరముగల మర్యాదస్థుడు గలడు. తెల్లవస్త్రము పాడుము. కూర్చుండినప్పుడు ఊరకుండుము ; నీశాకోక విలువ. (౨) నీవెంట ఎన్నిమైళ్లు వెంటాడును ; గృహాంతరములకు మాత్రము నీవెంటరాలేదు - నీధావు. (౩) సగరెల్ల భిక్షగాడు, లేదా రాజు ; నటకుడు.

చైనావారి లోకోక్తులు :— అధిక కష్టములేక సత్కార్యము చేయబడదు (౨) బ్రతుకు చావులు విధిపైని, నీసభాగ్యములపైని, స్వర్గేచ్ఛపైని ఆధారపడియుండును. (౩) వ్యాధికుదుర్చుటకుగాని కోపతాపములేదు ప్రాతవల్లగాదు. (౪) దురాశ హృదయదుఃఖము (౫) అదృష్టవంతునికి దక్కనిగాలి (౬) అదృష్టముదప్పిన దుఃఖించ లాభములేదు (౭) కొన్నికాలముల మేఘములు చెంతనెట్టియూ వర్షించవు. (౮) పట్టుదలమీద ఇనుముచేసి పిండిచేయదగును. (౯) దూరాలోచనచే ప్రతిక చక్కబడును. (౧౦) ఆకురముతో చేయబడునది వివాహము. (౧౧) అనేకవృత్తుల గలవాడు కుటుంబమును పోషించలేడు (౧౨) అందని దానికై చేయిచాచకు. (౧౩) చెడ్డవంట మంచి భోజనమును చెఱచును (౧౪) ఉద్యోగికి నీతి, నియమము లేదు. (౧౫) నీతిగల్గియుండుట, B భాగ్యత, C శ్రద్ధలు ఉద్యోగి ధర్మములు. (౧౬) న్యాయస్థానము చెడ్డసుంట. (౧౭) అధికారులకు కరుణ, దయ్యమునకు దయ లేదు. (౧౮) ఆకస్మాత్తుగా న్యాయస్థానమునకు పోవుట

పరిపక్వము లేని హైటెకు లాగలేవు. (౧౯) నీవాక్చాతుర్యముతో ధనమును గోల్పోదువు. (౨౦) పెద్దదబ్బుకై చిన్నదబ్బు వదలకలేను. (౨౧) అప్పులున్నవాడు భావియందును కష్టపడుననెను. (౨౨) వర్తమానమును భూతకాలముతో పోల్చకు. (౨౩) సద్గుణులరుదు. (౨౪) ఇద్దరే సత్పురుషులు — ఇంకను పుట్టనివాడు - మృతిచెందినవాడు. (౨౫) గర్వి కనేక తప్పులు (౨౬) తెలివిగలవాడు తలవూపుట గ్రహించు (౨౭) సత్పురుషులు చాలా బాధపడుదురు. (౨౮) వృద్ధునిపలకా లేకున్న పోరబాట్లు హెచ్చు. (౨౯) ఒకనోట్లో రెండు నాల్కలు. (౩౦) అధికారుల, వ్యాపారుల, విధవల కోపపెట్టకు. (౩౧) పతివ్రతయింటిలో తొమ్మండుగు రాడవాండ్లు అసూయపరులే (౩౨) జిత్తులమారి భార్యను ఏమి భయపెట్టుగాని దెబ్బలుమాత్రము. (౩౩) భాగ్యవంతుని ఉంపుడుకత్తెకన్న లేదవాని భార్యగా మేలు. (౩౪) తలిదండ్రులు పిల్లల తప్పు లెన్నరు. (౩౫) సోమరులు, పోస్తపాదములు. (౩౬) గట్టిన్నేహితుడు ఖజానె (౩౭) జూదము, నల్లమందు, ధూమపానము దుష్టములు. (౩౮) భాగ్యవంతులకు బాధ లేదలకు శాంతి. (౩౯) కొంగ తనవూచే భాగ్యవంతుడైన చాలకాలము అనుభవించలేడు. (౪౦) డబ్బు నేరములను కప్పుకుండి. (౪౧) లేదవానకై స్వయంకృషి, భాగ్యవంతుడుకైన మంచిబుద్ధి లేదకు. (౪౨) ఆరోగ్యమైన పేదరికము అవమానకరము. (౪౩) మందిహూడపెట్టు సౌఖ్యము - చెడు హూడపెట్టు దుఃఖము. (౪౪) అంతరాత్మనుగూర్చి మాట్లాడుచున్న తింపిలేని నాడవసుదువు. (౪౫) మానవజీవితము గాలిలోని దీపము (౪౬) అధికారి భార్య చనిపోవ జనము పోగగుదురు - అధికారి చనిపోవ ఎవరు రారు. (౪౭) ధర్మమును గోల్పోవుటకన్న దేహము గోల్పోవ బాగు. (౪౮) మరొక భార్యవచ్చును గాని తల్లిపోవ మరొక తల్లి రాదు. (౪౯) మతాచార్యుడు జన్మగ్రంథము చదువుగాని అర్థముచేసికొనలేడు. (౫౦) తల్లిదండ్రుల మఱవి గుడికిపోవ పుణ్యము లేదు. (౫౧) యాత్రకు పోవుటకన్న ఇంటికడ నొక సత్కార్యముచేయుట మేలు"

వారి నీతిశాస్త్రములను హిందువుల నీతికి చాలవఱకు పోలికయున్నది. వారికి మనకు అన్నివిధముల చాల సన్నిహిత సంబంధము గలదని చెప్పనగును.

శ్రీ అవ్వారి గురు స్మృతి

వేమల సూర్య సత్యనారాయణ

గురునింగూర్చిన వీని గొప్పఋణముం గొప్రంపుపోట్లాటలో
సరదాగా జముకట్టినారుకథ "వత్సా! శిష్యచూడామణీ!
భరమౌ మాదుఋణమ్ము దీర్చి" తని దేవా! ఇంక పాపమ్ములే
దిరపాసద్గతి నిమ్ము మాగురున కీవే వేనవేల్వందనాల్.

ఇతఁడు పేరేని మీకు నచింపఁడచట-నయనములఁజూచియే ఫలానాయటంచు
జన్మధన్యత నెంచి గౌరవించగనువలయు-దీని మఱచినచో నప్రతిష్ఠ మీకు.

అమ్మబాదుగులను జూపి ఆపెతృప్తి-గోరి యది పరమార్థమన్ కోర్కెతోడ
వెడలినాడ వుద్యోగమ్ము వీడి వీడు-తీరమేలేని మాతృభక్తికి "నమోస్తు."

కౌమరు లోలుకంగనే నాది కుఱ్ఱలకట-ఓ న మాలను దిద్దించి ఓపికమెయి
చదువు గఱపెడి నీకు విశ్రాంతి యేది?-దృఢతరమ్మైన దేశభక్తికి "నమామి".

పదిపెద్దలేని చేటలు లాగలేవు. (౧౯) నీవాణిజ్యముతో ధనమును గోల్పోదువు. (౨౦) పెద్దదబ్బునై చిన్నదబ్బు వదలకలేను. (౨౧) అప్పులున్నవాడు భావియందున కప్పపడునమె. (౨౨) వర్తమానమును భూతకాలముతో పోల్చుకు. (౨౩) సద్గుణములరుదు. (౨౪) ఇద్దరే భర్తృవరులు — ఇంకను పుట్టనివాడు - మృతిజెందినవాడు. (౨౫) గర్విక్క సేక తప్పులు (౨౬) తెలివిగలవాడు కలపూపుము గ్రహించు (౨౭) సత్పురుషులు చాలాబాధపడుదురు. (౨౮) వృద్ధునిపలకో లేకున్న పొరబాట్లు హెచ్చు. (౨౯) ఒకనోట్లో రెండు నాల్కలు. (౩౦) అధికారుల, వ్యాపారుల, విధవ కోపపెట్టకు. (౩౧) పతివుండిలో తొమ్మండుగు రాడవాండ్లు అనూయపరులే (౩౨) జీతములమారి భార్యను ఏమి భయపెట్టదుగాని దెబ్బలుమాత్రము. (౩౩) భాగ్యవంతుని ఉంపుడుకత్తెకన్న బీదవాని భార్యగా మేలు. (౩౪) తలిదండ్రులు పిల్లల తప్పు లెన్నరు. (౩౫) సోమరులు, హస్తపాదములు. (౩౬) కట్టిన్నసోకును ఖజానె (౩౭) జూదము, నల్లమందు, ధూమపానము దుష్టములు. (౩౮) భాగ్యవంతులకు బాధ బీదలకు శాంతి. (౩౯) కొంగ తనవుంచే భాగ్యవంతుడైన చాలకాలము అనుభవించలేడు. (౪౦) డబ్బు నేరములను కప్పుకుంది. (౪౧) బీదవానికైన స్వయంకృషి, భాగ్యవంతునకైన మంచిబుద్ధి లేదు. (౪౨) ఆరోగ్యమైన పేదరికము అవమానము కాదు. (౪౩) మందిమూడ్చిపెట్టు సౌఖ్యము - చెడు కూడబెట్టు దుఃఖము. (౪౪) అంతరాత్మనుగూర్చి మాట్లాడుచున్న అంతులేని గాడ వనుదురు. (౪౫) మానవజీవితము గాలిలోని దీపము (౪౬) అధికారి భార్య చనిపోవ జనము పోగగుదురు - అధికారి చనిపోవ ఎవరు రారు. (౪౭) ధర్మమును గోల్పోవుటకన్న దేహము గోల్పోవ బాగు. (౪౮) మరొక భార్యవచ్చును గాని తల్లిబోవ మరొక తల్లి రాదు. (౪౯) మహాచార్యుడు జనగ్రంథము చదువుగాని అర్థము చేసికొనలేడు. (౫౦) తల్లిదండ్రుల మఱది గుడికి బోవపుణ్యము లేదు. (౫౧) యాత్రకు బోవుటకన్న ఇంటికడనొక సత్కార్యము చేయుట మేలు"

వారి నీతిశాస్త్రములను హిందువుల నీతికి చాలవఱకు పోలికయున్నది. వారికి మనకు అన్నివిధముల చాల సన్నిహిత సంబంధము గలదని చెప్పవచ్చును.

శ్రీ అవ్వారి గురుస్మృతి

వేములసూర్య సత్యనారాయణ

గురునింగూర్చిన వీని గొప్పఋణముం గొప్రంపుపోట్లాటతో
నరదాగా జమకట్టినారుకథ "వత్సా! శిష్యచూడామణీ!
భరమా మాదుఋణమ్ము దీర్చి" తని దేవా! ఇంక పాపమ్ములే
దిరవాసద్గతి నిమ్ము మా గురున కీవే వేనవేల్వందనాల్.

ఇతేఁడు పేరేని మీాకు నచింపఁడచట-నయనములఁజూచియే ఫలానాయటంచు
జ్ఞాపకముంచుకొంచి గౌరవించగనువలయు-దీని మఱచినచో నప్రతిష్ఠ మీాకు.

అమ్మబాదుగులను జూపి ఆపెత్తృప్తి-గోరి యది పరమార్థమన్ కోర్కెతోడ
వెడలినాడ వుద్యోగమ్ము వీడి నీడు-తీరమే లేని మాతృభక్తికి "నమోస్తు."

కొమరు లొలుకంగనే నాది కుఱ్ఱలకట-ఓన మాలను దిద్దించి ఓపికమెయి
చదువు గఱపెడి నీకు విశ్రాంతి యేది?-దృఢతరమ్మైన దేశభక్తికి "నమామి".

నాఁడు వల్లూరిరావు వినాయకునకు-మందిరమువలదన విని కుందికుంది
అగ్నిలో బడినట్లు లుద్విగ్నమతిని-నీవు శుష్కించి శోకించినావె! నీదు
దివ్యతమమగు దేవభక్తిని "భజామి."

కాఁటరావు పురాధీశుకవివరుఁడగు-రామశాస్త్రికి నీదివ్యనామధేయ
మహహా! "సుబ్బయ్య నాపేర"టం చొకప్పు-డెంత చక్కఁగఁ జెప్పితోయీ!
వినయగరిమమ్మునకు నతుల్ వేనవేలు.

[త్వదీయ

ఆక లెఱుఁగక, అన్నమం దాన లేక-కనులుమూయక గ్రుక్కఁద్రిప్పఁగకను శిష్య
సంస్కృతిని బ్రోచినావె అచ్చటను నీదు-శిష్యవాత్సల్య మది చిరంజీవియగుత.

గోష్పదక్షేత్రమున ననుకూలనరణి-నభిషవస్నానమాఁగినా నదరువలదు
నీవెఱుంగనిక్షేత్ర మొందేనికలదె?-దివ్యభాగీరథీ ప్రవంతికకు శుభమె?

మీ యవ్వన్ కడ జూడలేదను భయంబేతప్ప యింకెవ్వి నీ
ప్రాయాణమ్మున బెంగఁ గూర్పవుగదా! పాపాత్ము లెవ్వారు నిన్
డాయగ రారుకదా! మహాత్ములెపుడున్ భావించుచున్నార! నీ
కేయేలోపము లేక బ్రోతురుకదోయీ! దివ్యవాగ్వైభవుల్.

వేదంవా రిదు స్వాగతమ్ముగొనుచుఁ, బీరేశలింగమ్ము వ
స్తాదా తిర్పతిశాస్త్రిగారు నిడు నందశ్రైన టీపార్టిలో
నేదే నొక్క భవద్యశస్సుమము వీలేమైనచో భారతీ
పాదమ్మందున నాంధ్రపత్రికకునే బంపింపుడీ దేశికా.

మామా మాటలకేమిగాని మదిలో మాహేశ్వరీ పూజచే
దామే న్వీడిన కైమునన్ భవదుదంతమ్మంతయున్ వించు న
ట్టే మూర్ఛిల్లెను, మంచిభావములకవే వీనచ్చనేలేదు, అ
బ్బా! మాంద్యమ్మును దాల్చె, మొద్దయె, సిరాప్రాణమ్ము పర్వెత్తె, నా
నా మర్యాదలజూచు నాకలముకున్ గాల్లాడవాయెన్ గురూ!

ఆంధ్రసాహిత్యపరిషత్తునందు నీవు-వత్తువు, ఉపన్యసింతువు, పండువగును
చూతుననుకొని పరిషదస్తోకచరిత-వినుతినేసెదు నింతలో పిడుగువడియె.

('అవ్వారిస్మృతి'నుండి)

ఆంధ్ర దేశార్థికాభ్యుదయము

జంధ్యాల వెంకటసోమయాజులు

హిందూదేశమునం దన్ని రాష్ట్రములకంటెను ఆంధ్ర రాష్ట్రపు ఆర్థికస్థితి అతిదీనస్థితియం దున్నదని అందరును ఎరిగిన విషయమే. ప్రపంచమున వివిధదేశములవారలును, హిందూదేశమునందుకూడ మిగత అన్నిరాష్ట్రములవారలును తమ తమ దేశముల రాష్ట్రముల ఆర్థికాభివృద్ధికి సర్వవిధముల ప్రయత్నములు సలుపుచుండ, ఆంధ్రదేశమున నాయకులందరును మిగత ప్రాంతములయందు దినదినము జరుగుచున్న మార్పులను గుర్తెరిగియు, తమ రాష్ట్రపు ఆర్థికపురోభివృద్ధికి తోడ్పడకయుండుట చాల శోచనీయము.

ప్రపంచ ఆర్థికపరిణామము దినదినము చిత్రవిచిత్రమైనమార్పుల నొందుచుండుట ఎల్లరకును విదితమే. కాని ఆర్థికప్రపంచమున గత నాలుగైదు సంవత్సరములనుండి జరుగుచున్న మార్పులు చాల అసామాన్యము. ప్రపంచమంతయు ఆర్థికదుస్థితిని తగుల్కొనుటచే మానవజీవితము చాల దుర్భరముగనున్నది. ౧౯౧౮-వ సంవత్సరపు యూరపు ఘోరసంగ్రామానంతరమున నానాజాతిసమితి ప్రతిష్ఠాపనవలన యుద్ధము పూర్తిగ నశించినదనియు, నవనాగరికతాసౌఖ్యమున జీవితములు శాంతియుతముగ గడుపవచ్చుననియు పలువురు ఆశపడిరి. కాని గత సంవత్సరమునుండి రాజకీయరంగమున జరుగుచున్న మార్పులవలన దీర్ఘాలోచనాపరు లందరును, నవనాగరికతాసౌఖ్యములు స్వప్నగతము లగునేమో యనియు, మానవజీవితములు మరల కసాయివారల హస్తగతము లగు ననియు భయపడుచున్నారు.

ప్రపంచశాంతిని నెలకొల్పి, మానవులను ఉన్న శోకయములకు దూరముచేయుటకై కూర్చబడిన 'వార్సెయిలుసంధిపత్రము'ను హిట్లరుగారు నష్టపరచిరి. ప్రపంచమంతయును ఏకగ్రీవముగ ఖండించుచున్న మహాన్యాయములు దైవమునకే ఎరుక అన్నచందమ్మున ముస్సోలీనిగారు ఆర్థికబలము, అంగబలములేని అబిసీనియాపై దాడివెడలిరి. నానాజాతివారల ఆంక్షలు ముస్సోలీనిగారిని అణుమాత్రమైనను బెదరించుటకు చాలకున్నవి. మంచూరియాను హస్తగతముచేసికొని జపానుం తమ ప్రాంగణము లేనని జపానువారు గాయకొనియున్నారు.

ఇట్లు రాజకీయరంగమున పలువిధములగు అరాజకములు ప్రబలుచున్నప్పటికిని అన్నిదేశములవారలును తమతమదేశముల ఆర్థికపురోభివృద్ధికి విశ్వప్రయత్నములు చేయుచున్నారు. బ్రిటనువారు బంగారు ప్రమాణమును వదలి తమదేశమునందు పరిశ్రమలను అభివృద్ధిచేయుటకును,వారి దిగుమతులు పెంపొందించుటకును, సర్వప్రయత్నము లొనర్చుచున్నారు. అమెరికాయందు రూజువెల్టుగారు (National Recovery Act) ఒక చట్టము కేర్పరచి, తమదేశమునందు ముడివస్తువుల ధరలు పెంచుటకును, పరిశ్రమల నభివృద్ధి నొందించుటకును పలువిధముల ప్రయత్నము లొనర్చుచున్నారు. ఫ్రాన్సు, జర్మని మొదలయిన దేశములయందుగూడ అట్టిప్రయత్నములు జరుగుచున్నవి.

ప్రపంచమున, మిగతదేశములయందు ఆర్థికదుస్థితిని బాపుటకు పలువిధములగు ప్రయత్నములు జరుగుచుండ, హిందూదేశమున అట్టి ప్రయత్నము లేవియు జరుగుటలేదు. పరిశ్రమలన్నియు చాల దీనస్థితియందున్నవి. ముడివస్తువుల ధర లన్నియు చాలతక్కువగ ఉన్నవి. కాని హిందూదేశమునందుకూడ వివిధరాష్ట్రములయందు పరిశ్రమలను అభివృద్ధి నొందించుటకు ప్రయత్నములు జరుగుచున్నవి. ప్రత్తిమిల్లుల పరిశ్రమ నానాటికి క్షీణించుచున్నదని డిబెంచర్ల మూలమున ధనము ప్రోగుచేసి పరిశ్రమను నిలదీయునిమిత్తము బొంబాయిరాష్ట్రమున ప్రయత్నములు జరుగుచున్నవి. హిందూదేశమునందున్న సిమెంటుకంపెనీ లన్నిటిని కలిపి ఒక పెద్దకంపెనీగాచేసి పరిశ్రమను అభివృద్ధిచేయుటకు ప్రయత్నములు చాలవరకు పూర్తిఅయినవి. కలకత్తాయందు జనుపరిశ్రమ నిలదీయుటకు ప్రభుత్వమువారును, అనధికారవర్గమువారును విశ్వప్రయత్నము లొనర్చుచున్నారు. దక్షిణదేశమునకూడ మైసూరునందు ఉక్కుపరిశ్రమ, సిమెంటుపరిశ్రమ, తదితరపరిశ్రమలు అభివృద్ధి నొందించుటకు పలువిధములగు ప్రయత్నములు జరుగుచున్నవి.

ఇట్లు హిందూదేశమునందు వివిధరాష్ట్రములయందు ఆర్థికదుస్థితిని బాపుటకు ప్రయత్నము జరుగుచుండ, ఆంధ్రదేశమున ఆర్థికపరిస్థితులు అతిహీనస్థితియం దున్నప్పటికిని, ఎట్టివిధమైన ప్రయత్నములును జరుగుటలేదు. మిగతరాష్ట్రములకంటె మనరాష్ట్రమున ఆర్థికాభివృద్ధికి తోడ్పడు సాధనములు మెండుగ కలవు.కాని వాటి నెవ్వరు సరిగ గమనింపకపోవుటచే ఆంధ్రుల ఆర్థికజీవనము నానాటికి క్షీణించి పోవుచున్నది.

ఆంధ్రమాత సకలైశ్వర్య సంపన్నురాలు. ఆంధ్రదేశమున మంచి సారవంతములగు భూములు మెండుగ కలవు. డెల్టాభూములయందు సమస్తమైనపంటలును పండును. మానవజీవితమునకు ముఖ్యముగ కలయు ఆహారపదార్థము లన్నియు మనరాష్ట్రమున పండుచున్నవి. సమస్తఫల సముదాయములు పండుచున్నవి. మనరాష్ట్రమున రాళ్లపోకల నిమిత్తమై చాల ప్రాంతములయందు ఇసుకదారులు కలవు.

నౌకాయాత్రకు ఉపయోగించు నదులు, కాలువలు కలవు. వ్యాపారము ఎక్కువగ సాగుటకు అనుకూలముగ నుండు పట్టణములు మెండుగ కలవు. ఈపట్టణములన్నిటికిని రాకపోకలకు రహదారిబాటలు కలవు. విదేశవ్యాపారమునుకూడ చాలవిలుగ జరుపుటకు వీలయిన రేవుపట్టణములు గలవు. మనదేశమున ఒకప్రాంతమునుండి ఇంకొక ప్రాంతమునకు సరకులను సులువుగను, తక్కువఖర్చులతోడను తీసికొనిపోవుటకు సరియైన రాకపోకల సౌకర్యములు కలవు. అన్నివిధముల ధాన్యములు, సమస్తఫలములు పుష్కలముగ పండును. మనరాష్ట్రమున పెద్దపెద్దపరిశ్రమల నభివృద్ధినొందించుటకు తగు సదుపాయములు కలవు. చేతిపరిశ్రమలుకూడ మెండుగకలవు. పూర్వమెన్నడో ప్రపంచమునందంతటను సుప్రసిద్ధికాంచిన కలంకారిఅద్దకము, రత్నకంబళ్ళను చేయుట మొదలయిన పరిశ్రమలు నేటికిని తమయున్నతస్థానమును నిలబెట్టుకొనుచున్నవి. సమస్తవిద్యలయందును, సమస్తకళలయందును సంపూర్ణపాండిత్యమును గడించి, ప్రపంచవిఖ్యాతిని గాంచిన మహనీయు లెందరో ఆంధ్రులయందు గలరు.

ఇట్లు సకలసంభరితమైన ఆంధ్రావనియందు నేటి ఆంధ్రులఆర్థికస్థితిగతులను విచారింప గర్భనిర్భేదకముగ నుండును. ఎచ్చట చూచినను కర్షకులందరును ఆర్థికదుస్థితిని తగుల్కొని దినదినము కృశించుచున్నారు. వారిజీవనము లన్నియు చాలదుర్భరముగ నున్నవి. ధాన్యముల ధరలు తగ్గుటచే కర్షకుల జీవనము అధఃపతన మయ్యెను. వారి భూములపై వచ్చు ఆదాయము ఖర్చులకును, పన్నులకును సరిపోవుటలేదు. ప్రకృతికూడ మనరాష్ట్రముపై అతిక్రూరదృష్టులను బరపుటచే దత్తమండలములందునను, తదితరప్రాంతములయందునను అతివృష్టి అనావృష్టి దోషకారణములవలన అతిదారుణమగు కాటకములు ప్రబలుచున్నవి. పశువుల గ్రాసముకూడ బహుదుర్భరముగ నున్నది. సస్యసంపదలు సరిగలేకుండుటను, పరిశ్రమాభివృద్ధి లేకుండుటను కార్మికులనేకులెందరో జీవనోపాధిగానక మలమల మాడుచున్నారు. బీదసాదల స్థితి చెప్ప నలవికాదు. పనిలేని విద్యార్థుల సంఖ్య క్రమముగ పెరుగుచున్నది. మనరాష్ట్రమునుండి ఎగుమతులు క్రమముగ తగ్గుచు, దిగుమతులు హెచ్చుచున్నవి. పరిశ్రమలన్నియు అతిహీనస్థితియందున్నవి. రాజమండ్రియందు పేపరుపరిశ్రమ నామమాత్రావశిష్టమైయున్నది. బందరునందు పంచదార ఫ్యాక్టరీ తాత్కాలికముగ నిరుపయోగింపబడినది. తాడేపల్లి బట్టలమిల్లు ఆంధ్రేతరుల హస్తగతమయ్యెను. ఆంధ్రరాష్ట్రమునుండి ప్రతిదినము ఇతరదేశములకును, ఇతరరాష్ట్రములకును అనేకలక్షల రూప్యములు పోవుచున్నవి. విదేశపదార్థములను, ఇతరరాష్ట్రములయందు తయారగు వస్తువులను, దిగుమతిచేయుటవలనను, ఇన్సూరెన్సు, బ్యాంకుల మూలమునను మనరాష్ట్రమునుండి ధనము బయటకు పోవుచున్నది.

'అన్నిసౌందర్యములున్నను అయిదువతనము లేదన్నటుల' మనరాష్ట్రమున సర్వసంపదలున్నప్పటికిని, మనరాష్ట్ర ప్రజలు వాటిని అనుభవింప లేకుండుటకు గల కారణములను మననాయకులు విచారింపకుండుట చాల విచారకరము. ఆంధ్రుల పురోభివృద్ధియంతయు ఆంధ్రదేశపు ఆర్థికసంపదపై ఆధారపడి యున్నది కావున, నేటికైన మనఆంధ్రనాయకులు మనరాష్ట్రపు ఆర్థికపురోభివృద్ధికి తోడ్పడుట ముఖ్యకర్తవ్యము.

నేటి ఆంధ్రుల ఆర్థికదుస్థితికి కారణములు మెండుకలవు.

౧. ప్రథమమున రాజాశ్రయము లేనిది ఆర్థికాభివృద్ధి కలుగుట దుర్లభము. ఆంధ్రులకు ప్రత్యేకరాష్ట్రము లేకపోవుటయే ఆంధ్రుల ఆర్థికాభివృద్ధికి గొప్ప ఆటంకము. ఆంధ్రరాష్ట్రమునుండి వచ్చు ఆదాయము మనరాష్ట్రమున వెచ్చింపబడక, ఆంధ్రదేశ పరిశ్రమలను సరిగ పోషింపకపోవుటకు ముఖ్యకారణము ప్రత్యేకరాష్ట్రము లేకపోవుట, తుంగభద్ర ఆనకట్టయే ఒకయుదాహరణము.

౨. మనరాష్ట్రమున సర్వవిధములైన ఆర్థికసంపత్తు లున్నప్పటికిని వాటిని మననాయకు లెవ్వరును సరిగ గమనింపకయు, వాటిని సరియైన మార్గమునందుంచి, వాటికి తోడ్పడకయుండుటయు రెండవ కారణము. మనరాష్ట్రమునుండి అనేకరకముల సరకులు ఇతరదేశములకు ఎగుమతి అగుచున్నవి. అవి ఎచ్చటకు పంపబడుచున్నవో, ఎందు నిమిత్తము పంపబడుచున్నవో విచారించువారు నూటికి ఒకరైనను కానరారు. ఇతర దేశములనుండి పెద్దకంపెనీ, ఏజెంట్లువచ్చి మనరాష్ట్రమునుండి కొనుక్కొని పోవుటయేకాని, మనవర్తకులు ఆ వస్తువులను ఎచ్చటకు పంపినయెడల తమకు సరియైన ధరలువచ్చునో విచారింపరైరి. మనరాష్ట్రమునుండి వేరుశనగ, పొగాకు ప్రత్తి మున్నగునవి ఇంగ్లీషు కంపెనీలమూలమున ఎగుమతిఅగుచున్నవి. అందు ముఖ్యముగ ఒకరకము (కంపెనీ పొగాకు) పొగాకును పండించువారు ఈకంపెనీలపై ఆధారపడుచున్నారు. కావున ఈకంపెనీల దొరలు వారిచిత్తమనుసారము పొగాకును కొనుచున్నారు. అందువలన పొగాకు పండించువారు దుర్భరకష్టములకు పాల్పడుచున్నారు. ఇటులనే ఇతరవస్తువులు ఎగుమతిచేయువారలుకూడ కష్టనష్టముల పడుచున్నారు.

౩. మనరాష్ట్రమున పరిశ్రమలేవియు అభివృద్ధి కాజాలకపోవుటయే ఇంకొక కారణము. బందరు పంచదార పరిశ్రమ, రాజమండ్రియందు పేపరుపరిశ్రమ, మరికొన్ని పరిశ్రమలు సరిగఅభివృద్ధినొందని కారణమున ఇతరులెవ్వరు ఏఇతర పరిశ్రమను లేవతీయుటకు ఎట్టి ప్రయత్నములును సలుపుటలేదు. ఇట్లు పరిశ్రమలు అభివృద్ధి కాకపోవుటకు కారణము ఆంధ్రరాష్ట్రమున జాయింటు స్టాకు కంపెనీల మూలమున(Joint stock company) వ్యాపారము చేయకపోవుటయే. ఆంధ్రులకు ప్రత్యేకవ్యక్తిత్వము మెండు. ఆరంభశూరత్వమే కాని కార్యసాధకులతి తక్కువ. జాయింటుస్టాకు కంపెనీలనుస్థాపించినయెడల

వ్యాపారమునకు కలయు వయికము ఎక్కువగ సమకూరుట కష్టము. ఒక్కనివలన అన్నిపనులును సమకూరుట దుస్సాధ్యము. ఇండియానంతను వశపరచుకున్నది ఒక కంపెనీయేకదా. అట్టి కంపెనీలు మన రాష్ట్రమున లేవతీసి వ్యాపారమునకు తోడుపడకపోయిన ఆర్థికస్థితియెట్లు నిలచును? మనరాష్ట్రమున దొరకు ముడివస్తువుల నన్నిటిని మనరాష్ట్రమునందే వివిధపరిశ్రమలయం దుపయోగించుమార్గము లున్న యెడల మనరాష్ట్రపు ఆర్థికసంపత్తుకు కొదువ ఏముండును? ఇట్టి పనులకన్నిటికిని జాయింటుస్టాకు కంపెనీలేకదా మూలాధారము.

౮. మనరాష్ట్రమున బ్యాంకులు సరిగ స్థాపింపబడకపోవుటవలనను, వాటివ్యాపన ఎక్కువగ లేకపోవుటవలనను ఆర్థికాభివృద్ధికి కొంత లోపము కలుగుచున్నది. బొంబాయి, కలకత్తా ప్రాంతములయందు నూటికి సంవత్సరమునకు ఒకటి లేక రెండురూపాయిల వంతున డబ్బును అప్పుఇచ్చినప్పటికిని పుచ్చుకొనువారెవ్వరు లేని సందర్భమున, మనరాష్ట్రమందు ౧౫% లేక ౧౩% వంతున వడ్డీఇచ్చినను వయికముదొరకుటలేదు. మారువాడీలు, షరాబులవలన అనేకమంది చిక్కుపడుచున్నారు. మనరాష్ట్రమందు ఒకటి లేక రెండు బ్యాంకులు స్థాపింపబడెను. కాని వాటివలన నూటికి ఒక్కరైనను ఎక్కువ లాభమును పొందుచున్నట్లు లేదు. సహకారసంఘములు (Co-operative Banks) కోఆపరేటివ్ బ్యాంకులు, అందు లాండు మార్టుగేజి బాంకులు, నిజముగ కర్షకుల ఉపయోగార్థమై స్థాపింపబడినవి. కాని అవి బహుస్వల్పముగ ఉండుటచేతను, వాటియందుకూడ వడ్డీరేట్లు చాల హెచ్చుగ నుండుటచేతను కర్షకులు వాటివలన ఫలితము ఎంతవరకు పొందగలుగుచుండిరో తెలుపుట కష్టము. పరిశ్రమలకు పెట్టుబడిపెట్టి, వ్యాపారమునకు తోడ్పడు బ్యాంకులు లేవని చెప్పవచ్చును.

ఇట్లు అన్నివిధముల నానాటికి అర్థబలమును, అంగబలమును నానాటికి పోగొట్టుకొనుచున్న మన ఆంధ్రరాష్ట్రపు పురోభివృద్ధినిగూర్చి దీర్ఘముగ ఆలోచించిన నిర్విణ్ణహృదయు లగుదురు. నేటికైన మన ఆంధ్రనాయకులు మనరాష్ట్రపు ఆర్థిక సహోదయమునకు తోడ్పడక యున్నయెడల భావిపరిస్థితులు కడుదుర్భరముగ నుండకమానవు.

ఈక్రింద పొందుపరచిన సూచనలన్నిటిని మన ఆంధ్రనాయకులందరు తమ సహజ ఉదారస్వభావముతో సరిగ ఆలోచించి, అవి వీలయినంతవరకు ఆచరణయం దుంచుటకు తోడ్పడినయెడల ప్రస్తుత మాంధ్రావనియందు ఎల్లయెడల తాండవమాడుచున్న దరిద్రదేవతను నిర్మూలము గావింపవచ్చునని నాఆశ.

౧. ఆంధ్రరాష్ట్రపు ఎగుమతులను పెంపొందించుట:—

ఆంధ్రరాష్ట్రమునుండి అనేక ఆహారపదార్థములు, ముడిపదార్థములు ఎగుమతి యగుచున్నవి. వాటికి ఎచ్చట అమ్మకము హెచ్చు కలదో విచారించి అచ్చటకు ఎగుమతి చేయవలయును. అందులకు మనరాష్ట్రమునుండి కొంతమంది విద్యార్థులను ఇతరదేశములకును, ఇతరరాష్ట్రములకును పంపవలెను. అట్లుచేసినయెడల నేడు మనరాష్ట్రమున ఇంగ్లీషు కంపెనీ లొనర్చుచున్న దుండగములను బాపవచ్చును.

పంటలు పండించువా రందరకును సంఘీభావ ముండి, చిన్న చిన్న సంఘములుగ (Producers Societies) ఏర్పడవలెను. పొగాకు పండించువారు ఒకసంఘము, ప్రత్తి పండించువారు ఒకసంఘము ఇట్లు పలువిధములగు సంఘములు ఏర్పడవలెను. అప్పుడు వారు వారి వస్తువులను సక్రమమైన ధరలకు అమ్ముకొనుటకును, ఎచ్చట ఎక్కువ ధరవచ్చిన అచ్చట అమ్ముకొనుటకును వీలగును.

జర్మనీయందునను, యూరపుఖండమున తదితర ప్రాంతములందునను, మన హిందూదేశపు ట్రేడు కమీషనరుగారు (Trade Commissioner) మనదేశపు బియ్యమును ఎక్కువగ అమ్ముటకు ప్రయత్నములు సలుపుచున్నారు. కావున అట్టి సందర్భములయందు మనరాష్ట్రమున ధాన్యము పండించువార లందరును కలసి మన బియ్యమును ఆయాప్రాంతములకు ఎగుమతిచేయు నిమిత్తము ప్రయత్నములు ఎందువలన చేయకూడదు?

ఇట్టి ప్రయత్నములయందు వ్యాపారస్థుల కందరకును తోడ్పడుటకు ఛేంబరు ఆఫ్ కామర్సు (Chamber of commerce) ఉండవలెను. ఆంధ్ర ఛేంబరు ఆఫ్ కామర్సు అనునది ఒకటి స్థాపింపబడినది. కాని అది వాణిజ్యసంఘపు ఆదరణ లేకపోవుటచేకాబోలు కేవలము నామమాత్రావశేషమైయున్నది. కావున ప్రథమమున వ్యాపారస్థులందరు అందు సభ్యులుగచేరి దానిని పునరుద్ధరించిన ఆంధ్రరాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ప్రథమసోపానము కట్టినవారగుదురు. ఇట్టి సంఘములు భరతఖండమున అన్నిరాష్ట్రములయందును కలవు. అవి చేయుచున్న పనులు ఎల్లరకును విదితమే. ఇట్టివి సర్వవిధముల సహకారిగనుండును.

మనరాష్ట్రమున కొన్నిపంటలు సంవత్సరమునకు ఒకపర్యాయము, మరికొన్ని రెండుపర్యాయములు పండును. అందువలన కర్షకులు పంటలు తయారై పండిన తరువాత ఆపంటను ఒకపట్టణమునకు తీసికొనివచ్చి, అమ్ముటకు ప్రయత్నింపవలెను. కొన్నిమాసములయందు ఈధరవులకు ఎక్కువధరలున్నప్పటికిని కర్షకులు ఆఎక్కువ ధరల అవకాశమును పొందజాలకున్నారు. ఆలాభము మధ్యనున్న సాహుకారులు, దళారులకు పోవుచున్నది. కావున అట్టి కష్టములను బాపుటకు ఫార్వర్డు ఎక్సుఛేంజి మార్కెటులను (Forward exchange markets) కొన్ని ముఖ్యపట్టణములయందు స్థాపింపవచ్చును.

ఇట్టివి అన్నివస్తువులకును స్థాపించుటకు వీలులేదు. అవి ధాన్యము, ప్రత్తి, వేరుశనగ మున్నగు కొన్ని ముఖ్యమైన వస్తువులకు స్థాపించవచ్చును. ఆవస్తువును కొన్నితరగతులుగా విభజించి Sam-

ples (నమ్నాలు) ద్వారా వ్యాపారముచేయుటకు (Grading) వీలుగ నుండవలెను. ఎచ్చటకైనను ఎగుమతిచేయుటకు వీలుగ నుండవలెను. అట్టిమార్కెట్లను ప్రభుత్వమువారి సాయమక్కరలేకయే వర్తకులందరును కలసి స్థాపింపవచ్చును. బెజవాడ పట్టణమున ధాన్యపు మార్కెటును (Grains Exchange, Forward market) గుంటూరునందు ప్రత్తి, వేరుశనగ మార్కెటులను స్థాపించిన ఆంధ్ర రాష్ట్రపు కర్షకులందరకును చాలఅనుకూలముగ నుండును.

ఆంధ్రరాష్ట్రమున అనేకరకముల పండ్లు పండుచున్నవి. మన రాష్ట్రమున ఒకకాణికబ్బు (౦-౦-౩) కు ౫ లేక ౬ వంతున దొరకు బొప్పాయిపండ్లు బొంబాయిరాష్ట్రమున కాయి ౧కి అర్థరూపాయి వంతున అమ్మబడుచున్నది. ఇటులనే అనేకఫలములు ఇతరదేశముల యందు ఎక్కువధరలకు అమ్మబడుచున్నవి. పండ్లను ఎక్కువదినముల వరకు చెడిపోకుండ కాపాడుటకు కొన్ని నూతన సాధనములను కని పెట్టుటచే, ఇతరదేశములకు మనదేశమునుండి పండ్లను ఎక్కువ ఎగుమతి చేయుచున్నారు. ఆంధ్రరాష్ట్రమున పండుచున్న వివిధజాతుల మామిడిపండ్లకు ఇతరప్రాంతములయందు మంచిగిరాకి కలుగును. ఇటులనే ఇతర ఫలములనుకూడ మనరాష్ట్రమునుండి ఇతరదేశములకు ఎగుమతిచేయుటకు అవకాశములు కలవు.

యూరపునందు హిందూదేశపు పచ్చళ్ళకును, ఊరగాయలకును (Chutneys&pickles) గిరాకి హెచ్చుచుండెను. హిందూదేశమున అన్నిరాష్ట్రములకంటెను, ఆంధ్రరాష్ట్రమున తయారుచేయుపచ్చళ్లు, ఊరగాయలు అసమానములు. అట్టియెడ వీటిని ఎగుమతిచేయుటకు సరియగు ప్రయత్నములనొనర్చిన ఆంధ్రదేశమున వ్యాపారస్థులు మంచి లాభములను తప్పక సంపాదించగలరు.

౨. ఇట్లు అన్నివిధముల మన రాష్ట్రమునుండి ఎగుమతులను పెంపొందించుటకు ప్రయత్నము లొనర్చి, దిగుమతులను తగ్గించుటకు పూనుకొనవలెను. మనము ఇతరుల వస్తువులు కొనకపోయినచో, ఇతరులు మనవస్తువులు కొనుట ఎట్లు అని పృచ్ఛ చేయవచ్చును. నేడు ప్రపంచమున అందరును చేయుచున్నపని ఇదియే. మనరాష్ట్రమునుండి ఎగుమతికాబడు వస్తుసముదాయమంత మానవజీవితమునకు ముఖ్యావసరము. మనము దిగుమతిచేయుచున్న వాటిలో చాలభాగము అత్యవసరమైనవి కావు. మనరాష్ట్రమున దొరకు ముడివస్తువులతో ఏవస్తువులు తయారగుటకు వీలుకలదో వాటినన్నిటిని మనరాష్ట్రమునందే తయారగుటకు తగుప్రయత్నము లొనర్చి, మిగతవస్తువులను మాత్రమే మనము ఇతర దేశములనుండిగాని, రాష్ట్రములనుండిగాని తెప్పించుకొనవలెను. జపాను సరకులు, మిల్లుగుడ్డలు మొదలయినవాటినిమిత్తము|మనరాష్ట్రము నుండి నిత్యముపోవుచున్న లక్షలకొలది రూప్యములను అరికట్టవలెను.

౩. ఇట్లొనర్చి, ఆర్థికసౌష్ఠవము పూర్తిగచేకూరుటకు వివిధ పరిశ్రమలను పెంపొందింప వలయును. అందు రెండు రకములు. పెద్దవి, చిన్నవి. మనరాష్ట్రమున చిన్న పరిశ్రమలు (గృహపరిశ్రమలు) కొన్ని కలవు కాని పెద్దపరిశ్రమ లేవియు లేవు. మనరాష్ట్రపు ఆర్థికాభి వృద్ధికి పెద్దపరిశ్రమలనుకూడ లేవదీయవలెను. మననాయకులందరు గృహపరిశ్రమల అభివృద్ధినిమిత్తమే తమప్రయత్నములను చేయుచున్నారు కాని, పెద్దపరిశ్రమలను లేవనెత్తుటకు ప్రయత్నములు చేయుటలేదు. కర్షకుల పురోభివృద్ధి గృహపరిశ్రమాభివృద్ధిపై ఆధారపడి యున్నదనుట చాలవరకు సమంజసముగనేయున్నది. కాని, మనరాష్ట్రమున పెద్దపరిశ్రమలను కొన్నిటినైనను లేవనెత్తనిచో మనరాష్ట్రపు ఆర్థికసంపత్తు పూర్తిగ వృద్ధిపొందునని తలచుటకు అవకాశము లేదు. కావున మనరాష్ట్రమునను గృహపరిశ్రమలకు ఏపరిశ్రమలవలన హాని లేకుండునో ఆపరిశ్రమలను స్థాపించి, ఆంధ్రరాష్ట్రపు ఆర్థికాభివృద్ధికి తోడ్పడవలెను.

హిందూదేశమున ముఖ్యమైన పరిశ్రమలలో ఇనుము, ఉక్కు, బట్టలమిల్లులు, జూటు మొదలయినవి పెద్దపరిశ్రమలు. అట్టి పరిశ్రమలు మనరాష్ట్రమున అనుకూలముగ స్థాపించుటకు వసతులు లేనందున, వాటినిమిత్తమై మనము ఇతరరాష్ట్రములపై ఆధారపడవలసి ఉన్నది. ఖద్దరునే ఆంధ్రులు ఎక్కువగ ప్రేమించుటవలన బట్టమిల్లులను స్థాపించుట అసంభవము. కాగితపు పరిశ్రమ చాలముఖ్యమైనది.

హిందూదేశమునందు ప్రతిసంవత్సరము ౧,౧౪,౦౦౦ టన్నుల కాగితము ఇతరదేశములనుండి దిగుమతి అగుచున్నది. మనదేశమున ౪౦,౦౦౦ టన్నుల కాగితముమాత్రము తయారగుచున్నది. కాగితము ఎంత తయారయినను మనదేశమున అమ్ముటకు అవకాశము కలదు. ఈఅవకాశమును పోగొట్టుకొనకుండుటకై 'బెంగాలు' నందు నూతనముగ ఒక పేపరుమిల్లును తయారు చేయుచున్నారు. ప్రస్తుతమున్న పేపరుమిల్లులు మంచిలాభములను పొందుచున్నవి. అట్టియెడ మనరాజమండ్రియందున్న కాగితపు ఫ్యాక్టరీ సరిగ కాగితమును తయారుచేయలేక యుండుట కడుంగడు శోచనీయము. నేటికైన ఆంధ్రులందరు ఈపరిశ్రమకు వలయు ద్రవ్యసహాయము నొనర్చిన పూర్తిగ అభివృద్ధి వచ్చుటకు సంశయము అణుమాత్రమేని కానరాదు. ఋణము అన్ని ప్రాంతములయందు అతితక్కువవడ్డీలకు దొరకుచున్నది కావున ఆ రాజమండ్రి పేపరుమిల్లువారు తమకు వలయుధనమును 'డిబెంచర్ల' మూలమున అప్పును తీసికొని, ఆపరిశ్రమ నుద్ధరించిన ఆంధ్రులగౌరవమును కాపాడి, ఆంధ్రరాష్ట్రపు ఆర్థికపురోభివృద్ధికి తోడ్పడినవారగుదురు.

ప్రస్తుతము ప్రపంచమునందంతటను, హిందూదేశమునందునను అభివృద్ధి చెందుచున్నది సిమెంటుపరిశ్రమ. నేడు కట్టడములన్నియు సిమెంటుతో కట్టబడుచున్నవి. రాబోవు సంవత్సరములందుకూడ సిమెంటునకు గిరాకి ఎక్కువఅగును. ప్రస్తుతము మనదేశమున అన్నికంపెనీ

అందువలన లాభములు మనరాష్ట్రమువారికి అణుమాత్రమైనను కలుగుటలేదు. మనరాష్ట్రమున ఏజెంట్లందరు ఇతరరాష్ట్రపు కంపెనీలకే పనిచేయుచున్నారు. మనరాష్ట్రమునందున్న కంపెనీ సమాచారమైన విచారింపకున్నారు. మనరాష్ట్రమునందున్న జమీందారులు, అగ్రహారీకులు అనేకలక్షల రూప్యములను ఇతరరాష్ట్రముల కంపెనీలలో భీమా చేయుచున్నారు. వారికి ప్రస్తుతము మనరాష్ట్రమునందున్న భీమాకంపెనీలపై అంత ఆదరణలేనిచో, వారు భీమాచేయు మొత్తములతోనైనను ఒక క్రొత్తకంపెనీని స్థాపింపవచ్చును. కావున ఆంధ్రులందరు తమ జీవితభీమాను ఆంధ్రదేశమున ఆంధ్రులచే స్థాపింపబడిన భీమాకంపెనీలయందు చేసినయెడల ఆంధ్రదేశపు ఆర్థికాభివృద్ధికి తోడ్పడినవారగుదురు.

ఇట్లు ఆంధ్రనాయకులందరు ఆంధ్రరాష్ట్రాభివృద్ధికి తోడ్పడినయెడల ఆంధ్రరాష్ట్రము మిగతరాష్ట్రములకంటె ఎక్కువ వన్నెకెక్కుననుట సందేహము లేదు. ఆంధ్రరాష్ట్ర నిర్మాణమునకు కూడ తోడ్పడును. ఆంధ్రులందరు అఖిలభారత కాంగ్రెసువారి కార్యక్రమమున నిమగ్నులగుటచే తమయందరి కర్తవ్యమును చూడజాలకుండిరి.

అన్నివిధముల సౌకర్యము లున్నప్పటికిని ఆంధ్రులకు ప్రత్యేకరాష్ట్రము నివ్వక ఒరిస్సా, సింధువారలకు గవర్నమెంటువారు ప్రత్యేకరాష్ట్రముల నిచ్చిరి. మద్రాసు రాజధానియందే మనలను చేర్చుటచే, మనప్రాంతములయందు అన్ని ఉద్యోగములను అరవసోదరులు ఆక్రమించుకొనుచున్నారు.

మనరాష్ట్రమునుండి వచ్చుఆదాయము మనరాష్ట్రపు ప్రజల నిమిత్తము పూర్తిగ ఖర్చింపబడుటలేదు. మద్రాసు శాసనసభయందు ఆంధ్రులకు 'మెజారిటీ' ఉన్నప్పటికిని, అరవులే చాలసారులు మంత్రిపదవుల నధిష్ఠించుచు ఆంధ్రుల రాజకీయ, ఆర్థికాభివృద్ధులకు తగిన ప్రోత్సాహము చేయజాలకుండిరి. కాని ఆంధ్రులకు ప్రత్యేకరాష్ట్రము రానప్పటికిని, ఆంధ్రులు తమ ఆర్థికాభివృద్ధికి తోడ్పడుటకు ఇతరులపై ఆధారపడక తమంతటతామే ఔన్నత్యమునకు రాగలుగుటకు అవకాశములు మెండుకలవు. కావున ఆంధ్రులందరును మేల్కొని ఆంధ్రదేశపు ఆర్థికాభ్యుదయమునకు తోడ్పడెదరు గాక యని విశ్వసించుచున్నాను.



P. R. R.

రావిచెట్టుక్రింద రాయి

బొడ్డు బాపిరాజు

ఏన్నాళ్లాయెను : సుఖసం — పన్నం బీ మాయరాజ్య పరిపాలన నై
కొన్నది ; ఏమెఱుగని యీ — పన్నుల గాపాడు బిరుదుపట్టిన యది యున్ ?

ఏ దిన మే ముహూర్తము రచించెనో దైవత పీఠ మిందు ! ది
క్కేదిన బిడ్డసేమ మెదనెంచు నభాగిని పల్కులం ; దదే
వేదముగా , తదాది సవివేకము పేరిన యూరివారి కా
హ్లాదము గూర్తువే ? ప్రథ చలామణియౌనె నిరంతరాయమై ?

భూతము లైదు నీ కతిథి పూజలు దీర్ప , మనుష్యలోక మే
మో తెలియంగలేక , యొక మూలను దిక్కును మ్రొక్కునాక ని
శ్చేతనవృత్తి బండవగు చెట్ట తొలంగిన ; దండ చందముల్
మూతియు ముక్కు సేర్చెడ ; నమోఘ మహాత్మ్యము లెప్పు డబ్బెనే !

గురు విద్యల్ వశమాచరించుకొను కోర్కుల్ చిన్ని డెందాన వెం
పరలాడం బనిపూని యేమహిత శిల్పాచార్య పుత్రుండో , పో
గరలో దాగిన జీవ మెట్టిపడ నాకారమ్ము సృష్టించె పో ;
మ్మరయం జాల నదృష్ట రేఖ లివి , మూహాదృష్టి నాడింతయున్ !

చోద్యము ! మొన్నదన్క నొకచో బడి , గవ్వకు చెల్లకే మహా
వద్యత కాకి రెట్టలకు పాల్పడియుంటివి ! నేడు , దేవసం
పాద్యపురస్కృతుల్ వలచివచ్చినవా నిను ? ధూపదీప నై
వేద్యము లందుకో దగిన వే ! మహిమమ్ములు సుంత చెప్పుమీ ?

కులము చాటించు బిడ్డలకోస మల్లాడు యిల్లాలి మ్రొక్కుల కేమిఫలము ,
మనుమరాలి వివాహమునకు ప్రాణము మీదుగట్టిన ముసలమ్మ కెట్టివరము ,
మింటికి చూపులు మెలిపెట్టి వాన కారాటించు రైతుల కేటి వరవు ,
కలమల్లె మాయ దొంగలు దోచుకొన్న బిట్టేడ్చు నభాగ్యున కెంత శాంతి ,
చావు బ్రదుకు తుపానులో దేవులాడు — పలికొలికు కొంగుబట్టు జవ్వనికి ఏ శు
భమ్ము,కలిగె నీ దయ? సెలవిమ్ము వింత!— చందకొక్కటి మహిమ చూపగలదేమి?

మలమల మండు నెండ తలమాడగ చెమ్మటలో నొడళ్లు ము
న్కలుగొన, యింక ముందునకు కాలిడ నోపక, వెచ్చనూర్చి, పె

ద్దల దలపోయు పాంథజనాళి శ్రమ వో చివురాకు వీజన
మ్ముల దడియార్చు, యీ తరువు పోలిక చేసిన మేలు కల్గునే ?

నీ పేర జరిగించు దుష్క్రియల కంతే లేదు; స్వార్థప్రియ
వ్యాపారుల్ మతిలేని మానవులు నీకా తృప్తికే నంటగా!
ఏ పాపమ్మున బోని జీవసమితిన్ హింసించుటల్ ? చూచి యా
ట్లోపం జాలితి వయ్యో! వద్దనగ రాదో ? ఆలి గుండెల్ కదే !

కఱకు కరాసికిన్ మెడలు కానుక లిచ్చెడి సాధు జీవముల్
గురిసిన బాష్ప వాహినుల కూడిక నెత్తురు టేర్లు పొంగియు
ప్పారలగ క్రొత్త జేగురులు పూనిన దీ చెడు వల్లకాదు దే
వరల దివాణమే! కటికి బండకు మానవకోటి దాస్యమా!

పసిబిడ్డ యొడలింత నసిచెడ్డ, ముడుపు లుంపగ తల్లడిల్లు నమాయికమ్ము;
ఒక్కనా డావు పాల్ తక్కువిచ్చినని, చల్లుపహారములు పెట్టు చపలవృత్తి;
చెలరేగు పైనరోగములు శమింపగ, జాతరలుసాటు వెఱివెంగళాయితనము;
పలుగురాతికి దేవపదమంటగట్టి కొండపయినుంచిన గ్రుడ్డినమ్మకమ్ము;
కోరి తమమేలు పాపము! నోరులేని-ప్రాణులవధించు రాక్షసత్వమ్ము గలిసి
అలవరించెనె, భద్రసింహాసనమ్ము-నీకిచట ? తెల్వితక్కువ లోక మదిగ !

ఇది సత్యంబగునేమి ? నీమహిమ లీవే దప్పువాయింపన
మ్మది ముత్తైదువ నావహించుకొని, యేమో 'దాఖలా' లిచ్చి చూ
పుదు వంచున్ నిను గొప్ప చేసిరి; సరే, పోనిమ్ములే! నీవశం
వదులౌ వారికి కల్గులేవటు శిలాంబా! బుద్ధిలోపాటుగా!

నిను తెర జేసి నీవెనుక నీచులు పన్నిన తంత్రముల్ కనుం
గొనుటకు చూపులేదు; చెడుగుం బఱమార్పగ శక్తిచాల, దే
మనుటకు నోరురాదు; అసలైనవి గుండెలు రాతివైన నీ
ఘనతకు మూలకంద మనగా నగు నీయవివేకిలోకమున్.

"కలవారల్ కదుభక్తి వేలుపయిగా గల్పించు దేవాలయ
మ్ములలో దేవునియున్కి నిక్కమగునేమోయీ? నకుంజాల్కనల్
సలిపేవే!" యని నీ సవాలకటు? వ్యవస్థా భేదమేగాని, లే
దు లవంబంతయు నంతరం బిరువురందు తత్వవిత్ దృష్టిలో.

'అందఱును సుబ్బిమగడన్న నగుదునే మొ-యని తలచినట్లు; మీనాక్షి' కాదిపురుషు
లుందు రల్ల దేవానాంప్రియులు, తదీయ-కృప మహిమ బెంచుకొన్న వేలుపులు మీరు!

ఫేసిజము

పులపాక సీతాపతిరావు

౧౯౨౧ వత్సరమున ఇటలీదేశమున నూతనరాజ్యాంగసిద్ధాంతము ముస్సోలినిచే నెలకొల్పబడెను. దానికే ఫేసిజము అని పేరు. ఈ నవీన సిద్ధాంతముగూర్చి విశదముగా తెలిసికొనుటకు ముందుగా ఇటలీదేశముయొక్క పరిస్థితులను గమనించవలెను.

౧౮౬౧ వత్సరమున ఇటలీలో తొలిసారి కేంద్రప్రభుత్వము స్థాపించునపుడు ఫ్రాన్సు, ఇంగ్లాండుదేశముల ననుసరించి ప్రజాస్వామిక ప్రభుత్వము నెలకొల్పబడెను. ఫ్రాన్సుదేశము చిరకాలమునుండి ప్రాతినిధ్య ప్రభుత్వము (Representative Government) లో అనుభవము కలిగియుండుటయేగాక కేంద్రీయప్రభుత్వమునకుకూడ నలవాటుపడినది. కాని ఇటలీదేశము ఆరెండువిషయములలో సరిక్రొత్తది. కేంద్రీయప్రభుత్వమున కలవాటుపడిన దేశములలో ప్రజలు ముఖ్యముగా దేశాభిమానులై స్థానికాభిమానమును దేశాభ్యుదయము కొరకు త్యాగము చేయుచుందురు. కాని ఇటలీ అంతకుమున్ను కేంద్రప్రభుత్వమున కలవాటుపడినదిగాదు. కావున స్థానికాభిమానము, స్థానిక స్వత్వమే మిక్కిలి ప్రాముఖ్యము గాంచినవి. కాబట్టి వారు స్వార్థపరులై నూతనముగా స్థాపింపబడిన ప్రజాస్వామికప్రభుత్వమునకు శత్రువులైరి. ప్రభుత్వములోని ప్రధానామాత్యులు వారి స్వలాభమునకొరకు దేశద్రోహులై బహువిధములైన అక్రమచర్యలను చేయుచు మిక్కిలి నీచముగ ప్రవర్తించుచుండిరి. అందుచేత మాంత్రికవర్గములు తరుచు మారుచుండెడివి. దేశమునకు నాయకుడు లేకుండుటచే నెల్లెడల అల్లకల్లోలములు హెచ్చుగా నుండెను.

ఇటువంటి పరిస్థితులలో మహాసంగ్రామము యూరపుదేశమున ప్రారంభమాయెను. ఇటలీప్రభుత్వమువారు యుద్ధమున చేరినచో లాభముండునను ఉద్దేశముతో "మిత్రులతో" చేరిరి. కాని యుద్ధము పూర్తియైనపిమ్మట వారి కెవ్విధమైన లాభము లేకపోవుటయేగాక వారిదేశమునకు మిక్కిలి అరిష్టము సంభవించెను. తొలుతనే దేశములో విరోధములు మెండు. దానికితోడు యుద్ధమువల్ల మరికొంత పరస్పరవైరము హెచ్చయ్యెను. యుద్ధములో పాల్గొనుటవల్ల విశేష ధనవ్యయము, దాని ననుసరించి యుద్ధానంతరము ప్రపంచమంతటను మార్పుచెందిన ఆర్థికసాంఘిక వ్యవహారములవల్లను ఇటలీ చాల హీనావస్థను పొందెను. ప్రజలందరును ఈ దుస్థితి, ప్రభుత్వమువారి వలన వచ్చినదని తలంచి, ప్రజాస్వామిక ప్రభుత్వమన్న మిక్కిలి అసహ్యపడుచుండిరి.

దేశనాయకులు, దేశాభిమానులు ఈ దుస్థితిని తొలగించి దేశౌన్నత్యము నిలబెట్టుటకు వారిపక్షముల కార్యక్రమములను ప్రకటించి ప్రజ సమ్మతికొరకు బహు పాటుపడుచుండెడివారు. రాజకీయ సంస్కరణ చేయఁదలచినవారిలో మూడుపక్షములవారు ముఖ్యులు: "సోషలిస్టులు", "సామ్యవాదులు", "ఫేసిస్టులు". వీరిలో "సోషలిస్టులు" అనువారు ౧౮౬౧ వత్సరమునకు పూర్వమున ఆచరణలో నున్న విశిష్టజనప్రభుత్వము, నిరంకుశపద్ధతి నవలంబించి దేశమును రక్షింపదలచిరి. సామ్యవాదులు (ఆర్థికవ్యవస్థ, పారిశ్రామికపద్ధతులను పెట్టుబడిదారులచేతులలోను, వారినియామకుల చేతులలోను గాక జనసంఘముయొక్క అధీనమందే యుండవలెనని వాదించువారు.) వారిముఖ్యోద్దేశములను ప్రచురించుచుండిరి. కాని, సోషలిస్టులు కాని, సామ్యవాదులుగాని ప్రభుత్వపరిపాలన సంపాదించుటకు ఇటలీదేశమున తగినపరిస్థితులు లేవు. కార్మికకర్షకసంఘములు లేవు. ధనాఢ్యుల ప్రాబల్యము అతీతము. సామ్యవాదులలో మరల భేదములు గలవు. తమ యుద్దేశములు పార్లమెంటరీ ప్రజాప్రతినిధిసంస్థల ద్వారానే నిర్వహింప నుద్దేశముగలవారు కొంతమంది. ఇట్టిపద్ధతియే విప్లవమార్గముల ద్వారా స్థాపింపగోరు సర్వసమానసంఘ సామ్యవాదులు (Communists) కొంతమంది. వారిర్వురకు ఐకమత్యము లేకుండుటచే వారు ప్రాముఖ్యమునకు వచ్చుట కవకాశము లేకుండెను.

మూడవపక్షమువారే ఫేసిస్టులు. ఫేసిజము బెనిటో ముస్సోలినిగారిచే ౧౯౧౯ వత్సరమున స్థాపింపబడెను. జాతీయకల్యాణము, జాతీయాభివృద్ధి, రషియాలోవలె కేవలము కార్మికకర్షక సంఘములయొక్క క్షేమలాభములు మాత్రమేగాక జాతిసమస్తముయొక్క క్షేమలాభములే ప్రధానలక్ష్యముగా గైకొనుటయు ఈరాజకీయసిద్ధాంతములకు భిన్నాభిప్రాయులను ఖండించుటయు ఈనూతనసిద్ధాంతముయొక్క పరమలక్ష్యములు.

ఫేసిస్టు విప్లవము

౧౯౧౯ వత్సరమున ఈ నూతనసిద్ధాంతమునకు చాలతక్కువ సభ్యులుగలరు. ౧౯౨౦ లో వారు కొంతబలిష్ఠులై వారిశత్రువులైన "రెడ్సు" అనువారిని పారదోలిరి. ౧౯౨౧ మే నెలకు వారి సంఖ్య మితిమీరినది. దేశమంతటను వశపర్చుకొనగల శక్తిసామర్థ్యములు సంపాదించిరి. నవంబరునెలలో ప్రభుత్వమువారు దేశారిష్టమును తొలగింపలేకున్నచో తామే దేశనాయకత్వము వహించి దేశమును రక్షించెదమని జయధ్వనులు ప్రోగించిరి. ౧౯౨౨ ఆగస్టులో

సామ్యవాదులు సమకూర్చిన సమ్మె (General Strike) ను నివారించి, ముస్సోలినీ రాజభక్తిని వెల్లడించెను. అక్టోబరునెలలో ఇంగ్లాండుదేశమువలె ధర్మబద్ధుడగురాజు అప్పుడు ప్రతినిధులుగానున్న "ఫేక్టా" మంత్రివర్గమువారు రాజీనామా ఒసంగుటవలన ముస్సోలినిని ఆహ్వానించి రాజప్రతినిధిగా నియమించెను. ముస్సోలిని కేవల లిస్టులతో కూడి కొన్నివత్సరములు మంత్రిగానుండి, తదుపరి వారిని కూడ తరిమి, నిరంకుశ నియంతృపరిపాలన ప్రారంభించెను. పార్లమెంటువారు ౧౯౨౫ లో నియంతృప్రభుత్వమును ఆమోదించిరి. ఫేసిస్టులు ప్రాముఖ్యమునకు వచ్చుటకు వారి ధైర్యసాహసములు, దుర్జనత్వము, ముస్సోలిని నాయకత్వమును కారణములు. నేటివరకు వానిసహాయముననే వారిపరిపాలనను నిలబెట్టుకొనుచున్నారు. అందుచేతనే వారి రాజకీయతంత్రములలో ఈమూడును ముఖ్యాధారములుగా నున్నవి.

ఫేసిస్టుపక్షముయొక్క ముఖ్యాంగములు

రష్యాదేశమువలెనే ఇటలీలోకూడ ఒకటేపక్షము గలదు. ఆపక్షములో సభ్యులుగా చేర్చుకొనుటకు ముస్సోలినిగారు సమ్మతించవలెను. వారిని చేర్చుకొనుటకు వారి విశ్వాసమును పరిశీలించినగాని ముస్సోలినీ చేర్చుకొనడు. వారిపక్షమునకు ముఖ్యాంగములలో డైరెక్టరేటు, కార్యనిర్వాహకవర్గము, కేంద్రవర్గము, జాతీయ సంఘములు ముఖ్యములు. డైరెక్టరేటు సభాధ్యక్షుడు ముస్సోలిని. తనయందపరిమితగౌరవము, విశ్వాసము గలవారికి మాత్రమే ఈసభయందు స్థలము దొరకును. దీనితో ముస్సోలిని రాజకీయవ్యవహారములయందు సలహాచేయుచుండును.

రాజ్యాంగపద్ధతి


ఇంగ్లాండురాజ్యాంగమునందువలెనే ఇటలీలోకూడ ధర్మబద్ధుడగు రాజు కలడు. పార్లమెంటుసభవంటి గ్రాండు కౌన్సిలును గలదు. మంత్రిమండలము కలదు. కాని ౧౯౨౨ లో "ఫేసిస్టు విప్లవము" జరిగినపిదప నివియెల్ల ఫేసిస్టుపక్షమువారి చేతిలోపడి సామాన్యప్రజా ప్రతినిధిప్రభుత్వ పద్ధతులు పోయినవి. రాజుగారిపేరట ముస్సోలిని రాజకీయపద్ధతిని నడుపుచుండును. శాసనసభవలెగాక అతడు రాజుగారికే పూచీదారుడు. రాజుగారి గౌరవము, ఇతర దేశములందు ముస్సోలినిప్రతినిధిగా వచ్చినపిమ్మట, వెల్లడయినను రాజుగారికిమాత్రము నేటికాలపు పురపాలకసంఘాధ్యక్షులవలె సింహాసనము నధిష్ఠించుటయేగాని, మరి ఎట్టివిధమైన స్వాతంత్ర్యము లేదు. స్వాతంత్ర్యము కోరినచో సింహాసనభ్రష్టులు కావలసినదే.

మంత్రిమండలమువారు ముస్సోలినీచే నియమింపబడుదురు. వారుకూడ ఇంగ్లాండుదేశములోవలె శాసనసభలకు పూచీదార్లుగాక ముస్సోలినీకే జవాబుదారులు. అందుచేతనే ఈనూతన రాజ్యాంగసిద్ధాంతము నిరంకుశముగాను, జయప్రదముగాను కొనసాగుచున్నది. ముస్సోలినియొక్క ఆటపాటలను దేశము నమ్రతతో శిరసావహించుచున్నది.

శాసనసభకూడ మార్పుచెందినది. శాసనసభలు రెండుగలవు. సినేటు; ఛేంబరు ఆఫ్ డెప్యూటీలు, లేక ప్రజాశాసనసభ. సినేటు సభ్యులు ముస్సోలినిచే నియమింపబడుదురు. రెండవసభ ౧౯౨౮ సంవత్సరమున ముస్సోలిని ప్రకటించిన చట్టము ననుసరించి మార్పుచెందినది. దేశములో నెన్నికదారుల నందరిని ౬ వ్యవసాయసంఘములుగను, ౬ కార్మికసంఘములుగను ౧ వృత్తివంతుల సంఘముగను మొత్తము ౧౩ సంఘములుగ విభజించినారు. ఈ ఎన్నికదారులే గ్రాండుకౌన్సిలు సభ్యులను ఎన్నుకొందురు. ఎన్నిక బహువిచిత్రమైనది. గ్రాండుకౌన్సిలు నిర్ణీతసభ్యులు ౪౦౦. ఈసంఖ్యకు ౨ ౧/౨ రెట్లు పైన చెప్పిన ౧౩ నియోజకసంఘములవారు సూచింతురు. అంతట పాత గ్రాండుకౌన్సిలువారి పేర్లలో కొన్నిటిని తీసివేసియు, కొన్నిటిని కలిపియు ౪౦౦ పేర్ల పట్టికను తయారుచేయుదురు. అంతట ఎన్నికదారు లీపట్టికలోని వారిని ఒక్కుమ్మడిగా ఎన్నుకొనవలెను. ఈ గ్రాండుకౌన్సిలునుండి ప్రధానామాత్యుడు, తక్కినమంత్రులును నియమింపబడుదురు. ఆ ప్రధానమంత్రియే ముస్సోలిని. వానికే సర్వాధికారము ఒసగబడెను. అందువల్లనే ఫేసిజము, అనగా సర్వాధికారప్రభుత్వముగా పరిణమించినది. మంత్రివర్గమువారు ౩౦. వారు ముస్సోలినితోకూడి ప్రజల ఆయురారోగ్యైశ్వర్యవృద్ధికొరకు పాటుబడువారు. వారే జనసామాన్యముకంటె తెలివైనవారు; నిపుణులు. వారికే అన్ని హక్కులు గలవు. మరి ఏపక్షమువారికి నిలుచుటకు తావైన లేదు.

కార్యక్రమము

కార్యక్రమములోకూడ ఈనూతనసిద్ధాంతమునకు, ఇతరపక్షములకు చాల వ్యత్యాసము కలదు. ప్రతియొకవుడును జాతిమొత్తముయొక్కలాభమునే ప్రధానలక్ష్యముగా తీసికొనవలెను. దాని అభివృద్ధికొరకు ప్రాణమైన సమర్పించవలెను. వ్యక్తిసామ్యవాదము (Individuralism), స్వాతంత్ర్యము మున్నగునవి దేశాభివృద్ధికొరకు త్యజించవలెను. ప్రతివ్యక్తియు ప్రభుత్వముయొక్క ప్రత్యక్ష పర్యవేక్షణక్రింద పాటుబడవలెను. వ్యక్తి అస్థిరుడు. దేశము స్థిరమైనది. కాన వ్యక్తి దేశముయొక్క యోగక్షేమములను గమనించవలెను. వ్యక్తి నిరవధిభావముతో చూడతగినవాడు, వ్యక్తికి సంబంధించిన పారిభాషికములైన వ్యవహారములు మినహా తదితర అంశములన్నియు ప్రభుత్వమువారి ఆజ్ఞానుసారము ప్రవర్తించవలెను. దేశములోని వృత్తిసంఘములు ఇతరరాజకీయాభిప్రాయములను కలిగియుండరాదు. దేశాభివృద్ధికొరకు తగిన ధనసముదాయమును చేకూర్చవలెను.



స్వరాజ్యభవనము, కాంగ్రెసు కార్యాలయము, అలహాబాదు




ఆనందభవనము, పండిత జవహరిలాల్ నెహ్రూగారి సౌధము, అలహాబాదు
కాంగ్రెసు కార్యనిర్వాహకసంఘసమావేశము జరిగినస్థలము



౧౮ జాతీయగీతమును గానముచేయుచున్న స్వచ్ఛంద సేవికలు



౧౯ రెండవనాటి కార్యక్రమము



౨౦ శ్రీమతి సోఫియాసోంజీ-స్వచ్ఛంద సేవికాదళాధినేత్రి

సామ్యవాదులకు నిలుచుటకు తావులేకుండ చేయుటకు ముస్సోలిని వారిసిద్ధాంతములోని సుగుణములను కొన్ని తాకి అవలంబించి వానివల్ల పెట్టుబడిదారులకు, ధనాఢ్యులకు హానికలుగకుండ తగు ఏర్పాటులను చేసెను. ఫేసిజము ముఖ్యముగా ధనాఢ్యుల సహాయముననుు, వారి స్వలాభమును విచారించియు స్థాపింపబడిన సిద్ధాంతముగాన ధనాఢ్యుల హక్కులను చాలమట్టుకు కాపాడుచున్నది. కార్మికకర్షకసంఘములను ప్రభుత్వమువారు ఓదార్చినప్పటికి వారికిని పెట్టుబడిదారులకును వివాదములు లేకుండచేయుటయు, అట్లు వచ్చినచో ప్రభుత్వమువారే న్యాయాన్యాయములు విచారించుటయు జరుగవలెనుగాని, సామ్యవాదుల సిద్ధాంతము ననుసరించి సమ్మెకట్టుటకు ప్రభుత్వమువారు అజ్ఞ నొసగరు.

విదేశసంబంధములే ఈ నూతనసిద్ధాంతమునకు ముఖ్యమైన ఆటపట్టు. ముస్సోలిని ప్రాముఖ్యమునకు వచ్చుటకు కారణము ఈ విదేశపరిస్థితులే. అతను ఇటలీని పూర్వము అనుభవించిన ఔన్నత్యమునకు మరల తాను తేవసమర్థుడనని వక్కాణించెను. వారికా... గల్గు ఇటలీదేశము అనాగరికదేశముల... లేవని ముస్సోలిని ప్రగల్భముల... ...ంచిరో ప్రస్తుతము అబిసీనియాపై దాడివెడలెను

ముస్సోలిని అప డప్పుడు ప్రకటించిన నివేదికలనుబట్టి పైన వక్కాణించిన కార్యక్రమములు వ్రాయబడిన . కాని ముస్సోలినికి మాత్రము ఒకపద్ధతి, ఒక కార్యక్రమములేదు. సమయానుకూలముగా తనకు స్ఫురించునది ... ...జముయొక్క గొప్ప సుగుణమని ముస్సోలినీయము, గాని ముఖ్యస్నేహితులను రోకో(Rocco) గారును నమ్ముచున్నా... ...ని ముఖ్యముగాని మాటలు నిష్ఫలములని వారి దృఢనమ్మిక.

...స్వామికప్రభుత్వము - ఫేసిజము

ఫేసిజమువలన ... ...గ్గినమార్పు ... ...గా గ్రాహ్యం ... ప్రజా... ...జాస్వామి... ...భుత్వముతో పరిపోల్చినచో ... ...దముకాగల

...స్వామిక ప్రభుత్వములోవలె ఫేసిస్టులు శాసనసభలకు ...ధ్యులుగారు వారు శాసనసభలందు మెజారిటీవోటు ననుసరించి మారరు. మరి ...తుమువారు శాసనసభలందు వారిని ఎదిరించుటకు లేరు. ఇంగ్లాండులో "కాన్సర్వేటివుల", "లిబరలులు", "లేబరు" అను పక్షములు, అమెరికాలో "రిపబ్లికనులు", "డెమొక్రాట్లు" "సోషల్ డెమొ... ...లు" అను "రాయలిస్టు... ...మలిస్టులు", గలవుగాని ఇటలీలోను, రష్యాలోను ఒకటేపక్షము గలదు. అదే ఫేసిస్టుపక్షము. పక్షములు మార్పుచెందవుగాన రాజకీయపద్ధతియు మారదు. పారిశ్రామికపద్ధతి ననుసరించువారు రాజకీయపరిపాలన ప్రభుత్వములో వారి పారిశ్రామిక సంఘములద్వారానే పాల్గొనవలెను.

రాజనీతి అనునది వేరలేదు. "ముఖ్యహక్కులు" (Fundamental Rights) అనునవి లేవు. దేశాభ్యుదయముకొరకు ప్రభుత్వము వారికి ఏది మంచిదని తోచినచో వారు దానినాచరణలో పెట్టవచ్చు. ప్రజలయొక్క సామర్థ్యతిని సంపాదించుటకు పాశ్చాత్యదేశములందు వలెను జనాభిప్రాయమువలన సంపాదించుటగాక గూఢచారుల ద్వారాను, శాస్త్రము నిషేధించిన ముద్రణములు, సినీమాలు పరిశీలించు ఉద్యోగులద్వారాను, నిర్బంధముకల్లను సంపాదింతురు. దుర్జనత్వమును ఫేసిస్టులు ఇష్టదేవతవలె ప్రార్థించుచుందురు. కాని దుర్జనత్వముద్వారా దేశమును పాడుచేయువారు శిక్షింపబడుదురు.[౧] యుద్ధమే వారి దేశ వీర్య స్థైర్యములను కాపాడుచున్నదని గర్వించుచున్నారు. ప్రజాస్వామిక ప్రభుత్వముయొక్క సమానత్వము, స్వాతంత్ర్యము, స్నేహభావమునకు వారు బాధ్యత, శిక్ష, hierarchy అనునవి మూడింటిని స్థాపించినారు. ఎన్నికలపద్ధతిని వారు నమ్మజాలరు. ప్రాతినిధ్యమంత్రివర్గమువారు నిపుణులు కాజాలరని వారి దృఢనమ్మిక. తామే దేశాభిమానులు, తామే తెలివైనవారు, తామే నిపుణులన్న మూఢత్వము వారికిగలదు.

బొల్షివిజము - ఫేసిజము

రెండుసిద్ధాంతములు ప్రజాస్వామికప్రభుత్వమునకు నవతి బిడ్డలే. రెండును రాజ్యతంత్రములలో నిర్బంధము, దౌర్జన్యము నుపయోగించును. సినిమాలను, ఖనులను అరచేతిలో పెట్టుకొని వారి సిద్ధాంతములను వ్యాపింపజేయుచున్నవి. రెండును వారి ప్రాముఖ్యమునకు రాకపూర్వము ప్రజాస్వామికప్రభుత్వముకల్లను, రష్యనుజారుల (Tsars) కల్లను ప్రజలకు గల్గిన అపకారములను తొలగింప నుద్దేశముగలవి. కాని వీటిరెంటికిని తారతమ్యములు మెండు. రష్యాలో సామ్యవాదము ఇటలీ ధనాఢ్యులను రక్షించు సిద్ధాంతము. రష్యాలో ప్రజలందరకు సమానహక్కులు గలవు. జనసామాన్యముయొక్క సమష్టిలాభముకొరకు ముఖ్యపరిశ్రమలు, సంఘసేవలు (Services) జనసంఘముయొక్క ఉమ్మడిపలుకుబడిక్రింద నుండవలెనను సిద్ధాంతము అన్నిపనులు, పరిశ్రమలు జనసంఘముయొక్క క్షేమలాభములకొరకు ప్రభుత్వము, స్థానిక పరిపాలనాసంస్థలు నడుపవలెను కేంద్రప్రభుత్వములు, ఇతరసంస్థలు కూడ పెట్టుబడిదారుల పలుకుబడిక్రింద నున్నందున వానినికూడ జనసామాన్యమునకు

౧. Muss lini speaks of violence within limits; of violence sometimes moral made so by the purpose for which it is used

పూర్తిగ దళపరచు ప్రయత్నములు చేయుచున్నది రష్యా. వీని నన్నిటియందును ఇటలీ నూతనసిద్ధాంతము, ఫేసిస్టాభిప్రాయము గలది ధనాఢ్యులవల్లనే దేశము ఔన్నత్యమును చెందునన్న ఉద్దేశముతో వారిని కాపాడును. వారి అభిప్రాయములనుబట్టి ముస్సోలిని నడుచుటకు ప్రయత్నించుచుండును. అయినప్పటికి కర్షక కార్మికసంఘములను కాపాడి వారి ఉద్దేశములనుకూడ కొంతవరకు అమలులో పెట్టుచుండును. వేతనదారులను పెట్టుబడిదారులు అన్యాయముగా అణగద్రొక్కకుండునట్లుగా కొన్ని నిబంధనలు చేసెనని ఇదివరకే చదువరులకు విశదమైనది

నాజిజము - ఫేసిజము

ఫేసిజము స్థాపించినవాడు ముస్సోలిని. వాని యుద్దేశములను, వాని ధైర్యసాహసములను, వాని దర్జనత్వమును అనుసరించి ప్రాముఖ్యమునకు వచ్చినవాడు; హిట్లరు జర్మనీదేశమున 'నాజిజము' అను విరుద్ధాంశములుగల నూతన సిద్ధాంతమును స్థాపించినవాడు. హిట్లరు కూడ దుర్జనత్వముద్వారానే ప్రభుత్వమును సంపాదించెను. దుర్జనత్వమువలననే తన అధికారమును కొనసాగించుచున్నాడు. నిర్బంధన, నిర్దయ, కాఠిన్యము మున్నగునవి ఈ నూతన సిద్ధాంతమునకుసుగలవు. నియంతలపరిపాలనకర్తృత్వమును రెండుసిద్ధాంతములు బాగుగ గ్రహించినవి. దేశాభ్యుదయముకొరకు ప్రజాసౌఖ్యము సమర్పించుచున్నవి.

ముస్సోలినివలెనే వెర్సైలిస్ సంధివలన దేశమునకు ప్రాప్తించిన అరిష్టమును తొలగించి దేశౌన్నత్యమును నిలబెట్టి, శత్రుకోటివారు నిరసనభావముతో చూచి వారివద్దనుండి సంపాదించిన వలసరాజ్యములను మున్నగునవి మరల తాను సంపాదించెదనని వాగ్దానము చేసి ప్రాముఖ్యమునకు వచ్చినవాడె హిట్లరు. పాశ్చాత్యదేశములకంటె జర్మనీదేశము మహాసంగ్రామమునకు పూర్వము మిక్కిలి ఉన్నతదశయందుండెడిది. మరల అస్థితికి తాను జర్మనీదేశమును లేవనెత్తుదునని కంకణము కట్టుకొనెను. శత్రువులతో సమానమైనటువంటి "జ్యూల" (Jews) ను పారదోలెదననియు, కార్మికకర్షకసంఘములను లోబర్చుకొనెదననియు, సర్వసామ్యవాదులకు నిలుచుటకు తావులేకుండ చేసెదననియు ఒట్టుపెట్టుకొని వీనినన్నిటియందు నిరంకుశముగా జయమును పొందుచున్నాడు హిట్లరు. ముస్సోలినీకివలె ఇతనికికూడ శాసనసభ, వాని ఉద్దేశములను నెరవేర్చుకొనుటకు 'Blank Cheque' ను ౧౯౩౩ వత్సరమున ఒసంగెను. నియంతృప్రభుత్వము నేటివరకు జయప్రదముగా జరుగుచున్నది. పాశ్చాత్యదేశములు దాని ధాటికి గడగడవణకుచున్నవి. జాతిసమితినుండి తొలగిన జర్మనీదేశమును జాతిసమితిలో చేర్చుకొనుటకు జాతిసమితిసభ్యులందరు సిద్ధపడుచున్నారు.

ఫేసిస్టుపరిపాలనవలని ఫలితములు

ఫేసిజము ప్రాముఖ్యమునకువచ్చి ౧౫ వత్సరము లయినది. ఫేసిస్టుపరిపాలనవలన దేశమునకు లాభమా, నష్టమా అను ప్రశ్న విచారింపవలసియున్నది. ఫేసిజమువలన దేశాభ్యుదయము సంభవించినను అరిష్టము లేకపోలేదు. దేశాభ్యుదయమునకు ముస్సోలినియొక్క వాగ్ కర్తృత్వమే కారణము. నూతనకళలు దేశమునకు ప్రసాదించిన మహోపకారము దాతడే. రాజకీయవిధానములోనైననేమి, పారమార్థికముగా నైననేమి, దేశాభివృద్ధికొఱకైన ఏమి దేశమునకు నూతనరూపము నొసగెను. పరిపాలనావిశేషములగూర్చి పై వ్యాసమూలమున చదువరులకు విశదమైన యంశమే.

దేశాభ్యుదయమువిషయములో ౧౯౨౧ వత్సరమున ఇటలీ దేశము హీనావస్థనుండి తప్పించి పాశ్చాత్యదేశములలో అఖండౌన్నత్యమును సంపాదించుటకు ముస్సోలినీ నాయకత్వమే కారణము. ప్రతి పాశ్చాత్యదేశము ముఖ్యముగా ఇంగ్లాండు ఫ్రాంసులు ముస్సోలిని స్నేహముకొరకు తగుయేర్పాటులను చేసిరి. ఇంగ్లాండుదేశము ఇటలీకి 'జ్యూబాలేండును' సమర్పించెను. నాటినుండి నేడు అబిసీనియా యుద్ధము వెలువడువరకు వారిమైత్రి నిష్కళంకముగా నుండెను.

ఆర్థికముగా దేశమునకు మంచి పరిస్థితులు ౧౯౨౧ వత్సరము నుండియే తటస్థించెను. నూతననగరములు, జిల్లాలు, నూతన పాఠశాలలు మొదలగునవి వెలువడినవి. వ్యాయామక్రీడలు అభివృద్ధి చెందుటకు తగు శాలలు నిర్మింపబడెను. ఆటకట్టలు, ఆటపాటలకు ఏర్పాట్లు ఇత్యాదులు వర్ణనాతీతములు. రోమునగరము ఇంద్రభవనమాయెను. పలుజా వెనీషియానుండి విక్టరు ఎమేన్యుయల్ యొక్క స్మారక చిహ్నమువరకు దివ్యమయిన రోడ్డులు నిర్మింపబడెను. వ్యవసాయము మిక్కిలి అభివృద్ధి చెందినది. రమారమి ౮౦ లక్షల ఎకరముల భూమి సాగులోనికి తేబడి నూతనవ్యవసాయ పరికరముల సహాయమున సాగుచేయబడుచున్నది. నౌకా నిర్మాణముకూడ శ్లాఘనీయము. రైలుసదుపాయములు కనుల కింపు గల్గించుచుండును.

ఫేసిస్టుసదభిప్రాయములు హంగెరీ, ఆస్ట్రియా, జర్మనీ, పోలండు, జూగోస్లేవియా మున్నగు దేశములకుకూడ వ్యాపించినవి. ఫేసిస్టులు ఫ్రాన్సుదేశములో ప్రమాదపుసంస్థగాకుండ అప్పటిప్రభుత్వమువారు కట్టుబాటులను చేయుచున్నారు. ఇంగ్లాండులో కూడ ఈనూతనసిద్ధాంతమువారు గలరు.

పారమార్థికముగా అంతకుమున్న కుండొరులలో ఐకమత్యము లేక వివాదముల పాలుపట్టియున్న ఇటలీదేశము ప్రస్తుతము దేశాభిమానములో దక్క తక్కిన దేశముగా మార్పబడినది. ఐకమత్యము, స్వాభిమానము ఏర్పడినవి. దేశముకొరకు ప్రాణములనైనా సమర్పించు మానవ ప్రవృత్తిని సృష్టించిన ముస్సోలిని శ్లాఘనీయుడు.

భావికాలము

ఇంతవరకు ఫేసిజముయొక్క ఫలితములను వక్కాణించితిని కాని ఫేసిజమువలన దేశమునకు నష్టము రాలేదా యని సంశయము పుట్టవచ్చును. ఫేసిజమువలన నష్టములు లేకపోలేదు. వానివలననే ముస్సోలినీకి, వానివల్ల తాను స్థాపించిన సిద్ధాంతమునకు హాని రానున్నదని దృఢనిశ్చయముతో ఈయంశము తుద కుంచితిని. బహిర్విషయము లెట్లున్నను నియంతృప్రభుత్వము చాలకాలము కొనసాగదని నానమ్మిక. మానవుడు స్వేచ్ఛాప్రియుడు. స్వాతంత్ర్యము వాని హక్కువలె గమనించువాడు. స్వేచ్ఛ, స్వాతంత్ర్యమును త్యాగము చేయవలసివచ్చినప్పుడు దేశముకొరకు త్యాగము చేసినప్పటికి తుదకు ఆయరిష్టము తప్పిపోగానే మరల తనయొక్క స్వేచ్ఛకొరకు పాటుపడును. దానిననుసరించియే ౧౯౨౧ వత్సరమున హీనావస్థయందున్న దేశముకొరకు అరెంటిని త్యాగముచేసి ముస్సోలినీయొక్క ఆజ్ఞానుసారము నేటివరకు ఇటలీజనము ప్రవర్తించుచున్నారు. అద్భుత నమ్మిక నాయకునివలన లాభములు గల్గినంతకాలము వుండును. నాయకుడు దేశమునకు అరిష్టము లేనున్నాడను బుద్దేశము గల్గినచో నాటినుండి వాని పరిపాలనకు స్వస్తిచెప్పుదురు. అటువంటిదుస్థితి ప్రపంచమునందు గొప్పవారిలో నొకడైన నెపోలియను అనుభవించెను. అటులనే నేడో రేపో నియంతృప్రభుత్వమును కొనసాగించుచున్న ముస్సోలినీకిగూడ తటస్థించును. దానికిసూచన ప్రస్తుతము జరుగుచున్న అబిసీనియా యుద్ధమువలన గోచరించుచున్నది గాన అబిసీనియా యుద్ధమువలన ఇటలీ దేశమునకు కలుగనున్న మహోపకారము ఈదినమున ఈవ్యాసము పూర్తిచేయుచున్నాను.

ఈ ఇటలీ అబిసీనియా యుద్ధమునకు ఇతరకారణము లెట్లున్నను అనాగరిక దేశములను నాగరకములుగా చేయుదు నను ముస్సోలినిపట్టుదలయు, వలసరాజ్యములను స్థాపించి ఇటలీదేశము నభివృద్ధిచేయ నెంచుటయు ముఖ్యకారణములు. మనము పైన పేర్కొనిన ముస్సోలిని సర్వతోముఖ విజయమే దీనికి తగిన ప్రోత్సాహము కలిగించినది. బహిర్విషయము లెట్లున్నను ఇది ముస్సోలినీయొక్క అధఃపతనమునకు బలిష్ఠమయిన హేతువుగా నున్నది. అమాయకులైన ప్రజలపై అతడు దాడివెడలుటయే అతని అధికారముయొక్క భావిపతనమునకు సూచనగానున్నది. ఈదౌర్జన్యమువలన అతడు ప్రపంచముయొక్క సానుభూతికేకాక, అంతరములైన స్నేహోద్దేశము లెట్లున్నను, అతనితో చేసుకొనిన సర్వసంధులను ప్రపంచము మెప్పుబడయుటకుగాను విడుదుకొనవలసివచ్చిన ఇంగ్లాండు, ఫ్రాన్సు మొదలగు మిత్రదేశములయొక్క సానుభూతికూడ దూరమాయెను.

ముస్సోలిని అభిప్రాయమునకు భిన్నముగా పెక్కుమంది ఇటాలియనులకు అబిసీనియా శ్మశానవాటిక అయెను. విస్తారమయిన ధనము కూడ వ్యయమాయెను. అబిసీనియా విదేశీయుల దౌర్జన్యమును ఎదుర్కొనుటయేగాక నష్టమైన ప్రదేశములను క్రమక్రమముగా మరల సంపాదించుచున్నది. ఇంతవరకు వచ్చినవిమ్మట వెనుకంజవేయుట ముస్సోలినీయొక్క పూర్వోత్సాహమునకు విరుద్ధము. వీటన్నిటిని అతడు ముందంజ వేసితీరవలెను. అతడు జంకినచో దేశమునందంతటను విరుద్ధాభిప్రాయము చెలరేగును. అతని పూర్వపద్ధతి ననుసరించుటయు హానికరమే. విజయమును సంపాదించుట యనుమాట సంశయగ్రస్తముగ నున్నది. సైన్యముకొరకు కోట్లకొలది ఇటాలియనుధనము వ్యయపెట్టబడినది. గత ౧౫ వత్సరములలోను ఆర్జించిన ధనమంతయు నిష్ప్రయోజనముగా వ్యయపర్చబడినది. ముస్సోలినియందుగల గుడ్డినమ్మకము ఇటాలియన్‌స్త్రీలు మిక్కిలి విలువవైన వివాహచిహ్నములను తమంతటతాము సమర్పించుటలో ఉచ్చస్థానము ప్రాప్తించినది.

ప్రస్తుతము ఒకవిరోధము కానవచ్చుచున్నది. భావివిషయములు ముందే సూచింపబడునన్న సామెత ననుసరించి ముస్సోలిని చిత్రమును చింపివేసిన కొందరు సైనికులు టిరోల్ (Tyrol) లో ముందుకు పోవుటకు అనుమతింపకుండుటలో ముస్సోలినీపై మునుపటి సానుభూతి తగ్గుచున్నదని సూచించుచున్నది. ఇదిగాక ముస్సోలినికిని విక్టర్ ఎమేన్యుయల్‌నకును రాజకీయతంత్రముల సంభాషణలో ఇంతవరకుగల మైత్రి తగ్గుచున్నదని విశదమగుచున్నది. సార్డీనియా రేవుపట్టణము వద్దనుండి సైనికులు కొంతమంది యుద్ధమునకు వెళ్లజాలమని బహిరంగముగా వక్కాణించిరన్నమాట ముస్సోలిని లేదన్నను నమ్మజాలము. ఇదివరకు ఇటలీదేశములో నివసించి అన్నిహక్కులను అనుభవించుచున్న అమెరికనులు తిరుగ తమదేశమునకు పోనుద్దేశముతో అమెరికాప్రభుత్వమువారి యనుమతికొరకు తమఏర్పాటులు చేయుచున్నారు. వీనివలన ముస్సోలినీయెడల సమాయ ప్రబలమగుచున్నదని వేరే చెప్పనక్కరలేదు. ముస్సోలినీయొక్క యుక్తాయుక్త వివేచనాలోపమును దైవమే సరిచేయగలదు.

దీనికితోడు ఫేసిజము సిద్ధాంతములోనే దాని పరాజయమునకు హేతుభూతమయిన పూర్వాపర విరోధములు గలవు. ఫేసిజము పెట్టుబడిదారులకును, కార్మికులకును బలవంతముగా సంధికుదుర్చుటకు ప్రయత్నించుచున్నది. ఈరెండును ప్రకృతివిరుద్ధములు. ఈరెంటిలో ఏదో యొకటి మాత్రమే జయించవలెను. ఈపద్ధతి వారలయొక్క విశ్వాసమును చిరకాలముఆకర్షింపజాలదు. కర్షకసంఘమువారు ముస్సోలినివారి ముఖ్యాయుధముల కడ్డుపడుటవలన వారి కెవ్విధమయిన లాభములేదని నిర్భయముగా చెప్పుచున్నారు. దానికుదాహరణముగా వారినిరుద్యోగస్థులసంఖ్య ౧౯౩౨-౩౩ వత్సరములలో ౫ రెట్లు హెచ్చుగుటవలనను, జీతములు ౧౯౨౬ వత్సరమునుండి నాటికి

ముప్పదియెనిమిదివందలు తగ్గుటవలనను, ౧౯౧౮ నుండి ౧౯౨౦ నాటికి పదిహేనువందలు హెచ్చుటవలనను వారికి ముస్సోలినియెడల విరోధ భావము లేర్పడుచున్నవి. పెట్టుబడిదారులుకూడ ముస్సోలిని రాక వారికపాయకరముగనున్న దనిను మురుచున్నారు. వారినమ్మికకు ముస్సోలినీ ప్రాముఖ్యమునకు రాకమున్న సామ్యవాద పత్యత్వమే కారణము.

వీనినిబట్టి చూడగా ముస్సోలిని ప్రాముఖ్యమున కవసానకాలము సమీపించినదని యూహింపవలసియున్నది. అభిప్రాయభేదములు ప్రారంభించినవెంటనే విరుద్ధపక్షనులందరియుంచి మిగిలినవానిని హానిఉన్ముఖములుగాచేయును. అట్టియవకాశముఅనతికాలములోనే రాసున్నదని వాశ్చధనిశ్చయము. భావికాలము ముస్సోలినికి ముఖ్యముగా ఫేసిజముకు అపాయకరముగా నుండునని యనుటకు సందియములేదు.



తులసిపూజ

పి. వి. రామరావు.

[illegible] ౦ [illegible]

[illegible] మొ [illegible]

[illegible]

[illegible] మహా [illegible]

[illegible] ముంలకి [illegible]

[illegible]

పరిశ్రమల కేంద్రీకరణము

బారు గోవిందరావు

బహుముఖమగు ఆర్థికపరిణామము ననుభవించుచున్న మన దేశమునకు పరిశ్రమలను కేంద్రీకరించుటయందుగల బాగోగులను గూర్చిన చర్చ మిక్కిలి యవసరము. అందును నేడీదేశమున పరిశ్రమలకును, వాని వాని స్థావములకును గలసంబంధము మార్పుచెందుచున్నది. ఇంతవరకును దూదిపరిశ్రమకు ముఖ్యముగనుండిన బొంబాయినగరమునకు ఆప్రాంతమునందలి యితరస్థలములు ప్రత్యర్థు లగుచున్నవి. అట్లే యితర ప్రాంతములలోగూడ పంచదారపరిశ్రమ ప్రబలి సంయుక్తరాష్ట్రముల ప్రాముఖ్యమును తగ్గించుచున్నది. ఈకారణములవలన పరిశ్రమలను భౌతికపరిస్థితుల కనుకూలముగనుండునటుల కేంద్రీకరించుటయు, నీకేంద్రీకరణముయొక్క తీవ్రతను కొంతవరకను తగ్గించుటయు అవసరములు. మఱియు మనదేశమున పరిశ్రమలు ప్రభుత్వమువారి నిషేధశాసనముల (Tariff) మూలమున నభివృద్ధి నందుచున్నవి. కాని యెప్పటికైనను పరిశ్రమల కేంద్రీకరణము ఆర్థిక స్థానికాది సంపదల ననుసరించియు, రాకలపోకల కుండు అనుకూల్యమును బట్టియును కేంద్రీకరింపబడవలసియున్నది.

పరిశ్రమల స్థలమునగాని కేంద్రీకరించునపుడు మనము కొన్ని ముఖ్యాంశములను గమనింపవలసియున్నది. అందు మొదటిది ఆయాపరిశ్రమల కాధారమగు సామగ్రి. (Raw material). సాధారణముగ నిట్టిసామగ్రి సులభముగను, ఎక్కువగను లభించుచోట్లనే పరిశ్రమలను స్థాపించుట మంచిది. లేనిచో నింకొకచోట లభించు దానిని కాని దానిని కర్మాగారమునకు తెప్పించుటకై మిక్కిలి వ్యయమగును. అటుపైన గమనింపవలసిన యంశము రాతిబొగ్గు, విద్యుచ్ఛక్తి మున్నగునవి లభించుట. రానురాను మనదేశమున గూడ పరిశ్రమలన్నియు యంత్రముల మూలముననే సాగింపబడుచున్నవి. ఆవిరి, విద్యుత్తు మున్నగుశక్తులసహాయ మీయంత్రములను నడిపించుట కత్యంతావసరము. కాన పరిశ్రమలను కేంద్రీకరించుటకుముందు పైశక్తులకు సాధ్యమగునంత దగ్గరలో నుండునటుల జాగ్రత్తవహింపవలెను. మిగిలిన యంశము కూలి. ఎంతయంత్రసహాయ ముండినను మనుష్యబలము లేనిదే పరిశ్రమలు సాగుట దుర్లభము. కాన కూలీలు పెక్కుమంది చౌకగ దొరకు సౌకర్యములనుగూడ గమనించు టవసరము.

ఈముఖ్యాంశములను మనసునం దుంచుకొని భారతదేశపు పరిశ్రమలను పరిశీలింతము. 19 వ శతాబ్దమధ్యభాగమున పరిశ్రమలు ప్రశంసనీయములుగ నుండినవి. జనసామాన్యమున కవసరమగు ముఖ్యవస్తువులు దేశమునందంతటను తయారుచేయబడుచుండినవి. ధనికులు వేసుకనిమిత్తము విదేశములకు పంపుటకును కొన్ని వస్తువులు నియమితస్థలములలోనే తయారుచేయబడుచుండె ఆగ్రాలోని చలువరాతిపనులును, డక్కామస్లినులును, కా కాలువలు చిందు ఉదాహరణములు. కాని కర్మాగారములు ల్పెడలుటతోడనే యీ పరిస్థితులు తారుమారైనవి.

ఇట్టిమార్పులలో మొదటిది పరిశ్రమల కేంద్రీకరణము ముగనుండుట. మనదేశమున ప్రత్తి సర్వసామాన్యముగ అంతటను కును. గిరజలతీయుటయు, నూలువడకుటయు నటులే ముగనున్నవి. కాని వస్త్రములను నేయు యంత్రములు మా ముఖ్యముగ బొంబాయి,అహమ్మదాబాదులను, అంతకన్నను కొ తక్కువరకములోనివి కాన్పూరు, మధుర, కోయంబత్తూరు,

ఇనుముపరిశ్రమ జంషెడ్‌పూర్‌లో కేంద్రీకరింపబడినది. అచ్చట ఇనుము, ఉక్కుగూడ తయారగుచున్నవి. భద్రావతి, కుల్టి, అస్సన్‌సోల్ అనుచోట్ల ఇనుము మాత్రము తయారగుచున్నది. ఇనుముపరిశ్రమయొక్క కేంద్రీకరణము ఇనుపగను లుండుటను బట్టియు, దగ్గరలో రాతిబొగ్గు, సున్నపురాయి దొరకుటనుబట్టియు, వీని నితరస్థలములకు పంపుటకగు వ్యయములనుబట్టియు సాగింపబడును. ఇనుముపరిశ్రమ అభివృద్ధిచెందుటకు మనదేశమున చక్కని అను కూల్యత గలదు. సింగభూమిజిల్లాయందును, కియోన్‌జార్ బోనేస్ సంస్థానములందును ఇనుపగనులు విశేషముగనున్నవి. వీనినుండి 3000 మిలియనుటన్నుల యినుము బయల్వెడలుచున్నది. ఇది మనదేశమున కావలసినదానికంటెను ఎక్కువగ నున్నది. వెయ్యిసంవత్సరముల వరకును మనదేశపుపరిశ్రమల కీయినుము సరిపోవును. ఈ పరిశ్రమలకు కావలసిన Magnetite, Laterite, బంకమన్ను, ఇసుపరాయి మున్నగునవి కూడ నీప్రాంతములందే విరివిగ దొరకుచున్నవి. రాతిబొగ్గుగూడ నదేవిధమున సమృద్ధిగ నున్నది. బంగాళము, బీహారు, ఒరిస్సాలలోని గనులు 15 వేలటన్నుల బొగ్గును బయల్వెడలించును. ఈబొగ్గంతయు రాణీగంజ్ ప్రాంతమున 100 మైళ్ళ ప్రదేశముల నున్నది. అస్సాములోని 8 గనులనుండియు, సంయుక్తరాష్ట్రము లోని 3 గనులనుండియు 1000 మిలియనుటన్నుల బొగ్గు వచ్చుచున్నది. అటులే ప్రతిసంవత్సరమును మనదేశమున ౬౦ లక్షల టన్నుల Manganese. బయల్వెడలును. ఇది ప్రపంచమంతటికిని కావలసిన దానిలో సగమునకు పైగా నుండును. అదేవిధమున సంవత్సరమునకు ౬ లక్షల ముడియినుమును, ౮ లక్షల యుక్కును (Pig iron), బయ ల్వెడలు మనదేశమున నీ పరిశ్రమకు 15 కోట్ల మూలధనము కావలె నని నిర్ణయింపబడినది. తాతాకంపెనీవా రంతకంటె హెచ్చుమొత్తముచే వ్యయపరిచిరి. ప్రస్తుతమునందీ పరిశ్రమ ప్రభుత్వమువారి రక్షణ సుంకము (Protective Tariff) సహాయమున సాగుచున్నది. తాతా కంపెనీవారివలె హెచ్చుమొత్తముల నీపరిశ్రమకు వినియోగింపగలవారు మనదేశమునం దరుదుగ నున్నారు. కేవలము ఇనుముపరిశ్రమయేగాదు ముడియినుముపై నాధారపడియుండును. కాని, పరిశ్రమయేదయినను పనితనముగల కూలీలపైగూడ చాలభాగము ఆధారపడియుండును. ఇతరదేశములలో నిట్టికార్మికు లుండు స్థలములకే ముడియినుము మున్నగునవి తీసికొనిపోబడి ఉక్కువస్తువు లచటనే తయారు చేయ బడుచున్నవి.

పంచదార విశేషముగ చెరుకు దొరకుటమీద నాధారపడి యుండును. సంయుక్తరాష్ట్రములు, బీహారు, పంజాబులలో పంచ దార ఫాక్టరీలకు చుట్టును ౧౨ మైళ్ళలో చెరుకుతోట లున్నవి. బొంబాయి, మదరాసులలో కర్మాగారములు కొంచెము దూరముగ నున్నవి. ఈపరిశ్రమలో మొత్తముపైన కావలసిన పెట్టుబడిలో రెండు వంతులు చెరుకు ఖరీదును, మిగిలిన కర్చులును చేరియుం డును. సామర్లకోట, వుయ్యూరు, విశాఖపట్టణము, పలాస మున్నగుస్థలముల పంచదారఫాక్టరీ లున్నవి. కాని వీనిని దూరదృష్టి తోను, జాగరూకతతోను నిర్వహింపవలసియున్నది. ఇటీవల ప్రభు త్వమువారును, ధనికులు నీపరిశ్రమకు సహాయమును చేయుచున్నారు. పౌరులు కూడ నీవిషయమున తోడ్పడినచో మనదేశమున పంచదార పరిశ్రమ అభివృద్ధిచెందుటకు మంచియవకాశము లున్నవి.

దేశీయపరిశ్రమలలో కొన్ని బొగ్గు, విద్యుచ్ఛక్తి మున్నగు వానిపై నాధారపడియున్నవి. కాగితములపరిశ్రమ దీనికొక మంచి యుదాహరణము. బంగాళ మీపరిశ్రమకు ముఖ్యస్థానము. అచటి టిటాఘర్, కన్కినార, రాణీగంజ్ యంత్రములు మనదేశములోని కాగితములో ౢ వంతును తయారుచేయుచున్నవి. వీనికిని, లక్నో యంత్రములకును సబేయ్‌గడ్డి కావలసియున్నది. సైహాటి, రాజ మండ్రియంత్రములు పల్పును (Pulp) వెదురునుండి తయారుచేయు చున్నవి. పూనామిల్లులు పల్పును పైనుండి దిగుమతిచేసి కాగితము తయారుచేయుచున్నవి. ఈపరిశ్రమ కేంద్రీకరించుటలో వెదురు పెరుగుస్థలములకు దగ్గరగనుండుటయు, విద్యుచ్ఛక్తియున్నగువానికి అను వుగనుండుటయు, వర్తకస్థానమునకు సామీప్యమును గమనింపవలసి యుండును. ఇటీవల నీపరిశ్రమ పల్పుతయారుచేయుట, దానినుండి కాగితమును నిర్మించుట యని రెండువిధములుగ విభజించిరి. కొన్ని మిల్లులు పల్పునే చేయుచున్నవి. మరికొన్ని కాగితములనే తయారు చేయుచున్నవి. ఇందుమూలమున విదేశములనుండి పల్పును దిగుమతి చేయుటకగు ఖర్చు చాలవరకును తగ్గును. కాగితములపరిశ్రమకు Bleaching Powder, Caustic Soda, సైనాబంకమన్ను మున్నగునవి కూడ కావలసియున్నవి. రాజమండ్రిలోని ఆంధ్రా పేపరుమిల్లువారు వీనిని గమనించియుండలేదు. సరియగు నిర్వాహకదక్ష తయు, సమర్థులగుకార్మికులును లేకుండుటగూడ తోడ్పడుటచే నీమిల్లుకై వినియోగింపబడిన లక్షలకొలది ధనము వ్యర్థమైనది.

సిమెంటుపరిశ్రమ మనదేశమునం దిటీవల బయలుదేరినను త్వరలో అభివృద్ధిచెంది దేశమంతటికిని కావలసిన సిమెంటు ఇచ్చటనే తయారగుచున్నది. ఈపరిశ్రమకు కావలసిన బంకమన్ను, సున్నపురాయి చాలచోట్ల దొరకుచున్నది. గాన నట్టిచోట్లను ౨౫ మైళ్ళలోపున సిమెంటుఫాక్టరీలు బయలుదేరినవి. కాని యీ సందర్భమునందొక విశేషము గమనింపవలసియున్నది. బొంబాయి, కలకత్తా మున్నగు నగరములలో సిమెంటు విశేషముగ కావలసియుండును. అయినను వానిలో సిమెంటుఫాక్టరీలు లేవు. ఉన్నవన్నియు, కట్ని, జబల్ పురము, ద్వారక, మదరాస్, హైదరాబాదు, సాబాదు మున్నగు చోట్లనున్నవి. ఇచట తయారైన సిమెంటును కావలసినచోట్లకు

సంపుటకై Cement Marking Company బయల్వెడలి మిక్కిలి లాభకరముగ వర్తకము చేయుచున్నది. ఈసిమెంటు పరిశ్రమనుగూడ కొంతవరకు సంస్కరించు టవసరము.

తోలుపరిశ్రమకు చక్కని పెరడును, లాభకరమగు వర్తక స్థానమును ముఖ్యములు. ఈపరిశ్రమ మదరాసు, కాన్పూరు, బొంబాయి మున్నగుచోట్ల కేంద్రీకరింపబడియున్నది. ముఖ్యముగ మదరాసుప్రాంతమున అవరంపెరడు (avaram bark) సమృద్ధిగ దొరకుటచే కొన్నివర్ణములవారీ పరిశ్రమను సాగించుచున్నారు. ఉత్తరదేశమున పాదరక్షలకు విశేషముగ ఖర్చుండుటచేతను, సైనికుల ఉపయోగార్థమును, సాలి చౌక యగుటవలనను, రాకపోకల సాధనములు విరివిగ నుండుటచేతను ఆగ్రా, కాన్పూరులలోగూడ తోళ్ల పరిశ్రమ వృద్ధిచెందుచున్నది.

అగ్గిపెట్టెల పరిశ్రమ మనదేశమున బొంబాయి, బంగాళము, బర్మాలలో గన్పించుచున్నది. హిందూదేశమున సంవత్సరమునకు ౧౦ మిలియను గ్రోసుల అగ్గిపెట్టెలు కావలసివచ్చును. ప్రభుత్వము వారి రక్షణసుంకములచే నాపరిశ్రమ వృద్ధియగుచున్నది. దీనికి ముఖ్యముగ కావలసినవి పుల్లలుచేయుట కుపయోగించు కఱ్ఱ. కొన్ని ఫ్యాక్టరీలలో పెట్టెలను చేయుటకు Aspen ను ఉపయోగింతురు. మరికొన్నిటిలో మనదేశములోని కఱ్ఱనే వాడుదురు. రద్దుపోయిన కఱ్ఱను యంత్రముల కుపయోగింతురు. బొంబాయిసమీపమున నున్న అంబర్నాథ్‌లో Swedish Match Trust వారిచే నొక గొప్ప అగ్గిపెట్టెల కర్మాగారము సాగింపబడుచున్నది. ఈపరిశ్రమ మన దేశమునం దభివృద్ధి నొందుటకు చక్కని యవకాశములు గలవు.

కేంద్రీకరణమున కనుగుణ్యముగ నుండు మరియొక పరిశ్రమ రసాయన వస్తువుల నిర్మాణము. గంధకద్రావకి, Hydrochloric acid, Nitric acid, Magnesium Sulphate, Potash, పటిక, Alluminum Sulphate మున్నగునవి ఇట్టివే. ఈవస్తువులు నేతపరిశ్రమలోను, తోళ్లపరిశ్రమయందును, కాగితమున గాజుసామానులు, రబ్బరువస్తువులు, పూతరంగులు మున్నగువానిని తయారుచేయుటకు నుపయోగింపబడును. దీనిని తయారుచేయుటలో రాతిబొగ్గు, విద్యుచ్ఛక్తి, వర్తకస్థానము మనము ముఖ్యముగ గమనింపవలసియున్నది. ఈపరిశ్రమ యభివృద్ధి పొందవలెనన్నచో దేశమంతటను దీనియుపయోగము వ్యాపింపవలెను. బొంబాయి, కథియవార్ (Kathiawar), కలకత్తాలలోని పరిశ్రమ సరియగు విధమున వృద్ధిపొందుటలేదు. ఈపరిశ్రమను కేంద్రీకరించుట కొక గొప్ప యభ్యంతర మేమన, కావలసిన ముడివస్తువు లన్నియు నొక్కచోట దొరకకుండుట. బెంగాల్, బీహారులలో రాతిబొగ్గు విరివిగ దొరకును. కాని యీరాసాయనికపరిశ్రమ నచట కేంద్రీకరించుటకు వీలు లేదు. కారణము ౧౨౦౦ మైళ్ళ దూరమునన్న సేలమునుంచి Magnesise ను, ౬౦౦ మైళ్ళ దూరములోనున్న మధ్యరాష్ట్రములనుండి banxite ను యిచ్చుటకు దీసికొని రావలసియుండుట. ఇట్లుచేయుటలో రాకపోకల ఖర్చులు ఎక్కువగ నగును. అయినను Bengal Chemical works, Alembic Chemical works అను కంపెనీలు సంతృప్తికరముగ సాగుచున్నవి.

పొగాకుపరిశ్రమను కేంద్రీకరించుట సులభసాధ్యమగు పని కాదు. పంజాబులోను, దక్షిణహిందూస్థానమునందలి జిల్లాభాగము లందును పొగాకు పండింపబడుచున్నది. చుట్టలను చుట్టుట దక్షిణదేశమున చక్కని గృహపరిశ్రమగ నున్నది. బొంబాయి, కలకత్తాలలో బీడీల పరిశ్రమ విరివిగ సాగుచున్నది. ఇంగ్లండు జపానుదేశములకు మనదేశపు పొగాకు ఎక్కువగ ఎగుమతిచేయబడును. Imperial Tobacco Company వారు ఆంధ్రదేశములోని పొగాకువర్తకమును నడిపించుచున్నారు. మిగత ప్రాంతములందు చీరాలలో వారి ప్రధానస్థాన మున్నది. దేశమంతటను వారిమనుష్యులు తిరిగి పొగాకును చేర్చుదురు. సిగరెట్లను తయారుచేయు ఫ్యాక్టరీలు బొంబాయి, గ్వాలియరు మున్నగు కొన్ని స్థలములందే గలవు. అవియైనను సరియగువిధమున పనిచేయుటలేదు. గుంటూరులో నిట్టిఫ్యాక్టరీ నొకదానిని స్థాపించుటకు ప్రయత్నములు జరుగుచున్నవి. పొగాకు విరివిగ పండుదేశమగుటవలనను, ఈపరిశ్రమయం దనుభవముగల పనివా రుండుటవలన నాపరిశ్రమ యిచట చక్కగ సాగవచ్చును. ఇట్లే పొగాకు పండించు నితరస్థలములలోగూడ ఫ్యాక్టరీలు బయల్వెడలుట వాంఛనీయమగు విషయము.

రబ్బరుపరిశ్రమ కొన్ని ప్రత్యేకపరిస్థితులపై నాధారపడియుండును. ఇటీవల తిరువాన్కూరులో నొకఫ్యాక్టరీ బయల్వెడలినది. ఇండియాలో రబ్బరు పండించుభాగములో 3/8 కు పైబడినది ఆ రాజ్యమునందే యున్నది. పనివాండ్రు చౌకగ దొరకుటయు, విద్యుచ్ఛక్తియు, రాజ్యమున రాకపోకలకు స్థలజలసౌకర్యము లుండుటయు, ఎగుమతిచేయుటకు చక్కని రేవుపట్టణములుండుటయు తిరువాన్కూరు దర్బారువారి యుత్సాహబలము నుండుటవల్లను ఈ రబ్బరుపరిశ్రమ కత్యంతానుకూలప్రదేశము నొనర్చుచున్నవి. వివిధరకముల రబ్బరు వస్తువులు తయారుకాగలవు. సర్ విశ్వేశ్వరయ్యగా రుద్దేశించినట్లు బొంబాయిలో మోటారుకార్ల ఫ్యాక్టరీ స్థాపింపబడినచో నదియును, తిరువాన్కూరు రబ్బరుపరిశ్రమయును అన్యోన్య సహకారముతో అభివృద్ధి నందవచ్చును.

సబ్బు, సుగంధద్రవ్య పరిశ్రమలలో కలకత్తా, బొంబాయి, కాలికట్, మైసూరులు ముందంజవేసినవి. నూనెపరిశ్రమలో మన మింకను వెనుకపడియుంటిమి. లూలూకంపెనీవారు నూనెయంత్రములను స్థాపించి చక్కగ వ్యవహారము చేయుచున్న యితరపరిశ్ర

మాధికారులలో నగ్రస్థానము తీసికొనియున్నారు. అట్లే వరిపండించు బెంగాల్, మదరాస్, ఆంధ్ర, బర్మా భాగములలో ధాన్యపు మరలను ఇంకను అధికముగ స్థాపింపవచ్చును.

పైచర్చనుండి పరిశ్రమల కేంద్రీకరణమునకు ముఖ్యములగు సంకేతములు ఆయా పరిశ్రమల స్వభావమునుబట్టి మారుచుండునని స్పష్టమగుచున్నది. ముడిసామానును బయల్వెడలించుటలో చాలవరకును భౌతికపరిస్థితులు ముఖ్యము లేవను వానిని తయారుచేయుటలో వ్యక్తులకౌశలమును ఇతరకారణములును ముఖ్యము లగుచున్నవి. ముడిసామగ్రి విశేషముగ గల దేశము పారిశ్రామికముగ గొప్పది కాకపోవచ్చును. అట్టిసామగ్రి లేకుండినను వర్తకధోరణిని, నిర్మాణచతురతను గలిగిన దేశము మిక్కిలి లాభమును బొందవచ్చును. ఇటీవల విపరీతపుమార్పులు బయలువెడలుచున్నవి. కర్మాగారపు యజమానులు, సరుకులను కొను సామాన్యజనము ఒకవిధముగా రాజీనామా చేసికొనినయెడల వారిరువురికిని లాభములు కలుగును. దేశముయొక్క ఆర్థికబలము పెరుగును.

గులాబి మధుకరుఁడు

బుర వెంకట నాంచారయ్య

మధుకరుఁడు

గీతముబాడనా? గళము కిన్నరనైనను కన్నుగొట్టునా
జాతికినెల్ల మిన్నయనఁజాలినవాఁడను దప్పిబుట్టి నీ
వా తెర గ్రోలనెంచ్మ్మ సఖ! ప్రాణము లన్నియు తావుదప్పి సో
వ్రాతయదేమొకో తలను వాల్చి నిరుత్తరవైతి వంగనా?

బాలవు మంచిచెడ్డ లిసుమంత యెఱుఁగవు గోల నీ విసీ!
జాలి జనింపదొ క్కాకనుసన్నలమన్ననఁ జేయరాదొకో?
శీలము జాతి సత్కులము చెల్వు ధనంబును లేత ప్రాయమున్
చాలవె భామినీమణుల సఖ్యముఁగూర్పఁగ ముద్దుదీర్పఁగాన్.

గులాబి

పూవుల "ర   చ నను ముచ్చటదీరగ జాతికామినుల్
తావికి మెచ్చి యాదలల దుల్పుచు భర్తలచేతికీయఁగాన్
జీవము లన్నియున్ కలఁతఁజెంది నగంబయి చిన్నబోయి నే
నీవిధి వన్యభూములకు నెక్కినఁ జిక్కుదు శాంత మిస్సిరో?

ఎవ్వరుజూడ నాసొగసు నెవ్వరు మెచ్చగనోను ప్రాయమున్
ఎవ్వరు చెట్ట బట్టనగు నిట్టివినిర్మలజీవి నింక నే

నెవ్వధి గాంతు నంచు మదినెంచి కృశించి తపించి యావనం
బివ్విధిఁ జేరినన్ శరణ మింతయు చిక్కదు కర్మ మేమొకో?

మధు:

నాయనువారు లేక విజనంబగు కానగుండమునన్
బోయలచేతఁ జిక్కి మతిపోయి కృశించిన చిల్కపిల్లలా
పోయగమంతయున్ జెడఁగ శుష్కశరీరుఁడనైతి నెచ్చెలీ
పోయెను ప్రాణముల్ విసుఁగుబుట్టె సుధల్ చవిఁ జూడనీయుమా!

నానాసూనవితానసౌరభము లాస్వాదింపగా దక్షుఁడన్
చానా యెండుల కీతటస్థ మిక నాశాభంగమున్ జేతువా ?
ప్రాణం బింతట కంఠ దేశగతమా బాధించె మారార్తి నన్
దీనున్ దీనులపాలి కల్పతరువై తృప్తి న్విలోకింపుమా!

చెదరిన నీదుముంగురుల చెల్వగపుంగడు ముద్దుగూర్చెడిన్
ముదితరో మోము వాల్చి కనుమోడ్పుట కేమిగతంబొ చెప్పవిమా!
హృదయము తొట్రిలెన్ గద మృగేక్షణ నీదుపసిండిచాయకున్
కదలెను దేహ మంతటను గ్రమ్మెను ఘర్మకణాంబువాహినుల్.

తొలకరిమబ్బువాన లివి దుఃఖతరంగము లైన వెంటనే
కలవరబెట్టి నెమ్మదిని గాంచెడి వెన్నడొ ప్రాణిపోకడల్
తెలియవుగాని యీతపన తీవ్రతతగ్గను సఖ్యమబ్బగాన్
పలుకవదేమి రమ్ము చెలి పాలను ముంచెదొ నీటముంచెదో ?


కోయిలదండగీల జిరుకూతకు తుమ్మెదదండుమోతకున్
ఆమెలమావినుజ్జిగురుటాకుకటారికి సారెసారెకున్
పోయెను జీవముల్ ఉబుసుపోవక విల్లది యెక్కుబెట్టి క
న్మూయగ నేల గొట్టదవు పోకిరిపూవిలుకాడ టక్కరీ!

బహమనీ బరీద్‌షాహి రాజ్యము

బీదరు (విదర్భ) శిథిలములు

'ఆపస్తంబ'

కాలప్రవాహము మహాబలసంపన్నము. దానిలో బడినివారును, పడి నిలువగలిగినవారును, నిలువగలవారును లేరు. ఈప్రవాహములో బడి కొట్టుకొనిపోవు ప్రతికీటియు, ప్రవాహవేగమున కొట్టుకొనిపోబడుచు, దొర్లింతలు పెట్టుచు, మునుగుచు, తేలుచు, తేలినప్పుడు ఆకాశపూరితులగుచును మునిగినపుడు పాతాళులగుచును పోవుచుందురు. వారిని గట్టుచేర్చిన, నాప్రవాహమే చేర్చవలెను. మంచిన నదియే ముంచవలెను. కాలప్రవాహమున ప్రత్యేకప్రాణు లెట్లు చులకనగా కొట్టుకొనిపోవునో అట్లే ప్రాణిసమూహములును, గొప్పగొప్పరాజ్యములును గూడ పోవలెనప్పుడు. నిరంకుశప్రభుత్వములనియు, ఏకచ్ఛత్రాధిపత్యములనియు అనిపించుకొనునవిగూడ కాలప్రవాహమున నెటకో, ఎటులో కొట్టుకొనిపోయిన వయ్యెను. అట్లే ఇకముందును పోవున వగును.




చిత్రము ౧

బీదరుకోట రాతియందు మలచబడిన కందకములు.

ఇట్లు కాలప్రవాహమునబడి యూహాతీయయిన రాజ్యములలో బహమనీరాజ్య మొకటి. బహమనీరాజ్యమునకు తొలుత కుల్బర్గానగరము రాజధాని యయియుండి, పిదప బీదరునగరము రాజధాని యయ్యెను. బీదరునగరము సమశీతోష్ణము కలిగి యనేక రాజమందిరములును, సరోవరములును, ఉద్యానవనములును వెలయ సుందర నగరముగా విలసిల్లి యుండెను. పూర్వము నలసార్వభౌముడు వరించిన దమయంతిని గన్న భీమరాజు పాలించినదియు, కృష్ణుడు రాక్షసవివాహమున గొనిపోయిన రుక్మిణిని గన్న భీష్మకుడు పాలించినదియు నగు విదర్భ ఈ బీదరు స్థానముననే యుండినదట. అట్టి రాజుల పాలనలో నుండి పిమ్మట మహమ్మదీయ రాజుల పాలనకు లోనై యనుభవించినవైభవము ఇంగుకగట్టినగుడ్డకుగల వాసనవంటిదైనను, మహమ్మదీయుల పాలనలో గూడ పేరెన్నదగినస్థితియందే యుండినది.


ఢిల్లీయందు మహమ్మదీయులు పాలింప మొదలిడి, ఒకవంశము వెనుక నొకటిగా గతించుచుండగా కుదరు పదుమూడవశతాబ్దమంతయు ఖిల్జీవంశీయులు పాలకులైరి. ఈవంశరాజులలో రెండవవాడగు అల్లాయుద్దీన్ ఖిల్జీ యనువాడే తొలిసారి దక్షిణహిందూదేశమును జయింప నమకట్టినవాడు. ఇతడు జయించిన దక్షిణదేశభాగమున అందందు తన ప్రతినిధులను నియమించిపోయెను. అల్లాయుద్దీనుతర్వాత ఢిల్లీలో అహమ్మద్ బిన్ తుఘ్లక్ చక్రవర్తి యయ్యెను. ఇతడు క్రూరుడుమాత్రమే కాక అవ్యవస్థితుడుగూడ నైయుండినందున ప్రజలును, సామంతులును కష్టములపాలయిరి. సామంతులు తిరుగబడి స్వతంత్రులగుటకు తిరుగుబాటొనర్ప మొదలిడిరి.



చిత్రము ౨ బీదరుకోట ద్వారము.

క్రీ. శ. ౧౩౪౭వ బీదరురాజ్యమున ప్రతినిధిగా నుండిన నస్రత్ ఖాను తాను చక్రవర్తి కివ్వవలసిన కోటిరూప్యముల నివ్వజాలక పోవుటవలన చక్రవర్తిపై తిరుగబడెను. చక్రవర్తి యతని నణచుటకై కుత్లుగ్ ఖాను నంపెను. అతడు నస్రత్ ఖాను నోడించి తరిమివేసెను. తర్వాత చక్రవర్తి కుల్బర్గరాజ్యముల పన్నులను వసూలుచేయుటకై అమీరాలీ యనువానిని బంప నతడు కుల్బర్గయందు ప్రతిఘటింపదగినవా రెవ్వరును లేమి జూచుకొని, తానే యారాజ్యమును గొననిచ్ఛగొని కుల్బర్గ, బీదరుల నాక్రమించి చక్రవర్తిపై దిరుగబడెను. అతని నణచుటకుగూడ మరల కుత్లుగ్ ఖాను నంపగా కుత్లుగ్ ఖాను అమీరాలీని నోడించి చెరగొని చక్రవర్తివద్దకు పంపెను. ఈతీరున నప్పుడప్పుడు సామంతులు తిరుగబడుచునేయుండిరి.

౧౩౪౭న ఢిల్లీ జాఫర్ ఖా నను వాతడు ౫౦,౦౦౦ ఆశ్వికదళ ముతో తిరుగుబాటుదారుడై సేగి ఓరుగల్లురాజు నవహాయముచే, నచ్చట నుండిన చక్రవర్తి యొక్క సైన్యమును ఇమాదుల్ముల్కును చంపి బీదరును స్వాధీనముచేసికొనెను. తర్వాత జాఫరుఖానే దక్షిణమహమ్మదీయరాజ్యమున కధిపతి



చిత్రము ౩ బీదరుకోటలోని ఫిరంగి.

యయెను. ఇతనిగురించిన కథయొకటి కలదు. ఇతడు ఢిల్లీలో రాజాశ్రయుడగు నొక బ్రాహ్మణుని సేవకుడై యుండినట్లును, చాల నమ్మకమయిన బంటుకాబట్టి బ్రాహ్మణు డితనిని కరుణతో జూచుచు నొకనా డితనికి రాజయోగమున్నదని చెప్పినట్లును, బ్రాహ్మణునిమూలమునే చక్రవర్తికొలువున బ్రవేశింపగలిగినట్లును వాడుకగలదు. చక్రవర్తికొలువునుండి యతని మెప్పును పొంది, కాలక్రమమున గొప్పపదవికి వచ్చి దండనాయకు డయ్యెను. దక్షిణదేశమునకు చక్రవర్తి పనిగా పోయి యచ్చట స్వతంత్రరాజ్యమును స్థాపించుకొనెను. తన యౌన్నత్యమునకు బ్రాహ్మణుడు కారణమైనందున తన కృతజ్ఞతా సూచకముగ తన బిరుదనామమునకు బ్రాహ్మణుని పేరునుగూడ చేర్చుకొనెను. ఇతని రాజనామము 'సుల్తాన్ అల్లాయుద్దీన్ హుస్సేన్ గంగూ బహమనీ. ఇతనిరాజ్యము బహమనీరాజ్యమని విఖ్యాతమయ్యెను. రాజధాని కుల్బర్గ (గుల్బర్గ) అల్లాయుద్దీన్ బహమనీ తన రాజ్యమును నాలుగుభాగములు చేసి రాజప్రతినిధులను నియమించెను. అందొకటి బీదరు నందెను. అతని బిరుదనామము అకామిహాయూ యూన్. అల్లాయుద్దీన్ రాజ్యాధిపత్యము వహించినతర్వాత నే ఢిల్లీ చక్రవర్తి గతించినందున ఇతనికి కొంత నిర్భయత గలిగెను. కాని దేశమునం దల్లెడల నశాంతి ప్రబలి పరస్పరద్వేషము ఎక్కువగా నుండినందున నూతనముగా స్వాతంత్ర్యమును సంపాదించుకొనిన యల్లాయుద్దీన్ దేశమున శాంతిని నెలకొల్పుటకును, ప్రజలను తన కనుకూలురగ నొనరించుకొనుటకును చాల పాటుపడెను. ఆకాలమున రాజ్యమున చిన్నచిన్న భాగములకు సామంతులు నధికారు లుండిరి. అట్టి సామంతులను వారి యధికారములందే యుంచి వారిని తన కనుకూలురనునట్లు చేసెను. ఈసామంతులపైన మహమ్మదీయ జాగీర్దారు లుండిరి. జాగీర్దారులపైన రాజప్రతినిధు (Governors) లుండిరి. తన రాజ్యమును చక్కదిద్దుకొని, తక్కిన దక్షిణహిందూ దేశమునగల హిందూరాజ్యములను ప్రముఖ్య... యది కొనసాగుచుండగనే కాలధర్మమునందెను. ... మహమ్మదుషా రాజ్యమునకు వచ్చెను. ఇతడుగూడ హిందూరాజ్యములపై క్రమముగా అనేక దండయాత్రలు వెడలెను. ... ధూలపట్లను మిక్కిలి క్రూరుడై వర్తించెను. అందువలన హిందూమహమ్మదీయులకు పరస్పరద్వేషములు వృద్ధియగుచుండెను. ... మిక్కిలి క్రూరముగ బాధించుట యాకాలపు టాచార ...

మహమ్మదుషాకాలమున పతనియుద్యోగస్థులలో ... ముఖాను సుల్తాను గతించెనను నొకవదంతిపై నాధారపడి, రాష్ట్రసామంతులచే ప్రేరితుడై తిరుగుబాటు చేసెను ... రాష్ట్రరాజులనుట్టముకు జయదేవు డితనికి ముఖ్యసహాయుడై యుండెను. ఇతరహిందూరాజులును సైన్యసహాయ మంపియుండిరి ... యుద్ధసన్నద్ధుడై తిరుగబడిన బహరాముఖానందు సుల్తానుకు గౌరవముండినందున తన దుర్బుద్ధమునును మానుకొనుమని ... రాయబారము చూపుచు వార్త నంపెను. కాని మహారాష్ట్రులు యుండినందున బహరాము వెనుదీయుడయ్యెను. సుల్తాను సైన్యమును ... భవకాలియును, మీరుదును అను మన్నాదాలీఖాను మహమ్మదుషా వాడు నడపెను. ఇరుసైన్యములకును యుద్ధము జరుగగోవు ... మున, ఎచ్చటనో యుండిన సుల్తానుగూడ గొప్పసైన్యముతో ముందుకు వచ్చియున్నాడని విని బహరాముసహాయార్థము వచ్చినవారు వెనుదిరిగిపోయిరి. ఇట్లు ఈతిరుగుబాటు విఫలమయ్యెను.

మహమ్మదుషా ౧౩౫౮-౧౩౭౭ వరకు రాజ్యమేలెను. ... సుల్తానులు తరువాతవారు కడుస్వల్పకాలమే పరిపాలింపగలిగిరి. ... మిదతవాడగు సుల్తాను ఫిరోజు ౧౩౯౭-౧౪౨౨వరకు రాజ్యమేలెను. ఇతడు మహమ్మదుషాయొక్క కనిష్ఠ భ్రాతకుమారుడు. ...



చిత్రము ౪

బీదరుపరిసరములలో త్రవ్వకములందు కాలిపాత్రలు.

హిందూమత ద్వేషి. ఇరువురుగు హిందూరాజులతో పోరాడుటతో నితనికాలమంతయు వ్యయమాయెను. ప్రతి సంవత్సరము ... దండయాత్ర వెలువడువాడు. విజయనగరరాజులతో పోరాడి ... కప్పమును గొనగలిగినాడు. ఇత డతి స్త్రీలోలుడు. ... కొందఱితో రప్పించి యుంచుకొనియుండువాడట. ఆయాదేశస్త్రీలతో నాయాభాష మాట్లాడగలవాడట. శిల్పమునందు ప్రీతి. గుల్బర్గయందు

...ందూదేశమునం ...త్రలో కడపటి ...నొట్టబడి భగ్న యుడై నిజరాజధానికి మరలిపోయి యప్పటినుండి దండయా త్రలించి మతవిషయములందు శ్రద్ధవహించుచు కాలము గడపుచు, రముమ ఇద్దరు తురుష్క బానిసలపై నిడెను. ఈ బానిసల ప్రముఖుడు రోగి సుల్తానుతమ్ముడు ఖలాఫ్‌హాసన్ బహ్రీ వోక దినీయవ ర్తకుని పరోయమున సుల్తానును రాజ్యభ్రష్టుని జేసి, పుత్రసహితముగ చంపించి తాను రాజయ్యెను. ఇతడు ౧౪౩౫ వరకు పాలించెను. ఇతడు సింహాసనము నెక్కినది మొదలు విజయనగర రాజ్యముపై దాడివెడలుచు చంపుచువచ్చెను. హిందువులను చంపుచుయు, వారి దేవా లను పడగొట్టుటయు ఇతనికిమిక్కిలి ప్రీతికరమైనది. ౨౦,౦౦౦ హిందువులను చంపగనే గొప్పయుత్సవమును జరుపువాడట. మహమ్మదీయమతమునందలి తనగౌరవము నిరూపణముగ జూపినవాడను "వాలి" (తపస్వి) యను బిరుదునామమును చేర్చుకొని 'అహ మదు షా వాలి' యన బరగెను. ఇతడు బహమనీరాజులలో పదియవ ఒకనాడితడు బీదరుప్రాంతమున సంచరించుచుండగా నొక రొయొకనక్క్రను తరుముచు బోయెను. ఆనక్క కొంతదూరము కుక్కపై తిరుగబడి దానిని తరిమివేసెను. దీనిని జూచిన సుల్తాను ఈ ధైర్యసాహసములు ఆస్థలమహిమలని తా నచ్చట నొక నగరమును నిర్మింప సమకట్టెను. ఇట్టిగాథ విజయనగరనిర్మాణమును గురించియు గలదు. అంత సుల్తాను బీదరుకోటను కట్టి దానికి



చిత్రము ౬ సోలాఖంబ్ మసీదు.


అహమ్మదాబాదుబీదరు అను నామకరణముచేసి తన రాజధానిని గుల్బర్గ నుండి బీదరునకు మార్చుకొనెను. బీదరునుగురించి మెడోస్ టేలర్ దొర 'దక్షిణహిందూదేశమున గొప్పనగరమును నిర్మించుటకు తగినట్టి ప్రదేశము బీదరుకన్న వేరులేదని వ్రాసియున్నాడు. ఇది చాల ఎత్తై యున ప్రదేశము. రాజ్యమున మధ్యభాగమున నున్నది. రాజధానిగా చేసికొనిన యనతికాలములోనే బీదరు ప్రపంచమునందలి సుందరనగర ములలో నొకటి యనిపించుకొనగలిగినంత వృద్ధిచెందెను. ఇప్పటి దంతపుమసీదులోని రత్నఖచితములగు పనులను, ఆణిముత్యములు పొదుగబడిన చిత్రములను చూచి విదేశీయులు హిందూదేశపుసంపద లనుగురించి వేనోళ్ల గొనియాడుచుండిరి. ౧౪౩౨ న బీదరుకోట పూర్తి యయ్యెను. అప్పుడు సుల్తాను గొప్ప యుత్సవములను చేసెను. ౧౪౩౬ న వాలీ చనిపోయి, యతనికుమారుడు అలాయుద్దీన్ షా II రాజ్యము నకు వచ్చెను. (౧౪౩౬-౧౪౫౮). ఇతనికాలమున బీదరున నింక ననేక అంతఃపురములను, ఉద్యానవనములను కట్టించెను. ఇతడు ధర్మశాల లను కట్టించి వాటి పోషణకయి మాన్యము భూములిచ్చెను. మాటిమాటికి విజయనగరరాజులతో పోరాడి తన కనుకూలముగ సంధిబంధనల నేర్పాటుచేసికొనెను. అప్పటినుండి వ్యసనములకు లోనై రాజ్య పాలనయం దుదాసీనుడయ్యెను. ఆట్టికాలమున రాజ్యమునందు మహ మ్మదీయులలోనే రెండుతెగలవారు సున్నీలు, షియాలనువారు పర స్పర మాత్సర్యసంగులయి పోరాడుచుండిరి. ఒకమారు షియాతెగవారియ ధీనక్రింద నుంచిన సైన్యము కొంకణదేశముపై దండెత్తి హిందువు లచే నోడగొట్టబడి పూనాకు ఉత్తరమునయుండిన చాకాణకోటలో దాగవలసివచ్చెను. ఇది తమ పగతీర్చుకొనుటకు దగిన యదనని సున్నీలు త్రాగి యున్మత్తుడై యున్న సుల్తానుతో, షియాలు రాజద్రోహము చేయుటకై కోటలో దాగియున్నారని యపోహలు కల్పించి నమ్మించి



చిత్రము ౫

...మాలుమంటపము మత్స్యములుపొదిగిన చిత్రపుపనులతో నిండినది

వానిచే మీయానాయకునిని, వానియనుచరులను మీయాలను, ముంగళ లను చంపించిరి. తనతండ్రికి రాజ్యాధిపత్యము వచ్చుటకు తోడ్పడి తనకు మంత్రిగా నుండిన ఖలాఫ్ ఖానుడును వారితో చంపబడెను. తర్వాత నిజంటయా సున్నీలకుట్రయని రోషించి కుట్రలో చేరిన వారిని సుల్తాను దండించెను.



చిత్రము ౪ బహామనీరాజుల గోరీలు.


అతనితర్వాత అతనిజ్యేష్ఠపుత్రుడు హుమాయూన్ ౧౪౫౮-౧౪౬౧ వరకు పాలించెను.-ఇతడును మిక్కిలి క్రూరుడు. ఇతనికి లేక, ఇతని తమ్మునికి రాజ్య మిప్పించుటకు అనేకప్రయత్నములు జరిగియు కొన సాగవయ్యెను. రాజయినతర్వాత నతని క్రూరత్వమునకు మేరలేదు. ఇతరులకు బాధ కొనర్చుటయన్న నతనికి పండుగ. బాలురును వృద్ధులును, స్త్రీలును పురుషులును వానియెదుట బడిన ప్రాణముతో బోవుట దుర్లభము. సుల్తాను పిలువనంపినాడన్న ప్రాణములకాయు తరుణము వచ్చినట్లే. ఇంట సెలవుపుచ్చుకొని పోవువారు. ఇతని క్రూరత్వమునకు తగిన "జలీము" అను బిరుదులో వ్యవహరింపబడు వాడు. ఇత డెంతదుష్టుడో ఇతనిమంత్రి ఖ్వాజా మహమ్మదుగవాను అంత కార్యనిపుణుడు. మంత్రిగూడ క్రూరుడేగాని కార్యనిర్వాహకుడును, ఇంగితజ్ఞానము కలవాడునుగాన ఆటంకములు కొడవయ్యె. జలీముమరణమునకు లోకమంతయు సంతసించెను.

ఇతనితర్వాత మహమ్మదు III రాజ్యమునకు వచ్చెను (౧౪౬౩—౧౪౮౨). ఇతనికిగూడ మహమ్మదుగవాను మంత్రియైయుండెను. గవాను మంత్రిత్వమునందుమాత్రమేగాక యుద్ధమునందును నిపుణుడు. ఈమంత్రియే బెల్గాముకోటను ౧౪౭౩ లో జయించెను. పూర్వపుసుల్తానులకాలమున విజయనగరరాజులకు కోల్పోబడిన గోవా నగరమును మరల సైకొనెను. ఇతని మంత్రిత్వకాలమున బహామనీ రాజ్యము మిగుల విస్తృతమయ్యెను. మతవిషయములలోమాత్రము రాజా వలెనే హిందూమతద్వేషియై క్రూరుడుగ వర్తించెను.

ఒకమారు సుల్తాను బెజవాడవద్ద నుండుకొండపల్లెవద్ద మకాము చేసియుండగా కాంచీపురదేవాలయముయొక్క వైభవమునుగూర్చియు, అందలి ధనైశ్వర్యములను గూర్చియు విని వాటిని కొల్లగొను చింతతో శీఘ్రప్రయాణములజేసి కాంచీపురము చేరి దేవాలయము నందలి యపారధన, కనకవస్తువులను కొల్లగొనిపోయెను. సుల్తాను సురాపానాదివ్యసనములకు లోనయ్యెను. మంత్రి సుల్తాను తెగవారు పారశీకుడైనందున విశ్వాసఘాతకుడనియు, విదేశీయుడనియు తీవ్రముగ ద్వేషించియుండిన మీయాలు గవాను వ్రాసినట్లు రాజద్రోహపు లేఖను వెలిబుచ్చులేఖను కల్పించి, సుల్తాను సురాపానమత్తుడై యుండిన సమయమున వారేదో వానినిచేత నిచ్చిరి. సుల్తాను కోపోద్దీపితుడై వెనుకముందు లాలోచింపక గవానును చంపించెను.


ఇట్లు వరుసగా నలుగురు సుల్తానులకాలమున మంత్రిగానుండి రాజ్యమును వృద్ధికితెచ్చినమంత్రి ౭౮-వ వయసున చంపింపబడెను. సుల్తాను ఒకలు దెలిసినతర్వాత దుఃఖించెను. గవాను తనయొక్క నుండివచ్చు ఆదాయమున నొక కళాశాలను గట్టించి పోషించుచుండెను. ఆ పెద్దకును కళాశాలయొండే కాలగుప్తమైయుండెడివారు.

సుల్తాను ౧౪౮౨ యందు చనిపోగా మహమ్మదు అను ౧౨ వత్సరములబాలుడు రాజయ్యెను.(౧౪౮౨—౧౫౧౮) బాల్యమైనందున నతనికై మంత్రిఖాసిమ్ బరీదు అనునతడు సర్వాధికారము గలవాడై రాజ్యము నేలుచుండెను. సుల్తాను పెద్దవాడైన తర్వాత స్త్రీలోలుడై, రాజ్యమునందు శ్రద్ధవహించకయుండుట చూచి నామంత్రులొకరి తర్వాత నొకరుగా తిరుగబడజొచ్చిరి. రాజ్యము విచ్ఛిన్న మయ్యెను. తుదకు అంతటి గొప్పరాజ్యమంతయు పోయి బీదరు సమీపమున నున్న దేశము మాత్రము బహామనీరాజులకు నిలచెను. మిగిలిన భాగమంతయు వేర్వేరు రాజ్యములుగా నేర్పడెను. మంత్రిఖాసిమ్ బరీదు చనిపోగా నతని తనయుడు అమీర్ బరీదు మంత్రియయ్యెను. మహమ్మదుపరిపాలన కాలమంతయు, రాజ్యమున కుట్రలు, హత్యలతో గూడియుండెను. అతని మరణానంతరము నలుగురు సుల్తానులు



చిత్రము ౫

అహమ్మదుషావాలీ గోరీలోని కప్పునందలి చిత్రపుపని,



చిత్రము ౧౦ 'మద్రాసా' శిఖరము.

...యనగర సుల్తాను బీదరుపై దండెత్తిరాగా బీదరుసుల్తాను ...ను సహాయమును పొంది యుద్ధము చేయుచుండ, ...నకుమారుడు తిరుగబడినందున దాని నణచుటకై యుద్ధ... వెడలిపోవలసినవా డయ్యెను. అలీబరీదు౧౫౪౨లో మర... మారుడు ఇబ్రాహీముబరీదు రాజ్యమునకు వచ్చెను.

ఏడేండ్లు రాజ్యము చేసి ౧౫౬౯లో అతడు చనిపోయెను. పిమ్మట కాసీముబరీదు II రాజ్యమునకు వచ్చెను. ౧౫౭౨లో అతని కుమారుడు పసిబాలుడు రాజ్యమునకు రాగా వానిచుట్టము అమీర్ బరీదనువాడు రాజ్యమును తా నపహరించెను. ౧౬౦౯లో వానిని తరిమి మిర్జా అలీబరీదు రాజ్యమును గొని ౧౬౦౯వరకు రాజ్య మేలెను. అలీబరీదుII రాజ్యమునకు వచ్చెను. ఇతడు బరీదువంశమున కడపటివాడు.

వంశపారంపర్యముగా బీజపూరురాజులతో విరోధము సాధించుచుండుటవలన నితడును బీజపూరురాజులపై వైమనస్యము విడువడయ్యె. అందువలన బీజపూరుసుల్తాను ఇబ్రాహీమ్ ఆదిల్ షా బీదరుపై దండెత్తివచ్చి ఇతనిని పుత్రసహితముగ చెరగొని బీదరును తన రాజ్యమున గలుపుకొనిపోయెను. ఇంతటితో బీదరునకుగల ప్రత్యేక రాజధానిత్వమును, బరీదువంశమును నశించెను.


ఇట్లు సుమారు రెండుశతాబ్దములకాల మొకరాజ్యముయొక్క ముఖ్యస్థానముగా వెలసిన బీదరునం దనేక శిల్పశిథిలములు నేనాటికి



చిత్రము ౯ మంత్రిగవాన్ చే కట్టించబడిన 'మద్రాసా' కళాశాలవాయవ్యమునుండి కనుబడుటీతి.

...పోయినకాలమున అమీర్ బరీదు వాని నాశ్రయించియుండెను. ...యుద్ధము ముగిసినవెనుక కల్యాణి, కాంధహారములను బీజపూరు ...నమున కివ్వ నేర్పాటున, బీదరును మరల అమీర్ బరీదున...

విచ్ఛిన్నమునై మిగిలియున్నవి. ఇవి ఆయా కాలముల నేర్వ లోకమాన్యములై యుండినవి. ఇందు కోట మొదటిది. గరాటన ప్రారంభింపబడి పూర్తియగుటకు ఆరుసంవత్సరములు పట్టెను. దానిచుట్టును మూడు కందకములు కలవు. ఇది రాతితో మలచబడినది. (చిత్రములు ౧&౨)



చిత్రము ౧౧ ఆగ్నేయమునుండి కనుబడురీతి.

కోటద్వారములు, లగ్గలు మొదలగునవి బలిష్ఠములయి బుద్ధి కుశలతతో కట్టబడియున్నవి. బీదరుకోట ఎన్నియోమారులు శత్రుసైన్యములచే ముట్టడింపబడియు, వారిధాటికాల కన్నిటికిని నిలిచి చెక్కు చెదరకుండు నట్టి బలిష్ఠమయినది. బురుజులపై ఫిరంగు లుండెడివి. ఇందు 3 చిత్రము నందలిఫిరంగియు, ఇంకను కొన్నియు ముఖ్యమయినవి. దాని యొక్క కరాళము ౧౧ అడుగుల, వ్యాసము ౧'–౭" లోతును, వెలుపట ౧౧అడుగుల చుట్టుకొలతయు గలిగి చాలపొడవైయున్నది. ఈఫిరంగులపై వాటిలో వేయవలసిన మందుపరిమాణములు గూడ చెక్కబడి యున్నవి. మందును కొలుచు పాత్రలు గూడ కోటయందు దొరకినవి. (చిత్రము ౪).

అనేకద్వారములనుదాటి, కోటలోనికి పోయిన మొదట కనుబడు గొప్పమందిరము రంగినిమహల్ (Painted Mahal) ఇందలిముఖభాగమున్ను, గోడలున్ను నానావిధ వర్ణముల పలకరాళ్లతో నలంకరించబడి యున్నవి. (చిత్రము. ౫)

ఇది ఎత్తుగ అరుగుపైన కట్టబడియున్నది. దీనిలోని కొలువు చాల మెట్లెక్కి పోవలెను. లోపల మూడు పెద్ద హాలులున్నవి. వాటి గోడలపై మందుండిన చిత్రపు పని లిప్పు డేదియు కానరావు. వెలను మాఱియుండు పలకరాళ్లపై గల చిత్రరూపములు మాసియున్నవి. ఈ కట్టడము నాసుకొని రాజగృహము లుండినవి. ఇం దొకహాలునందు అందముగా చెక్కబడిన కొయ్యస్తంభములు కలవు. ఒకమంటపము క్రిందిభాగమున చతురస్రముగనుండి పైనుండు గవాక్షములు గోడలలో లోతుగా నమర్చబడి యుండుటవలన నెనిమిది పక్షములు గలిగినట్లు తోపకేయుచున్నవి. స్తంభములపై గల బంగారునీరుపోతపని ప్రస్తుతము మాసియున్నది. గోడలపై ముత్యములు తాపబడియున్నవి. మంటప మధ్యభాగమున నలువరాతి కొలను పన్నీట నింపబడి యుండెను. ఈ మంటపము అలీబరీదుచే గట్టబడినది.

రంగినీ మహలునకు సమీపమున గగన్ మహల్, తర్కాష్ మహల్, చీనీమహల్, నాగినామహలు లున్ను, సుల్తాను స్నాన గృహమున్ను ఉండినవి. ఇవన్నియు మహమ్మదుషా బహమనీచే కట్టించబడినవి. వీటిలో అనేక అంతస్తు లుండెను. తర్కాష్ మహలునకు సమీపమున సోలాఖంబ్ అను మసీదు కలదు. (చిత్రము ౬.)


దీని స్తంభములు లావై ౪౭ అడుగుల వ్యాసము గలిగియున్న మసీదు పైకాల్వరు ౨౫' + ౩౩' మధ్య నుండు గుమ్మటము (Dome) తక్కినవాటికన్న పెద్దదిగను ఎత్తయినదిగను ఉన్నది. ప్రస్తుతము ఇది చాల శిథిలమై యున్నది. ఔరంగజేబు బీదరును ముట్టడించినప్పు డింద తనతండ్రియు, ఢిల్లీ చక్రవర్తియు నగు షాజహాను పేర ఖుదాబ్రాపొర్ధ అను చదివెను. ఇటనుండి కొంతదూరమున జనానా అంతఃపురము లుండ కిరువోసిన ముందు సభామంటపమును కలవు. సభామంటపము ఇంక్క శిథిలమైయున్నది. పెద్దగుమ్మటములను కట్టుటలో నిరాధారము నందు విశాలమగు పైకప్పు భారమును మోయగలుగుటకు చేర్వరు కమానులు చుట్టును పెట్టి కట్టుట బహమనీరాజుల శిల్పచాతుర్యమునకు తస్నె దెప్పు విషయము. ఈ పద్ధతినే కట్టబడిన బీజాపురునందలి ఆదిల్ షాగోరీ ప్రపంచమునందలి చిత్రములలో నొకటిగా చెన్నబడి యున్నది.



చిత్రము ౧౨ అలీబరీదుగోరీ.

బహమనీరాజుల గోరీలు బీదరునకు రెండుమైళ్లదూరమున నుండు అష్టూర్ అను గ్రామమున నున్నవి. ఇవి ౧౨ కలవు. అన్నియు కొకే తీరున గట్టబడియున్నవి (చిత్రము ౭.).

అహమ్మదుషావారి గోరీలోకప్పునందలి చిత్రము మిక్కిలి అందమైనది (చిత్రము ౮).



౧౨ చిత్రము పూవులొరచు చెంబు.

బీదరునందలి కట్టడము లన్నిటిలోను ప్రధానముగా చెప్పదగినది 'మదరాసా' అను కళాశాల. ఇది మంత్రి మహమ్మదుగవానుచే కట్టించబడినది. ఈకట్టడమున మూడంతస్తులు కలవు. పొడవు ౨౦౫ అడుగులు. వెడల్పు ౧౮౦ అడుగులు. ఇందు మసీదు, గ్రంథాలయము, పఠనశాలలు, ఉపాధ్యాయుల వసతిగృహములు, విద్యార్థులకు నిద్రించు గదులు అన్ని యున్నవి. మధ్య నింకను ౧౦౦'+౧౦౦' వైశాల్యముగల ప్రదేశము మిగిలియున్నది (చిత్రములు ౯, ౧౦, ౧౧).

మసీదును, గ్రంథాలయమును ముందుభాగమున ప్రధానద్వారమున కిరుప్రక్కల గలవు. బోధనశాలలు తక్కిన మూడుప్రక్కలను, మధ్య భాగములందు గలవు. వీటి కప్పు తక్కిన భాగముల మూడంతస్తులంత ఎత్తువరకు పోయియున్నది. ఉపాధ్యాయులగదులు మూలలందు కలవు. ఈశాలాలయమందు ౩౦౦౦ లిఖిత గ్రంథము లుండినవి. ఇందలి గురువులు ఆసియాఖండమునందలి నానాదేశములనుండి రప్పించబడియుండిరి. ౧౬౯౬ న నొక పిడుగుపడి కళాశాలలో చాల భాగము శిథిలమయ్యెను.

బరీద్ షాహీరాజుల గోరీలును బీదరునందలి కట్టడములలో ముఖ్యమయినవియే. ఇందు మిక్కిలి అందమైనది అలీబరీదుషా గోరీ (చిత్రము ౧౩). దీనివైశాల్యము ౫౩'—౫౩'. ఎత్తు ౧౦౮'.

బీదరునందు అనేక ఉద్యానవనము లుండెడివి. అందు కొన్ని యింకను నిలిచియున్నవి. జలపాతములును కొన్ని కలవు.

ఇట్లు రెండుశతాబ్దములకాలము ఉన్నతదశ ననుభవించిన బీదరు ప్రస్తుతము నామమాత్రావశిష్టమయియుండుటను చూడ నెవరి గుండెలు చెదరకుండును? ఇట్టే కాలప్రవాహమున నెన్నియో రాజ్యములును, రాజులును బడి నశించగా వీటిని పాఠముగా నైన గ్రహించి జనులు బ్రతుకువార్లు వైమనస్యములు లేక యైకమత్యముతో, దీక్షతో పరస్పరశ్రేయోభిలాషులై యుండుటవలననే సర్వకామ్యము లను సిద్ధించగలవు.

గ్రహణము — మోక్షము

ధ నం జ యుఁ డు

విలసితగాత్రమీవిమలశీతకలాపవిలోలమూర్తివై
నలుగడలన్ స్వకీయకిరణద్యుతు లుప్పతిలంగ వెల్గుచున్
వెలుఁగుచు నున్నరాజు వినువీథిని నాఁటి నిశీథవేళ ని
ర్మలుని నితాంతముం జెడుగు రాహువు దాఁ గబళించె నక్కటా!
ఎప్పటినుండి పొంచికొని యెంతగఁ గ్రిందును మీఁదు నయ్యెనో
యిప్పటికిం గృతార్థత లభించెను బాడుగ్రహాన కక్కటో

తప్పక వచ్చుచున్న యల ధన్యుని నేమఱుపాటు వేళ నో
ర్విప్పి గ్రసించె నొక్క-మొగి విహ్వలతన్ జగమెల్ల గన్గొనన్.

దాని మొగమును గనినపాతకము వోవ-స్నాన మొనరింపవలయు నిజ్జగతివార
కబళన మొనర్చినంతనే గౌరవంబు-వచ్చునే రా జెటులును జైవాతృకుండు.

[illegible]పయింగలట్టి యనురాగముచే నటువంటివాని నే
రాజ గ్రసించెనో యనుచు నొక్కట మూఁగియుఁ గొంతసేపు ని
న్నీ జనమెల్లఁ జూచునదియే యొకగౌరవమొక్క- యంతనే
పూజితుఁడైన రాజునకుఁ బోవునె? నైజకళావిలాసముల్.

కొండొకసేపు బుగ్గ నిడుకొందవు గొంతుక డిగ్గవద్దె త
న్మండల మింత కెంతగ ఘనంబుగ నీముఖగహ్వరం బాగిన్
జెందుక బైటికిన్ వెడలి చెల్వు వహించునొ యే రెఱుంగుదుర్
దండుగయేమి ప్రస్తుతము తన్ముఖ మించుక మాటువడ్డచో.

కువలయతోషణుండు నిజకోమలపాదసుధాప్రవృత్త స
త్కవినముదాయుఁడై వెలయుఁగాఁగల రాజు నభిఖ్య ప్రస్తర
ద్రవణ మొనర్చుచున్ ధరణి శాశ్వతమై విలసిల్లుఁగాని నీ
యవమతిమాత్ర పెంపుసెడునా తదుదారయశోమరీచికిన్.

స్వర్భానుం డరయంగ జ్యోతిషమునన్ ఛాయాగ్రహంబై నభో
గర్భంబందున నేగ్రహంబు చెలిమిన్గాలూనునో దాని దౌ
ర్భాగ్యంబో సుభాగ్యమో యొనఁగు స్వాతంత్ర్యంబులే దేరికిన్
నిర్భీకుండు స్వబుద్ధియై నొనఁగు నెంతే రాజు సౌఖ్యోన్నతుల్.

ఛాయామాత్రగ్రహంబు పట్టువిడి నిస్సారంబు తోరంబుగాఁ
బోయెన్ రాజుదయించె నంతటఁ దమఃపుంజంబు లాశాంతముల్
మాయన్ లేక నశించెఁ జెల్లచెదురై మూర్ఖుల్ విచారింపఁగా
హాయిం జెందిరి సజ్జనోత్తములు తార్ న రాయుణాజ్ఞాప్తిచే.

మూఁడుగడియలపట్టులై మురిసిమురిసి-నకలలోకంబు కారించి చనినయట్టి
పాడురాహువ్రుఁ దిట్టనివారు గలరె?-వరదు రాజేంద్రుఁ బాగడనివారు గలరె?

కీ. శే. పంచముజార్జి చక్రవర్తి

నా

పుదే అన్నగారికి వివాహము నిశ్చయమయినవార్త వినెను. కాని ఆదురదృష్టవంతుడు ౧౮౯౨ సం. న ఇన్‌ఫ్లుయంజా జ్వరమువచ్చి మూడురోజులలో మరణించెను. టెనిసను కవికి విక్టోరియారాణి వ్రాసినట్లు ఆతని వివాహయుత్సవము లన్నియు అంత్యక్రియలుగా మారినవి. ఇందువలన రాజ కుటుంబమున, ముఖ్యముగా జార్జిగారిలో గొప్పమార్పు కలుగ జేసెను. నాటినుండి యీతడు భావిరాజుగా నెంచబడెను. విక్టోరియారాణిచే యూర్కుప్రభువుగా నొసరింపబడెను. అంతట జార్జికి వివాహము చేయవలెనను ఆలోచనగలిగెను. వైదేశముల పిల్లను ఇంగ్లాండునకు రాణిపదమునకు తెచ్చుట ఎవ్వరికిని ఇష్టములేకుండెను. అందుచే అన్నగారి కివ్వదలచిన కన్యనే యీతనికిచ్చుట శ్రేయస్కరమని అందరు నిశ్చయించిరి. తనతో చిన్నప్పటినుండి ఆడుకొనుచుండిన దగ్గరబంధువును వివాహమాడుటకు మొదట నాపె యిచ్చ గింపలేదు కాని తరువాత తలయొగ్గెను. ఏడాది గడచిన పిమ్మట జార్జిగారికిని మేరీరాకుమార్తెకును ౧౮౯౩ జులయి ౬ వ తేదీని వివాహమయ్యెను. ఈరీతిగా విధి తారుమారు చేసెను. ఏది ఎవరికి ప్రాప్తియో!

మేరీరాణి టెక్కు డ్యూకుగారి కుమార్తె. తల్లివంక జూచిన యీమె పూర్వము ఇంగ్లాండురాజగు మూడవ జార్జి మనుమరాలికుమార్తె. ఈమె పదునెనిమిదవ ఏడు వరకు తలిదండ్రులతో ఇటలిలోపెరిగి, తరువాత వారితోబాటు లండనువచ్చెను. ౧౮౮౪ సం.న రాజకుటుంబమున ప్రథమ పరిచయు మొనర్చబడెను.

వివాహానంతరము జార్జిదంపతులు ఆరేండ్లవరకు ముఖ్యపట్నమునకు దూరముగనున్న సాండ్రింగుహామునందు సుఖముగ కాలముగడపిరి. ఆరేండ్లలో ముగ్గురుకుమారులు, ఒకకుమార్తె కలిగెను. "త్వరలో నాకొక సైన్యము సమకూడును, కుటుంబము కాద"ని జార్జిగారొక మిత్రునితో సగర్వముగ పలికిరి. రాజదంపతుల జ్యేష్ఠపుత్రుడు (ప్రస్తుతపు ఎనిమిదవ ఎడ్వర్డు) ఆల్బర్టు ఎడ్వర్డుగారు ౧౮౯౪ లోను, ఆల్బ్రెడు (ఫెడరికు జార్జి (యూర్కుప్రభువు) ౧౮౯౫ లోను, విక్టోరియా అలగ్జాండ్ర అలిసు మేరీ రాకుమారి ౧౮౯౭ లోను, హెన్రీ విలియం ఫ్రెడరికు ఆల్బర్టుగారు (గ్లస్టరుప్రభువు) ౧౯౦౦ లోను, జార్జి ఎడ్వర్డు అలగ్జాండరు ఎడ్మండుగారు (కెంటుప్రభువు) ౧౯౦౨ లోను, జాను ఛార్లెసు ఫ్రాంసిసుగారు ౧౯౦౫ లోను జన్మించిరి. వీరంద రిలో ఆఖరు కుమారుడు ౧౯౧౯ లో చనిపోయెను. వీరిలో జ్యేష్ఠుడగు ప్రస్తుతపు ఎనిమిదవ ఎడ్వర్డు చక్రవర్తిగారు తప్ప తక్కినవారందరు వివాహితులై సుఖముగానున్నారు.

విక్టోరియారాణి ౧౯౦౧ వ సంవత్సరమున చనిపోయెను. ఆమె సజీవముగనుండగనే ఆస్ట్రేలియాకు సామ్రాజ్యాంతర్గత స్వాతంత్ర్య మొసంగు చట్టము ఆమోదింపబడి యుండెను. ఆ సందర్భమున అచటి క్రొత్తపార్లమెంటునకు రాకుమారుడొకడుపోయి ప్రారంభోత్సవము జరుపవలెనని నిశ్చయింపబడినందున అమ్మమ్మ చనిపోయిన మూడునెలల లోనే మనజార్జిగారికి పేరొక పెద్ద ప్రయాణము తగిలెను. ఈసారి వీరు సతీసమేతముగ రాజకీవితో సింహళము, సింగపూరు, ఆస్ట్రేలియా, న్యూజిలండు, దక్షిణాఫ్రికా, కనడా దేశములకు బోయివచ్చిరి.

ఇండియాకు మొదటిరాక

తండ్రి ఎడ్వర్డుగారు రాజుకాగానే జార్జిగారు యువరాజుగ (వేల్సు) పట్టము బొందిరి. ఎడ్వర్డుచక్రవర్తి పట్టాభిషేకము ౧౯౦౨ సంవత్సరమున కడువైభవముగ జరిగిన వెంటనే వైస్రాయి కర్జనుప్రభువు యువరాజదంపతులను ఇండియాకు ఆహ్వానించియుండిరి. కాని "యీ పట్టాభిషేకమునకు భారతీయులును, సంస్థానాధీశులును చాల ఖర్చు పెట్టియుందురు. వారిని తిరిగి యింతత్వరలో ఖర్చుల పాలుచేయుట మంచిదికాదని" ఎడ్వర్డురాజుగారే కర్జనుగారికి వ్రాసియుండిరి. కావున అపుడు తలపెట్టిన ఇండియా ప్రయాణము ౧౯౦౫ సం. న జరిగెను.

పంచమజార్జి యువరాజు హోదాతో వచ్చినపుడు, ఆతనికుమారుడు ఆ హోదాతోవచ్చినపుడు(౧౯౨౧)వలె గాక మంచిగౌరవ సత్కారములు జరిగెను. జార్జి రాకుమారుడు ఇండియాకువచ్చి నిజమెరింగి వెడలెననియు, ఇండియాలో బ్రిటిషు పరిపాలకులు యెక్కుడు సానుభూతితో ప్రవర్తించినచో అన్నివ్యవహారములు చక్కగ జరుగుననియు, ఇండియను నేషనలు కాంగ్రెసు అతిత్వరగ మహాశక్తిగ నగుచున్నదనియు ౧౯౦౬ సం. న జార్జిగారు నుడివియుండిరనియు మార్లేప్రభువు వ్రాసియుండెను.

౧౯౦౮ సం. న కనడా ముఖ్యపట్నమగు క్విబెకు నగరపు త్రిశతాబ్దోత్సవమునందు పాల్గొనుటకు జార్జిగారుపోయి యుండిరి.

రాజ్యప్రాప్తి

౧౯౧౦ సం. మే ౬ వ తేదీన ఎడ్వర్డు రాజుగారు కాలధర్మమునొందినపిదప నాటినుండి జార్జి యువరాజు పంచమజార్జి చక్రవర్తియాయెను. ఇంగ్లాండుదేశపు రాజు లితఃపూర్వరును యీతనివలె అన్నిదేశములు సంచారము చేసియుండలేదు. పెద్ద ఉద్యోగులవద్ద సుశిక్షణ బొందుటయేగాక ఎక్కుడు గ్రంథపఠనమువలనను, సంచారానుభవమువలననను విశేషజ్ఞానము సంపాదించి జార్జి చక్రవర్తిగారు పరిపాలనార్హతను బడసిరి. బ్రిటిషు రాజకీయ పరిణామములను బాగుగ గమనించి, సామాన్యపు రాజకీయవేత్తలకంటె మిన్నయై, తనతండ్రివలె ఆడంబర ప్రియత్వము, సులభౌదార్యములేక, గుణదోష విచక్షణశక్తియు, ప్రజాహిత కార్యప్రియత్వముగల్గి, పరిమిత పాలనాధికారముగల ఆంగ్లదేశరాజ్యభారమును ఎట్టి ఒడిదుడుకులులేక పాతికేండ్లకు పైగా నిర్వహించెను. ఈకాలమున కన్సర్వెటివుపక్షము, లిబరలుపక్షము, కార్మికపక్షము ఒకటిమారి యొకటి మంత్రివర్గాధికారమును బడయుచున్నను అన్నింటిని తగురీతి నాదరించుచుండెను.

జార్జి సార్వభౌముడు రాజ్యమునకు వచ్చుసరికి అనేక చిక్కు సమస్యలు పరిష్కారము కావలసియుండెను. రాజకీయ పక్ష విభేదములు పెరిగి పార్లమెంటు సంస్కరణ చట్టమొకటి చర్చయందుండెను. ఐర్లాండు స్వాతంత్ర్యముగోరి అచటి బ్రిటిషు సేనలతో ఐరిషు రిపబ్లికను సైన్యము గోరిల్లా యుద్ధములు జరుపుచుండెను. స్త్రీస్వాతంత్ర్యోద్యమము, ఓటింగు హక్కుల ఆందోళన తీవ్రముగ నుండెను. జర్మనీతో వైషమ్యములు ప్రారంభమగుచుండెను. ఇట్టి క్లిష్ట సమస్యలన్నియు రాజుగారు కడునేర్పుతో పరిష్కరించిరి. మొదటి పార్లమెంటుచట్టము కామన్సుసభలో ఆమోదింపబడగనే దాని నెట్టి సంకోచములేక అంగీకరించిరి. తన అధికారములను కొన్నింటిని వదలుకొని ప్రజాపాలనావిధానమునకు తానే తోడ్పడెను.

"పరిమితాధికారముగల రాజు, కష్టములెరిగినప్పటికిని, దైవము నన్నొక నిరంకుశాధికారిగ చేయనందుకు సంతసించుచున్నాను." అని జార్జి రాజుగారు అమెరికా రాయబారితో అనియుండెను.

జార్జి రాజుగారి కాలమునందే ఐరోపామహాసంగ్రామము జరిగెను. వీరిరాజ్యమునందే ఐర్లాండునకు సంపూర్ణస్వాతంత్ర్య మొసంగబడెను. వీరికాలమునందే (౧౯౨౧) ఇంగ్లండులో ప్రథమ కార్మికప్రభుత్వ మేర్పడెను. యుద్ధానంతరము ప్రపంచశాంతిసాధనములన్నియు గూడవీరికాలమునందే తలపెట్టబడినవి. నేటికివి వాటివిషయమున రాయబారములు జరుగుచున్నవి. యుద్ధానంతరము యూరోపుదేశమునందు జర్మనీ, రషియా, స్పెయిను, పోర్చుగలు, గ్రీసు, బల్గేరియా, టర్కీ దేశములన్నియు రాజులను తొలగించి ప్రజాపాలనము స్థాపించియుండ ఇంగ్లాండు రాజుమాత్రమే అచలనముగ నుండుటకు కారణము, కేవలము బ్రిటిషుప్రజలసంకుచిత స్వభావము, పూర్వసంప్రదాయాభిమానమేగాక, రాజుల ఔదార్యముగూడ కొంతకు కొంత తోడ్పడియుండును.


ఐరోపాయుద్ధము జరుగుచున్నపుడు రాజుగారు పలుసారులు ఫ్రాంసు, బెల్జియములందలి యుద్ధరంగము చేరువకుపోయి సైనికులను హెచ్చరించియుండిరి. శత్రువుల ఫిరంగుల బారునకు చేరువగ గూడ పోయియుండిరి. ఒకసారి వీరచట గుర్రముపైనుండి పడుటచే కొన్నివారములు మంచముపట్టిరి. యుద్ధసమయమున తమరాజభవనములందు మద్యములను నిషేధించి దానివలన మిగిలిన నూరువేల పౌనులను యుద్ధనిధి కిచ్చి తమ ప్రజల కాదర్శప్రాయులయ్యిరి.

౧౯౨౮ సం. నవంబరు నెలలో జార్జిగారికి జాల జబ్బుచేసెను. వైద్యులు ప్రాణాపాయమును శంకించి తూర్పు ఆఫ్రికాలో సంచారముచేయుచున్న యువరాజుగారిని వెంటనే రప్పించిరి. పరిపాలన వ్యవహారములు ప్రత్యేకముగ నొకసంఘమునకు ఒప్పగించబడెను. కొన్నినెలలు బంధుమిత్రులు, ప్రజలెల్లరు మిక్కిలి ఆదుర్దాతో వారి ఆరోగ్యమును గూర్చిన వైద్యప్రకటనలకు ఎదురుచూచుచుండిరి. క్రమేణ రోగముమరలి ఆరోగ్యమును బడసిరి. తరువాత ఆరేండ్లకు పట్టాభిషేక రజతోత్సవము కడువైభవముగ జరిగెను. పిమ్మట అనతికాలములోనే గడచిన వత్సరము మరల గుండెజబ్బు న్యుమోనియావచ్చి వృద్ధాప్యముగుటచే కడతేరలేక ౧౯౩౬ జనవరి ౨౦ తేదీన అనాయాసముగ మరణము జెందిరి.

భారతదేశము ఈస్టు ఇండియా కంపెనీ వశమునుండి ఆంగ్లరాజుల పరిపాలనకు ఒప్పగించబడిన ౧౮౫౮ సం. నుండియు ఆంగ్లరాజులదృష్టి సామ్రాజ్యమునకు తలమానికమనబడు భారతదేశ వైభవముపై మరలియున్నను, రాజు హోదాతో ఇండియాకువచ్చి పట్టాభిషేకము జరిపించుకొన్న గౌరవము పంచమజార్జిగారికే కలిగినది. విక్టోరియారాణికి ఇండి

యో వైభవాభిషేకము పొందగుటచే తానుకండ్లారజూడకపోయి నను తన ముగ్గురుకుమారులను, మనుమని వేరువేరుసమ యములందు ఇండియాకుపంపి భారతీయ ప్రజలతో బ్రిటి షురాజవంశమునకు స్వపరిచయమున్నట్లు చేసెను. తాను పట్టాభిషిక్తుడైన కొలదివారములకే(౧౯౧౧) లో జార్జిచక్ర వర్తి ఇండియాకు పయనమయ్యెను. ఆంగ్లేయరాజులిదివర కెన్నడును యూరోపు సరిహద్దులుదాటిపోలేదు. అట్టియెడ ఇండియాలో అశాంతి ప్రబలియున్నదను అనుమానముగల యీ సమయమున, వీరు ప్రయాణమగుట ఆంగ్లేయులకు ఆశ్చర్యము, భయము కలిగించెను. కాని రాజుగారు ధైర్య ముచేసిరి. వారి సంచారము అతి జయప్రదముగ ముగిసినం దున ఆంగ్లేయుల అనుమానములన్నియు అనవసరపు టను మానములని ఋజువయ్యెను. భారతీయులన్నిపక్షములవారు వారిసన్మానమందు పాల్గొనిరి. బొంబాయిలో ముందుగా కార్పొరేషను అధ్యక్షులగు సర్ ఫిరోజిషామెహతాగారు సన్మాన పత్రమొసంగిరి. ఇదివరకు కలకత్తా ఇండియాకు ముఖ్యప ట్నముగ నుండెడిది. ఢిల్లీలో జార్జిసార్వభౌముని దర్బారు జరిగినపుడు ఢిల్లీ ముఖ్యపట్నముగ మార్చబడినదని వారు ప్రకటించియుండిరి. నూతన ఢిల్లీనగర నిర్మాణమునకు పునాది వారే వేసిరి. చక్రవర్తిగారు ఇండియాలో ముఖ్యపట్నములు పెక్కింటికిపోయియుండిరి.

భారతదేశమును స్వయముగ రెండుసారులు జూచిన వారగుటచే, వీరికాలమునందే ఐర్లాండునకు స్వపరిపాలన మొసంగబడినట్లు భారతదేశమునకు స్వపరిపాలన మొసంగ బడియున్నచో సమంజసముగ నుండెడిది. ఇండియాకు అధిని వేశ స్వత్వవాగ్దానముచేయుట, ప్రథమ రాజ్యాంగసంస్కరణ ములు ప్రారంభించుట వీరికాలమునందే జరిగెను. లండ నులో జరిగిన రెండుమూడు రౌండుటేబిలుసభల విషయ మునగూడ రాజుగారు స్వయముగ శ్రద్ధవహించియుండిరి. గాంధి-ఇర్విను సంధిగూడ వీరికాలమునందే జరిగెను. "త్వరలో మహాశక్తివంతమగుచున్నదని" ౧౯౦౬ సం. ననే కాంగ్రెసును గుర్తించిన జార్జిరాజుగారే, అట్టి కాంగ్రెసు యొక్క ఏకైకప్రతినిధియగు గాంధిమహాత్ముని లండనులో కరస్పర్శగావించుటగూడ జరిగెను. కాని ఆదర్శప్రాప్తి బొందు టకు భారతీయులుగాని, తనకాలమునందే ఒసంగుటకు పం చమజార్జిగారుగాని నోచుకొనలేదు.



హరిశ్చంద్రఘట్టము-కాశీ T. G. K.

శ్రీ ఎనిమిదవ ఎడ్వర్డు చక్రవర్తి

కప్పగంతుల సత్యనారాయణ

౧౯౩౬ సంవత్సరం జనవరి ౨౬వతేదీన స్వర్గస్థులైన శ్రీ పంచమజార్జి చక్రవర్తిగారి జ్యేష్ఠకుమారుడగు శ్రీ ఎడ్వర్డు ఇంగ్లండుదేశపు రాజుగను, హిందూదేశపు చక్రవర్తిగను ౨౧ వ జనవరిన ప్రకటింపబడెను.

ఈయన ౧౮౯౪ సం. జూన్ ౨౩ వ తేదీన జన్మించినాడు. ఎడ్వర్డు ఆల్బర్టు క్రిస్టియన్ జార్జి ఆండ్రూ పాట్రిక్కు డేవిడు అనేది యీయన పూర్తి పేరు.

ఈయన తమ్ములు ముగ్గురు. వారందరికిని వివాహమైనది. కాని యీయన యింతను వివాహముచేసికొనలేదు. తనవివాహవిషయము తనకు సంబంధించిన దేగాని యితరులకు కాదని యున్నా దొకసారి.

౧౯౦౭ లో ఈయనకు విద్యారంభము. ౧౯౧౧లో శ్రీ జార్జి చక్రవర్తికి పట్టాభిషేకముకాగానే యీయన వేల్సుయువరాజైనాడు.

౧౯౧౨ సం. లో ఆక్సుఫర్డు విశ్వవిద్యాలయంలో చదువు ఆరంభించినాడు. ఆ కాలంలో అక్కడ చదువుకుంటూన్న పండిత జవహర్‌లాలునెహ్రూగారి కీయన సహాధ్యాయిత్వము లభించెను. ఆక్సుఫర్డులో చదువుతూన్న కాలంలోనే యూరపుఖండంలోని జర్మనీ, నార్వే మొదలగుదేశాలను చాలవరకు చూచాడీ చక్రవర్తి.

౧౯౧౪ సం. లో ప్రపంచ మహాసంగ్రామము ప్రారంభము కాగానే చదువుకు స్వస్తిచెప్పి యుద్ధవిషయాలలోకి దిగాడు. ౧౯౧౬ లో యుద్ధం పూర్తికాగానే ఫ్రాన్సుకువెళ్లి స్వదేశాన్ని చేరాడు.

దేశసంచారమనిన యీ చక్రవర్తికి ఎంతో యిష్టము. ౧౯౧౯ సం. మొదలు ౧౯౨౫ సం. వరకు దేశసంచారము చేయుచునేయున్నాడు. ౧౯౨౧ సం. లో మన హిందూదేశమునకు వచ్చాడు. బ్రిటిషు సామ్రాజ్యంలో యీయన చూడని దేశంలేదు.

ఈయనకు వేటయనిన మిక్కిలి యిష్టము. ౧౯౨౮ సం. లో తూర్పు ఆఫ్రికాకు వేటకోసం పోయాడు కాని వెంటనే తండ్రిగారికి జబ్బుగావుందన్న వార్త రాగానే యింటికి వెళ్లిపొయ్యాడు. ఆ తరువాత యీయన విదేశములకు పోలేదు. వేటాడుటకూడ చాలవరకు తగ్గించివేశాడు.

గోల్ఫు ఆట అంటే యీయనకు చాలయిష్టము. యిప్పటికిని ఆ ఆటఅంటే తయారే!

పక్షులను వేటాడుటకంటె వానిని ఫొటోలుతీయుటయనిన యీయన కభిమతమెక్కువ. ఈయనకు ప్రస్తుతము ౪౧ వ సంవత్సరము జరుగుచున్నను పాతికేండ్ల కుర్రవానివలె నగపడుతాడు. శరీరముకూడా వ్యాయామమువల్ల దృఢపడినది. దినమంతయు నేదోయొక వ్యవహారములో జోక్యముకలుగజేసుకొనుచునే యుండును. శరీరము స్థూలమగునను భయమే దీనికి కారణమట!

౧౯౨౫ సం. మొదలిప్పటివరకును ఆర్థిక, పారిశ్రామిక, సాంఘికోద్యమములలో అనుభవాన్ని పెంపొందించుకుంటూ, రాజకీయవ్యవహారములతో పరిచయము కలుగజేసికొంటూ యున్నాడు.

పుస్తక పఠనమందీయనకు ఇష్టము తక్కువయట. అయినను ఎన్నోగ్రంథాలు చదివాడు. విమానములమీద యీయనకుగల ప్రీతి మరెవరికిని లేదని చెప్పవచ్చును. రెండుసంవత్సరముల నాడీయన ఆరువిమానములను కలిగియుండెను. ప్రస్తుతము రెండున్నవి. వానిలో నొకటి ౧౨ మంది కూరుచుండుటకు సరిపోవును. దాని ఖరీదు ౧౫౦౦౦ పౌనులట. ఈయన సమర్థుడగు వైమానికుడుకూడను ఈయన విమానవిహారములను మాన్పించుటకు చాలమంది ప్రయత్నించిరి కాని లాభములేకపోయెను. వైమానికుడయిన మొదటి ఆంగ్లేయ రాజీయనయె!

ఈయనకు ప్రతిదేశములోను పరిచితులున్నారు. కాని స్నేహితులుగా సంభావింపబడినవారరుగురేనట.

ఈయన పట్టాభిషేకము ౧౯౩౭ సం. అక్టోబరు నెలలో జరుగునట. అంతవరకును ఈయన ముద్రగల నాణెములు, తపాలబిళ్లలు వ్యవహారానికిరావు.

వేల్సుయువరాజుగానున్నప్పు డీయనకు కారన్‌వాలు డఛీ (Duchy) నుండివచ్చు ఆదాయము యివ్వబడుచుండెదిది. అసలు ౨,౫౦,౦౦౦ పౌనులయినను కొన్ని మినహాయింపులుచేసి యీయనకు యిచ్చునది౬౬,౦౦౦ పౌనులుమాత్రమే.


జార్జి చక్రవర్తిగారి కొన్నికోట్లపౌనులు విలువగల ఆస్తి అంతా ఎడ్వర్డు చక్రవర్తికి సంక్రమించింది.

సాండ్రింగ్‌హామ్ భవనమూ, బాల్మోరల్ భవనమూ, బకింగ్‌హామ్ భవనమూ, లంకాస్టర్ సంస్థానమూ, యివన్నీ రాజుగారి స్వంత ఆస్తి. అందుచేత అవ్వన్నీ ఎడ్వర్డు చక్రవర్తికి సంక్రమిస్తుంది.

౨౦,౦౦,౦౦౦ పౌనుల విలువగల బంగారుకంచంకూడా యీరాజుల స్వంత ఆస్తిలోనిదే!

చక్రవర్తి స్వంతఆస్తికాక సంవత్సరానికి ౪,౭౦,౦౦౦ పౌనులు యిస్తుంది ప్రభుత్వము. తక్కినరాజులకన్నా యిది తక్కువమొత్తమే. ఏమంటే స్వంతఆస్తికాక, ప్రభుత్వపు అజమాయిషీలోవున్న రాజుగారి ఆస్తిమీద రాబడి సాలీనా ౧౨,౦౦,౦౦౦ పౌనులు. దీనిలోనుండి రాజుగారికి పైచెప్పినమొత్తమూ, యింకా రాజబంధువులకూ యివ్వగా ప్రభుత్వానికి ౬,౦౦,౦౦౦ పౌనులు మిగులుతుందిట.

ఎడ్వర్డు చక్రవర్తికికూడా యిదేప్రకారము యిస్తారు ఆయనఖర్చులన్నీ పోగా మిగిలేది ౨౦౦౦ పౌనులే.



దశాశ్వమేధఘట్టము-కాశీ T. G. K.



కొండవీటి చిత్రములు

K. S. N.



కొండమీది కోటబురుజు



కొండమీద నొకలోయ



చెరువు దారమున శిథిలగృహములు



కొండమీద ఒకపెద్దబండ దానిపై యాత్రికులు

శ్రీరామకృష్ణుని మహిమావిశేషమేమి ?

అనువాదకుడు : వెదురుమూడి వేంకటకృష్ణరావు

(అమెరికాఖండమున మాస్సపట్టణములో విల్లియమ్సు కళాశాలయందు అధ్యాపకులగు ప్రొఫెసరు జె. బి.ప్రాట్టుగారు "మతజ్ఞప్తి" "బౌద్ధమతతీర్థయాత్ర" మొదలగుప్రశస్తగ్రంథములఁ బెక్కింటిని రచించిన జగద్విఖ్యాతపురుషులు. వారి యీవ్యాసరాజము ఫిబ్రవరి మాసపు "వేదాంతకేసరి" సంచికయందు ప్రకటితమైనది. వారిమాటలు భారతీయులెల్లరకును గమనార్హములు.)

ఇంచుమించుగ నిప్పటికి ఇరువది రెండేండ్లక్రిందట నేను మొదటిసారి భారతదేశమునకు వచ్చితిని. నేను వచ్చినయోడలోనే యొకజర్మనీదేశీయుఁడుకూడ వచ్చుచుండెను. ఈయన చాలవత్సరములు వంగదేశమున నివసించి, వర్తకవ్యాపారముఁజేయుచు లక్ష్మీకటాక్షమున కెంతయుఁబాత్రుఁడయ్యెను. కాని, నాతోఁ బ్రసంగించుచుండినప్పు డాతనిమనస్సు తన వ్యాపారవిజయముపైఁగాక తానుభారతదేశమునకు వచ్చి కాపురము ప్రారంభించినదినములలో నొక్కహైందవ సాధుపుంగవునితోఁ దనకు లభించిన సాంగత్యముపైనను, తత్ఫలితముగఁ దనకుఁగలిగిన యొకవిశేషానుభూతిపైనను ప్రసరించెను. ఆసాధుసత్తముని పవిత్రజీవనమునుగూర్చియు, అనన్యసామాన్యప్రభావమునుగూర్చియు లోకమున వ్యాపించియున్న వదంతులు కేవలము కట్టుకథలని తాను తలఁచినను, వానియథార్థమును స్వయముగఁ బరిశీలింపఁగోరి యాగురువర్యు నతఁడు సందర్శింపఁబోయెను. కాని, వెక్కిరింపఁబోయి నామిత్రుఁడు బోర్లగిలపడెను. ఆవిరాగిబోధలును, జీవనమును, దివ్యవ్యక్తిత్వమును, ఈతని మానసప్రపంచమున నింతకుఁబూర్వ మెన్నఁడును గోచరించియుండని గొప్పమార్పును గలిగింప నారంభించెను. ఈవిదేశీయుని మనస్సు ప్రతిభౌతికవిషయమును కంటకప్రాయముగ నసహ్యించుకొనుచు పరమార్థమునకై పరువిడఁ జొచ్చెను. ఈ సాధుసహవాసము కొన్నినెలలు సాగినతరువాత, వర్తకవృత్తికిని, తనకు నూతనముగ గోచరించిన ఆధ్యాత్మికజీవితమునకును పొత్తుకుదురదని గ్రహించి, యీరెండింటిలో నేదో యొకదాని నవలంబించి రెండవదానిని నతడు త్వరితముగ పరిత్యజింప నిశ్చయించెను. అంతవఱకు తాను గడపుచున్న ద్వంద్వజీవన మతనికి దుర్భరమయ్యెను. చెప్పనలవికాని పశ్చాత్తాపముతో తుదకతఁడు తన లౌకికవృత్తినే వరించి, ఆధ్యాత్మికజీవనమును విడనాడి, తనగురునితోడి సంబంధమును బూర్తిగ త్రెంచివైచెను. ఈవిషయమై ప్రసంగించునపుడు నామిత్రుఁడెంత యణఁచికొనఁజూచినను ఆగక, గండశిలలను ఛేదించుకొని వెల్వడు జలపాతములవలె దుస్తరవిచారమును, వేదనయు హృదయకుహరమునుండి బయల్వెడలి యాతనిమాటలలో స్ఫురించుచుండెను.

ఇతఁడు తనగురుని పేరు చెప్పకపోయినను కొన్ని కారణములనుబట్టి ఆయన శ్రీరామకృష్ణుఁడేయని నే నూహించితిని. ఈ విషయ మెట్లున్నను, శ్రీరామకృష్ణునకు తన శరీరాత్మలను రెండిటిని బూర్తిగ వశపఱచుకొనిన పారమార్థికోత్సాహజ్వాలలను, తనతోఁ గలిసిమెలిసి తిరుగు సజ్జనుల మనస్సులలోఁగూడ రగుల్కొల్పుశక్తి యుండెననుటకు సందేహ మెంతమాత్రము లేదు. ఇట్టిశక్తి యపారముగఁ గల మహాపురుషులు మిక్కిలియరుదుగ నుండుటచేతను, వారి జీవితవిశేషములనుగురించి యితరులు చెప్పెడి యుదంతములపైననే మానసికశాస్త్రవేత్తలు ఆధారపడవలసియుండుటచేతను, దీనియుత్పత్తివికాసములను ఆమూలాగ్రముగఁ బరిశీలించి నేటివిజ్ఞానప్రపంచమునకు నచ్చునట్టి సమాధాన మొసంగుట యింకను దుస్సాధ్యముగనే యున్నది. అట్లని, ఈయద్భుతమహిమనుగూర్చి మనకు బొత్తిగా తెలియకపోలేదు. ప్రధానమతస్థాపకులు, చారిత్రకయశోవిరాజితులు నగు జరాతుష్ట్ర, గౌతమ, కాన్‌ఫ్యూషియస్, జీససు, మహమ్మదు ప్రవక్తల కిట్టిప్రజ్ఞ పుష్కలముగ నుండినట్లు కాన్పించును. వీరితోఁబాటు మనము పేర్కొనఁదగిన కొలది సుప్రసిద్ధవ్యక్తులలో సెయింటుపాల్, సెయింటుఫ్రాన్సిస్, శ్రీశంకరాచార్య, కబీర్, రామకృష్ణులు ముఖ్యులని చెప్పనొప్పు. వీరి కిట్టిశక్తి కలుగుటకు వీరియం దేమి విశేష ముండెను ? మొట్ట

మొదట మనమనస్సుల నాకర్షించునవి జ్ఞానామృత నిధానము లనదగువీరిబోధలును, మహోన్నత సందేశములును. వీనిని లెక్కలోనికిఁ దీసికొనమేని, ఈమహనీయులప్రభావరహస్యమును చాలవఱకు మనము గుర్తించుట లేదనియే చెప్పవలెను. వీరి మాహాత్మ్యమునకుఁగల కారణములలో ఈవిషయ మెంతప్రాముఖ్యమును వహించినను, ఇదియొక్కటియే యందులకు కారణమని నిర్ధారణ చేయుటకు వీలులేదు. తలంపులకును, మాటలకును, చేతలకును నిరంతరము పొందికగల నిశ్చలభక్తియుతములగు వీరి పవిత్రజీవితములుకూడ నిట్టిమహిమ కలుగుటకు తోడ్పడినమాట నిజమే. కాని, యున్నతాదర్శములు కలిగి వానినిఁ బరిపూర్ణభక్తిశ్రద్ధలతో నాచరణలోనుంచుచు, కేవలము నీతిపైననే యాధారపడు మనుజు లిట్టియసాధారణవ్యక్తులవలె తమ సమకాలికులను, తమతరువాతి పురుషాంతరములవారిని వశపఱచుకొనఁజాలరు. ఆదర్శములకును, నీతిరూపకమైన భక్తికినిఁ దోడుగ ఈవ్యక్తులకు మతసంబంధములగు శక్తి, యుత్సాహములుకూడ నుండును. ఇవి ఆధ్యాత్మిక ప్రపంచ మొకటి యున్నదను నమ్మకమువలననేకాక, అట్టిప్రపంచమును ముఖాముఖముగఁ జూచి అందుల కనుగుణముగ జీవితమును గడపుచు, ఆప్రపంచయథార్థ,పరమోత్కృష్టతల యనుభూతినిఁ బడయుటవలన కలుగును. మాటలుగాని, ధర్మసూక్ష్మపరిశీలనాకౌశలముగాని, నీతిజీవనముగాని సముచితముగ వివరింపలేనిదాని నిట్టియనుభూతి కరతలామలకము గావించును.

ఈపుణ్యపురుషుల వశీకరణశక్తి సామాన్యజనులకు అమానుషముగఁ దోఁచుటకూడ సహజమే కాని, పురాణములందు దేవతల మహిమలవిషయమున మన ముపయోగించు "అమానుష" శబ్దముయొక్క అర్థము ఈ శక్తికి అన్వయింపదు. ఈశక్తి వాస్తవమానవతత్వసూత్రములకు కట్టువడియున్నదనియే నాయూహ. అయిన నిప్పటికింకను, మన కాసూత్రములు పూర్తిగ తెలియువు మానసికశాస్త్రపఠనీయగ్రంథములలో నివి కానరావని నాయభిప్రాయము. పూర్వ మేయుగమునందుకంటెను గూడ మనప్రస్తుతయుగమునం దిట్టిమహోన్నతవ్యక్తుల యావశ్యకత యెంతేనిఁ గలదు. ఇట్టివ్యక్తు లుదయించుటకును, వారిమహిమ వికసించి వ్యాప్తినొందుటకును అవకాశము లేకుండ చేయు ప్రమాదమునకు మన నవీనయుగములో నైనంత మ న్నేయుగమునందుగూడ లోను గాలేదు. జను లిప్పటియంత సులభముగ దుండగములు చేయకుండుటకును, నీతియుక్తమైన జీవనము వారికి నేటివలె బహుకష్టసాధ్యము కాకుండుటకును తగిన కట్టుబాట్లు రాజ్యాంగము మున్నగు బహిఃపరిసరములలో నేర్పఱచుట మంచిదే కాని, అపరోక్షజ్ఞానమువలన కలుగు నిశ్చలమనస్తత్వముతో, ఉత్సాహసంతోషములతో మహోన్నతాధ్యాత్మికజీవితమునకుఁ గావింపబడు పరిపూర్ణాత్మార్పణము కేవలము మతముపెట్టవలసినభిక్ష. ఈయాత్మార్పణమే యితరులనుగూడ నిట్టిసదాచరణకు బురిగొల్పుశక్తి కలిగి యొప్పుచుండును. ప్రపంచమునకు రానురాను పారమార్థికదృష్టి సన్నగిలుచున్నదేమో యనిపించును.

అమెరికాయందలి హిందుస్థానసంఘములో, కొన్ని యేండ్లు నేనొకగౌరవసభ్యుఁడనై యుంటిని. నాదేశములో విద్యార్థులుగ, వర్తకులుగ నున్న భారతయువజనుల నెందఱినో చూచుచున్నాను. వారిలో చాలమంది తమ జాతీయవస్త్రధారణపద్ధతిని విసర్జించినట్లే, తమమతమునుగూడ విసర్జించినట్లు తోచుచున్నది. నావంటి పాశ్చాత్యు లెందఱో భారతదేశము మతమునకుఁ బుట్టినిల్లనువిశ్వాసమునఁ బెరిగినారు. ఈవిషయము నేటికిని నిజమనియే నానమ్మకము. కాని, భారతీయుల పారమార్థికాసక్తిపట్ల నే నాశించినంత దృఢవిశ్వాసము నాకు కలుగలేదని చింతిలుచున్నాను. కనుకనే శ్రీరామకృష్ణునకుఁ గృతజ్ఞుఁడనై, ఆమహనీయునియాత్మనుండి బయల్వెడలిన జ్వాలాపరంపర వారి గురుదేవుని జ్ఞానభానూదయరశ్మిని ద్విగుణీకృతముగ విరజిమ్మి భారతీయుల హృదయకమలముల వికసింపఁజేయునుగాకయని మనఃపూర్వకముగ నభిలషించుచున్నాను!

పాలబడినవారు, ఎంతమంచి ఆహారము, గాలి అనుభవించుచున్నను వారు నిర్బంధింపబడుటచే కలుగు స్వేచ్ఛా భంగమువలన స్వశక్తి క్షీణించును. ఈకారణముచే నిటీవల స్త్రీపురుషాదులు పెక్కుమంది క్షయచే మరణించుచుండుట అందరికిని విదితము.

ఇది సహవాసదోషమువలన రోగినుండి యితరులకు వ్యాపించుచున్నది. అదెట్లనిన - క్షయరోగి పీల్చివదలిన గాలి పీల్చుటచేతను, ఆరోగివస్తువులను వాడుటచేతను, ఆరోగినివాసస్థానమునందే ఆరోగ్యవంతులుండుటచేతను స్పృశించుటచేతను ఈవ్యాధి అతివ్యాపకమును పొందుచున్నది. క్షయరోగులకు కలుగు సంతానమునందు క్షయ యిమిడియుండునను అభిప్రాయము నిటీవల వైద్యశ్రేష్ఠులచే ఖండింపబడినది. కాని అట్టివారిసంతానము బలహీనులగుటచే, సహవాసదోషముచే అతి తేలికగను, శీఘ్రముగను క్షయరోగులగుచున్నారు.

బంధువులలో దగ్గరసంబంధ వివాహములుకూడను స్వశక్తి శరీరబలము, ఆయుర్వృద్ధి క్షీణము కలిగించి క్షయ మొదలుగాగల ఘోరవ్యాధిపాల బడుటకు కారణమగుచున్నది.

ఇది అనేక వైద్యశ్రేష్ఠులచే స్పష్టీకరింపబడినది. మనదేశమున నీ కులాచారము ఎక్కుడుముగ అమలునందుండుటబట్టియే, అన్ని దేశములకన్న క్షయవ్యాపకాధిక్యమునకు ముఖ్యకారణమని నాయుద్దేశము.

క్షయవ్యాధి ఊపిరితిత్తులు, జీర్ణకోశములు ఆవరించినపుడు కలుగునష్టము తదితర అవయవములను క్షయ ఆవరించినవారిలో కలుగదు. కాన నూపిరితిత్తులక్షయను, పేగులక్షయను గూర్చియే యిచ్చట వ్రాయబడినది.

గుణములు

క్షయరోగము పుట్టినది అంటిన యెంతకాలమునకు శరీరమందు ఇమిడి, వెలుపలకు ఎప్పుడు విజృంభించునో చెప్పజాలము. కొందరికి శీఘ్రముగను, మరికొందరికి అనేకసంవత్సరముల తరువాతను బయటికి వెడలును. అది ఇమిడియుండు కాలమునందు రోగికి ఏవిధమైన రోగసందేహము లేక, తన దినకృత్యములను నడుపుకొనుచుండును. ఈవ్యాధి వెలుపలికి విజృంభించుటకు ప్రప్రథమమున ఉష్ణము కాన్పించును. దినచర్యలయందు ఉత్సాహము తగ్గుచుండును. కొద్ది శరీరకష్టమునకే అలసట పొందుచుండును. దినదినము నీరసించుచున్నటుల తోచుచుండును. ఇట్టి స్థితినుండి క్రమక్రమముగ పొడిదగ్గు ప్రారంభమై ఉదయకాలమునందు శ్లేష్మము పడుచుండును. కొందరు శ్లేష్మము లేక, కంఠమునందు ఏదో వున్నట్లు ఊహించుచు కాండ్రించుచుందురు. మరికొందరికి రొంప లేక పడిశముపట్టుచు శీతకాలమునందు కాని, వర్షాకాలమునందుకాని కొన్ని సంవత్సరములవరకు దగ్గు, ఆయాసములచే పీడింపబడుచుందురు.

ఇట్టి రోగులను ఉబ్బసపురోగు లనుకొందురు. శ్వాసకాస అను ఉబ్బసవ్యాధులలో ౧౦౦ కి ౩౦ మందికి తప్పకుండ క్షయరోగులైయున్నారు. ఈవ్యాధియందు కంఠమునందు, చంకయందును మాంసగ్రంథులు ఉబికియుండుట ౧౦౦ కి ౫౦ మందిపైనని చూడబడును. కొందరికి ఆసనము లూటీతో క్షయరోగము ప్రారంభించును. మరికొందరిలో ఊపిరితిత్తి పొరవాచి చాతియందు ఆభాగమున నొప్పి కలిగించుచుండును. మరికొందరు ఆరోగ్యవంతులవలె తిరుగుచు అకారణముగ రక్తము కక్కుటయో లేక, వారి శ్లేష్మమునందు కొద్ది రక్తపు జీర కాన్పించుచుండుటయో కలుగును. సాయంకాలమునందు కొద్ది జ్వరము వచ్చుచుండును. కొందరిలో ప్రథమముననే రక్తక్షీణము కలుగవచ్చును.

పేగులక్షయయందు అతిసారవ్యాధిచే పీడింపబడుచు, నీళ్ళవిరోచనములు అప్పుడప్పుడు తటస్థించుచుండును. కొందరిలో పేగులక్షయ, ఊపిరితిత్తుల క్షయ రెండును కలిసియేయుండును. ఒకప్పుడు మృదుచర్మముతో కూడిన అందముగల సన్నని పొడుగుమనుష్యులయందే ఈవ్యాధి కాన్పించునన్న అభిప్రాయము ఖండింపబడి అన్నిరూపములయందును ఈరోగపీడితులను చూడనగును. ప్రథమమున చర్మమునూర్పులు కాన్పింపక, రోగబలముతోపాటు మృదుత్వముపోయి కొద్ది ముడతలుపడును. కేశములు వ్యాధి ముదిరినకొలది చాటిమృదుత్వముపోయి రాలుచుండును. కండరములు చిక్కుచుండును. కొందరిలో కంటిపాపలయందు వ్యత్యాసము కాన్పించును. కొందరికి గుండెదడ యుండును. జీర్ణశక్తి మామూలుగా నుండుటయు, కొద్దిఎక్కువయుండుటయు, లేక తగ్గుటయు ఈమూడువిధములు కూడను కాన్పించును. మూత్రమునందు శ్వేతధాతువు (Albumen) పోవుచుండుట యీరోగులలో కొంతమందికి చూడబడును.

ప్రథమమున కొద్దిపొడిదగ్గుతో ప్రారంభించి వృద్ధిపొంది ఎక్కువదగ్గుచే పీడింపబడుదురు. శ్లేష్మము చిక్కగను, పల్చగను తెల్లగను, పసుపుగను, ముద్దలుముద్దలుగను, వాసనలేకయు, వాసనతో కూడియుండియు పడుచుండును. కొందరిలో రక్తము తీసిపడుటయు, ప్రత్యేకము రక్తము కక్కుకొనుటయు కలుగుచుండును.

ప్రప్రథమమున కాన్పించు ఉష్ణము కొద్ది సాయంకాల జ్వరముగామారి, ఉదయము తక్కువగను, సాయంత్రము ఎక్కువగను వచ్చుచునేయుండును. స్త్రీలకు ఋతుకాలస్రావము తగ్గుచు, కొందరికి చిన్నవయస్సునందే నిలిచిపోవును. మరికొందరికి ప్రతిఋతుకాలమునందును జ్వరమువచ్చుచుండును. ఇట్టిజ్వరము ప్రతిదినము రోగవృద్ధిచే ఎక్కువజ్వరము వచ్చుచున్నప్పుడు, దానిని ఎట్టి ఔషధముచేతనైనను సాధించుట కష్టమగును. పేగుల క్షయయందు సంభవించు విరేచనములు పల్చగనుండి పచ్చగను, జిగటతోనుకూడి దుర్వాసన గలిగియుండును. అందు రక్తముకూడ అప్పుడప్పుడు పడుచుండును. రోగము ముదిరిన ఎట్టి వైద్యసహాయముచేతనైనను అసాధ్యమగును.

పైన దాహరించిన రోగ ప్రథమ గుణములను గమనించి తత్క్షణమే తగినచికిత్స పొందింపనిచో, వ్యాధి మరి అసాధ్యమగును. ప్రథమమునందే జాగ్రత్తపడిన ప్రతిరోగియు ఆరోగ్యముపొందుటకు సందేహముండదు. విశ్రాంతి, మంచిగాలి, బలకరమైన, తేలికగా జీర్ణము చేసుకోగలిగిన ఆహారము, గాలి సూర్యకిరణములు వ్యాపించుచుండు విశాలనివాసము ముఖ్యావసరము. ఇది పెద్ద అంటువ్యాధికనుక రోగి శ్లేష్మమును ప్రత్యేకము కుండయందుగాని, పాత్రయందుగాని ఉంచి అందు కొద్దిగ నుదకమును పోసి పలపలకాచి ఒక గొయ్యయందు పోసి పూడ్చవలయును. మలమూత్రములు కూడను అతి జాగ్రతతో గోతిలో పారబోసి మట్టిచే పూడ్చుచుండవలయును. దినేదినే వస్త్రములు మార్చుచుండవలయును. మసూచకముకన్నను, కలరా, ప్లేగు వ్యాధులకన్నను దీనిని ఎక్కువ అంటువ్యాధిగా గ్రహించి, జాగ్రత్తగా రోగిని చూచుచు రావలయును. రోగి జీర్ణము చేసుకోగలిగినంత మంచి ఆహారము, పాలు, పండ్లు, గుడ్లు, కాడ్ లివర్ ఆయిలు, ౩ ౪ గంటల కొకతూరి రాత్రి ౧౦ గంటలవరకు ఇచ్చుచుండవలయును. తగిన వైద్యునిచేత చికిత్స శీఘ్రముగ నిప్పింపవలయును.

వసంత కేళి

త్రిపురాన వేంకట కృష్ణారావుగారు

ఏగసి కన్నెఱ్ఱచేసి మిఱ్ఱెక్కఁగాని
యిపుడు బాల్యరాగము మిత్రుఁ జీనిచూప
డొక్కలతకూన యేనియు నూనఁబోదు
వీనిపై సుమనోరాగ విలసనంబు

ఏమిటికి నీకు వీనిపై నింత ప్రేమ
యిట్టి సమయానఁ గలకంఠి! యెండయనక
పొంచి రాగామృతమ్ముల ముంచి వీని
నింత యలరింతువేల? మెప్పింతువేల?

ఆశలను గోయుచు హృదయాశయముగఁ
జేదులను స్వాదులేరుచు జీవితముగ
గడపు వీనిని వృత్తిభంగంబుగాఁగ
నేల రేఁచెద? వేల గిల్గింతలిడుదు?

నీరసాలాంతరకిసాల గృహములందో!
యీవసంతరాగశ్రీల నేలనీకు
వీనియం దేమి తోఁచెనో ప్రేమరుచులు
నలిపెదవు వీనితోడ వసంతకేళి.

నీవసంతరాగామృత నిర్ఝరములు
జగతి లోలలాడెడు ఈవసంతవారి
రాగములకంటె నెంతసారములో! వీని
హృదయపట మార్ద్రమాయె రాగిల్లిపోయె.

ఇంక రాగార్ద్రమై వీని హృదయవాటి
చేవగోల్పోయి కన్నీటఁ జిలికి చినిగి
తునియలైపోవనున్న తంతులను బిగిసి
బింకమై యున్ననో! లేక ప్రిదిలిపోనో!

ఆఁడుదొంగ

కొత్తపల్లి సూర్యారావు

మట్టమధ్యాహ్నమునఁ జైత్రమాసమందు - సూర్యకిరణ తప్తముఖ యొక్క శూద్రవృద్ధ
వచ్చె వాయసపురి నొక్క ప్రక్కనందు - లోని పారునియింటి కలో యటంచు.

వచ్చి గుమ్మముకడ నిల్చి వాయి విచ్చి - నేత్రగోళములఁ దేల్చి గాత్రయష్టి
కంప మందంగ, నాఁకలి, కడుపుగాలు - చుండె, దప్పిక గొంతెండుచుండె నయ్యొ.

పోయెఁ బ్రాణము నిల్వదు భూసురావ - సథముకడ, నిది నేఁ జేయు నధికపుణ్య
ఫలము! మేలిఁటి నాలవకులముదాన - బ్రదికి చెడితిని దిమ్మాపురంబు మాది.

అనుచు గవ్వలగుత్తివంటి నిజరదన - పంక్తి గిట్టగఱచి నేలఁ బడియెఁ గట్టె
మోపువలె బద్దుమేను దుమ్ములు నలంగ - బ్రాహ్మణుఁడుచూచి నిర్ఘాంతపడియెనంత.

ఇదియేమో గ్రహచార మింతపురిలో నీయిల్లె కల్పించెనా
తుది నీచావున కీయమాస, విధి, యందుర్గ భౌమవారంబునాఁ
డదిరా దీనిది గాదు చావు మఱి నాదౌనంచు శీఘ్రంబ తి
ద్వదనంబందున మేనఁ జల్లె నతిశీతస్ఫీతనీరంబులన్.

చల్లని కుండనీరగుటఁ జచ్చినప్రాణము లేచివచ్చునా
చల్లఁదనంబు టక్కరిపిశాచి నిరాధిమశాయ మంటినన్
జల్లని నిల్వలే కులికి చేయి గదల్చుచు మోము ద్రిప్పుచు
న్మెల్లఁగలేచి విప్రు ననిమేషగతిం గని యిట్లు పల్కెడున్.

అయ్యా! ఘచ్చెడుదాని నేమిటికి నన్నిఁపంగ నేలాథమాఁ
గుయ్యాలింపఁగలే రనాథఁ గొడుకుల్గోడండ్రు బంధువ్రజం
బయ్యో గంపెడు గద్దు, చాలు, సుఖ మేయంశంబున న్లేని నా
కియ్యెల్లన్ వృథగాదె, నాబ్రదిమి కింకే మిమిపాట్లున్నవో.

ఎపుడు న్నాచెయి మీఁదుగా బ్రదికితిన్ భృత్యుల్ ప్రథాందోళికల్
విపులార్థంబు గలట్టి నేనెఱుఁగ వావిష్పంగ నెచ్చోట నేఁ
డిపు డాకంటికిఁ దాళఁజాల కిలునిల్ హీనంబుగాఁ దిర్గుచుం
గృపణోక్తు ల్పలుకంగ నోరగయుమిం గీడ్పాటు నే నొందితిన్.

అడిగినయంత నౌను కులహాని, రుచింపదు వేఁడికోలు, నా
కడుగకతీర దైన నోరునాననముం గని పట్టెఁ డన్న మే

నడుగఁగ, మానుషంబును, ననభ్యసనార్థన మిప్పుడేల చీ
యడుగు మటంచు, నీగతిగ నూరక త్రిమ్మరుదుం బురంబునన్.

పోదు ప్రాణ, మడుగఁ బోదు నా యభిమాన - మడుగనీదు, రెంటినడుమఁ జిక్కి
బడుగుదేహ మిట్లు బడలుచునున్నది - మూఁడునాళ్ల నుండి మునికి మునికి.

అనిన న్భూసురుఁ డంతయు న్వినుచు సత్యంబంచు నూహించి నీ
వనిన ట్లంతయు నిక్కమేని యిటు లేలా త్రిమ్మరం గ్రామముల్
తనయుల్ భృత్యులఁ బంపరాదె, కొనఁగా ద్రవ్యంబు దేరాదొ, యే
పనికై వచ్చితి వేముపెట్టఁ దినఁగా హితంబుగా నెంచెదో?

నావుడు నాయువంతయును నావలన న్వినవమ్ము మీఁద, దో
షావహ మెట్లు భూసురగృహాన్నము, మీరలు పెట్టుచుండఁగాఁ,
గావలెనంచుఁ గోరినను గానఁగలే క్షముకోటివారిచేఁ
గావలు, లెంతదానకొ కంటిని మీగృహభుక్తి నేఁటికిన్.

అనుచుం జల్లఁగ మంచిమాటలను నాహారించి కూర్చుండి యా
యనఘా! చెప్పినఁ దప్పుగాదు వినుమా, యాత్మీయ మర్థంబుఁ గూఁ
తునకుం గూర్చితి నంచుఁ బుత్రులు ననుం ద్రోయంగ నల్లుండు నక్
దన యింటం బెనుచుం గొమార్తె గ్రహబాధం బొంది వేఁగంబడున్.

మందు లయ్యె, వ్రేళ్లు మంత్రంబు లయ్యెను - దీర్ఘయాత్రలయ్యె దేవతలకు
మ్రొక్కులయ్యె, హోమములు శాంతులయ్యెను, దేనికిని వశంబు గానిదయ్యె.

ఎఱిఁగి యుందురేము యేలూర నొకయోగి - బౌలుఁ డంతొ పెద్దవాఁడుగాఁడు
భూతవైద్యమునఁ బ్రభూతవిఖ్యాతుఁడు - వానిఁ జూడఁబోయి కానమైతి.

భూతమునకు నొసట భూతివెట్టినఁజాలుఁ - గడలిదాఁటి యవలికడకు నేగు
ననుచు నొకరుచెప్ప నరుగుచు దారిలో - మూట గోలుపడితి మ్రుచ్చువలన.

బొడ్డుకొంగున నాలుగుపూఁటలకును - జాలు నని కట్టుకొన్నట్టి చవలములును
గాల మెక్కుడు గావుటఁ జాలవయ్యె - నెవని నడుగుదు నింతలో నెఱుఁగనికడ.

ఎపుడు నిల్లుగదలి యెఱుఁగని యద్యోగి - నాడునెత్తి త్రవ్వాఁత నాఁటిరాత్రి
యెవరొ కాకినాడ కొట్టులో లయవేసి - కొంచువచ్చిరంట కోరివేఁడి.

కోమటిబిడ్డ కెవ్వతెకొ కొంచెముగా గ్రహబాధ యుండఁగా
నేమిట వాసి గాక యెలయించి మహాత్ముని దెచ్చి యెచ్చటోఁ
గామితసిద్ధికై నిలిపి కానఁగనీ రొరు లెవ్వరేని రా,
నేమియుఁ జూచుదాన నని యేగెద నింటికి నీడ్పుఁగాళ్లతోన్.

బండి యెక్కిపోదు బకలితి నడువలే - నల్లు నడిగి రేపె యంపుదాన
బెరుఁగుగొల్లలయిన బిసుకలకావిడి - వారలైన దినము వచ్చుచుంద్రు.

ఒకపా విందు దోయాస్వరూపు లయి, యాయుర్దాయము న్నాకు ని
చ్చి కటాక్షించిన మీకు మ్రొక్కెదను నేఁ జెప్పంగనే యల్లఁడే
యెుకయంజం జనుదెంచి మీకొసఁగఁడే! యున్నంతయేయిందు, బం
డికిఁ నే నక్కడ నిత్తుఁగాని, దిగఁగానే పిల్ల చేఁ జాఁచెదుర్.

ముద్దకజ్జూరము పదలంబున కటంచు, నింతయే యుండెనని నమ్మి యింటివ్రీలు
డిచ్చినట్టి యణా రెండు పుచ్చుకొనుచు- నింక నొక నేబు దొరకదా? యంతె చా
పోసీలెండు నగంబు చచ్చియడుగం, బోసీక యిట్లిచ్చుట
స్మీనాయిద్దఱ గౌరవంబు నిలిచె న్మి మ్మెప్ప ధ్యానించెదన్
మీనెమ్మి న్మఱవం గృతజ్ఞ నగుదు న్మీ రెన్నఁడే యోగి యి
చ్చో నున్నాఁడని తెల్పుఁడయ్య, సెల వంచుం బోయె నూఁగాడుచున్.

వీథినందు మరలి విప్రుని వంచించి, భోజనమ్ముతోడ భూరిదక్షి
ణయునుగొంటి నింక నాపనియైనది - చూచికొంద మవలి సుద్ది మీఁద.

అని యెం డేఁ జనియెం బలిక్కి యపరాహ్ణం బప్డు డొక్కింతసే
పునకుం గొంజడయొంటిదిండు, పులితో ల్పొంబొన్నులాతాము ప
ల్చనిపావ ల్గల యొక్క యోగి "భగవన్, శంభో, మహాదేవ" యం
చును వచ్చెం బృథివీసుపర్వు నిలునందుంగూర్చి నిర్భీతిగన్.

చల్లఁ,బొద్దువేళ, సన్న్యాసి సన్న్యాసి - యంచుఁ బలువు రచటి కరుగుదేరఁ
బలుకఁ డొకరితోడ బ్రాహ్మణుఁ గనుఁగొని - సుఖవిగమ్ము భూమిసురుఁడ యనియె.

పరులు మాటలాడవలదు నాతోడను - వ్రతముచెడునుగాన వచ్చితి నిటు
నేఁడు నన్ను విడుఁడు నే రేపు మీతోడ - మాటలాడువాఁడఁ దేటగాఁగ.

అనుచు నొరులఁ గోరి యాభూసురుని యింటి - యరుఁగుమీఁద "శంకరా మహేశ"
యనుచుఁ గూరుచుండె నతీనిమీలన - మాచరించి ధైర్య మావహించి.

శపియించుం గుపితుండ యే నని జను ల్సంభాషణ ల్మాని యా
విపరీతాకృతిఁ గాంచి పోయిరెటయే న్విప్రుండు వృద్ధాంగనా
నిపుణోక్తంబగుమాటకై దలఁచె పూర్విన్ భూతవైద్యుం డటం
చపు డాతం డిటువెల్లఁ బల్కెను రహస్యంబంచు విప్రోత్తమున్.

ఎన్నఁడుఁ గాకినాడయన నెట్టిదొ యేు సెఱుఁగం దటాలనే
నిన్ననువచ్చి యొక్కెడను నిల్చితి నోలమునందు దానిలో




కాంబెలుబ్లాకుదార విమానప్రయాణమునకు సిద్ధమగుట. (గంటకు ౨౦౦ మైళ్లు ప్రమాణము)



నిప్పును. ఆర్పు బాంబులు



షద 'సులో 1935 సం.లో నిర్మింపబడిన క్రొత్తవిమానము. ఇండియాలో నిర్మింపబడిన మొదటి విమానమిది.



వెల. విమానము



కేడిమో విమానము

నున్న జనుల్ కృతాశుచిత నే ందుటఁ గన్గొని యేరితోడఁ జె
ప్ప న్నిలఁబడ్డయట్లుగను వచ్చితి సీచిఱునంవిలోనికిన్.

ఓలం బేటికి నాశ్రయింప నను, దెవ్వోపోయె నాలేమ, యు
క్కాలం బాదిగ నీయువన్ని దిరుగంగానైతి నీలోన వి
ద్యాలక్ష్ముల్గల యొక్క సత్కులుని భార్యం బూనె నేడో గ్రహాం
బాలీలావతిఁ దేఁగ నాకడకు మంత్రాది న్సుఖం బిచ్చితిన్.

ఏమియు జబ్బులేదు చనియెం దనయింటికి నొక్కరాత్రి, యా
కోమలి తిర్గఁబెట్టినని గోలయొనర్చుచు, నెవ్వరీవన్
స్వామికులాంగన న్విడువఁ జాలను నిన్ను సపర్యచేయుమా
యామహానీయమూర్తికని యున్నటు వెంబడు నానిమిత్తమై.

దాని దప్పించుకొనుటకై యానియతిని - జాటుచాటున నుండుదుఁ జచ్చినట్టి
దాని నటు లుంచు మెన్నఁడుగాని యట్టు - లగుట కేమియు హేతువు లగపడవయా

వచ్చె నేలూరినుండి యీపట్టణమున - కందు నందును వెదకుచున్న దిట కెన్న
గాని వచ్చును దానికిఁ గానరాని - రీతి నను దాఁపఁగలవా యీరాతిరికిని.

అటు గాదేని యిఁకొక్కమాట నను నీ వానాతిరాకుండఁగా
నెటులైనం గుడుజానపల్లి కనుప న్నేనందు నిక్కెటిగా
నటియింతు న్మతి యాపి నీకడకురా నన్ జెప్పఁగావద్దు చీఁ
కటిలో నెందును బోవనీయకు ముహుః కాలంబుదాఁ కాపుమా.

ఇంతలోన దాని గృహపతివచ్చును - దెలిసికొంటి దివ్యదృష్టివలన
నిను మేలుచేయు నాకుటుంబియటంచుఁ - జెప్పియేగె యోగి చీఁకటిపడ.

భూసురుఁ డేగ లోనికిని భోజనవేళను భార్య పిల్చినన్
మూసిన పీథితల్పుకడ ముద్దియ యోర్తుక నూన మూని తాఁ
కీసినదాఁకఁ బిల్వక యొదింగి కవాటపుఁబట్టె నంటి య
త్రాసత నిల్చెఁ జీఁకటిని దల్పును విప్పెను గేస్తు పమ్మటన్.

ఉలికి తటాలున న్వెనుక కొక్కఁడు గిడ్డ గృహస్థుఁ గాంచి యు
క్కలికి భయంబు లేదు, మిముఁగానఁగ వచ్చితిఁ బ్రేమతోడ న
న్దలఁపుఁడు పుత్రిగాఁగ వసుధావిబుధా, ఘనమంత్రవేత్త మీ
నిలయమునందు నిల్చెనని నే విని వచ్చితి వానిఁ జూపవే.

ఆ త్రిగూరి వాని నాశ్రయించినవారి - పెరటికల్పకంబు పెక్కునాళ్లు
గోత దర్శనంబు గోరి వెన్నాడెదఁ, దారసిలఁడు నా కుదారుఁ డతఁడు.

నాకుఁ బిశాచబాధ పలునాళ్లుగ నున్నది తీవ్రమైచె, నిం
దాఁకను లేదు, క్రొత్తగను దర్గుణ మొక్కటి చూపుచుండె, నా
సోఁకుడు మాన్పుకోఁ దిరుగుచుం గనకుంటిని, మీకృపం దృఢీ
యాతము నాకు నాకమయి యీకడఁ దీర్చెను నాకొ అంతలన్.

అనిన మెల్లంతమాట విని యాతఁడు మద్గృహమందు లేఁడు, వ
చ్చినయదీ నిక్కమే చనియెఁ జేరువయూరికి-నట్టులైన నేఁ
బనివినుదున్-పడంతి విను ప్రస్ననిదానవు రాత్రి యొంటిఁ బోఁ
జనదు-సహాయమున్న-దేవ-రాయనభార్య మదీయరక్షకున్.

పిచ్చిదాన! భూతవేతాళములు మున్న - గాని ప్రస్తుతమునఁ గానరావు
మందు ప్రమాఁకుఁ గొనుము మంత్రముల్గావు నీ - మనసు చెదరె నాదుమాట వినుము.

కాదు, స్వామి! నిన్నుఁ గాదనఁజాలను - గాని చూడఁదలఁచితేని దాని
లక్షణములు నీకు లక్ష్యములను జూపు - దానఁ జిత్తగింతె ధైర్యముగను.

వలదు వలదు పొమ్ము పడుము నీబాధలు - నీవు, మాకువలన, దేవ మదియు
ననుభవింపవలయు నంతయుఁ గర్మప - క్వంబుగాక తొలఁగఁగలదె నరుని.

అధికవాక్యములకు నదనుగా దిక వాని - గూడముట్టవలయుఁ గొందు నాజ్ఞ
యనుచు గుమ్మము దిగ నయ్యారో! యమవస - రాత్రి నీకుఁ బోవరాదు గదవె!

జలజనేత్ర! "సాహసం షడ్గుణంచైవ" - యనుట నిక్కమయ్యె నైనఁగాని
యంధకారమయము దన్నినాళ్లును జెప్పి - నట్టు రావు యువతి వగుట నెగ్గు.

మునిమాని చీఁకటిం దరల ముద్దియ పట్టన బాహ్యనీమకున్
జనులు సహాయులుందురు విచారము దక్కి పరుండు మిందు నా
వనితయు నీవు దక్షిణపువాకిటఁ బండిక్రింద శీతవా
తనికర మల్ల నల్ల మొయిదట్టుచు నిద్దుర వుచ్చ హాయిగన్.

అనిన స్వామి! సాహసాతిశయంబు నా - తొడలనుండ నేమి, జడుపుగదురఁ
బిటికిమందువోసి విఘ్నంబు చేసితి - రింకఁ గదలఁజాల నిచటనుండి.

పూఁటకూళ్లవనిత భోజనం బిడి నాకుఁ - దనగృహమున నుండుమనియె మీరు
నట్ల చెప్పుచుంటి రదియెందుకో అకో ని - ద్రింతు నిచట వీథితిన్నెమీఁద.
వీథిలోన వలదు వెనుకవారాండిక - చల్లగాలిలోనఁ జాఁపమీఁద
నిద్రపొమ్ము నేను నిన్ను లేపెద వేగు - నంత ననుచు నిల్పె నతివ నతఁడు.

విప్రభామతోడ వేడుకలాడుచుఁ - గొంత రాత్రిదనుకఁ గూడిమాడి
యుండి యవల నిద్ర యూఁపుచునున్నదం - చరిగి పండుకొనియె నామృగాక్షి.

కోడికూఁత కొక్కొకొంతముందుగ లేచి - విప్రుఁ డేదో యులివు వినినయట్లు
మేలుకొని మృగాక్షి మేల్కొల్పఁగాఁ బోవ - వీథితలుపు తెఱచిపెట్టియుండె.

తనపతి లేపి క్రొత్తవనిత న్వెదుకం గడఁగెఁ, గృహంబునం
గనఁబడలేని దప్పు డొక కాంతయకాదు, కులాంగనాంగమం
డనములుఁ, బెట్టెలోనఁగల డబ్బును దక్కముఁగాదె, బ్రాహ్మణుం
డనిమిషత న్భజించి తుద కందెను స్థాణుత యుక్తమే కదా!

చెప్పుకొనంగ సిగ్గు, తెలిసెం బదిమందికి నాఁడునాఁట, నీ
చొప్పునఁ దల్లి, పుత్త్రుఁడును, సుందరి మొదలివారొ వచ్చి య
ష్టప్పుడు పొంచి యెంచి యచటచ్చట మోసము చేయుచున్నటుల్
గుప్పున పోడుముట్టెఁ-గనుఁగోఁ గఠినం బిటువంటివారలన్.

కుడిచికూర్చున్న బ్రాహ్మణుకొంపమీఁది - కెగిరిపడి యిట్టియాపద యేలవచ్చెఁ
గాలము కుటిలమగుట నొక్కరుని విశ్వ - సింపఁగారా దపరిచయు స్నిగ్ధుఁడనుచు.

మహాత్ముఁడు

అద్దేపల్లి నాగగోపాలరావు

ఆతఁడు శ్రీకృష్ణపరమాత్ము నంశమందు,
జనన మొందిన ఒక మహాజ్ఞానమూర్తి:
అతని సద్దివ్య తేజో మయాస్యమందు
కోరకోల్లాన లాస్యంబు గోచరించు.

భారతాంబిక యుయ్యేలపాట బాడి,
లాలనము సేసి, జోకొట్టు రాచబిడ్డ:
ఆతఁడే 'గోచిపాతరాయుం' డతండె,
విశ్వ కల్యాణ సంధాత, ప్రేమమయుఁడు.

బోసినవ్వున ముత్యాలరాశి చిందు,
పలుకుల నమృత మధుధార తొలకరించు:
చూపులను శీతలామల జ్యోత్స్న వెలుఁగు
నిర్మలాత్ముండు, 'వింతమానిసి' యతండు

'హరిజనోద్ధారకుండ' తంత్ర శాస్త్ర
వేత్త, శ్రీకృష్ణగీతా వివేకవిదుఁడు:
సారథక్ముండు, నిష్కామ దక్రవర్తి,
ధర్మ సంకాశ దేహుఁడు, కర్మయోగి.

'దండి సత్యాగ్రహ' వ్రతోద్దండుఁ డితఁడు,
ఇతఁడె భారత 'భాగ్యదైవత' మితండె
మూఁడు ముప్పదికోటుల కీడులేని
నాయకుండు, సద్విజయ సంధాయకుండు.

చారు 'విశ్వశాంతి' సందేశహారుఁ డతం
డనఘు డఖిల మత రహస్య వేది:
అతఁడు సత్య భాషియైన 'మహాత్ము'డు'
విమలసాధు వేషి—పిచ్చిబాబు'.

'బాపుజీ' కి నొక్క భారతంబున గాదు
ఈ యనంత జగతి నెందునైన
'జయ మహాత్మ' యంచు, నయవిధేయతనాత్మ
నైదు పదిగ సేయవట్టిదున్న?

ఈ 'దరిద్ర నారాయణుం' డీవిచిత్ర
జీవనుం డీయశోఽం చిత శ్రీవిలాసి!
ఈ 'సబర్మతీవాస సన్న్యాసమూర్తి'
'బోసి పళ్ల దాసరి' లోకపూజితుండె!

నిర్వాణము

ఉమర్ అలీషా

ఏదియో వెల్గు నాకు గన్పించుచున్న
దేదియో కాంతి నా కగుపించుచున్న
దేదియో జ్యోతి నాకు రూపించుచున్న
దేదో పైనుండి యీ వెల్గు ఇప్పుడిపుడె
వచ్చుచున్నది నాముందు వచ్చుచున్న
దెంతో దూరాన యీ వెలు గెంతో యింతో
అనుచున్నది అహాహా నా కానుచున్న
దీమహాదీప్తితో తుల్య మేదిగాదు
ఈమహాజ్యోత్స్నతో సామ్య మేదిగాదు
ఇది మహాకాశపటము ఛేదించివైచె
ఇది మహావాయుపథము స్తంభించివైచె
ఇదినవద్యోధునీమార్గ మేనడంచె॥ ఏది॥

అదిగో అమృతాథము ప్రశాంతమైన వెలుగు
ఇందులో నాకు నీశ్వరుఁ డెనఁగుచుండె
నిందులో నాకు నారూప మిమిడియుండె
నిందులో నాకు నాగురుఁ డొలుకఁబడెను
నిందులో నాకు సుర లెల్ల నెదురువడిరి
ఇందులో ముక్తు లెల్ల నాముందు వచ్చి
మాటలాడుచున్నారు మనుజు లట్లు
మూఁడుకాలాలు ముల్లోకముల నెసంగు
వారి హృదయరహస్యాలు పలుకుచున్న
వెన్నొ మేఘాలు గర్జించుచున్నయట్టు
లెన్నొ పక్షులు పాడుచునున్నయట్టు
లెన్నొ సెలయేళ్లు పాఱుచునున్నయట్టు
లెన్నొ వృక్షాలు వీయుచు నున్నయట్టు
లిందులో గొప్ప సౌఖంబు నొందుచుంటి
నిందులో చాల స్వాతంత్ర్య మొందుచుంటి
నిందులో పెద్ద తెలివి వహించుచుంటి
నిది నభోవీథి సంకెళ్లు కదిపివైచి
ఇది మహావహ్ని శిఖల గ్రసించివైచి
ఇది మహాపృథ్వి పాతాళ మదిమివైచి
నవ్యదిక్కుంభికుంభాల నాట్యమాడి
దిక్కులను ప్రోవులుగ జూపు దృక్కులకును
ప్రణవగానంబు వినిపించు శ్రావ్యముగను॥ ఏ॥

ఏది యీశర్వరీకస్య నూదివైచె
ఏది యీధ్వాంతశకము ఛేదించఁగలిగె
నేది యీతమోరాశి వారింపనేర్చె
నేది యీచీఁకటిని యిట్టె మొగురగొట్టె॥ ఏ॥

తారకల కడ్డుదూరి బృందారకాది
నాకలోకాల కేగి విస్తృతమైన
పెద్ద జాజ్వల్యమాన మేఘటినుండి
వచ్చుచున్నదో యేమొ అస్వచ్ఛమైన
రాగరసమిశ్రితంబగు ప్రథలు కప్పు
తిప్పలైవచ్చి మెఱపుల తీరు సుధలు
పొంగిపొరలు తరంగాల బోలె దనరి
భూనభోంతరాళంబులు ముంచివైచె
శూన్యహృదయాలలో జ్యోతి జొనిపివైచె
జగము చక్కెరతో నింపి మొగసివైచె॥ ఏది॥

ఇది అనంతప్రభాభాన మిది త్రిలోక
పూజితంబు చరాచర భూతకోటి
నెనసి నడిపించి తోడము యీప్సితార్థ
సిద్ధిగలిగించునట్టి జేజేల వెలుగు
జిలుగురత్నాల తళుకులు గలుగు వెలుగు
వెలుగులకు వన్నెఁబెట్టు వెన్నెలవెలుంగు॥ ఏ॥

ప్రేమచే బద్ధమగు నీపవిత్రకాంతి
తపసుచే రూఢమైన యీధవళదీప్తి

కేది యవరోధమేది మాయింపఁగలదు
ఏదిచీఁకటి యేది నిర్జింపఁగలదు॥ ఏది॥

ఇది యభౌతిక మిదియు నతీంద్రియంబు
అది యుపాధిరాహిత్య మధ్యాత్మికంబు
అది యవాఙ్మానసంబు బ్రహ్మస్వరూప
మిది యథార్థ మగోచర మిది నిజంబు
ఇది యలోకసుందర మిది పరంబు॥ ఏది॥

ఆమహాదృశ్య మెంత దద్వైవదొక్కొ
ఆకశారూప మెంత సాంపైనదొక్కొ
ఆప్రభారాశియందు దుఃఖానుషంగ
మైనసంగతి యణువునకైన లేదు
భయము సంక్షుభితంబు లవంబు లేదు
వంతయు కృతాంతమలిన మావంత లేదు॥ ఏ॥

సాంద్రవిభ్రమమాయాప్రసక్తసక్త
బంధరహితంబు విజ్ఞానబంధురంబు
అనుపమానంబు నానంద మవ్యయంబు
ద్వంద్వరహితంబు దగ్ధ జవంజవంబు
నైనదీని విమర్శించి దీనిలోతు
దీసి శూన్యంబులోనున్న దీనిదగు న
గాధగాథను వివరింపగలుగు నెట్టుల
దీని మీముందు తెచ్చి బంధించు నెట్టుల
దీని మీకర్థమట్లు బోధించు నెట్టుల॥ ఏది॥

గాలి నెవరేని మూటగాఁగట్టిరేని
వెలుతురెవరేనిగాదిలో వేసిరేని
కాలవాహినికిని గట్టుకట్టిరేని
సాంధ్యరాగాల నొడిబట్టజాలిరేని
మెఱపుతళుకులు దోసిళ్ల నెరపిరేని
వారి కేమైన నిది చెప్పవచ్చునేమొ
వారికేమైన నిదిజూప వచ్చునేమొ॥ ఏది॥

ఈమహాసత్య మెవరు గ్రహింపఁగలరు
ఈమహాశక్తి యెవరు వర్ణింపఁగలరు
ఈమహాకాంతి యెవరు దర్శింపఁగలరు
మెసవునే పశువులెల్ల మామిడి చిగుళ్లు॥ ఏది॥

ఎన్ని చెప్పెదు ప్రమాస్పదియున్న నేను
ఎన్ని చెప్పెదు నుద్ధమై యున్న నేను
ఎన్ని చెప్పెదు మూర్ఛిలియున్న నేను
అగ్ని కాహుతియైపోవు నాజ్యమట్లు
నీళ్ల గరగిపోయిన నుప్పుగల్లుపగిది
గాలి నెగిరిపోయిన మట్టికణమురీతి
ఎవని దేహేంద్రియంబు లైహికము మఱచె
నెవని జీవాణువులును స్తంభించిపోవు
ఎవని చైతన్య మిట్టి నిర్జింపబడును
నెవనిరక్తంబుపొంగి వేడెక్కునొక్కొ
ఎవనికన్నీళ్లు నానాటి కేరులగునొ
ఎవనికంఠంబు నేడ్పుచే గద్గదమగునొ
వాని కీకాంతి కన్నుల గానఁబడును
వానికీ వెల్గుముందట వచ్చినిలుచు॥ ఏది॥

నేను నీవెల్గులో నింక నిలచిపోదు
నేను నీకాంతిలో నింక లీనమగుదు
నేను నీజ్యోతిలో నింక నెనసియుందు
నేను రానింక నిది విడి రాను రాను
నేను ఈ పుణ్యభూమిని మాని రాను
నేను రానింక నెన్నాళ్లకైన గాని
ద్వారములు మూసికొందు నల దలపవలదు
బిలువబోకుఁడు నన్నింకఁ బిలువఁ బోకుఁ
డాగిపోయెద ఈ యనురాగమందు
నిలిచిపోయెద ఈ శాంతినిలయమందు
నాది యీశాంతిసదనమే ఆదియందు
నాది యీస్వర్గధామమే ఆదియందు
నాది యీమోక్షభవనమే ఆదియందు॥ ఏది॥

నాకు నీమాయప్రజలతో శోకమేల
నాకు యీదుర్మదాంధుల జోకయేల
విడచిపొండిఁక నన్నింక విడచిపొండు

మఱచిపోం డిక నన్నింక మఱచిపోండు
వెక్కిరించుచు నన్నింక వెడలిపోండు
బూడి దొకని వచ్చి నాపైని పోసిపోండు
దూచి నిందించి నాయొద్ద చేరిపోండు
నాకు మీతో పనేమి యేనాటికైన
మీరధోలోకగాములై జారిపోండు
మీరు పాపాలు పల్కుచు పారిపోండు॥ పది॥
సిద్ధులు ఫకీరు లనలు వీక్షించినట్టి
దిదియె నిర్వాణమనియెడు నీవెలుంగు
ఇట్లు లుంరాలిపాకవి యొఱుక తెప్పె॥ పది॥

తొలిపలుకు

అల్లంశెట్టి అప్పయ్య

పృథివి.

సర్వసస్యప్రదాయని సాధుచరిత
తల్లులకు తల్లి శ్రితకల్పవల్లిమమ్ము
నీదయా దృష్టిరక్షించి నిరతనిఖిల
సౌఖ్యములొసంగి భూదేవి! సాకుమమ్మ.

అప్పు

పావన నదీనదములార పరమ కరుణ
నిర్మలామేయజలముల నిండి యుండు
మాకు—మాపశువితతికీ—మంచినీర
మాయురారోగ్య సౌఖ్యము లందుకొఱకు.

తేజస్సు

హవ్యవాహన! నీవు దివాంతమందు
పవిత్ర చేగొన్న తేజంబు సంగ్రహించి
సాయ మధుమయ్య పచనావ సరములందు
సంగడీఁడగు విభుచూలి జతదలిర్ప.

వాయువు

పిల్ల తెమ్మెర దయ్యంబ! పెక్కుగతుల
నలసి సొలసిన మాకాయయష్టి నెలమి
నింత విశ్రాంతి గొల్పి మాయుంపుమయ్య
చెమటబిందువుల్ నీకరకమల యుగళి.

ఆకాశము

అంటుకొనియున్న పెనుమబ్బుజంట విప్పి
కొఱుకుచే వాన బఱపింపఁగోరి యుంటి.
మాకొసము! నీవె తోడు మా కందఱకును
తక్కలున్న నీదరిఁ జేరి మ్రొక్కఁ దగదా!

సూర్యుఁడు

కన్నులుండియు విశ్వంబుఁ గాంచ లేము.
నీదు కిరణ ప్రసారంబు నిలిచినంత
అంతియేకాదు సర్వశూన్యంబగుఁ జుమి
హోజగచ్ఛక్షు! ఈవె మమ్మేలుము వలయు.

చంద్రుఁడు

కల్ప కల్పాంతముల దాకఁ గ్రమ్మియుండు
కటిక చీకటి దున్నహా కాళరాత్ర
మాకువలయాప్త! తొూపథు లుబ్బు మిగులఁ
బఱపుమయ్య త్వద్భీతల కిరణచయము.

గురుదక్షిణ

దర్భా వేంకటకృష్ణమూర్తి

కలఁ డొకజనపదమున దరిం
గల కాననసీమ ద్విజుఁ డొకండు సదా బో
యలఁ గలిసి భ్రష్టుఁడై పాం
థుల దోఁచుచు జీవయాత్రనుం జాగించున్.

సత్యంబు రాదు జిహ్వకు,
హత్యకు వెనుదీయ డించుకంతయు మనమున్,
నిత్యంబు దుష్టజన సాం
గత్యంబునఁ దిరుగు నిర్వికారుం డగుచున్.

మంచికిఁ జెడ్డకు భేదం
బెంచఁ డొకించుకయు, భీతి యేమొ యెఱుఁగఁడు, ని
శ్చంచలగతి సాహసమతి
నించి చరించున్ సదా యమేయబలుండై.

పగలెల్లఁ ద్రోవ దోఁచున్,
పగ రేయిని నగరిలోనఁ జౌర్యముఁ జేయున్,
మిగిలిన కాలంబున నో
తెగఁ ద్రావున్ గల్లు, వాని దినచర్య యిటుల్.

సాహస మొక్కటి దక్కఁగ
నా హీనునియందుఁ గానఁగదు గుణమే లే
దూహింప నించుకేనియు
నాహా! యే మనఁగవచ్చు నాజన్మంబున్.

ఈలీలఁ బాంథులకు లయ
కాలుండై మెలఁగు వాని కాలము బాగా
కాలంబు దటియఁగా నొక
కాలంబున యతివరుం డొకం డొంటిమెయిన్.

త్రోవం బోవం గని స
ద్భావం బుదయింప జని భక్తి నెఱఁగి యో

దేవా! నా భిక్షం గై
కోవే యావేళ నని మిగుల వేఁడంగన్.

సర్గము విడి యతినై యప
వర్గము నాసించియుంటి వత్సా! నీకో
దుర్గుణముల బోయల సం
సర్గం బానఁగూడ భిక్ష చనునె కయికొనన్ ?

పుట్టితివి విప్రకులమునఁ
గట్టిఁడివై బోయవారిఁ గలిసి జనులకున్
నెట్టన చెట్ట యొనర్చెదు
కట్టా! నీభిక్ష నెట్లు గైకొనువాఁడన్ ?

తరియించు మార్గ మెఱుఁగవు
చరియించెద విచ్చవచ్చు చందమున నహో!
పరమార్థ మరయ నేరవు
పరమా యీ వర్తనంబు? వత్సా! చెపుమా!

నీయొనరించెడి పాపం
బేయది యేన్ నీవొకండవే కుడువవలెన్
నీయాలు బిడ్డలును గా
రోయీ! నానుడుపుహితము యోజింపు మదిన్.

ఏఁ గోరిన గురుదక్షిణ
యీఁగ లవేన్ నిష్కళంకహృదయముతో
యీ! గైకొందును భిక్షన్ [నోఁ
బాగుగ యోజించి తెలియఁబలుకుము వత్సా!

నావుడు నా విప్రుండును
"దేవా! నీకోరినట్లు త్రికరణశుద్ధిన్
గావింతు సర్వణం బిదె
రావే! కరుణించి యతివరా! నిశ్శంకన్."

అని వేఁడినఁ గనికరమునఁ
జని, వాఁ డొనరించు పూజ సంప్రీతిం గై

కాని, "య వ్రతము గుఱుదప్పిన
గను మా కర్పింపుమా! సుఖంబును గనుమా!
వినుమా! వెండియు నీమది
ననుమానము మాని మాకు నర్పించినచో
నినుఁ గలనైనం గొలఁపం
జనదుసుమా! నీకు నెట్టి సమయమునం దేన్."

అనవుడు బాపఁడు గురుభ
క్తిని నవ్రతము ధారవోసెఁ ద్రికరణశుద్ధిం
గొను మంచుఁ; బ్రీతిఁ గొంచు ము
దిని మెచ్చి యతీంద్రుఁ డతని దీవించి చనెన్.

అంతటినుండియు నవ్రతము
పొంతన్ మాత్రంబు పోక పూర్వమువలె ని
శ్చింతం దిరుగుచు విప్రుం
డెంతయుఁ జౌర్యాదివిధుల నేమఱకుండెన్.

అంతట నొకరేయిఁ బురం
బంతయు నిదురింప, సమయమంచు నతం డే
కాంతంబునఁ జౌర్యంబున
కంతట నింతటను దిరుగు నదనున నొకచోన్.

తన పురమండలి వార్తలఁ
గనుఁగొనఁ బ్రచ్ఛన్నవేష కలితుండై రే
యినిఁ ద్రిమ్మరు నా నగరం
బును నేలెడు ఱేఁడు వానిఁ బొడగాంచియు
నెన్. "ఎచ్చోటివాఁడ వన్నా!
యిచ్చో నిర్వేళఁ దిరుగ నేమి కతంబో
యచ్చుపడం దెల్పవె" యని
యచ్చిక బుచ్చిక ననంగ నతని కతఁ డనెన్.

"ఈ నగరిదరిం గల యూ
రానన్ వసియింతుఁ జాలకాలంబుగ నేఁ
డీ నిశిఁ జౌర్యంబునకై [యముగా."
పూని యిటుల్ దిరుగుచుంటిఁ బొంచినవు
నా విని దిగ్భ్రమ మొందుచు
భూవిభుఁ "డేమేమి యొందుఁ బొడగానము గా

ఏవంవిధచోరుని బళి
రా! వీని చరిత్ర మెల్ల రాఁ దీయవలెన్."
అని యెంచి "మేలు మేలో
యనఘా! రేఁ దిరుగుటయును నద్దానికి; కా
వున నిర్వ్యరమును గలిసియె
చనుదము చౌర్యమున కింక జాలంబేలా?"

అంచుం దన భవనమునకుఁ
గొంచుం జని కన్నపెట్టి కోరిక దీఱం
గాంచిరి మించుల పసిడి స [యొకట.
మంచితప్రభలీను మూఁడుమణుల లొక్క-
కొంచి చెఱి యొకటిగాఁ జే
కొంచున్ మూఁడవది పంపు కుదురమి నటనే
యుంచి పరస్పరమును వీ
డ్కొంచుం దమపొందుపట్లకుం జని రెలమిన్


అంత నిశాంతంబున నం
తంతఁ బ్రాఁకంగ వార్తయరసి తలారుల్
అంతటిలో దొంగన్ నృపు
చెంతకుఁ దీసికొని రాఁగఁ జిఱచిఱలోడన్.


ఏరా! చోరా! ఏరా!
మా రాజగృహంబు సొచ్చి మనితివి గదరా!
ఔరా! చోద్యం బయ్యెడి
నీరీతిన్ వించు మంచు నృపతి పలికినన్.

దేవా! వినుఁ డని తొలిరేఁ
గావించిన సఖ్యమాది గతవృత్తాంతం
బావంతేనియు విడువక
యావద్వృత్తంబు వినిచె నందఱు వినఁగన్.

అంతట నాభూవిభుఁ డో
మంత్రీ! నీవేఁగి యిపుడ మన భవనమునం
దంతటఁ గని రమ్ము పరీ
క్షింత మిదే వీనిమాట యెంత నిజంబో."

అనినన్ మంత్రియు నటకుం
జని యొకమణిఁ గని దురాశ జనియింపఁగ దా





1935 సం. నోబెల్ ప్రైజు బడసిన రసాయన శాస్త్రవేత్తలు
జోలియట్ క్యూరీ దంపతులు.



మదరాసు ఫ్లైయింగ్ క్లబ్ లో విమానము నడపు
టకు నేర్పు టిండల్ బిస్కో అను నాయకుడు.



వి. ఆసాకా సతి. విమానమును నడపుట కభ్యసించిన మొదటిబెంగాలీయువతి.




జె. మెథాయి, మద్రాసునుండి తిరువనంతపురము
నకు 2 గం. గంటలలో పోయివచ్చిన మద్రాసు వైమానికుడు




రాజప్రతినిధి విమానములపోటీలో పాలుగొన్నవారు తొమ్మండుగురు వైమానికులు.



రాజప్రతినిధి విమానముల పోటీలో గెలిచి
మొదటి బహుమానము ౨౦౦౦ రూపాయలు
పడసిన శ్రీ మిశ్రీచందు.



రాజప్రతినిధి విమానములపోటీలో మిశ్రీచందు అతని విమానము.



శ్రీ కమలానెహ్రూ పండిత జవాహర్ లాల్ గారి సహధర్మచారిణి

కీర్తిశేషులు



దుగ్గపూరి లక్ష్మయ్యచౌదరి



బలుసు సీతారామస్వామి అవధాని



అంగర వేంకటాచార్యులు



సత్తి విద్యావతిదేవి

నిని సంగ్రహించి "నిజ మా
డును దొంగయటంచు నెవ్వఁడును నమ్మఁడుగా!

అని నిర్భీతిగ భూకాం
తునితో "నోసామి! యేమి నుడువను వీఁ డా
డిన దంతయు దబ్బఱ నుఁడి
మణిలే దేమియును లేదు మన భవనమునన్.

ఏలి వచనంబు లాడుచు
నేలిక నమ్మింపఁ జూచు నీ నీచుఁడు బల్
వాలకము గలఁడు వీనిన్
జాలిం జూడంగ మేల? జాల మిఁ కేలా"

తగు విధి శిక్షింపఁగనే
తగుఁగాని క్షమించి వీనిఁ దగదు విడువఁగన్
మిగులన్ మోసంబగు" నని
మిగిలి వచింపంగ ఱేఁడు మిగులఁ గుపితుఁడై.

"అమ్మక చెల్లి! నినున్ నెఱ
న్నమ్మితి నిందనుక నెమ్మనమ్మున నీ దౌ
ష్ట్యే మ్మిల్లఁ దెలిసె గృహస
ర్వమ్ము విధమ్మెటి గదర! పరమద్రోహీ!

నీ చేసిన మోసంబును
నీచా! కప్పికొనఁ బయిని నీతులఁ దెల్పం
జూచెదవే వాచాటా!
ఛీ! చాలింపు మిఁక నివ్వి చెల్లవు సుమ్మా!

చోరుం డని దూతెదవే
చోరుం డీవా? యితండ? చొప్పడితివి నేఁ
డూరక వదరకు మింకన్
దూరంబుగఁ దొలఁగు మింతతో" నని, ద్విజుతోన్.

"మెచ్చితి నీ సత్యమునకు,
నిచ్చితి నిదె మంత్రిపదవి, నేలుము రాజ్యం
బిచ్చార్య మేల నీ కో
నచ్చరితా!" యంచుఁ జేరి సమ్మానించెన్.

నాఁటం గోలెం బావం
జాటవికత్వంబు మాని యా మంత్రిత్వం
బేటముగా వాటముగా
నూటిగ సాగించుచు మనసున నిటు లెంచెన్

"గురుదక్షిణఫల మిది గా
కరయఁగ నా యట్టివానికా దేకుఱుటల్
పరమైశ్వర్యం బివ్విధిఁ?
దరమా దెలియంగ గురుని దాక్షిణ్యమహో!

ఒక యనృతమె యర్పింపఁగ
సకలైశ్వర్యంబుఁ బడయఁ జాలితి సారా!
సకలం బర్పింపఁగ నిం
కకలంకపదంబుఁ బొందు టాశ్చర్యం బే!

నరవరుఁడు కరుణఁ జూచిన
సరవిన్ బడయంగ వచ్చు సామ్రాజ్యంబున్
గురువరుఁడే కరుణించిన
నరిసరి చేకుఱదె మోక్ష సామ్రాజ్యంబే!

ఎక్కడ నున్నాఁడో కద
యక్కరుణాళుండు పూజ్యుఁ డయ్యతివర్యుం
డెక్కరణిం గనియెద" నని
మక్కువ నయ్యతిని గుఱిచి మఱుఁగుచునుండన్.

తలఁచినయట్టులె, తలఁపున
నిలిచిన యట్టులె, ప్రియంబు నిండారఁగ మున్
మెలసిన శిష్యుం గనియెడి
తలఁపున విచ్చేసె యతి యతం డబ్బఱపడన్.

విచ్చేసిన యతివరుఁ గని
చెచ్చెర సాష్టాంగ మెఱఁగి చిత్తము పొంగన్
హెచ్చుగ హర్షాశ్రు లురల
నచ్చపు భక్తి నిటు లతఁడు యతిని నుతించెన్.

మదమునఁ గన్నుం గానక
మది హింసకు రోయ కపు డమార్గమునఁ జరిం
చెదవే యని నన్ బ్రోచితి
సదమల కరుణాంతరంగ! సద్గురులింగా!

అదలించితి తలక్రొవ్వున్
వదలించితి హితము గఱపి వరకృప నెంతే
విదళించితి నాయఘముల
సదమల కరుణాంతరంగ! సద్గురులింగా

అదిరా! యతి గంభీరము
గదరా! నీ మది యనృతముఁ గైకొనియుణ్ణె:
పద మిచ్చితి నేఁ డీక్రియ
సదమల కరుణాంతరంగ! సద్గురులింగా!

అది యిది యన నేటికి న
న్నిదె నీ కర్పించికొంటి నెటు లేలెదొ నీ
మది నా నేరము లెంచక
సదమల కరుణాంతరంగ! సద్గురులింగా!

మూర్త్రిత్రయాత్మకం బని
కీర్తింతురు దేని బుధులు కృతకృత్యతకై
యా ర్తిత్రయహార మగు న
మ్మూర్తిన్ ధ్యానింతు బ్రహ్మమున్ నిరుభక్తిన్.

అంచు వినుతించు శిష్యుం
గాంచి మనం బలరఁ దారకంబును నుపదే
శించి యనిశంబు దీని జ
పించి తరించు మని యతియు వేఁ జేయంగన్.

సద్గురుని మంత్ర మనిశము
హృద్గతి జపియించి పడసి యెల్ల సుఖంబుల్
స్వోద్గతి కృతార్థతం గన.
సద్గతిఁ జూఱకొనెఁ దుదిని సద్గురుకరుణన్.

ఈకథ విన్నన్ వినిచినఁ
బ్రాకట సద్భక్తి గుదురుఁ బ్రమదం బమరున్
శ్రీకరము క్తియు భుక్తియు
జేకుఱు నవలీలగాఁగ శ్రీగురుకరుణన్.

రెడ్డిరాజుల రాజ్యకాలచాటుసీసము

మల్లంపల్లి సోమశేఖర శర్మ

కొండవీటిని బరిపాలించిన రెడ్డిరాజులు ఎవ్వరెవ్వ రెంతెంతకా లము పరిపాలించినదియు దెలుపు నీక్రిందిచాటు సీసము ఆంధ్రదేశమున బహుకాలమునుండి ప్రచారమునందున్నది.

ప్రోలయ వేమన్న పాలుపార పం(డెండు
    వత్సరంబులు కాచె వసుధయెల్ల
నక్క ముప్పది యనపోతవేమన్న,
    వన్నెవాసికి నెక్క వసుధ నేలె
గ్న్మ్కః డనవేమధరణీశ్వ(రుండు
    పదియాఱేండ్లు భూమి పదిలపఱిచె
ప్రజల కుబ్బసముగఁ బదునాలుగేడులు
    కొమరగిరి యేలెను ఘనముగాఁగ
ఏలెఁ గోమటి వేమన యిరువదేండ్లు[1]
    రాచవేమన్న నాల్గు వర్షముల నేలె
మించికట్టెను గృహరాజుమేడ కొండ
    వీట నూఱేండ్లు రెడ్లు భూవిభులు యశులు

ఎత్తుగీతియందలి కడపటి చరణమున 'నూఱేండ్లు రెడ్లు భూవిభులు యశులు' అనునది అనన్వయము. 'భూవిభులు యశులు రెడ్లు మించి కొండవీట నూఱేండ్లు గృహరాజుమేడ కట్టె' రనజాలము కదా!

ఘనకుగల మఱియొక పాఠాంతరమున మొదటి నాలుగు పాదములవలె నెయు, నిదియు సమానమే కాని యందు మఱియొక సీసపాదము గలదు. ఎత్తుగీతితోఁగూడ అందలి సీసపాదము నిదిగచ పొందుపఱచుచున్నాను

ఏలెఁ గోమటి వేమ(యు) ఇరువదియేండ్లు
    రాచవేమన నాల్గు రమణ నేలె
సప్తసంతానములుచేసి జగతియందు
    మంచు కెక్కిన ధారుణీమండలమున
మించి కారెడ్లు గృహరాజుమేడ కట్టి
    యెలమి నిబ్బంగి నూఱేండు లేలినారు[2]

ఈరీతిని సీసపద్యములవలన దెలియవచ్చు ఆయారాజుల పరిపాలన కాలపరిమితికిని, వారి శాసనములవలన దెలియవచ్చు కాలపరిమితికిని పొందిక కుదరక చాల వ్యత్యాసము కనబడుటచేత ఇంతవఱకు రెడ్డిరాజుల చరిత్రమును గుఱించి వ్రాయుట కలిగినవా రందఱు ఈ చాటువు విశ్వాసార్హమయినది కాదని త్రోసిపుచ్చి దానిని నిరాకరించినారు. కాని యది యంతటి నిరాకరణమునకు పాత్రమయినది కాదనియు, అంత అక్షరమని తోఁచినచో ఒకటిరెండు చిన్న సవరణలను చేసినంతమాత్రమున రెడ్డిరాజుల రాజ్యకాలనిర్ణయమున కిదియే యత్యంతసహకారి కాగలదని నా విశ్వాసము. ఆయారాజుల రాజ్యకాలపరిమితిని తెలుపుచుండుటచేత నీసీసములవలనే ఇంతవఱకు కొకతీరు, తెన్నులేని యీరెడ్డిరాజ రాజ్యకాలసమస్యయం దొక సందర్భశుద్ధి కుదిరి యది చక్కగ పరిష్కారమగుట కవకాశముకలదు. ఈచాటువును విడిచినచో సీనమస్యను తృప్తికరముగ పరిష్కరించుటకే కుదురదు.

ఈవిషయమునుగుఱించి విచారించుటకు పూర్వము రెడ్డిరాజుల చరిత్రమును గుఱించి ఇంతకుపూర్వము వ్రాసినవారు ఆయారాజుల రాజ్యకాలము నెట్లు నిర్ణయించిరో తెలిసికొనవలసియున్నది. ఈదిగువ నిచ్చిన పట్టికవలన ఈవిషయము తెలియగలదు.

[illegible]	కొండవీటి దండకవిలిప్రకారము	రామయ్య పంతులుగారి నిర్ణయము	లక్ష్మణరావు పంతులుగారి నిర్ణయము	వీరభద్రరావు పంతులుగారి నిర్ణయము	వీరేశలింగం పంతులుగారి నిర్ణయము	ప్రభాకర శాస్త్రిగారి నిర్ణయము
౧. ప్రోలయవేమన	౧౩౨౦-౧౩౩౧	౧౩౨౦-౧౩౪౯	౧౩౨౦-౧౩౪౯	౧౩౨౪-౧౩౫౦	౧౩౨౦-౧౩౪౯	-
౨. అనపోతారెడ్డి	౧౩౩౧-౧౩౬౧	౧౩౫౦-౧౩౬౧	౧౩౫౦-౧౩౬౧	౧౩౫౦-౧౩౬౨	౧౩౫౦-౧౩౬౮	-౧౩౬౬
౩. అనవేమారెడ్డి	౧౩౬౨-౧౩౮౩	౧౩౬౩-౧౩౮౮	౧౩౬౨-౧౩౭౦	౧౩౬౨-౧౩౭౦	౧౩౬౨-౧౩౭౦	౧౩౬౬-౧౩౭౧
౪. కొమరగిరిరెడ్డి	౧౩౮౪-౧౩౯౬	౧౩౭౬-౧౩౯౭	౧౩౭౦-౧౩౯౭	౧౩౭౩-౧౪౦౦	౧౩౭౦-౧౪౦౦	౧౩౭౧-౧౪౦౩
౫. కోమటివేమన	౧౩౭౭-౧౪౧౫	౧౩౯౯-౧౪౧౫		౧౪౦౦-౧౪౨౦	౧౪౦౦-౧౪౨౦	౧౪౦౩-౧౪౨౦
౬. రాచవేమన	౧౪౧౫-౧౪౧౯	౧౪౧౬-౧౪౧౯		౧౪౨౦-౧౪౨౪	౧౪౨౦-౧౪౨౪	-

1. 'ఏలెఁ గోమటివేమన యిరువదేడు' అని 'చాటుపద్యమణి మం॥ జరి.'
2. ఇట్లని కొంతికాలము క్రితము శ్రీయుత వేమూరి విశ్వనాథశర్మగారు నా కొసఁగిన చాటుపద్యముల తాటాకుపుస్తకమునఁ గలదు.

రెడ్డిరాజుల రాజ్యకాల మింకను చక్కగ పరిష్కృతము కాలే దను విషయమును దెల్పుటకుమాత్రమే పైపట్టిక రొసగబడినది. అందలి ఆయారాజుల రాజ్యకాల నిర్ణయము ఇంతవఱకు దొరికిన ఆయారాజుల ప్రథమ, అంతిమ శాసనముల కాలమున కనురూపముగ పొందిపొసగియుండలేదు. ఇంతవఱకు లభ్యమయిన రెడ్డిరాజశాసనములలో ఆయారాజుల మొదటి, కడపటి శాసనముల కాలమును, పూర్వోక్త సీసమువలన దెలియవచ్చు ఆయారాజుల రాజ్యకాలపరిమితియు నీదిగువ పేర్కొనుచున్నాము:

౧. ప్రోలయవేమన (౨౫) క్రీ. శ. ౧౩౩౦...౧౩౫౫...౧౨ సం||లు
౨. అనపోతారెడ్డి[3] (౧౧) " ౧౩౫౩...౧౩౬౪...౩౦ "
౩. అనవేమారెడ్డి[4] (౧౧) " ౧౩౭౧...౧౩౮౨...౧౫ "
౪. కొమరగిరి రెడ్డి (౧౬) " ౧౩౮౬...౧౪౦౨...౧౪ "
౫. కోమటి వేమన (౧౭) " ౧౪౦౨...౧౪౧౯...౨౦ లేక ౨౫ "
౬. రాచవేమన ... ... ౪ "

దీనినిబట్టిచూడగా ప్రోలయవేమన సీసపద్యమున జెప్పినట్లు పండ్రెండు సంవత్సరములుకాక ఇరువదియైదు సంవత్సరములును, అనపోతారెడ్డి ముప్పదిసంవత్సరములుకాక పదునొకండేండ్లును, అనవేమారెడ్డియు, కోమటి వేమారెడ్డియు సీసమున జెప్పినకాలమునకంటె తక్కువ కాలమును, కొమరగిరిరెడ్డి అంతకెక్కువకాలమును పరిపాలించినట్లు స్పష్టమగుచున్నది. ఇట్లని శాసనములవలన దెలియవచ్చు నీరాజ్యకాల పరిమితియే నిశ్చలమయినదని, ఆయారాజు లంతకన్న ఒకసంవత్సర మెక్కువకాని, ఒకసంవత్సరము తక్కువకాని రాజ్యమేలియుండలేదని యర్థము చేసికొనరాదు.

ఇక సీసపద్యమునకు వత్తము. ఈపద్యము రెండవపాదమునగల ‘అనపోతవేమన్న’ యనునది ఒకరిపేరా లేక ‘అనపోతు, వేమన్న’ అని యిద్దరిపేరాయని సందేహముకలుగుట కవకాశముకలదు. అనపోతారెడ్డి తనశాసనములయం దెచ్చటను దనపేరు ‘అనపోత వేమన్న’ అని చెప్పుకొనియుండలేదు. అదియునుగాక ‘వేము’, ‘అనపోతు’, ‘అనవేము’ రూపములు శాసన వాఙ్మయమునందు గానవచ్చుటచేత నట్టిసంశయము కలుగుటయు న్యాయ్యమే. ఈకారణమువలన ‘అనపోతవేమన్న’ అనునది ‘అనపోతు, వేమన్న’ అని యిరువురి నామములుగ గ్రహించుట కవకాశమున్నను చరిత్రకారు లింతవఱకు తలంచుచున్నట్లు దానిని అనపోతారెడ్డి నామముగనే యెంచవలసియుండును. ఏలయన, దాక్షారామమున అనవేమారెడ్డిచేసిన ధర్మకార్యముల నభివర్ణించుచు చెప్పిన తనశాసనకావ్యమున ప్రకాశభారతీయోగి యతనిని ‘అన్నపోతువేమనానుజం’ దని పేర్కొనియున్నాడు. అందువలన ‘అనపోతు వేమన్న’ యను అనపోతారెడ్డి ముప్పదేండ్లు పాలించినట్లే మనము జమకట్టుకొనవలసియుండును. శాసనములనుబట్టి చూచినయెడల ఈపరిపాలనకాలపరిమితి విపరీతముగ దోచకలదు. కాని దీనిని సౌమ్యముగ సమన్వయించుట కవకాశము లేకపోలేదు.

---

3. బ్రహ్మశ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారిద్వారా తెలియవచ్చిన అనపోతారెడ్డి కొల్లూరు తామ్రశాసనకాలము క్రీ. శ. ౧౩౬౪. ఈ శాసన మింతవఱకు దొరకలేదు.

4. ౧౯౨౬ - వ సంవత్సరమున సంపాదితములయిన శాసనములలో ౩౭౨ - వ సంఖ్యగల శాసనము అనవేమారెడ్డిదిగ గావర్నమెంటు శాసనశాఖవారి నివేదికయందు కలదు. ఆశాసనముకాలము క్రీ. శ. ౧౩౬౪, జూలై, ౩౧ - వ తేది బుధవారమని తెలుపబడినది (Vide, Ep. Rep. for 1926, Appendix. E. p. 84). ఆశాసనమున శకవర్షము కాని ‘ప్రభవాది’ సంవత్సరము కాని లేదు. ‘అధికభాద్రపదశుద్ధ 3 బుధవార’ మని కలదు. ఆశాసన ప్రతిబింబమును బరిశీలింప నిచ్చినందులకు శాసనశాఖాధికారుల కిందు మూలమున కృతజ్ఞతాభివందనములను దెలుపుకొనుచున్నాము. దానిని పరిశీలింపగా “.........ను సంవత్సర అధికభాద్రపదశుద్ధ 3 బు|| [వా*]ంటి” అనియు, “వేమారెడ్డింగారు పృథివీరాజ్యము” చేయుచుండిరనియు కలదు. అంతియకాని అనవేమారెడ్డిగారిపే రందు కనబడలేదు. “వేమారెడ్డి” నామమునకు పూర్వము రెండక్షరములు కలవు. అవి స్పష్టముగ దెలియరాకపోయినను వాటిని ‘అన’ గ చదువనగుదరదు. ఆ రెండక్షరములను అంతకుపూర్వపు పదములతో సమన్వయింపవలసి యుండునని నాయూహ. శాసనమున “......ను సంవత్సర” అని యుండుటచేత నది చిత్రభానుసంవత్సరమయిన గావలెను లేదా స్వభానుసంవత్సరమయిన గావలెను. ఈ రెంటిలోనేదయినను అది ప్రోలయవేముని కాలమునగాని, కోమటివేముని కాలమునగాని రావలసి యుండును. ప్రోలయవేముని కాలమున వచ్చిన రెండల చిత్రభాను క్రీ. శ. ౧౩౪౨ ను, స్వభాను ౧౩౪౩ ను అగును. కాని ౧౩౪౨ లో కాని, ౧౩౪౩ లో కాని భాద్రపదము అధికమాసము లేదు. ౧౩౪౫ లో పార్థివ సంవత్సరమునగలదు. అందువలన ఆశాసనము ప్రోలయవేముని దనుటకు వీలులేదు. క్రీ. శ. ౧౪౦౨, ౧౪౦౩ చిత్రభాను, స్వభాను సంవత్సరములకు సరిపోవును. క్రీ. శ. ౧౪౦౨ చిత్రభానుసంవత్సరమున భాద్రపదము అధికమాసము కలదు. ఆయేడు అధికభాద్రపద శుద్ధ 3 బుధవారమే యగుచున్నది. కావున శాసనమున చెప్పిన అధికభాద్రపదము “[చిత్రభా*]ను సంవత్సరము” నకు సరియయిన క్రీ. శ. ౧౪౦౨ నాటిదని నిశ్చయింపవచ్చును. నాటి శాసనమున వేమారెడ్డింగారు రాజ్యమేలుచుండిరట్లున్నచో నాభూపాలుడు పెదకోమటి వేమారెడ్డియే యైయుండవలెను. ఈకారణమువలనే కోమటి వేమున మొదటిశాసనము ౧౪౦౨ నాటిదిగ పైన జూపబడినది.

కొండవీటి రెడ్డిరాజ్య సంస్థాపకుడయిన ప్రోలయ వేమారెడ్డి కంకితముగ నొసంగిన తన హరివంశమున ఎఱ్ఱాప్రెగడ

వేమక్ష్మానిభునాజ్ఞ పుత్రుడు దయావిభ్రాజి యవ్యాజతే
జోమార్తాండుడు కీర్తనీయగుణ స్తోమంబులం దమియుక్
రామక్ష్మాధ్రీశ్రీ లొప్పుగాక సరిదైరాజిల్లె రాజార్చితుం
డాముష్యాయణు డెంచు డోతయనమూపాగ్రేసరుం డిమ్ముహిన్.

అని అనపోతారెడ్డి వర్ణించియుండుటచేత నతడు తనతండ్రికి బాసటగ నుండి రాజకార్యములను నిర్వర్తించుచుండినట్లు స్పష్టమగుచున్నది. ఈరీతి బాహుబలము దళవర్గము తోడ్పాటుతో తండ్రి కొడుకు లిరువురును గలసి భావిరెడ్డిసామ్రాజ్యమునకు పునాదులు వైచి రాజ్యమును విస్తరింపజేసిరి. తండ్రి ప్రోలయవేమారెడ్డి జీవించి యుండగనే అనపోతారెడ్డి యౌవరాజ్యమున కభిషిక్తుడై యువరాజపదమున నుండినట్లు హరివంశమునందలి

వితత యువరాజ విధినో
ప్నత పోతయ సైన్యనాథ నవమార్గనమా
హిత సంతతసేనాలిల
సితపుత్రశ్రీ సమృద్ధ శివగుణసిద్ధా.

యనుపద్యమువలన స్థిరపడుచున్నది. తండ్రియగు ప్రోలయవేమారెడ్డి రాజ్యము చేయుచుండిన కాలమున అనపోతారెడ్డి యౌవరాజ్యాభిషిక్తుడయిన నాటనుండియే అతని రాజ్యకాలపరిగణనము ప్రారంభమయ్యెనని యూహించి, అతని పూర్ణరాజ్యకాలపరిమితి ముప్పదిసంవత్సరములు అప్పటినుండి లెక్కించవలెనని సమన్వయించుకొన్నచో నిందు అసంబద్ధముకాని వైపరీత్యము కాని కానరాదు. ఈరీతి రాజ్యకాలపరిగణనము చోళవంశ చారిత్రమున గాంచగలము. ప్రోలయవేమునకు రాజ్య మేలుచుండినట్లు స్పష్టముగ దెలియుకాలముననే అనపోతారెడ్డి శాసనములును గానవచ్చుట పైనుడివినదాని కుపబలకము.

రెడ్లు నూరేండ్లు పరిపాలించిరనువిషయము స్థానికచరిత్రప్రసిద్ధము. అదియునుగాక చాటుసీసమున కొన్ని పాఠాంతరము లున్నవి వానియన్నిట రెడ్లు నూరేండ్లే పరిపాలించినట్లు కలదు. అందువలన కొండవీడు రాజధానిగాగల రెడ్డిమన్నెలు నూరేండ్లు రాజ్యముచేసిరనుటకెట్టి సందియమును లేదు.

కోమటివేమానంతరకాలమున రాచవేమునశాసనము లింతవఱకేవియు లభింపకపోయినను స్థానికవృత్తాంతములయందును, చాటుసీసమునందును అతడు నాలుగేండ్లేలిన ట్లుండుటచేత ఆవిషయము విశ్వాసపాత్రమయినదిగనే గ్రహించి అతడు నాలుగేండ్లు స్వతంత్రపరిపాలనము జరపినట్లే యెంచవలసియుండును. చాటుసీసపాఠాంతరములలో ఒక్క కోమటి వేమునిరాజ్య కాలవిషయమున మాత్రము వ్యత్యాసము కనబడుచున్నది కాని ఇతరులవిషయమున కాదు. కోమటివేమన పాలించినది ఇరువదిరెండేండ్లని కొన్నిట, ఇరువదియేడేండ్లని మఱి కొన్నిట, ఇరువదిరెండేండ్లని వేఱొకకొన్నిట కలదు. ఇతరులకు జెప్పిన రాజ్యకాలపరిమితిని యథార్థమయినదిగనే గ్రహించినచో, రెడ్డి రాజ్యకాలపరిమితి సరిగ నూరేండ్లగుటకు కోమటివేమన ఇరువదియేండ్లు పరిపాలనము సలిపినట్లు నిశ్చయింపవలసి యుండును. అతని రాజ్యకాలము నంతె హెచ్చుగగాని తక్కువగగాని గ్రహించినచో నూరేండ్లకాలపరిమితి హెచ్చుగనో తక్కువగనో యగును. రాజ్యకాల పరిమితి నిట్లు సరిదిద్దుకొని ఇక నెవ్వరెవ్వ రెప్పటినుండి యెప్పటివఱకు పరిపాలించిరో నిర్ణయింప ప్రయత్నింతము.

క్రీ. శ. ౧౩౨౨ లో మహమ్మదీయదండయాత్రలవలన కాకతీయ సామ్రాజ్యము భగ్నమయినపిదపగాని రెడ్డిరాజ్యము ప్రతిష్ఠితము కాలేదన్నది ఎల్లరకును దెలిసిన చరిత్రాంశము. రెడ్డిరాజుల రాజధాని యగు కొండవీటి విజయనగరాధీశుడయిన ఇమ్మడి దేవరాయమహారాయుల శాసనము క్రీ. శ. ౧౪౨౭ నాటిదొకటి కానవచ్చుచుండుటచేత నాటికి కొండవీటిరెడ్ల రాచఱిక మంతరించి కొండవీడు విజయనగర ప్రభువుల పరిపాలనముక్రిందికి వచ్చినట్లు స్పష్టమగుచున్నది. ఈపైవిషయముల ననుసరించి చూచినచో రెడ్డిరాజులు క్రీ. శ. ౧౩౨౨ – ౧౪౨౭ సంవత్సరముల నడుమ రాజ్యమేలియుండవలెనని తేలుచున్నది. అయినను రెడ్డిరాజ్య ఆరంభకాలసంవత్సరముకాని, అంత్యకాలసంవత్సరముకాని స్పష్టముగ దెలియవచ్చుటలేదు.

క్రీ. శ. ౧౩౩౦ కి పూర్వము వేమభూపాలుని శాసనములు కానరావు. స్థానిక చరిత్రముల ననుసరించి క్రీ. శ. ౧౩౩౦ నాటి తామ్రశాసనమొకటి ప్రోలయవేమునిది కలదని తెలియవచ్చుచున్నది. ప్రోలయవేమారెడ్డి 'దూపాకుల బ్రహ్మభట్ల సోమయాజులుగారికి వర్వేరు (శివలివేరు) గ్రామము సప్తభోగ తేజస్స్వామ్య సహితముగా' దానము చేసినట్లు స్థానిక చరిత్రములు తెలుపుచు, ఆశాసనమునుండి యీ క్రిందిశ్లోకము నుద్ధరించుచున్నవి.

శాకాబ్దే యుగ బాణ భాస్కరయుతే అంగీరసశ్రీసమే
వైశాఖే ఉడుపే ద్విశే కుజదినే శ్రీవేమభూపాలకః,
బ్రహ్మభట్ల మహీసురాయ నగరీం వర్వేటి గ్రామాభిధాం
ప్రాదా దుజ్జ్వలదష్టభోగసహితా మాచంద్రతారార్కకమ్."

ఈశాసన మింతవఱకు దొరకలేదు. దొరకనంతమాత్రమున దీని నభూతకల్పనయని కొట్టివేయుట యనుచితమని నాయూహ. స్థానిక చరిత్రములయం దుదాహృతములయిన శాసనములు – అవి తామ్రశాసనములయిననేమి, శిలాశాసనములయిననేమి – చాలవఱకు కనిపించినవి. ఒకవేళ కొన్ని శాసనము లిప్పుడు కానరాక నష్టమయినను వానిని అవిశ్వసనీయములుగ పరిగణించుట అన్యాయము. ప్రోలయ వేమునిది క్రీ. శ. ౧౩౩౫ నాటి శాసనమొకటి గుంటూరు జిల్లా, నర్సారావుపేట తాలూకా, పెదరికట్ల గ్రామమున గలదు. ఇది గొన

ర్మెంటు శాసనశాఖవారి నివేదికలోనికి వచ్చినది. దీని ననుసరించి క్రీ. శ. ౧౩౩౨ నాటికి ప్రోలయవేమన పరిపాలన మొనరించుచున్నట్లు స్పష్టమే; అనగా నతడంతకు పూర్వమే రాజ్యమునకు వచ్చియుండవలెను. అట్లగుచో క్రీ. శ. ౧౩౩౦ నాటి యీసర్వేరు శాసనము నవిశ్వసింప హేతువు కానరాదు. కావున ప్రోలయవేముడు క్రీ. శ. ౧౩౩౦ కి పూర్వమే రాజ్యమునకువచ్చి ౧౩౩౦ నాటినుండియే అగ్రహారదానాదికములు చేయుచుండెనని విశదమగుచున్నది. అందువలన అతని రాజ్యారంభకాల సంవత్సరము నధమము క్రీ. శ. ౧౩౨౯ గనైన పరిగణించుట సమంజసము కాకపోదు.

ఇదివఱలో చేసిన నిర్ణయము ననుసరించి అనవోతారెడ్డి తన తండ్రి పండ్రెండేండ్లు రాజ్యమేలినపిదప యౌవరాజ్యమునకు పట్టాభిషిక్తుడయినందున అతని రాజ్యారంభకాలము క్రీ. శ. ౧౩౪౧ అగుచున్నది. ప్రోలయవేముడు పండ్రెండేండ్లు రాజ్యమేలిన పిదప ఉబ్బసముచేత విపరీతముగ పీడింపబడుచు వచ్చినందున రాజ్యభారమును కుమారునిపై-మోపి తాను విశ్రాంతిని గైకొనినట్లు ఐతిహ్యము కలదు[౫]. కావున అనపోతారెడ్డి రాజ్యారంభకాలమును క్రీ. శ. ౧౩౪౧ గనే గ్రహించుట యుక్తము. ముప్పదేండ్ల యనంతరమున, అనగా ౧౩౭౧ లో అనపోతారెడ్డి పరిపాలనము ముగిసి అనవేముని రాజ్యమారంభమగుచున్నది. ఇంతవఱకు దొరకిన అనవేముని శాసనములలో అతని మొట్టమొదటి శాసనకాలము సరిగా ౧౩౭౧ అగుట విచిత్రముకదా! ఇంతవఱకు దొరకిన అనపోతారెడ్డి కడపటి శాసనకాలము క్రీ. శ. ౧౩౬౪. ౧౩౬౪ - ౧౩౭౧ సంవత్సరములకు నడిమికాలపు శాసనములతనివి ఇంకను ముందుముందు దొరకిన దొరకవచ్చును[౬]; లేదా యీకాలమునందలి శాసనాభావమునకు 'రాజవిద్వరము' లెవ్వియైన గారణము కావచ్చును.

పై పనకము ననుసరించి కొండవీటి రెడ్డిరాజుల రాజ్యకాలము నీక్రింది విధముగ నిర్ణయముచేయవచ్చును.

౧. ప్రోలయ వేమారెడ్డి	...	క్రీ. శ.	౧౩౨౯ - ౧౩౪౧ (౧౨ సం॥లు)
౨. అనపోతారెడ్డి		,,	౧౩౪౧ - ౧౩౭౧ (౩౦ ,,)
౩. అనవేమారెడ్డి	...	,,	౧౩౭౧ - ౧౩౮౬ (౧౫ ,,)
౪. కొమరగిరిరెడ్డి	...	,,	౧౩౮౬ - ౧౪౦౦ (౧౪ ,,)
౫. కోమటి వేమారెడ్డి	...	,,	౧౪౦౦ - ౧౪౨౫ (౨౫ ,,)
౬. రాచవేమన	...	,,	౧౪౨౫ - ౧౪౨౯ (౪ ,,)
			౧౦౦ ,,

అనపోతారెడ్డి యనంతరము అనవేము డేల ఎట్లు రాజ్యమునకు వచ్చెనన్నది ఇంకను రెడ్ల చారిత్రమున పరిష్కారము కావలసిన సమస్యలలో నొకటి. అనవేమారెడ్డి అనంతరము కొమరగిరిరెడ్డికి తనకొండవీటి పై తృకరాజ్య మంత సుకరముగ వశము కాలేదు. ధర్మరాజునకు కృష్ణు డేవిధమున రాజ్యమును సంపాదించియిచ్చి యతనిని సింహాసనమున గూర్చుండబెట్టెనో అట్లే కాటయవేముడు కొమరగిరిరెడ్డి పాలిటి కృష్ణుడయి, యతనికి రాజ్యమును సంపాదించియిచ్చి యతనిని సింహాసనమున గూర్చుండబెట్టెను. క్రీ. శ. ౧౩౮౧ కి పూర్వము కొమరగిరిరెడ్డి శాసనములు కానరాకపోవుటకు ఈరాజకీయ సంక్షోభమే కారణమయియుండును. కొమరగిరిరెడ్డి పరిపాలనము సుస్థాపితమొనరించుటకు కాటయవేముడు చాలదండయాత్రలు సాగించి పెక్కుయుద్ధము లాచరించినట్లు కన్పట్టును. ౧౩౮౧-కి పూర్వము కొమరగిరి వని నిశ్చయముగ చెప్పదగిన శాసనము లేవియు గానరాక పోయినను అతడు క్రీ. శ. ౧౩౮౬ నుండియే రాజ్యమేలుచుండినట్లూహింప నవకాశముకలదు. ౧౩౮౬ నాటి యొక్క శాసనమున కాటయవేముడు తాను కొమరగిరిరెడ్డి ప్రధానినని చెప్పుకొనియుండుటచేత అప్పటికి కొమరగిరిరెడ్డి రాజ్యమేలుచుండినట్లే యూహింప వలసియుండును.

సీసమునందు చెప్పిన రాజ్యకాలపరిమితి ననుసరించి కొమరగిరిరెడ్డి పరిపాలనము క్రీ. శ. ౧౪౦౦ లో ముగియుచున్నది. కాని యాతడు అధమము ౧౪౦౨ వఱకయిన జీవించియున్నట్లు శాసనప్రమాణము కలదు. దీని ననుసరించి చూచినచో ఈతని రాజ్యకాలపరిమితిని మరి రెండేండ్లు హెచ్చించి కోమటివేముని రాజ్యకాలపరిమితినుండి రెండేండ్లు తీసివేయవలెను లేదా కొమరగిరిరాజ్యాంత్యకాలమున అతడు జీవించియుండగనే అతనిని జయించియో, తఱిమివైచియో కోమటివేముడు కొండవీటి సింహాసనము నాక్రమించుకొనెననియైన చెప్పవలెను.

కాటయ వేమారెడ్డి కొమరగిరిరెడ్డి కతృయసుకృతముగునట్లు చేసినదాన శాసనములు క్రీ. శ. ౧౪౧౦ వఱకు కాన్పించుచుండుటచేత కొందఱు కొమరగిరిరెడ్డి అంతవఱకు జీవించియుండినట్లు భావించుచున్నారు. కాని యిది పొరపాటు. కొమరగిరిరెడ్డి కతృయసుకృతముగ జేసిన దానములన్నియు అతని మరణానంతరమున జేయబడినవే యని విశ్వసించుచో ఇట్టివి క్రీ. శ. ౧౪౦౪ నుండి కానవచ్చుచుండుటచేత కొమరగిరి అంతకు పూర్వమే యెన్నడో మరణించియుండవలెనని తలంపవలసి యుండును.

---

౫. ఈవిషయమును నాకు దెలియజెప్పిన నా మిత్రులు శ్రీ డాక్టరు యన్. వేంకటరమణయ్యగారికి నేను కృతజ్ఞుడను.

౬. బ్రహ్మశ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు క్రీ. శ. ౧౩౬౬ అనపోతారెడ్డి కడపటి సంవత్సరముగ నిచ్చియున్నారు. అది అనపోతారెడ్డి శాసనము ననుసరించియే యిచ్చినట్లు వారు తెలుపుచున్నారు. ఆశాసన మిప్పుడు కానవచ్చుటలేదు. దానికొఱకు ప్రయత్నించుచున్నాము.

కోమటి వేమారెడ్డి మొదటి శాసనము క్రీ. శ. ౧౪౦౧ లో కానవచ్చుచున్నది[7]. కొమరగిరిరెడ్డి సీసమున చెప్పినట్లు కాక పదునాలుగేండ్లు రాజ్యముచేసెనని యంగీకరించుచో — ఇది చాటుసీసము వలన దెలియవచ్చుదానికి భిన్నము — అతని మరణానంతరమున నే కోమటి వేముడు కొండవీటి సింహాసనము నధిష్ఠించి ఇరువదియైదేండ్లు కాక ఇరువదిమూడేండ్లు రాజ్యముచేసెనని చెప్పవలెను. అట్లుకాక ఇతర రాజుల విషయమువలెనే యీ కొమరగిరి రాజ్యకాలపరిమితి విషయమునను సీసమునే పరమప్రమాణముగ గైకొనుచో కొమరగిరి వ్యాధిగ్రస్తుడయియుండిన అతని రాజ్యాంత్యకాలమున కోమటి వేమారెడ్డి కొండవీటి సింహాసనము నాక్రమించుకొనెనని సమన్వయింపవలసియుండును. ఈ సందర్భమున క్రీ. శ. ౧౪౦౦ లకు దరువాత కొమరగిరి శాసనములు కృష్ణకేకాగు గోదావరికి దక్షిణమున నింతవఱకు గాన రాకపోవుట గమనించవలసిన విషయము. ఎట్లయినను వ్యత్యాసము రెండేండ్లు. రెడ్ల రాచఱికము రాచవేముని అనంతరము క్రీ. శ. ౧౪౨౪ లో నంతరించుచున్నది[8]. పూర్వోక్తచాటుసీసము నిట్లు గ్రహింపవలసియుండును.

ప్రోలయవేమన్న పాలుపారెఁ బండ్రెండు
వత్సరంబులు కాచె వసుధయెల్ల
అటుపిన్క మున్నగి అనవోతువేమన్న
పన్నెవాపికి నెక్కె వసుధ నేలె
ధర్మాత్ముఁ డనవేమధరణీశశ్రుండు
పదియునేనిట భూమి పదిలపఱిచె
ప్రజల కుబ్బసముగ పదునాలుగేడులు (? పదియునాఱేడులు)
కొమరగి రేలెను సమయభాగ్య
ఏలెఁ గోమటివేము డిరువది యేనేండ్లు (?ఇరువది మూఁడేండ్లు)
రాచవేమన నాల్గు రమణనేలె

సప్తసంతానములుచేసి జగతియందు
మంతు కెక్కిన ధారుణీమండలమున
మించి రా రెడ్లు నృపరాజా మేడకట్టి
యెలమి నిబ్బంగి నూరేండు లేలినారు.

7. చూడుడు మూడవ 'ఫుట్టునోటు'. ఈ శాసనమునకు దరువాతి శాసనముకాలము (కోమటి వేమారెడ్డిది) క్రీ. శ. ౧౪౦౪.
8. ఈవిషయమును గురించి ఇంగ్లీషు భాషను వ్రాయుచున్న నా వ్యాసమున ఆ యావిషయముల నించుక విపులముగ చర్చించియున్నాను.

తాపీనరతనం

పూడిపెద్ది వెంకట రమణయ్య

"కిరీటం! కిరీటం" అంటూ
కిచ కిచనవ్వెడారాజు;
వెవెలలేని కిరీటమాంధాతలు!
విడదిసార ? తమ తలలన్నీ ?
ముళ్ళు ముళ్ళు తేరీ
జడలుగట్టిజారి
భుజాగ్రములపై
కొలది కొలదిగా
కుప్పలుపడ్డకురులు;
ధూళిగప్పినా నీలిమ,
తుప్పుపట్టినా
ఉక్కుతీగెలా ఒక్కులు,
ఊహాలు లేని తల,
మోహంగప్పిన కన్నులు,
జాలిబింబమా ముఖము;
వాలికల్లే పోయిన అంగీ,
చేయెత్తూ మనిషి,
జేనెడు జడల్లు మొలగుడ్డ.
నిలబడ్డాడా
నిండోలగమున.

ముచక్కరుడొకడు
ముండ్ల కిరీటం
(అసలు నించే
అస్థి పంజరం
హాసంచేసే
పులితోలు)
తీసుకొచ్చి
మోసం త్రిప్పుడు
రోసం చూపి
హాసంచేస్తూ
బాసలాడుతూ
హాతాత్తుగా
కఠినంగా
ఆతని నెత్తిని
కుదగొట్టేడు.
వంపులుతీర్చి
గుంపులు తేరి
జీవులపాపాల్
చేతచేతగా
జీర్ణించికొని
తారల్లేని
కన్నులువిచ్చి
చూచే మానవి,
[illegible]వో; మరిరే
[illegible]లున్నదో దానికి,
గులువరొక్కడూ
త్రోసుకవచ్చి
వస్త్రాదట్టుల
ఒకెలంతా దులిపి
వాని ముంగలది నిలిపి
శేలెమ్మని పురికొలిపి
కేకలువేసి
కూతలువేసి
రాకాసివలె
భాకాచేతుల
ముందుకుచాచీ
మొగాన ఊచీ
'నీబరువూ మవ్వెత్తుకొమ్మని
పరువూ ఉరువూ లేకా
బండరాళ్ళవలె
రువ్వేడీరోమాటలు!
సంతోషంగా
సవినయంగా
రెండుచేతులా
శిలువనందుకొని
కొలువుకూటమున
నిలిచేడాతడు
మెల్లచిన ధైర్యంతో,
కప్పల్లాగ అరుస్తూ
డప్పులుకొట్టుక నడుస్తూ
ఉన్న పెద్దలంతా
ఊరేగించేరా
మారుచెప్పనీ
నోరువిప్పనీ
శిరస్సునిబట్టి—
మహారణ్యమేమో!
హాహాకారాలడగినచోటు,
కపటిమూల్గులు
జడలినచోటూ,
కరుకుమన్న
కట్టెమేకులను,
విరుకొక్కరాలిన
జెట్టిప్రాణములు,
మారుమాకునా
చీకువారినా
చిర్నవయసు మేనులు,
మాటీమాటీ
క్రుక్కిపోయినా
దిక్కులు-దిక్కువకాయా ?
అంటకు మట్టకుమంటూ
అంతమూరమున
నిలబడిచూచే
దిక్కులు-దిక్కువకాయా ?
తూచిన అవస్థ,
పూదినభ్యాదయం,
చూచిన చేతులు, క్రిందికి
తాచినకాళ్ళు, గగనం
మూచేకన్నులు,
శిలువ ప్రూనిపై నీల్లో
దుష్టులకాపాలన్నీ
దులపరించికొని
శిష్టులపాపాలన్నీ
[illegible]నికోసికొని,
[illegible]
నిలవిప్పోయినా
గాతకు క్రీస్తు!


* * * *

వగమాపుంటే
నసుమోముంది;
మగవాడుంటే
మనుషయున్నది;
మానివి మనసు
[illegible]
పచ్చనమాస్తే
విప్పుకకరిగి
పిడ్డిభిఘుగా
పరుగిడుతోంది
జాలికంటికీ
ఏలిక లొకడు ?
ఏయూాతా లేకుండా
శేయేకనువిప్పని
అర్థరాత్రమున
అమహోత్మని
సమకూర్చుకొని
సమాధిలో[illegible]
దాచేసింది,
ఒకయాధుధి
అపాడది
అచారం.

"అల్పిలూనోదులూ" నుంచి



బత్తుల కామాక్షమ్మ



శ్రీ రామయోగి



ఉ. వే. ప్రతివాది భయంకరం అణ్ణంగరాచార్యస్వామి



టి. వి. యస్. శర్మ

కీర్తిశేషులు



కాళ్లకూరి గోపాలరాయకవి



ఉయ్యూరు ఉమామహేశ్వరరావు



సన్నిధి మాణిక్యమ్మ



అద్దేపల్లి బాపారావు



ఆవుల నారాయణస్వామినాయుడు



ఊ. వెం. శ్రేష్ఠి

స్వరమించిన కవి

జనమంచి కామేశ్వరరావు

(బసవరాజు అప్పారావు)

పుక్కిలిబట్టిన కవిగాపడలేని
విషాదమంతా, పతిగాతే స్తివి,
దిగమింగేసిన కవిగాపడలేవి
ధీరుడవు. నీవే అయితివి.

రాధాకృష్ణుల, నీపాట నవ్వడిలో,
ప్రేమలీలలను, రాగంధాటిలో,
ముద్దుగ బాడిన పదములె ఒదిగీ
భక్తుడవు. పడిపోయాయ్!

"శాఖో" విరహం చిన్నపిల్లలు
నీలోనున్నా, కన్నతండ్రిలా,
భక్తవిరహమే తారల నన్నని
బాహిరకేశావ్! తారంటూర్చావ్!

విరహంతో, నీ గీతాహారతి
ఎదగక్కినా, నెదల కత్తిచని,
బాగుల్ బాగుల్ మని చంద్రవంకతో
ఊర్పుల చిమ్మిక చెలిమి కల్లితివ?
ముక్తకంఠమున తెలుగు గీతికల,
ముక్తికోసమై వెలుగు, తేజమును,
దేవా! దేవా! యని చంద్రునికిచ్చి
నాపోయాన్!. విహరించోయి!



పరిధ్యానము

శ్రీ యువనంవత్సర విశేషములు

ఏప్రిలు ౬. ఇండియా సర్వసేనాధిపతిగా సర్ రాబర్టు కాస్సెల్సుగారు నియమింపబడిరి.

౨౦. శ్రీ మహామహోపాధ్యాయ తాతా సుబ్బరాయ శాస్త్రిగారి షష్టిపూర్తి.

,, ౨౫. పానుగంటి లక్ష్మీనరసింహారావుగారి షష్టిపూర్తి.

మే ౬. శ్రీ పంచమజార్జి చక్రవర్తిగారి రజతోత్సవము.

జూను ౧. క్వెట్టాభూకంపము.

,, ౪. పండిత బులుసు పాపయ్యశాస్త్రిగారి నిర్యాణము.

౮. స్టాన్లీ బాల్డ్విను బ్రిటిషు ప్రధాన మంత్రిగను, జట్లండు ప్రభువు ఇండియా మంత్రిగను అధికారమును స్వీకరించిరి.

జూలై ౧. ఇండియాబిల్లుసవరణ ప్రభువుల సభలో నిరాకరింపబడెను.

౨౬. సర్ వేప రామేశంగారు న్యాయమూర్తి పదవి నుండి విరమించిరి.

ఆగస్టు ౨. ఇండియాబిల్లును జార్జిచక్రవర్తి అంగీకరించెను.

,, ౧౧. [illegible] మార్కండేయశర్మగారి నిర్యాణము.

ఆగస్టు ౧౫. [illegible] సుబ్రహ్మణ్యశాస్త్రిగారు కీర్తిశేషులైరి.

,, ౧౬-౧౭. అఖిలభారత పత్రికాసంపాదకులసభ-అధ్యక్షులు శ్రీ సి. వై. చింతామణి.

,, ౨౮. ఆంధ్రరాష్ట్రీయస్వరాజ్యసభ, బెజవాడ - అధ్యక్షుడు: శ్రీ డాక్టరు ముంజే.

సెప్టెంబరు ౯. జెకోస్లొవేకియా ప్రధానమంత్రి డాక్టరు బెనిస్ నానాజాతిసమితి అధ్యక్షుడుగ ఎన్నుకొనబడెను.

అక్టోబరు ౧౮. శ్రీ రాజేంద్రప్రసాదుగారు చెన్నపురికి రాక.

,, ౧౯. మదరాసు కాంగ్రెసు భవనమున అఖిలభారత [illegible]సంఘసమావేశము - అధ్యక్షుడు - శ్రీ రాజేంద్రప్రసాదు.

,, ౨౫. బ్రిటిషు పార్లమెంటురద్దు.

నవంబరు ౬. జార్జి చక్రవర్తిగారి మూడవ కుమారుని వివాహము.

,, ,, అబ్దుల్ రహిమానుఖానుగారు మదరాసు మేయరుగ ఎన్నుకొనబడిరి.

,, ౨౮. ఇండియా సర్వసేనాని సర్ రాబర్టు కాస్సెల్సు ఇండియాకు రాక.

డిసెంబరు ౧౩. కాళ్ళకూరి గోపాలరాయకవి మృతి.

,, ౨౮. కాంగ్రెసు స్వర్ణోత్సవము.

జనవరి ౨. అఖిలభారత ఆర్థికమహాసభ, మైసూరు-అధ్యక్షుడు: ప్రొఫెసరు మనోహరలాలు.

,, ౫. ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘ సమావేశము - కాకినాడ.

,, ౧౬. [illegible] మృతి.

,, ౧౮. రడ్యార్డు కిప్లింగు (ఆంగ్లకవి శేఖరుడు) నిర్యాణము.

,, ౨౦. శ్రీ పంచమజార్జి చక్రవర్తి నిర్యాణము.

,, ౨౧. ఎడ్వర్డు ప్రిన్సు ఆఫ్ వేల్సుగారు, ఇంగ్లండు రాజుగను, ఇండియా చక్రవర్తిగను ప్రకటింపబడిరి.

,, ౨౬-౨౭. సర్వసాహిత్య పరిషత్సమావేశము, కాకినాడ - అధ్యక్షుడు: [illegible] శాస్త్రి.

ఫిబ్రవరి ౧. జవహర్ లాలు నెహ్రూగారు లక్నో కాంగ్రెసు అధ్యక్షులుగ ఎన్నుకొనబడిరి.

,, ౫. సర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారు ఆక్స్‌ఫర్డు విశ్వవిద్యాలయమున ప్రాచ్యమతముల ప్రొఫెసరుగ నియమింపబడిరి.

,, ౮. ఆంధ్రరాష్ట్రీయ మహిళామహాసభ, రాజమండ్రి. అధ్యక్షురాలు: బి. రామేశ్వరమ్మ.

,, ౧౧. ఆంధ్రరాజకీయ మహాసభ, కాకినాడ-అధ్యక్షుడు: కట్టమంచి రామలింగారెడ్డి.

,, ౧౫. సర్ దిన్షావాచాగారి నిర్యాణము.

,, ౧౯. సమదర్శిని సంపాదకులు పింజల సుబ్రహ్మణ్యశెట్టిగారి మృతి.

,, ౨౪. శ్రీరామకృష్ణ శతజయంతి.

,, ౨౮. శ్రీమతి కమలానెహ్రూగారి నిర్యాణము.

మార్చి ౧౦. జవహర్ లాలు నెహ్రూగారు భారతదేశమునకు వచ్చిరి.